శుభమస్తు.

శ్రీజగద్గురు విశ్వనాథావధూతయేనమః.

# రసేంద్ర చింతామణి.

ఇది

సర్వజనోపయోగంబగునటుల సర్వరోగ చికిత్సలును

గుహకులసంభవ శ్రీ రామచంద్ర సమాహ్వయుండగు

సిద్ధపురుషునిచే రచియింపఁబడి

657

రాజమంఁడ్రి వాస్తవ్యుఁడగు

పట్టిసపు - వేంకటేశ్వరునిచే

ఆంధ్రతాత్పర్యము వ్రాయఁబడి

పెంటపాడు కాపురస్థులగు

వింజమూరి - వీరరాఘవాచార్యులుగారిచే

లేఖకప్రమాదాదిజనితదోషంబులు లేకుండునటుల

పరిష్కరింపఁబడి

మొదటి కూర్పు 1000 ప్రతులు.

చెన్నపురి:

ఆనందముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడి

ప్రకటింపఁబడియె.

1909.

All Rights Reserved.] [Price Rs.2-4-0

శుభమస్తు.

శ్రీజగద్గురు విశ్వాసాధావధూతయేనమః.

# రసేంద్రచింతామణి.

ఇది

సర్వజనోపయోగంబగునటుల సర్వరోగ చికిత్సలును

గుహకులసంభవ శ్రీ రామచంద్ర సమాహ్వాయుం డగు

సిద్ధపురుషునిచే రచియింపఁబడి

రాజమండ్రి వాస్థుఁడగు

పట్టిసపు - వేంకటేశ్వరునిచే

ఆంధ్రతాత్పర్యము వ్రాయఁబడి

పెంటపాడు కాపురస్థులగు

వింజమూరి - వీరరాఘవాచార్యులుగారిచే

లేఖకప్రమాదాదిజనితదోషంబులు లేకుండునటుల

పరిష్కరింపఁబడి

మొదటి కూర్పు 1000 ప్రతులు.

చెన్నపురి:

ఆనందముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడి

ప్రకటింపఁబడియె.

1909.

*All Rights Reserved.*] [Price Rs. 2-4-0.

శ్రీజగద్గురు విశ్వనాథావధూతయేనమః.

శ్రీ ధన్వంతరిణేనమః.

# విజ్ఞాపన.

ఈగ్రంథము గుహాకుల సంభవ శ్రీరామచంద్ర సమాహ్వాయుం డగు సిద్ధపురుషుని చేత రచియింపబడిన వైద్యగ్రంథము. ఇది యొకరసాయనగ్రంథమై యున్నది. దీని యందు జెప్పిన యౌషధములను రోగితత్వముల నెఱింగి వాడినట్టయితే ఒక్కొక్కటి అమృత తుల్యమైన యౌషధములుగా నగును. చిరకాలము తపం బొనరించిన సిద్ధయోగి దీనిని రచియించెను. ఇట్టి లోకోపకార గ్రంథము మనదేశమునందు లేదు. ఉత్తరదేశమున సంస్కృతమున నాగరాక్షరములతో నుండెను. ఇట్టి దానిని బ్రచురించుట లోకోపకారమని తలంచి దానిని తెలుగునందలి యక్షరములతో వ్రాయించి లఘువుగా దెనుగున తాత్పర్యము వ్రాయించి వైద్య పండితులచేత బరిష్కరింపించి ముద్రించుచున్నవాఁడను. ఇంకను రసరత్నాకరము మాధవనిదానము ఇత్యాది గ్రంథములం దెప్పించి నా సాధ్యమైనంతవరకు లోకోపకారార్థమై ప్రచురించుచున్నాఁడను. విద్వద్భిషగ్వర్యులెల్ల సమ్మోదంబునం బొందుదురుగాత.

## దీనియందు గలనియములు.

రసవిషగంధకములు, అభ్రకము, ఇంగిలీకము, మైలతుత్థము, పాషాణము, పాలతుత్థము, గౌరిపాషాణము, శిలాజితు, మణిశిల, ధాతుశిల, లోహములు, ముత్యములు, పగడములు, తామ్రము, వజ్రవైడూర్యములు, బంగారు, వెండి, ఇవన్ని చెప్పినను చెప్పకున్నను శాస్త్రోక్తప్రకారము శుద్ధిచేసి యుంచినవే వాడవలయును. నవరత్నములు, శంఖములు, గవ్వలు ఇవి భస్మముచేసి వాడవలయును. తామ్ర రజత కనకములు భస్మములుచేసి వాడవలయును. సువర్ణము రజనుగా సహితము కొన్నిటికి వాడవలయును. మండూరము ౧౦౦, ౧౫౦, సంవత్సరములక్రిందటి నుంచి భూమిలో నాని యున్న చిట్టెపురాళ్లతో విధ్యుక్తముగా జేయవలయును. భావన అనగా నానవేయుట, మర్దన అనగా చెప్పినకాలమునకు తక్కువగాకుండా నూరవలెను. పుటము పెట్టవలసినట్లు చెప్పినదానికి చీలమన్ను యిచ్చుట నిశ్చయముగా నెంచవలయును. ఇత్యాదు లెఱుంగునది.

ఇట్లు విన్నవించు విద్వజ్జన విధేయుండు.

పట్టిసపు వేంకటేశ్వరుడు.

రాజమండ్రి.

# విషయసూచిక.


| | పుట. |
|---|---|
| ౧. మంగళాచరణం | |
| ౨. శాస్త్రావతారాధ్యాయః | 1 |
| ౩. మూర్ఛనాధ్యాయః | 7 |
| ౪. రసబంధనాధ్యాయః | 13 |
| ౫. అభ్రీయాధ్యాయః | 50 |
| ౬. సర్వగంధకాధ్యాయః | 58 |
| ౭. సర్వలోహభస్మాధ్యాయః | 62 |
| ౮. విషోపరససాధనాధ్యాయః | 75 |
| ౯. ప్రయోగీయాధ్యాయః | 84 |
| ౧౦. గంధామృతరసః | 102 |
| ౧౧. హేమసుందరరసః | 103 |
| ౧౨. చంద్రోదయరసః | 103 |
| ౧౩. మృత్యుంజయరసః | 105 |
| ౧౪. శార్దూలరసః | 106 |
| ౧౫. త్రినేత్రరసః | 106 |
| ౧౬. అమృతార్ణవరసః | 107 |
| ౧౭. శంకరమతలోహం | 107 |
| ౧౮. నాగార్జునీయలోహజారణా | 114 |
| ౧౯. లక్ష్మీవిలాసరసః | 132 |
| ౨౦. శిలాజతుప్రయోగవిధానం | 134 |
| ౨౧. కామేశ్వరమోదకః | 137 |
| ౨౨. శృంగారాభ్రకం | 140 |
| ౨౩. జయావటీ | 142 |
| ౨౪. సిద్ధయోగేశ్వరరసః | 143 |
| ౨౫. చతుర్ముఖరసః | 144 |
| ౨౬. గంధలోహం | 145 |
| **జ్వరేషు.** | |
| ౨౭. త్రిపురభైరవః | 145 |
| ౨౮. స్వచ్ఛందభైరవరసః | 146 |
| ౨౯. నవజ్వరరిపురసః | 146 |
| ౩౦. జ్వరధూమకేతురసః | 147 |
| ౩౧. రత్నగిరిరసః | 147 |
| ౩౨. శీతారిరసః | 149 |
| ౩౩. హింగుళేశ్వరరసః | 149 |
| ౩౪. శీతభంజీరసః | 149 |
| ౩౫. నవజ్వరేభసింహరసః | 150 |
| ౩౬. చంద్రశేఖరరసః | 150 |
| **విషమజ్వరే.** | |
| ౩౭. మహాజ్వరాంకుశరసః | 151 |
| ౩౮. మేఘనాదరసః | 151 |
| ౩౯. విద్యావల్లభరసః | 152 |
| ౪౦. విషమజ్వరాంకుశలోహం | 152 |
| ౪౧. శీతభంజీరసః | 153 |
| ౪౨. సిద్ధప్రాణేశ్వరరసః | 154 |
| **అథ సన్నిపాతే.** | |
| ౪౩. లోకనాథరసః | 154 |
| ౪౪. త్రిదోషహారీరసః | 156 |
| ౪౫. అగ్నికుమారరసః | 156 |
| ౪౬. చింతామణిరసః | 157 |
| ౪౭. సన్నిపాతసూర్యరసః | 158 |
| ౪౮. త్రిదోషనీహారసూర్యరసః | 159 |
| ౪౯. సన్నిపాతతూలానలరసః | 159 |
| ౫౦. భైరవరసః | 160 |
| ౫౧. జలయోగికరసః | 161 |
| ౫౨. విశ్వమూర్తిరసః | 161 |
| ౫౩. వారిసాగరరసః | 162 |
| ౫౪. వీరభద్రరసః | 163 |
| ౫౫. త్రినేత్రరసః | 164 |
| ౫౬. పంచవక్త్రరసః | 164 |
| ౫౭. స్వచ్ఛందనాయకరసః | 164 |
| ౫౮. జయమంగళరసః | 165 |
| ౫౯. నస్యభైరవరసః | 166 |
| ౬౦. ఆనందభైరవరసః | 166 |
| ౬౧. మోహాంధసూర్యరసః | 166 |

| | | పుట. |
|---|---|---|
| ౬౨. | చూడామణిరసః | 166 |
| ౬౩. | బాడబరసః | 168 |
| ౬౪. | సూతికాభరణరసః | 168 |
| ౬౫. | ఉన్మత్తరసః | 169 |
| ౬౬. | భస్మేశ్వరరసః | 170 |
| | అథ అతిసారే. | |
| ౬౭. | ఆనందభైరవరసః | 170 |
| ౬౮. | మృతసంజీవనీరసః | 170 |
| ౬౯. | కనకసుందరరసః. | 172 |
| ౭౦. | కారుణ్యసాగరరసః | 172 |
| | అథ గ్రహణ్యాం. | |
| ౭౧. | బృహన్నాయికాచూర్ణం | 173 |
| ౭౨. | పంచామృతపర్పటీ | 174 |
| ౭౩. | అల్పనాయికాచూర్ణం | 175 |
| ౭౪. | హంసపోట్టలీరసః | 176 |
| ౭౫. | గ్రహణీకవాటరసః | 176 |
| ౭౬. | గ్రహణీవజ్రకవాటరసః | 177 |
| ౭౭. | గగనసుందరరసః | 178 |
| ౭౮. | పూర్ణాభ్రకరసః | 178 |
| ౭౯. | త్రిసుందరరసః | 179 |
| ౮౦. | మధ్యనాయికాచూర్ణం | 179 |
| ౮౧. | రసపర్పటికా | 180 |
| ౮౨. | కనకసుందరరసః | 181 |
| ౮౩. | విజయభైరవరసః | 181 |
| ౮౪. | కణాదిలేహ్యం | 182 |
| | అథ అర్శస్సు. | |
| ౮౫. | అగ్నిముఖలేహ్యం | 182 |
| ౮౬. | పీయూషసింధురసః | 184 |
| ౮౭. | షడాననరసః | 185 |
| ౮౮. | అర్శఃకుఠారరసః | 185 |
| ౮౯. | భల్లాతకలోహం | 185 |
| ౯౦. | నిత్యోదితరసః | 186 |
| ౯౧. | చక్రబద్ధరసః | 187 |
| ౯౨. | చంద్రప్రభాగుళికా | 187 |
| ౯౩. | త్రిఫలాదిలోహం | 188 |
| | అథాజీర్ణే. | |
| ౯౪. | క్రవ్యాదరసః | 190 |
| ౯౫. | క్రిమిఘాతినీగుడికా | 192 |
| ౯౬. | అజీర్ణకంటకరసః | 192 |
| ౯౭. | హుతాశనరసః | 193 |
| ౯౮. | అమృతగుళికా | 193 |
| ౯౯. | అగ్నికుమారరసః | 193 |
| ౧౦౦. | అగ్నిజననీరసః | 194 |
| ౧౦౧. | భస్మసూతకం | 194 |
| ౧౦౨. | రామబాణగుడికా | 197 |
| ౧౦౩. | రామబాణరసః | 197 |
| ౧౦౪. | అగ్నికుమారరసః | 198 |
| ౧౦౫. | లఘ్వానందరసః | 198 |
| ౧౦౬. | మహోదధిరసః | 199 |
| ౧౦౭. | చింతామణిరసః | 199 |
| ౧౦౮. | లఘుపానీయభక్తగుటికా | 199 |
| ౧౦౯. | రాజభల్లభరసః | 200 |
| ౧౧౦. | పాండ్వరిరసః | 200 |
| ౧౧౧. | పాండుసూదనరసః | 200 |
| ౧౧౨. | శ్రీవంగేశ్వరరసః | 201 |
| ౧౧౩. | పాండునిగ్రహరసః | 201 |
| ౧౧౪. | అనిలరసః | 202 |
| ౧౧౫. | లోహసుందరరసః | 202 |
| ౧౧౬. | ధాత్రీలోహం | 202 |
| ౧౧౭. | కాంస్యపిష్టరసః | 203 |
| ౧౧౮. | ద్విహరిద్రాద్య లోహం | 203 |
| | అథ రక్తపిత్తే. | |
| ౧౧౯. | సుధానిధిరసః | 203 |
| ౧౨౦. | శర్కరాద్యంలోహం | 203 |
| ౧౨౧. | ఖండకాద్యంలోహం | 204 |
| | అథ రాజయక్ష్మాదౌ. | |
| ౧౨౨. | అమృతేశ్వరరసః | 206 |
| ౧౨౩. | రత్నగర్భపోట్టలీరసః | 206 |





| | | పుట. |
|---|---|---|
| ౧౨౪. | మృగాంకరసః | 207 |
| ౧౨౫. | మహామృగాంకరసః | 209 |
| ౧౨౬. | లోకేశ్వరరసః | 209 |
| ౧౨౭. | పర్పటీరసః | 209 |
| ౧౨౮. | లోకేశ్వరపోట్టలీరసః | 210 |
| ౧౨౯. | రాజమృగాంకరసః | 212 |
| ౧౩౦. | శిలాజత్వాదిలోహం | 212 |
| ౧౩౧. | సూర్యావర్తరసః | 213 |
| ౧౩౨. | రసేంద్రగుటికా | 213 |
| ౧౩౩. | శ్వాసహేమాద్రిరసః | 214 |
| | అథ హిక్కాదౌ. | |
| ౧౩౪. | పిప్పల్యాదిలోహం | 214 |
| ౧౩౫. | మేఘడంబరరసః | 215 |
| | అథ తృష్ణాయాం. | |
| | అథ ఉన్మాదే. | |
| ౧౩౬. | పర్పటీరసః | 215 |
| ౧౩౭. | ఉన్మాదాంకుశరసః | 215 |
| ౧౩౮. | త్రికత్రయాద్యంలోహం | 216 |
| ౧౩౯. | స్వచ్ఛందభైరవః | 216 |
| ౧౪౦. | విజయభైరవతైలం | 217 |
| ౧౪౧. | పిష్టీరసః | 217 |
| ౧౪౨. | కాలకంటకరసః | 218 |
| ౧౪౩. | అర్కేశ్వరరసః | 218 |
| ౧౪౪. | సిద్ధతాళకేశ్వరః | 220 |
| ౧౪౫. | త్రిగుణాఖ్యరసః | 220 |
| | అథ వాతరక్తే. | |
| ౧౪౬. | గుడూచీలోహం | 221 |
| ౧౪౭. | పవనాశనరసః | 222 |
| ౧౪౮. | ఆమవాతారిరసః | 222 |
| ౧౪౯. | వృద్ధదారాద్యంలోహం | 222 |
| ౧౫౦. | ఆమవాతారివటికా | 223 |
| | అథ శూలే. | |
| ౧౫౧. | విద్యాధరాభ్రం | 223 |
| ౧౫౨. | పథ్యాలోహం | 225 |
| ౧౫౩. | కృష్ణాభ్రలోహం | 225 |
| ౧౫౪. | మధ్యపానీయభక్తగుడికా | 225 |
| ౧౫౫. | పీడాభంజీరసః | 226 |
| ౧౫౬. | శుద్ధసుందరరసః | 27 |
| ౧౫౭. | శంఖవటీ | 227 |
| ౧౫౮. | జ్వరశూలహరరసః | 227 |
| ౧౫౯. | శూలకేసరీరసః | 228 |
| ౧౬౦ | చతుస్సమంలోహం | 229 |
| ౧౬౧. | త్రికత్రయాద్యంలోహం | 230 |
| ౧౬౨. | లోహాభయచూర్ణం | 230 |
| ౧౬౩. | శర్కరాలోహం | 231 |
| ౧౬౪. | త్రిఫలాలోహం | 231 |
| ౧౬౫. | ఆమ్లపిత్తాంతకరసః | |
| ౧౬౬. | లీలావిలాసరసః | |
| ౧౬౭. | క్షుధావతీవటికా | 232 |
| ౧౬౮. | వక్త్రశుద్ధిచూర్ణః | 233 |
| ౧౬౯. | సూర్యావర్త పాకతామ్రం | 234 |
| ౧౭౦. | బృహత్పానీయభక్తగుడికా | 235 |
| ౧౭౧. | ఆమలాద్యంలోహం | 237 |
| ౧౭౨. | మంథానభైరవరసః | 237 |
| ౧౭౩. | బృహదగ్నికుమారరసః | 238 |
| | అథ హృద్రోగే. | |
| ౧౭౪. | పంచాననరసః | 239 |
| ౧౭౫. | హృదయార్ణవరసః. | 239 |
| ౧౭౬. | గుంజాగర్భరసః | 239 |
| | అథాశ్మరీప్రమేహాదౌ. | |
| ౧౭౭. | ఆనందభైరవీవటి | 240 |
| ౧౭౮. | పర్పటీరసః | 240 |
| ౧౭౯. | పాషాణభేదనరసః | 240 |
| ౧౮౦. | లోహచూర్ణం | 241 |
| ౧౮౧. | త్రివిక్రమరసః | 241 |
| ౧౮౨. | వంగేశ్వరరసః | 241 |
| ౧౮౩. | మేహహరరసః | 242 |

పుట.

౧౮౪. వంగావలేహం 242
౧౮౫. ప్రమేహసేతుః 243
౧౮౬. జవాదళనవటీ 243
౧౮౭. తారకేశ్వరరసః 243
౧౮౮. ఇంద్రవటీ 244

అథ ఉదరేషు.

౧౮౯. అగ్నిస్తిరసః 244
౧౯౦. వైశ్వానరరసః 245
౧౯౧. విద్యాధరరసః 245
౧౯౨. మహావహ్నిరసః 245
౧౯౩. త్రైలోక్యోదుంబరరసః 246
౧౯౪. చక్రధరరసః 247
౧౯౫. వంగేశ్వరరసః 247
౧౯౬. ఉదరారిరసః 247
౧౯౭. రోహితకాద్యంలోహం 248
౧౯౮. నారాచరసః 248
౧౯౯. తామ్రప్రయోగం 248
౨౦౦. ఇచ్ఛాభేదీరసః 249
౨౦౧. భేదినీవటి 250

అథ వృద్ధిశ్లీపదాదౌ.

౨౦౨. నిత్యానందరసః 250
౨౦౩. హింగుళరసప్రకారం 251
౨౦౪. యోగరాజం 252

అథార్బుదే.

౨౦౫. శౌద్రరసః

అథ విద్రధౌ. అథ శోథే.

౨౦౬. కటుకాదిలోహం. శోథాద్యం లోహం 253

అథ స్థౌల్యే.

౨౦౭. త్ర్యూషణాదిచూర్ణం 254
౨౦౮. భగందరహరరసః 254

అథ ఉపదంశే. అథ కుష్ఠాదౌ.

౨౦౯. మహాతాళేశ్వరరసః 255

పుట.

౨౧౦. కుష్ఠకుఠారరసః 255
౨౧౧. శ్విత్రలేపనః 256
౨౧౨. సవర్ణకరణోలేపః 256
౨౧౩. క్షీరగంధః 256
౨౧౪. కుష్ఠదళనరసః 256
౨౧౫. చంద్రాననరసః 257
౨౧౬. తాళకేశ్వరః 257
౨౧౭. కుష్ఠకాలానలః 260
౨౧౮. సర్వేశ్వరరసః 260
౨౧౯. వృశ్చురసః 261
౨౨౦. ఉదయభాస్కరరసః 261
౨౨౧. పారిభద్రరసః 262
౨౨౨. శశిలేఖావటీ 262
౨౨౩. శ్వేతారిరసః 262
౨౨౪. కాలాగ్నిరుద్రరసః 263
౨౨౫. అమృతాంకురలోహం 263

అథ మసూరికాయాం.

౨౨౬. సోమరోగాంతకరసః 265

అథ క్షుద్రరోగే.

౨౨౭. హేమాద్రిరసః 265
౨౨౮. ముఖరోగహరం 266
౨౨౯. ద్విజరోపణీగుడికా 267
౨౩౦. నయనామృతాంజనం 267
౨౩౧. తామ్రాంజనం 267
౨౩౨. పచ్యాంకుశః 268
౨౩౩. వ్రణరోపణరసః 268
౨౩౪. విప్రచండరసః 269
౨౩౫. సప్తామృతలోహం 270

అథ స్త్రీరోగే.

౨౩౬. గర్భవిలాసరసః

అథ బాలరోగే. అథ విషే.

౨౩౭. విషహారిణీ 271
౨౩౮. ఫలశ్రుతి. 271

శుభమస్తు.

శ్రీ జగద్గురు విశ్వనాథావధూతయేనమః.

ఆంధ్రతాత్పర్యసహిత

# రసేంద్రచింతామణి.

## రససిద్ధాన్త ప్రకరణమ్.

అథప్రకాశకాసార విమర్శాంబుజినీమయం
సచ్చిదానందవిభవం శివయోర్వపురాశ్రయే ॥ ౧

తా. ప్రకాశమనె సరస్సుయందు విమర్శఅనె పద్మమయమగునట్టియు సచ్చిదానంద స్వరూపమైనట్టియు పార్వతీ పరమేశ్వరులయొక్క శరీరమును ఆశ్రయించుచున్నాను.

ఆస్వాద్యంబహువిదుషాం ముఖాదపశ్యం
శాస్త్రేషుస్థితమకృతం నతల్లిఖామి
యత్కర్మ వ్యరచయ మగ్రతోగురూణాం
ప్రౌఢానాంతదిహావదామివిస్తరేణ ॥ ౨

తా. అనేక విద్వాంసులవల్లనుంచి దేనిని అనుభవించ దగినదానినిగా చూచితినో శాస్త్రములయందు వున్నప్పటికిని దేనిని చేయలేదో దానిని ఈ గ్రంథమునందు వ్రాయను. ఇక నేమనగా ప్రౌఢులయిన గురువులయొద్ద యేయేకర్మను చేసితినో దానినే ఈ గ్రంథమునందు విస్తారముగా చెప్పుచున్నాను.

అధ్యాపయంతియదిదర్శ యితుంక్షమంతే సూతేంద్రకర్మగురవ
స్తఏవ । శిష్యాస్తఏవరచయంతిగురోః పురోయే శేషాః పున
స్తదుభయాభినయం భజంతే॥ 3

తా. ఏగురువులు రసశుద్ధ్యాదికర్మను చదివించిచేయడము అనుభవముగా చూపించగలరో వారే మంచిగురువులు, అట్టిగురువుల సమీపమున నేశిష్యులు రసాదిశుద్ధులను చేయు

సమర్థులగుదురో వారే మంచిశిష్యులు. మిగిలినవారలు గురుశిష్యులు అనే అభినయముగాని నిజమైన గురుశిష్యులుగా నెంచబడరు.

సంస్కారాఃపరతంత్రేషు యేగూఢాస్సిద్ధిసూచితాః

తానేవప్రకటీకర్తు ముద్యమంకిలకుర్మహే॥ ౪

తా. ఉత్తమములయినశాస్త్రములయందు సిద్ధిసూచకమైన యేయేసంస్కారములు గూఢములైయున్నవో ఆ సంస్కారములనే ఈ గ్రంథమునందు ప్రకటనచేసే కొరకు ప్రయత్నము చేయుచున్నాము.

గ్రంథాదస్మాదాహరంతి ప్రయోగాన్ స్వీయం యస్మిన్నామయే నిక్షిపంతి । గోత్రాన్యేషామస్మదీయ శ్రమోష్మాభస్మీకుర్వన్నా యుగంప్రాభవతు॥ ౫

తా. ఈ గ్రంథములోనుంచి ప్రయోగములను గ్రహించి తమతమకు లోబడిన రోగులయొక్క రోగములందు యెవరుఉంచుదురో వారలయొక్క శరీరముల ననుసరించిన రోగములను మేముపడిన శ్రమయనెడువేడిమి భస్మీకరణముచేయుచు యుగపర్యంతము సర్వోత్కర్షగా నుండుగాక.

సంస్కారాశ్శివజమయా బహుప్రకారాస్తుల్యా యే లఘుబహుళ ప్రయాససాధ్యాః। యద్యేవంసుకరముదాహరామి తేషాం వ్యాహారైః కిమిహఫలంతతః పరేషాం ॥ ౬

తా. రససంబంధమైనసంస్కారము అనేక ప్రకారములైయున్నవి. అవి కొద్ది ప్రయత్నములచేతను విశేషప్రయత్నములచేతను సాధింపదగినవై యున్నవి. ఈ లాగున నుండగానే ప్రయత్నములు కష్టసాధ్యములై యుండునో వానికి సులభమార్గమును నిందుదహరించుచున్నాను. ప్రత్యర్థులయొక్క మాటలతోనేమిప్రయోజనము గలదు ? ఇతరుల మాటలకు లోబడక నా గ్రంథమును జూచి సులభోపాయములను గ్రహింప వలయునని భావము.

అసాధ్యఃకస్యచిద్యోగః కస్యచిజ్జ్ఞాననిశ్చయః ।

ద్వాప్రకారౌతతోదేవో జగాదపరమశ్శివః ॥ ౭

తా. ఒకానొకనికి యోగమసాధ్యమైనదై యుండును, వేఱొకనికి జ్ఞాననిశ్చయమసాధ్యమైయుండును. ఈ రెండువిధములను బరమశివుడు తనకృపచేత నేచెప్పియున్నాడు



ప్రాణానాంవానిరోధేన రసేనానోదనేనవా ।

నోచేత్సమిదముచ్చాలాం కరోతితదయోగవాన్ ॥ ౮

తా. ప్రాణముల నిరోధించుటచేతనుగాని రసముచేతనుగాని యోగమును దెలియని వాఁడు శూలచేత సంతోషహీనుడగును.

ద్వావేవహిసమావామే జ్ఞానయోగావిమౌస్మృతౌ ।

రసశ్చపవనశ్చేతి కర్మయోగోద్విధామతః ॥ ౯

తా. ఈక్రిందచెప్పబడునవి రెండు మాత్రమె నాకు జ్ఞానయోగములని నిశ్చయము. రసమనియు పవనమనియు కర్మయోగము రెండువిధములైయున్నది.

మూర్ఛితోహరతేవ్యాధిం మృతోజీవయతిస్వయం ।

బద్ధఃఖేచరతాంకుర్యాత్ రసోవాయుశ్చభైరవిః ॥ ౧౦

తా. రసము (పాదరసము) మూర్ఛనుబొందించినట్టయితె వ్యాధినిగుదుర్చును. మృతమైతే రోగినిబ్రతికించును, బంధించబడినట్టయితే ఖేచరత్వమును గలుగజేయును. ఇట్టి పనులు వాయువున్ను భైరవిన్ని గలుగజేయును.

మహేశ్వరఉవాచ.

ఆచారాజ్జాయతేదేవి శరీరమజరామరం ।

మనసశ్చసమాధానం రసయోగాదవాప్యతే ॥ ౧౧

తా. ఓపార్వతీ వినుము. అచారమువలన శరీరము జరామరణములేనిదగును, రసయోగమువలన మనస్సునకు సమాధానము పొందబడుచున్నది.

సత్వంచలభతేదేవి ! విజ్ఞానంజ్ఞానపూర్వకం ।.

సత్యంమంత్రాశ్చసిధ్యంతి యోఽశ్నాతిమృతసూతకం ॥ ౧౨

తా. ఓదేవి ! ఎవ్వడైతే మృతమైన పాదరసమును భక్షించునో వాఁడు జ్ఞానవిజ్ఞానములందెలిసి తద్వారా సత్వగుణమునుబొందును, మంత్రములునుసిద్ధించును. ఇదిసత్యము. జ్ఞానమనగా మోక్షమును దెలిసికొనుట, విజ్ఞానమనగా లోకసంబంధమైన శిల్పాదులయందు జ్ఞానమునైయున్నది.

యావన్నశక్తిపాతస్తు నయావత్పాశకృంతనం।

తావత్తస్యకుతోబుద్ధి ర్జాయతేభస్మసూతకే॥ ౧౩

యావన్న హరబీజంతు భక్షయేత్పారదం రసం।
తావత్తస్య కుతో ముక్తిః కుతః పిండస్యధారణం॥ ౧౪
స్వదేహే ఖేచరత్వంచ శివత్వం యేన లభ్యతే।
తాదృశే తు రసజ్ఞానే నిత్యాభ్యాసం కురు ప్రియే॥ ౧౫

తా. దేహదారుఢ్యము తగ్గువరకున్నూ వెంట్రుకలు నెఱసినవరకున్నూ రససంబంధమైన భస్మమందు బుద్ధి యేలాగుపుట్టును? ఈరసముయొక్క భస్మమువలన దేహదారుఢ్యము మొదలయినది దృఢబడునని తాత్పర్యము. యెంతమట్టుకు ఈరసమును భక్షించడో అంతవరకున్నూ వాడికి రోగవిముక్తి యేలాగునకలుగును. ఈశరీరమును యేలాగున ధరింపబడును. తనయొక్క దేహమందు ఖేచరత్వమున్నూ (ఆకాశగమనము) శివత్వమున్నూ దేనిచేత పొందబడునో అట్టి రసజ్ఞానమునందు ఓపార్వతీ నిత్యాభ్యాసమును చేయుమా.

త్వం మాతా సర్వభూతానాం పితా చాహం సనాతనః।
ద్వయోశ్చయోర్ రసో దేవి మహామైధునసంభవః॥ ౧౬
దర్శనాత్స్పర్శనాత్తస్య భక్షణాత్ స్మరణాత్ప్రియే।
పూజనాద్రసదానాచ్చ దృశ్యం తే షడ్విధం ఫలమ్॥ ౧౭

తా. ఈసమస్తభూతములకు నీవు తల్లివంటిదానవు, నేను సనాతనమైన తండ్రివంటివాడను. ఈరసము మన ఇద్దరియొక్క సంసర్గమువలన కలిగినది. అట్టిరసముయొక్క దర్శనమువల్లను స్పర్శించుటవల్లను భక్షించుటవల్లను స్మరించుటవలనను పూజించుటవలనను రసదానమువలనను ఆరువిధములయిన ఫలములు జూడబడుచున్నవి.

కేదారాదీని లింగాని పృథివ్యాం యాని కానిచిత్।
తాని దృష్ట్వా చ యత్పుణ్యం తత్పుణ్యం రసదర్శనాత్॥ ౧౮

తా. కేదారక్షేత్రమందు లింగములను దర్శనము చేసినందువల్ల యేపుణ్యము లభించునో అట్టిపుణ్యము రసదర్శనమువలన గలుగును.

చందనాగురుకర్పూర కుంకుమాంతర్గతో రసః।
మూర్ఛితశ్శివపూజా సా శివసాన్నిధ్యసిద్ధయే।
భక్షణాత్పరమేశాని హంతి పాపత్రయం రసః॥ ౧౯

తా. ఓపార్వతీ! చందనాగరుకర్పూరములు, కుంకుమపువ్వు వీనియందంతర్గతమైన రసము మూర్ఛబొందించబడినదయితే అదే ఒకశివపూజవంటిది. శివసాన్నిధ్యసిద్ధికొరకు అగును. దీని భక్షించుటవలన మూడువిధములయిన పాపములునశించును. పాపములయొక్క మూడువిధములనగా వాచిక కాయక మానసికములు అని చెప్పబడుచున్నవి.



దుర్లభం బ్రహ్మవిష్ణ్వాద్యైః ప్రాప్యతే పరమం పదం।
హృద్యోగం కర్ణికాంతస్థం రసేంద్రం పరమేశ్వరి।
స్మరన్ విముచ్యతే పాపైః సద్యో జన్మాంతరార్జితైః॥ ౨౦

తా. బ్రహ్మవిష్ణ్వాదులచేతను దుర్లభమైన పరమపదము పొందించబడును. ఓపార్వతీ హృదయయోగము గలిగినటువంటిన్ని హృదయపద్మకర్ణికాంతరమునందు వున్నటువంటి ఈ రసశ్రేష్ఠమును స్మరించుచున్నవాడు. జన్మాంతరార్జితము లయిన పాపములతో సహితము విముక్తిని బొందును.

స్వయంభూలింగసాహస్రైః యత్ఫలం సమ్యగర్చనాత్।
తత్ఫలం కోటిగుణితం రసలింగార్చనాద్భవేత్॥ ౨౧

తా. సహస్ర శివలింగములను పూజించిన యేఫలమువచ్చునో దానికంటె కోటిగుణితముగా రసలింగార్చనవలన గలుగును.

రసవిద్యా పరా విద్యా త్రైలోక్యేపి చ దుర్లభా।
ముక్తిభుక్తికరీ యస్మాత్తస్మాత్ జ్ఞేయా గుణాన్వితైః॥ ౨౨

తా. ఈరసవిద్యయే శ్రేష్ఠమైనవిద్య మూడులోకములందున్నూ దుర్లభమైనది. ఈవిద్యవలన భుక్తిముక్తులు రెండును గలుగును, గావున సద్గుణాన్వితులయినవారలు దీనిని తెలుసుకొనవలయును.

బ్రహ్మజ్ఞానేన సోఽయుక్తో యః పాపీ రసనిందకః।
నాహం త్రాతా భవేత్తస్య జన్మకోటిశతైరపి॥ ౨౩

తా. బ్రహ్మజ్ఞాన సంపన్నుడయినప్పటికిన్ని యెవడు రసనిందచేయునో వాడు పాపాత్ముడగును కోటిజన్మము లెత్తినప్పటికి అట్టివానిని రక్షించువాడనుకాను.

ఆలాపం గాత్రసంస్పర్శం యః కుర్యాద్రసనిందకైః।
జాతు జన్మసహస్రాణి స భవేద్దుఃఖపీడితః।
హేమజీర్ణోభస్మసూతో రుద్రత్వం భక్తితో వదేత్॥ ౨౪

తా. రసనింద చేసినవారితోడను సంభాషణమును స్పర్శయును యెవడుచేయునో వాడు ఒకానొకప్పుడైనా విడువని దుఃఖములతో సహస్రజన్మములెత్తును. సువర్ణ

మందు జీర్ణించిన సూతభస్మము (భస్మముగాచేసిన పాదరసము) భక్తివల్ల స్మరించిన వానికి రుద్రత్వమును గలుగజేయును.

విష్ణుత్వంతారజీర్ణంతు బ్రహ్మత్వంభాస్కరేణతు ।
తీక్ష్ణేజీర్ణేధనాధ్యక్షం సూర్యత్వంచావతానకైః ।
వాజరేణశశాంకత్వ మమరత్వంచరోహణైః ॥ ౨౫

తా. వెండిలో పాదరసము జీర్ణమైన విష్ణుత్వమునిచ్చును, రాగియందు జీర్ణమైన పాదరసము బ్రహ్మత్వమునిచ్చును, ఉక్కుభస్మమందు జీర్ణమైన కుబేరత్వము నిచ్చును. వజ్రముచేతను జీర్ణమైనది చంద్రత్వమునున్నూ, ఇతరరత్నములచేత అమరత్వమునున్నూ పొందును.

సామాన్యేనతుతీక్ష్ణేన శక్రత్వమాప్నుయాన్నరః ।
దోషహీనోరసోబ్రహ్మా మూర్ఛితస్తుజనార్దనః ।
మారితోరుద్రరూపేస్యాత్ బద్ధస్సాక్షాత్సదాశివః ॥ ౨౬

తా. సామాన్యమైన తీక్ష్ణభస్మముచేత జీర్ణమైన పాదరసమువలన నరుడు ఇంద్రపదవిపొందును, దోషహీనమైన రసము బ్రహ్మస్వరూపమైనది, మూర్ఛపొందిన రసము విష్ణుస్వరూపమైనది, మరణముపొందించబడినరసము రుద్రరూపమైనది, బంధించబడిన రసము సాక్షాత్తు పరమేశ్వరుడై యున్నది.

ఇత్యాదీనాంగుణానాం పర్యవసానమంబుజ ।
సంభవోపిమహాకల్పై రపివచోభిర్నాసాద ।
యితుమలమిత్యలంబహునా ॥ ౨౭

తా. ఈవిధమైన రసగుణముల యొక్క పర్యవసానమును బ్రహ్మదేవుండైనను అనేక కల్పములకైనను తనవాక్యములచేత చెప్పడమునకు సమర్థుడుకాడు. ఇకను అనేక మాటలతోటి ప్రయోజనమేమి.

ఇతి రసేంద్రచింతామణౌ రససిద్ధాంతప్రకరణే శాస్త్రావతారోనామ ప్రథమోధ్యాయః.

శ్రీజగద్గురు విశ్వనాథావధూతపరగుర్వర్పణమస్తు.

శుభమస్తు.

శ్రీజగద్గురు విశ్వనాథావధూతయే నమః.

ఆంధ్రతాత్పర్యసహిత

# రసేంద్రచింతామణి.

## రససిద్ధాన్తప్రకరణమ్.

అథాతో మూర్ఛనాధ్యాయం వ్యాచక్ష్మహే ॥
అవ్యభిచరితవ్యాధి ఘాతకత్వంమూర్ఛనేత్యుచ్యతే ॥

మూర్ఛన యనగా దప్పకుండా వ్యాధిని కుదుర్చునట్టి రీతి మూర్ఛనయనంబడును.

తత్రతంత్రనిగదిత దేవతాపరిచరణ స్మరణానంతరం
తత్తచ్ఛోధనప్రక్రియాభి ర్బహ్వీభిఃపరిశుద్ధానాం
రసేంద్రాణాంతృణారణి మణిజన్యవహ్నిన్యాయేన
తారతమ్యమవలోక్యమానై స్సూక్ష్మమతిభిఃఫలార్థి
నాపిసంస్కారఃకర్తవ్య ఇతిరసార్ణవవచనాత్,
వ్యావహారికతోలకద్వయ ప్రమాణేనాపిపరిశుద్ధోరసో
మూర్ఛయితవ్యః మూర్ఛనాప్రకారస్తు బహువిధస్తత్ర
షడ్గుణగంధకజారణ ప్రక్రియాసాధీయ సీతినిగద్యతే॥ ౧

తా. అందు ఆగమతంత్రమునందు జెప్పిన దేవతా పరిచరణధ్యాన స్మరణానంతరమునందు నాయాశుద్ధులుచేయు ననేకక్రమములచేత పరిశుద్ధములైన రసములలో తృణమందును, ఆరణియందును మణియందునుబుట్టిన యగ్ని లోకరూపమైనను వానిలో తారతమ్యమున్నట్లు రసములలోనున్ను తారతమ్యమును గనిపెట్టియున్న బుద్ధిశాలులచేతను అధమము పలములో సగమైనను సంస్కారము చేయువలయునని రసార్ణవములో జెప్పిన రీతిని నిప్పటి వ్యవహారసిద్ధమైన తూనికలో రెండుతులముల శుద్ధియైన రసమైనను సంపాదించి సమకూర్చి మూర్ఛనొందింపదగినది. మూర్ఛనచేయువిధము బహుప్రకారములై యున్నది. అందు ("షడ్గుణ గంధకజారణ") మనునట్టి విధానమొకటియున్నది.

ఇది అన్నిటికంటె నుత్తమమయినరీతిగలదగుటచేతను ముందుగా నట్టివిధమే చెప్పబడుచున్నది.

రసగుణబలిజారణం వినాయంనఖలురుజాహరణక్షమోరసేంద్రః।
నజలదకలధౌతపాకహీనః స్ఫుటతిరసాయనతామితిప్రసిద్ధా॥ ౨

తా. రసమును శుద్ధిచేయుట, పూజ, జీర్ణింపజేయుట యను నీపనులు లేకపోయిన పక్షమున రసేంద్రము రోగములహరింప సామర్థ్యముగలది కాకపోవుచున్నది. ఇందుకు దృష్టాంతము సీసము, వెండి, పాకహీనమైతే నేలాగున రసాయనత్వసిద్ధి వానికి గలుగదో అలాగే యీరసమునకును నని యెఱుంగునది.

తన్నిమిత్తకంసికతాయంత్రం ద్వయంకథ్యతే, యథా, నిరవధినిపీడితమృత్ శరాదిపరిలిప్తామతికఠినకాచఘటీమగ్రే వక్ష్యమాణప్రకారరసగర్భిణీంఅథ స్తర్జన్యాం గుళిప్రమాణచిద్రాయా మనురూపస్థాలికాయా దూర్ధ్వపరితస్తాం ద్విత్ర్యంగుళిమితేన నిరంతరాళీకరణపురస్సరం సికతాభిరాపూర్యవర్థమానక ఆరోపణీయః। క్రమతశ్చత్రిచతురాణి పంచషాణివాసరాణి జ్వలనజ్వాలయాపచ నీయమిత్యేకంయంత్రమ్॥ 3

తా. షడ్గుణగంధకజరణము నిమిత్తము రెండుయంత్రములు చెప్పబడుచున్నవి. ఏలాగనంగా గట్టిగా నతిమృదువుగా పుల్లపెంకురాయి జెడ్డలేకుండగా కాటుకలాగు మెత్తగా మర్దించిన మట్టితో పైనపూయబడిన యతికఠినమైనపింగాణి లేక గాజుకుప్పెను (దీనివిధము ముందు జెప్పంబడును) అడుగున తర్జనీ వేలుపట్టదగినంత రంధ్రముగల యొకకుండయందుంచి దానిచుట్టూ రెండుమూడంగుళముల మందముగలుగునట్లు ఇసుకతో కప్పి ఎచ్చటను సందులేకుండాచేసి, మూకుడొకటి దానిపై బోర్లించవలసినది. క్రమముగా 3-౪ గాని ౫-౬ గాని దినములవరకు పచనముచేయగా రసము సిద్ధరసాయనమగుచున్నది. ఇది యొకవిధమైన యంత్రము.

హస్తైకప్రమాణం వసుధాం తన్నిఖాతంప్రాగ్వత్కాచఘటీంనాతిచిపిట ముఖీంనాత్యుచ్చము ఖీంమషీభాజనప్రాయం ఖర్పరచక్రికయాకాచచక్రికయావా నిరుద్ధవదన వివరాం మృణ్మయీంవానిధాయ కరీషైరుపరిపుటోదేయః। ఇత్యన్యయంత్రం॥ అత్రకజ్జలీకరణమంతరేణకేవలం గంధకమపి సామ్యేనసామ్యేనజారయంతి॥ ౪



తా. చేతెడులోతున భూమిలో నొక గొయ్యినిత్రవ్వి అందులో మునుపటివలెనె మిక్కిలి అణగియున్నమూతి గాకుండా మిక్కిలి పొడవైనమూతి గాకుండా శిరాబుడ్డివంటి మూతిగల నొకపాత్రను సంపాదించి దానియందు రసముంచి ఆమూతిమూసికొనునట్లు పింగాణిప్రమిదెయయినను గాజుప్రమిదెయైనను అది లేకుంటె మట్టికుండ ప్రమిదెయైనను నోటిరంధ్రమునుమూసి చీలమన్నుయిచ్చి పైన పిడకలతో పుటము పెట్టవలయును. ఇది యొకయంత్రము. దీనియందు కజ్జలీకరణములేకుండానే కేవల గంధకమునే మెల్ల మెల్లగా మందాగ్నిచేతను జీర్ణంపజేయుదురు. కజ్జలీకరణమనగా, గాటుకపట్టినట్లు దీపముద్వారా గంధకసారమును పట్టుదురు. అట్లు పట్టకుండగానే యీవంటలోనే మందాగ్నివలన గంధకమును జీర్ణంపవచ్చును.

కూపీకోటరమాగతం రసగుణైర్గంధైస్తులాయాంవిభుం।
విజ్ఞాయజ్వలనక్రమేణసికతాయంత్రేశనైఃపాచయేత్।
వారంవారమనేనవిద్ధి విధినా గంధక్షయంసిద్ధయే।
సిందూరాద్యుచితోనుభూయభణితిః కర్మక్రమోయంమయా॥ ౫

తా॥ చెప్పినరీతి పుటముపెట్టిన తరువాత రసము గాజుకుప్పెయొక్క రంధ్రములో ప్రవేశించును. అట్టి రసమును గంధకము 6 రెట్టింపులుపెట్టి డోలాయంత్రమునందారసశ్రేష్ఠమునునిలిపి అగ్నిసెగకొలది పాకమును దెలుసుకొనుచు క్రమముగా మెల్లగా పచనముచేయవలయును. రస సిద్ధికొఱకు పలుమారు లివ్విధముచేతను గంధకక్షయమును దెలుసుకొనుచుండవలెను. దానిని సిందూరించెడిక్రమమును చెప్పుచున్నాను.

రసమంతరేణహింగుళగంధాభ్యామపి సిందూరంసంపాద్యమ్॥

తా॥ పాదరసములేకుండానే యింగిలీకము, గంధకము, వీనిచేతనున్ను సిందూరము సంపాదింపవచ్చును.

(అన్యచ్చ) త్రిగుణమిహరసేంద్రమేకమంశం కనకపయోధరతామ్రపంకజానాం। రసగుణవలిభిర్విధాయపిష్టంరచయ నిరంతరమంబుభిఃకుమార్యాః॥

తా॥ పాదరసము మూడుపాళ్లుపెట్టి ఒక్కొక్కపాలుచొప్పున ఉమ్మెత్త, తుంగముస్త, తెల్లదామర, వీనియొక్క రసములతో ముద్దగాజేసి కలబందరసముతో దట్టమైన ముద్దగాజేయుము. ఇది మఱియొకవిధము.

ఇతి కజ్జలీకరణం.

శనైరాషడ్గుణమిహసమాది వలిజారణేనయోజ్యేయం ।
యోగేప్యష్టిపాచ్యాకజ్జలికార్థంచజారణార్థంచ ॥ ౮

తా॥ మెల్ల మెల్లగా 'షడ్గుణమగు పర్యంతము సమానమైనట్టుగా జీర్ణింపజేయుట వలన కూర్చదగినది. ఈయోగమునందు పిష్టముగా నూరినముద్ద కజ్జలియగు నిమిత్తమును గంధకము జీర్ణించుటకొఱకును నైయున్నది.

ప్రకారోయమధోయంత్రే జ్ఞైవసిద్ధ్యతినపునరూర్ధ్వయంత్రేణ ।
కాచమృత్తికయోఃకూపీ హేమాయఃసారయోఃక్వచిత్ ॥

తా. ఈపైనజెప్పినప్రకారము భూమిలోపలి యంత్రముచేతనే సిద్ధించునుగాని ఊర్ధ్వయంత్రముచేతను సిద్ధింపదు, ఈకాచకుప్పికమృత్తు కుప్పికలయందొకానొకప్పుడుద్ధి సువర్ణమును లోహమునుగూడా జీర్ణింపజేయనగును.

కీలాలాయఃకృతోలేపః ఖటికాలవణాదికః ॥ ౯

తా. రక్తముతో లేపనముచేయబడినలోహమునందు బలపపుపిండియు లవణమును అధికముగాగలిపియుంచి పుటముపెట్టవలయును. (లవణమనగా సైంధలవణము).

అనేనయంత్రద్వితయేనభూరి హేమాదిసత్వాద్యపిజారయంతి ।
యథేచ్ఛమచ్ఛైఃస్వమనోవిచారై ర్విచక్షణాఃపల్లవయంతుభూయః ॥

తా. ఇప్పుడుచెప్పిన యీరెండుయంత్రములచేతను విస్తారముబంగారము వెండి మొదలయినవానిని జీర్ణింపజేయనచ్చును. విద్వాంసులయినవారు వారివారిబుద్ధివికాసముల చేత నిట్టియంత్రకర్మలను వృద్ధిచేయుదురుగాక.

అంతర్ధూమవిపాచితషడ్గుణగంధేనపాచితస్సూతః ।
సభవేత్సహస్రవేధీ తారేతామ్రేభుజంగేచ ॥ ౧౦

తా. అంతర్ధూమముచేత పచనముచేయబడిన తనకంటె ఆరురెట్లయిన గంధకము చేత పాకదశనొందినపాదరసము, (తారమనగా) వెండియందురాగియందు సీసమునందు గల సహస్రదోషములనైనా పోగొట్టగలదు.

బహిర్ధూమోయథా

సూతప్రమాణం సికతాఖ్యయంత్రే దత్వాబలిం మృద్వటితేఽల్పభాండే ।
తైలావశేషోత్రరసంనిదధ్యా న్మగ్నార్ధకాయం ప్రవిలోక్యభూయః ॥ ౧౧



ఆషడ్గుణంగంధక మల్పమల్పం క్షిపేదసౌజీర్ణ వలిర్బలీస్యాత్ ।
రసేషుసర్వేషునియోజితోయ మసంశయం హంతిగదంజవేన ॥ ౧౨
నాగాదిశూల్బాదిభిరత్ర పిష్టీ ర్వాదేషుయోగేషు చనిక్షిపంతి.

తా. సికతాయంత్రమునందు (ఇదే వాలుకాయంత్రము) మృద్భాండము చిన్నదిగాజూచి దానియందు రసమునుంచి నూనెబోసి నూనెలో సగముమునుగునట్లుగా చూచుకొనవలయును. రసముకంటె నారురెట్లెక్కువయయిన గంధకమును కొంచెముకొంచెముగా జీర్ణమగునంతవరకు నుంచుచుండవలయును. ఇట్లు జీర్ణమైనగంధకముగల పాదరసమును సమస్తయోగములందు నుపయోగింపవచ్చును. శీఘ్రముగా రోగములనుకుదుర్చును. సీసముమొదలైనవియు తామ్రముమొదలైనవియు నిట్టే వాదములందును యోగములయందును నిట్టే యుంచుదురు.

స్నుహ్యర్కసంభవంక్షీరం బ్రహ్మబీజానిగుగ్గులుః ।
సైంధవంద్విగుణంమర్ద్యం నిగడోయం మహోత్తమః ॥ ౧౩

తా. కోలజెముడుపాలున్ను తెల్లజిల్లేడుపాలున్ను మోదుగవిత్తులున్ను గుగ్గిలమున్ను దీనికి ద్విగుణము సైంధవలవణమున్ను కలిపి మర్దించవలయును. ఇది యుత్తమమయిన సంకిలివంటిది. రోగమును కట్టివేయుననిభావము.

సర్వరోగహారీ కర్పూరప్రక్రియాయథా.

మారకాంబుయుతసైంధవ మిశ్రః కూపికోదరగతస్సికతయా ।
పాచితోయదిముహు ర్ముహురిత్థం బంధమిచ్ఛతితదైషరసేంద్రః ॥

తా. రసకర్పూరముచేయువిధ మేలాగనగా వేపచెక్కకషాయములో సైంధవలవణముకలిపి యిసుకతోగూడిన కుప్పెయొక్క యుదరమందున్నరసము మాటిమాటికి కనిపెట్టియుండి యీరసముపోయుచు నెమ్మదిగా పచనముచేసినట్టయితె రసము బంధింపబడి కర్పూరముగామారుచున్నది.

మారకావక్ష్యంతే

శుద్ధరసాభావే హింగులురేవలవణేమిశ్రణీయః ।
కిమ్వాఅథస్తాత్ హింగుళుగుడకం పరిత ఉపరిష్టాచ్చలవణం
తంత్రేస్త్రైవశుద్ధి మూర్ధ్వావిధానాత్ ।
ఆత్యంతకేరఖలాలాశ్రుకుపీ అనుత్థానాదప్పుసరస పిండోనిధేయః ।
తాలమిశ్రం చోత్తారకరం । కుష్ఠహారం విశేషేణ ॥

తా. రసమారకవిధులు చెప్పబడుచున్నవి. శుద్ధపాదరసములేకపోయిన పక్షమునందు ఇంగిలీకమును సైంధవలవణమునుగలిపి నూరవలయును. ఇంకను అడుగున నీ యింగిలీకముముద్దబెట్టి దానిచుట్టును దానియూర్ధ్వభాగమందును అంతటను లవణముతోనిండించవలెను. ఈయొక్క క్రియచేతను పాదరసము శుద్ధియగుటయు మూర్ఛనొందుటయు గలుగును గావున రెండుపనులకొకటేక్రియ చెప్పబడినది. మిక్కిలిదీర్ఘములై ప్రసరించెడి నురుగున్ను ఆవిరియున్నుగల ఆకుప్పెనుండి బయలుకుదీయకుండానే యారసపిండమును నీళ్ళలోనుంచవలెను. తరువాత తాళకమును శుద్ధిచేసినదానిని దానియందుంచి పైకితీయవలెను అది కుష్ఠురోగాదులను హరించునట్టి విశేషముగలదు.

ఇతి రసేంద్రచింతామణౌ రససిద్ధాంతప్రకరణే ద్వితీయోధ్యాయః.

---

శ్రీజగద్గురు విశ్వనాథావధూతపరగుర్వర్పణమస్తు.

---

శుభమస్తు.

శ్రీజగద్గురు విశ్వనాథావధూతాయనమః.

ఆంధ్రతాత్పర్యసహిత

# రసేంద్రచింతామణిః.

## రససిద్ధాంత ప్రకరణమ్.

---

అథాతోబంధనాధ్యాయం వ్యాచక్ష్మహే.

స్వాభావికద్రవత్వేసతి వహ్నినానుచ్ఛిద్య మానత్వంమూర్తిబద్ధత్వం।
విపినౌషధిపాకసిద్ధం ఘృతతైలాద్యపి దుర్నివారవీర్యం ।
కిమయంపునరీశ్వరాంగ జన్మాఘనజాంబూనదచంద్రభాను జీర్ణశ్చ ॥
ఏతత్సాదకాన్యూనవింశతిః కర్మాణిభవంతి ॥ ౧

తా. స్వాభావికముగా ద్రవరూపముగానున్నప్పటికిన్ని అగ్నిచేత శోషింపబడకపోవడమున్ను, స్వరూపము బద్ధమైయుండుట అరణ్యసంబంధమైన యోషధులయొక్క పాకమువలన సిద్ధమైయుండును. ఘృతము, తైలము, వీనికంటెఅధికముగా నివారింపశక్యముగాని బలముగలది. ఇది యటులుండుట యాశ్చర్యముకాదు. సాక్షాత్పరమేశ్వరుని శరీరమువలనబుట్టినది బంగారము, వెండి, రాగి మొదలగులోహములను తనలో జీర్ణముచేసికొను సామర్థ్యముగలది. దీనిని సాధించునట్టికర్మలు ౧౮విధములుగలవు.

స్వేదన, మర్దన, మూర్ఛనో, త్థాపన, పాతన, బోధన, నియమన,
దీపనా, నువాసన, మగ్నాదిగ్రాసప్రమాణ, చారణ, గర్భ, ద్రుతి,
బాహ్యద్రుతి, యోగజారణ, రంజన, మారణ, వేధ, భక్షణాని ॥
ఏతానికర్మాణి ॥ ౨

తా. ౧ స్వేదనము- ఆవిరిగలిగించుట, ౨మర్దనము, 3 మూర్ఛనము, ౪ ఉత్థాపనము మరియొకవస్తువులోనుండినదానిని వేరుపర్చుట, ౫ పాతనము-పడునట్లుచేయుట, ౬బోధనము-శుద్ధిచేయుట, ౭ నియమనము-బంధించుట, ౮ దీపనమునగా గుణాభివృద్ధిచేయుట,

౯ అనువాసనము-మరియొక దానితోజేర్చుట, ౧౦ మగ్నాద్రిగ్రాసప్రమాణము-కట్టుకట్టుట, ౧౧ చారణము-జీర్ణముగాగలవస్తువులను గలుపుట, ౧౨ గర్భద్రుతియనగా లోపలిద్రవము ను దీయుట, ౧౩ బాహ్యద్రుతియనగా పయికి కన్పడునట్టిద్రవము, ౧౪ యోగజారణము-యోగమువలన జీర్ణింపజేయుట, ౧౫ రంజనము- సిందూరింపజేయుట, ౧౬ మారణము-స్వరూపమునశింపజేయుట, ౧౭ వేధ-బాధించుట, ౧౮ భక్షించుట, ఇట్లురసమునందు జేయగల కర్మలు.

సంపూజ్య శ్రీగురుం కన్యాం వటుకం చ గణాధిపం ।
యోగినీః క్షేత్రపాలాంశ్చ చతుర్ధా బలిపూర్వకం ॥ ౩

సూతం హరస్య నిలయే సముద్ధర్తుం విధోర్బలె ।
ఖల్లే పాషాణజె లోహె సుదృఢె సారసంభవే ॥ ౪

తాదృశ స్వచ్ఛమసృణ చతురంగుళమర్దకే ।
నిష్పిష్య సిద్ధమంత్రేణ రక్షితం ద్విత్రిసేవకైః ।
భిషగ్విమర్దయేచ్చూర్ణైర్మిళిత్వా షోడశాంశతః ॥ ౫

తా. పాదరసమునుమర్దించునపుడు ముందుగా గురువునుపూజించవలెను, పిమ్మటఒక కన్యకను ఒకబ్రహ్మచారిని పూజించి, పిమ్మట గణాధిపతిపూజ చేయవలెను; తర్వాత యోగినీదేవతలను క్షేత్రపాలకులను నాలుగువిధములుగా బలిపూర్వకముగా పూజలు సల్పవలెను, తర్వాతపాదరసమును శివాలయమునకుదీసికొనిపోయి ఉద్ధరించుటకొరకు మిక్కిలి బలమైన ఖల్వమునందు అనగా ఆఖల్వము పాషాణమయిననుసరే, లోహమయమైననుసరే, దృఢమై మంచి సారముగలిగి స్వచ్ఛముగాను నునుపుగానుండి నాలుగంగుళముల వైశాల్యముగలదిగా నుండవలెను. నూరునట్టిచోటు 4అంగుళములనిభావము. ఇద్దరుముగ్గురు సేవకులచేత (సిద్ధమంత్రముచేతరక్షింపబడినదై) మర్దింపజేయవలయును. వైద్యుడప్పుడప్పుడు దానికిచెప్పినచూర్ణములను ఒక్కొక్కటిగా ౧౬వవంతు వేయుచు నూరించుచుండవలెను.

సూతస్యగాళితైర్వస్త్రైర్వక్ష్యమాణద్రవాదిభిః ।
మర్దయేన్మూర్ఛయేత్సూతం పునరుద్ధాప్యసప్తశః ॥ ౬

తా. పాదరసమును ముందుజెప్పబోవు ద్రవాదులతోమర్దించి వస్త్రగాళితముచేయుచు మర్దించుచు నీలాగున నేడుపర్యాయములు మర్దించిమర్దించి దానియందలి దోషములుపోయినతర్వాతను పరిశుద్ధమైనదానిని మూర్ఛపొందించవలెను. శుద్ధిచేయనిది మూర్ఛనొందించినట్టయితే రోగనివారణకు సామర్థ్యముగలది గాకపోవుచున్నది.



రక్తైశ్చైకానిశాధూమసారోర్ణాభస్మతుంబికైః ।
జంబీరద్రవసంయుక్తైర్నాగదోషాపనుత్తయే ॥ ౭

తా. రక్తమునందును, పసపునీళ్లయందును, కరుమాపపునీళ్ళయందును, బూడిదెగుమ్మడిరసముచేతను, నిమ్మపండ్లరసముతోను, ఈరసములతోమర్దించి వస్త్రగాళితముచేయగా పాదరసమం దిమిడియుండుసీసముయొక్కదోషము పోవును.

రాజవృక్షస్యమూలస్య చూర్ణేన సహకన్యయా ।
మలదోషాపనుత్త్యర్థం మర్దనోత్థాపనే శుభే ॥ ౮

తా. పాదరసమునందుగల మాలిన్యదోషముపోవుటకు రేలచెట్టువేరు చూర్ణముతోనుగూడ పాలవేరుచూర్ణముతోను మర్దనచేయగా మాలిన్యదోషము పోవును. తర్వాత దానినితీసి వేఱుగానుంచవలయును.

కృష్ణదుత్తూరకద్రావైశ్చాంచల్యవినివృత్తయే ।
త్రిఫలాకన్యకాతోయైర్విషదోషాపనుత్తయే । ౯

తా. నల్లయుమ్మెత్తాకురసముతోమర్దించితే చాంచల్యమణగిపోవును. కరకతాళయుసిరికలు-గూడపాల వీనిరసములతోమర్దించితే విషదోషముపోయి శాంతించును.

గిరిదోషంత్రికటునా కన్యాతోయేనయత్నతః ।
చిత్రకస్యచచూర్ణేన సకన్యేనాగ్నినాశనం ॥ ౧౦

తా. గిరిదోషమునుబోగొట్టుటకు శొంఠి పిప్పలి మిరియాలున్ను గూడపాలయున్ను గలిసినరసముతో మర్దనచేయవలయును. దానియందుగల యగ్ని నాశనముకావడమునకు గూడపాల చిత్రమూలము వీనివేళ్ళచూర్ణముతో మర్దించవలయును.

ఆరనాళేనచోష్ణేన ప్రతిదోషంవిశోధయేత్ ।
ఏవంసంశోధితస్సూతః సప్తకంచుకవర్జితః ॥ ౧౧

తా. ప్రతిపర్యాయము వేడిగంజితో కడిగివేయుచుండవలెను, ఈప్రకార మేడుపర్యాయములు కడుగగా సప్తకంచుకదోషములు వదలి పాదరసము శుద్ధిగలదియగును. పాదరసమునకుగల సప్తకంచుకము లెవ్వియనగా: నాగదోషము, మలదోషము, చాంచల్యదోషము, విషదోషము, గిరిదోషము, అగ్నిదోషము, స్వతసిద్ధమైనదోషము దీనిపేరే ఘంటదోషము అనిచెప్పుదురు. యివిసప్తకంచుకములు. ఇవన్నియుచేయగల శుద్ధప్రక్రియ చేసినతరువాత వేడిగంజిలోకడుగుటవలన పరిశుద్ధంబగును.

ఉత్థాపనావశిష్టంతు చూర్ణంపాతన యంత్రకే।
దృత్వోర్ధ్వభాండేసంలగ్నం సంహరేత్పారదంభిషక్ ॥ ౧౨

తా. ఈపైనజెప్పినప్రకారముగా రసమునుతీయగా మిగిలినచూర్ణమునుతీసి పాతన యంత్రమందుంచిన పైభాండమునందు కొంతరసముపైకిజేరును అట్టిరసమునుదీసి వైద్యుడు సంగ్రహించవలెను.

ఇతి మర్దనమూర్ఛితోత్థాపనం.

---

రసంచతుర్గుణేవస్త్రే బధ్వాడోలాకృతం పచేత్ ।
దినంవ్యూషవరావహ్ని కన్యాకల్కేసుకాంజికే ॥
దోషశేషాపనుత్త్యర్థ మిదం స్వేదనముచ్యతే ॥ ౧౩

తా. ఇంకా కొంతదోషశేషమున్నట్టయితే దానిని పోగొట్టునిమిత్తము నాలుగు మడతలువేసిన దిట్టమైనవస్త్రిములోకట్టి డోలాయంత్రమున పచనముచేయవలెను ఈపచన మొకదినముచేయవలెను. అందుకరకతాడియుశిరికలు నేలతాడి చిత్త్రిమూలము గూడపాల ఈవస్తువులనుకల్కముచేసి గంజిలోసహాకల్పి యొకదినముపచనముచేసినతరువాత తీయవలెను. ఇది రసమునకు స్వేదనమనుక్రియ యైయున్నది.

ఇతిస్వేదనవిధిః.

భాగాస్త్రయోరసస్యార్క చూర్ణ్ణవంశంసనింబజం।
మర్దయేచ్ఛ్రివయోగేన యావదాయాతి పిండతాం॥ ౧౪

తా. రసము మూడుపాళ్లుపెట్టి యొకపాలు జిల్లేడువేళ్లచూర్ణము, వెదురుబోడు నిమ్మచెట్టుపండురసముతీసి ఆరసముతో ముద్దకట్టుపర్యంతము మర్దనచేయవలెను.

తంపిండం తలభాండస్థ మూర్ధ్వభాండేజలంక్షిపేత్
కృత్వాలవాలంకేనాపి తతస్సూతం సముద్ధరేత్ ॥ ౧౫
ఊర్ధ్వపాతనమిత్యుక్తం భిషగ్భిస్సూతశోధనే ॥ ౧౬

తా. అట్టిరసముమర్దించినముద్దను క్రిందికుండలోపెట్టి పైనొకకుండనుంచి దానిఅడుగున సన్నరంధ్రములుండవలెను అట్టికుండపైనుండగా దానిలోకొంచెముకొంచెము జలముపోయుచు ఆజలమునిండినతరువాత నొకపాదుగానెద్దియైననుజేసి దానిలో గుమ్మరించవలెను.అనగా నొకపెద్దపళ్లెము లేక తాంబాళముమవంటిదిచాలును.తరువాతదానినుండి సూతమునుబయలుకుదీయవలెను. దీనిపేరు ఊర్ధ్వపాతనమనియెడు సంస్కారమైయున్నది.



ససూతభాండవదన మన్యదిగతి భాండకం।
తథాసంధిర్ద్వయోః కార్యం పాతనత్రయ యంత్రకే॥ ౧౬
యంత్రప్రమాణం వదనాద్గురోర్జ్ఞేయం విచక్షణైః।
రసస్యమానాన్నియ మాత్కథితుం నైవశక్యతే॥ ౧౭

తా. పాతనత్రయయంత్రమందు పాదరసముమర్దించిన ముద్దయుంచినకుండమూతికి రెండవకుండమూతినితగిలించి ఆరెంటికినిసంధికలిపి అనగా చీరమన్నుయిచ్చి యుంచవలసినది. ఆయంత్రముయొక్క ప్రమాణము గురుముఖతః తెలిసికొనవలయును.అప్పడుంచినరసముయొక్కప్రమాణముకొలదిని నియమముకొలదిని జరిగించవలసినదేగాని ఇంత ప్రమాణమని చెప్పుట కెంతమాత్రమును శక్యముకాదు. ఇటుల నూర్ధ్వపాతనవిధి నెఱుంగునది.

ఇత్యూర్ధ్వపాతనం.

నవనీతార్ద్రికంసూతం ఘృష్ట్వాజంభాంభసాదినం।
వానరీశిగ్రుశిఖిభిర్నవాణాసురి సంయుతైః॥
నష్టపిష్టరసంజ్ఞాత్వా లేపయే దూర్ధ్వభాండకే॥ ౧౮

తా. వెన్నపూస అల్లములతోనున్ను నిమ్మపండ్లరసముతోనున్నూ పాదరసము నొకదినమల్లామర్దించి అడుగుభాండమందుంచి, పిన్నదూలగొండమునగ మయూరశిఖి పచ్చగోరింట బల్రక్కసి వీనినన్నిటినినూరి పిష్టమందురసము అనగా నీరు నష్టమైనట్టుతెలిసికొని ఊర్ధ్వభాండమునందు లేపనముచేసి యుంచవలయును.

ఊర్ధ్వభాండోదరం లిప్త్వా అధోగంజలసంభృతం।
సంధిలేపంద్వయోః కృత్వా తం యంత్రంభువిపూరయేత్ ॥ ౧౯
ఉపరిష్టాత్పుటెదత్తే జలేపతతిపారదః।
అధఃపాతనమిత్యుక్తం సిద్ధావైద్యస్సూతకర్మణి॥ ౨౦

తా. ఊర్ధ్వభాగమునందుంచిన భాండముయొక్క లోపలిభాగమునందు లేపనము చేసి (ఈలేపనము వెనుకటి శ్లోకమునందు జెప్పబడినది) అడుగుకుండయందు నీళ్లునిల్పి, పైకుండమూతిని క్రిందికుండమూతిని కలిపి దానిచీలమన్నుయిచ్చి ఆయంత్రమును భూమిలోనిగుంటయందు పూరించవలెను అటుపిమ్మట పైనపుటముపెట్టగా క్రిందిజలములోకి రసముదిగును. దీనిని అధఃపాతనమనెడు సంస్కారమునుగా సూతకర్మవేత్తలు చెప్పుదురు.

ఇత్యధఃపాతనం.

ఘటేరసం వినిక్షిప్య సజలంఘట మన్యకం।
తిర్యఙ్ముఖంద్వయంకృత్వా తన్ముఖం రోధయేత్సుధీః ॥ ౨౧
రసాధోజ్వాలయే దగ్నిం యావత్సూతో జలంవిశేత్।
తిర్యక్పాతన మిత్యుక్తం సిద్ధైర్నాగార్జునాదిభిః ॥ ౨౨

తా. ఒకఘటమునందు పాదరసమునుంచి నీళ్లు నిండాగలయొకకుండను దానిపైయడ్డముగానిల్పి దానినోరులు మూసివేయవలెను. ఇట్లుంచి రసముంచిన కుండక్రింద జ్వాల వెలిగించగా నందలిరసము జలమునందూర్ధ్వముగానెగిరిచేరును. అంతరసము జలమునందు జేరులాగునజేయగా నంతయు జేరినతర్వాత దానిని నీళ్లనుండితీసివేయవలెను. ఇది తిర్యక్పాత మనెడుసంస్కారమైయున్నది. దీనిని సిద్ధనాగార్జునాదులు పేర్కొనిరి.

ఇతి తిర్యక్పాతనవిధిః.

మిశ్రితౌచేద్రసే నాగ వంగౌ విక్రయహేతునా।
తాభ్యాంస్యాత్కృత్రిమోదోష స్తన్ముక్తిః పాతనత్రయాత్ ॥ ౨౩

తా. పాదరసమునందు విక్రయమునిమిత్తము సీసమును తగరమును కల్పుదురు. వానిచేత కృత్రిమదోషము గలిగినరసమును ఇప్పుడుచెప్పిన పాతనత్రయమువలనను శుద్ధిగలుగునట్లుచేయవలయును. ఈపాతనత్రయములో నాగవంగములు రసమునుండి విడిపోయి బాగుపడును.

ఏవంకదర్థిత స్సూతః షండత్వ మధిగచ్ఛతి।
తన్ముక్తయేస్య క్రియతే బోధనం కథ్యతేహితత్ ॥ ౨౪

తా. ఈలాగున దోషయుక్తముగాచేయబడిన సూతమునకు షండత్వమని యొకదోషముగలుగును. ఆషండత్వదోషనివృత్తి కొరకు బోధనమనియెడు సంస్కారము చెప్పబడును.

విశ్వామిత్రకపాలేవా కాచకుప్యామథాపివా।
సృష్టాంబుజంవినిక్షిప్య తత్రతన్మజ్జ నావధి ॥ ౨౫
పూరయేత్త్రిదినం భూమ్యాం రాజహస్త ప్రమాణతః।
అనేనసూతరాజోయం షండభావం విముంచతి ॥ ౨౬

తా. విశ్వామిత్రకపాలమందైనా లేక కాచకుప్పియందునైనను పాదరసమునుంచి గజముప్రమాణముగల గోతియందుంచి అది మునిగిపోవునంతపర్యంతము మూడుదినముల



వరకు నీళ్లుపూరించుచుండవలయును. ఈలాగునచేయఁగా పాదరసమునకు షండభావమనెడిదోషమును విడుచును. షండభావమనగా నిద్రావస్థవంటిది. ఇట్టిసంస్కారమువలన రసమునకాభావము పోయి జాగ్రదవస్థవచ్చును. విశ్వామిత్ర కపాలమనఁగా పింగాణికళాయితోచేసినపాత్రవిశేషము ఇదిన్ని కాశీకుప్పెవంటిదేను.

మతాంతరము.

లవణేనామ్లపిష్టేన హండికాంతర్గతంరసం।
ఆచ్ఛాద్యామ్లజలం కించిత్క్షిప్త్వా స్రావేణరోధయేత్ ॥
ఊర్ధ్వం లఘుపుటందేయం లబ్ధశ్వాసోభవేద్రసః ॥ ౨౭

తా. ఉప్పు, చింతపండు కలిపి ముద్దగాజేసి కాచకుప్పెయందు నుంచబడినరసమును అచ్ఛాదనచేసి చింతపండుతో కలిపినయుదకమును కొంచెముకొంచెము పోయుచుమూతినిబిగించి, పైన లఘువైనపుటము వేయగా రసమునకు షండావస్థవదలి శ్వాసగలదికాగలదు (ఔషధయోగ్యముకాగలదు.)

మతాంతరము.

కదర్థనేనైవనపుంసకత్వ మేవంభవేదస్య రసస్యపశ్చాత్।
వీర్యప్రకర్షాయచ భూర్జపత్రే స్వేద్యోజలే సైంధవచూర్ణగర్భే ॥

తా. సీసము, తగరము, కల్పుటచేతను చెడునట్లుచేయబడిన పాదరసమునకు నపుంసకత్వము గలుగును, దానికి వీర్యప్రకర్ష కలిగెకొఱకు భుజపత్రపుపత్రమందు సైంధవలవణముగలిసిన జలమునందు స్వేదనముచేయదగినది.

ఇతిబోధనం.

సర్పాక్షీచించికారన్యా భృంగార కనకాంబుభిః।
దినంసంస్వేదిత స్సూతో నియమాత్స్థిరతాంవ్రజేత్ ॥ ౨౯

తా. సర్పాక్షిచెట్టు, చింతపండు, కలబంద, గుంటకలగర, ఉమ్మెత్త, వీనిరసములతో నొకదినము స్వేదనమివ్వబడిన పాదరసము నియమముగా స్థిరత్వమును బొందును.

ఇతి నియమనం.

కాశీశంపంచలవణం రాజికామరిచానిచ।
భూశిగ్రుబీజమేకత్ర టంకణేన సమన్వితం ॥ ౩౦
ఆలోడ్యకాంజికే డోలా యంత్రే పాకాద్దినైస్త్రిభిః।

దీపసంజాయతేసమ్యక్ సూతరాజస్య జారణే ॥
అథవాచిత్రకద్రావైః కాంజికేత్రిదినం పచేత్ ॥ ౩౧

తా. అన్నభేది, పంచలవణములు, ఆవాలు, మిర్యాలు, నేలములకవిత్తులు, వెలిగారము, ఇవన్నికలిపి గంజిలోమేళనముచేసి మూడుదినములవరకును పచనముచేయ వలయును. ఈలాగునజేయగా పాదరసమునకు దీపనముగలుగును. మఱియొక పక్షమునందు చిత్రమూలపువేళ్లరసముచేతను గంజిలో మూడుదినములు పచనముచేయవలయును అప్పుడు రసమును చిత్రమూలము రసములో పచనము చేసినందువలన దీపనముగలుగును ఇట్లుదీపన సంస్కారము చెప్పబడినది.

ఇతిదీపనం.

దీపితంరసరాజంతు జంబీరరససంయుతం ।
దినైకంధారయేత్ ఘర్మే మృత్పాత్రేవాశినోద్భవేత్ ॥ ౩౨

తా. పైయట్లు దీపనము గలుగజేయబడిన రసరాజమును నిమ్మపండ్లరసములో గలిపి ఒకదినము ఎండయందుంచవలెను ఆయుంచడము మట్టికుండయందుంచి వాసినకట్టి యుంచవలెను. ఇట్లుంచుట అనువాసన మనెడుసంస్కారము.

ఇత్యనువాసనం.

జారణాహిపాతనగాల నవ్యతిరేకేణ। ఘనహేమాదిగ్రాసపూర్వక పూర్వావస్థాపన్నత్వం కించ ఘనహేమాదిలోహ జీర్ణస్య కృతక్షేత్రీకరణానామేవ శరీరిణాం భక్షణేధికార ఇత్యభిహితం ఫలంచాస్య స్వయమీశ్వరేణోక్తం ॥ ౩౩

తా. జారణ మనేసంస్కారము అనగా, ఊర్ధ్వపాతన అధఃపాతన తిర్యక్పాతన, గాలనములనెడు సంస్కారములు గాక, సువర్ణము మొదలయినలోహములను గ్రాసము చేసినపూర్వావస్థత్వము నొందుటయే, సువర్ణాదిలోహములు జీర్ణింప జేసికొనిన రసమును భక్షించుటయందు క్షేత్రీకరణముచేసికొనినట్టి మనుజులకేగాని యధికారము లేదనికూడా యెఱుంగవలయును. ఇందులఫలమును ఈశ్వరుఁడు స్వయముగానె చెప్పియున్నాడు. క్షేత్రీకరణమనగా రసమును సప్తకంచుక వివర్జితముచేసి ఘంటదోషమును నివారణ చేసికొని యథాస్థితిగా రసమునుంచుకొనుట యని తాత్పర్యము.

సర్వపాపక్షయేజాతే ప్రాప్యతే రసజారణా । తత్ప్రాప్తౌప్రాప్త మేవస్యాద్విజ్ఞానంముక్తిలక్షణం ॥౩౪ ॥ మోక్షాభివ్యంజకందేవి జారణా



సాధకస్యతు । ఖల్లంతుపిండికాదేపి రసేంద్రోలింగముచ్యతే ॥ ౩౫ ॥ మర్ద నంబంధనంచైవ గ్రాసంపూజావిధీయతే । యావద్దినానివహ్నిస్థో జారణే ఘార్యతేరసః ॥ ౩౬ ॥ తావద్వర్షసహస్రాణి శివలోకేమహీయతే। దినమేకంరసేంద్రస్య యోదదాతి హుతాశనం । ద్రవంతితస్యపాపాని కుర్వన్నపి నలిప్యతే ॥ ౩౭

ఇత్యాదీన్య పర్యవసానాన్యేవ.

తా. సమస్తదోషములు పోయినంగాని రసజారణ పొందబడదు. అట్టి రసజారణము సంభవించేనేని ముక్తిలక్షణమైన విజ్ఞానము సంభవింపఁగలదు. ఈజారణమును సాధించువానికి మోక్షము సులభప్రాప్యము. ఖల్వమొకపానవట్టమువంటిది అందుంచిన రసమే యొకలింగమువంటిది దానికి మర్దనము బంధనమును దానికి యోగ్యమైనపూజ చేయుటవంటిది. ఎన్నిదినములగ్నియందు పచనమగుచుండునో ఎవనిచేత నా రసము జారణమునందు ధరియింపబడునో అన్నివేలసంవత్సరములు శివలోకమందు వాఁడు పూజింపబడును. ఈ రసేంద్రమున కొకదినమునం దగ్నితాపమునిచ్చినవానికి పాపములన్నియు నశించిపోవును. చేసినపాపములు వానికి నంటవు. ఈ మొదలయినవి పర్యవసానములు కానేకావు.

అజారయంతః పరిహేమగంధం వాంఛంతిసూతాత్ఫలమప్యుదారం। క్షేత్రాదనుప్తాదపి సస్యజాతం కృషీవలాస్తేభిషజశ్చమందాః॥

తా. రసము ననుసరించి వ్యాపించి యున్నహేమాది సంబంధమును జీర్ణింపచేయక రసమువలన గొప్పఫలమును మందులైన వైద్యులుకోరడము ఎట్టిదనగా క్షేత్రము మంచిదైనను దానియందు బీజములను విత్తక కృషిచేయువారు ఫలమును కోరినట్టిదైయుండును.

శుద్ధగంధేషుజీర్ణేషు శుద్ధాచ్ఛతగుణాధికః ।
షడ్గుణేగంధకే జీర్ణే రసేభవతి రోగహా ॥ ౩౯

తా. శుద్ధమయిన గంధకములు జీర్ణములయిన తరువాత రసము శుద్ధియైనదానికంటె నూరురెట్లెక్కువయై యున్నది, రసముకంటె నారురెట్లయిన గంధక రసమునందు జీర్ణముకాగా నా రసము రోగహరమైన దగుచున్నది.

అవశ్యమిత్యువాచేదం దేవీంశ్రీభైరవస్స్వయం ।
తస్మాచ్ఛతగుణో వ్యోమసత్వే జీర్ణేతుతత్సమే ॥ ౪౦

తా. శ్రీకాలభైరవస్వామి తనయొక్క దేవినిగురించి చెప్పినదేమనగా అభ్రకము యొక్క సత్వమందు జీర్ణమయ్యేనేని ఇదివరకు చెప్పినదానికంటెను నూరురెట్లు అధిక గుణము గలుగును.

తాప్యఖర్పరతాళాది సత్వేజీర్ణె గుణానహః।
హేమ్నిజీర్ణెసహస్రైక గుణసంఘప్రదాయకః॥ ౪౧

తా. హేమాక్షీకము, కఘరి, తాళకము వీనియొక్క సత్వములందు జీర్ణమయ్యే నేని గుణాధిక్యము గలదగును. సువర్ణమునందు జీర్ణమయ్యేనేని సహస్రగుణములు గలదై రసము ప్రసిద్ధినొందును.

దేవ్యారజోభవేద్గంధో ధాతుశ్శుక్రం తథాభ్రకం।
ఆలింగనేసమర్థౌ ద్వౌ ప్రియత్వాచ్ఛివరేతసః॥ ౪౨
శివశక్తి సమాయోగాత్ ప్రాప్యతేపరమంపదం।
యథాస్యాజ్జారణావహ్నేః తథాస్యాద్గుణదోరసః॥ ౪౩
వజ్రకంటక వజ్రాగ్రం వృద్ధమష్టాంగుళంమృదా॥

తా. పార్వతీదేవియొక్క రజస్సు గంధకమైయున్నది ఆమె ధాతువు అభ్రకమై యున్నది ఈరెంటికిని శివరేతస్సయిన పాదరసము ప్రియమగుటవలన నాలింగనమునందు సమర్థము లగుచున్నవి. శివునియొక్కయు పార్వతీదేవియొక్కయు శక్తిసమారోపణము వలన పరమపదము గలుగును. అగ్నియందు ఎంతవరకు జారణముగల్గునో ఆజారణమును బట్టి రసము గుణము నిచ్చునదగును.

విలిప్యగోకరీషాగ్నౌ పుటితం తత్రశోషితం
త్ర్యహంవజ్రే వినిక్షిప్తే గ్రాసార్థె జాయతేరసః॥ ౪౩

తా. పల్లేరు-కోలజెముడు-రాతిపువ్వు వీనిచూర్ణముతో నెనిమిది యంగళముల మందముగా మట్టిలోనూరి, మేది, ఆవుల సంబంధమైన పిడకలతో పుటమువేయవలెను ఆ పుటము మూడుదినములు వజ్రమూషయందుంచి వేయవలెను అటుపిమ్మట రసము రోగికి యివ్వడమునకు దగినట్టియోగ్యత గలది యగుచున్నది.

గ్రసతేగంధహేమాది వజ్రమత్వాది కంక్షణాత్॥

తా. ఇటుల పరిశుద్ధముగా జేయబడిన రసము - గంధకము-సువర్ణము మొదలైన వానిని క్షణములో జీర్ణమగునట్లు చేయును.



మూర్ఛాధ్యాయోక్త షడ్గుణబలిజీర్ణో పిష్టికోద్ధితరసః
ఖల్లేఽత్యంతబుభుక్షితో ఘనహేమవజ్రాదిత్వరిత
మేవగ్రసతీత్యర్థః॥ ప్రకారః.

తా. మూర్ఛాధ్యాయమునందు జెప్పిన షడ్గుణబలిచేత జీర్ణమై నూరిన ముద్దవలన బయలుదేర జేసిన రసము ఖల్వమందుంచ బడినదై మిక్కిలి ఆకలిగొనిన దానివలె గంధకము సువర్ణము వజ్రము మొదలైనవానిని శీఘ్రముగా హరించునని దీని తాత్పర్యముయొక్క ప్రకారము.

ఏతత్ప్రక్రియా ద్వయమపికృత్వా వ్యవహరంత్యన్యే।

తా. ఈ చెప్పిన రెండువిధముల క్రియలనుకూడాజేసి కొందఱు వ్యవహరించు చున్నారు.

సతుత్థటంకణస్వర్జి పటుతామ్రేత్యహోషితం।
కాంజికంభావితంతేన గంధాఢ్యంచరతిక్షణాత్॥ ౪౪
విడేషకాంజికేక్షిప్తో రసస్స్యాద్గ్రాసలాలసః।
గ్రసతేసర్వలోహాని సర్వసత్వానివర్జకం॥ ౪౫

తా. మైలతుత్తము వెలిగారము సర్జక్షారము చేదుపొట్ల తామ్రభస్మము ఇవన్ని చూర్ణించి ఆచూర్ణమును మూడుదినములు గంజిలో భావనచేసిన తర్వాత ఒకవాసన గలదై యుండును, అంతకుమునుపు చేసియున్న రసపిష్టమును ఆ గంజియందు వేయుగా నందు తేలిన రసము భక్షణయోగ్యమగును.అప్పుడు,రసము సమస్తలోహముల నుగ్రసించును వజ్రము మొద లైనవానినిగూడా జీర్ణింపజేయును. ఇటుల గ్రాసయోగ్యరసము చేయువిధముజెప్పబడినది.

ఇతి గ్రాసయోగ్యరసకథనం.

గ్రంథాంతరే.

శంఖచూర్ణంరవిక్షీరై రాతపేభావయేద్దినం।
తత్రజంబీరజద్రావైర్దినైకంధూమసారకం॥ ౪౬
సౌవర్చలమజామూత్రైర్భావ్యంయామ చతుష్టయం।
కంటకారీచసంక్వాథ్యా దినైకంనర మూత్రకైః॥ ౪౭
సర్జక్షారంతింత్రిడీకం కాశీసంచ శిలాజితు।
జంబీరోత్థద్రవైర్భావ్యం పృథగ్యామ చతుష్టయం॥ ౪౮

తా. శంఖచూర్ణమును జిల్లేడుపాలలో దడిపి యొకదినమునందు ఎండలో భావన చేయవలయును, తర్వాత దానిని నిమ్మపండ్లరసముతో నొకదినమున్ను కరుషూపపు నీళ్లతో నొకదినమున్ను మర్దన చేయవలెను, అంతటదానికి శుద్ధియగును. సౌవర్చలవణమును దెచ్చి మేకపంచితములో నాల్గుఝాములు భావన చేయవలసినది. నరమూత్రముచేత నేలములక సమూల మొకదినము కషాయముగా కాచి దానితో సజ్జక్షారము యవక్షారము అన్న భేది శిలాజిత్తు వీటినిమర్దించి ప్రత్యేకముగా నొక్కొక్కటి నాలుగేసి ఝాముల ప్రకారము భావన చేయవలయును. (పిమ్మట.)

నిస్తుషం జలపానంచ మూలకానాం ద్రవైర్దినం। సైంధవంటంకణంగుంజాం దినంశిగ్రు జటాంభసా ॥ ౪౯ ॥ ఏవంసర్వం సమాంశంతు మర్ద్యం జంబీరజద్రవైః । తత్సర్వంరక్షయేద్యత్నా ద్విడోయం వడవానలః॥ ౫౦ ॥ అనేనమర్దితస్సూతః సంస్థిత స్తప్త ఖల్లకే। స్వర్ణాదిసర్వలోహాని సత్వాని గ్రసతేక్షణాత్ ॥ ౫౧ ॥ మూలకార్ద్రక వహ్నీనాం క్షారంగోమూత్ర గాలితం। వస్త్రపూతంద్రవంగాంధ్యాం గంధకం తేనభావయేత్ ॥ ౫౨ ॥ శతవారంఖ రేఘర్మం విజ్ఞేయం హేమజారణే ॥ ఏవం విడంతరాణ్యపి తంత్రాన్తరాదనుసర్తవ్యాని॥ ౫౩ ॥ ఇతి విడకథనం.

తా. పొట్టుదీసిన నెవ్వరిసంబంధమైన క్షారమును (దీనినే యవక్షారమందురు) ముల్లంగి దుంపలరసముతో నొకమర్దించియుంచవలెను, తర్వాతను సైంధలవణము వెలిగారము గురుగింజలవేరును సమభాగములుగా జేర్చి మునగచెట్టుచెక్క రసముతోనున్ను పిమ్మట నిమ్మపండు రసముతోనున్ను మర్దించి ఆ అన్నిటినిన్ని యత్నమువలన రక్షించియుంచవలయును. దీనిపేరు బడబానలబిడమని యందురు. ఇట్టి ప్రతిపదార్థముచేతను తప్తఖల్వమందు పాదరసమును మర్దించవలెను. అట్టి మర్దనలనుబొంది శుద్ధమైనరసము సువర్ణము మొదలైన సర్వలోహములను అన్నిటిబలములను క్షణములో గ్రసించును. ముల్లంగిదుంపలయొక్కయు అల్లముయొక్కయు చిత్రమూలముయొక్కయు క్షారములను గోమూత్రమునందు కల్పి వస్త్రిగాళితముచేసిన గాంధియందు గంధకమును భావనచేయవలయును. ఇటుల నూరుపర్యాయములు గంధకమునుభావనచేసి యెండించి శుద్ధిగలుగజేయగా నప్పుడాగంధకము సువర్ణమును జీర్ణింపజేయును. ఇట్లు బిడ విధానముచెప్పఁబడియె.

చతుష్షష్ట్యం శకంహేమ పత్రంమాయూర మాయునా। విలిప్తం తప్తఖల్లస్థె రసేదత్వా విమర్దయేత్ ॥ దినంజంబీరతోయేనం గ్రాసేగ్రాసేత్వయంవిధిః ॥ ౫౪। శనైస్సంస్వేదయే ద్దూర్వ్యా వధ్వాసపటుకాం జికే॥



తా. రసములో ౬౪రవ వంతు బంగారమును దెచ్చి నెమలిచేదు దానికి పూతపూసి తప్తఖల్వమందున్న రసమునందుంచి మర్దనచేయవలెను. ఆమర్దన నిమ్మపండ్ల రసముతో నొకదినము చేయవలెను. ఎప్పుడు పాదరసమునుభక్షించదలచినను నిదియేవిధిగా నేర్పడవలసినది. ఒకకన్యచేతను నారసమును వేడివేడిగంజియం దుంపించి మెల్లగా దానికి శుద్ధినిగలుగఁజేయవలయును.

భాండకేత్రిదినంసూతం జీర్ణఖల్లంసముద్ధరేత్ ।
అధికేతుజలేతత్ర పునస్స్వేద్యస్సమావిధిః ॥ ౫౫

తా. అట్టిపాదరసము నొకభాండమందుంచి జీర్ణమైనట్టు తెలిసికొని ఖల్వమును దీసివేయవలెను, అందు జలమధికమయ్యేనేని తిర్గి స్వేదము గలిగించవలెను. చెయ్యవలసినవిధియంతయు సమానమె యయియున్నది.

ద్వాత్రింశత్షోడశాష్టాంశ క్రమేణ వసుజారయేత్ ।
రూప్యాదిషుచసత్వేషు విధిరేవం విధస్స్మృతః ॥ ౫౬

తా. ముప్పదిరెండవ యంశముగాని పదియారవ యంశగాని యెనిమిదవవంతుగాని క్రమముగా సువర్ణమును జీర్ణింపజేయవలయును. రూపముగలిగించిన నాశెములయందును ఇదేవిధము చెప్పబడినది.

చుల్లికాలవణంగంధ మభావే శిఖిపిత్తతః ।
ఇతిస్వర్ణరూప్యాది సర్వసత్వజారణెవిధిః ॥ ౫౭

తా. పెట్టుప్పున్ను గంధకమున్ను ఇవిలేకపోతే, నెమలిచేదువల్లనున్ను బంగారము వెండి మొదలయిన యన్నిలోహములనున్ను జీర్ణింపజేయగలవిధియై యున్నది.

ఆజాశకృత్తుషాగ్నిశ్చ ఖాలయిత్వాతువిక్షిపేత్ ।
తస్సోపరిస్థితంఖల్లం తప్తఖల్లమితిస్మృతం ॥ ౫౮

తా. మేకపెంటికలున్ను ఊకయున్ను కలిపి రాజవేసి అదియంతా బాగాకాలేదాకా ఉండి, తర్వాత దాని నొకవైపునకుదీసి ఆతప్తమయినచోట ఖల్వమునుంచి దానియందేదైనా మర్దించవలయును. అప్పుడాఖల్వమునకు తప్తఖల్వమని వ్యవహారము గలిగియున్నది.

శశ్వద్భూతాద్యుపాత్తస్య ఖర్పరచ్ఛిద్రసంస్థితా । పంకమూషాజలేతస్యాం రసోష్టాంశవిడావృతః ॥ ౫౯ ॥ సరుద్ధోలోహపత్ర్యాధ

ధ్మాతో గ్రసతి కాంచనమ్। వాలుకోపరిపుటః యుక్త్యా మహాము
ద్రయా చ నిర్వాహః ॥ ౬౦

తా. అప్పుడప్పుడు సంపాదించిన సంస్కారమునకు కుప్పెయొక్క రంధ్రములయందుంచబడిన పంకమువలన జేయబడినమూస జలమందుంచబడెనేని దానియందు నెనిమిదవయంశము మాలిన్యముతో నావరించబడినరసము తేలును, ఆరసము ఇనుప కొల్మియందూదెడి తిత్తితో నూదబడినదై మాలిన్యము వదలిపోవును, అట్టిరసము బంగారునుసహితము జీర్ణము చేయగలదు. వాలుకాయంత్రమునందలి పుటము యుక్తితోడను మానముతోనున్న నిర్వహించవలయును. ఈలాగున నిది చేయుట కచ్ఛపయంత్ర మనంబడును.

ఇతి కచ్ఛపయంత్రం.

ఇయత్యేవ రసాయత్వపర్యవసితః। కింతు వాదస్య న ప్రాధాన్యం। సంప్రత్యుభయోరేవ ప్రాధాన్యేన న జారణోచ్యతే ॥ యథా ॥ ఘనరహితబీజజారణసంప్రాప్తి సిద్ధికృతకృత్యాః। కృపణాః ప్రాప్య సముద్రం వరాటికాలాభసంతుష్టాః। విన్నైకమభ్రసత్వాన్నాన్యో రసపక్షకర్తనసమర్థః। తేన నిరుద్ధప్రసరో నియమ్యతే వధ్యతే సుఖం రక్తపీతంచ ॥ ౬౧

తా. ఇదే రసము సంపాదించుటయందు పర్యవసానమైయున్నది. వాదము ప్రాధాన్యము కాదు, రెండును ప్రధానములనిన పక్షమునకు దానికి జారణత్వమే లేదు. ఏలాగనంగా, బలములేని బీజమును జారణము చేయుట సిద్ధిపొందినంతమాత్రమున కృతకృత్యులమయితిమని తలంచువారు కృపణులై సముద్రముదగ్గరకు వెళ్లి యొకగవ్వ దొరికితే, సంతోషించిన వారివంటివారు రసముయొక్క చాపల్యమణంచుటయందు సమర్థమైన దొకయభ్రకము తప్ప మఱియొకటి కాదు. ఆయభ్రకముచేత నిరోధింపబడిన ప్రసారముగలదైన రసము కట్టబడును. రక్తపైత్యాదులను ప్రశాంతినొందించును.

హేమార్థే కృష్ణం, కృష్ణం హేమశరీరయోః॥

తా. కృష్ణాభ్రక శబ్దములోని కృష్ణశబ్దము సువర్ణవాచకము. అందుకు నిఘంటువులో కృష్ణశబ్దము బంగారునందును శరీరమందును వర్తించుననియున్నది.

తారకర్మణి తచ్ఛుక్లం కాచకిట్టం సదా త్యజేత్ ।
త్రుటిశో దత్వా ముదితం సోష్ణఖల్లేఽభ్ర హేమలోహాది ॥
చరతి రసేంద్రః క్షితి ఖగ రేతస జంబీర బీజపూరాద్యైః ॥ ౬౨



తా. వెండిని జారణము చేయుకర్మయందు ఆయభ్రకము తెల్లదిగానుండవలయును శ్వేతాభ్రకమని యర్థము, ఈజారణకర్మలయందు గాజుసంబంధమైన చిట్టము నెల్లప్పుడును విడిచిపెట్టవలెను, చిట్టముండెనేని జారణముకావని తాత్పర్యము. ఉష్ణమైన ఖల్వమందు అభ్రకము, సువర్ణము వెండి మొదలయిన లోహాదికము కొంచెముకొంచెముగా ఖల్వమందు వేయుచుండగా రసేంద్రము సంతోషించినట్టుగా చలించును. అట్టిసమయమున అంటుప్పు, మైలతుత్తము శుద్ధిచేసినవి వేసి, నిమ్మపండ్లరసము మాజీఫలములరసము వీనితో మర్దనము చేయవలయును.

పూర్వసాధితకాంజికేనాపి.

ఇదివరకు చెప్పియున్న ప్రకారము సాధించియున్న గంజితోనున్ను మర్దింపవలెను.

అభ్రకజారణమాదౌ గర్భద్రుతిజారణం చ హేమ్నోంతే। యో జానాతి న వాదీ వృథైవ సోఽర్థక్షయం కురుతే ॥ ౬౩ ॥ వ్యోమసత్వం సమాంశేన తామ్రసత్వేన సంయుతం । సాకల్యేనచ ర్దేవి గర్భద్రావీ భవేద్రసః ॥ ౬౪ ॥ ఏవం హేమాభ్రతారాభ్రాదయః స్వస్వనిపుణైర్నిర్వ్యూఢాః ॥

ప్రయోజనమవలోక్య ప్రయోజ్యాః.

తా. ముందుగాను అభ్రకమును జీర్ణింపజేయడమునున్ను అందులోనున్న తళుకును జీర్ణింపజేయడమునున్ను ఎవడు తెలుసుకొనడో వాడూరక వాదించువాడేగాని క్రియనెఱుగక వ్యర్థముగా ధనవ్యయము జేసికొనును. అభ్రకముయొక్క సత్వమున్ను తామ్రముయొక్క సత్వమున్ను సమభాగములుగా గలిపి యంతయు రసముతో మర్దింపవలయును; అది యప్పుడు మర్దింపగా దానిగర్భమందుగల కాంతిభాగమును దీసివేయును. ఈప్రకారము కృష్ణాభ్రక శ్వేతాభ్రకాది ధాతువులను వానివానియందు నిపుణులయినవారలు నిర్వహించి వానివాని ప్రయోజనముల నెఱింగి యుపయోగపరచవలయును.

కమలఘనమాక్షికాణాం చూర్ణం సమభాగయోజనమితి। తచ్ఛుంబాభ్రం శీఘ్రం చరతి రసేంద్రో ద్రవతి గర్భే ॥ గర్భద్రుతిమంతరేణ జారణైవ న స్యాత్ ॥ ౬౫

తా. తామరదుంప తుంగముస్తలు హేమమాక్షికము వీనిని సమభాగములు గూర్చి శ్వేతాభ్రకమును మర్దించగా రసేంద్రము దానిగర్భమునందు ప్రసరించును. గర్భమునందు రసద్రవణము లేకుండా దానికి జారణము కానే కాదు.

---

క్షితి, ఖగ రేతస శబ్దములకు వ్రాసిన యర్థము విషయమింకను నాలోచించవలయును.

### అథ తల్లక్షణమాహ.

వహ్నివ్యతిరేకేఽపి రసగ్రాసీకృతానాం లోహానాం ద్రవత్వం గర్భ
ద్రుతిః

తా. దానిలక్షణమును జెప్పుచున్నాడు - అగ్ని తప్తముకాకుండానే రసమునకు గ్రాసముగాజేయబడిన లోహములకు ద్రవముగలుగుటయే గర్భద్రుతియనంబడును.

బీజానాంసంస్కారః కర్తవ్యస్తాప్యసత్వ సంయోగాత్। తేనద్రవం
తిగర్భే రసరాజస్యామ్ల వర్గయోగేన ॥ ౧౬ ॥ శిలయానిహితం
నాగం తాప్యంవాసింధునాహితం। తాభ్యాంతుమారితం బీజం
సూతకేద్రవతిక్షణాత్ ॥ క్షారారనాళమూత్రేషు స్వేదయేత్త్రిది
నంభిషక్ ॥ ౧౭

### ఇతి డోలా జారణం

తా. హేమాక్షికములయొక్క భస్మసంయోగమువలన బీజసంస్కారము చేయదగినది, అందువలన రసరాజముయొక్క గర్భద్రావణమును ఆమ్లవర్గసంయోగముచేతను (ఆమ్లవర్గమనగా నిమ్మ, మాధీఫలము, పులిచింత, పులిచెంచలి, పుల్లప్రబ్బ, వీనియొక్క రసములనిభావము) చేయవలయును. మరియు, మనశ్శిలచేతనుంచబడిన నాగముగాని హేమాక్షికముగాని సైంధవలవణముచేత సంపాదింపబడినదై యీరెండిటిచేతను మారణము చేయబడిన బీజము క్షణములో పాదరసమందు ద్రవించును. క్షారము, గంజి, మూత్రములయందుమూటియందును మూడుదినములు స్వేదనము గలుగజేయవలయును.

### ఇది డోలాజారణవిధానము.

క్రమేణానేనడోలాయాం జార్యంగ్రాసచతుష్టయం ॥
తతః కచ్ఛపయంత్రేణ జ్వలనే జారయేద్రసమ్ ॥ ౧౮

తా. ఈక్రమముగా రసమునకు గ్రాసములు నాలుగున్ను డోలాయంత్రమునందు జీర్ణింపఁజేయవలయును. తర్వాత కచ్ఛపయంత్రముతో నగ్నియందురసమును జారణము చేయించవలయును.

### గ్రాసవిశేషలక్షణాన్యాహ.

చతుష్షష్ట్యంశకగ్రాసా కుండధారీభవేద్రసః।
జతుకాచద్వితీయేతు గ్రాసయోగ్యాసురేశ్వరి ॥ ౧౯



గ్రాసేనతుతృతీయేన కాకవిష్ఠాసమోభవేత్ ।
గ్రాసేనతుచతుర్థేన దధిమండసమోభవేత్ ॥ ౨౦

### అన్యక్షుర్జరత్వంనలిఖితం.

తా. ౬౪వ అంశమునుగ్రసించుటవలన రసము కుండధారికాగలదు. ద్వితీయగ్రాసమునందు లక్కవలెనగును. ఓపార్వతీ, తృతీయగ్రాసమునందు కాకిరెట్టవలెనగును, చతుర్థగ్రాసమునందు పెరుగుమీది మీగడవలెనగును.

(ఇతరమతమైన క్షుర్జరత్వము లిఖింపబడలేదు.)

భగవద్గోవిందపాదాస్తు కలాంశమేవగ్రాసంలిఖంతి। యథాపంచభి
రేభిర్గ్రాసైఘనసత్వం జారయిత్వాఽడా। గర్భద్రావణనిపుణో జార
యతిబీజంకలాంశేన ॥౨౧॥ తన్మతేచతుష్షష్టి చత్వారింశత్త్రింశద్విం
శతిషోడశాంశాః పంచగ్రాసాః ॥

తా. భగవత్పాదులైన గోవిందభిషగ్వరులు ౧౬వ యంశమే గ్రాసమును వ్రాసినారు. ఏలాగనఁగా ఇట్టిగ్రాసములైదింటిలో దేనిచేతనైనా ఘనసత్వమును జీర్ణింపజేసి గర్భభాగమును ద్రవింపజేయసమర్థుఁడైనవాఁడు కలాంశము(౧౬వభాగము)చేత బీజమును జీర్ణింపజేయగలడు. ఆమతమునందు ౬౪వభాగము ౪౦వభాగము ౩౦వ భాగము ౨౦వభాగము ౧౬వ భాగమునని ఇవి పంచగ్రాసములని యెఱుంగవలయును.

వాస్తూకైరండకదళీ దేవదాళీపునర్నవాః।
వాసాపలాశనిచుళ తిలకాంచనమోక్షకాః ॥ ౨౨
సర్వాంగఖండం సచ్ఛిద్రం నాతిశుష్కంశిలాతలే।
దగ్ధంకాండంతిలానాంచ పంచాంగం మూలకస్యచ ॥ 23
ప్లావయేన్మూత్ర వర్గేణ జలం తస్మాత్పరిష్ఠితం।
లోహపాత్రే పచేద్యంత్రే హంసపాకాగ్నిమానవిత్ ॥ ౨౪
బాష్పాణాం బహుదానాచ్చ బహూనాముద్గమోయదా।
తదాకాశీశసౌరాష్ట్రీ క్షారత్రయకటుత్రయం ॥ ౨౫
గంధకంచసితో హింగు ర్లవణాని షట్తథా।
ఏషాంచూర్ణంక్షిపేద్ద్వి లోహసంపుట మధ్యతః ॥ ౨౬
సప్తాహంభూగతం పశ్చా ద్ధార్యస్తు ప్రచురోవిడః।
అత్రసకలక్షారైశ్చసామ్యంతిలకాండానాంనిత్యనాథపాదాలిఖంతి॥

తా. చక్రవర్తిచెట్టు, ఆముదపుచెట్టు, అరటిచెట్టు, దేవతాళపుచెట్టు, గలిజేరుచెట్టు, అడ్డసరపుచెట్టు, మోదుగచెట్టు, గన్నేరుచెట్టు (లేకప్రబ్బచెట్టు) నువ్వుచెట్టు, ఉమ్మెత్తచెట్టు, మొక్కపుచెట్టు, ఈఅన్ని చెట్లయొక్క వేళ్లున్ను నువ్వుచెట్లకాడలు నలగకొట్టి బాగాఎండకమునుపుకాల్చి భస్మముచేసి అదియును, ముల్లంగిచెట్టుసమూలము పంచాంగములలోనున్న చూర్ణముచేసి గోమూత్రము మేకమూత్రము నరమూత్రములందు నానవిచ్చి నీళ్లుపిడిచివేసి ఇనుముపాత్రయందు యంత్రమందు పచనము చేయవలయును. ఈపాకము హంసపాకాగ్నిప్రమాణము నెఱింగి పచనముచేయవలసినది. వండునప్పుడ నేకపర్యాయము లావిరివచ్చునట్లు చేసిచేసి చాలాఆవురులువచ్చినప్పుడు కాశీసము, వేగిచెక్క లేకుంటె దుంపరాష్ట్రియు, క్షారత్రయము (సర్జక్షారము యవక్షారము ఉత్తరేణిక్షారము) కటుత్రయము, (శొంఠిపిప్పలిమిర్యాలు) గంధకము నేలతాడిగడ్డ, ఇంగువ ౬ లవణములు, (సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము, కాచలవణము, సురాకారము, సముద్రలవణము) వీటియొక్క చూర్ణమును లోహసంపుట మధ్యమునందుంచవలయును. ౭ దినములవరకు భూమిలోనిక్షేపించి యుంచవలయును. అప్పుడుధరింపదగిన బిడముకాగలదు ఇందు సకలక్షారములతో సమానముగా తిలకాండములుండవలయునని నిత్యనాధులవారు లిఖించుచున్నారు.

ఖర్పరేసి కతాచూర్ణం కృత్వాతస్యోపరిక్షిపేత్ ।
తత్పరంఖర్పరేతత్ర శనైర్మృద్వగ్ని నాపచేత్ ॥ ౭౭
పాంసపాక సమాఖ్యాతం తంత్రతంతద్వార్తికోత్తమైః ।
పూర్వోక్త బిడోప్యత్రయోజ్యః ॥ ౭౮

తా. కుప్పెయందు ఇసుకి మెత్తగా నూరి దానిమీదవేయవలెను తరువాత ఆకుప్పెయందు మెల్లగా మృదువయినయగ్నితో పచనము చేయవలయును ఇదిహంసపాకముయొక్క తంత్రమని వార్తికోత్తములుచెప్పిరి. ఇంతకు పూర్వము చెప్పినబిడమునున్ను ఇందులో జేర్చవలయును.

ఇంకనుబిడములుచెప్పబడును.

గోమూత్రేగంధకంఘర్మే శతవారంవిభావయేత్ ।
శిగ్రుమూలద్రవైస్తద్వ ద్దగ్ధశంఖంవిభావయేత్ ॥ ౭౯
ఏతద్గంధకశంఖాభ్యాం సమాంశైర్బిడసైంధవైః ।
ఏతర్ద్విమర్దితసూతో గ్రసతేసర్వలోహకం ॥ ౮౦



తా. గంధకమును గోమూత్రమునందు ౧౦౦ పర్యాయములు ఎండలో భావనచేయవలయును. పిమ్మట ౧౦౦ పర్యాయములు మునగచెట్టువేళ్ళరసములో భావనచేయవలయును ఆలాగునకాల్చిన శంఖమునున్ను భావనచేయవలయును. గంధకము,శంఖమును నీలాగున భావనచేసినపిమ్మట వీటిరెంటితోసమాంశలుగా బిడాలవణము, సైంధలవణమున్ను జేర్చి వీనితో పాదరసమునుమర్దనచేసితి మేనియాపాదరసము సమస్తలోహములనుగ్రసించివేయును.

టంకణంశతధాభావ్యం ద్రావైఃపాలాశవృక్షజైః ।
బిడోవహ్నిముఖోనామ హితోయం సర్వజారణే ॥ ౮౧

తా. వెలిగారమును మోదుగచెక్కరసముతో నూరుసార్లు భావనచేయవలయును, అది వహ్నిముఖమనెడుపేరుగల బిడముగానయి యన్నిటిని జీర్ణింపజేయగల దగుచున్నది.

భావయేన్నిచుళక్షారం దేవదాలీదళద్రవైః ।
ఏకవింశతివారంతు బిడోయంసత్వజారణే ॥ ౮౨

తా. గన్నేరుచెట్టుక్షారమును దేవతాళపుఆకులయొక్క రసములతో ౨౧ పర్యాయము మర్దనచేయగా నగునట్టిబిడము లోహములను జీర్ణింపజేయగలదు.

మూలకార్ద్రకవహ్నీనాం క్షారంగోమూత్రగాలితం ।
వస్త్రపూతం ద్రవంగ్రాహ్యం గంధకంతేనభావయేత్ ॥ ౮౩

తా. ముల్లంగి, అల్లము, చిత్రమూలము, దీనియొక్క క్షారమును గోమూత్రములో కలిపి దానిని వస్త్రములోవడియకట్టి యాద్రవముతో గంధకమును భావనచేయవలయును.

శతవారంఖలేఘర్మే బిడోయంహేమజారణే ॥

తా. ౧౦౦ పర్యాయములు పైనజెప్పినద్రవములోమంచియెండలో భావనచేయఁగా నట్టి గంధకబిడము సువర్ణమును జీర్ణింపజేయుటకు సమర్థమగును.(ఏవంబిడాంతరాణ్యనుసంధేయాని) ఇతిబిడాః॥ఈలాగుననె బిడాంతరము లూహింపవలయును. ఇట్లు బిడములు చెప్పబడినవి.

జంబీరబీజపూరక చాంగేరీవేతసామ్లసంయోగాత్ ।
క్షారాభవంతిసుతరాం గర్భద్రుతిదారణేశస్తాః । ౮౪

తా. నిమ్మ, మాదీఫలము, పులిచింత, పుల్లప్రబ్బలి, వీనియొక్క సంయోగమువలన క్షారములగుచున్నవి. వీనివలన రసగర్భమునందలి మాలిన్యపుదోషమును బోగొట్టుటకు ప్రశస్తములయినవి. ఇతిక్షారాః ॥ క్షారవర్గము ముగిసెను.

## అధరంజనం.

తారకర్మణ్యన్యన తథాప్రయోగోదృశ్యతే। కేవలంనిర్మలం తామ్రం వాపితం వదనేనతు ॥౮౪॥ కురుతేత్రిగుణాజీర్ణం లాక్షారసనిభంరసం। గంధకేనహతంనాగం జారయేత్కమలోదరే। ఏతస్యత్రిగుణేజీర్ణే లాక్షాభో జాయతేరసః ॥౮౫॥

తా. ఇకను రసమును రజింపజేయురీతియేలాగనగా, తారకర్మయందు ఇట్టి ప్రయోగము కనపర్చబడలేదు. కేవలము నిర్మలముగా చేయబడిన తామ్రమును ముఖమునందుంచబడినదై దానిని జీర్ణముచేసి రసము ఎఱ్ఱబడును. గంధకముచేత జీర్ణింపబడిన సీసమును కమలాగ్నియందు జీర్ణింపజేయును. ఈప్రకారము మూడుపర్యాయములు చేయగా రసము లత్తుకవలె నెఱ్ఱబడును.

ఏతత్తునాగసంధానం రసాయనకర్మణి। కింవాయథోక్త సిద్ధబీజో పరిత్రిగుణతామ్రమాత్తరే నాన్యద్బీజం। సమజీర్ణం స్వతంత్రేణై వరంజయతి। కూలటీహతకరిణా వా రవిణావా తాప్యగంధకహతేన। దరదనిహతశిలయావా త్రివ్యూఢం హేమతద్బీజం పలినావ్యూఢం కేవలమార్కమపి॥౮౬॥

తా. నాగమును సంధానముచేయుట రసాయనకర్మయందు మాత్రమెసంధానము చేయుదురు. చెప్పినరీతిగా సిద్ధబీజమయినపిమ్మట త్రిగుణముగా తామ్రముగ్రసింపబడినప్పుడు వేఱొకకారణములేదు. సమజీర్ణావస్థయందు,స్వతంత్రముగానే రక్తిమవర్ణముగలదగును, నేలయుసిరిక-నేలములక (లేక) వాకుడు-జిల్లేడు-హేమాక్షికము-గంధకము వీనిని (సమభాగముగా) మర్దించిగాని, ఇంగిలీకము మణిశిలలతో మర్దించిగాని యీమూడువిధములలో నేవిధముచేతనైనను రసమునుజీర్ణించుకొనును. కేవలగంధకము జిల్లేడుపాలతో భావనచేయబడినదానితోనైనను రసము మర్దించినట్లయితే కార్యకరమగును.

## అథతారబీజం.

కుటిలంవిమలాతీక్ష్ణం సమచూర్ణంప్రకల్పయేత్ ।
పుటితంపంచవారంతు తారే బాహ్యాంశనైర్ధమేత్ ॥ ౮౭
యావద్దశగుణంతత్తు తావద్బీజంభవేచ్ఛుభం ।
సత్వంతారోద్భవంబద్ధం సమంకృత్వాతుకామయేత్ ॥ ౮౮



తా. కుటిలమనగా కటుకరోహిణి-సంబరేణి-మిరియాలు ఇవి సమభాగాలుచూర్ణముచేసి తారములోకల్పి భూమిమీదను ఐదుపర్యాయములు పుటముపెట్టవలయును. యెంతవరకు ౧౦ రెట్లగునో యంతవరకు పుటములిచ్చేనేని అది మంచిరసమగును, అనగా బీజశక్తిగలుగును. ఇట్లు తారమువలనగలిగిన సత్వమును (భస్మమును)తీసి రసముతో సమముగాజేర్చి యుపయోగింపవలయును.

తచ్చూర్ణంవాహయేత్తారే గుణాన్యేవహిషోడశ ॥ ప్రతిబీజమిదం శ్రేష్ఠం సూతకస్యనిబంధనం। చరణాత్సారణాచ్చైవ సహస్రాంశేనవిధ్యతి ॥ ౮౯ ॥ వంగాభ్రంవాహయేత్తారే గుణానిద్వాదశానిచ । ఏతద్బీజంసమేచూర్ణే శతవేధీభవేద్రసః॥ ౯౦ ॥ నాగాభ్రంవాహయేత్తారే హేమ్నిద్వాదశగుణానిచ ॥ ౯౧॥

తా. ఇదివరకుచెప్పినచూర్ణమును తారభస్మమునందు జేర్చితే ౧౬ గుణములుగలదగును. ప్రతిబీజమునందును రసశుద్ధిబంధనముల విషయమై యిది శ్రేష్ఠమయినది.మర్దనవలనను స్రవింపజేయుటవలనను సహస్రవిధముల వేధించుచున్నది. వంగముఅభ్రకమును తారభస్మమునందువహింపజేయవలయును.అది ద్వాదశ(౧౨)గుణములుగలది. ఇట్టిబీజమును సమానమైనచూర్ణమునందు రసము బంధింపబడెనేని ౧౦౦ రోగములనైనను జయించి యారోగ్యముగలిగించును. నాగము అభ్రకము కలిసి తారమునందు మిళితముచేయగా నట్టితారము సువర్ణమునకు ౧౨ గుణముల గుణమునిచ్చును.

## బీజనిర్వాదం.

ప్రతిబీజమిదంశ్రేష్ఠం పారదస్యనిబంధనం। మాక్షికేణ తంతామ్రం నాగంచరంజయేన్ముహుః ॥ ౯౧॥ తంనాగంవాహయేద్బీజె ద్విషోడశగుణానిచ। బీజనిర్వాదంవరంశ్రేష్ఠం నాగబీజం ప్రకీర్తితం। సమాచారితమాత్రేణ. సహస్రాంశేనవిధ్యతి ॥ ౯౨

తా. పాదరసము బంధించుటలో అన్నిబీజములకన్నను నిదిశ్రేష్ఠమయినది. ఏదనగా తామ్రము హేమాక్షికములతోమర్దించి నాగమును(సీసమును)సిందూరింపజేయవలెను. అట్టినాగసిందూరమును ౧౬ రెట్లుబీజమునందుంచవలయును. ఇది-నాగబీజమని చెప్పబడుచున్నది.సమముగా దానిని ప్రయోగించిన మాత్రముచేత సహస్రరోగములనైనా వేధించును.

### అథాంజనార్థం సారణార్థంచ తైలం.

మంజిష్ఠాకింశుకంచైవ ఖదిరం రక్తచందనం। కరబీజం దేవదారు సరలోశజనీద్వయం॥ ౯౨॥ అన్యానిరక్తపుష్పాణి పిష్ట్వాలాక్షారసేనతు। తైలంవిపాచయేత్తేన కుర్యాద్బీజాదిరంజనం॥ ౯౩

తా. ఇకను అంజనమునిమిత్తమున్ను సారణమునిమిత్తమున్ను తైలము చెప్పబడుచున్నది. మంజిష్ట, మోదుగ చెక్క, చంద్ర చెక్క, రక్తచందనపు చెక్క, గన్నేరు, దేవదారు చెక్క, మద్ది చెక్క, మండపసుపు, కస్తూరిపసుపు, ఇంకా ఎఱ్ఱగా పుష్పించిన పుష్పములు కొండమామిడి చెక్క రసముతో నీవస్తువులన్నియును నూరి ఆముద్దతో నూనె కలిపి పచనము చేయవలయును. దానివలన బీజాద్యంజనము చేయవలయును.

ద్విగుణైరక్తపుష్పాణాం రక్తపీతగణస్యచ।
క్వాథచతుర్గుణం క్షీరం తైలమేకం సురేశ్వరి॥ ౯౪

తా. ఎఱ్ఱనిపుష్పములు ద్విగుణముగా జేర్చి ఎఱుపుపచ్చనగానుండు పుష్పజాతిన్ని చేర్చి కషాయముగా గాచి దానికి నాలుగురెట్లు పాలున్ను ౧ రెట్టి నూనెయున్ను పోసి తైలశేషముగా గాచి దానిలో

జ్యోతిష్మతీకరంజాఖ్య కటుతుంబీసముద్భవం। పాటలాకాకతుండ్యంబు మహారాష్ట్రీరసైఃపృథక్॥౯౫॥ భేకసూకరమేషాహి మత్స్యకూర్మజలౌకసాం। వసయాచైకయాయుక్తం షోడశాంశైస్సవేషితైః॥౯౬॥ మూలతాకులమాక్షీక ద్వంద్వమేలాపకౌషధైః। పాచితంగాలితంచైవ సారణాత్తైలముచ్యతే॥ ౯౭

తా. మెఱుపుతీగెచెట్టు- పులిగోరుచెట్టు - చేదుఅనపచెట్టు - వీనిచెక్కలరసమున్ను, కలిగొట్టుచెట్టు-కాకిదొండ-దుంపరాష్ట్రిము-వీనిరసములతో వేరువేరుగానున్ను కప్ప-పంది-మేక-త్రాచుపాము-చేప-తాబేలు-మొసలి-మొదలయిన జలచరములు-వీనిచేదులతో నొక్కొక్కసారిగానున్ను ౧౬వ భాగము వేసి లెస్సగా మర్దించి, కురువేరు-ఆకుపత్రి-హేమాక్షికములు-సన్నయేలకులు-పెద్దయేలకులు-శొంఠి వీనికషాయము తీసి దానిలో పచనమును చేసి వడియబోసి దానిని సారణమునకుదేగా దానివలన రసము సర్వదోషములున్ను విడిచి పరిశుద్ధిగలదగుచున్నది.



అత్రగంధర్వతైలమపి రసహృదయస్వరసాత్। ఊర్ణాటంకణగిరిజతుమహిషీస్వర్ణాక్షిమలఇంద్ర ఇంద్రగోపకర్కటకాః। ద్వంద్వమేలాపకౌషధాని॥

తా. ఇందు గంధర్వమనెడు మృగ(దుప్పిజాతి)ముయొక్క తైలము అనగా కొవ్వున్ను రసహృదయగతదోషముల నణగించును. నాభి-వెలిగారము-శిలాజిత్తు-మహిషాక్షి-మాక్షికాలు - చిట్టమూండూరము-పాపరచెట్టు, ఆర్ద్రపురుగులు-పీతలు - ఇవిద్వంద్వమేలాపకౌషధము లను పేరులోనివి.

### అథాపరం.

యథాప్రాప్తైశ్శ్వేతపుష్పై ర్నానావృక్షసముద్భవైః। రసంచతుర్గుణంయోజ్యం కంగులీతైలమధ్యతః॥౯౮॥ పచేత్తైలావశేషంతు తస్మింస్తైలేనిషేచయేత్। ద్రావితంతారబీజంతు ఏకవింశతివారకం। రంజితంజాయతేతత్తు రసరాజస్యరంజనం॥ ౯౯

తా. అన్ని జాతుల చెట్లనుండి తెల్లనిపుష్పములను సంపాదించి యవన్నియు రసము తీసి కంగులీతైలముకంటె పెరరెట్లుగా నా తైలమం దుంచవలయును. కంగులీతైలమనగా కొఱ్ఱిల వల్లదీసినచమురు. దానిలో తెల్లపుష్పాలరసము దానికంటె ౪ రెట్లుపోయ్యవలయును. దానిని తైలశేషముగా గాచవలయును. అట్టితైలమందు ఇదివరకుచెప్పినరీతిగల ద్రవయుక్తమైన తారబీజమును ౨౧సార్లు భావనజేయగా రసము సిందూరించి యౌషధయోగ్యమగును.

కుటిలేబలమత్యధికం రాగస్తీక్ష్ణే చపన్నగేస్నేహః। రాగస్నేహబలానితు కమలేనిత్యంప్రశంసంతి। బలమాస్తేఏకసత్వేజారణరాగాః ప్రతిష్ఠితో స్తీక్ష్ణే। బంధశ్చసాధలోహే క్రమేణమధనాగరంగగతం॥౧౦౦॥

తా. కుటిలమనగా తగరము. దానియందు బలమధికము. ఉక్కునందు రాగమధికము. సీసమునందు స్నేహము (అనగా నైగనగ్యము, లేక కాంతి)అధికము. కమలమునందు రాగస్నేహబలములు మూడునుగలవు. కమలమనగా నిఱ్ఱికొవ్వునందు గలవని ప్రశంసింతురు. ఒకదానియందు బలము, ఒకదానియందు జారణరాగములు-ఉక్కునందుబంధము-సారము లోహమునందు మధనము తగరమునందు బలమునుగలవు.

### అథమారణోచ్యతే.

అంధమూషాతుకర్తవ్యా గోస్తనాకారసన్నిభా। సైవచ్ఛిద్రాన్వితామధ్యా గంభీరాసారణోచితా॥ అస్యామేవమూషాయాం తత్తైలమపగ

తకల్కం విమలమాపూర్య మస్మిన్నధికమధస్తాద్ద్రుత బీజప్రక్షేపసమకాలమేవ సమావర్జనీయః। సూతవరస్తదను సద్యోమూషాననమాచ్ఛాదనీయంప్రతత్తైలాక్తఖండప్రంధిబంధేన అరుణాసితబీజాభ్యాం అశ్వనాసారకర్ణౌమిళితంచేత్ సారితః సమ్యక్సంయమితః విజ్ఞాతవ్యః। ప్రతిసారితస్తు ద్విగుణబీజేన తత్తదనుసారిస్తు త్రిగుణేనాత్రత్రివిధాయామేవసారణాయామరుణాసితకర్మణోః క్రోమణార్థమీషదీషత్స్వన్నగవంగావిక్షాపణీయావితి॥

తా. గోస్తనాకారముతోనుండున ట్లొకయంధమూషను నిర్మింపవలయును. దానికి మిక్కిలిసన్నముగా పాదరసము క్రిందికిదిగునంతటిరంధ్రము చేయవలెను. అట్టిమూషయందిదివరకు చెప్పిన రీతిగలతైలమును దానియందుండు మడ్డి,మకిలి,తీసివేసి నిర్మలముగాజేసియామూషయందుపూరించి అంతకుముందే దానిక్రింపద్రవింపజేసిన తారబీజమును నీమూషయందు తైలముంచుటకుగానుంచి దానిలోబీజద్రవమున్ను మూషలోతైలమున్ను ఒక్కసారిగానే యేర్పడవలయును. దానియందు సంస్కృతపాదరసమునుంచి మూషనోరునుమూసివేయవలయును. ఈతైలముతోగూడిన రసబంధముచేత ఎఱ్ఱ, నల్లనిఅయిన బీజముచేతను అశ్వనాసారకర్మతోమిళితమైతే ప్రసరించినరసములెస్సగా బంధింపబడినదని తెలుసుకొనందగును. ఇట్లుమూడువిధముల సారణమునందును నల్లపడుట ఎఱ్ఱబడుటయు నైనరసమునందు శుద్ధిచేసినతగరము-సీసము కొంచెము కొంచెముగా చేర్చదగినవి.

సారితోజారితశ్చైవ పునస్సారితజారితః।
సప్తసంకలికాయోగాత్ కోటివేధీభవేద్రసః॥ ౧౦౧

తా. ఏడుపర్యాయములు సారణజారణములను బోధించుటవలన నిష్కృష్టమైనరసము కోటిరోగములనైనను నివారణచేయగలదు.

ఇత్యాదీనికర్మాణి పునః కేవలం ఈశ్వరానుగ్రహసాధ్యత్వాత్ నప్రపంచితాని॥

తా. ఈలాగంటియోగములుచేయుట నలవిగావు. కేవలము ఈశ్వరానుగ్రహముగలవానికే సాధ్యములగును. గావుననిందు విస్తరించి వివరింపలేదు.

శిలయానిహితోనాగో వంగమాతాళకేశుద్దేన
క్రమతఃపీతశుక్లేక్రామణమేతత్సుసందిష్టం॥ ౧౦౨

తా. మణిశిలతో గలసిన సీసమున్ను తాళకముతో గలసిన వంగమున్ను క్రమముగా పసిమి వర్ణముగాను తెలుపువర్ణముగాను నుండును. ఇది క్రామణమని చెప్పబడును.



అథఖేటమార్గేణ జారణకంజనే.

ఖేటకంస్వర్ణసంతుల్యం సమావర్తంతుకారయేత్। మాక్షికం కాంతపాషాణం శిలాగంధం సమంసమం॥ ౧౦౩॥ భూనాగైర్మర్దయేద్యామం వల్లమాత్రం వటీకృతం। ఏషా విడవటీఖ్యాతా యోజ్యాసర్వత్రజారణే॥ ౧౦౪

తా. పాదరసము సువర్ణము సమానముగా గలియ నూరవలెను, పిమ్మట హేమాక్షికము-కాంతము-పాషాణము-గంధకము-ఇవన్ని సమభాగాలు గూర్చి వానపాములతో గల్పి యామమాత్రము మర్దించవలయును, పిమ్మట వటుకలుగాజేసి యుంచవలయును. ఇది రసమును జీర్ణింపజేయుటప్పు డుపయోగింపవలయును. ఇది విడవటియని పేరు గలదియగును.

ఇతిజాగణార్థంవిడవటీ.

సింధూర రసయోగః.

దరదం మాక్షికంగంధం రాజావర్తం ప్రవాళకం। శిలాతుల్యాంచకంకుష్ఠం సమచూర్ణం ప్రకల్పయేత్॥ ౧౦౫॥ వర్గాభ్యాంపీతరక్తాభ్యాం కంగులీతైలకైస్సహ। భావయేద్దివసాన్పంచ సూర్యతాపే పునః పునః॥ ౧౦౬॥ జారితంసుతఖేటంచ కల్కేనానేనసంయుతం। వాలుకాహండిమధ్యస్థం శరావపుటమధ్యగం। త్రిదినంపాచయేచ్చుల్ల్యాం కల్కందేయం పునఃపునః॥ ౧౦౭॥ రంజితోజాయతేసూతః శతవేధీనసంశయః॥ ౧౦౮

తా. ఇంగిలీకము హేమాక్షికములు గంధకము రాజావర్తము పగడపు చూర్ణము మణిశిల కంకోష్టము ఇవన్ని సమభాగాలుగా గూర్చి చూర్ణమును చేయవలయును. పీతవర్గము రక్తవర్గముల చేతనున్ను కొఱ్ఱకషాయము తైలములతో గూడానున్న ౫ దినముల పర్యంతము ఎండలో మాటిమాటికిని శోషింపఁజేయవలయును (అనగా నొకదినమున నెండిన చూర్ణమును మరల తైలాదికములో నుంచుచు నంతయు నినుకువరకును నెండించుచుండవలయును) ఈప్రకారము జీర్ణింపజేసిన పాదరసమును పైనజెప్పిన కల్కముతో గల్పి యొకహాండియందుంచి వాలుకాయంత్రంబునందు శరావపుటమందుంచి మూడు దినములు పాచనము చేయవలయును. పచనము చేయునపుడు కల్కమునుంచుచు రావలయును. ఈలాగున జర్గించిన రసము ఎఱ్ఱనిదై సింధూరించును. ఇట్టి రససింధూరము నూరు రోగములనైన హరించును. సంశయములేదు.

రసదరదతాప్య గంధకమనశ్శిలాభిః క్రమేణవృద్ధాభిః।
పుటమృతశుల్బంతారే త్రివ్యూఢంహేమకృష్టిరియం॥ ౧౦౯

తా. పాదరసము ఇంగిలీకము హేమాక్షికము గంధకము మణిశిల రాతిపువ్వు వీనితో పుటములుపెట్టిన తామ్రభస్మము రజతభస్మము ఈమూడున్ను త్రివ్యూఢమని పేరు గలదియు వివర్ణమును జీర్ణింపజేయునదియునైన హేమకృష్టియను నౌషధమయి యున్నది.

అష్టానవతిభాగంచ రూప్యమేకంచహాటకం।
సూతకే నచవేధస్స్యాచ్ఛతాంశ విధిరీరితః॥ ౧౧౦

తా. ౯౮ భాగములు వెండియున్ను ౧ భాగము బంగారమున్ను ౧ భాగము పాదరసమున్ను గలిగినట్లైతే ఇది శతాంశ విధియని చెప్పబడుచున్నది.

చంద్రస్యైకోనపంచాశ త్తథాశుద్ధస్యభాస్వతః।
వహ్నారేక శ్శంభురేకః శతాంశ విధిరీరితః॥ ౧౧౧

తా. శతాంశవిధిని మరియొక రీతిగా జెప్పుచున్నాడు. వెండి ౪౯ భాగములు శుద్ధిచేసిన తామ్రము ౪౯ భాగములు సువర్ణము ౧ భాగము పాదరసము ౧ భాగముగా నిది యొక శతాంశవిధి చెప్పబడినది.

ద్వావేవరజతయోని తామ్రయోని త్వేనోపచర్యతే। ఏవంసహస్రవేధాదయో జారణబీజవశా దనుసర్తవ్యాః॥ చత్వారః ప్రతివాపాస్సలాక్షయా మత్స్యపిత్తభావితయా। తారేవా శుల్బేవాతారారిష్టోత దనుక్రమేణముదితః॥ సిక్థక పరివేష్టితో దేయః॥ ౧౧౨

తా. ఈ శతాంశవిధులు రజతయోని యనియు తామ్రయోనియనియు రెండువిధములుగా జెప్పబడి యున్నవి. ఇటులనే సహస్ర వేధాదులున్ను జారణముజేయు బీజవశమువలన ననుసరింప దగినవి. ప్రతివాపములు నాలుగు విధములు. చేపచేదుచే నానబెట్టబడినట్టియు వెండియందుగాని తామ్రమందుగాని జీర్ణింప జేసినట్టియు రసప్రతివాపములు తారారిష్టమనియు తారకృష్టమనియు తారమందు రెండువిధములు. తామ్రారిష్టమనియు తామ్రకృష్టమనియును తామ్రమందు రెండువిధములు. ఇటులచేయునట్టి ప్రతివాపము లన్నియును తేనెమైనముతో పరివేష్టించి పుటమివ్వదగినది.



అతివిద్రుతే తస్మిన్వేధ్యోసౌ దండవేధేన। తదనుసిద్ధ తైలేనాప్లావ్యభస్మా వచ్ఛాదనపూర్వకం। అవతార్య సాంగశైత్యపర్యంత ముపేక్షితవ్యమితి॥ ౧౧౩

తా. ఈప్రకారము లెస్సగా కరిగించినదానిని కర్రతో మర్దన చేయవలయును. ఆమర్దనవలన వచ్చిన తైలముతో తడపి పైన బూడిదను కప్పి సాంగశీతలాన దింపవలయును. వేడిచల్లారువరకుంచవలెననుట.

సిద్ధంరసేనయద్ద్రవ్యం పక్షౌహం స్థాపయేద్భువి।
తతఆనీయనగరే విజానీ తవిచక్షణః॥ ౧౧౪

తా. ఇట్టి రసముచేత సిద్ధమైన యాద్రవ్యమును ౧౫ దినములవరకు భూమిలో స్థాపన చేసియుంచి తర్వాత పట్టణమునకు తీసికొనివచ్చి నేర్పుగల వైద్యుడు దానిని తెలిసికొనవలయును.

సమర్పిత సైన్ధవకోటరే భృశంవిధాయపిష్టం సికతాసుతప్తిషు॥
విశుద్ధ గంధాదిభిరీషదగ్నినా సమస్తమశ్నా త్యశనీయమీశజః॥

తా. పైనచెప్పిన రససిద్ధ ద్రవ్యమునుదెచ్చి సైంధవ కోటరమునందుంచి (వావిలిచెట్టు తొఱ్ఱలో) తప్తమయిన యిసుకయందుంచిన ఖల్వములోనూరి శుద్ధిచేసిన గంధకము మొదలయిన వానితో మందాగ్నియందు పచనముసేయగా శుద్ధిపొందిన రసము సమస్తమును హరించుకొనును. అవి ఏవనగా సువర్ణ రజతతామ్రాదులు.

లోహంగంధం టంకణంధ్మాతమే తత్తుల్యైశ్చూర్ణైర్భానుభేకాహిబద్ధైః। సూతంగంధం సర్వసామ్యేన కూప్యామీషత్సాధ్యం చాత్రనోవిస్మయద్ధ్వం॥ ౧౧౬

తా. లోహము గంధకము వెలిగారము ఇవి శుద్ధిచేసినవి సమానభాగాలుదెచ్చి చూర్ణముచేసి తామ్రము చపలము తెల్లతెగడ వీనితోగూర్చి పాదరసము గంధకము అన్నిటితో సమానముగాచేర్చి కుప్పెయందుంచి మందాగ్నిని పచనముసేయగా సర్వరోగములను సాధింపవచ్చును. ఈవిషయమై విస్మయమేమియు నక్కరలేదు.

సిద్ధసూతః కల్కః.

కర్షాష్టగ్గణ కజ్జలీహారిరసైర్గంధస్యచద్వారజః। సిద్ధాఖ్యం సకలైఃకృతం పల్రమథద్వైత్రైశ్చలోహైః శ్రితః। భూయోగంధ మతంచతుర్దశ

పుటై స్స్యాదింద్రగోపారుణం। తత్తారేమధునాపుటైన ధమనే నార్కచ్ఛవీ మీహతే॥ ౧౧౭॥ కర్షాహతి బహుత్వమాత్ర విశ్రాంత తయాతమ ఇతి యావత్ కర్మాస్యత్రిధాపత్ర లేపేన ॥

తా. తాండ్రచెట్టు వేళ్ల కెనిమిదిరెట్లు కసువేసున్ను మానిపసుపు వేళ్లరసముల చేత నున్ను రెండుపాళ్లు మంచిగంధపు పొడుమున్ను ఈ అన్నివస్తువుల పలప్రమాణముల చేతనున్ను ౨-౩ లోహములతో గలసినది సిద్ధకల్క మనంబడును. తిరిగి గంధకముతో నీ చూర్ణమును ౧౮ పుటములుపెట్టగా నారుద్రపురుగు వర్ణముగా సింధూరించును. దానిని వెండిచూర్ణముతో తేనెలోమర్దించి పుటమువేయగా సూర్యోదయకాంతివంటి దగును ఈ కర్మపత్రలేప క్రియచేతను మూడువిధములయి యున్నది.

ఇతిసిద్ధచూర్ణకల్కః

ఇతి తృతీయోధ్యాయః.

---

శ్రీ విశ్వనాథావధూత పరగుర్వర్పణమస్తు.

శుభమస్తు.

శ్రీ జగద్గురు విశ్వనాథావధూతయేనమః.

ఆంధ్రతాత్పర్యసహిత

# రసేంద్రచింతామణి.

## రససిద్ధాన్తప్రకరణమ్.

---

తాలతామ్ర శిలాగంధ సంయుతం దరదంయది ।
కూపికాయాం ముహుః పంకం ద్రవకారితదామతం ॥ ౧

తా. తాళకము తామ్రము మణిశిల గంధకము వీనితో ఇంగిలీకము కలిసి నట్టయితే కుప్పెయందుంచి మాటిమాటికి బురదను బూయుచు (పచనముసేయగా) దాని యందలి రసమును ద్రవింపజేయును.

ఇతి సిద్ధదళకల్కః.

### అథ క్షేత్రీకరణముచ్యతే.

స్నిగ్ధంస్నిగ్ధవిరిక్తం యన్నీరుజం సిద్ధభిషజైః। ఏతత్క్షేత్రం సమాసేన రసబీజార్పణక్షమం॥ ౨॥ స్నిగ్ధంప్రతి స్త్రిదినం ఘృతసైంధవపానేన। విరిక్త మిచ్ఛాభేదినావాంతం వచాదిరసేన॥ 3

తా. క్షేత్రీకరణమనగా రోగము గలవాని కౌషధసేవకు యోగ్యమయిన దశకు దెచ్చుట. క్షేత్రమనగా సంగ్రహముగా రసబీజాదుల నివ్వడమునకు దగినట్టు దేహమును శుభ్రపరుచుట. విరేచనాదులు కాకుండా నున్నట్టివానికి మూడుదినములవరకు నెయ్యి సైంధవలవణముతో మిశ్రమముచేసి త్రాగించుట వలన నెట్టివికారములును లేక ఇచ్ఛాభేది యగును. పిమ్మట వసమొదలయిన వానిరసము ద్రావింపగా వాంతులై హృద్గత రోగము నివర్తియగును. ఇటులయినతర్వాత నేమౌషధమైనను శీఘ్రముగా నారోగ్యకరమగును.

పలాశబీజం విడంగం గుడమోదకభక్షణాత్ । కీటపాతనం నీరుజం సంవత్సర మయనంవా పరిశీలితైః శృంగారాభ్రలక్ష్మీ విలాసాద్యైద్ర సత్వప్రధానప్రయోగైః ॥ ౪

తా. మోదుగ విత్తులు (ఇవె మోదుగమాడలనబడును) వాయువిడంగములు బెల్లము కలిసిన లడ్డువులతో (బెల్లము పాకముపట్టి అందు చూర్ణమువేసి యుండలు చేయవలెను) భక్షించుట వలన కడుపులోనుండు పురుగులన్నియు పడిపోయినందున రోగము లేకుండా పోవును. ఒక సంవత్సరమైనను ౬ మాసములైనను పరిశీలించి చేయబడినట్టియు సత్వ(బల) ప్రధానమైన కృష్ణాభ్రకలక్ష్మీవిలాసాది రసములయొక్క ప్రయోగముల చేత రోగమును సాధింపవలయును.

ఇతిశుద్ధో జాతబలః శాల్యోదనజాంగలాదిముద్గరసైః ।
క్షేత్రీకృతనిజదేహః కుర్వీతరసాయనం మతిమాన్ ॥ ౫

తా. ఈ పైనచెప్పినప్రకారము తనదేహమును క్షేత్రముగాచేసికొనినరోగి శాల్యోదనము సన్నబియ్యపు వంటకము(అన్నము) మేకమాంసము పెసరకట్టు మొదలయిన పథ్యముల చేత శుద్ధుడై బలముగలవాడు బుద్ధిమంతుడై రసాయనమును జేయవలయును.

అకృతేక్షేత్రీకరణే రసాయనంయోనరః ప్రయుంజీత
తస్యక్రామతినరసః సర్వాంగెదోషకృద్భవతి ॥ ౬

తా. పూర్వోక్తప్రకారము దేహము క్షేత్రీకరణమును జేయక యే నరుడు రసాయనమును సేవించునో వానికి రసమువ్యాపింపదు (సరేగదా) సర్వాంగములందును దోషమునుగూడ గలిగించును.

ఘనసత్వపాదజీర్ణోఽర్ధ క్రాంత జీర్ణశ్చతీక్ష్ణసమజీర్ణః ।
క్షేత్రీకరణాయరసః ప్రయుజ్యతేభూయఆరోగ్యాయ ॥ ౭

తా. రసదోషమువలన శరీరమునం దారోగ్యము తప్పినవానికి తిరిగి యారోగ్యముగలుగుట కొఱకును శరీరమును సుక్షేత్రముగాజేయుట కొరకును ఘనసత్వము గలిగి పాదము నాల్గవభాగము జీర్ణించిన రసముగాని సగము జీర్ణించిన రసముగాని ఉక్కుతో సమానముగా జీర్ణించిన రసమునుగాని ప్రయోగింపవలయును.

యోగ్నిసహత్వంప్రాప్తః సజాతో హేమతారకర్తా ।
శుద్ధోరసశ్చభుక్తో విధినా సిద్ధిప్రదో భవతి ॥ ౮



తా. ఏరసము, అగ్నినిసహించునో (అనగా నగ్నియందు హరించదో) అట్టిరసము బంగారును వెండిని, చేయుటకు సమర్థమగును. ఇట్లు శుద్ధిపొందినరసమును విధిప్రకారము భుజించినట్లయితే సిద్ధికరమైనదగును.

ఘనసత్వకాంతతామ్రశంకర తీక్ష్ణాదిచూర్ణస్య
సూతస్యగుంజవృద్ధ్యా మాషకమాత్రంపరామాత్రా ॥

తా. అభ్రకము-కాంతము-తామ్రము-వెండి-ఉక్కు-మొదలైనవాని చూర్ణమునకును శుద్ధరసము చేర్చి నందువలన జేయదగినమాత్రలు గురిగింజకంటె గొప్పగానుండకూడదు. సామాన్యముగా మినపగింజంతమాత్ర యుత్తమమైనది.

గుంజామాత్రంరసందేపి హేమజీర్ణంతుభక్షయేత్ ।
ద్విగుణంతారజీర్ణస్య రవిజీర్ణస్యచత్రయం ॥
తీక్ష్ణాభ్రకాంతమాషైకా ప్రాయోమాత్రేతికీర్తితా ॥ ౧౦

తా. ఓపార్వతీ! పరిశుద్ధమైనరసము, బంగారును తనలో జీర్ణింపజేసికొన్నదైన పక్షమునకు గురిగింజంతఎత్తుగలదానిని భక్షింపవలయును, వెండినిజీర్ణింపజేసి కొన్నదైనపక్షమునకు రెండుగురిగింజలతూనికగలదానిని భుజింపవలయును తామ్రమును జీర్ణించుకొన్నదైతే 3 గురిగింజలెత్తుగలదానిని భుజింపవలయును. ఉక్కు-అభ్రకము-కాంతము వీనినిజీర్ణించుకొన్నదైతే మాషమాత్రము సేవింపవలయును - మాషమనగా ౭ గురిగింజలఎత్తు-ఇదె చిన్నమనియు చెప్పబడును.

ఇతిమాత్రాకథనం.

అథరసనిషేధానాహ.

రసాయనకల్పమందు నిషేధింపదగిన రసమునుగురించి చెప్పుచున్నాడు.

నాగవంగాదిభిర్బద్ధం విషోపవిషబంధితం ।
మూత్రంశుక్రం హఠాద్బద్ధం త్యజేత్కల్పేరసాయనే ॥ ౧౧

తా. సీసము తగరములతో కట్టబడిగాని విషములు ఉపవిషములు, వీనితో బంధించబడిగాని మూత్రశుక్రములు హఠాత్తుగా బంధించునట్టిగాని రసమును రసాయనకల్పమునందుపయోగింపగూడదు. దానిని విడిచిపెట్టవలయును.

భస్మన స్తీక్ష్ణజీర్ణస్య లఘాయుః పలభక్షణాత్ । ఏవంభుక్త్వాదశ

పలం తీక్ష్ణజీర్ణస్యభక్షయేత్ ॥౧౨॥ తదాజీవేన్మహాకల్పం ప్రళ
యాంతేశివంవ్రజేత్ ॥

తా. తీక్ష్ణలోహమును జీర్ణింపజేసికొనిన రసభస్మమొకపలము సేవించినందువలన ఒకలక్షసంవత్సరములు జీవింపవచ్చును. ఈప్రకారము పదిపలములు భక్షించెనేని మహాకల్ప పర్యంతముజీవించి ప్రళయాంతమునందు శివసాయుజ్యమునొందును.

భస్మనశ్శుల్బజీర్ణస్య లక్షాయుః పలభక్షణాత్ ॥ ౧౩

తా. తామ్రమును జీర్ణింపజేసికొనిన రసముయొక్క భస్మమును ఒకపలము సేవించినట్టయితే లక్షసంవత్సరములాయుర్దాయము గలుగును.

కోట్యాయుర్బ్రహ్మమాయుష్యం వైష్ణవంరుద్రజీవితం ।
ద్విత్రిచతుః పంచషష్ఠే మహాకల్పాయురీశ్వరః ॥ ౧౪

తా. వెండియందు జీర్ణించిన రసభస్మమును పలమాత్రము సేవించిన కోటిసంవత్సరములు బ్రహ్మాంతఆయుస్సుగలవాడగును. ౨-౩-౪-౫-౬ పలములు సేవించితే మహాకల్పపర్యంతము నాయువుకలవాడై తుద కీశ్వరుడగును.

భస్మనోహేమజీర్ణస్యలక్షాయుః పలభక్షణాత్ ।
విష్ణురుద్రశివత్వంచ ద్విత్రి చతుర్భిరాప్నుయాత్ ॥ ౧౫

తా. సువర్ణమును జీర్ణింపజేసికొనిన రసముయొక్క భస్మమును పలము మాత్రము భుజించుటవలన లక్షాయుర్దాయముగలవాడగును. ౨-౩-౪ పలములు సేవించినట్టయితే విష్ణురుద్రశివులతో సమానుడగును. ఇచట విష్ణువుఅనగా సూర్యుడు, రుద్రులనగా నేకాదశరుద్రులు, శివుడనగా శంకరుడు అని తెలియవలయును.

గుంజామాత్రం హేమజీర్ణం జ్ఞాత్వాచాగ్నిబలాబలం
ఘృతేనమధునాచాద్యాత్ తాంబూలంకామినీంత్యజేత్ ॥ ౧౬

తా. సువర్ణమును జీర్ణింపచేసికొనిన రసభస్మమును గురిగింజంతతూచి జఠరాగ్నియొక్క బలాబలములను దెలిసికొని నేతితోగాని తేనెతోగాని కల్పి భక్షింపవలయును. తాంబూలమునున్ను స్త్రీసంగమునున్ను విడిచిపెట్టవలయును.

ఏకోహిదోషస్సూక్ష్మోస్తి భక్షితేభస్మసూతకే ।
త్రిసప్తాహాద్వరారోహే కామాంధోజాయతేనరః ॥ ౧౭



తా. ఓపార్వతీ! ఈరసభస్మసేవనమం దొకదోషముగలదు. ౨౧ దినము సేవించిన మనుష్యుడు కామాంధుడు కాగలడు.

నారీసంగాద్వినాదేవి అజీర్ణం తస్యజాయతే । మైధునాచ్చలితేశు
క్రే జాయతే ప్రాణసంశయః ॥ ౧౮ ॥ యువత్యా జల్పనంకార్యం
తావత్తు మైధునంత్యజేత్ । బ్రహ్మచర్యేణవాయోగీ సదాసేవేత
సూతకం ॥ ౧౯ ॥ సమాధికారణంతస్య క్రామణంపరమంమతం।
ప్రభాతేభక్షయేత్సూతం పథ్యంయామద్వయాధికే ॥ ౨౦

తా. ఓపార్వతీ! స్త్రీసంగమము లేకపోయినట్టయితే వానికజీర్ణరోగముగలుగును. ఒకవేళ స్త్రీసంగమము చేసినట్టయితే ఆమైధునమువలన శుక్లముచలించగా ప్రాణసంశయమైన రోగముగల్గును. అయితే అందుకుచేయవలసినపనియేమనగా నవయౌవనురాలయిన స్త్రీతోనూరకసంభాషింపవలయును గాని మైధునమును విసర్జింపవలయును. యోగియయినవాడు బ్రహ్మచర్యముతోనుండి యెల్లప్పుడును రసమును సేవింపవలయును. అటులజేయగా వానికి యోగసమాధినిల్పుటకుగారణమై ఉత్తమమైన మనోనిగ్రహము గల్గును. ప్రాతఃకాలమునందె రసమును భక్షించవలయును పథ్యము రెండుజాములతరువాతను బుచ్చుకొనవలయును.

నలంఘయేత్త్రియామంతు మధ్యాహ్నే చైవభోజయేత్ ॥
సకణామమృతాంభుక్త్వా మలబద్ధేస్వపేన్నిశి ॥ ౨౧

తా. మూడుయామములు దాటగూడదు. కేవలమధ్యాహ్నమునందైనను భుజింపజేయవలయును. మలబంధనమైన పక్షమునకు, పిప్పళ్లున్ను కరక్కాయబెరడున్ను తిని రాత్రినిద్రించవలయును మలబంధముశాంతించును.

తాంబూలాంతర్గతేసూతే కిట్టబంధోనజాయతే । అతిపానంచాత్య
శన మతినిద్రా ప్రజాగరః ॥౨౨॥ స్త్రీణామతిప్రసంగంశ్చ అధ్వా
నంచ వివర్జయేత్ । అతికోపంచాతిహర్షం చాతిదుఃఖమతిస్పృ
హాం ॥౨౩॥ శుష్కవాదంజలక్రీడా మతిచింతాంచ వర్జయేత్ ।

తా. హేమజీర్ణితమైన పాదరసమును తాంబూలమునందు భక్షించినవారికి మలబద్ధరూపమైన కిట్టముగలుగదు. మలము పిట్టముగట్టి విరోచనముకాకుండాచేయదని భావము. అట్టివానికి అతిజలపానమున్ను అతిభక్షణమున్ను అతినిద్రయున్ను అతిజాగరణము

స్త్రీసంసర్గయున్ను మార్గప్రయాణమున్ను విడువవలయును. మఱియు నతికోపము అతిసంతోషము అతిదుఃఖము అతికోరికయున్ను ఊరకకలహించి వాదించుటయు నీటియందీదులాడుట అతిఆలోచనఅనునట్టి వీనిని విసర్జించి వేయవలయును.

అపథ్యవస్తూన్యాహ.

కూశ్మాండకంకర్కటీచ కళింగం కారవేల్లకం ॥ ౨౪
కుసుంభికాచకర్కోటీ కదళీ కాకమాచికా ।
కకారాష్టకమేతద్ధి వర్జయేద్రసభక్షకః ॥ ౨౫

తా. పెద్దగుమ్మడి (బూడిదెగుమ్మడి) బచ్చలికూర, లేకదోసకాయ, పుచ్చకాయ కాకరకాయను లత్తుకను, పెద్దబీరకాయ అనగానేతిబీర, అరటికాయ, కామంచికాయ ఈకకారాదులైన యెనిమిదివస్తువులను రసమునుభక్షించువాడు విసర్జింపవలయును. ఈవస్తువులు రసమునకు విరుగుడుఅయినవి కావున భక్షింపరాదు.

పాతకంచనకర్తవ్యం పశుసంగంచవర్జయేత్ । చతుష్పథేనగంతవ్యం విణ్మూత్రంచనలంఘయేత్ ॥ ౨౬ ॥ ధీరాణాంనిందనం దేవి స్త్రీణాంనిందాం చవర్జయేత్ । సత్యేనవచనంబ్రూయా దప్రియం నవదేద్వచః ॥ ౨౭

తా. రసభక్షకునికిగల నియమములంజెప్పుచున్నాను, ఓదేవీవినుము ! పాపకార్యముచేయగూడదు, పశువులతోదిరుగగూడదు, కూడలిమార్గమునందు నడువగూడదు, మూత్రపురీషాలుగల చోట్లనుదాటగూడదు, మహాత్మురాండ్రైన స్త్రీలను నిందింపగూడదు, సత్యమైనవాక్యమునే బలుకవలయును, సత్యమైనను అనిష్టమైనవాక్యమును బలుకగూడదు.

కుళుత్థానతసీతైలం తిలాన్మాషాన్ మసూరకాన్ ।
కపోతాన్ కాంజికంచైవ తక్రభక్తంచవర్జయేత్ ॥ ౨౮

తా. ఉలవలు, అవిసెనూనె, నువ్వులు, మినుములు, పచ్చపెసలు, (లేక చిరుసెనగలు) గువ్వమాంసము గంజి మజ్జిగకలిసినఅన్నమును తినగూడదు.

హేమచంద్రాదయః కుక్కుటానపి వర్జయంతి ॥

తా. హేమచంద్రుడు మొదలయినవైద్యశిఖామణులు కోడిమాంసమునున్ను పనికిరాదనిరి.

కట్వమ్లతిక్తలవణ పిత్తళం వాతళంచయత్ । వదరం నారికేళంచ సహకారం సువర్చలం ॥ ౨౯ ॥ నాగరంగంకామరంగం శోభాంజన మపిత్యజేత్ ॥



తా. వగరు, పులుసు, చేదు, ఉప్పగానుండువస్తువులున్ను పైత్యముచేయువస్తువులున్ను వాతముగలుగజేయువస్తువులున్ను రేగుబండు కొబ్బరికాయ మామిడిపండు ప్రొద్దుతిరుగుడుపండు దబ్బపండు నిమ్మపండు శోభాంజనము మునగవిత్తులు అనువీనిని పరిత్యజింపవలయును.

నవాదజల్పనంకుర్యాత్ దివాచాపినపర్యటేత్ ।
నైవేద్యంనైవభుంజీత కర్పూరం వర్జయేత్సదా ॥ 30

తా. ఎవరితోనువాదింపగూడదు, పగలైననెక్కడికి తిరుగగూడదు, భగవన్నివేదితాన్నము దినగూడదు, హారతికర్పూరము పచ్చకర్పూరమును నెల్లప్పుడువిడువవలయును.

కుంకుమాలేపనంవర్జ్యం నశయే త్కుశలఃక్షితౌ ।
నచహన్యాత్కుమారీశ్చ వాతలాని చవర్జయేత్ ॥ 3౧

తా. కుంకుమమును శరీరమందుపూసికొనగూడదు, భూమియందుశయనించగూడదు, ఆడపిల్లలను గొట్టగూడదు, వాయుకరములయిన వస్తువులను తినగూడదు, బచ్చలిబూడిదెగుమ్మడి గుమ్మడి కొత్తచింతకాయ బంగాళాదుంపలు మొదలయినవి తినగూడదనిభావము.

క్షుధార్తోనైవతిష్ఠేత్తు అజీర్ణే నైవకారయేత్ ।
దివారాత్రంజపేన్మంత్రం నాసత్యవచనంవదేత్ ॥ 3౨

తా. ఆకలిగలిగి భుజింపకుండానుండగూడదు, అజీర్ణమందు భుజింపగూడదు, పగలు రాత్రిన్ని మంత్రమును జపింపవలెను. అసత్యవాక్యమును జెప్పగూడదు.

హితంముద్గాన్నదుగ్ధాజ్య శాల్యన్నానిసదాతతః । శాకం పౌనర్ణవం దేవి మేఘనాదం సవాస్తుకం ॥ 33 ॥ సైంధవం నాగరంముస్తా పద్మమూలానిభక్షయేత్ । ఆత్మజ్ఞానకథాపూజా శివస్య చవిశేషతః ॥ 3౪

తా. పెసరపప్పుతోవండిన పులగమున్ను పాలు, నెయ్యి, సన్నబియ్యపు టన్నము యెల్లప్పుడుండవలయును, ఇక శాకములు-గలిజేరు-చిత్రికూర-చక్రవర్తికూర-సైంధవలవణము శొంఠి-తుంగముస్తలు-తామరదూండ్లు వీనినిభక్షింపవలయును. ఆత్మజ్ఞానకరమయిన కథలతో కాలముగడపవలయును. శివపూజ చేయుచుండవలయును.

ఏతాంస్తుసమయాన్భద్రే నలంఘే ద్రసభక్షణే ।

తా. ఓపార్వతీ రసభక్షణమువిషయమై యీనియమములను దాటగూడదు.

ఏవంచైవమహావ్యాధీన్ రసేఽజీర్ణేతులక్షయేత్ ॥ ౩౫

తా. రసము అజీర్ణమైనప్పుడీమహావ్యాధులను పరీక్షించవలయును.

కార్షికంఖార్జికంక్షారం కారవేల్లీ రసప్లుతం। గోమూత్రం సైంధవయుతం తస్యాసం శ్రావణంపరం ॥ ౩౬ ॥ సింధుకర్కోటి గోమూత్రం కారవేల్లీ రసప్లుతం। సౌవర్చలసమోపేతం రసాజీర్ణోపి భేద్యుభృకః ॥ ౩౭

తా. [1]కార్షికక్షారమున్ను [2]ఖార్జికక్షారమున్ను కాకరాకురసముతోతడిపి అదిన్ని గోమూత్రములో సైంధవలవణము కల్పి పైక్షారమున్నుకల్పి వడియబోయవలయును దీని నిపుచ్చుకొనవలయును. లేదా, సైంధవలవణం కర్కాటకశృంగి గోమూత్రము కాకరరసముతోగలిపి సౌవర్చలవణముగూడాకల్పి రసాజీర్ణముగలవాడు పానముచేయవలయును. రసాజీర్ణములు హరించును.

కథమపిమద్యజ్ఞానాన్నా గాదికలంఘితోరసోభుక్తః
తత్స్రావణాయవిజ్ఞఃపి వేచ్చికాంకార వేల్లభవాం ॥ ౩౮

తా. ఏపారబాటు చేతనో యేఅజ్ఞానమువలననో సీసమునుజీర్ణింపజేసికొనిన పాదరసమును భక్షించినట్టయితే దానిని స్రవింపజేయుటకొఱకు కాకరవేళ్లకషాయమును పానముచేయవలయును.

శరపుంఖాసురదాళీవ టోలబీజంచ కాకమాచీచ।
ఏకతమాంతుక్వథితా మజీర్ణరసాయ నేతుపిబేత్ ॥ ౩౯

తా. ములువెంపలి శ్రీతాళము చేదుపొట్లగింజ కామంచిచెట్టువేరు వీనిలోదేనినైనా వేసి కాచినకషాయమును రసము జీర్ణముగానివాడు పానముచేయవలయును.

నిషిద్ధవర్జంమతిమాన్ విచిత్రరసభోజనం కుర్యాత్ ।
స్రవతినయథారసేంద్రోన హీనశ్యతిజాఠరోవహ్నిః ॥ ౪౦

1 తాంగ్రేడుచెట్టువేళ్లతోగాల్చి చేయుభస్మము కార్షికక్షారము.
2 ఈతవేళ్లుగాల్చి చేయుభస్మము ఖార్జికక్షారము.



తా. శ్రేష్ఠమయినరసమును హేమాదిజీర్ణమైనదానిని భుజించినవాడు ఆరసము స్రవించకుండాయుండునట్లును జఠరాగ్నికి నాశములేకుండునట్లును, ఇదివరలో నిషేధించిన వస్తువులనుభక్షింపక యోగ్యములనిచెప్పిన వస్తువులతోడనే విచిత్రమైనరుచి గలుగునటుల జేసి భోజనమునం దుపయోగించుకొనవలయును.

సిద్ధమతజారణాయథా

క్షారక్షోణీరుహాణాం విధివదవహితాః మారమాకల్పయధ్వం కాసీసస్వర్జికాభ్యాం పటుచయనరసా రక్షమాపక్షిటంకైః। కూపీభిఃపాతయధ్వం బహుబహుళయవక్షారమంభోహికల్పం తస్మిన్నాధత్తధీరాః సకబళమగజా వల్లభం జారణాయ ॥ ౪౧

(బహ్వాతిసప్తధా)

తా. క్షారములకున్ను భూమియందుద్భవమయ్యెడు రసవిషగంధకలోహాది ధాతు పదార్థములకున్ను యథావిధిగా మారణమునుకల్పించి వానినౌషధముల నుపయోగించుడు. అందురసబంధనమునుగురించి చెప్పెదను. - కాసీసము(అన్నభేది)-సర్జక్షారము-చేదుపొట్ల-చెఱుకు-నేలవేము-మైలతుత్తము-వెలిగారము-వీనితోయవక్షారజలముతో కలియజేసి ఏడు విధములుగా నేడుసార్లు కుప్పెలయందుంచుడు. దానియందు పాదరసమునుంచి జీర్ణమగునట్లు చేయవలయును.

ఇతి రసేంద్రచింతామణౌ రససిద్ధాంతప్రకరణే
రసబంధనంనామ చతుర్థోధ్యాయః.

శ్రీ జగద్గురు విశ్వనాథావధూతపరగుర్వర్పణమస్తు.



శు భ మ స్తు.

శ్రీజగద్గురు విశ్వనాథావధూతయేనమః.

ఆంధ్రతాత్పర్యసహిత

# రసేంద్రచింతామణి.

## అభ్రకప్రకరణమ్.

---

### అథాభ్రీయం వ్యాచక్ష్మహే.

తత్కాల నిఖిలజరామరణ పరిహారేణ సుధారసస్పర్ధీ
చీనత్వ మంగీకరోతి, సాధనానామస్య బహుభిర్బహుధో
పవర్ణితానాం రసమంగలీయమన్యతమం విలిఖామః ॥

తా. ఇక అభ్రకసంబంధమయిన గుణములను జెప్పుచున్నాము.
ఈ యభ్రకమనునది, సమస్తమైనవారికి జరామరణములను బోగొట్టుటచేత అమృతముతో సమానత్వము నంగీకరించుచున్నది. రసమువలెనె మంగళకరమయిన లక్షణముగలుగునట్లుచేయుసాధనముల ననేకుల నేకవిధములుగా వర్ణించియున్నారు. అందొక విధము ను సంపూర్ణముగా వ్రాయుచున్నాము.

యదంజననిభం క్షిప్తం సద్వహ్నౌ వికృతిం వ్రజేత్ ।
వజ్రసంజ్ఞంహితద్యోజ్య మభ్రం సర్వత్ర నేతరత్ ॥ ౧

తా॥ ఏ అభ్రకము కాటుకవలె నల్లగానుండి యగ్నియందుంచినపుడు వికారము బొందునో దానిని వజ్రాభ్రకమని చెప్పుదురు. అదే యన్నియౌషధములందును బ్రయోగింపదగినది. ఇతరమైనది కాదు

చూర్ణీకృతం గగనపత్ర మథారనాళే ధృత్వాదినైక మవశోష్య చమూరణస్య । భావ్యం రసైస్తదను చాహ్ని రసైఃకదళ్యాః పాదాంశటంకణయుతం సఫరైస్సమేతం॥ ౨



తా॥ అభ్రకపురేకులు చూర్ణముచేసి బియ్యపుకడుగులోనునిచి ఒక దినమెండించి అడవికందదుంప రసములచేత భావనచేసి యెండించి అరటిదుంపరసముచేత నొకదినము భావనచేయవలయును. అందు చూర్ణములో నాలగవవంతు వెలిగార ముంచవలయును. సఫరములతో గూడ నుంచవలయును.

పిండీకృతంతుబహుధా మహిషీమలేన సంశోష్యకోష్ఠగతమాశుధ మేద్వటాగ్నౌ । సత్వంపతత్యతిరసాయన జారణార్థం యోగ్యంభవేత్సకలలోహగుణాధికంచ ॥ 3

తా. తరువాత దానిని బఱ్ఱెపేడతో ముద్దగా జేసి యొక కోష్ఠమందుంచి యెండించి అనగా నీడనెండించియనుట, తర్వాత దానిని మఱ్ఱికఱ్ఱబొగ్గులతో కొల్మియందూదించవలయును. దానివలన బలమైన చిట్టెముపడును. అదిరసమును జీర్ణింప జేయును. ఇది సమస్తలోహముల గుణముకంటె నధికగుణముగలదై యోగ్యమగును.

కణశోయద్భవేత్సత్వం మూషాయం ప్రణిధాయతత్ ।
మిత్రపంచకయుగ్ధ్మాత మేకీభవతి ఘోషవత్ ॥ ౪

తా. పూర్వము చెప్పినప్రకారము సత్వముగాదేలిన యభ్రకశకలములను వేఱుగా నేరి మిత్రపంచకముతో కలిపి యూదించినట్టయితే చిటచిటధ్వనితో నంతయు నేకీభవించును. మిత్రపంచక మీక్రిందిశ్లోకములో జెప్పబడియున్నవి.

ఘృతమధుగుగ్గులు గుంజాటంకణమేతత్తు పంచకమిత్రం।
మేళయతిసప్తధాతూనంగారాగ్నౌ తుధమనేన॥ ౫

తా. నెయ్యి తేనె గుగ్గిలము గురిగింజగుజ్జు వెలిగారము ఇవి మిత్రపంచకము. ఇవి బొగ్గునిప్పులో నూదటముచేతను సప్తధాతువులను కలియునట్లు చేయును.

సమగమత్రిసత్వం సటంకణం మూకమూషాయాంధ్మాతం।
సార్ధంతత్సత్వరజః సపారదం సకలకార్యకరం॥ ౬

తా. అభ్రకముయొక్క త్రిసత్వమును వెలిగారముతో గలిపి మూకమూషయందుంచి యూదింపగా వచ్చిన ఆసత్వముయొక్క రజస్సుతో, పాదరసము గలిపినయెడల సమస్తకార్యములను జేయును.

అయోవచ్ఛోధనమారణ మఖిలమేతస్య॥

తా. ఇనుమువలెనే శోధనము మారణము మొదలయినవి యీయభ్రకమునకు నగునని యెఱుంగునది.

షాయాం రుధ్వాతీవ్రాగ్నినాపచేత్ । స్వభావశీతలంచూర్ణం సర్వరోగేషు యోజయేత్ ॥ ౧౮

తా. ధాన్యాభ్రకము ఒకభాగము వెలిగారము రెండుభాగములు కలిపి చూర్ణము చేసి దానిని అంధమూషయందు పెట్టికట్టి తీవ్రాగ్నియందు పచనముచేయవలెను. అది చల్లారినతర్వాత ఆ చూర్ణమును తీసుకొని సర్వరోగములయందు ప్రయోగించవలెను.

అన్యచ్చ.

ధాన్యాభ్రకంసమాదాయ ముస్తాక్వాథైఃపుటత్రయం। తద్వత్పునర్నవానీరైః కాసమర్దరసైస్తదా ॥ దత్వాపుటత్రయంపశ్చాత్ త్రిఃపుటేన్మోషలీజలైః । త్రిర్గోక్షురకషాయేన త్రిఃపుటేద్వానరీరసైః ॥ మోచకందరసైఃపాచ్యం త్రివారం కోకిలాక్షజైః । రసైఃపుటేతలోధ్రస్తు క్షీరాదేకపుటంతథా ॥ దధ్నాఘృతేనమధునా స్వచ్ఛయాశితయాతథా । ఏకమేకంపుటందద్యా దభ్రస్యైవంమృతిర్భవేత్ ॥ సర్వరోగహరంవ్యోమ జాయతే రోగహారకం । కామినీమదదర్పఘ్నం శస్తం పుంస్త్వోపఘాతినాం । వృష్యమాయుష్కరంశుక్ర వృద్ధిసంతానకారకం ॥ ౧౯

తా. ధాన్యాభ్రకమును తెచ్చి తుంగముస్తలకషాయముతో మర్దించి పుటము వేయవలెను దానినే మరల తుంగముస్తలకషాయముతోనే మర్దించి పుటము వేయవలెను. ఈ లాగు మూడుసారు లయినతరువాత గలిజేరాకు రసముతో మర్దనచేసి మునుపటివలె మూడు పర్యాయములు పుటము వేయవలెను. తరువాత కసింద వేళ్ల రసముతో మూడుపర్యాయములు మర్దనచేసి పుటము వేయవలెను. తరువాత నేలతాడిగడ్డల రసముతో మునుపటివలెనే మూడు పుటములు వేయవలెను. తరువాత పల్లేరువేళ్ల రసముతో మునుపటివలె మూడుపర్యాయములు పుటము వేయవలెను. మూడుపర్యాయములు దురదగొండి వేళ్ల రసముతో మర్దించి పుటము వేయుచుండవలెను. తరువాత అరటిదుంపరసముతో ముమ్మారు మర్దించి ముమ్మారు పుటము వేయవలెను. గొలిమిడి వేళ్ల రసముతో ముమ్మారు మర్దించి ముమ్మారు పుటము వేయవలెను లొద్దుగచెక్క రసముతో మూడుపర్యాయములు మర్దించి మూడుపర్యాయములు పుటము వేయవలెను తరువాత ఆవుపాలతో మర్దించి యొక్క పుటము వేయవలెను. పిమ్మట పెరుగు, నెయ్యి తేనె తెల్లనిపంచదార, వీనితో ఒక్కొకపర్యాయము నూరి ఒక్కొకపర్యాయము పుటము వేయవలెను. ఈ ప్రకారము జేయగా ధాన్యాభ్రకమునందలి దోషము హరించును. అపుడాయభ్రకము సర్వరోగములను హరించునట్టి దగును. మరియు ముఖ్యముగా పురుషులకు పుంస్త్వమును గలుగ



జేసి కామించిన స్త్రీలయొక్క మదమును హరింపజేయును. శుక్రవృద్ధికరమై ఆయుస్సును వృద్ధిపరచునదై సంతానమును కలుగుచేయునదియగును.

అథ గగనమారకగణః.

అభ్రకమును మారకముచేసేవస్తుసమూహము.

తండులీకంనాగవల్లీ తగరపునర్నవాహిల మోచికామండూకపర్ణి తిక్తకాఖు పర్ణికానుదనార్కార్ద్రక పలాశసూతమాతృకాదిభి ర్మర్దనపుటనైరపి ఖంమారణీయం ॥ ౨౦

తా. చిత్రీకూర-తమలపాకుతీగ-గ్రంధితగరము - తెల్లగలిజేరు-తెగడ-అరటిదుంప మంజిష్ఠ-చేదుపొట్ల-ఏలికచెవిచెట్టు-ఉమ్మెత్త-జిల్లేడు-మోదుగచెక్క, పాదరసము-కానుగచెట్టు మొదలయినవాని రసములతో మర్దనచేసి పుటములువేసి అభ్రకగతదోషములను పోగొట్టవలయును.

రంభాద్భిరభ్రంలవణేనపిష్టా చక్రీకృతంటంకణమధ్యవర్తి ।
దగ్ధేంధనేషువ్యజనానిలేషు స్నుహ్యర్కమూలాఖు పుటంచసిద్ధ్యై ॥

తా. అరటిదుంపరసముచేతనున్ను లవణముచేతనున్ను అభ్రకమును మర్దించి నూరి చక్రకారముగా నుండజేసి జెముడుపాలతోను జిల్లేడువేరురసముతోను మర్దించి కాలినబొగ్గులయందుంచి విసనకర్రతో విసరుచు ఆఖుపుటమనేపుటమును బెట్టవలయును.

అథామృతీకరణం.

తుల్యంఘృతంమృతాభ్రేణ లోహపాత్రేవిపాచయేత్ ।
ఘృతేజీర్ణేతదభ్రంతు సర్వకార్యేషుయోజయేత్ ॥ ౨౨

తా. లోగడచెప్పియున్నరీతిగా మృతమైన యభ్రకమునుదెచ్చి దానియంత పరిమాణముగా నెయ్యిపోసి యినుపపాత్రయందు పచనముచేయవలెను. ఈపచనము ఆనెయ్యి జీర్ణమగు పర్యంతము పచనముచేసి ఘృతజీర్ణానంతరము ఆయభ్రకమును దీసి సర్వకార్యములందు నుపయోగపరుపవలయును.

అన్యచ్చ.

త్రిఫలోత్థకషాయస్య పలాన్యాదాయషోడశ । గోఘృతస్యపలాన్యష్టౌ మృతాభ్రస్యపలాన్దశ ॥ ౨౩॥ ఏకీకృత్వాలోహపాత్రే పాచయేన్మృదునాగ్నినా । ద్రవేజీర్ణేసమాదాయ సర్వరోగేషుయోజయేత్ ॥ ౨౪ ॥
అరుణస్యపునరమృతీకరణె నగుణవృద్ధిహానీస్తః ॥

తా. త్రిఫలకషాయము ౧౬ పలములు, ఆవునెయ్యి ౪ పలములు, మృతాభ్రకము ౧౦ పలములు, ఇవన్నియు నేకముగాజేసి లోహపాత్రమందుంచి మృదువైనయగ్ని చేత పచనము చేయవలెను. ద్రవపదార్థమంతయు జీర్ణించినతరువాత అభ్రకమునుతీసి సర్వరోగములందునుపయోగము చేయవలయును. అరుణమైనదాని కమృతీకరణము చేయుటవలన గుణమునకు వృద్ధిగాని హానిగాని కలుగవు.

సత్త్వప్రసంగాద్ద్రుతయోలిఖ్యంతే.

తా. సత్త్వప్రసంగమువలన ద్రుతులు చేసే యోగములు వ్రాయబడుచున్నవి.

స్వరసేనవజ్రవల్ల్యాః పిష్టం సౌవర్చలాన్వితంగగనం ।
పంకంచశరావపుటె బహువారం భవతిరసరూపం ॥ ౨౫

తా. నల్లేరుయొక్క నిజరసము సౌవర్చలవణముతో గలిపి అభ్రకమునునూరి ముద్దగాజేసి పిండినిముద్దగాజేసి మూకుళ్లలోనుంచి చీలమన్నిచ్చి యనేకసార్లు పుటముపెట్టగా నదియంతయు రసరూపమైయుండును.

నిజరసబహుపరిభావిత సురదాలీచూర్ణవాపేన
ద్రవతిపునస్సంస్థానం భజతేకణకత్వంకాలేపి ॥ ౨౬

తా. దేవదారుచెక్కచూర్ణమును ఆచెట్టుయొక్క రసముతో ననేకపర్యాయములు భావనచేసి పైశ్లోకమునంజెప్పిన యభ్రకపిష్టమందుంచుటచేతను ద్రవత్వమునొందును తిరిగి స్థానమును బొందును కణికలుగానున్న కాగలదు.

నిజరసశతపరిభావిత కంచుకీకంధోత్థచూర్ణపరివాపాత్ ।
ద్రుతమాస్తేభ్రకసత్త్వం తద్వైవసర్వలోహాని ॥ ౨౭

తా. అరటిదుంపచూర్ణమును ఆరసముచేతనె నూరుసార్లుభావనచేసి అభ్రకసత్త్వముమీదనుంచితె అదికరిగినీరగును. ఆలాగుననే యన్నిలోహములున్ను నీరగును.

కృష్ణాగురుణాభియోగాత్.

రసోనసితరామవైరి మాద్రుతయః । సోష్ణైమిళంతిమర్ద్యాశ్చ స్త్రీకుసుమపలాశబీజరసైః ॥ ౨౮ ॥ ఇత్యభ్రసత్త్వద్రుతిః ॥

తా. కృష్ణాగురుకలిసినందునవలన, వెల్లుల్లి- నేలతాడి - బలురక్కసి ఇవన్నియు నున్నముగానున్నప్పుడు ద్రుతులయందు కలిసికొనును. గూడపాలపువ్వుముల చేతనున్ను మోదుగవిత్తులరసము చేతనున్ను మర్దింపవలయును.



ఇదిఅభ్రకసత్త్వమును ద్రవింపజేయురీతి.

ముక్తాఫలానిసప్తాహం వేతసామ్లేనభావయేత్ । జంబీరఫలమధ్యస్థం ధాన్యరాశౌనిధాపయేత్ ॥ ౨౯ ॥ పుటపాకేనతచ్చూర్ణంద్రవతే సలిలంయథా । కురుతేయోగరాజోయం రత్నానాంద్రవణంప్రియె ॥ 30

తా. ముత్యములు దెచ్చి యేడుదినములవరకు పుల్లప్రబ్బలి రసములో భావనచేయవలయును, వానిని చూర్ణముచేసి నిమ్మపండులోనుంచి ధాన్యరాశియందుంచవలయును, ఆ ధాన్య పుటమువలననే యాచూర్ణము నీరువలె ద్రవించును. ఈ యోగము అన్నిరత్నములకును ద్రవింపజేయుట కుపయోగించును. ఇది యోగరాజమని చెప్పబడును.

అథ సామాన్యత స్సత్త్వపాతనముచ్యతే.

ఇక సామాన్యముగా నన్నింటికి సత్త్వపాతనము చెప్పబడును.

గుడఃపుర స్తథాలాక్షా పిణ్యాకంటంకణాంతథా । ఊర్ణాసర్జరసంచైవ క్షుద్రనీలసమన్వితం ॥ ౩౧ ॥ ఏతత్సర్వంతుసంచూర్ణ్య ఛాగదుగ్ధేనపిండికాః । కృతాధ్మాతాఃఖరాంగారై సత్త్వంముంచతినాన్యథా ॥ ౩౨ ॥ పాషాణముక్తికాదీని సర్వలోహానివాపృథక్ । అన్యాని యాన్యసాధ్యాని వ్యోమసత్త్వస్యకాకథా ॥ 33

తా. బెల్లము లక్క తెలకపిండి వెలిగారము సాలెగూడు సర్జక్షారము వాకుడువేరు నల్లదింటెనవేరు ఇవన్నికల్పి చూర్ణముచేసి మేకపాలతో నుండలుచేసి తీక్ష్ణమైనయగ్నియందుంచి యూదినట్లులయిన సత్త్వము విడిచిపోవును, మరివక విధములేదు. ఇవ్విధంబున పాషాణము ముత్యము మొదలయిన రత్నములు, సమస్తలోహములున్ను ఇంకా అసాధ్యములైనవన్నియు సాధ్యములగును. ఇక అభ్రికమునకు జెప్పనేల. అభ్రికమునకున్ను నీ యోగమున సత్త్వపాతన చేయవచ్చును.

ఇతి రసేంద్రచింతామణౌ పంచమోధ్యాయః.

శ్రీ జగద్గురు విశ్వబాంధవభూతపరగుర్వర్పణమస్తు.

శుభమస్తు.

శ్రీజగద్గురు విశ్వనాథావధూతయేనమః.

ఆంధ్రతాత్పర్యసహిత

# రసేంద్రచింతామణిః.

## గంధక ప్రకరణమ్.

అథాతస్సర్వగంధకాధ్యాయంవ్యాచక్ష్మహే ॥

తా. ఇకను సర్వవిధము లయిన గంధకములను గూర్చి చెప్పుచున్నాము.

ఆదౌగంధకటంకాది క్షాళయేజ్జంభవారిణా ।
ఇట్టసంలగ్నధూళ్యాది మలంతేనవిశీర్యతే ॥ ౧

తా. మొదట గంధకము టంకము మొదలయిన వాటిని నిమ్మపండ్లరసముచేత బాగుగా కడుగ వలయును, అందువలన సందుసందులను లగ్నమైన ధూళిమొదలయిన మాలిన్యము యావత్తు పోవును.

గంధస్సక్షీరభాండస్య వస్త్రేకూర్మపుటాచ్ఛుచిః ।
అథవాకాంజికేతద్వత్సఘృతేశుద్ధిమాప్నుయాత్ ॥ ౨

తా. గంధకమును కాగుచున్న పాలకుండపైన నొక వస్త్రము గప్పి దానిలో వేసి పైననొకవస్త్రమువేసి మూతవేసి యావిరిని యుడకనిచ్చేది, అది దానికి శుద్ధియగును. లేదా గంజికాచుచు దానిమీదనైనా యావిరిని యుడకనిచ్చేది. నెయ్యికూడా కలుపవలెను ఇందువలన శుద్ధియగును.

గంధకమత్రనవనీతాఖ్యముపాదేయం.

ఇచట గంధకమనేది నవనీతమనే పేరుగలదని గ్రహింపవలయును.

మతాంతరం.

లోహపాత్రేవినిక్షిప్య ఘృతమగ్నౌప్రతాపయేత్ । తప్తేతప్తే తత్సమానం క్షిపేద్గంధకజం రజః ॥౩॥ విద్రుతంగంధకంజ్ఞాత్వా దుగ్ధ



మధ్యేవినిక్షిపేత్ । ఏవంగంధకశుద్ధిస్స్యాత్సర్వకార్యేషు యోజయేత్ ॥ ౪

తా. మరియొక మతము-ఇనపపాత్రయందు నెయ్యియుంచి యగ్నియందు తపింపజేయవలయును. ఇటుల కాగుచుండగా దానికి తగినంత గంధకచూర్ణమును వేయుచుండవలయును. గంధకము నేతితోకూడా కరిగిపోవుటను దెలుసుకొని దానిని పాలయందుంచవలయును, ఇంతటితో గంధకము శుద్ధియగును. దానిని సర్వయోగముల యందును నుపయోగింపవలయును.

మతాంతరం

గంధకస్యచపాదాంశం దత్వాచటంకణంపునః ।
మర్దయేన్మాతులుంగామ్లై రువ్రుతైలెనభావయేత్ । ౫
చూర్ణంపాషాణగంకృత్వా శనైర్గంధం ఖరాతపే ॥

తా. మతాంతరము-గంధకములో నాల్గవపాలు వెలిగారము వేసి మాదీఫలరసము చింతపులుసులతో మర్దనచేసి (అవిసె) తైలములో భావనచేయవలెను. అట్టి చూర్ణమును తీక్ష్ణమయిన యెండలో నెండించ వలయును.

ప్రకారాంతరం

విచూర్ణ్యగంధకంక్షీరే ఘనీభావంవ్రజేద్యథా । తతః । సూర్యావర్తరసందత్వా పునర్దత్వాపచేచ్ఛనైః ॥౬॥ పశ్చాచ్చపాతయేత్ప్రాజ్ఞో జలేత్రైఫలసంభవే । హరతేగంధకాగంధంనిజంనాస్తిహసంశయః ॥ ౭

తా. మరియొకరీతి-గంధకమును బాగాచూర్ణముచేసి క్షీరమునందు మరల గడ్డకట్టువరకుంచి, పిమ్మట పొద్దుతిరుగుడుచెట్టు రసమునుపోసి అది యినుకగా మఱియొకసారి యారసమునుపోసి మెల్లగా మందాగ్నియందు పచనముచేసి దానిని త్రిఫలకషాయమునందు పడవేయువలయును. దీనివలన గంధక గతదోషములన్నియు హరించి శుద్ధి యగును. ఇందుకు సంశయములేదు.

మతాంతరం.

దేవదాళ్యమ్లపర్ణీవా నారంగోవాథదాడిమం । మాతులుంగమథాలాభె ద్రవమేకస్యచాహరేత్ ॥౮॥ గంధకస్యతుపాదాంశం

టంకణంద్రవసంయుతం । అనయోర్గంధకంభావ్యం త్రిభిర్వారంతతః పునః ॥౯॥ దుత్తూరస్తులసీకృష్ణా లశునం దేవదాలికా ।, శిగ్రుమూలం కాకమాచీ కర్పూరః శంఖినీద్వయం ॥౧౦॥ కృష్ణాగురుస్తు కస్తూరీ వంధ్యాకర్కోటకీసమం । మాతులుంగరసైః పిష్ట్వా క్షిపేదేరండతైలకే ॥౧౧॥ అనేనలోహపాత్రస్థం భావయేత్పూర్వగంధకం । త్రివారంగంధతుల్యంతు జాయతేగంధవర్జితం ॥ ౧౨

తా. దేవతాళి వృక్షపుచెక్క రసమైనా చింతఆకు రసమైనా దబ్బకాయ రసమైనా దానిమ్మపండు రసమైనా మాజీఫలపు రసమైనా ఇవన్నిటి రసముతో లేకపోతే ఈచెప్పిన వానిలో నొకదాని రసమునైనా సంపాదింపవలయును. ఈరసము విశేషముగా నుండవలెను. అంతట గంధకము తెచ్చి అందులో నాల్గవపాలు వెలిగారమును గూర్చి పై రసముతో గలిపి మూడుపర్యాయములు భావన చేయవలయును. తదనంతరము ఉమ్మెత్త తులసి గురుగుచెట్టు ఉల్లిగడ్డ దేవతాళము మునగ కామంచి తాణిచెట్టు-ఈచెట్లవేళ్లు తీసిన రసము కృష్ణాగరు కస్తూరి కలబంద సమభాగములుగా గూర్చి మాదీఫల రసముతో మర్దించి ఆ ముద్దను ఆముదమునందు పడవేయవలయును. దీనితో లోహపాత్రమునం దుంచిన గంధకమును భావన చేయవలయును. మూడుపర్యాయములు భావనచేయగా నది యంతయు గంధకముతో మిళితమై గంధక సంబంధమైనవాసన యుండక పరిశుద్ధమగును.

అన్యచ్చ

అర్కక్షీరైస్స్నుహీక్షీరైర్వస్త్రంలేప్యంతుసప్తధా । గంధకంనవనీతేన పిష్ట్వావస్త్రం విలేపయేత్ ॥౧౩॥ తద్వర్తిర్జ్వలితాదండే ధృతాధార్యాహ్యధోముఖే। తైలంపతత్యథోభాండే గ్రాహ్యం యోగేనయోజయేత్ ॥ ౧౪

తా. గంధకతైలము. జిల్లేడుపాలతోనున్ను జెముడుపాలతోనున్ను ఒకవస్త్రమును తడిపి ఆరవేసి మళ్లితడిపి ఆరవేసి ఈలాగుననే ఒక్కపాలతో నేడుసార్లు ఎండినదానిని రెండవపాలతో నేడుసార్లు తడిపి యెండించియుంచి ఆగుడ్డకు వెన్నతోనూరిన గంధకమును పట్టించి ఆరవేసి దానినొకవత్తిగాజేసి కఱ్ఱకొనకట్టి వెలిగించి క్రిందు ముఖముగా బట్టి దానిక్రింద నొకకుండను నిల్పియుంచగా నాకుండయందు తైలము పడును. దానిని యోగములం దుపయోగింపవలయును.

అన్యమతం

ఆవర్తమానేపయసిదద్యాద్గంధకజంరజః ।
తజ్జాతేదధిజంసర్పిర్గంధతైలం నియచ్ఛతి ॥ ౧౫



అనేనపిష్టికాకార్యా రసేంద్రస్యైకకర్మణి ॥ ౧౬

తా. పాలుకాచుచుండగా గంధకచూర్ణమువేసి తోడుపెట్టవలెను, ఆపాలు తోడుకొని పెరుగైన తర్వాత దానిని మథించి వెన్నతీసి ఆవెన్నను నేయిగా గాచగా నది గంధకతైలమని చెప్పబడును. దానితో రసమును ముద్దచేయవలయును.

మతాంతరం.

శుద్ధసూతపలైకంతు కర్షైకంగంధకస్యచ । స్విన్నఖల్లేవినిక్షిప్య దేవదాళీరసప్లుతం ॥౧౭॥ మర్దయేచ్చకరాంగుళ్యా జాయతేగంధపిండికా । ఫలమస్య, గంధజాగణనాగమారణాదిః ॥ ౧౮

తా. శుద్ధిచేసిన పాదరసము ఒకఫలము-గంధకము ఒకకర్షమెత్తు అనగా నెనిమిది చిన్నములు-వీనిని తప్తఖల్వమందుంచి దేవదాళి రసములోనుంచి చేతివ్రేళ్లతో మర్దించగా గంధపిండము గలుగును. దీనివలన గంధకము జీర్ణించును. సీసము మారకమగును.

ఫలంచాస్య

ఇందును ఫలము.

శుద్ధగంధోహరేద్రోగాన్ కుష్ఠమృత్యుజ్వరాదికాన్ ।
అగ్నికారీమహానుష్ణో వీర్యవృద్ధిం కరోతిచ ॥ ౧౯

తా. శుద్ధిపొందిన గంధకము కుష్ఠను మృత్యుజ్వరము మొదలయిన రోగములను హరించును, అకలిపుట్టి అధికోష్ణమును వీర్యవృద్ధిని గలుగజేయును.

ఇతి రసేంద్రచింతామణౌ షష్ఠోధ్యాయః.

శ్రీ జగద్గురు విశ్వనాథావధూతపరగుర్వర్పణమస్తు.

శుభమస్తు.

శ్రీజగద్గురు విశ్వనాధావధూతయేనమః.

ఆంధ్రతాత్పర్యసహిత

# రసేంద్రచింతామణి.

## సర్వలోహభస్మ ప్రకరణము.

---

అధాతస్సర్వలోహ భస్మాధ్యాయంవ్యాచక్ష్మహే ॥

తా. ఇకసర్వలోహములను భస్మముచేయువిధమును చెప్పుచున్నాము.

వశీభవంతిలోహాని మృతానిసురవందితే ।

వినిఘ్నంతి జరావ్యాధీన్ రసయుక్తాని కింపునః ॥ ౧

తా. సమస్తలోహములు మృతములై స్వాధీనములై ముదిమిని వ్యాధిని, కూడానశింపజేయును. అవి రసయుక్తములైతె ఇకయేమిచెప్పవలయును.

స్వర్ణతారకతామ్రాయ పత్రాణ్యగ్నౌప్రతాపయేత్ । నిషించే
త్తప్తతప్తాని తైలేతక్రేగరాంజనే ॥౨॥ కాంజికేచకులుత్థానాం క
షాయేసప్తధాపృథక్ । ఏవం స్వర్ణాదిలోహానాం విశుద్ధిస్సంప్ర
జాయతే॥ ౩

త్రిధేతి కేచిత్.

తా. సువర్ణము, వెండి, తామ్రము (రాగి) ఉక్కు, వీనివీనిరేకులనగ్నియందు తపింపజేయవలయు. ఈలాగు మిక్కిలితప్తములైనరేకులను క్రమముగానూనెయందు - మజ్జిగయందు గరాంజనమునందు- గంజియందు ఉలవకషాయమందు ఒక్కొక్కదానిలో నేడేసిపర్యాయములు కాచి-ముంచుచుండవలయు. ఈప్రకారము బంగారు-వెండి-రాగి- ఉక్కు, యీలోహములకు శుద్ధికలుగును,కొందరుమూడుసార్లు ముంచుటచాలు ననిరి.

నాగవంగౌ ప్రతప్తౌచ గళితౌతౌన్నిషేచయేత్ ॥

సప్తధైవ విశుద్ధిస్స్యాద్రవిదుగ్ధేనసప్తధా ॥ ౪



తా. సీసము- తగరము- వీనినితపింపజేసి పైనజెప్పినవానితో తడపవలయును. ఏడుపర్యాయములకు శుద్ధియగును, జిల్లేడుపాలతో నేడుపర్యాయములకు శుద్ధియగును.

అన్యమతం.

తప్తాని సర్వలోహాని కదలీమూలవారిణి ।

సప్తధాభి నిషిక్తాని శుద్ధిమాయాంత్యనుత్తమా ॥ ౫

తా. తప్తములైనసమస్తలోహములను అరటిదుంపరసమునందు నేడుసార్లు ముంచగా ఉత్తమమయినశుద్ధిని పొందుచున్నవి. ఇట్లుబంగారు మొదలయిలోహములశుద్ధియగును.

ఇతి స్వర్ణాదిసర్వలోహశుద్ధిః.

సిద్ధిలక్ష్మీశ్వరప్రోక్త ప్రక్రియాకుశలోభిషక్।

లోహానాం సరసం భస్మ సర్వోత్కృష్టం ప్రకల్పయేత్ ॥ ౬

(రసయుక్తం భస్మ)

తా. సిద్ధిలక్ష్మీశ్వరుడుచెప్పిన ప్రక్రియయందు నేర్పుగలవైద్యుడు లోహములకు రసయుక్తమైనభస్మను కల్పించి సర్వోత్కృష్టముగా జేయవలయును.

శిలాగంధార్కదుగ్ధాక్తాః స్వర్ణాద్యాస్సప్తధాతవః।

మ్రియంతేద్వాదశపుటైస్సత్యం గురువచోయధా॥ ౭

తా. మణిశిల- గంధకము-జిల్లేడు-పాలువీనితో తడపబడిన సువర్ణాదులైన సప్తలోహములున్ను ౧౨ పుటములచేత మృతినొందుచున్నవి. సర్వదోషములు పోవుచున్నవని భావము. ఇదిసత్యము. గురువాక్యమహిమ యట్టిది

మతాంతరం.

సూతకాద్ద్విగుణం గంధం దత్వాకృత్వాచకజ్జలీం। ద్వయోస్సమం
లోహచూర్ణం మర్దయేత్కన్యకాద్రవైః॥౮॥యామయుగ్మంతతః
పిండం కృత్వాతామ్రస్యపత్రకే। ఘర్మేధృత్వోరుబూకస్య పత్రై
రాచ్ఛాదయేద్బుధః ॥౯॥ యామార్థేనోష్ణతాభూయాద్ధాన్యరా
శౌన్యసేత్తతః। దత్వోపరిశరావంతు త్రిదినాంతే సముద్ధరేత్ ॥౧౦॥
పిష్ట్వాచగాలయేద్వస్త్రా దేవం వారితరంభవేత్ । ఏవంసర్వాణి
లోహాని స్వర్ణాదీన్యపిమారయేత్ ॥౧౧॥ రసమిశ్రాశ్చతుర్వామం
స్వర్ణాద్యాస్సప్తధాతవః । మ్రియంతేసికతాయంత్రే గంధకైర

మృతాధికాః॥౧౨॥గంధై రేకద్విత్రివారాః పచ్యంతేఫలదర్శనా
త్ । షడ్గుణాదిశ్చగంధోఽత్ర గుణాధిక్యాయజార్యతే॥ ౧౩

తా. పాదరసముకంటె రెట్టింపుగాగంధకముంచి బాగానూరి ముద్దచేసి,ఈరెంటి కిసమానముగా లోహచూర్ణమునుంచి కలబందరసముచేతను రెండుఝాములు మర్దించవలయును, పిమ్మట దానినిముద్దచేసి రాగిరేకుయందుంచి ఎండలోబెట్టి పైనఆముదపాకులుచుట్టి యుంచవలెను. జామున్నరయుంచగాదానికి వేడిమిగలుగును,తర్వాతదానిని ధాన్యరాశిలో నుంచి మీదమూకుడు మూతవేయవలయును. మూడుదినములయినతర్వాతదానిని తీసివేయవలయును.దానినినూరి వస్త్రగాళితముచేయగా నదిశ్రేష్ఠమైనదగుచున్నది. ఈలాగెసమస్త లోహములను మారణముచేయవలయును. బంగారుమొదలయిన సప్తలోహములున్ను నాలుగుయామములు రసముతో మిశ్రమములయ్యేనేని వాలుకాయంత్రమునందు గంధకమిశ్రములై తపింపజేయగా సమస్తలోహములున్ను మృతములైతమ్మసేవించినవారికమృతప్రాయములైయుండును. గంధకముచేత నారుపర్యాయములు పచనముసేయగా ఫలముగలుగును. ఆరురెట్లు గంధకములో జీర్ణించినందువలన విశేషగుణము గలుగుచున్నది.

అథ పృథక్ పరశుద్ధి మారణాన్యుచ్యంతే.

తా. ఇకవేరువేరుఫలములకు శుద్ధిని మారణమును చెప్పుచున్నాను.

ఆయుర్లక్ష్మీప్రభాధీస్మృతికర మఖిలవ్యాధినిధ్వంసిపుణ్యం భూతా
వేశప్రశాంతిస్మరభవసుఖదం సౌఖ్యపుష్టిప్రకాశి । గాంగేయంబా
ధరూప్యం గదహరమజరాకారి మేహాపహారిక్షీణానాం పుష్టికారి
స్ఫుటమతికరణం కారణం వీర్యవృద్ధేః ॥౧౪॥

తా. ఆయురైశ్వర్యములనున్ను కాంతినిన్ని బుద్ధిజ్ఞాపకములనిచ్చుచున్నదై సమస్తవ్యాధులను బోగొట్టునట్టిదియు పుణ్యమైనదియు భూతప్రవేశమునకు శాంతినిచ్చుచు మన్మథసుఖమునిచ్చునదై సౌఖ్యమును పుష్టిని ప్రకాశింపచేయుచు బంగారము, వెండి, అనే యీరెండులోహములున్ను సహా సర్వరోగములను సంహరించి ముదిమి లేకుండాచేయుచు మేహమునుహరించును. కృశించినదేహము గలవారికి పుష్టినిచ్చును. బుద్ధియందు మాంద్యమునుపోగొట్టును. వీర్యవృద్ధిని గలుగజేయును.

గుల్మపాండుపరిణామశూలహృల్లేఖన క్రిమిహరంవిశోధనం ।
ప్లీహకుష్ఠజఠరామశూలజిత్ శ్లేష్మవాతహరణం రవిర్నామ॥ ౧౫



తా. శుద్ధిచేసి మృతిపొందించినరాగి(అనగాతామ్రభస్మమనుట) గుల్మములనుపాండురోగమును అజీర్ణమును శూలనొప్పులను హరించును. కడుపులోబుట్టె పురుగులను హరించును,కడుపులోనుండు మలములనుశోధించును, ప్లీహము-కుష్ఠరోగము-ఉదరరోగము-ఆమశూలలనుజయించును, శ్లేష్మమును వాతమును హరించును.

రీతికాశ్లేష్మపిత్తఘ్నీ కాంస్యముష్ణంచలేఖనం । వంగో దాహహరః
పాండు జంతుమేహవినాశనః ॥౧౬॥ దశనాగబలోధాతుః వీర్యా
యుః కాంతివర్ధనః । రోగాన్ హంతిమృతోనాగః సేవ్యోవంగోఽపి
తద్గుణః॥ ౧౭

తా. ఇత్తడి అనెడిలోహము శ్లేష్మపైత్యములనుహరించును,ఇదిన్ని శుద్ధిపొంది మారణముచేయబడినదేయని గ్రహింపవలయును. ఈలాగంటకంచు ఉష్ణమునుబోగొట్టును, తగరము దాహమునుహరించును, పాండురోగమును జంతుమేహమును నశింపజేయును, పదియేనుగుల బలముగల యీతగరము మృతమై తనను సేవించినవారికి వీర్యము ఆయుష్యము కాంతి వీనిని వృద్ధిపరచును. ఈప్రకారముగానే సీసమున్ను మృతమై తననుభుజించువారికి వంగముగలుగచేయు గుణములనె గల్గించును.

తృష్ణామశోథశూలార్శః కుష్ఠపాండుత్వమేహజిత్ ।
వయస్యం గురుచక్షుష్యం సరం మేదోఽనిలాపహం ॥ ౧౮

తా. ఇంకను సీసము అతిదాహమును - శ్లేష్మమును - శరీరము నీరుపట్టుటను - శూలను - ఉదరరోగమును - కుష్ఠరోగ పాండురోగ మేహములనుజయించును, వయస్సును గలిగించును. గురుపదార్థమై కన్నులకు చలవసేయునట్టిదై మేదోగతవాయువులను బోగొట్టుచుండును.

ఆయుః ప్రదాతాబలవీర్యకర్తా రోగోపహర్తామదనస్యధాతా ।
అయస్సమానం నహికించిదస్తి రసాయనం శ్రేష్ఠతమంనరాణాం॥

తా. ఇనుముసంబంధమైనభస్మము-ఇదేలోహభస్మమనిగాని అయస్సిందూరమనిగాని చెప్పబడును. ఇదిశ్రేష్ఠమయిన రసాయనము. నరులకు దీనినిమించిన బలకరమయిన యౌషధము మఱియొకటిలేదు. దీనివలనగల్గుగుణము లేవియనగా- ఆయుస్సునిచ్చును బలమును వీర్యమునువృద్ధిచేయును-రోగములనపహరించును-కామోద్రేకముగలిగించును. కావున నీగుణములగల్గించుటకు దీనితోసమానమయినది మఱియొకటికాదు.

సామాన్యాద్విగుణం క్రౌంచం కాలింగోష్టగుణస్స్మృతః । కలేర్దశగుణం భద్రం భద్రాద్వజ్రంసహస్రధా ॥ ౨౦॥ వజ్రాచ్ఛతగుణాః పండిర్నిరవిర్దశభిర్గుణైః । తస్మాత్సహస్రగుణిత మయఃకాంతంమహాగుణం॥ ౨౧॥ యల్లోహేయద్గుణం ప్రోక్తం తత్కిట్టేచాపితద్గుణం। శతోర్ధ్వముత్తమంకిట్టం మధ్యంచాశీతవార్షికం ॥ అధమం షష్టివర్షీయం తతోహీనం విషోపమం॥ ౨౨

తా. మండూరగుణములను జెప్పుచున్నాడు. సామాన్యమండూరముకంటెను క్రౌంచమండూరము రెట్టింపుశ్రేష్ఠము, దానికంటె కళింగమండూరము ౮ రెట్లుశ్రేష్ఠము, కళింగమండూరముకంటె భద్రమండూరము ౧౦ రెట్లధికముగాశ్రేష్ఠము, భద్రమండూరముకంటె వజ్రమండూరము ౧౦౦౦ రెట్లుశ్రేష్ఠము, వజ్రమండూరముకంటె పండియనెడిమండూరము ౧౦౦ రెట్లధికశ్రేష్ఠము. దానికంటె నిరవి అనెడిమండూరము ౧౦ రెట్లధికశ్రేష్ఠము. దానికంటె సహస్రగుణమధికమైనది అయఃకాంతమండూరము(దీనిని సూదంటురాయి యని యందురు). ఏలోహమం దేయేగుణముచెప్పబడినదో దానిదానిచిట్టెమునందు నాయాగుణములుగలిగియున్నవి. నూరుసంవత్సరములుపైకాలమునుండి నిల్చియున్న చిట్టెము ఉత్తమమయినది. ౮౦ సంవత్సరములనుండి యుండియున్నదైతేమధ్యమము.అరువై సంవత్సరములనాటి దైతే అధమము. అంతకు తక్కువకాలమునాటి దైతే విషముతో సమానము.

ఇతిమండూరగుణః.

---

అథ శుద్ధిః.

వల్మీకమృత్తికయాలిప్త్వా ద్యునిశోర్ధ్వాపితంబహు ।

శుధ్యతీతి శేషః.

తా. రాత్రింబగళ్లు దూళిరేగుచున్న నలుగురునడిచె మార్గములో మృత్తికనుదీసికొని చిట్టెమునకు బట్టించవలయును, శుద్ధిపొందును అనికలుపుకొనవలయును.

మతాంతరం.

వల్మీకమృత్తికాధూమం గైరికంచేష్టకాపటుః । ఇత్యేతామృత్తికాః పంచ జంబీరైరారనాళకైః॥ ౨౩॥ పిష్ట్వాలేప్యం స్వర్ణపత్రం శ్రేష్ఠం పుటైనశుధ్యతి ॥



తా. పుట్టమన్ను-కరుదూపము-కాయిరాయి-ఇటుకపొడుము - చేదుపొట్ల క్రిందిమన్ను ఈ అయిదు మృత్తికలనుదెచ్చి నిమ్మపులుసుతోనున్ను బియ్యపుకడుగుతోనున్ను నూరి బంగారురేకుమీద పట్టించవలయును, దానికి పుటమువేయుట చేతను శుద్ధిపొందును.

ఇతిస్వర్ణశుద్ధి.

నాగేనటంకణేనైవ ద్రావితంశుద్ధిమృచ్ఛతి ।
రజతందోషనిర్ముక్తం కింవాక్షారామ్లపాతితం॥ ౨౪

తా. సీసముచేతనున్ను వెలిగారముచేతనున్ను కరిగించబడినవెండి దోషమునువదలి శుద్ధిపొందును. ఇదిగాకున్న క్షారములందుగాని పులుసునందుగాని పడవేయబడినదై శుద్ధియగును. (ఇది రజతశుద్ధి విధానము.)

ఇతి రజతశుద్ధి.

స్నుహ్యర్కక్షీరలవణ కాంజికేతామ్రపత్రకం । లిప్త్వాప్రతాప్య నిర్గుండీ రసేసించేత్పునఃపునః ॥ ౨౫॥ వారాన్ ద్వాదశతచ్ఛుద్ధిర్లేపాతాపాచ్చ సేచనాత్ ॥

తా. జెముడుపాలు-జిల్లేడుపాలు-లవణము-గంజి వీనితో రాగిరేకును పూసి నిప్పులలోకాల్చి అనగా మూసలోకరిగించి వావిలివేళ్ల రసమందు మాటిమాటికి తడుపుచుండవలయును. ఇటుల పన్నెండుపర్యాయములు లేపనము తాపము తడపడము చేయగా తామ్రము శుద్ధయగును.

ఇతి తామ్రశుద్ధిః.

మతాంతరం.

గోమూత్రేణపచేద్యామం తామ్రపత్రంధృఢాగ్నినా॥ ౨౬

శుధ్యతీతి శేషః—ఇతితామ్రశుద్ధి.

తా. రాగిరేకును గొట్టితెచ్చి ఆవుపంచితములో నొకజాము పచనము చేయవలయును. ఆ పచనము దృఢాగ్నియందు పచనము చేయవలయును తామ్రము శుద్ధియగును.

రాజరీతింతథాఘోషం తామ్రవన్మారయేద్భిషక్ ।
తామ్రవచ్ఛోధనం తేషాం తామ్రవద్గుణకారకం॥ ౨౭

తా. ఇత్తడి-కంచు - వీనిని తామ్రమును వలెనే మారణముచేసి తామ్రమువలెనె శుద్ధిచేయగా తామ్రమిచ్చునట్టి గుణములనే గలుగజేయును.

అన్యమతం.

ఘోషారనాగవర్ధంచ నిక్షిప్తై ర్మునితుల్యకైః।
నిర్గుండీరసమధ్యేతు శుధ్యతే నాత్రసంశయః॥ ౨౮

తా. కంచు ఇత్తడి తగరము వీనిని ఏడు పర్యాయములుకాచి యేడు పర్యాయములు వావిలిచెక్క లేక ఆకులేక వేళ్లు వీని రసములో ముంచినట్టయితే శుద్ధిపొందును. సంశయములేదు.

ఇతి ఘోషారనాగరంగశుద్ధిః.

త్రిఫలాష్టగుణేతోయే త్రిఫలాషోడశంపలం। తత్క్వాథేపాదశేషేతు లోహస్యపలపంచకం ॥౨౯॥కృత్వా పత్రాణితప్తాని సప్తవారాన్నిషేచయేత్ । ఏవంప్రలీయతేదోషో గిరిజోలోహసంభవః ॥౩౦॥ ఏతద్వ్యాధ్యుపయుక్తౌషధి నిషేకాంశ్చకుర్యాత్ । సర్వాభావేనిషిక్తస్యం క్షీరతైలాజ్యగోజలైః॥ ౩౧

ఏతత్తుశోధితస్య గుణాధిక్యాయ.

తా. త్రిఫలము లనగా కరకతాడియుశిరికలు, వీనిని ౧౬ పలములుతెచ్చి వానిని కెనిమిదిరెట్లనీళ్లలోనుంచి కషాయముగా గాచి, నాల్గోవంతు మిగులగా వంచి తీసుకొని ౫ పలముల లోహమును రేకులుగాచేయించి ౭ పర్యాయములు కొలిమిలోకాచుచు ప్రతి పర్యాయ మాకషాయములో ముంచుచు రావలెను. ఈ ప్రకార మేడుసార్లు కాగా దాని యందుగల దోషము నివర్తించును, తర్వాత దీనిని వ్యాధికుపయుక్తమైన యౌషధము లం దుపయోగించవలయును అనగా వ్యాధి కుపయోగించెడు ఓషధులయొక్క రసముతో దడపవలయు ననుట, ఏదిన్ని దొరకనిపక్షమునకు,ఆవుపాలు నూనె నెయ్యి ఆవుపంచితము వీనియందు ముంచవలయును. ఇట్లుచేయుట యెందుకనఁగా శుద్ధిపొందినలోహమునకు గుణాధిక్యము గలుగుటకొఱకు శుద్ధి అయినంతమాత్రమున లోహమునకు అన్నిగుణములు గలుగవు గనుక రోగియొక్క రోగమునుబట్టి ఆయాయోషధుల రసమందుగాని అవి దొరకకపోతే పాలు మొదలుగా జెప్పిన వానియందుగాని కాచి ముంచవలయు ననితాత్పర్యము.

స్వసత్వంలోహవచ్ఛోధ్యం తామ్రవత్తామ్రసత్వకం।రసకాలశశీతుత్థం సత్వక్షారామ్లపాచనైః ॥౩౨॥ దినైకేనైవశుధ్యంతి భూనాగాదితథావిధైః॥



తా. ప్రతిలోహమందును గల సత్వమును లోహమునకు చెప్పినరీతిగానే శుద్ధిచేయవలయును. తామ్రమునకు చెప్పిన శుద్ధియె దానిసత్వమునకును చేయువలయును. అయితే రసము ఇనుము వెండి తుత్తనాగము వీనియొక్క సత్వమును ఉప్పు పులుసులయందు పచనము చేయవలయును. తుత్తనాగము మొదలయినవి ఒక్కొక్క దినముచేతను (అనఁగా నొకదినము ౮ జాముల పర్యంతము పచనముచేయగా) శుద్ధియగును.

ఇతి సత్వశుద్ధిః.

అథమారణం.

సమసూతేనవై పిష్టం కృత్వాగ్నౌనాశయేద్రసం।
స్వర్ణంతత్సమతాపేన పుటితం భస్మజాయతే॥ ౩౩

తా. బంగారము భస్మముచేయు రీతిని చెప్పుచున్నాడు పాదరసమున్ను పాదరసమంత బంగారమున్ను నూరి పిండిచేసి అగ్నియందు రసమును నశింపజేసి ఆ ముద్దంతయు బంగారమునకు బూసి తపింపజేసి పుటమువేయగా సువర్ణము భస్మముగా నగును.

మతాంతరం.

హేమపత్రాణిసూక్ష్మాణి జంభాంభోనాగభస్మతః। లేపతః పుటయోగేన త్రివారం భస్మతాంనయేత్ ॥౩౪॥పునః పుటైస్త్రివారం తస్మిన్ఛతే నాగహానయే॥

తా. బంగారమును సూక్ష్మమైన రేకులుగా గొట్టి నిమ్మపండ్ల రసమున నాగభస్మమును తడిపి ఆముద్ద వానికి పైనబూసి మూడుపర్యాయములు పుటమువేయగా బంగారము భస్మమగును. దానియందుగల నాగభస్మ సంబంధమయిన నాగముహరించుటకొఱకు తిరిగి ముమ్మారు పుటమువెట్టగా నాగదోషము నివారణమై కేవల స్వర్ణభస్మ మగును.

అన్యమతం.

శుద్ధసూతసమంస్వర్ణ ఖల్లేకృత్వాతుగోళకం। ఊర్ధ్వాధోగంధకం కృత్వా సర్వతుల్యంనిరుధ్యచ ॥౩౫॥ త్రిశంద్వనోపలైర్దేయం పుటాన్యేవంచతుర్దశ। నిరుత్థంజాయతే భస్మగంధోదేయః పునః పునః॥ ౩౬

తా. శుద్ధిచేసిన పాదరసముతో సమానముగా బంగారు రజనును నిలిపి ఒక ఖల్వమందు మర్దించి ముద్దగాజేసి ఆముద్దకు క్రిందపైన గంధకమును యీరెండిటి యంతదెచ్చి

లేపనముచేసి అంతటను నిరోధించి చీల మన్నుయిచ్చి ౩౦ ఏరుపిడుకలతో పుటము వేయ వలయును. ఈలాగున ప్రతిదఫాను గంధకము పూయుచు పదునాలుగు పర్యాయములు పుటములువేసి సాంగశీతలమున దీయగా బంగారము భస్మముగా నగును.

మతాంతరం.

స్వర్ణమావర్త్యతోలైకం మాషైకంశుద్ధనాగకం । క్షిప్త్వాచా
మ్లేనసంచూర్ణ్య తత్తుల్యో గంధమాక్షికో ॥౩౨॥ అమ్లేనమర్దయే
ద్యామం రుద్ధ్వాలఘుపుటేపచేత్ । గంధః పునః పునర్మర్ద్యో మ్రి
యతే దశభిఃపుటైః ॥ ౩౪

తా. ఒకతులము బంగారముదెచ్చి శుద్ధిచేసి మాష మెత్తు శుద్ధిచేసిన సీసమును దానిలో నుంచి చింత బెరళ్ళతో చూర్ణముచేసి దానికి సమానమైన గంధకము హేమాక్షికమును నుంచి ఒకజాము చింతపండు పులుసులో మర్దించి దానినొకమూకుడులోనుంచి పైన మూతవేసి చీలమన్నిచ్చి లఘుపుటమందు పదిసార్లు పుటము వేయవలెను. పుటము వేయునప్పుడు ప్రతిపర్యాయము గంధకమును మర్దించి పూయుచుండ వలెను. అంతటితో సువర్ణము భస్మమయి యౌషధ యోగ్యమగును.

ఇతి స్వర్ణమారణమ్.

---

రజతమారణం.

విధాయపిష్టం సూతేన రజతస్యాథమేళయేత్ । తాళం గంధం స
మం పశ్చాన్మర్దయేన్నింబకద్రవైః॥ ద్విత్రిపుటైర్భవేద్భస్మయోజ్య
మేవంరసాదిషు ॥ ౩౫

తా. రసముతో వెండిరవనుకల్పి పిండిపిండిగానూరి దానికి తాళకము గంధకము సమసమభాగాలుగా జేర్చి వేపచెక్క రసముతో (నిమ్మపండ్ల రసముతోనైనా సరే) మర్దన చేయవలెను. దీనిని రెండు లేక మూడుపుటములు పెట్టగా వెండిభస్మమగును. దాని నౌషధాదులయం దుపయోగింప వచ్చును.

ఇతి రూప్యమారణం.

---

తామ్రమారణ ప్రకరణము.

గంధేనతామ్రతుల్యేన హ్యమ్లపిష్టేనలేపయేత్ । కంఠవేధ్యంతా
మ్రపత్ర మన్ధయిత్వాపుటేపచేత్ ॥౪౦॥ ఉద్ధృత్యచూర్ణయేత్త



స్మిన్పాదాంశంగంధకంక్షిపేత్ । పాచ్యంజంభాంభసాపిష్టం స
మోగంధశ్చతుః పుటే॥౪౧॥ మాతులుంగరసైః పిష్ట్వా పుటమే
కంప్రదాపయేత్ । సితశర్కరయాప్యేవం పుటం దేయంమృతిర్భ
వేత్ ॥ ౪౨

తా. తామ్రముతో సమానమైన గంధకముతో తామ్రపు రేకులనుబూసి చింతపండుతో పైన పూయవలయును. తామ్రపత్రమునంతటను కనపడకుండా పూతపూసి పుటము వేయవలయును దానిని తీసి చూర్ణముగానూరి అందు నాలవపాలు గంధకమును నిలుప వలయును. తర్వాత దానిని నిమ్మపండురసముతోనూరి దానికి సమానముగా గంధకముంచి నాలుగు పుటములు వేయవలయును. తర్వాత మాదీఫలపు రసముతోనూరి యొక్క పుటము పెట్టవలయును పిమ్మట తెల్లని పంచదారతో నూరి యొక పుటము పెట్టవలయును. నంతట నా తామ్రము భస్మమగును.

ప్రకారాంతరం.

తామ్రపాదాంశతస్సూతం తామ్రతుల్యంతుగంధకం । కన్యారసే
నసంపిష్య తామ్రపత్రాణిలేపయేత్ ॥ ౪౩ ॥ నిక్షిప్యహాండికామ
ధ్యే శరావేణనిరోధయేత్ । హాండికాంపటునాపూర్య పచేద్యా
మత్రయంభిషక్ ॥౪౪॥ స్వాంగశీతేభిషగ్వ్యక్త్వా వర్తిహింగుళ
మర్పయేత్ । తతోమ్రియతే ఇతి శేషః॥ ఇతి తామ్రమారణం॥

తా. తామ్రములో నాలగవవంతు పాదరసమున్ను తామ్రముతో సమానముగా గంధకమున్ను కూర్చి కలబంద (లేక) గూడపాలయొక్క రసముతోనూరి ఆముద్దను రాగి రేకులకు బూయ వలయును. వాగినొక కుండమధ్యనుంచి పైన మూకుడు మూతవేసి శీల మన్నిచ్చి మూతిని నిరోధింపవలయును. ఆ కుండలో నంతకుమున్నే చేదుపొట్ల తీగ వగయిరాలను నిండించి మూడుజాములపర్యంతము పచనము చేయవలయును. పాదరసము దొరకని పక్షమునకు ఇంగిలీకపు వర్తిని నుంచవలెను అంతట తామ్రము మృతినొందును అనగా భస్మమగును.

ఆమ్లపిష్టం మృతంతామ్రం శూరణస్థంబహిర్మృదా । పుటేత్పంచా
మృతైర్వాపి ప్రథావాంత్యాదిశాంతయే ॥౪౫॥ శూరణపుటప
క్షే బృహత్పుటప్రదానం॥ జంభాంభసాసైంధవసంయుతేన స్వగం

ధకం స్థాపయే చ్చుల్లపత్రం। పక్వాయమానం పుటయేత్సు యు
క్త్యా వాంత్యాదికంయావదుపైతి శాంతిం ॥ ౪౬

తా. ఆమ్లపిష్టమునున్ను (అనగా చింతపండు గుజ్జునున్ను) తామ్రభస్మము నున్ను అడవికంద దుంప మధ్యభాగమందుంచి పుటము బెట్టవలెను లేక పంచామృతముల చేతనైనా మున్మూరు పుటము పెట్టవలయును. అందువలన ఛర్దిగుణము శాంతించును. కందతో పుటము పెట్టె పక్షమునందు గొప్పపుటము పెట్టవలెను అనగా గజపుటము ౧౦౦౦ పిడకలతో పెట్టవలయును. ఇదిగాక మఱియొకరీతి యేలాగనగా సైంధవలవణము గలసిన నిమ్మపండు రసముతో గంధకమును నూరి దానియందు శుద్ధియయిన రాగిరేకు నుంచవలయును. అది కొంచెము పక్వదశకురాగా పుటము పెట్టవలయును. అందువలన ఛర్దిగుణము శాంతించి భుక్తియోగ్య మగును.

## అథ నాగవంగయోః.

నాగంఖర్పరకే నిధాయ ఘనటీచూర్ణం దదీతద్రుతే। లంబోత్థ
ద్రవగంధకేనపుటితం భస్మీభవత్యాశుతత్ ॥ ఏవంత్తాళకవా
పతస్తు కుటిలం చూర్ణకృకం తత్పుటేత్ ॥ గంధామ్లేన సమస్తదో
షరహితం యోగేషు యోజ్యంభవేత్ ॥ ౪౭

తా. సీసమును మూసయందుంచి నేపాళ మణిశిలయొక్క చూర్ణమును కరిగిన దానిలో నుంచవలయును. వేపచెక్క రసముతో గంధకమును నూరి ఆ సీసమునకు పట్టించి పుటమువేయగా భస్మమై నిలుచును. ఈలాగుననే తగరము కరిగించి దానిలో తాళక చూర్ణమునువేసి పుటము వేయవలయును. దానికి చింతపండుపులుసు గంధకము గలిపి పుటమువేయగా దోషరహితమై సమస్త యోగములయందును జేర్పవచ్చును.

## అథ నాగసిందూరక్రమః.

ఇక నాగమును సిందూరముచేసే క్రమమును చెప్పుచున్నాడు.

భుజంగ మమగస్త్యంచ పిష్ట్వాపత్రం ప్రలేపయేత్ । తత్రసం వి
ద్రుతేనాగె వాసామార్గ సముద్భవమ్ ॥౪౮॥ క్షారంవా మిశ్రయే
త్తత్ర చతుర్థాంశం గురూక్తితః। ప్రహరం పాచయేచ్చుల్ల్యాం
వాసాదర్వ్యావఘట్టితం ॥౪౯॥ తతఉద్ధృత్యతచ్చూర్ణం వాసానీ
రైర్విమర్దయేత్ । పుటేత్పునస్సముద్ధృత్య తేనైవ పరిమర్దయేత్ ॥
౫౦॥ ఏవంసప్తపుటైర్నాగః సిందూరం జాయతేధ్రువం। తారస్య
రంజనోరాగో వాతపిత్త కఫాపహః ॥ ౫౧



తా. సత్తును అవిశె పప్పులను నూరి సీసపురేకునకు బట్టించ వలయును. అందు సీసము కరగించిన తరువాత అడ్డసరపు వేళ్లక్షారమును గలుప వలయును. అది నాల్గవవంతు కలుప వలయును ఒకజాము ప్రొయ్యిమీదను వండవలయును ఆ వండునప్పుడు అడ్డసరపు కఱ్ఱ తెడ్డుతో కలుపవలయును, తర్వాత చూర్ణమునుతీసి అడ్డసరపు వేళ్లరసముతో నూరి మర్దించి పుటము వేయవలయును. ఆపుటమును తీసి తిర్గి అడ్డసరపు వేళ్లరసముతో మర్దించి పుటము వేయవలయును. ఈలా యేడుపుటములు కాగా నాగము సిందూరించును. ఇట్టి తారసిందూరమున్ను వాతపిత్త కఫముల యుద్రేకము నణగించును.

## ఇతినాగసిందూరమ్.

---

లోహం పత్రమతీవ తప్తమసకృత్కావ్వ ధేపిపేత్త్రైఫలే । చూర్ణీ
భూత మతోత్రతత్త్రిఫలజై క్వాథేర్థవా గోజలే। ముత్సాన్యత్ర
త్రిఫలారసేన పుటయె ద్యావన్నిరుద్ధం వ్రజేత్ । పశ్చాద్భా విత
మద్భుతం సుపుటితం సిద్ధం భవేదాయసం॥ మత్స్యాక్షీశాలించ॥

తా. లోహమయ పత్రమనగా శుద్ధిచేసిన లోహపురేకును కొల్మిలో అనేకసార్లు బాగాతపింపజేసి అనేకపర్యాయములు త్రిఫలకషాయములో ముంచుచుండవలెను. దానియందు చూర్ణమైనదానినిగాని అది కాకుంటె ఆవు పంచితములోగాని చూర్ణమైన దానిని తీసి పొన్నగంటి వేళ్లరసము త్రిఫలముల రసముతో మర్దించి దానియందు గల గట్టి నివారణమయ్యేవరకును పుటములు వేయవలయును. తర్వాత దానిని త్రిఫల జలములో భావన చేసి తీసి యెండించ వలయును. అంతట నది సర్వరోగహరమై యౌషధ ప్రయోగమునకు దగినది యగును. ఆశ్చర్యకరమయిన గుణముల నిచ్చును.

శర్కరాయాం ప్రాక్త్రిచతుఃపుటేషుమనశ్శిలాయాః కించిద్దద్యాత్

ముందు ౩-౪ పుటములయందు మనశ్శిలా చూర్ణమును శర్కరయం దుంచవలెను అట్టిమణిశిల కలిశిన శర్కరతో ౩-౪ పుటములు పెట్టవలయునని భావము.

## మతాంతరం.

పరిప్లుతందాడిమపత్రవారా లోహంరజః స్వల్పకుటోరికాయాం ।
మ్రియతేవస్రావితమర్క భాసా యోజ్యంపుటేస్యాత్త్రిఫలాదికానాం॥౫౩
త్రిఫలాదిరమృత సారలోహవక్ష్యతే ॥

తా. లోహసంబంధమయిన ధూళి, దానిమ్మఆకులతో తీసినరసముచేత తడప బడినదై స్వల్పమైన ప్రమిదలు మొదలయిన దానియందుంచి యెండను నెండించగా స్రవించి

మృతినొందును అనగా భస్మమగును. దానిని త్రిఫలాదికములయొక్క రసముతో మర్దించి పుటమందుంచవలయును. త్రిఫలాదికము అమృతసార లోహమును, చెప్పునప్పుడు చెప్పబడ గలదు.

సర్వమేతన్మృతంలోహం ధ్మాతవ్యంమిత్రపంచకైః ।
యద్యేవంస్యాన్నిరుత్థానం సేవ్యంవారితరంహితత్ ॥ ౫౪

తా. ఈప్రకారము మృతమైన లోహమును మిత్రపంచకముతో ప్రత్యేక మూదవలయును, మిత్ర పంచకమనగా నెయ్యి తేనె గుగ్గిలము గురిగింజలు వెలిగారము అని యీ సంగతి ౫ వ అధ్యాయమునందు జెప్పియున్నది. ఈప్రకారముగా నయ్యేని నిర్దోషమయిన లోహభస్మమును సేవింపవలయును. అవి నీళ్లవలెనె సుఖకరమయినది.

మధ్వాజ్యంమృతలోహంచ తామ్రసంపుటకేక్షిపేత్ । వధ్వాధ్మాతేచసంగ్రాహ్యం రూప్యకంపూర్వమానకం ॥౫౫॥ తదాలోహంమృతం విద్యా దన్యథామారయేత్పునః । గంధకంచోత్థితంలోహం తుల్యంఖల్లేవిమర్దయేత్ ॥౫౬॥ దినైకంకన్యకాద్రావైరుద్ధా గజపుటేపచేత్ । ఇత్యేవంసర్వలోహానాం కర్తవ్యాయంనిరుత్థితః ॥౫౭॥

తా. తేనె నెయ్యి మృతలోహమునున్ను వెండిసంపుటమెంతయుండునో తూచి దానియందుంచ వలయును. దానిని కట్టి యొకచోట నుంపగా అదిపొంగి పైకి వచ్చినప్పుడు తీసి వేయవలయును. ఆవుంచిన వెండి సంపుటము తిర్గి తూచగా మునుపటంత తూనికే కలిగి యుండవలయును. అందులో నేమాత్రమైనను తగ్గిపోయిన యెడల లోహము మృతము కానట్లు గ్రహించ వలయును. తగ్గక సరిగా నుండినట్టయితే లోహము మృతమైనట్లు గ్రహించ వలయును. మృతము కానట్లనుమానింపబడిన లోహమును తిర్గి మారకము చేయించ వలయును. ఆ ప్రకారము మృతమైన లోహమును దీసికొని దానితో సమానముగా గంధకము చేర్చి ఖల్వమందు మర్దించ వలయును. ఆ మర్దన యొకదినము కలబంద రసముతో మర్దించవలెను. దానిని నొక కుండలో పెట్టి పైన మూతవేసి సందులేకుండా చీల మన్నిచ్చి పచనము చేయ వలయును ఈలాగున సర్వలోహములకున్ను మృతిక్రమమును జేయవలయును.

ఇతి రసేంద్రచింతామణౌ సర్వలోహాధ్యాయోనామ సప్తమోధ్యాయః

శ్రీ జగద్గురు విశ్వనాథావధూతపరగుర్వర్పణమస్తు.

శ్రీరస్తు.

శ్రీజగద్గురు విశ్వనాథావధూతయేనమః.

ఆంధ్రతాత్పర్యసహిత

# రసేంద్రచింతామణి.

## విషోపరససాధనప్రకరణము.

అథవిషోపరససాధనాధ్యాయం వ్యాచక్ష్మహే.

ఇక విషోపరసములకు సాధనములైన వానిని గురించి చెప్పుచున్నాము.

విషంహినామనిఖిలరసాయనా నామూర్జస్వలమఖిలవ్యాధివిధ్వం సవిధాయకతా మాసాదయతి॥ ౧

తా. ఇచట విషమనగా వసనాభి. ఇది సమస్తౌషధములకును బలమునిచ్చునదియు సమస్త వ్యాధులను ధ్వంసకత్వమును జేయుట యనుగుణమునుబొందునదియును నగుచున్నది.

యవాష్టకంభవేద్యావ దభ్యస్తతిలమాత్రయా ।
సర్వరోగోపశమనం దృష్టిపుష్టికరంభవేత్ ॥ ౨

తా. ఈ వసనాభిని నిత్యము తినుట కలవాటు పడెనేని సర్వరోగములు నివారణమగుటయె గాక దృష్టికి మంచిపుష్టిని కలుగ జేయును. కన్నులకేరోగము రాదనుట. దీని యభ్యాసక్రమ మెట్లనగా రోజు నువ్వుగింజంత ప్రమాణముగల శుద్ధిచేసిన నాభిని భక్షించుచు అప్పుడప్పుడు ఒక నెల ఒక నెలకు కొంచెముకొంచెము హెచ్చించుచు మొత్తమునెనిమిది వడ్లగింజలను తూగినంతకంటె హెచ్చు గాకుండా భక్షించుచు రావలెను (ప్రస్తుతము కొంద రనుభవించురీతి యేలాగంటె శుద్ధిచేసిన వసనాభిని నువ్వుగింజలంత ముక్కలుగాజేసి యొక కొయ్యడబ్బియందు బియ్యమును పోసి వసనాభి ముక్కలను నా బియ్యములో గలిపి వేయవలయును. రెండుమూడు దినములుంచి కలిపి యొక బియ్యపు గింజనుదినవలెను. ఇట్లు ౧౦ దినములు తిని పిమ్మట రెండేసి బియ్యపు గింజలను తినవలయును. అట్లుల నిరువది దినములైన తరి 3 బియ్యపుగింజలు తినవలెను. ఒక నెల తరువాత ౪ గింజల చొప్పున ప్రతిదినమునందు గల గింజలన్నియు నగునరకు తినుచుండవలెను. ఈప్రకారము

బియ్యమైన తర్వాత నొక నువ్వుగింజంత నాభియుక్కను తినవలయును. అట్లు అందుండు ముక్కలన్ని యగువరకు నొక్కొక్క ముక్కచొప్పున నె తినుచుండ వలయును. అంతట మరల నాభి తెచ్చి రెండు నువ్వుగింజలంత తినేది. ఈలాగు నెల అయినతర్వాత 3 నువ్వు గింజలంత తినవలెను, తర్వాత వడ్లగింజంత తూనిక గలదానిని మరి తర్వాత ౨ వడ్లగింజల తూనిక గల దానినిగా క్రమేణతినుచు తుదకు ఎనిమిది వడ్లగింజల తూకము గల దానిని అనగా నొకచిన్నము తూనిక గలదానిని తినవచ్చును. ఎప్పటికిని నింతకు మించగూడదు మించెనేని ప్రాణహాని చేయును (అని యిది యభ్యాసక్రమము.)

తత్ఖల్వష్టాదశప్రకారంభవతి । తత్రశక్తుక-ముస్తక-కౌర్మ-దార్వీక-సార్షప-సైకత-వత్సనాభ- శ్వేతశృంగి - భేదాన్ప్రయోగార్థమాహారిణీయానిభవంతి ॥

తా. ఈవిషము ౧౦ విధములుగా నున్నది. అందులో శక్తుకము, ముస్తకము, కౌర్మము, దార్వీకము, సార్షపము, సైకతము, వత్సనాభము, శ్వేతశృంగి; అనునీ ౮ భేదములు గల నాభి, ఔషధములందు బ్రయోగించు నిమిత్తము సంపాదింప దగినవి. తక్కినవి ఔషధాములయందు బ్రయోగింప దగవని తాత్పర్యము.

చిత్రముత్పలకల్లాభం సుపేష్యం శక్తువద్భవేత్ । శక్తుకంతద్విజానీయా ద్దీర్ఘవేగం మహోన్నతం ॥3॥ (హ్రస్వవేగశ్చరోగఘ్నం ముస్తకం ముస్తకాకృతిః । కూర్మాకృతిర్భవేత్కౌర్మం, దార్వీకోహిఫలాకృతిః ॥౪॥ జ్వరహృత్సార్షప)రోమ్ణి సర్షపాభకణాచితం । స్థూలసూక్ష్మైః కణైర్యుక్తైః శ్వేతపీతై ర్విరోమకః ॥౫॥ జ్వరాదిసర్వరోగఘ్నః కంధః సైకతముచ్యతే, యఃకంధోగోస్తనాకారో నదీర్ఘఃపంచమాంగులాత్ ॥౬॥ నస్థూలో గోస్తనాదూర్ధ్వం ద్వివిధోవత్సనాభకః । ఆశుకారీ లఘుత్యాగీ శుక్లకృష్ణో న్యథాభవేత్ ॥౭॥ ప్రయోజ్యోరోగహరణే జారణాయాంరసాయనే । గోశృంగవద్ద్విధాశృంగీ శ్వేతస్స్యాద్బహిరంతరం ॥

తా. కలవ దుంపవలె నాకారముగల విషము చిత్రమని చెప్పబడును. దీనిని లేస్సగా నూరగా శక్తుకమువంటి పిష్టమగును.

౧ శక్తుకము, పొడుగుగా పెరిగి యున్నతమై యుండును. ౨ ముస్తకము, పొట్టిగా పెరిగి రోగములను హరించునదియై తుంగముస్తయొక్క ఆకారముగా నుండును. 3 కౌర్మమనెడువిషము కూర్మాకారము అనగా తాబేటి పైచిప్ప మోస్తరుగా నుండును.



౪ దార్వీకమనెడువిషము పాముపడిగె ఆకారము గలది. ౫ సార్షపమనెడు విషము రోగములను హరించును, రోమములయందు ఆవగింజలంత పొక్కులు పొక్కును, అవి తెల్లగానున్ను పచ్చగానున్ను ఉండును. రోమములు లేకుండా జేయును. ౬ సైకత మనెడు విషము జ్వరము మొదలయిన సర్వరోగములను బోగొట్టును. దీనిపేరే కంధమని యందురు. కంధముయొక్క యాకారము గోవు స్తనమువంటి ఆకారము. చిటికెన వ్రేలుకంటె హెచ్చుగా పెరుగదు. గోవు స్తనముకంటె నెక్కువలావుగాను నుండదు. ౭వత్సనాభము(ఇదే వసనాభి) రెండు విధములు గలది, తెల్లది యొకటి నల్లది యొకటి. తెల్లది విషము త్వరగా ఎక్కును, నల్లనిది ఎక్కి త్వరగా దిగిపోవును. ఈ రెండు విధములుగానిది మంచిదికాదు దీనిని శుద్ధిపరిచి జారణముచేసి ఔషధములందు బ్రయోగింప వలయును. ౮ శ్వేతశృంగి యనువిషము ఆవుకొమ్ములవలె రెండుకొమ్ములు గలిగి యుండును, లోపలను పైనను కూడా తెల్లగా నుండును.

ఈయెనిమిది విధములయిన విషములు, శుద్ధిపరిచిన పిమ్మట నౌషధముల కుపయోగింప వలయును. గుణములను కనిపెట్టి వాడుక చేయవలయును.

ఏతానివ్యక్తకర్మాది రక్తమేళనోన్మాద సన్నిపాతాదౌచ ప్రయోజ్యాని ॥

తా. ఈయెనిమిది విధముల విషములను స్త్రీసంగదోషము రక్తము చెడుట ఉన్మాదము అనగా పిచ్చియెత్తుట సంధియెత్తుట ఈగుణములయందు బ్రయోగించ వలయును.

త్యాజ్యవిషాన్యాహ.

కాలకూటో మేషశృంగీ దర్దూరశ్చ హాలాహలః । కర్కోటక గ్రంధిహారిద్రా రక్తశృంగీచ కేశరః ॥౯॥ యమదంష్ట్రాప్రభేదేన విషాణ్యేతాని వైదశ । నప్రయోజ్యానియోగేషు వైద్యైర్జ్ఞాత్వాచ లక్షణం॥ ౧౦

తా. విడువదగిన విషములు ౧౦-అవి యేవనగా ౧ కాలకూటము ౨ మేషశృంగి 3 దర్దూరము ౪ హాలాహలము ౫ కర్కోటకము ౬ గ్రంధి ౭ హారిద్రము ౮ రక్తశృంగి ౯ కేశము ౧౦ యమదంష్ట్రి- ఈపది రకముల విషములను యోగములందు బ్రయోగింప గూడదు. వీనిలక్షణముల నెరింగి పరివర్జింప వలసినది.

త్యాజ్యవిషలక్షణాని.

వృతకంధో భవేత్కృష్ణో జంబీరఫలవచ్ఛయః । తత్కాలకూటం జానీయా ఘ్రాతమాత్రం మృతిప్రదం ॥౧౧॥ మేషశృంగాకృతిఃకంధో

మేషశృంగీచ కర్త్యతే । దర్దూరందర్దురాకారం అంతర్నీలం బహిస్సితం॥౧౨॥ విజానీయాద్విషగ్భిస్తు తద్విషంతు హాలాహలం । కర్కోటాభంతు కర్కోటం మృత్తదంతః పరీక్షితే ॥౧౩॥ హారిద్రాగ్రంధివద్గ్రంధిః కృష్ణవర్ణోతిభీషణః । మూలాగ్రయోస్సువృత్తస్స్యా దాయతఃపీతగర్భకః ॥ ౧౪॥ కంచుకాష్టః స్నిగ్ధపర్వ్యాహారిద్రస్స్యాచ్ఛకంధకః। గోశృంగాగ్రేధసంక్షిప్తే నాసయాసృక్ప్రవర్తతే ॥౧౫॥ కందోర్లఘుర్గోస్తనవద్రక్తశృంగీతి తద్విషం । శుష్కార్ద్రంయత్కేశరంస్యాద్గర్భె తత్కేశరంవిదుః ॥౧౬ ॥ శ్వదంష్ట్రా రూపసంస్థాయా యమదంష్ట్రాచ సోచ్యతే । రసవాదే ధాతువాదే విషవాదే క్వచిత్క్వచిత్ ॥ దశైతాని ప్రయుజ్యంతే నభైషజ్యే రసాయనే ॥ ౧౭

తా. ౧ కాలకూటము-ఇది పైన నల్లని బెరడుగలిగి బెరడు తీసినట్టయితే నిమ్మపండువలె నుండును. వాసన జూచినంతమాత్రమున మృతిబొందించును.

౨. మేషశృంగి-మేక కొమ్ములవలె పైన బొరలు గలిగి యుండును.

౩. దర్దూరము-కప్పయొక్క ఆకారము గలిగినది.

౪. హాలాహలము-పైన తెల్లగానుండి తునకలుగాచేస్తె లోపల నల్లగానుండును.

౫. కర్కోటము-పీతవంటి ఆకారము గలిగి తుంచితే లోపల మట్టి గలిగి యుండును.

౬. గ్రంధి-పసుపుకొమ్ము కణుపులవలె నుండి నల్లని వర్ణము గలది. భయంకరమైనది. దీని స్థితి మొదటను చివరను గుండ్రముగా అమర్చినట్లుండును. విరిచినట్టయితే ముక్కలో పసుపుపచ్చగా నుండును.

౭. హారిద్ర మనెడు విషము-శకంధక దేశమునందు బుట్టును. పైన బెరడుగల కణుగా నుండును నున్నని కణుపులు గలిగి యుండును.

౮. రక్తశృంగి అనెడువిషము-దీనిని గోవుయొక్క కొమ్ముచివర తగిలించెనేని ఆ గోవుయొక్క ముక్కులనుండి రక్తము స్రవించును. కావుననే దీనికి రక్తశృంగి యని పేరు. ఇది బూరుగమాద కంటె తేలికగా నుండును. గోస్తనమువలె నునికి గలది.

౯. కేశరము అనెడు విషము-ఎండినట్టును తడిగానుండి నట్టును పైకి చూడడము కనబడును. దానిని తుంచితే లోపల కింజల్కములువలె నుండును. దానిని కేశరమని యందురు.



౧౦. యమదంష్ట్ర యనెడువిషము-కుక్క కోరలవలె నాకారము గలది. యమదంష్ట్రయని చెప్పబడును. ఈ పదివిషములను రసవాదమందును, ధాతువాదమందును, విషవాదమందును క్వచిత్ గా నుపయోగించు కొందురు. వైద్యులు ఔషధమం దెప్పటికి నుపయోగింపరు. రసవాద మనగా నినుమును రాగిని బంగారు చేయుదుమని మూలికలను సంపాదించి తెచ్చెదమని చెప్పుట. ఆ ప్రయత్నము చేయుట ఇంద్రజాలము. ధాతువాద మనగా బంగారును పుట్టింతుమని చెప్పుట. విషవాదమనగా విషము సర్వవస్తువులందున్నదని చెప్పుట. ఇట్టి వానియం దుపయోగింతురు.

ఉపాధేయానామష్ట ప్రభేదానాం శుద్ధా ర్వ్యభిధీయతే.

తా. ఉపయోగించు కొవదగిన యెనిమిది విధముల విషములకున్ను శుద్ధి పొందలయినవి చెప్పబడు చున్నవి.

యథా

ఉద్ధరేత్ఫలపాకేచ విషంసిద్ధం ఘనంగురు।అవ్యాహతం విషహారైర్వాతాదిభిరశోషితం ॥ ౧౮ ॥ విషభాగాం శ్ఛణకవత్ఖండాన్ కృత్వాతు భాజనే ॥ తత్రగోమూత్రకంక్షిప్త్వా ప్రత్యహం నిత్యనూతనం ॥౧౯ శోషయేత్త్రిదినాదూర్ధ్వం ధృత్వాతీ వ్రాతపేతతః । ప్రయోగేషు ప్రయుంజీత భాగమానేన తద్విషం ॥ ౨౦

తా. ఫలపాకమందు అనగా పండబారిన కాలమందు సిద్ధమై దృఢమైబలువు గల విషమును,అనగా వసనాభి మొదలగుదానిని భూమినుండి పెల్లగించవలయును.అదివరకది విషహారములైన వస్తువులచేత గొట్టబడకుండా గాలిమొదలైన వానిచేత శోషింపకుండా యుండవలెను. అట్టి విషములుదెచ్చి శనగగింజలంతేసి ముక్కలుగా కొట్టి చేసి యొక పాత్రమందుంచి దానిలో గోమూత్రమును బోసి 3 దినము లుంచవలయును.ఏరోజు కారోజున నదివరకున్న గోమూత్రమును వంచివేసి క్రొత్తగా గోమూత్రము పోయుచుండవలెను. ఈలాగున మూడుదినములు అయిన తర్వాత నాలుగోరోజున తీసి తీక్ష్ణమైన ఎండలో నెండించ వలయును. తర్వాత దానిని ఔషధములలో నుపయోగపర్చికొనవలయును. ఏ యౌషధమున కెన్ని భాగములని చెప్పియున్నదో యా యౌషధమున కన్ని భాగములుగా నుపయోగించ వచ్చును.

సమటంకణసంపిష్టం తదింష్వ మృతముచ్యతే ।
యోజయేత్సర్వరోగేషు నవికారం కరోతితత్ ॥ ౨౧

తా. విషమును దానితోసమాన తూనికగల వెలిగారముతో కల్పి చూర్ణముగా మర్దించి నట్టయితే విషదోషము మృతమైపోవును. అంతట సమస్త రోగములందును భాగ ప్రకారము వినియోగపరచవచ్చును ఏ వికారమున్ను చేయదు.

అతిమాత్రం తతోభుక్త్వా వమనం కారయేద్బుధః ।
అజాదుగ్ధం దదేత్తావత్ యావద్వాంతిర్నజాయతే ॥ ౨౨

తా. విషము విశేషముగా ఎక్కువభుజింపబడి నట్టయితే వెంటనె వమనము చేయించ వలయును. వాంతి కలుగువరకున్ను మేకపాలు యిస్తూ వుండవలెను. ఇవ్వగా ఇవ్వగా వాంతియగును.

అజాదుగ్ధం యదాకోష్ఠే స్థిరీభవతి దేహినః ।
విషవేగం తదోత్తీర్ణం జానీయాత్కుశలోభిషక్ ॥ ౨౩

తా. మేకపాలును ఇవ్వగా నివ్వగా వాంతికాక కడుపులో జీర్ణించిన పక్షమునకు విషముయొక్క వేగము నశించినట్టుగా కుశలుడైన వైద్యుడు తెలుసుకొనవలయును.

విషంహన్యాద్రసఃపీతో రజనీ మేఘనాదయోః ।
సర్పాక్షీటంకణంవాపి ఘృతేన విషహృత్పరం ॥ ౨౪

తా. పసపు యొక్కగాని చిఱ్ఱివేళ్లయొక్కగాని రసమును పానముచేయగా విషమును హరించును. సర్పాక్షి వెలిగారముగాని నేతిలోకల్పి త్రాగినను విషమును హరించును. నిశ్చయము.

పుత్రజీవకమజ్జావా పీతోనింబుకవారిణా ॥ ౨౫

తా. పుత్రజీవి చెట్టుయొక్క పండులోని గుజ్జునుగాని ఆ చెట్టుయొక్క బంకను గాని నిమ్మరసముతో త్రాగినను విషము హరించిపోవును.

### వజ్రశోధనమారణే.

శ్వేతోరక్తశ్చ పీతశ్చ కృష్ణశ్చేతి చతుర్విధః । బ్రాహ్మణః క్షత్రియోవైశ్యః క్రమాజ్జ్ఞేయశ్చశూద్రకః ॥ ౨౬॥ సర్వరోగహరోవిప్రః క్షత్రియో రసవాదకృత్ । వైశ్యోపిరోగహర్తాస్యా చ్ఛూద్రస్సర్వత్ర నిందితః ॥

తా. లోకములో వజ్రమనియెడురత్నము తెల్లనిది ఎఱ్ఱనిది పచ్చనిది నల్లనిది అని దానిదాని కాంతివ్యాప్తినిబట్టి నాలుగు విధములై యున్నది. అందుక్రమముగా తెల్లనిది బ్రాహ్మణ జాతియనియు, ఎఱ్ఱనిది క్షత్రియ జాతియనియును, పచ్చనిది వైశ్యజాతి యనియు, నల్లనిది శూద్రజాతి యనియు జాతినిర్ణయ మెఱుంగ వలయును. బ్రాహ్మణజాతి



వజ్రము సర్వరోగములను హరించును క్షత్రియజాతి వజ్రము రసవాదమునం దుపయోగించును, వైశ్యజాతి వజ్రమున్ను రోగములను హరించును, శూద్రజాతి వజ్రము అన్నిటియందు నిందితమైనది. పై చెప్పిన ఏ పనులకున్ను అక్కరకురాదు గాని సర్వవిషమునకు పనికివచ్చునని ముందు చెప్పబడుచున్నది.

రక్తసర్షపతైలేన లిప్తేవాససిధారయేత్ ॥ ౨౭

తా. ఈ వజ్రములను ఎఱ్ఱ ఆవాల నూనెతో తడిపిన వస్త్రమునందు బెట్టి యుంచవలయును.

బ్రాహ్మణోదీయతేరోగే క్షత్రియోవిషభక్షిణే ।
వైశ్యోవ్యాధిషుదాతవ్య స్సర్పదష్టస్య శూద్రకః ॥ ౨౮

తా. బ్రాహ్మణజాతి వజ్రము రోగములందు ప్రయోగింప వలయును, క్షత్రియజాతి వజ్రము విషము భక్షించినవారి కివ్వవలెను. అందువలన విషదోషము హరించును. వైశ్యజాతి వజ్రము ఆయా వ్యాధుల కుపయోగింప వలయును శూద్రజాతి వజ్రము సర్పదష్టున కుపయోగింపవలెను. సర్వవిషమును మాన్పును.

శరద్గ్రీష్మవసంతేషు వర్షాసునచదాపయేత్ ।
చతుర్మాసే హరేద్రోగా కుష్ఠలూతాదికానపి ॥ ౨౯

తా. శరదృతువునందును గ్రీష్మఋతువునందును వసంతఋతువునందును వర్షర్తువునందును నీ వజ్రసంబంధమైన భస్మమును రోగుల కివ్వగూడదు. నిక హేమంత శిశిరఋతువులందే యీయౌషధము నుపయోగింప వలయును. అనగా మార్గశిర పుష్య మాఖ ఫాల్గుణ మాసములయందు మాత్ర ముపయోగ పర్చవలయును. మరి యిక యేమాసములోనున్ను కూడదు.

ప్రథమంసర్షపంమాత్రా ద్వితీయే సర్షపద్వయం । ద్వితీయేచ చతుర్థేచ పంచమే దివసేతథా ॥ ౩౦॥ షష్ఠేచసప్తమేచైవ క్రమవృద్ధ్యావివర్ధయేత్ । సప్తసర్షపమాత్రేణ ప్రథమం సప్తకంనయేత్ ॥౩౧॥ క్రమహాన్యాతదానేయం ద్వితీయం సప్తకం విషం।యవమాత్రం విషందేయం తృతీయే సప్తకేక్రమాత్ ॥ యవమాత్రం గ్రసేత్సుస్థో గుంజామాత్రంతు కుష్ఠవాన్ ॥ ౩౨

తా. వజ్రభస్మమును పుచ్చుకొనువిధ మేలాగనగా ముందుగా నేడుదినములువరకు మొదటిదినమున నావగింజంత యివ్వవలెను రెండవ దినమున రెండావ గింజలంతయు మూడవదినమున మూడావ గింజలంతయు నాల్గవ దినమున నాల్గావ గింజలంతయు నైదవ దినమున నైదావ గింజలంతయు నారవదినంబున నారావగింజలంతయు నేడవదినంబున నేడావగింజలంతయునుగా మొదటి యేడుదినములు గడిపేది. రెండవ సప్తకములో మొదటి దినమున నేడావగింజలంత రెండవ దినమున నారావ గింజలంత మూడవ దినమున నైదావగింజలంత నాల్గవదినమున నాల్గావగింజలంత యైదవ దినమున మూడవగింజలంత ఆరవ దినమున రెండావగింజలంత యేడవదినమున నొకావగింజంతగా యీలాగున నిచ్చేది. ఇక మూడవ సప్తకమునందు వడ్లగింజంత ఎత్తుభస్మమును క్రమవృద్ధిగా నిచ్చేది యవమాత్రము చొప్పున నౌషధమును సేవించువాడు స్వస్థుడగుచున్నాడు. కుష్ఠరోగి యయ్యెనేని గురిగింజ ప్రమాణము పుచ్చుకొనవలెను.

అశీతిర్యస్యవర్షాణి వసువర్షాణియస్యచ।
విషంతస్మైనదాతవ్యం దత్తంవై దోషకారకం॥ ౩౩

తా. ౮౦ సంవత్సరముల వయస్సుగల వృద్ధునకున్ను ౮ సంవత్సరముల బాలునకున్ను నీ వజ్రభస్మము నివ్వగూడదు, ఇచ్చినట్టయితే దోషమును గలుగ జేయును. ౮ సంవత్సరములు మించిన బాలునకున్ను ౮౦ సంవత్సరములకు తక్కువగా నున్న వృద్ధునకు నివ్వవచ్చును.

దాతవ్యంసర్వరోగేషు ఘృతాశినిహితాశిని। క్షీరాశినిప్రయోక్తవ్యం రసాయనరతేనరే ॥౩౪॥ బ్రహ్మచర్యప్రధానంహి విషకల్పేతదాచరేత్। పథ్యైస్సుస్థమనాభూత్వా తదాసిద్ధిర్నసంశయః॥ ౩౫

తా. వజ్రభస్మాది విషమౌషధములు సర్వరోగములందును రోగి కివ్వవచ్చును గాని యారోగి ఎల్లప్పుడును ఘృతాధిక్యముగా భుజించువాడును హితమైన భోజనము గలవాడును క్షీరసహిత భోజనము గలవాడుగా నున్నయెడల నీయౌషధము నివ్వవలసినది. విషకల్పమునందు బ్రహ్మచర్యము ప్రధానముగా జెప్పబడినది కావున బ్రహ్మచర్యవ్రతముగా నుండవలయును, అనగా స్త్రీసంసర్గము కూడదు యుక్తమైన పథ్యభోజనము సేయవలయును. ఇట్లు చేయగా సిద్ధిబొందుననుటకు సంశయములేదు.

మాత్రాధికంయదామర్త్యః ప్రమాదాద్భక్షయేద్విషం।
అష్టావేగాస్తదాతస్య జాయంతే తస్యదేహినః॥ ౩౬



తా. ప్రమాదమువలన విషమాత్ర నధికముగా భక్షించెనేని దానివలన నెనిమిది రోగము లధికముగా గలుగును.

ప్రశమఃప్రథమేవేగే ద్వితీయేవేపథుర్భవేత్। తృతీయవేగే దాహస్స్యాచ్చతుర్థేపతనంభువి ॥౩౭॥ ఫేనంతుపంచమేవేగే షష్ఠేవికలతా భవేత్। జడతాసప్తమేవేగే మరణంచాష్టమేభవేత్॥ విషవేగా నితిజ్ఞాత్వా మంత్రద్రవ్యైర్వినాశయేత్ ॥ ౩౮

తా. మొదటిదినమందు ఔషధ మధికమయ్యెనేని యాయాసము గల్గును, రెండవ దినమందధికమయ్యెనేని వణుకుపుట్టును, మూడవదినమం దధికమయ్యెనేని విదాహము పుట్టును, నాల్గవ దినమందైతే భూమిమీద పడిపోవును, ఐదవ దినమందు నురుగులు గ్రక్కకొనును, ఆరవ దినమందైతే మనోవైకల్యముగలుగును, సప్తమ దినమందైతే మాంద్యము గలవాడగును, ఎనిమిదవ దినమం దధికమైతే మరణము గల్గును. ఇట్టి దోషములు గలిగినప్పుడు విషవేగమని తెలుసుకొని మంత్రముల చేతనుగాని విషమునకు విరుగుడు వస్తువుల నిచ్చిగాని స్వస్థ పరచవలెను.

నక్రోధితేనవిత్తార్తే నక్లీబే రాజయక్ష్మణి। క్షుత్తృష్ణాశ్రమకర్మాధ్వసేవినిక్షయకర్మణి ॥౩౯॥ గర్భిణీబాలవృద్ధేషు నవిషంరాజమందిరే। నదాతవ్యం నభోక్తవ్యం విషంవాదేకదాచన ॥౪౦॥ ఆచార్యేణతుభోక్తవ్యం శిష్యప్రత్యయకారణాత్ ॥ ౪౧

తా. ఈవిషౌషధమును క్రోధము గలవానికిని ధనలోభము గలవానికిని నపుంసకునికిని క్షయరోగము గలవానికిని ఆకలి దాహము శ్రమ కర్మ మార్గగమనము చేసి వచ్చినవానికిని క్షీణించి పోవువానికిని గర్భిణీ స్త్రీ బాలుడు వృద్ధుడు వీరికిన్ని రాజ గృహమునందును ఇవ్వగూడదు తినగూడదు. అయితే శిష్యునికి విశ్వాసము గలుగజేయు నిమిత్తము ఆచార్యుడు పుచ్చుకొన వలయును.

## మతాంతరమ్.

కాలకూటో వత్సనాభః శృంగికశ్చప్రదీపనః। హాలాహలో బ్రహ్మపుత్రో హారిద్రశ్చక్తుకస్తథా ॥౪౨॥ సౌరాష్ట్రిక ఇతిప్రోక్తో విషభేదా అమీనవ। అర్కస్సెహుండదుత్తూర లాంగలీ కరవీరకాః ॥౪౩॥ గుంజా

హిఫేనా విత్యేతాః సప్తోప విషజాతయః । ఏతైర్విమర్దితస్సూతః చ్ఛిన్న పక్షశ్చజాయతే ॥౪౪॥ ముఖంచజాయతేతస్య ధాతూంశ్చగ్రసతిత్వరా ॥

తా. కాలకూటము వత్సనాభము శృంగికము ప్రదీపనము హాలాహలము బ్రహ్మపుత్రము హారిద్రము శక్తుకము సౌరాష్ట్రికము అని విషములు తొమ్మిది భేదములు గలవి. ఇవి జిల్లేడుపాలు, జెముడుపాలు, ఉమ్మెత్త, చెన్నచెర్లగడ్డ, గన్నేరు, గురిగింజ, నల్లమందు, ఈయేడును ఉపవిషములు. ఈ యుపవిషములచేత మర్దించబడిన పాదరసము రెక్కలు విరిగిన పక్షివలె నగును. అనగా రసదోషములన్నియు పోవునని భావము. దానికి స్వభావశాంతము గలిగి ధాతువులను శీఘ్రముగా కబళించును.

ఇతివిషప్రకరణం.

శ్వేతరక్త పీతకృష్ణా ద్విజాద్యా వజ్రజాతయః ।
స్త్రీపుంనపుంసకాత్మానో లక్షణే నతులక్షయేత్ ॥ ౪౫

తా. తెల్లని ఎఱ్ఱని పచ్చని నల్లనికాంతి వ్యాప్తి గలిగిన వజ్రములు వరుసగా బ్రాహ్మణ-క్షత్రియ-వైశ్య-శూద్రజాతి వజ్రములని చెప్పబడును. ఇట్లు నాల్గుజాతులు. వీనిలో పురుషజాతి స్త్రీజాతి నపుంసక జాతులని మరల నొక్కొక్కటి మూడువిధములు వానికి చెప్పిన లక్షణములను కనిపెట్టి వాడుక చేయవలయును.

వృంతాకఫలసంపూర్ణా స్తేజస్వంతో బృహత్తరాః । పురుషాస్తే సమాఖ్యాతా రేఖాబిందు వివర్జితాః ॥౪౬॥ రేఖాబిందు సమాయుక్తా షట్కోణాస్తే స్త్రియోమతాః। త్రికోణాపత్తలాదీర్ఘా విజ్ఞేయాస్తే నపుంసకాః ॥ ౪౭

తా. ఉస్తికాయవలె నునుపు గలిగి ఎచ్చటను లోపము లేకుండా నిండుగా నుండి తేజస్సుగలిగి గొప్పగా నుండునవి బ్రాహ్మణజాతివజ్రములు. వీనియందు రేఖలుగాని బిందువులుగాని యుండవు. ఇట్టివి పురుషజాతి వజ్రములు. ఇట్టివే రేఖా బిందువులు గలిగి ఆరుములు గలవి స్త్రీజాతివజ్రములు. ముక్కోణములు గలిగి బల్లపరుపుగాను దీర్ఘముగాను నుండునవి నపుంసకజాతివజ్రములు నని యెఱుంగవలయును.

సర్వేషాం పురుషాశ్శ్రేష్ఠా వేధకా రసబంధకాః ।
స్త్రీవజ్రం దేహసిద్ధ్యర్థం క్రామణేస్యా నపుంసకం ॥ ౪౮



తా. ఈయన్ని వజ్రములలో పురుషజాతి వజ్రములు శ్రేష్ఠములు. ఇతర రత్నములను చెక్కుటకు రంధ్రము పొడుచుటకును రసమును బంధించుటకును దగినవి స్త్రీజాతివజ్రము దేహారోగ్యము నిమిత్తమౌషధముల కుపయోగించును. నపుంసకజాతివజ్రము క్రామణమం దుపయోగించును. కొన్నికొన్ని ధాతువుల శుద్ధిచేయుటయందు నుపయోగించును.

విప్రోరసాయనేప్రోక్తః క్షత్రయోరోగనాశనే ।
వాదేవైశ్యం విజానీయా వయస్తంభేతురీయకం ॥ ౪౯

తా. బ్రహ్మజాతివజ్రము రసబంధాదులయం దుపయోగించును, క్షత్రియజాతివజ్రము రోగ నివారణమునం దుపయోగించును, వైశ్యజాతివజ్రము రసవాదమం దుపయోగించును, శూద్రజాతివజ్రము వయస్సును స్తంభించడమం దుపయోగించును.

స్త్రీతు స్త్రీణాంప్రదాతవ్యా క్లీబేక్లీబంతథైవచ ।
సర్వేషాంసర్వదాయోజ్యాః పురుషాబలవత్తరాః ॥ ౫౦

తా. స్త్రీజాతి వజ్రమును స్త్రీలకు నివ్వతగినది. నపుంసకజాతివజ్రము నపుంసకునకివ్వదగినది. పురుషజాతి వజ్రముఅందరికి నివ్వదగినది. ఇది అన్నిటికంటె బలవత్తరము.

వ్యాఘ్రీకంధోదరేక్షిప్త్వా సప్తధాపుటితఃపవిః ।
హయమూత్రస్యనిర్వాపాచ్ఛుద్ధిః ప్రతిపుటంభవేత్ ॥ ౫౧

తా. కలబంధ చర్మములోబెట్టి యేడుపర్యాయములు పుటము పెట్టవలెను, ప్రతిపుటమునందు గుఱ్ఱపు మూత్రముతో చల్లార్చు చుండవలెను. ఇట్లు చేయగా వజ్రము శుద్ధియగును. వాకుడుచెట్టు బెరడులో పెట్టి యని పుటము వేయుటకు కొందఱు చెప్పియున్నారు.

ఈలాగున పుటము పెట్టిన తర్వాత

త్రివర్షనాగవల్ల్యాశ్చ కార్పాస్యా వాథమూలికాం । పిష్ట్వాతన్మధ్యగం వజ్రంకృత్వామూషాం నిరోధయేత్ ॥ మునిసంఖ్యైర్గజపుటైర్మ్రియతేహ్యావిచారతః ॥ ౫౨

తా. మూడు సంవత్సరములనాటి తమలపాకు తీగ సంబంధమైన వేరుగాని పడిమిప్రత్తిచెట్టు వేరుగాని తెచ్చినూరి ఆముద్ద మధ్యమందు వజ్రమునుంచి యొకమూసలోనుంచి ఆమూస మూతవేసి నిరోధించి ౮ గజపుటములు పెట్టగా వజ్రము భస్మమగును (మృతినొందును) సందియములేదు.

## మతాంతరం.

మండూకం కాంస్యజేపాత్రే నిగృహ్య స్థాపయేత్సుధీః। సభీతో మూత్రయేత్తత్ర తన్మూత్రే వజ్రమావపేత్ ॥౫౩॥ తప్తంతప్తంచబహుధా వజ్రస్యైవం మృతిర్భవేత్ ॥ ౫౪

తా. మరియొకవిధము. ఒకకంచు పాత్రయందు ఒకపెద్ద కప్పనుబట్టి దెచ్చి నిగ్రహించి యుంచవలయును అది భయపడి మూత్రమును విడుచును. అట్టి కప్పమూత్రమునందు వజ్రమును నిలుపవలెను అంతట దానిని తప్తముచేయగాచేయగా అనేకపర్యాయములకు వజ్రమునకు మృతిసంభవించును. అనగా భస్మముగా జేసి యౌషధములలో నుపయోగించవచ్చునని భావము.

హింగుసైంధవసంయుక్తం క్వాథకౌలత్థజేక్షిపేత్ । తప్తంతప్తంపునర్వజ్రం భూయాచ్చూర్ణం త్రిసప్తధా॥ ౫౫॥ రసేయత్రభవేద్వజ్రం రసస్సోమృతముచ్యతే। భస్మీభావగతంయుక్త్యా వజ్రవత్కురుతేతనుం॥ ౫౬

తా. మరియొకరీతి. ఇంగువసైంధవలవణముతో వజ్రమునుకలిపి ఉలవలకషాయము పెట్టి దానిలో పడవేయవలయును. ఈప్రకారముగా నిరువదియొక్కసారి తపింపచేసి తపింపచేయగా తుదకు వజ్రము చూర్ణమగును. ఇట్టి వజ్రచూర్ణము పాదరసమందు గలిసెనేని ఆ రసము అమృతముతో సమానమై వజ్రశరీరమునుజేయును.

ఇతి వజ్రశోధనమారణే.

---

## వైక్రాంతవిధిః.

వైక్రాంతం వజ్రవచ్ఛోధ్యం నీలం శ్వేతంచలోహితః। వజ్రలక్షణసంయుక్తం దాహఘాతా సహిష్ణుతత్ ॥ ౫౭॥ హయమూత్రేణ తత్సించేత్ తప్తంతప్తంత్రిసప్తధా। పంచాంగోత్తర వారుణ్యా లిప్తం మూషాగతంపుటైః ॥ ౫౮॥ కుంజరాఖ్యైర్మృతం యాతి వైక్రాంతం సప్తభిస్తథా। భస్మీభూతంతు వైక్రాంతం వజ్రస్థానేనియోజయేత్ ॥ ౫౯॥

తా. వైక్రాంతమును వజ్రమును వలెనే శుద్ధిచేయవలయును. అదియును నలుపు తెలుపు ఎఱుపుకాంతులు గలిగి వజ్రమునకు జెప్పినలక్షణములు గలదై తపింపజేయడమునున్ను సుత్తిమొదలయినదానితో గొట్టడమునున్ను సహింపలేనిదైయుండును. అనగా వజ్రమునకు దగినన్ని పుటములున్నూ నలగకొట్టడమున్నూ దీని కక్కరలేదు అని తెలియవలయు. వైక్రాంతమునుదెచ్చి గుఱ్ఱపు మూత్రములో తడపవలయును. దానిని మాటిమాటికి నిరువదొక్కసారి పుటము వేయవలయును. (పుటముపెట్టినపుడల్లా దానిని తీయునప్పుడు తీసి గుఱ్ఱపుమూత్రములో ముంచవలయుననుట) తరువాతదానిని దుష్టపుచెట్టుయొక్క పంచాంగములు తెచ్చి నూరి వైక్రాంతమునకు పొదిగి మూషయందుంచి గజపుటములు ౭ పెట్టగా మృతమైనిలుచును. ఈలాగున భస్మముగా జేయబడిన వైక్రాంతమునువజ్రమునకు ప్రత్యామ్నాయముగా నుంచి వాడవచ్చును వజ్రముచేయుగుణములనే చేయును.

ఇతి వైక్రాంతవిధిః.

---

## అథ తాళకశుద్ధిః.

తాళకం పోటలీం బధ్వా సచూర్ణె కాంజికేక్షిపేత్ । డోలాయంత్రేణ యామైకం తతః కూష్మాండజేరసె॥ ౬౦ ॥ తిలతైలేపచేద్యామం యామంచత్రైఫలేజలే। డోలాయంత్రే చతుర్యామం భస్మీభూతోనదోషకృత్ ః॥ సంశుద్ధ కాంతివీర్యేచ కురుతే మృత్యునాశనః॥ ౬౧

తాళకశుద్ధిని చెప్పుచున్నాడు.

తా. తాళకమునున్ను తెగడచూర్ణమునున్ను గుడ్డనుకట్టి ఒక పాత్రయందుంచి కలిపోసి డోలాయంత్రమున నొకజామున్నూ బూడిదెగుమ్మడికాయరసమందు ఒక జామున్నూ తిలతైలమందు ఒక జామున్నూ త్రిఫలకషాయమున నొక జామున్నూ యీప్రకారము ౪ జాములు డోలాయంత్రమందు పచనము చేయగా దోషరహిత మయినదై యుండును. శుద్ధిచేసిః తాళకము కాంతి వీర్యముల నిచ్చి మృత్యురోగముల నివారించును.

## అథ హరితాళశుద్ధిః.

లాక్షా వాజీశిలాశ్శిగ్రు టంకణం లవణంగుడం । తాలకార్ధేనసమ్మిశ్రాః ఛిద్రమూషాంనిగోధయేత్ ॥ ౬౨ ॥ పుటిత్వాతాళయంత్రేణ సత్వంపతతి నిశ్చయం । తాళవచ్ఛిలాసత్వం గ్రాహ్యంతైరేవభేషజైః తుల్యటంకణకే గ్రాహ్యం ధ్మాతే సత్వంచతుత్థకే॥ ౬౩

తా. అర్దళముయొక్క శుద్ధి యేలాగనగా (లత్తుకచెక్క అనగా బొద్దుగచెట్టుచెక్క) పెన్నేరుదుంప, నువ్వులు, మునగచెక్క, వెలిగారము, సైంధలవణము, బెల్లము

ఇవన్ని సమభాగాలు గలిపి తాళకము దీనికి రెట్టింపు పెట్టి ఒక మూసయందుంచి మూత వేసి నిరోధించి పాతాళ యంత్రమునందు పుటమువేయగా నిశ్చయముగా దాని సత్వము పడి పోవును.

ఇతి హరితాళవిధిః.

ఇకను మైలతుత్థమును శుద్ధిచేసే విధము- మైలతుత్తముతో సమానముగా వెలిగారము కలిపి కొలిమినిబెట్టి యూదగా మైలతుత్తము శుద్ధియగును.

హేమాక్షికశుద్ధిః.

ఊర్ణాలాక్షాగుడంచేతి పురటంకణకైస్సహ। సమ్మర్ద్యవటకాకార్యా ఛాగీదుగ్ధేనయత్నతః॥ ౬౪॥ ధ్మాత్వాతాప్యస్య తీవ్రాగ్నౌ సత్వం ముంచతిలోహితం। ఏవంతాళ శిలాధాతు విమలాఖర్ప రాదయః। ముంచంతినిజసత్వాని ధమనాత్కోష్ఠకాగ్నినా॥ ౬౫

తా. హేమాక్షికమును దెచ్చి లక్కలొద్దుగచెక్క బెల్లము గుగ్గిలము వెలిగారము వీనితో గలియనూరి మేకపాలతో మర్దించి మాత్రముద్దగాజేసి కొలిమియొక్కతీవ్రాగ్నియం దూదినట్లైతే ఎఱ్ఱని చిట్టమునువిడుచును. ఈలాగుననే తాళకము మణిశిల కాయి రాయి శ్వేతాభ్రకము-కఫరి- ఈ మొదలయినవి కొలిమి యగ్నియందు పైయట్లు ముద్దచేసి యూదించగా వానివాని సత్వములను చిట్టములమూలకముగా విడుచుచున్నవి.

మతాంతరం.

శిలయాగంధకేనాపి భర్జితః క్షోదితః ఖగః। ముద్రితస్తామ్రపాత్రేణ లిప్తస్స్యాత్ ధ్మాపితోమృదుః॥ ౬౬

ఖగోమాక్షికం.

తా. హేమాక్షికమును మణిశిలతోనున్ను గంధకములోనున్ను నూరి వేయించి చూర్ణముచేసి తామ్ర పాత్రమందుంచి మూతవేసి శీలమన్ను యిచ్చి కొలిమియందు పెట్టి యూదినట్లయితే మృదువై దోషరహితమగును.

మతాంతరం

సమగంధం చతుర్యామంపక్త్వాతాప్యం తతఃపచేత్। అర్ధగంధం యామయుగ్మం భ్రష్టటంకణసంయుతం॥ అంధమూషాగతంధ్మాతం సత్వం ముంచతి శుల్బవత్॥ ౬౭॥



తా. హేమాక్షికముతో సమానముగా గంధకముపెట్టి ౪ జాములు వండి తర్వాత మాక్షికమును పచనము చేయవలయును. తర్వాత దానిలో సగము గంధకముపెట్టి అనగా మాక్షికములో సగము గంధకముపెట్టి శుద్ధిచేసిన వెలిగారముతో గలిపి ఇది యంతయు ముద్దచేసి అంధమూషయందుంచి యూదగా దానిసత్వమును రాగివలెనె విడుచును. అంధమూష యనగా మూతవేసి చీరమన్ను వేసి బిగించినమూష యని తెలియవలయును.

భ్రష్టటంకణతాలస్య లోహపర్పట వేష్టితాం।
గుడికాగురుమార్గేణ ధ్మాతాస్యాదిందుసుందరీ॥ ౬౮॥

తా. అగ్నియందు వేగించిన వెలిగారము-తాలకము - అగరు పర్పాటకములతో మాయబడి తీవ్రాగ్నియందూదింపగా చంద్రుని వలె సుందరమయిన గుళికయగుచున్నది. దానిపేరున్ను ఇందు సుందరీగుళికయనియే చెప్పదురు.

ఇతీందుసుందరీగుళికా.

మతాంతరేణ తాళక సత్వపాతనం.

తా. మరియొకరిమతమున తాళకసత్వపాతనమును చెప్పుచున్నాడు.

హింగుళస్యచదారస్య తాళకాదేశ్చబంధనే। లోహపాత్ర్యాబహిర్లేపో భక్తాంగారరసేనవా ॥౬౯॥ జైపాలసత్వావాతారి బీజమిశ్రంచ తాళకం। కూపీస్థంవాలుకాయంత్రే సత్వముంచతియామతః॥ ౭౦

తా. ఇంగిలీకము -తారము - తాళకము - మొదలయినవాని బంధము విషయమై ఒక లోహపాత్రయందు వెలుపలబొగ్గులు నూరిన రసముపూసి, నేపాళపు గింజల సత్వమున్ను ఆముదపు గింజలతోనూరి తాళకమును మిశ్రమముచేసి దానిని. కుప్పెయందుంచి వాలుకాయంత్రమున నొకజాము పక్వముచేయగా తాళకము సత్వమును వదిలివేయును.

ఇతితాళక సత్వపాతనవిధిః.

జంగమస్థావరవిషవిమోచనవిధిః.

సద్యోభూనాగమాదాయ ధారయేచ్ఛిఖినంబుధః। అథవా కుక్కుటంవీరం కృత్వామందిరమాగతం॥౭౧॥మలంమూత్రం గృహిత్వాచ సంత్యజ్య ప్రథమాంశకం। అలోడ్యక్షారమధ్వాజ్యై ర్మథేత్ సత్వార్థమాదరాత్ ॥౭౨॥ ముంచంతి తామ్రవత్సత్వం తన్మద్రాజలపానతః। నశ్యంతిజంగమవిషం స్థావరంచనసంశయః॥ ౭౩

జంగమస్థావరములైన విషములకు విరుగుడు చెప్పుచున్నాడు.

తా. తత్కాలమందు భూమిలోనుండు ఎఱ్ఱపాములను దెచ్చి ఒక నెమలిని పట్టుకొని దానికి మేపి కట్టియుంచవలయును. అదిలేనిచోట కోడిపుంజును తనయింటికి వచ్చిన దానిని పట్టి దానికి పాములను మేపి, దానిని యింటకట్టిపెట్టి దాని మలమూత్రములను పట్టి దానిని పైపైయంశను తీసివేసి మిగిలినదానిని క్షారములతో గలిపి తేనెలో నాలోడనచేసి నేతితో గలిపి ఒక పాత్రయందుంచి కొలిమిలో నూదించగా తామ్రమువలె సత్వమును విడుచును. ఆపరిశుద్ధమైన ముద్రయొక్క జలపానమువలన జంగమస్థావర విషములు నశించును.

## అథమనశ్శిలాశుద్ధిః.

జయంతికార్ద్రవేడోలా యంత్రేశుద్ధ్యేన్మనశ్శిలా। దినమేకమజా
మూత్రే భృంగరాజరసేపివా। కఫఘ్నీ లేఖనసరా కాసశ్వాసహరాశిలా ॥

తా. సోమింపచెట్టు రసముచేత డోలాయంత్రమునందు మనశ్శిల శుద్ధిపొందును. ఇదె మణిశిలయనబడును. ఇంతకుపూర్వము దీని నొక దినమునందు మేకమూత్రములో నానవేయవలెను. లేదా గుంటకలగర ఆకు రసములోనైనా నానవేయవలెను. పిమ్మట డోలాయంత్రమునందు పచనము సేయవలయును. ఇట్లు శుద్ధి పొందిన మణిశిల కఫమును గొట్టివేయును. కాసశ్వాసలను హరించును. దురదనుపోగొట్టును.

## ఖర్పరశుద్ధిః.

కూపికాదాపరీపాకా స్వర్ణస్యకాళికాపహా। కటుతైలె శిలాచంప
కదళ్యంతస్సరత్యపి ॥౨౫॥ నరమూత్రేచగోమూత్రె జలామ్లెవాససైంధవే
సప్తాహంత్రిదినంవాసి పక్వశ్శుధ్యతిఖర్పరః ॥౨౬॥ ఏకస్నూనత స్తథాపీతి
శ్చతుర్భైక స్త్రిదారకః। బీజపిష్టః పికజ్వాలై ర్భేకోబద్ధోంధవేశ్మని ॥ ౨౭

తా. ఈకఖరి, కుప్పెయందు పరిపాకమువలన బంగారునందలి మాలిన్యమును బోగొట్టును. దీనికి పరిపాకము చేయకమునుపు, ఆవనూనెయందును ఉశిరిక రసమందును సంపెంగ చెక్కరసమందును అరటి దుంపరసమందును నరమూత్రమునందును గోమూత్రమునందును చింతపండు పులుసునందును (అయితే దీనియందు సైంధవలవణము కలుపవలయును) యేడుదినములుగాని మూడుదినములుగాని వండితే ఖఫరి శుద్ధియగును.

తా. ఒకపాలు రసము-ఒక పాలుగంధకము- ౪ పాళ్లుచపలము- 3 పాళ్లు యింగిలీకము చేర్చి మోదుగవిత్తుల చూర్ణమున్ను గొలిమిడి చెక్కరసముతో మర్దించి పాతాళయంత్రమునందు అంధమూషయందుంచి పుటము వేయగా చపలము బద్ధమై యోగయోగ్యమగును.



## తుత్థశుద్ధివిధిః.

విష్ఠయామర్దయేత్తుత్థం సమమోతోర్దశాంశతః। టంకణేనసమం
పిష్ట్వా ధవాలఘుపుటెపచేత్ ॥౨౮॥తుత్థంశుద్ధంభవేత్ క్షౌద్రె పుటితంవా
విశేషతః। వాన్తిభ్రాంతీయదానస్త స్తదాశుద్ధిం వినిర్దిశేత్॥ లేఖనం
భేదిచజ్ఞేయం తుత్థంకండుక్రిమిప్రణుత్ ॥ ౨౯

తా. ఇది వరకు చెప్పిన తుత్థమనునట్టిది మైలతుత్తము. ఇప్పుడు శుద్ధివిధానము చెప్పినది పాలతుత్థమనియెఱుంగునది పాలతుత్థమునకు శుద్ధియేలాగనగా పాలతుత్తమును దెచ్చి దానితో సమానముగా పిల్లిమలముతో నూరి ౧౦-వ వంతు వెలిగారమునుగలిపి నూరి లఘుపుటమందు వండవలయును, అప్పుడు తుత్తము శుద్ధి యగును. దానిని తిర్గి తేనెలో నూరిపుటము వేయవలయును. దానియందుండు ఛర్ది భేదిగుణములు అణగినట్టయితె శుద్ధియయినదని తెలియవలెను. దీనివలన గలుగుగుణములెవ్వియనగా శరీరమందలిదురద గుణమును పోగొట్టి విరేచనము జేయును. దురద పుట్టించు క్రిములనగా కడుపులోని నులిపురుగులను పోగొట్టును.

ఇతితుత్థశుద్ధిః

## అథవిమలశుద్ధి ర్వక్ష్యతే.

జంబీరస్య రసేస్విన్నె మేషశృంగీ రసోతథా।
రంభాతోయేనవాపచ్యం ఘస్రం విమలశుద్ధయె॥ ౩౦

తా. విమలమనెడు లోహము బంగారు, వెండి, యీ రెండింటి మిశ్రమము వలననేర్పడును. దీనినే సొలసయందురు. దీనికి శుద్ధి నిమ్మపండ్లరసములోనున్న దుష్టపాకురసములో నున్నా అరటిదుంపరసములోనైనాసరె ఒక దినము పచనము చేయగా విమలము శుద్ధియగును.

ఇతిస్వర్ణ తారస్యవిమలాహ్వాయశుద్ధిః.

## మాక్షికశుద్ధిః.

అగస్త్యపత్రనిర్యాసె శిగ్రుమూలం సుపేషితం।
తన్మధ్యేపుటితంశుద్ధ్యె త్త్వాప్యంవా చామ్లపాచితం ॥ ౩౧

తా. మాక్షికమునకు శుద్ధియేలాగనగా అవిశఆకు రసముతోను బంకతోను మునగ వేరునూరి ముద్దచేసి దాని మధ్యభాగమందుంచి పుటప్రకారము పుటమువేసి తీసి చింతపండు పులుసులోనుడక పెట్టగా మాక్షికము శుద్ధియగును.

మతాంతరం

సింధూద్భవస్యభాగైకం త్రిభాగం మాక్షికస్యచ । మాతులుంగరసైర్వాపి జంబీరోత్థ ద్రవేణవా ॥౧౨॥ కృత్వాతదాలోహపాత్రే లోహదార్వ్యాచచాలయేత్ । సిందూరాభంభవేద్యావ త్తావన్మృద్వగ్నినాపచేత్ ॥౧౩॥ సుశుద్ధం మాక్షికంవిద్యా త్సర్వరోగేషుయోజయేత్ ॥

తా. సైంధవలవణము ౧ భాగము-మాక్షికము 3 భాగాలు కలిపి మాదీఫలపు రసముతోగాని నిమ్మపండ్లరసముతోగాని మర్దించి ఆముద్దనొకలోహపాత్రయందుంచి (యినపదానియందు) యినపగరిటెతో కలియబెట్టుచు సింధూరించి యెఱ్ఱపడువరకున్ను మృదువైన యగ్నియందు పచనము చేయవలయును. అప్పుడు మాక్షికశుద్ధిని తెలిసికొని యన్ని రోగములందును వాడుక చేయవలయును.

మతాంతరం

మాక్షికస్య చతుర్థాంశం గంధంకృత్వావిమర్దయేత్ । ఉరుబూకస్యతైలేన తతఃకుర్యాత్సు చక్రతాం ॥౧౪॥ శరావసంపుటేకృత్వా పుటేద్గజపుటేనచ । సిందూరాభంభవేద్భస్మ మాక్షికస్యనసంశయః ॥౧౫॥ మాక్షికంతిక్తమధుకం మేహార్శఃక్రిమికుష్ఠనుత్ । కఫపిత్తహరంబల్యం యోగవాహి రసాయనం ॥ ౧౬

తా. మాక్షికమునున్ను దానిలో నాల్గవవంతు గంధకమునున్ను దెచ్చి ఆముదముతో మర్దనచేయవలెను. దానిని చక్రాలుగా గుండ్రని బిళ్లలుగాజేసి మూకుడులో పెట్టి పైన మూకుడుమూతవేసి రెండు విడకుండా గట్టిగా చీరమన్ను యిచ్చి గజపుటంబున పుటమువేయవలయును. దానితో మాక్షికము సిందూరముతోసమానమైన భస్మయగును. సంశయములేదు. మాక్షికము కొంచెము చేదుగాను మధురముగా నుండును. మేహము-



నంజు- క్రిములు- కుష్ఠురోగము వీనిని నశింపజేయును. మఱియు కఫమును పైత్యమును పోగొట్టి శరీరమునకు బలము గలుగ జేయును. ఇది అన్నియోగములందు నిర్వహింపదగిన మహౌషధమువంటిది. ఇట్లు మాక్షికశుద్ధి నెఱుంగవలయును.

ఇతి మాక్షికశుద్ధిః.

అథకాసీసశుద్ధిః.

సకృద్భృంగాంబునాస్విన్నం కాసీసం విమలం భవేత్ । కాశీసం శీతలంస్నిగ్ధం శ్విత్రనేత్రరుజాపహం । పిత్తాపస్మారశమనం రసవద్గుణకారకం ॥ ౧౭

తా. ఇక కాశీస శుద్ధిని చెప్పుచున్నాడు(అన్నభేరి). దీనిని ఒకసారి గుంటకలగర రసముతో నానబెట్టి ఎండించితే శుద్ధియై స్వచ్ఛమైన దగును. ఇది చల్లనిదిన్ని నునుపుగా నుండునది. దీనివలన బొల్లిపుట్టెగుణమున్ను నేత్రరోగములున్ను పైత్యము అపస్మారము అనగా కాకిచెమ్మలు, ఇట్టిరోగములు నశించును. పాదరసమువలె గుణములనిచ్చును.

ఇతి కాశీసశుద్ధిః

అథకాంతపాషాణశుద్ధిః.

లవణానితథాక్షారౌ శోభాంజనరసేక్షిపేత్ । ఆమ్లవర్గ యుతేనాదౌ దినంఘర్మేవిభావయేత్ ॥౧౮॥ తద్ద్రవైర్దోలికాయంత్రే దివసంపాచయేత్సుధీః । కాంతిపాషాణశుద్ధాతు రసకర్మ సమాచరేత్ ॥ ౧౯

తా. కాంతపాషాణమునకు శుద్ధిచెప్పబడును. పంచలవణములయిన సైంధవ-సౌవర్చల-బిడా-కాచ-సముద్ర-లవణములనున్ను సర్జక్షారయవక్షారములనున్ను శోభాంజనమునున్ను తెచ్చి వీనియొక్క రసమందు ఆమ్లవర్గయుతముగా పడవేయవలయును. ఆమ్లవర్గమనగా మాదీఫలరసము-నిమ్మపండ్లరసము-చింతపండుపులుసు - పుల్లప్రబ్బలిరసము- పులిచెంచలిరసము. ఇవి ఆమ్లవర్గము. వీనిరసమున్ను పైన జెప్పిన పంచలవణములు క్షారద్వయము శోభాంజనమును రసములో గలిపి దానిలో కాంతపాషాణమును వేసి ఒకదినము ఎండలో భావనచేసి ఆ రసము చేతనే యొక దినము డోలాయంత్రమునందు పచనముచేయగా శుద్ధియగును. కాంత పాషాణము శుద్ధియయినయెడల పాదరసముచేయునట్టి గుణములను గలుగజేయును.

ఇతి కాంతపాషాణశుద్ధిః.

అథవరాటికాశుద్ధిమాహ

పీతాభా గ్రంథిలాపృష్ఠే దీర్ఘవృత్తా వరాటికా । సార్ధనిష్కభరా శ్రేష్ఠా నిష్కభారాచ మధ్యమా ॥౯౦॥ పాదోననిష్కభారాచ కనిష్ఠా పరికీర్తితా । వరాటీం కాంజికే స్విన్నాం యావచ్ఛుద్ధిం సమాప్నుయాత్ ॥ ౯౧

తా. పచ్చని కాంతిగలిగి వెనుకవైపున గణుపులు గలిగి పొడుగుగా గుండ్రముగా నుండి పరహానర ఎత్తు తూనికగలిగినగవ్వ శ్రేష్ఠమైనది. అనగా ౧౨ చిన్నములతూనికగలది పరహాఎత్తుగలది మధ్యమము, పరహాకంటె 4-వభాగము తక్కువతూనికలది అధమము, అనగా 6 చిన్నముల తూనికగలదనుట. ఇట్టి శ్రేష్ఠములైన గవ్వలను దెచ్చి కలియందు శుద్ధియగు పర్యంతము పడవేయవలయును.

పరిణామాదిశూలఘ్నీ గ్రహణీ క్షయహారిణీ । కటూష్ణా దీపనీవృష్యా తిక్తావాతకఫాపహా ॥౯౨॥ రసేంద్రజారణేప్రోక్తా విద్రవ్యేషుశస్యతే ॥

తా. శుద్ధిచేసిన గవ్వ పరిణామశూలలను గ్రహణిని క్షయరోగమును హరించును కొంచెముష్ణముగానుండి అకలినివృద్ధిపరిచి ఇంద్రియపుష్టికలిగించును. రుచికిచేదై వాతశ్లేష్మముల నపహరించును. రసేంద్రమును జారణము చేయుటయందు చెప్పబడినదియు పూర్వము చెప్పిన బిడద్రవ్యములలో నుత్తమమైనది.

ఇతివరాటికాశుద్ధిః.

అథహింగుళశుద్ధిః

మేషీక్షీరేణదరద మమ్లవర్గైశ్చభావితం । సప్తవారం ప్రయత్నేన శుద్ధిమాయాతినిశ్చయం ॥౯౩॥ తిక్తోష్ణం హింగుళందివ్యం రసగంధసముద్భవం । మేహకుష్ఠ హరంరుచ్యం బల్యంమేధాగ్నివర్ధనం॥ ౯౪

తా. ఇంగిలీకమునుదెచ్చి ఆమ్లవర్గములో భావనచేయవలెను. ఈచెయ్యడము౭సార్లు చేయవలయును. మేకపాలతోనున్ను ౭ సార్లు భావనచేయవలెను. ఇటుల జేయగా నింగిలీకము శుద్ధియగుచున్నది నిశ్చయము. (ఆమ్లవర్గ మింతకుముందె చెప్పబడినది) శుద్ధి అయినయింగిలీకము చేదుగానున్ను ఉష్ణముగానుండును. అస లీయింగిలీకము రసగంధక



ముల మిశ్రమమువలన నేర్పడినది. దీని గుణము కుష్ఠురోగమునుహరించును. రుచిగానుండును. బలమును గలుగజేయును జఠరాగ్నిని వృద్ధిబొంది బుద్ధియందు చాకచక్యమును వృద్ధిపొందించును.

ఇతిహింగుళిశుద్ధిః.

అథసౌవీరాదిశుద్ధిః.

సౌవీరంటంకణంశంఖం కంకుష్ఠం గైరికంతథా ।
ఏతద్వాటవవచ్ఛోధ్యా భవేయుర్దోషవర్జితాః ॥ ౯౫

తా. సౌవీరము - వెలిగారము - శంఖము - కంకుష్ఠము- గైరికము. (కాయిరాయి) ఇవి గవ్వల శుద్ధివంటి శుద్ధిచేసినం జాలును. దోషవర్జితములగును.

అన్యచ్చ

జంబీరపయసాశుద్ధ్యేత్ కాశీసం టంకణాద్యపి । నీలాంజనంచూర్ణయిత్వా జంబీర ద్రవభావితం ॥ దినైకమాతపేశుద్ధం భవేత్కార్యేషు యోజయేత్ ॥ ౯౬

తా. కాశీసము - వెలిగారము- నీలాంజనము వీనిని చూర్ణముచేసి నిమ్మపండ్లరసములో దేనికదివేరువేరుగా భావనచేసి చూర్ణముచేసి నిమ్మపండ్లరసములోనుంచి యొకదినము ఎండలోనుంచితే పరిశుద్ధి గలదగును. దానిని యౌషధములం దుపయోగించవలయును.

ఇతిసౌవీరాదిశుద్ధిః.

అథమండూరవిధిః.

అక్షాంగారైర్ధమేత్కిట్టం లోహజంతద్గవాంద్రవైః । సేచయేత్సప్త సప్తంచ సప్తవారం పునఃపునః ॥౯౭॥ చూర్ణయిత్వా తతఃక్వాథైర్ద్విగుణైస్త్రిఫలోద్భవైః । ఆలోడ్యభర్జయేద్వహ్నౌ మండూరం జాయతే వరం ॥ ౯౮

తా. మండూరమునకు శుద్ధియేలాగనగా. తాండ్రచెట్టు సంబంధమైన బొగ్గులతో చిట్టమును కొలిమిలో పెట్టి యూదించవలెను. దానిని గోమూత్రముతో తడపవలయును ఈప్రకారము ౭ సార్లు కాచి ౭ సార్లుగోమూత్రములోముంచుచు నీలా గేడుసార్లు ముంచవలెను అనగా ౪౯-సార్లు కాచడము ప్రతి కాపుకు గోమూత్రములో ముంచడముగా నీప్రకారము జర్గించవలయును. తర్వాత దానిని చూర్ణముచేసి పిమ్మట త్రిఫల కషాయములో

గలిపి అగ్నియందు తాపము గలిగించవలయును. ఈలాగున జేయగా మండూరము శుద్ధియగును.

ఇతిమండూరవిధిః.

అథరత్నశుద్ధిః.

పుంవజ్రంగరుడోద్గారం మాణిక్యం వాసవోపలం। వైడూర్య పుష్యగోమేధం మౌక్తికంచప్రవాళకం ॥౯౮॥ ఏతానినవరత్నాని సదృశానిసుధారసైః । శుధ్యంత్యమ్లేనమాణిక్యం జయంత్యా మౌక్తికం తథా ॥ ౯౯

శుధ్యంత్యమ్లేనమాణిక్యంజయంతః.

తా. పురుషవజ్రమున్ను-గారుత్మతమున్ను-పచ్చయున్ను- ఇంద్రనీలమణియున్ను- వైడూర్యమున్ను - పుష్యరాగమున్ను- గోమేధికము- ముత్యమున్ను-పగడమున్ను ఇవి తొమ్మిదినవరత్నములని చెప్పబడినవి-ఇవి గుణమందు అమృతముతో సమానములు-అందు మాణిక్యము చింతపండు పులుసుతో శుద్ధిపొందును. తక్కిలి చెట్టురసముచేత ముత్తియమున్ను శుద్ధియగును. •మాణిక్యమనగా కెంపుఅని యెఱుంగవలయును.

విద్రుమంక్షారవర్గేణ తార్క్ష్యంగోదుగ్ధత స్తథా। పుష్యరాగంచసంధానైః కుళుత్థ క్వాథసంయుతైః ॥౧౦౦॥ తండులీయజలైర్వజ్రం నీలంనీలీరసేనవా । గోచనాభిశ్చగోమేదో వైడూర్యం త్రిఫలాజలైః ॥ ౧౦౧

తా. పగడము క్షారవర్గము చేతనున్ను, గరుడపచ్చలు ఆవుపాలచేతనున్ను, పుష్యరాగమణివులవలకషాయముతో గూడిన మిత్రపంచకముచేతనున్ను (మిత్రపంకము సప్తమాధ్యాయమునందు తెలిపి యుంటిని అయినను నెయ్యి-నూనె-గుగ్గిలంబు-వెలిగారము-గురిగింజగుజ్జు వీనిని మిత్రపంచకమందురు) వజ్రము చిఱ్ఱివేళ్లరసముచేతనున్ను నీలము నీలి ఆకురసము చేతనున్ను గోమేధికము గోరోజనము చేతనున్ను వైడూర్యము కరకతాడియుసిరికలచేతనున్ను శుద్ధియై యౌషధ ప్రయోగ యోగ్యములగును.

ఇతినవరత్నశుద్ధిః.

ముక్తాదిష్వశుద్ధేషు నదోషస్స్యాచ్ఛశాస్త్రితః।
తథాపి గుణవృద్ధిస్స్యా చ్ఛోధనేన విశేషతః ॥ ౧౦౨



తా. ముత్తియము మొదలైనవి శుద్ధిచేయక పోయినను శాస్త్రమువల్ల దోషములేదుగాని గుణము వృద్ధియగుటకు శుద్ధి చెప్పబడినది. ఇదియొక విశేషఫలము.

మతాంతరం.

నవరత్నముల శుద్ధివిషయమై మరికొందరుచెప్పిన మతమేమనగా.

ఆమ్లక్షారవిపాచితంతుకమలం లోహంవిశుద్ధంభవే న్మాక్షీకోపిశిలాపితుత్థగగనం తాళంతథాసస్యకం। ముక్తావిద్రుమశుక్తి కాథచపలాశ్శంఖా వరాటాశ్శుభాః జాయంతేఽమృతసన్నిభాః పయసిచతేష్విత్తశ్శుభస్స్యాద్బలిః ॥ ౧౦౩

తా. ఆమ్లవర్గక్షారవర్గములచేత పచనముచేయబడిన పుష్యరాగ రత్నమున్ను లోహమున్ను, శుద్ధములగుచున్నవి. మాక్షికము- మణిశిల- మైలతుత్థము- అభ్రికము- తాళకము తర్వాత నీలమణి-ముత్యము- పగడము- ముత్తెపుచిప్ప-చపలలోహము- శంఖములు. మంచిగవ్వలు- ఇవిఅన్నియు ఆవుపాలలో వేసియుంచినంతమాత్రమున నమృతముతో సమానములై-నెగడును.గంధకమున్ను ఇదేరీతిగాశుద్ధియగును.

లకుచద్రవసంపిష్టైః శిలాగంధకతాళకైః
వజ్రంవినాన్యరత్నాని మ్రియంతేష్టపుటైఃఖలు ॥ ౧౦౪

తా. మణిశిల-గంధకము-తాళకము- వజ్రము-తప్ప తక్కినరత్నములు నిమ్మపండ్లరసముతో నూరిమర్దించి ౮ పుటములువేయగా నన్నియును మృతములై భస్మమగును.

మతాంతరం.

స్వేదయేద్దోలికాయంత్రే జయంత్యాస్స్వరసేనచ । మణిముక్తాప్రవాళాని యామైకేశోధనంభవేత్ ॥౧౦౫॥ కుమార్యాతండులీయేన స్తన్యేనచనిషేచయేత్ । ప్రత్యేకంసప్తధైవంచ తప్తతప్తానికృత్స్నశః ॥౧౦౬॥ మౌక్తికాని ప్రవాళాని తథారత్నాన్యశేషతః। క్షుణాద్వివిధవర్ణాని మ్రియంతేనాత్రసంశయః । వజ్రవత్సర్వరత్నాని శోధయేన్మారయేత్తథా ॥ ౧౦౭

తా. తక్కిలిచెట్టుయొక్క నిజరసముచేతను డోలాయంత్రమందు మణులు-ముత్యములు-పవడములు ఒకజాము పచనముసేయగా శుద్ధియగును. కలబందరసముచేతను చిఱ్ఱివేళ్లరసముచేతను చనుబాలచేతను ప్రత్యేకముఏడేసుసార్లు తడపవలయును. తర్వాత ప్రత్యేకమేడేడుసార్లు తపింపజేయబడినవై సమస్తముల్లఘ్ఘిన ముత్యములు- పవడములు- ఆలాగే

సమస్తరత్నములు ఇంకా నానావిధ వర్ణములుగల రత్నములున్ను మృతిబొంది భస్మములగును. ఇదియేకాక మరియొకవిధ మేమనగా సమస్త రత్నములను వజ్రముకు జెప్పిన మారణము ప్రకారమున్ను శుద్ధిప్రకారమున్ను శోధనమారణములను జేయవచ్చును.

ఇతి సర్వరత్నశుద్ధిమారణే.

సుపక్వతాళపత్రాణాం రసమాదాయభావయేత్ । సమస్తబీజచూర్ణంయ దుక్తానుక్తం పృథక్పృథక్ ॥౧౦౮॥ ఆతపేముంచ త్తైలం సాధ్యాసాధ్యంనసంశయః ।

తా. ఏజాతిగింజలనుండియైనా తైలమును దీయవలయునని తలంతురేని ఆకోరిన బీజములను దెచ్చి చూర్ణముచేసి తాటిచెట్టుననుండు బాగాపండినమట్టలను దెచ్చి దానివల్ల రసమునుదీసి ఆచూర్ణమును దానిరసములో భావనచేయవలెను. ఆలాగున భావనచేసిన చూర్ణమును దెచ్చి (యొకకంచుపాత్రయందుపూసి) ఎండదగులునట్లుగా నెండపెట్టవలెను. ఆపాత్రయందొకతట్టునపూసి పైకిఎత్తుగాబెట్టితే పూయనితట్టు క్రిందుగానుండుదానిలోకి ఎండవేడిమికి కరగి తైలము క్రిందికిజారును. ఆతైలమునుదీసి రోగములందుపయోగించుకొనవలయును. అయితే ఊడుగగింజలనుండి తైలముతీయువిధముమాత్రము ఇంద్రజాలవిద్యలో మఱియొకవిధముగాజెప్పియున్నాడు ఆసాధనమువలన దీసిన యాతైలము. గారడీవానికనేకములైనయుపకారములు చేయగలదు. అందుచెప్పినవిధ మేలాగనగా-ఊడుగగింజలనుదెచ్చి పప్పులుగావలిచి వానిలో నువ్వుపప్పున్ను ఆముదపుపల్కులున్ను కల్పినూరి నువ్వులనూనెలో ముద్దయగునట్లుగామర్దించి దానినితీసి యొకకంచుకంచమున కొకభాగమున బూతగాబూసి, బూతపూసినభాగము నెత్తుగానుండునట్లొరగపెట్టి ఎండలోనిలవపెట్టవలెను. ఎండకుకరిగి కారెడుతైలమును గ్రహించుటకు క్రిందనొకసీసాగాని గాజుపాత్రగాని యుంచగా నాతైలము కంచుకంచపుటడుగుభాగమునుండి నిండిదిగియాదిగువపాత్రలో పడును. దానినిన్ని కంచముయొక్క యడుగుభాగమున నిల్చినతైలమునున్ను దీసికొని నానాక్రియలయం దుపయోగింతురు. చిత్రవిచిత్రకార్యముల సేయుదురు. దీనిలో జెప్పిన విధమువేరుగానున్నది.

ఇతి సకలబీజానాం తైలపాతనవిధిః.

ఇతి రసేంద్రచింతామణౌ విషోపరససాధనోనామాష్టమోధ్యాయః.

శ్రీజగద్గురు విశ్వనాథావధూత పరగుర్వర్పణమస్తు.

శుభమస్తు.

శ్రీజగద్గురు విశ్వనాథావధూతయేనమః.

ఆంధ్రతాత్పర్యసహిత

# రసేంద్రచింతామణి.

## వివిధౌషధప్రకరణమ్.

అథాతః ప్రయోగీయ మధ్యాయం వ్యాచక్ష్మహే.
తత్రశ్లోకచతుష్టయం ప్రాగధిగంతవ్యం ।
యథాసాగ్నినాంచరకమతం ఫలమూలాద్యౌషధంయదవిరుద్ధంతద్యదిరసానుపీతం భవేత్తథాత్వరిత ముల్లాఘః ॥

తా. ఇకప్రయోగముచేయదగిన యౌషధముల యధ్యాయమును చెప్పుచున్నాము అందునాలుగుశ్లోకములలో సంగతిముందుగా దెలిసికొనదగినది. ఇందుజెప్పనౌషధములు చరకమతమునందుచెప్పిన ఫలమూలములు మొదలయినవానికి విరోధమైనదిలేకుండాచెప్పుచున్నాము. అట్టిది యుపరసాదులతో పానముచేసినయెడల శీఘ్రముగా రోగశాంతికలిగి చులకనయగును.

మాత్రావృద్ధిఃకార్యా తుల్యాయాముపకృతౌక్రమాద్విదుషా ।
మాత్రాహ్రాసః కార్యోవైగుణ్యే త్యాగసమయేచ ॥౧॥ వల్మీకకూపతరుతలరథ్యా దేవాలయశ్మశానేషుజాతావిధినాపిహృతాఔషధ్యః సిద్ధిదానస్యుః॥౨॥క్వచకచితినదంతాగ్రే కుర్వంతిసమానికేతకీరజసా। యోజ్యానిహి ప్రయోగే రసోపరసలోహచూర్ణాని ॥ 3

తా. ఏరోగమునకైనాసరే ఔషధముపుచ్చుకొనుచుండగా గుణముసమానముగానగా హెచ్చుతగ్గులేక నిలవబడియున్నప్పుడున్ను కొంచెము సుగుణము గలుగుచున్నట్టు కనపడినప్పుడున్ను ఆరోగము శీఘ్రముగా నివారణకాదలంచిన వైద్యుడు నేర్పరియై మాత్రను కొంచెముకొంచెము వృద్ధిపరుచుచు వాడవలయును. వకవేళ రోగమునకు విపరీతగుణము గలుగునప్పుడున్ను రోగము చాలామట్టుకు పరిపక్వమై వదలిపోవుసమయమందును మాత్రప్రమాణము తగ్గించవలయును. పుట్ట-నుయ్యి-చెట్టుమొదలు నలుగురునడిచేవీధి దేవా

లయము-స్మశానము-ఈప్రదేశములందు మొలచి వృద్ధిపొందిన యేమూలికయయినను దానిని శాస్త్రోక్తప్రకారము నియమముగా దెచ్చినను నవి సిద్ధికరములైనవి గావు. ఏమూలికనైనా యీచెప్పిన ప్రదేశములందు తప్పమరియేస్థలమందైనా మొలచినవి తేవచ్చును. ఏచూర్ణమునైనా అనగా రసములయొక్క ఉపరసములైన కాంతాభ్రకాదులయొక్క సూక్ష్మచూర్ణమును మొగలిపువ్వులోనుండు పరాగమువలె సూక్ష్మముగానుండునట్లు వస్త్రగాలితముచేసిన చూర్ణము నని తాత్పర్యము. అట్టిచూర్ణమును ప్రత్యేకము నోటవేసుకొని పండ్లకుతగులునట్లు నమలకూడదు. వానినెప్పుడును నితరౌషధముతో గలిపి రోగికివ్వవలయును. (కానున్న దంతములకు హానిచేయును.)

అథప్రయోగార్థం రసమారణాయమహాముద్రా అభిధీయతే॥

తా. ఇకను ప్రయోగము నిమిత్తము రసమారణముకొఱకు మహాముద్రయును దాని లక్షణమును చెప్పబడుచున్నయది.

ఉపర్యాప స్తలేతాపో మధ్యేపారదగంధకౌ।
యదిస్స్యాత్సుదృఢాముద్రా మందభాగ్యోపిసిధ్యతి ॥

తా. ఊర్ధ్వభాగమం దుదకము, మధ్యభాగమందు రస, గంధకములు, అడుగున తాపము ఈలాగున సమర్చియుంచి పచనముచేయునేని ఇది దృఢమైనముద్ర. ఈముద్రయందు రససిద్ధిలభించేనేని యెంతదురదృష్టవంతుడైనా సిద్ధిపొందును.

యదికార్యమయోయంత్రం తదాతత్సారఇష్యతే ॥

తా. క్రింద మంటతగులునట్లును మధ్యభాగమున రసగంధకము లుంచునట్లును ఈరెంటిపైన నీళ్లు నిలుచునట్లును నొకయంత్రము నినుముతో జేయింపవలయును. అప్పుడు దానిసారము తెలియగలదు.

సమేగంధేతురోగఘ్నే ద్విగుణేరాజయక్ష్మనుత్ । జీర్ణేగుణత్రయే గంధే కామినీదర్పనాశనః ॥౫॥ చతుర్గుణేతు తేజస్వీ సర్వశాస్త్రవిశారదః । భవేత్పంచగుణేసిద్ధి ష్షడ్గుణేమృత్యుజిద్భవేత్ ॥

తా. రసము, గంధకము, ఈరెండు సమానభాగములుగానుంచి పచనముచేసినట్టయితే గంధకము జీర్ణమై రసము నిల్చియుండును. అరసము సర్వరోగములను శాంతింపజేయును. రెట్టింపుగంధకము జీర్ణమైతే రాజయక్ష్మ అనెడి క్షయరోగమును జీర్ణింపజేయును. 3 రెట్లగంధకమునందు జీర్ణింపజేసితే కామాధిక్యతగలిగి కామినులదర్పము అడంచును ౪ రెట్లుగంధకమును జీర్ణింపజేయగా మంచి తేజస్సుగలవాడగును. మరియు నన్ని



శాస్త్రములనెఱింగినట్టి తెలివిగలుగును. ౫ రెట్లు గంధకము జీర్ణించేనేని తపస్సిద్ధిగలుగును. ౬ రెట్లగంధకమును రసమందు జీర్ణింపచేసినట్టయితే వానికి మృత్యువునుజయించే శక్తిగలుగును. అనగా నట్లు చేసియున్నరసమును భుజించువారికని సర్వత్ర యెఱుంగవలయును.

షడ్గుణోరోగఘ్న ఇతియదుక్తం తత్తుఅంతర్ధూమ బహిర్ధూమయోరేవాధిగంతవ్యం ॥

తా. షడ్గుణము రోగములను హరించునని చెప్పినమాటఅనేది-అంతర్ధూమమనగా లోపలనున్న పొగయున్ను బహిర్ధూమమనగా వెలుపలికి బయలుదేరెడి యావిరియున్ను వీనియందే రోగమునుహరించు సామర్థ్యముగలదు. అసలురసమైతే చెప్పినపని తప్పక జరిగించునని యెఱుంగునది. ఇందు ధూమమనుదానికి పొగయనికాదు. లోపలియావిరి పైయావిరియునని తెలియవలయు. నాయావిరియందు గొన్ని యణువులుండి పైకివచ్చును.

తత్రగంధస్యసమగ్ర జారణాభావాత్ ।
స్వర్ణాదిపిష్టికాయామపిరీతిరియమ్ ॥ ౭

తా. వెనుకజెప్పిన షడ్గుణమునందు గంధకమునకు సమగ్ర జీర్ణిభావముండదు గనుక నాషడ్గుణమునకు రోగహరణమాత్రము జెప్పబడినది. బంగారుమొదలైన పిష్టమందును నిదేరీతి.

వంశేవామాహిషేశృంగె స్థాపయేత్సాధితంరసం । అమృతంచవిషంప్రోక్తం శివేనచరసాయనమ్ ॥౮॥ అమృతంవిధిసంయుక్తం విధిహీనం తుతద్విషం । రేచనాంతమిదంసేవ్యం సర్వదోషాపనుత్తయె ॥ ౯

తా. సిద్ధిపొందినటువంటి రసమునుదీసి మఱియొక వెదురుగొట్టమునందైనాసరే గేదెకొమ్మునందైనాసరే నిలవయుంచవలెను. ఇట్టిరసమును విషమైనప్పటికిని అమృతతుల్యమైన రసాయనమని శివుడు చెప్పియున్నాడు. ఇది విధిసంయుక్తమైతే అమృతముతో సమానము విధిహీనమైతే అదె అమృతముయావత్తును పైకిబొంగివచ్చునరకును పైన తడుపుచుండవలయును. అటులతడపగా సమస్తదోషములు నశించును.

మృతాభ్రంభక్షయేన్మాస మేకమాదౌవిచక్షణః ।
పశ్చాత్తంయోజయేద్దేహే క్షేత్రీకరణమిచ్ఛతి ॥ ౧౦

తా. అభ్రికభస్మమును (కృష్ణాభ్రికము) ముందుగా నొకమాసమువరకు భక్షింపవలయును. పిమ్మట తనదేహమందు క్షేత్రీకరణముచేయ నిశ్చయముగలవానికి క్షేత్రీకరణమైన దేహమునందు రసరసాయనమును ప్రయోగింపవలయును.

అక్షేత్రీకరణేసూతోఽమృతోపివిషవద్భవేత్ ।
ఫలసిద్ధిఃకుత స్తస్య సుబీజస్యోషరేయథా॥ ౧౧

తా. క్షేత్రీకరణముచేయుని దేహమునందు అమృతతుల్యమైన రసమైనను విష మువంటిదగును. ఊషరక్షేత్రమందుంచిన బీజములకు ఫలసిద్ధిలేనట్టుగానే క్షేత్రీకరణము చేయనిదేహమునం దౌషధమున్ను ఫలింపదని యెఱుంగునది.

కర్తవ్యంక్షేత్రకరణం సర్వస్మింశ్చరసాయనే ।
నక్షేత్రకరణాద్దేవి కించిత్కుర్యాద్రసాయనం ॥ ౧౨

తా. ఏయౌషధమును సేవింపదలచినను ముందుగా దేహమును క్షేత్రీకరణముగా జేసి మరి పుచ్చుకొనవలయును. క్షేత్రకరణముచేయకుండానే రసాయనమున్ను గుణము కొంచెమైనను జేయదు-కావున క్షేత్రీకరణమును ముందుగా జేసికొనవలయును.

## అథ క్షేత్రీకరణవిధిః.

నింబక్వాథంభస్మసూతం వచాచూర్ణయుతంపిబేత్ ।
పిత్తాంతంవమనంతేన జాయతేక్లేశవర్జితం ॥ ౧౩

తా. రసభస్మమును వసచూర్ణమును వేపచెక్క కషాయముతో పుచ్చుకుంటె పైత్యము యావత్తుపోయెవరకు సుఖముగా వమనము అయిపోవును.

## గంధామృతరసము.

భస్మసూతంద్విధాగంధం క్షణంకన్యాంవిమర్దయేత్ । రుద్ధ్వాల ఘుపుటెపచ్యా లేహయేన్మధుసర్పిషా ॥౧౪॥ నిష్కమాత్రంజరామృత్యుం హంతిగంధామృతోరసః । సమూలంభృంగరాజంతు ఛాయాశుష్కంవిమ ర్దయేత్ ॥౧౫॥ తత్సమంత్రిఫలాచూర్ణం సర్వతుల్యాసితాభవేత్ । పలై కంభక్షయేచ్చాను అబ్దాన్మృత్యుజ్వరాపహం ॥ ౧౬

తా. రసభస్మము ౧ పాలు, గంధకము రెండుపాళ్లుతెచ్చి గూడపాలవేళ్లరస ముతో మర్దనచేయవలయును. దానిని లఘుపుటమందుంచి పచనముచేసి దానిని తేనె నెయ్యి వీనినిగలిపి లేహ్యముగాఁ జేయవలయును. దానిని నిష్కమాత్రము సేవింపగా జరా మరణములను హరించును. ఇది గంధామృతరసమని చెప్పబడును. తరువాత గుంటకలగర రసమూలము దెచ్చి నీడను నెండించి మర్దన చేయవలయును. దానితో సమానముగా కరక



తాడి యుశిరికల చూర్ణమునుగల్పి అన్నిటికి సమానము పంచదారవేసి ఒకపలమును భక్షిం చవలయును. ఈప్రకారము ౧ సంవత్సరము సేవింపగా మృత్యుజ్వరముల నపహరించును.

## హేమసుందరరసము.

మృతసూతస్యపాదాంశం హేమభస్మప్రకల్పయేత్ । క్షీ.రాజ్యమ ధునామిశ్రం మాషైకంకాంస్యపాత్రకే ॥౧౭॥ లేహయేన్మాషషట్కంతు జరామృత్యువినాశనం । వాకుచీచూర్ణకర్షైకం ధాత్రీఫలరసప్లుతమ్ ॥ అను పానంలిహేన్నిత్యం స్యాద్రసోహేమసుందరః ॥ ౧౮

తా. రసభస్మము ౪ పాళ్లు, సువర్ణభస్మము ౧ పాలు, పాలు- నెయ్యి- తేనెతో కల్పి కంచుపాత్రయందుంచవలెను. దాని ౬ మాషములయెత్తు ఔషధమును పుచ్చుకొన వలయును. దీనిని పుచ్చుకొనినవానికి జరామృత్యువులను బోగొట్టును. బావంచాల చూర్ణ ము నొకకర్ష మెత్తును, ఉశిరకకాయల రసముతో తడిపి అనుపానముగాజేసికొని భక్షింప గా నది సువర్ణమువలె సుందరముగానుండును. ఇది నిత్యము భక్షింపవలయును.

## చంద్రోదయము.

పలంమృదుస్వర్ణదళం రసేంద్రంపలాష్టకం షోడశగంధకస్య। శోణై స్సుకార్పాసభవ ప్రసూనై స్సర్వం విమర్ద్యాథకుమారికాద్భిః ॥ ౧౯ ॥ త త్కాచకుంభనిహితంసుగాఢే మృత్కర్పటై స్త్రిదివసత్రయంచ। పచేత్క్ర మాగ్నౌసికతాఖ్యయంత్రే తతోరజః పల్లవరాగరమ్యం ॥౨౦॥ నిగృహ్య చైతస్యపలంపలాని చత్వారికర్పూరరజస్తథైవ । జాతీఫలం శోషణమిం ద్రపుష్పంకస్తూరికాయాఇహశాణఏకః॥ ౨౧

తా. మృదువైనసువర్ణదళము ౧పలము, పాదరసము ౮పలములు, గంధకము౧౬ పలములు, ఎఱ్ఱప్రత్తిపువ్వుల రసముతోనున్ను కలబందరసముతోనున్ను అంతనుమర్దించవ లెను. దానిని గాజుకుప్పెయందుంచి మట్టిపూతపూసి పైనగుడ్డలుచుట్టి మూడుదినములుంచి వాలుకాయంత్రమునందు సామాన్యఅగ్నియందు పచనముసేయగా బిమ్మట చిగురుటాకువలె సుందరమైనభస్మమగును. దీనిలోని ౧పలం భస్మంతీసుకొని పచ్చకర్పూరము ౪ పాళ్లు కల్పి జాజికాయ- శొంఠి- లవంగాలు- ౧చిన్నముకస్తూరి-ఇవన్నికల్పిచేయవలయును.

చంద్రోదయోఽయం కథితోఽస్య మాషో భుక్తోహి వల్లీదళమధ్యవర్తీ
మదోన్మదానాం ప్రమదాశతానాం గర్వాధికత్వం శ్లథయత్యకాండే ॥
ఘృతం ఘనీభూతమతీవదుగ్ధం మృదూని మాంసాని సమండకాని।
మాషాఖ్యపిష్టాని భవంతి పథ్యాన్యానందదాయీన్యపరాణిచాత్ర ॥ ౧౩

తా. ఇది చంద్రోదయమనెడు యోగమని చెప్పబడినది దీనిని తమలపాకుమధ్యనుంచుకొని ప్రతిదినము మాషప్రమాణము భుజించెనేని మిక్కిలి మదించిన నూరుగురు స్త్రీలయొక్క యయినను మదమునడంచు కాముకత్వముగలిగియుండును. ఈయౌషధము సేవించునప్పుడు చేయవగినపథ్యము పేరిననెయ్యియున్ను పాలున్ను మృదువులైన మాంసములున్ను పెరుగుమీగడయున్ను మినుముతో చేసిన భక్ష్యములున్ను ఇంకామనస్సుకింపయిన పథ్యవస్తువులున్ను తినవచ్చును.

వలీపలితనాశనస్తనుభృతాం వయస్తంభనః సమస్తగదఖండనః
ప్రచురయోగపంచాననః। గృహేషురసరాడయం భవతి యస్య చంద్రోదయః
సపంచశరదీపితో మృగదృశాం భవేద్వల్లభః ॥ ౧౪

తా. ఈచంద్రోదయమనెడు నౌషధము సేవించువారికి గలుగు గుణములు శరీరము ముడుతలుపడి వెంట్రుకలు తెల్లపడివచ్చెడి ముదిమిని ఆపును వయస్సును స్తంభనచేయును. అన్నిరోగములను ఖండించును అన్నియోగములలోను నిదిసింహమువంటిది. ఇదిగృహములందుంచుకొనదగిన రసరాజమయిన యీచంద్రోదయము ఎవరియింటనుండునో ఎవడుసేవించునో వాడు మన్మథతుల్యుడై కనిన స్త్రీలకందరకున్ను మనోహరుడైయుండును.

ఉక్తపరిమాణ ముపలక్షణం.

అంతకుముందు చెప్పియున్న మాత్రాపరిమాణమును దీనిలో తెలిసికొనవలయును.

శాస్త్రాంతాద్విశేషోలిఖ్యతే.

మరియొకగ్రంథమునందు గలవిశేషము వ్రాయబడును.

రతికాలేరతాంతేవాపునస్సేవ్యోరసోత్తమః । కృత్రిమంస్థావరవిషం జంగమంవిషవారిచ ॥ ౧౫॥ నవికారాయభవతి సాధకేంద్రస్యవత్సరాత్ । మృత్యుంజయోయథాభ్యాసాన్మృత్యుంజయతిదేహికం ॥ ౧౬॥ తథాయంసాధకేంద్రస్య జరామరణనాశనః। శాస్త్రాంతరేహ్యభిదానం మకరధ్వజఇత్యభూత్ ॥ ౧౭



తా. ఈచంద్రోదయమును నిత్యము సేవించువాడైనను రతికాలమందు ముందుగా నీయౌషధమును సేవించి రతిసల్పిన తర్వాత తిగ్గి సేవింపవలెను. అందువలన కృత్రిమములైన స్థావరవిషములున్ను జంగమవిషములున్ను కూడా వీని, కేయపాయము చేయకుండా నివారించును. ఒకసంవత్సర మీచంద్రోదయమును సేవించువారికేవిషమువలనను వికారములు గలుగవు. పాదరసము నభ్యాసముచేయుటవలన నేలాగునజరామరణములు తప్పునో దీనివలనను నాలాగే జరామరణములుగలుగవని యెఱుంగునది. ఈచంద్రోదయమునకు మఱియొకగ్రంథమునందు మకరధ్వజమని పేరుపెట్టిరి.

శ్రీమృత్యుంజయరసము.

వలిస్సూతోనింబరసః సమస్సమోభస్మ సికతాహ్వాయేయంత్రేకృత్వా సమధికకలాటంకణరజః । త్రిఘస్రంలుంగాంభోనవకదళితః క్షౌద్రహవిషా । విలీఢోమాసైకం దరయతి సమస్తంగదగణం ॥ ౧౮

తా. గంధకము- పాదరసము- ఈరెంటికి సమానభాగములుపెట్టి ఈరెండిటంతరసభస్మమువేసి నిమ్మరసముతో మర్దనచేసి ముద్దచేసి వాలుకాయంత్రమందుంచి సోఫ్రవెలిగారము చూర్ణముచేసి దానియందుంచి మూడుదినములు పక్వముచేసి, తీసి దానిని మాదీఫలపురసముతోను లేతఅరటిచెట్టు దుంపరసముతోను తేనెతోను నేతితోను ఒకనెలదినములు పుచ్చుకొన్నట్టయితే సమస్తరోగములను హరించును.

జరాంవక్త్రై కేనక్షపయతి చపుష్టింవితనుతే । జంతోస్తైజస్కారం రమయతి వధూనామపిశతం । రసశ్రీమాన్మృత్యుంజయ ఇతిగిరీశేన కథితః ప్రభావం కోవాన్యఃకథయితుమపారం ప్రభవతి॥ ౧౯

లవణోదత్త్వాత్రిదినంమర్దయేదిత్యర్థః ॥

తా. గతశ్లోకమందుజెప్పిన వాలుకాయంత్రపచనమైన దానిని మాదీఫలరసము-అరటిదుంపరసము -తేనె-నెయ్యి-వీనిని కొంచెకొంచెముంచి మూడుదినముల వరకు మర్దించిన దానిని వటుకలుగాజేసి నెలదినములు పుచ్చుకోవలెనని భావము. ఇటుల దీనినియొకసంవత్సరమువరకు పుచ్చుకొనిన వానికి ముదిమిరాదు పుష్టినిచ్చును. తేజస్సుగలుగజేయును. నవయౌవనస్త్రీలతో నందరితో భోగించినను బలము తగ్గిపోదు. ఇది మృత్యుం

జయరసమని శంకరుని చేత జెప్పబడినది. దీనిమహిమ అపారమైనది. దీనినిబాగడ సెప్పనిత రంజగును.

## రసశార్దూలము.

రసస్యద్విగుణంగంధం శుద్ధంసమ్మర్దయేద్దినం। ప్రతిలోహం సూతతుల్యమష్టలోహం మృతంక్షిపేత్ ॥౩౦॥ బ్రాహ్మీజయంతీనిర్గుండీ విషముష్టిః పునర్నవా । గాలకాగిరికర్ణ్యర్కకృష్ణ దుత్తూరకంయవా ॥౩౧॥ అటరూషం కాకమాచీ ద్రవైర్వాసాంవిమర్దయేత్ ॥ గుంజామాత్రం చతుష్కంవా సర్వరోగేషుయోజయేత్ ॥ రోగోక్తమనుపానంవా కవోష్ణం వాజలం పిబేత్ ॥ ౩౨

తా. రసమునకుద్విగుణము గంధకమును బెట్టి (ఈగంధకము శుద్ధిఅయినది) రసముతో సమానముగాను అష్టలోహముల చూర్ణమును దానిలోనుంచవలయును. అష్టలోహములు బంగారు- వెండి- రాగి-యినుము- సీసము- తగరము-వర్తలోహము- చపలలోహము - ఇది అష్టలోహములు.-కొందరు చివర రెండులోహములకు బదులు ఇత్తడి కంచు అనివాడుదురు. పొన్నగంటివేళ్లరసము- తక్కిలిచెట్టువేళ్లరసము- వావిలిచెక్కరసము-ముష్టిచెక్కరసము- తెల్లగలిజేరురసము- లొద్దుగచెక్కరసము- దింటెనచెక్కరసము-జిల్లేడువేళ్లరసము- నల్లయుమ్మెత్తవేళ్లరసము-యవక్షారము- అడ్డసరపుచెక్కరసము- కాచివేళ్లరసము (ఇదేకామంచి) వీటియొక్కనిజరసముల చేతనైనను ద్రవింపజేసినరసముల చేతనున్ను మర్దించవలెను. గుంజయెత్తుమాత్రగాని లేక రోగమునుబట్టి ౪ గురిగింజలయెత్తుగాని రోగోక్తాను పానముచేతనైనా లేక వెచ్చనినీళ్లతోనైనా పుచ్చుకోవలెను.అన్నిరోగములకుననుపానవిశేషములతో నివ్వగా నన్నియు నివర్తించును.

## త్రినేత్రరసము.

రసగంధకతామ్రాణిసింధువారరసైర్దినం। మర్దయేదాతపేపశ్చాద్వాలుకాయంత్రమధ్యగం॥౩౩॥రుద్ధ్వామూషాగతంయామత్రయం తీవ్రాగ్నినాపచేత్ ॥ తద్గుంజాసర్వరోగేషు పర్ణంఖండికయాసహ ॥౩౪॥ దాతవ్యా దేహసిధ్యర్థం పుష్టివీర్యబలాయచ । రసాయయస్త్రినేత్రాఖ్యో నిత్యం శుధ్యతికన్యయా ॥ ౩౫



తా. పాదరసము- గంధకము- తామ్రము- వీనినిసమభాగములు బెట్టివావిలిచెక్కరసముతో ఒకదినము మర్దించి యెండించి తర్వాత వాలుకాయంత్ర మందు, మూషలోనుంచి చీలసన్నిచ్చి తీవ్రాగ్నిచేత ౩ యామములు వరకు పచనముచేయవలయును. పిమ్మట దానిని కలబందరసములోనూరి గురిగింజప్రమాణముమాత్రలుచేసి సర్వరోగములయందు ననుపానవిశేషములచేత నిచ్చుచుండవలయు. తాంబూలములో వేసికొనినమలవలయును. ఇందువలన కడుపులోనిమాలిన్యము వదలి దేహమునకు పుష్టిబలములు గలుగును. ఇదిత్రినేత్ర రసమను నౌషధయోగము.

## అమృతార్ణవరసము.

సూతభస్మచతుర్భాగం లోహభస్మతథాష్టకం। మేఘభస్మచషడ్భాగం శుద్ధగంధస్యపంచకం॥౩౬॥భావయేత్త్రిఫలాక్వాథైతత్సర్వంభృంగజద్రవైః। శిగ్రువహ్నికటూకాఖ్యైశ్చ సప్తధాభావయేత్పృథక్ ॥౩౭॥ సర్వతుల్యాకణాయోజ్యా గుడైర్మిశ్రంపురాతనైః। నిష్కమాత్రంసదాఖాదేజ్జరాం మృత్యుంనిహంత్యలం ॥౩౮॥ బ్రహ్మాయుస్స్యాచ్చతుర్మాసైరసోయమమృతార్ణవః। తిలంకౌరుంటపత్రాణిగుడేన భక్షయేదను ॥ ౩౯

(మేఘభస్మేతజారితామ్రం)

తా. రసభస్మము ౪ పాళ్లు-లోహభస్మము ౮ పాళ్లు-తామ్రభస్మము ౬పాళ్లు-శుద్ధగంధకము ౫ పాళ్లు- వీనినన్నిటిని త్రిఫలకషాయమందు భావనచేయవలెను. ఈభావనయైన దానిని యావత్తున్ను గుంటకలగర రసముతోమర్దించవలెను. తర్వాత మునగచెక్కరసముతోనున్ను చిత్రమూలరసముతోనున్ను అల్లమురసముతోనున్నూ వేరువేరుగా ౭ సార్లు మర్దించవలెను. ఈమర్దనఅయినతర్వాత ఈఅంతకుసమానముగా పిప్పళ్లువేసిపాతబెల్లముతోనూరి మాత్రలుగాజేసి వరహాయెత్తు చొప్పున ప్రతిదినముభక్షించవలయును.దానివలన జరామరణములుండవు. ౪మాసములు సేవించినట్టయితే బ్రహ్మాంతఆయుస్సు. ఔషధముతినినవెంటనే నువ్వులు గోరింటాకు బెల్లముతో గూర్చి తినవలెను.

ప్రణమ్యశంకరంరుద్రం చండపాణిమహేశ్వరం। జీవితారోగ్యమ
న్విచ్ఛన్నానందః పృచ్ఛతేగురుం ॥౪౦॥ సుఖోపాయేనహేనాథ భస్మక్షారా
దిభిర్వినా। దుర్బలానాంచభీరూణాం చికిత్సాంవక్తుమర్హసి ॥౪౧॥ తచ్ఛి
ష్యవచనంశ్రుత్వా లోకానాంహితకామ్యయా। అర్శసాంనాశనశ్రేష్ఠం
భైషజ్యమిదమీరితం॥ ౪౨

తా. ఆనందుడనెడి యొకశిష్యుఁడు శంకరుడు-చండపాణి- మహేశ్వరుడు-శుభంకరుడునునగు శ్రీరుద్రమూర్తినిగురించి నమస్కరించి గురువునుద్దేశించి ప్రశ్నచేయుచున్నాడు. ప్రాణులకారోగ్యమునుకోరి యడిగెను. ఓనాథా! ఏసుఖోపాయముచేతను భస్మలు క్షారములు లేకుండా దుర్బలులు భయపడువారును నగువారికి చికిత్సచేయు విధము నుపదేశింపవలయును. ఈలాగడిగినశిష్యుని వాక్యమువిని లోకములకు హితముచేయవలెనని కోర్కెచేతను అర్శోరోగమును నశింపజేయునట్టి శ్రేష్ఠమైన యౌషధము గురువుచేతను జెప్పంబడినది. అర్శోరోగమనగా మూలశంక మొలలు మొదలయినది.

పాండిసవజాదిలోహానామాదాయాన్యతమంశుభం।
కృత్వానిర్మలమాదౌచ కునట్యామాక్షికేణవా ॥ ౪౩

తా. తెల్లనిలోహములలో నొకశుభమైన దానిని సంపాదించితెచ్చి (అనగాచాదీ వెండి,) దానిని ముందుగానే పాళమణిశిలచేతనైనను మాక్షికముచేతనైనను ముందుగా నిర్మలముగా, జేసియుంచవలెను. తరువాత.

పత్తూరమూలకల్కేన స్వరసేనదిహేత్తతః।
వహ్నౌనిక్షిప్యవిధివత్ శాలాంగారేణనిర్ధమేత్ ॥ ౪౪

తా. పొన్నగంటివేళ్ల కల్కముచేతనున్ను దాని నిజరసముచేతనున్ను ఆలోహమునకు పూతపూసి శాస్త్రోక్తముగా నగ్నిని కొలిమియందుంచి మద్దికఱ్ఱ సంబంధమయిన బొగ్గులతో నూదించవలయును.

జ్వాలాచతస్యబోద్ధవ్యా త్రిఫలాయారసేనచ। తతోవిజ్ఞాయగళితం
సక్తునోర్ధ్వంసముత్క్షిపేత్ ॥౪౫॥ త్రిఫలాయారసేపూతే తదాతస్యతునిర్వా
పేత్। నసమ్యగ్గళితంయత్తు తేనైవ విధినాపునః ॥౪౬॥ ధ్మాతంనిర్వాపయే



త్తస్మిన్ లోహంతత్త్రిఫలారసే। తతస్సంశోధ్యవిధివచ్చూర్ణయేల్లోహ
భాజనే ॥ ౪౭

తా. ఊదించునపుడు జ్వాలరాగానే లోహమునుదీసి త్రిఫలరసమం దుంచవలెను దానిలో దానిమాలిన్యము వదలిజారిపోయినట్టయితే దానిని తీయగూడదు. ఈప్రకారము త్రిఫలరసము పవిత్రముకాగానే దానినితీసి యవతలనుంచవలెను. దానిమాలిన్యము బాగా గళితముకాకపోతే మరలనెప్పటివలె శుద్ధిచేసినదానిని తిరిగి కొలిమిలో నిదివరకుచెప్పిన బొగ్గులతోనే యూదించి త్రిఫలములరసమందె శుద్ధిచేయించి దానినిశోధించి విధిపూర్వకముగా యినుపపాత్రయందు చూర్ణము చేయించవలెను.

లోహేనచతథాపిష్ట్వా దృషదిశ్లక్ష్ణచూర్ణకం। కృత్వాలోహమ
యేపాత్రే మార్దవేవాపిరంధ్రకే ॥౪౮॥ రసైఃపంకసమంకృత్వా పచేత్తు
గోమయాగ్నినా। పుటానిక్రమశోదద్యాత్స్వనరేషాంవిధానతః ॥ ౪౯

తా. లోహపుపాత్రముచేత నూరించి మృదుచూర్ణముగాజేసి లోహపాత్రమందైనా మట్టికుండపాత్రయందైనా యుంచి పైనరంధ్రమునుమూసి, త్రిఫలారసముతో బురదపాకముగాజేసియుంచి ఆవుపేడపిడకలతో క్రమముగా విధిప్రకారము పుటములు పెట్టవలయును. విధిఏలాగనగా,

త్రిఫలాద్రక్తభృంగానాం కేశరాజస్యబుద్ధిమాన్। కందమానకభ
ల్లాతవృద్ధీనాంపూరణస్యచ॥౫౦॥ హస్తికర్ణపలాశస్య కులిశస్యతథైవచ।
పుటేపుటేచూర్ణయిత్వాలోహాత్షోడశకంపలం॥౫౧॥ తన్మానంత్రిఫలాయా
శ్చపలేనాధికమాహరేత్। అష్టభాగావశిష్టేతురసేతస్యపచేద్బుధః॥ ౫౨

తా. త్రిఫలములవలనను ఎఱ్ఱగుంటకలగరవలనను రసములుతీసిన్ని, కురువేరు కంద వేపచెక్క నల్లజీడి వృద్ధియను గ్రంధిద్రవ్యము బూరుగచెట్టు ములుమోదుగ సాదామోదుగ తెల్లద్ది వీటియొక్కరసములనుదీసి, లోహచూర్ణమునకు ౧౬ రెట్లుంచి నూరిపుటము వేయవలయును. ప్రతిపుటమందుఒక్కొక్కదానిరసముతీసి పుటము వేయుచుండవలెను. ఇంతప్రమాణముగల ౧౬ పలములు త్రిఫలాకషాయము పెట్టి ఒక భాగము శేషించునట్టుగా కషాయముకాచి దానియందు లోహచూర్ణమువేసి పచనముచేయవలయును.

అష్టౌఫలానిదత్వాతు సర్పిషోలోహభాజనే। తావేవలోహదర్వ్యాశ
తు చాలయన్విధిపూర్వకం॥౫౩॥తతఃపాకవిధానజ్ఞః స్వచ్ఛేచోర్ధ్వేచసర్పిషి।

మృదుమధ్యాదిభేదేన గృహ్ణీయాత్పాకమన్యతః ॥౫౪॥ ఆరభేత్తువిధానేన కృతకౌతుకమంగళః । ఘృతభ్రామరసంయుక్తం లిహేదార్త్రిపాక్రమాత్ ॥ ౫౫

తా. అంతట ౮ పలముల నెయ్యినిచ్చి లోహపాత్రయందుంచి దానిని లోహపు గరిటతో కదలించుచు పాకవిధులను దెలిపినవాడు ఔషధమంతయునడుగున జేరి స్వచ్ఛమైననెయ్యి పైన తేలికనపడుచుండగా మృదువుమధ్యమము, మొదలయిన పాకములనెరింగి దానిని తీయవలయును. దానిని మంచిసుముహూర్తమందు మంగళవాద్యములు మ్రోయించుచు సంతోషవార్తలు చెప్పుచు నాలేహమును, నేతితోను తేనెతోనున్ను గలిసి నాలికతో నాకుచు క్రమముగా పుచ్చుకొనవలయును.

దీని పరిమాణము లేహ్యక్రమముగా గ్రహింపవలయును.

వర్ధమానానుపానంచ గవ్యంక్షీరోత్తమంమతం । గవ్యాభావేప్య జాయాశ్చ స్నిగ్ధవృష్యాదిభోజనం ॥౫౬॥ సద్యోవహ్నికరంచైవ భస్మకంచ నియచ్ఛతి । హంతివాతంతథాపిత్తం కుష్ఠానివిషమజ్వరం ॥౫౭॥ గుల్మాక్షిపాండురోగాంశ్చ నిద్రాలస్యమరోచకం । శూలంసపరిణామంచ ప్రమేహంచాపవాహికం॥౫౮॥శ్వయథుంరక్తస్రావంచ దుర్నామంచవిశేషతః । బలదంబృంహణంచైవ కాంతిదంస్వరవర్ధనం॥౫౯॥ఆయుష్యంశ్రీకరంచైవ వయస్తేజస్కరంతథా । లాఘవంచమనోజ్ఞంచ ఆరోగ్యంపుష్టివర్ధనం ॥౬౦॥ సస్త్రీకపుత్రజననం వలీపలితనాశనం। దుర్నామారిరయంచాశు దృష్టోవారసహస్రశః ॥౬౧॥ సౌకుమార్యాల్పకాయత్వా న్మద్యసేవీయదానరః।జీర్ణేమద్యేనియోక్తవ్యం భోజనైస్సహపాయయేత్ ॥ ౬౨

తా. దానికనుపానము ఆనుదమైనాసరే ఉత్తమమయిన ఆవుపాలు శ్రేష్ఠముగానుండును. ఆవుపాలుదొరకకపోతే మేకపాలయినను పనికివచ్చును. మృదువైనట్టియుధాతుపుష్టిగలిగినట్టియు వస్తువులతో భోజనముచేయవలయును. భోజనముచేసిలేచినను వెంటనె ఆకలిగలుగజేయును ఆహారమునంతను తక్షణమందే జీర్ణింపజేయును. దీనివలనపోవు గుణములు- ౧ వాతమునుహరించును ౨ పైత్యమునుహరించును ౩ కుష్ఠరోగమును నివారించును ౪ విషమజ్వరములను బోగొట్టును ౫ గుల్మములను పోగొట్టును ౬ నేత్రరోగమును శాంతిపుచ్చును ౭ పాండురోగమును ౮ నిద్రను ౯ మాంద్యమును ౧౦ అరుచిని ౧౧ పరిణామ



శూలాదిశూలలను, ౧౨ ప్రమేహమును ౧౩ అపస్మారమును ౧౪ వంటికినీరుపట్టుటను ౧౫ రక్తస్రావమును ౧౬ దురదగలిగెడి రోగమునున్ను నశింపజేయును. బలమునిచ్చును పుష్టినిచ్చును శరీరమునకు కాంతినిచ్చును కంఠస్వరమును బాగుపర్చును తేలికగా మనోహరముగానుండును. ఆరోగ్యమునుగలుగజేయును ఆయుష్యమునిచ్చును ఐశ్వర్యమునిచ్చును వయస్సును స్తంభించి తేజస్సునిచ్చును స్త్రీలు. పురుషులు సంతానముగలుగుదురు. ముదిమి ముడతలను వెంట్రుకల నెరపునుపోగొట్టును. ఇది (దుర్నామారి) యని పేరుగలది. ఇది అనేకపర్యాయములు చూడబడినది. సౌకుమార్యము అల్పశరీరముగల మనుష్యుడు మద్యపానముచేసెనేని వానికిబలముగలుగుటకు పానముచేసినమద్యము జీర్ణమైనతర్వాత నీయౌషధమును పాలతో ద్రావింపవలయును.

ఇక దీనికి పత్థ్యములైన మాంసాదులనెఱింగించుచున్నాడు.

లావకస్తిత్తిరిర్గోధా మయూరశశకాదయః।పారావతమృగాదీనాం మాంసంజాంగలకంశుభం॥౬౩॥ మద్గురోరోహితశ్శ్రేష్ఠ శకులశ్చవిశేషతః। మత్స్యరాజాఇతిప్రోక్తో హితమత్స్యాశ్చయేనవాః ॥ ౬౪

తా. లావుకము- తీతువు - ఉడుము- నెమలి- కుందేలు - పావురము - వీనియొక్క మాంసమున్ను మేకమాంసమున్ను నీళ్లలోనెప్పుడు మునిగియుండెడిచేపజాతి, ఎఱ్ఱనిచేప, వీనిమాంసముశ్రేష్ఠమైనది. తిమి యనేచేపయొక్కయు తిమింగిలముయొక్కయు మాంసములు శ్రేష్ఠములు. ఇంకా ఇందులోజెప్పని హితమై పత్యములని చెప్పగల చేపలమాంసమున్ను దీనికి యుత్తమము.

ఇకను కాయకూరలు.

ప్రశస్తంవార్తాకుఫలం పటోలంబృహతీఫలం।
ప్రలంబాభీరువేత్రాగ్రం తాడకాతండులీయకం ॥ ౬౫
వాస్తూకంధాన్యశాకంచ కర్ణానుకీపునర్నవాః ।

తా. లేతవంకాయ, పొట్లకాయ, నేలమునగ అనగావాకుడు, చెమ్మకాయ, పెద్దపీచర, వెదురుబోడు, నేలయుసిరిక, చిట్టికూర, చక్రవర్తికూర, కొత్తిమీర, పెరుగు. తోటకొయ్యతోటకూరలు, సొరకాయ, గలిజేరు యీకాయగూరలు పత్యములు.

ఇక పత్థ్యములైన ఫలాదులు.

నారికేళంచఖర్జూరం దాడిమంలవలీఫలం । శృంగాటకంచపక్వామ్రం ద్రాక్షాతాళఫలానిచ॥ ౬౬॥ జాతీకోశంలవంగంచపూగతాంబూల

పత్రకం । నాళ్కీయామ్లకుచంకోలం కర్కంధుంబదరాణిచ ॥౬౮॥ జంబీరంబీజపూరణాం కరమర్దకతింతిడీః॥ ఆనూపానిచమాంసాని క్రకరః పుండ్రకాదయః॥ హంససారసదాత్యూహ మద్గుకాకబలాకికాః ।

తా. కొబ్బరికురిడీ, ఖర్జూరకాయ, దానిమ్మపండు, లవలీఫలము, అల్లము, బాగా పండిన అనగా బెట్టువపక్వమై పండి కావుపడినమామిడిపండు ద్రాక్షపండు తాటిపండు, జాజికాయ జాపత్రి లవంగము పోకచెక్కలు తాంబూలము ఇవి పత్థ్యములైనపండ్లు.

ఇకను పత్థ్యము కానివి.

తా. కమ్మరేగుపండు, మాదీఫలము, కవినిపండు (లేక) వాకపండు, చింతపండు, నన్నరేగు పాలమురేగుగంగరేగుపండ్లున్ను నీళ్లలో సంచరించుచు నొడ్డునసుండు జంతువులైనపీత, కప్ప మొదలైన వాటిమాంసములున్ను కొక్కెరమాంసమున్ను పువ్వులగురివింద యున్న హంస, సారసము, గ్రద్దనీరుకాకి, కాకిబెగ్గురుపక్షులమాంసమున్ను తినగూడదు. ఇవి అపత్థ్యములగుటచేత భక్షింపగూడదు.

అపత్థ్యములైన కాయకూరలు చెప్పుచున్నాడు.

కూశ్మాండకంచకర్కోటీం కైబుకంచవిశేషతః ।
బంఘూకంకాలశాకంచ కశేరుకర్కటీంతథా ॥
విదళానిచసర్వాణి కకారాదీంశ్చ వర్జయేత్ ॥ ౬౯

తా. పెద్దగుమ్మడికాయ, బచ్చలికూర, ఆవాలు, ముఖ్యముగా వదలవలెను మంకెనచెట్టు, ప్రబ్బకూర, కాలశాకము, దోసకాయ, కమ్మరేగున్ను వెనుక జెప్పినకకారాదులున్ను భుజింపక వదలివేయవలయును.

చూర్ణరాజస్తథాచాయం స్వయంరుద్రేణభాషితం । జగతాముపకారాయ చూర్ణమారిరయంధ్రువం ॥౭౦॥ స్థానాదపైతిమేరుశ్చ పృథ్వీపర్యేతివాపునః । పచన్తిచంద్రతారాశ్చ మిథ్యాచేయంనచధ్రువం॥ ౭౧

తా. ఈ చూర్ణరాజము స్వయముగా శ్రీరుద్రభగవానులచేత భాషింపబడినది ఇది జగత్తులకుపకారముకొరకు చెప్పబడినది, ఇది చూర్ణములలో కల్లామారివంటిది, అన్నిటికంటె శ్రేష్ఠమయినదనిభావము, మేరువుపర్వతముస్థానమునుండి తొలగినను భూమితలక్రిందైనను చంద్రతారకలుపచనముచేయబడినంగాని ఇట్టిసంగతి యసత్యముకాదు.

బ్రహ్మహాంత్యకృతఘ్నాశ్చ క్రూరాశ్చాసత్యవాదినః।
వర్జనీయావిదగ్ధేన భిషజాగురునిందకాః ॥ ౭౨



తా. నేర్పరియైనవైద్యుడు ఈచూర్ణరాజమును బ్రహ్మహత్యచేశినవారు, కృతఘ్నులు, క్రూరులు, అసత్యవాదులు, గురునిందయొనర్చువారు, ఇట్టివారిని కనిపెట్టి, వారికివ్వకుండా యుండవలెను. వారికివ్వటము కీడుగలిగించునని యెఱుంగవలెను.

మునిరసపిష్టవిడంగం నిరసనీచంచిరస్థితంఘర్మే ।
ద్రావయతిలోహకిట్టం వహ్నినానవనీతపిండమివ ॥ ౭౩

తా. లోహపుచిట్టెమును మెత్తగాపిండిగా కొట్టించి ఆశిష్టమునందు అవిసెచెక్క రసమునున్ను వాయువిళంగాలున్ను కలిపినూరి నిజరసముతో నిండించి యెండలోబెట్టియున్నట్టయితే లోహకిట్టములోనుండి యొకద్రావకము బయలుదేరును. అగ్నియందు తపింపచేయగా నది మృదువై వెన్నవలెనున్నముద్దగా నగును.

(నిరసనీచంఅనుచోట నిజరసనీతం అనిపఠించవలెను.)

జీర్ణలోహేషుపతతి చూర్ణంభుంజీతసిద్ధసారాఖ్యం ।
లోహవ్యాపన్నశ్యతివివర్ధతే జాఠరోవహ్నిః ॥ ౭౪

తా. జీర్ణములైన లోహములయందు జూర్ణంబును భుజించవలెను. ఇది సిద్ధసారమను పేరుగలది. లోహములు రోగహరములు. జఠరాగ్నివృద్ధియగును.

పథ్యాసైంధవశుంఠీ మాగధికానాం పృథక్సమంభాగం ।
త్రివృతాభాగంనింబభావ్యం స్యాత్సిద్ధిసారాఖ్యం ॥ ౭౫

తా. కరక్కాయబెరడు ౧పాలు-సైంధవలవణము ౧పాలు-శొంఠి ౧పాలు-పిప్పళ్లు ౩పాళ్లు-తెల్లతెగడ ౧పాలు-ఇవన్ని చూర్ణముచేసి నిమ్మపండ్లరసముతో మర్దనచేయగా నది సిద్ధసారమనెడు పేరుగల యౌషధమగును.

దీని గుణములు.

కాలీయమలప్రవృత్తి ర్లాఘవముదరేవిశుద్ధిరుద్గారే ।
అంగేషునావసాదో మనఃప్రసాదోస్యపరిపాకే ॥ ౭౬
రక్తీద్వాదశకాదూర్ధ్వం వృద్ధిరస్యభయప్రదా ।

తా. కాలప్రవృత్తికానడము, ఉదరమందుచులకనగానుండుట, త్రేపులుస్వచ్ఛముగానుండుట, శరీరమునొప్పులులేకుండాయుండుట, మనస్సునిర్మలముగానుండున్ను. దీనిని ౧౨గురిగింజలకంటె హెచ్చుగాపుచ్చుకున్నట్టయితే అపాయమునుదెచ్చును.

కులట్యావామాక్షికస్యవాలోహాపేక్షయా చతుర్థాంశః। మాక్షికస్య షోడశాంశమిత్యేకే। పాండురశాలించ। అత్రచవధానంతరం సుమర్దితంకృత్వా త్రిఫలంక్వాథేన బహుధాభానుపాకః। తదనుస్థాలీపాకః। పూరణంపునర్నవా। కులిశః ఖండకర్ణః। పుటస్తులోహాసమక్వాథాదినా కించ యథోక్త పుటానంతరంయథావ్యాధి ప్రత్యనీకౌషధైర్వ్యవపుటేదేయ ఇతి వ్యవహారః। భస్మబాహుళ్యహానయేపుటార్థం ద్రవదానమాత్రాపంకోపమకారిణీఇతి కేచిత్। పలేనాధికమితి త్రిఫలాయాస్సప్తదశపలాని। ప్రణమస్త్రాంకురః। ఆభీరుః శతావరీ। వ్యక్తమన్యత్ శంకరమతలోహం॥ ౧౭

తా. నేలయుసిరికయొక్కయైనను హేమాక్షికముయొక్కయైనను లోహములో రవవంతుంచవలయును (మాక్షికము౧౬వవంతు అనికొందరు చెప్పిరి) పాండురశాలి అనగా ఉత్తరేణును తెచ్చి బాగా చూర్ణముచేసి బాగా త్రిఫలకషాయముతో మర్దనచేసి అనేకసార్లు ఎండలోనెండించవలయును తర్వాతదానిని కుండయందుంచి పాకముచేయవలెను. పూరణమనగా గలిజేరు కులిశమనగా నల్లేరు ఆభీరువనగా శతావరిలోహముతోసమానముగ నున్నకషాయములతో పుటము వేయవలయును అనగా లోహమును ముద్దపాకముగాచేయదగినంతకషాయము అనిభావము. ఈప్రకారము పుటమయినతర్వాత ఏవ్యాధికుపయోగించవలెనో ఆవ్యాధినిపోగొట్టునట్టి ఓషధితో మరలపుటమువేయవలెను అని సంప్రదాయము (భస్మబాహుళ్యహానికొఱకు పుటమును ద్రవముచేత పంకముతోసమానముగనుండునట్లుచేయుట యుపయోగమనికొందరు) పలెనాధికమనుచోట త్రిపలాక్వాథము ౧౭ పాళ్ళనికొందరు. ఇది శంకరమతలోహము.

అతోనాగార్జునీయలోహజారణా.

నాగార్జునోమునీంద్రశ్శశాసయల్లోహశాస్త్రమతిగహనం। తస్యార్థస్మృతయేవయమేతద్విశదాక్షరైర్బ్రూమః॥ ౧౮

తా. నాగార్జునుడనెడి మునీశ్వరుడు అతిగహనమయిన లోహశాస్త్రము నీలాగున శాసనముచేసియున్నాడు. ఆఅర్థస్మరణకొఱకు మేము విశదముగా జెప్పుచున్నాము.

మేనేమునిస్స్వతంత్రోఽయః పాకంనపలపంచకాదర్వాక్।
నుబహుప్రయాసదోషాదూర్ధ్వంచ పలత్రయోదశకాత్॥ ౧౯



తా. స్వతంత్రుడైన నాగార్జునముని లోహపాకమువిషయమై ౫పలములకుతక్కువకాకుండానున్ను ౧౩పలముల కెక్కువకాకుండానున్ను లోహజారణకు ప్రయత్నించవలెననిజెప్పెను. ౧౩పలముల కెక్కువయయినపక్షమునకు బహుప్రయాససాధ్యమని మానివేసిరి.

తత్రాయసిపచనీయే పంచపలాదాత్రయోదశపలాంతం
లోహాత్త్రిగుణాత్రిఫలా గ్రాహ్యాషడ్భిఃపలైరధికా॥ ౨౦

తా. లోహమార్ణము పచనముచేయుటవిషయమై ౫పలములకు తక్కువకాకుండానున్ను ౧౩పలములపర్యంతము సంపాదింపవలయును. లోహముకంటె ౩రెట్లు త్రిఫలములున్ను ఇంకా ౬పలము లధికముగాను త్రిఫలములు పుచ్చుకొనవలయును.

ఎక్కువఆరుపలములకు వినియోగము.

మారణపుటనస్థాలీపాకాస్త్రిఫలైకభాగసమర్థ్యాః॥

తా. మారణము-పుటము స్థాలియందుపచనముచేయడము త్రిఫలములలో నొకభాగముచేత సమర్థింపదగినవి.

త్రిఫలాభాగద్వితయంగ్రహణీయం లోహపాకార్థం॥౨౧॥ సర్వత్రయఃపుటనాయద్ధైకాం శాంశరావసంఖ్యాతం। ప్రతిఫలమేవత్రిగుణంపాథః క్వాథమదేయం॥౨౨॥ సప్తఫలాదౌభాగే పంచాదశాంతేంభసాం శరావైః। త్ర్యాద్యేకాదశాంతై రధికంతద్వారి కర్తవ్యం॥ ౨౩

తత్రాష్టమోవిభాగః.

తా. లోహపాకమునిమిత్తము త్రిఫలాక్వాథములో రెండుభాగములు గ్రహింపవలయును. పుటముకొఱకు ఒక్కొక్కయంశముగా శరావముల (మూకుళ్లు)సంఖ్య ప్రకారము గ్రహింపవలయును ప్రతిపలముకు ౩రెట్లు ఉదకమునుంచవలెను. కషాయ ముంచగూడదు. ఒకభాగము ౬పలములుగానున్నట్టయితే ౧౫పలము లంతమువరకు శరావములలో నింపవలయును. ౩పలములుగానున్నట్టయితే ౧౧పలముల కధికముగా నుదకముంచవలెను.

ఇందులో సప్తమాంశవిభాగములను జెప్పుచున్నాడు.

శేషక్వాథస్యయత్నాత్స్థాపనస్యః.

తా. మిగిలినకషాయమును యత్నపూర్వకముగా దాచవలయును.

తేనహిమారణపుటన స్థాలీపాకాభవిష్యంతి।
పాకార్థేతుత్రిఫలా భాగద్వితయేశరావసంఖ్యాతం॥ ౨౪

తా. మిగిలియున్న త్రిఫలకషాయముచేతను మారణము-పుటనము - స్థాలీపాకము ఇవి కాగలవు. పాకమునిమిత్తమైతే త్రిఫలములకషాయపు రెండుభాగములయందును ఎన్ని శరావములలోపట్టునో ఆలెఖ్ఖప్రకారము పాకముచేయవలయును.

ప్రతిపలమంబుసమంస్యా దధికంద్వాభ్యాంశరావాభ్యాం
అత్రచతుర్థోభాగః శేషోనిపుణైః ప్రయత్నతోగ్రాహ్యః ॥ ౮౫

తా. పలముపలమున్న సమానమైన యుదకముతోగలిపి రెండు మూడుపండ్లకంటె నధికముగానుండును. దానిని ౪భాగముగాకాచి నిపుణులైనవారిచేత ప్రయత్న పూర్వకముగా గ్రహింపవలయును.

అయసఃపాకార్థత్వా త్సహిసర్వస్మాత్ప్రధానతమః । పాకార్థాశ్మసారే పంచపలాద్యాత్రయోదశపలాంతే ॥౮౬॥ దగ్ధశరావద్వితయంస్యాకైరేకాదికైరధికం । పంచపలాదిస్మాత్రా తదభావేతదనుసారతోగ్రాహ్యం॥

తా. అయశ్చూర్ణముయొక్క పాకమునిమిత్తమగుటవలన సాక్షాద్ధశేషము ముఖ్యమైనది. పాకము నిమిత్తమైనలోహచూర్ణము ౫పలములు మొదలు ౧౩పలములవరకు చేర్పడినదై యున్న దానిలో దగ్ధములైన ౨శరావములు ౧-౨పాకములచేయుటకు అధికమై యుండును. ఇది ౫పలములపట్టును గ్రాహ్యమైనపరిమాణము. అదిగాకున్న ఉంచినచూర్ణ ప్రమాణము ననుసరించి శరావములు గ్రహింపవలయును.

చతురాదికమేకాంతం శక్త్యావధికంత్రయోదశకాత్ । త్రిఫలాత్రికటుచిత్రక కాంతక్రామకవిడంగానాం॥౮౮॥జాతీఫలజాతికోశైలా కకేకాలఫలలవంగానాం । సితకృష్ణజీరయోరపిచూర్ణా న్యయసాసమానాని స్యుః ॥౮౯॥త్రిఫలాత్రికటువిడంగా నియతాఅన్యేయథాప్రకృతి । కాలాయసదోషకృతే జాతీఫలాదేర్లవంగకాంతస్య ॥౯౦॥ క్షేపఃప్రావృత్యనురూపః సర్వస్యైనస్యాటకాద్యైః ॥

తా. ఇక నాలుగుమొదలొకటినరకు పలములను బెట్టి పుటపాకమారణాదులుచేయవచ్చును. సమర్థుడైతే ౧౩పలములకంటె నెక్కువగానుంచిచేయగూడదు. ఆయసదోషనివారణకొరకు త్రిఫలముల్లు,త్రికటువులు,చిత్రమూలము, జీడిపిందెలు,వాయువిళంగములు,జాజికాయ,జాపత్రి, ఏలకులు, దాచినిచెక్క,లవంగములు, తెల్లజీలకర్ర ఈవస్తువు లన్నిటియొక్కచూర్ణము లోహచూర్ణముతో సమానభాగముగా జేయవలయును.ఇందులో త్రిఫలము



లనెడుకరకతాడి యుశిరికలున్ను త్రికటువులనెడు శొంఠి పిప్పలి మిర్యాలున్ను వాయువిడంగములున్ను నియతముగానుండవలయును. తక్కినవి రోగితత్వము ననుసరించి యుపయోగములయినవస్తువులను జేర్చవలయును. కాలాయసదోష పరిహారముకొరకు జాజికాయ మొదలుకొని లవంగము అంతమువరకున్ను చెప్పినవస్తువులైయున్నవి. వీనినిచెప్పుట వీనిచూర్ణముంచుటయున్ను లోహగతదోషనివారణార్థమైయున్నది. అన్నితక్కువయైనను త్రిఫలత్రికటువిళంగములే చాలును.

కాంతక్రామకమేకం నిశ్శేషందోషమపహరత్యసః ।
ద్విగుణత్రిగుణచతుర్గుణ మాజ్యంగ్రాహ్యం యథాప్రకృతి॥ ౯౧

తా. కాంతక్రామకమనెడువస్తువే ఆయస్సంబంధమయినయావద్దోషమును హరించును. చూర్ణమునకు రెట్టి ౩రెట్లు ౪రెట్లుగా నెయ్యినిగ్రహింపవలెను(తత్వమును ననుసరించవలెను).

యదిభేషజభూయస్త్వం స్తోకస్యాత్తథాపిచూర్ణానాం అయసాసాధ్యంసంఖ్యా భూయోల్పత్వేనభూయోల్పే ॥౯౨॥ ఏవంధాత్వనుసారాత్తత్కథితౌషధస్యబాధేన । సర్వత్రైవవిధేయతః తత్కథితస్యౌషధస్యోహః ॥

తా. అనేకవస్తువులుండినను చూర్ణము తక్కువగానయ్యెనేని దానిసంఖ్య లోహచూర్ణమును దానినిబట్టి యుపయోగింపవలయును. చూర్ణమధికమయ్యెనేని యధికముగాను తక్కువయయ్యెనేని తక్కువగాను దానినిబట్టి వాడవలయును. ఈప్రకారము ధాతువు ననుసరించి చెప్పినవస్తువులలో నేదైనా రోగిగుణమునకు విరోధమయ్యెనేని దానినివదలివేయవలయు. అంతటనిటులనేయూహించి చూర్ణమునందలియౌషధులను మార్చవచ్చును.

ఇతి సాధ్యసాధనవిధిః.

కాంతాదిలోహమారణవిధానం సర్వముచ్యతేతావత్ । యస్యాకృతేయల్లోహంపక్తవ్యంతస్యశుభదివసే । సమ్మృదంగారకరాశితనత భూభాగే శివంసమభ్యర్చ్య ॥౯౪॥వైదికవిధినావహ్నింనిధాయదత్వాహుతీస్తత్ర । ధర్మ్యాత్ప్రిధ్యతి సర్వం శ్రేయోఽలోహమర్మసిద్ధయేకమపి॥ ౯౫

తా. కాంతలోహము మొదలయినలోహమును మారణముచేయునప్పుడు సర్వవిధానముచెప్పుచున్నాను.ఎవ్వనినిమిత్తము ఏలోహము పచనముచేయావలెనో వానికి శుభ

దినమునందు మన్ను బొగ్గులు చిల్లపెంకులు మొదలైనవిలేని శ్రేష్ఠమైన భూభాగమందలికి దానియందు భగవంతు నారాధించి (శివునిపూజించి యనియర్థము.) వైదికక్రమముగా అగ్ని ప్రతిష్ఠాపనచేసి శ్రుత్యుక్తములైనమంత్రములతో నాహుతులిచ్చినతరువాత కాంతము నకు మారణాదు లారంభించవలెను. ఇట్టిధర్మమువలన సమస్తశ్రేయస్సులును సిద్ధించును. అందువలన ధర్మసిద్ధిగలుగును అనగా కాంతము మిక్కిలి స్వాధీనమైయుండును.

శక్త్యనురూపం దద్యాద్ద్విజాయ సంతోషిణే గుణినే ।
సంతోష్యకర్మకారం ప్రసాదపూజాదిసన్మానైః ॥ ౯౬

తా. శక్తికనుకూలముగా సంతోషముగలిగి సద్గుణసంపన్నుడైన బ్రాహ్మణునికొరకు సంతోషపరిచి లోహాదికర్మను చేసినందుకు మనస్సు సంతోషపూజాదిసన్మానములు చేయవలెను.

అథ మారణవిధిః.

ఆదౌ తదశ్మసారం నిర్మలమేకాంతతః కుర్యాత్ ।
తదను కుఠారచ్ఛిన్నా త్రిఫలాగిరికర్ణికాస్థిసంహారైః ॥ ౯౭

తా. ముందుగా ఇనుపచిట్టెమును తప్పకుండా నిర్మలమైనదానిగా జేయవలయును తర్వాత దానిని గొడ్డలితో కొట్టియుంచి త్రిఫలములు దింటెన శిష్ణుక్రాంతములును వీనివేళ్లతోను వానిరసములతోను మర్దించి

కరికర్ణచ్ఛదమూలశతావరీకేశరాజాఖ్యైః । కాంచీమూలకశీపూల ప్రావృడ్భృంగారాజైః ॥౯౮॥ లిప్త్వా దగ్ధవ్యం తద్రుష్టక్రియలోహకారేణ । చిరజలనిర్మలభావిత నిర్మలశాలాంగారేణ పరిత ఆచ్ఛాద్యః । కుశలధ్మాపితభస్త్రానవవత ముక్తేనపవనేన ॥ ౯౯

తా. ఎఱ్ఱాముదపుఆకులు, ముల్లంగి, శతావరి, కురువేరు, కాంచీమూలము (వావిలివేళ్లు) కశీమూలము (వేపవేళ్లు) గలిజేరు, గుంటకలగర వీటియన్నిటి రసములతోను నన్నూతపూసి లోహకారుడు కొల్మిలో కాచవలయును తర్వాతను పాతనీళ్లల్లో దానిని పడవైచి నిర్మలముచేసి, మరలకొల్మిలోనుంచి మద్దికఱ్ఱసంబంధమైన బొగ్గులతో మూసి కుశలులైనవారిచేత కొలిమితిత్తితో ఎచ్చుతగ్గులులేకుండా యొకేమోస్తరున సమానముగా విడువబడినగాలితో నూదించవలయును.



వహ్నేర్వృద్ధిజ్వాలావేద్ధవ్యా జాతునైవకుంచికయా । మృచ్ఛబల సలిలభాజా కించముచ్ఛాసంప్లుతయా ॥౧౦౦॥ ద్రవ్యాంతరసంయోగాత్స్వాం శక్తిం భేషజాని ముంచంతి । మలధూళీమత్సర్వం సర్వత్ర వివర్జయేత్ । తస్మాత్సందంశేన గృహీత్వాంతః ॥ ౧౦౧

తా. కొల్మిలోనుంచి యూదునపుడు అగ్నియొక్క పెద్దగానచ్చుజ్వాలను ఇనుపకడ్డితో కదిలించకూడదు అయితే బురదకలిసిననీటిలోముంచి బురద పూసియుంచినకడ్డీతోడ కదిలించవలెను లేకుంటె ద్రవ్యాంతరముకలిసినందువలన నౌషధములు వానివాని గుణములనువిడుచును. మకిలి, ధూళిగలిగినప్రతివస్తువును సర్వత్ర వదలివేయవలయును. కావున దానిని బురదబూసియున్నపటకారుతో పట్టి తీయవలయును.

ప్రజ్వలితాగ్నిమధ్యముపనీయ.

గళతి యథా యథా యథమగ్రే తథైవ మృద్వర్జయేన్నిపుణః । తలనిహితోర్ధ్వముఖాంకుశలగ్నం త్రిఫలాజలేవినిక్షిప్య ॥౧౦౨॥ నిర్వాపయేద్ధశేషంశేషం త్రిఫలాంబు రక్షేచ్చ । యల్లోహం నమృతం తత్పునరపి వక్తవ్యముక్తమార్గేణ ॥౧౦౩॥ నమృతం యథాపి యత్తత్త్యక్తవ్యం లోహమేవ హితత్ । తదనుఖలు లోహపాత్రే కాలాయసముద్గారేణ సంచూర్ణ్య ॥ ౧౦౪

తా. ప్రజ్వలించుచున్న అగ్నిమధ్యమునుండితీసి దానికదివరకుపూసియున్నమట్టిని ఎక్కడిదక్కడ రాలిపోవునట్లు నిపుణముగా రాల్చివేయవలయును. అడుగుభాగమునందు పైభాగమునందుమధ్యనుగల ఎచ్చుతగ్గుగానుండు గరుకుకోణములందు దగిలియున్నదానిని పోగొట్టి దానిని త్రిఫలములకషాయములో ముంచివేయవలెను. అదియంతయుదానిలోచల్లారనిచ్చి తీయవలెను మిగిలినత్రిఫలాజలమును దాచియుంచవలయును. ఇట్లుతీసిన దీనిలో కొంతమృతముగాకయుండెనేని దానినితీసి తిరిగి ఈ చెప్పినరీతినే కాల్చవలయును. అప్పటికినిమృతముగాకున్నయెడల దానిని కేవలలోహముగానెంచి పరిహరించవలెను. ఇటులపరిశుద్ధపరిచిన లోహకిట్టమును ఇనుపఖల్వమందుంచి దానిని చూర్ణముచేయవలయును అలాగునజేసి

దత్త్వా బహుశస్సలిలం ప్రక్షాళ్యాంగారముద్ధృత్య తదయః । కేవలముగ్నౌశుష్కీకృత్వా తపేధవాపశ్చాత్ ॥౧౦౫॥ లోహశిలాయాం పిష్ట్వా దసితేశ్మని వాతదప్రాప్తౌ ॥

తా. తర్వాతను కొలిమియందునిండు గానీళ్లుపోసి అందలిబొగ్గులనువీసివేసి ఇటులదీసినలోహమును యగ్నియందైనా లేక యెండయందైనా శుష్కింపజేసి దానిని ఇనుపఖల్వమందు మర్దించి నూరవలెను. ఇనుపఖల్వము దొరకకున్న పక్షమందు నల్లశాణపురాతి ఖల్వమందైనాసరే చూర్ణముచేయవలెను.

ఇతి మారణవిధిః.

## అథ స్థాలీపాకవిధిః.

అథకృత్వాయోభాండే దత్వాత్రిఫలాద్య శేషమన్యద్వా। ప్రథమం స్థాలీపాకం కుర్యాదేతత్త్రయాత్తదను ॥౧౦౬॥ గజకర్ణపత్రమూల శతావరీ భృంగకేశరాజరసైః। ప్రాగ్వత్ స్థాలీపాకం కుర్యాత్ప్రత్యేకమేకంవా॥

తా. ఇదివరకు మారణచేసిన అయశ్చూర్ణమునుదెచ్చి ఇనుపకుండయందుంచి మారణవిధానములో మిగిలియున్న త్రిఫలకషాయ శేషమును దెచ్చియైన్ని అదిలేకున్న క్రొత్తత్రిఫలాక్వాథమునైనా దెచ్చి ముందుగా పాకముచేయవలెను. పిమ్మట ఆనీఁటఇనికినతర్వాత ఎత్తాముదపాకులు, ముల్లంగి, శతావరి, గుంటకలగర, కురువేరు వీనిరసముల చేతను వేరువేరుగాగాని అన్నిరసములు సమభాగాలుగాగలిపి యొకేసారిగాని పాకముచేయవలయును. ఇది స్థాలీపాకముచేయువిధి.

ఇతి స్థాలీపాకవిధిః.

## అథ పుటనవిధిః.

హస్తప్రమాణవదనశ్వభ్రం హస్తైకఖాతసమమధ్యం। కృత్వాకటాహసదృశంతత్ర కరీషం తుషంచకాష్ఠంచ ॥౧౦౮॥ అంతర్ఘనతరమర్ధం సుషిరం పరిపూర్యదహనమాయోజ్యం।పశ్చాదయసశ్చూర్ణశ్లక్ష్ణం పంకోపమంకుర్యాత్ ॥ ౧౦౯ ॥ త్రిఫలాంబుభృకేసరశతావరీకందమానసహజరసైః। భల్లాతకకరికర్ణకఛదమూల పునర్నవాస్వరసైః॥౧౧౦॥ క్షిప్త్వాఘలోహపాత్రే మార్దైవాలోహమార్దపాత్రాభ్యాం తుల్యాభ్యాంపృష్టేనాచ్ఛాద్యంతే రంధ్రమిమాలిప్య ॥౧౧౧॥ తత్పుటమాత్రంతత్ర తత్రజ్వలనేనిధాయభూయోఽపి కాష్ఠకరీషతుషైస్తత్పం ఛాద్యాహర్నిశందహేత్ప్రాజ్ఞః॥



తా. పుటము వేయురీతిగా ఎటుచూచినా చేతెడువలయము పైభాగమునకు దేలునట్లును చేతెడులోతుండునట్లును అడుగునగూడ వలయము చేతెడుండునట్లును మధ్యను సన్నమగునట్లును నొకగంగాళమురీతిగా నొకగొయ్యి త్రవ్వింపవలయును. దానియందు పిడకలు ఊక కట్టెపుల్లలు అడుగున పడవేయవలయును. ఈప్రకారము అడుగుమట్టియంతయు నిండునట్లు పిడక ఊక కట్టెలునిండించి నిప్పురగుల్చవలెను. దానినడిమిభాగమందు మృదువైనయయశ్చూర్ణమును బురదపాకముగా త్రిఫలకషాయముతో గలపవలయును. మరిన్ని గుంటకలగర-కురువేరు-శతావరి- అడవికంద-ఆముదపాకు-వీనియొక్క నిజరసములతోడను నల్లజీడి - ఎత్తాముదపాకు-ముల్లంగి-గలిజేరు-వీనియొక్క నిజరసములతోనున్ను బురదపాకముగాజేసి లోహపాత్రమందుగాని మట్టిపాత్రయందుగాని రెండుసమానకొలతగలవి పృష్టభాగము ఎచ్చుతగ్గునులేనివి చూచి ఒకదానినొకదానితో మూసి చీలమన్నిచ్చి ఆఅగ్నియందు మధ్యనుంచి పైభాగమునుకూడా పిడకలుఊక - కట్టెలు-వీనితోనిండించి రాత్రింబగళ్లు దానిపాక మెఱిగిన ప్రాజ్ఞుడు దహింపజేయవలయును.

ఏవంనవభిరమీభిర్భేషజరాజైః పచేత్పుటపాకం।
ప్రత్యేకమేకమేభిర్మిళితైర్వాత్రి చతురాన్వారాన్ ॥ ౧౧౩

తా. ఈ ప్రకారము తొమ్మిదిమూలికలచేతనున్ను పుటపాకమును పచనముచేయవలెను. ఒక్కొక్కదానితో ప్రత్యేకపుటముగాని ఇవన్నియుగలిసిన రసముతోగాని ౩-౪ సార్లు పుటములు తీర్చవలెను.

ప్రతిపుటనం తత్పిష్ట్వాత్ స్థాలీపాకం విధాయవిధినైవ।
తాదృశిదృశదినపింష్యా ద్విగళద్రజసాతు యుజ్యతేయత్ర ॥ ౧౧౪

తా. పుటమువేసిన ప్రతిపర్యాయము పుటమునుండి తీయగానే దానిని ఖల్వములోనుంచి నూరి తిరిగిస్థాలియందుంచి యథావిధిగా పచనము చేయవలయును. ఖల్వములోనూరునప్పుడెటువంటిఖల్వముగావలెనంటె ఖల్వపురాయి యరిగి దాని సంబంధమైనపొడి యౌషధంబునగలియకుండవలయును. మెత్తనిరాయిగాక ఎన్నటికరుగని నల్లశాణపురాయి ఖల్వముకావలెను లేదా వెనుక చెప్పినరీతిని యినుపలోహసంబంధమైన ఖల్వమైనాకావలెను.

తదయశ్చూర్ణంపిష్టం ఘృష్టం ఘనసూక్ష్మవాససిశ్లక్ష్ణం। యదిజరసాసదృశంస్యాత్కేతక్యాస్తర్హితద్భద్రం ॥౧౧౫॥ పుటనస్థాలీపాకేష్వధికృత పురుషస్వభావవ్యధిగమాత్। కథితమపిహేయమౌషధముచితముపాదేయమన్యదపి ॥ ౧౧౬

తా. ఈలాగున పుటములు వేసి నూరి తిర్గిపుటములు వేసి తిరిగినూరి, సిద్ధపరిచిన అయశ్చూర్ణము, అనగా లోహచూర్ణము. నూరిమర్దించి మళ్లినూరి వస్త్రగాళితముచేసిన చూర్ణము మెఱుములేకుండా మొగలిపువ్వులమీది రజమువలె సూక్ష్మమైన భస్మమైనపక్షమున కప్పుడది శుభ్రమైన భస్మము. దానిని ప్రత్యేకముగాగాని ఖజ్జలి, పాక, అవుషధములలో గాని యుపయోగించుకొనవచ్చును. పుటమునందును పాత్రలలోవండుటయందును నేర్పుగలపురుషుడు వస్తుస్వభావమును తెలిసికొనుటవలన ఇందు చెప్పియున్నవావియం దైనను రోగికివిరోధమయ్యేనేని విడిచిపెట్టవలయును. చెప్పకపోయినను నుచితమయిన దానిని గ్రహింపవలయును.

ఇతిపుటనవిధిః.

సూక్ష్మకర్మయస్యైకదివసా సాధ్యత్వేక్వాధస్యకించిదుష్ణీకరణాన్న పర్యుషితశుష్కా శేషశంకాచ। కించపుటబాహుళ్యం గుణాధిక్యాయ। యథా॥ శతాదిస్తు సహస్రాంతః పుటోదేయోరసాయనే। దశాదిస్తుశతాంతస్స్యాద్వ్యాధివారణకర్మణి। శతాదిపుటపక్షే ముద్గనిభాః కృత్వా పుటయేత్ ॥ ౧౧౭

తా. సూక్ష్మకర్మ యొకదినమునజేయుట సాధ్యముగాకపోతే అందునిమిత్తముంచిన కషాయాదులకు కొంచెముకాచి వెచ్చచేసినందువలన పర్యుషితశుష్కములనెడు నేయే దోషమున్ను గలుగదు. ఇంతేకాక పుటములు విశేషముగా జేయునెడల గుణాధిక్యమె యగుచున్నది. యేలాగంటె ౧౦౦ పుటముల వద్దినుంచి ౧౦౦౦ పుటములవరకును రసాయనోపయోగమందు పుటములు వేయవలయును. ఇచట రసాయనమనగా రోగిమొదలైన వానిని సువర్ణముగా జేయుటయందనియు, లేదా లేహపాకాదులయందనియు గ్రహింపవలయును. ౧౦ మొదలు ౧౦౦వరకు నీలోపలిపుటములు వ్యాధినివారణనిమిత్తము పనికివచ్చును. ౧౦౦ మొదలు వెయ్యింటివరకు పెట్టెడుపుటములందు లోహమును పెసరగింజలంత మాత్రలుగా జేసియుంచి ఆమాత్రల పాళముననే పుటము వేయవలయును. నూరుమొదలుకొని వెయ్యింటివరకును ప్రతిపుటమునకును మాత్రకట్టుగానేచేసి పుటము బెట్టుచుండవలయును.

వస్త్రపుటంచనకుర్యాత్॥

తా. ౧౦౦ టికిపైన పెట్టెడిపుటములకు వస్త్రాచ్ఛాదనముచేసిన చీలమన్నివ్వకయే పుటములు పెట్టవలయును.



అభ్యస్తకర్మవిధిభిర్బాలకుశాగ్రీయబుద్ధిభిర్లక్ష్యం। లోహస్యపాకమధునా నాగార్జునశిష్టమభిదధ్మః॥ ౧౧౮ ॥ లోహారకూటతామ్రకటాహే దృఢ మృణ్మయే ప్రణమ్యశివం॥ తదయః పచేదచపల కాష్ఠైంధనవహ్నినామృదునా। నిక్షిప్యత్రిఫలాజలమృదితం యత్తద్ఘృతంచదుగ్ధంచ॥ ౧౧౯ ॥ సంచాల్యలోహమయ్యాదర్వ్యాలగ్నం సముత్పాట్యం। మృదుమధ్యమఖరీభావైః పాకస్త్రివిధోత్రలక్ష్యతే పుంసాం। పిత్తసమీరణశ్లేష్మప్రకృతీనాం మధ్యమస్యసమః॥ ౧౨౦

తా. బాలవయస్కులు, సూక్ష్మబుద్ధులునై యీపుటపాకవిధియందభ్యాసముగలిగి తేరినవారు ఇప్పుడు చెప్పినలోహపాకమును జాగ్రతగా కనిపెట్టి యాచరింపవలయును. మిగిలినవిషయము నాగార్జున గ్రంథమందు చెప్పుచున్నాము. ఇనపదిగాని యిత్తడిదిగాని రాగిదిగాని ఏదైనాసరే యొకగంగాళమునందుంచి దృఢమైన మట్టితోచేసినదానియందైనాసరే నుందుగా భగవంతుండైన శంకరునకు నమస్కరించి ఆ అయచ్చూర్ణమును చలించని దృఢములైన యింధనములచేత సిద్ధమైన యగ్నియందు మృదుపాకముగావుటకు మృదువుగానుంచవలయును. ఆయుంచునపుడు దానిని త్రిఫలాకషాయమునందు మెదపి ముద్దపాకముగాజేసి మరియుంచవలెను. ఆపాకసమయమునందు ఆవుపాలుకూడా యుంచవలయును. లోహసంబంధమైన గరిటెతోకలుపుచు దానికంటుకొనకుండనుండువరకు గలిపి పిమ్మట దానినెత్తితీయవలయును. మృదువైన అగ్నితోడను, మధ్యమాగ్నితోడను తీక్ష్ణాగ్నిచేతను పచనమైన యయశ్చూర్ణము వరుసగా పైత్యము, వాతము, శ్లేష్మము ననునీగుణములను బోగొట్టును. పైత్యవాతశ్లేష్మములలో నేతత్వమైనను వరుచుగాగలవారికి మధ్యమపాకము సమముగానుండును.

అభ్యక్తదర్విలోహం సుఖదుఃఖస్ఖలనయోగిమృదుమధ్యం। ఉద్ఘృతదర్విఖరం పరిభాషంతేకేచిదార్యాః॥ ౧౨౧

తా. కొందరు ఆర్యులయినవారు లోహమును కలియపెట్టెడి గరిటమొదలయినది చమురుపూసి యుంచవలయును. సుఖము దుఃఖము స్ఖలనము గలిగియుండును. ఇదిమృదుమధ్యపాకములుగలది. తీక్ష్ణమైనయగ్నిపాకమందు దర్వినియుంచగూడదని చెప్పియున్నారు.

అన్యేవిహీనదర్వీ ప్రలేపమాఖ్యాం కరాకృతిబ్రువతే। మృదుమధ్యమర్ధచూర్ణం సికతాపుంజోపమంతుఖరం॥ ౧౨౨॥ త్రివిధోపిపాక

ఈదృగ్గుణ కృదేవనతు విపులః॥ ప్రకృతివిశేషసూక్ష్మా గుణదోషా జనయ తీత్యల్పం।విజ్ఞాయపాకమేవ ద్రాగవతార్య క్షితౌ క్షణాన్ముక్తః ॥౧౨౩

తా. కొందరు లోహములలో కలిపు బెట్టునట్టి దర్వీఎలుకతోకవంటికాడయున్న చెయ్యివలె మొదలున్నగా నుండవలయునని చెప్పుచున్నారు. మృదుమధ్యమపాకములు చూర్ణముగానైనప్పుడు జరిపింపవలయును. ఇసుకరాశివలెనుండు లోహమునకు తీక్ష్ణాగ్నిపాకము చేయవలయును. మూడువిధములైన పాకములును ఇట్టిగుణములనిచ్చును. ఇంతకంటె నధికములేదు. వస్తుస్వభావవిశేషములందు సూక్ష్మములైన గుణదోషములను గలిగించును. పాకము నెఱింగి శీఘ్రముగా దించి భూమియందూరక కొన్నిక్షణములుంచవలయును.

విశ్రామ్యతత్ర త్రిఫలా దేశ్చ క్షిపేచ్చూర్ణం। యదికర్పూరప్రాప్తి ర్భవతితతో విగళితేతదుష్ణత్వే॥౧౨౪॥చూర్ణీకృతమనురూపం క్షిపేన్నరా యదినభల్లాతః। పక్వాంతదశ్మసారం సుచిర ఘృతస్థిత్యభావవిరుక్షత్వే ॥

తా. ఆవిధముగా భూమియందు కొన్నినిమిషములుంచిన తర్వాత త్రిఫలములు మొదలయినవానిచూర్ణము నుంచవలెను. దానివేడితగ్గినతర్వాత పచ్చకర్పూరమునుంచి అదిపరకు చూర్ణముచేసి యుంచిన చూర్ణమును తగునట్లుగా నుంచవలయును. ఈయుంచు నప్పుడు నల్లజీడిగింజల చూర్ణము గలియకూడదు.అప్పుడీలోహమును నేతియందూరనిచ్చితె అది అవుషధసేవకు పక్వమైనదగును.

గోదహనాదిభాండే లోహభావేసతిస్థాప్యం యదితుపరిప్లుత్తిహేతో ర్ఘృత మిాక్షేతాదికం తతోన్యస్మిన్। భాండేనిధాయరక్షే ద్భావ్యుపయో గోహ్యనేనమహాన్ ॥ ౧౨౬

తా. ఆవుపేడపిడకలతో దహింపబడి సిద్ధమైన భాండమునందు లోహమునుంచి యుండవలెను.దానిని నేతితో పూరింపవలయును. అది మునుగునంత నెయ్యిపోసి దానిలోని నెయ్యిఅధికమగునట్టుగాపోసి, దానిలోనుండితీసి మఱియొక భాండమందుంచి భవిష్యత్కాలోపయోగమునకై కొన్నిదినములుంచినట్లైతె, దానియందు మహత్త్వముగలుగును.

అయసివిరూక్షీభూతే స్నేహస్త్రిఫలాఘృతేనసంపాద్యః।
ఏతత్తతోగుణోత్తర మిత్యమ్లునాస్నేహనీయ్యం॥ ౧౨౭



అత్యంతకఫప్రకృతె ర్భక్షణమయసోమునైవళంసంతి।

తా. అయశ్చూర్ణము మిక్కిలి యుష్ణగుణము గలదైతె దానికి త్రిఫలాచూర్ణ మిళితమయిన ఘృతముతో మార్దవము గలుగ జేయవలయును. దానివలన దీనికి గుణాధిక్యము గలిగి యుండును. మిక్కిలి కఫప్రకృతి గల వానికి దీనితోనే యనుపానము చేసి లోహమును సేవింపవలయును.

కేవలమపీదమశితం జనయత్యయసోగుణాన్మతః। అథవావక్త వ్యవిధి స్సంస్కృతకృష్ణావచూర్ణ మాదాయ ॥౧౨౮॥ లోహచూర్ణచ తుర్థార్థ సమద్విత్రిచతుఃపంచగుణభాగం। ప్రక్షిప్యప్రాయః ప్రాగ్వత్పచేదు భాభ్యాం భవేద్రజోయావత్ ॥ ౧౨౯

తా. ఈ విధముగా సిద్ధపరచపడిన కేవలమయిన అయశ్చూర్ణమొక్కటె మరియొక యనుపానము లేక పుచ్చుకొన్నట్టయితేనే సమస్తగుణముల నిచ్చును - చెప్పదగిన విధిప్రకారము సంస్కరించిన చూర్ణమును కలిపి పుచ్చుకొన్నట్టయితే యిక నేమి చెప్పవలయును. లోహచూర్ణము సన్నచూర్ణముగాచేయునప్పుడు మదుగుచూర్ణమునుర-వభాగమును వస్తుచూర్ణము నుంచవలయును లేదా సమముగానైనా రెండురెట్లుమూడురెట్లుర రెట్లు ౫రెట్లు భాగమునుంచి ఇంతకుమునుపుచెప్పబడిన ప్రకారము పచనముచేసి లోహచూర్ణఅనుపానచూర్ణములను మెత్తగాపడునంతవరకు పచనముచేయవలయును.

తస్మానస్మృతితస్స్యాత్ త్రిఫలాద్రవ్యపరిమాణం। ఇదమప్యాయుక మిదమితిపిత్తనుదిదమేవ కాంతిబలజననం॥ స్తంభతితృట్క్షుధా పరమధికాధికమాత్రయాయుక్తం ॥ ౧౩౦

తా. వానియొక్కపరిమాణము త్రిఫలాద్రవ్యపరిమాణముగా నుండవలెను,అనగా నితరవస్తువులన్నియు నెంతయుండునో యంతభాగము త్రిఫలాచూర్ణముంచవలెననుట. లోహచూర్ణము పైత్యమును హరించి,కాంతిని బలమునుగలిగించును, స్తంభనమున్ను చేయును. అనగా శుక్రవృద్ధియు స్తంభనమున్ను చేయును. దాహము ఆకలిగల్గును.మాత్రమధికముగా నుండెనేని దాహముగలుగుననుట కావున మితముగానుంచవలయు ననిభావము.

### అథాభ్రకవిధిః.

పాకవిధిః కృష్ణాభ్రమభేకం వపుర్వజ్రాఖ్యం చైకపత్రం కృత్వా ॥
కాష్ఠమయోదూఖలకే చూర్ణం ముసలేన కుర్వీత ॥ ౧౩౧

తా. కృష్ణాభ్రకముయొక్క పాకము నేలాగు చేయవలెననగా భేకజాతిగానట్టి వజ్రాభ్రకమును దెచ్చి అదియంతా ఒక్కరేకులాగున జేసి కొయ్యరోటిలోవేసి రోకలితోదంపి చూర్ణముగా జేయవలయును.

భూయోపి నృషదిపిష్టం వాససా సూక్ష్మావకాశతో గళితం। మండూ
కపర్ణికాయాః ప్రచురరసే స్థాపయేత్త్రిదినం॥ ౧౩౨॥ ఉద్ధృత్యతద్రసాదథ
పిష్ట్వా ద్దేమకాన్తినద్యభక్తస్య। అక్షోదాత్యంతామ్లా స్వచ్ఛజలేన ప్రయ
త్నేన॥ ౧౩౩॥ మండూకపర్ణికాయాః పూర్వరసేనైవ మర్దనం కుర్యాత్।
స్థాలీపాకం పుటనం చాన్యైరపి భృంగరాజాద్యైః। తాడాదిపత్రమధ్యేకృత్వా
పిండం నిధాయ భస్త్రాగ్నౌ॥ ౧౩౪॥ తావద్దహేద్యావన్నిర్లోహోగ్నిర్న దృశ్య
తే సుచిరం। నిర్వాపయేచ్చ దుగ్ధే దుగ్ధం ప్రక్షాళ్య వారిణా తదను। పిష్ట్వాపి
ష్ట్వా వస్త్రే చూర్ణం నిశ్చంద్రికం కుర్యాత్ ॥ ౧౩౫

తా. కొయ్యరోటిలోదంపి చూర్ణము చేసిన యభ్రకమును తిరిగి రాతిఖల్వమునందు నూరి వస్త్రగాళితము చేసి ఆసూక్ష్మచూర్ణమును మంజిష్టతీగయొక్క ఆకులరసములో మూడు దినములు నానవేసి యుంచవలయును. నాలగవదినమునందు రసములోనుండి భస్మమును దీసి దానిని ఖల్వమందుంచి పసిమికాంతివచ్చువరకును నూరవలెను. ఆచూర్ణము అత్యంతమూగా పుల్లదనము గలిగియుండును దానిని అతిప్రయత్నపూర్వకముగా పరిశుద్ధమైన జలముతో గడిగి వేయవలయును. ఇదివరకు దీనిని భావన చేసిన మండూకపర్ణి (మంజిష్ట)యొక్క మును పటిరసము చేతనే మర్దించవలయును. తర్వాత స్థాలీపాకము- పుటము పెట్టుట. ఇవన్నియు నితరములయిన గుంటకలగర మొదలయినరసములతో నూరి పుటము వేసితీసి తిరిగినూరి పుటము వేయుచు నిటుల ౪-౫ సార్లు చేయవలయును. తర్వాత దానినిముద్ద చేసి తాటిఆకులమధ్య మందుంచి కొలిమియగ్నియందు దహింపవలెను. ఆదహించుట అగ్నియందు నల్లనిజ్వాలలు చాలా సేపు రాకుండునంతవరకు నూదించవలయును. తర్వాత దానిని పాలయందుముంచి చల్లార్చవలెను. తర్వాత నాపాలనుండి దీసి మంచినీళ్లలో కడిగియెండించి మరలనూరినూరి వస్త్రగాళితము చేసి తళుకు లేకుండా చేయవలయును.



నానావిధరుక్శాంత్యై కాంత్యై పుష్ట్యై శివం సమభ్యర్చ్య। సువి
శుద్ధే హ్ని పుణ్యే తదమృతమాదాయ లోహాఖ్యం॥ ౧౩౬॥ దశకృష్ణాపరి
మాణం శక్తివయోభేదమాకలయ్య పునః। ఇదమధికం తదధికతరమిదమేవ
మాతృమోదకవత్॥ ౧౩౭॥ సమమసృణామలపాత్రే లోహే లోహేన మర్ద
యేత్ప్రతః। దత్వా మధ్వనురూపం తదనుఘృతం యోజయన్నధికం। ఇం
ధం గృహ్ణాతి యథా మధ్వపృథక్త్వేన వశిష్టం హి యత్॥ ౧౩౮॥ ఇదమిహ
దృష్టోపకరణమేతద దృష్టం తు మంత్రేణ॥ ౧౩౯

తా॥ పైన చెప్పినరీతిగా సిద్ధపర్చినయభ్రక ముపయోగించునపుడు ముందుగా రుద్రుని పూజించి తిథివారనక్షత్రము లనుకూలములైన పుణ్యదినమందు అమృతతుల్యమైన లోహమును మిశ్రముచేసి నానావిధములయిన రోగముల శాంతికొఱకున్ను కాంతి, పుష్టి, గలిగెనిమిత్తమున్ను అభ్రకమును రోగికివ్వవలయును. అది ౧౦ మినపగింజల యెత్తుకంటె నెక్కువయుండగూడదు! ఈలోగానే రోగియొక్క శక్తిని వయస్సును కనిపెట్టియియ్యవలయును. అధికములేకుండా పరిమాణమునుసరించియిచ్చినట్టయితే తల్లిపిల్లవానికిచ్చిన మధురవస్తువువలె నానందమునిచ్చును. సమానముగానున్న గాస్వచ్ఛముగానున్న లోహపుఖల్వమందు ఆట్టిగుణములుగల లోహపుపాత్రముతో ముందుగా మర్దింపవలయును. తర్వాత దానికంటె నధికముగా నెయ్యిపోసినూరితే జిగురుగలిగి రాతినిబంధించునంతగట్టిదైతేనె నెయ్యి కలిశిపోయి వేరువేరుగాకనబడకుండా నుండునంతవరకు నూరియిచ్చినట్టయితే అది శుభకరమై రోగాదులనివారించును. ఇదికన్నులకు కనపడినటువంటి యుపకరణములతో జేయునట్టిది. మంత్రముచేతనైతే అదృష్టములైన యుపకరణములుగలది.

### మంత్రనివేశః.

స్వాహాంతేన విమర్దో భవతి। ఫలాంతేన లోహవరరక్షా। సనమస్కా
రేణ బలిర్భక్షణే సమయే (మయసో) హూమంతమంత్రేణ॥ ౧౪౦

మంత్రః. ఓం అమృతోద్భవాయ స్వాహా। ఓం అమృతే హుం ఫట్।
ఓం నమశ్చండవజ్రపాణయే మహాయక్ష సేనాధిపతయే సురాసుర విద్యామ
హాబలాయ స్వాహా। ఓం అమృతే హూం॥

తా. అమృతోద్భవాయస్వాహా అని ౧౦౮ మార్లుజపించి మర్దించడమారంభించవలెను. అమృతోహుంఫట్ అనిజపించితే లోహమునకు రక్షణచేయుట తర్వాతనమస్కారముపూజ, షోడశోపచారములలో బలియిచ్చి అయశ్చూర్ణమును భక్షించునపుడు (ఓంనమశ్చండ వజ్రపాణయె మహాయక్షసేనాధిపతయె సురాసురవిద్యామహిబలాయస్వాహా। ఓం అమృతోహూం ॥ అనియీమంత్రములనుచ్చరించుచు లోహమును లోపలికి పుచ్చుకొనవలయును.

జగ్ధ్వాతదమృతసారం నీరంవాక్షీరమేవానుపిబేత్ ।
కాంతక్రామకమమలం సర్జరసంపిబేత్తదను।
ఆచమ్యచతాంబూలం లాభేఘనసారసహితముపయోజ్యం ॥౧౪౧

తా. అమృతసారమనెడి పేరుగల లోహభస్మమును భుజించి నీళ్లయినాలేక పాలనైనా పుచ్చుకొని పిమ్మట లోహమునాక్రమించు సర్జక్షారరసమునుపుచ్చుకొనవలయును. తరువాత నాచమనముచేసి తాంబూలమును వేసికొనవలయును. కలిగియుంటె తాంబూలములో పచ్చకర్పూరమునుకలిపి నమలవలయును.

నాత్యుపరిష్ఠేనాప్యతిభాషీనాతిస్థితి స్తిష్ఠేత్ । అత్యంతవాతశీతాతపయానప్లవనవేగరోధాంశ్చ॥౧౪౨॥ జహ్యాద్దివాచనిద్రాం మహితంచాకాలభుక్తించ॥ వాతకృతః పిత్తకృతః సర్వాన్ కట్వమ్లతిక్తకషాయాన్ ॥

తా. ఈయౌషధమును పుచ్చుకొనునట్టి రోగిమిక్కిలియెత్తైన మంచము మొదలయినవానిమీదను పరుండకూడదు. ఎవరితోడను నతిసంభాషణకూడదు చాలకాలమునిల్చియుండగూడదు మిక్కిలిగాలిలోగాని మంచులోగాని ఎండలోగాని నడవడముగాని జారుటగాని వేగముగాపరుగెత్తుటగాని ఒకవేళపరుగెత్తినను ఆవేగమును హఠాత్తుగా ఆగడముగాని కూడదు పగలునిద్రనున్ను తనకిష్టము పథ్యముగానివస్తువులను తినడమున్ను అకాలమందు భోజనముచేయుటనున్ను వదలివేయవలయును మరిన్ని వాతముచేయునట్టిన్ని పైత్యముచేయునట్టి అన్నివస్తువులనున్ను వదలివేయవలయును. కారము పులుసు చేదువగరుగల వస్తువులనున్ను భుజింపక వదలివేయవలయును.

తత్క్షణవినాశహేతూన్మైథునకోపశ్రమాన్దూరే। అశితంతదయః పశ్చాత్పచతున వాపాటవంతరాం ప్రథమతాం॥ ౧౪౪॥ ఆర్ద్రీభవతునవాస్త్రైః కూజతిభోక్తవ్యమవ్యాజం। ప్రథమంపీత్వాదుగ్ధం శాల్యన్నం విశదసిద్ధమక్లిన్నం॥౧౪౫॥ఘృతసంయుక్తమశ్నీయాన్మాంసైర్వైహంగమైః ప్రాయః। ఉత్తమభూధరభూచర వికిరమాంసతథాజమైనాది॥ ౧౪౬



తా. తత్క్షణమందే నాశహేతువులైనటువంటి మైథునము కోపము శ్రమలను జగ్గించకుండా దూరముగా వదిలివేయవలయు. ఆఅయశ్చూర్ణమును పుచ్చుకున్నతర్వాత అది జీర్ణించినాసరే-జీర్ణింపకపోతె శరీరమునకు పటుత్వము గలిగించుటయందు సామర్థ్యముండదు. దానివలనకడుపులో బాధగలుగును పేగులరచును. ఈమిష లేకుండా భోజనము చేయవలయును. అట్టిసమయములందు ముందుగా పాలనుపుచ్చుకొని స్వచ్ఛముగా సిద్ధపరుపబడి నీరయినికి పొడిపొడిలాడెడు సన్నబియ్యపుటన్నమును భుజింపవలయును. అన్నమునందు నెయ్యి మిశ్రమముచేసి పక్షుల సంబంధమయిన మాంసములతో భోజనము చేయవలయును. తాబేలు - పంది-లేడి-దుప్పి మొదలయిన వానియొక్కయు పక్షులయొక్కయు మేకలయొక్కయు-మాంసములను భుజింపవలెను. మఱియు చేపమాంసమునున్ను తినవచ్చును.

అన్యదపిజలచరాణాం పృథురోమాపేక్షయాజ్యాయః।
మాంసాలాభేమత్స్య అదోషలాస్థూలసద్గుణాగ్రాహ్యాః॥ ౧౪౭

తా. జలమందు సంచరించుచేపలుగాక యితరజంతువులు తాబేలు - ఎండ్రి-మొదలయిన జంతువులమాంసము చేపమాంసముకంటె శ్రేష్ఠము. ఇతరమాంసము లభింపకపోయినట్టైన దోషములేనట్టియు స్థూలదృష్టిచే సద్గుణములని చెప్పెడి మీనములయొక్క మాంసములు గ్రహింపదగినవి. సాధారణముగా మంచిదనివాడుకొనెడు జెల్ల బొయ్య మొదలయినవని భావము.

మద్గురరోహితశకులాదగ్ధాఃపలలాత్మనాగుణాః। శృంగాటకశేరుకదలీ ఫలతాళనారికేళాది॥ ౧౪౮॥ అన్యదపియచ్చవృష్యం మధురంపనసాదికంన్యాయ్యః। కేబుకతాడకలీరాన్ వార్తాకుపటోలఫలదళసమేతాన్॥ ౧౪౯॥ ముద్గముసురేక్షురసాన శంసంతి నిరామిషేష్వేతాన్॥

తా. ఎఱ్ఱమీను - ఎప్పుడు నీళ్లలో మునిగియుండునట్టి మీను-తిమిమీను-వీనినికాల్చినతర్వాత మాంసముగుణమునిచ్చును. ఇక కాయలలో అల్లము, నిమ్మటాయి, అరటిపండు, తాటిపండు-కొబ్బరికాయ మొదలైనదిన్ని ఏది యింకను బలకరమైయుండునో అదిన్ని మధురమయిన పనసకాయ మొదలైనవి బలకరమనుటన్యాయము. కేబుకము-

తాడిచుంజె, వెదురుబోడు-ములువంకాయ - పొట్లకాయ, ఫలదళము (      ) మొదలయినవికలిసిన పెసరపప్పు బొబ్బర్లున్ను చెఱుకురసమున్ను వీనిని మాంసముతిననివారికి పథ్యముగా జెప్పవలయును.

శాకంప్రహేయమఖిలం స్తోకంరచయేత్తుస్తోకందద్యాత్ । విహితనిషిద్ధాదన్య న్మధ్యమకోటిస్థితం విద్యాత్ ॥౧౫౦॥ అనుపానముష్ణపయస్సారయతి బంధకోష్ఠస్య । అనుపీతమంబుయద్వా కోమల సస్యస్య నారికేళస్య॥ ౧౫౧॥ యస్యనతథావిసరతిసయవక్షారంజలంపిబేత్కోష్ణం । కోష్ణంత్రిఫలక్వాథంక్షారసనాథంతతోప్యధికం॥౧౫౨॥ త్రీణిదినానిసమంస్యాదహ్నిచతుర్థేతు వర్ధయేత్క్రమశః॥

తా. ఆకుగానుండుకూరలు విడువదగినవి. అయినప్పటికిని కొంచెముగా నివ్వవచ్చును. చక్రవర్తికూర ప్రశస్తమైనదేను. పనికివచ్చునని చెప్పినవిన్ని పనికిరావనినిషేధించినవిన్ని గాక మధ్యస్థముగా నేవస్తువైన యున్న యెడల అదిమధ్యమపక్షము. అనగా దానివలన మేలుకీడులుండవు. దీనికి వేడినీళ్లతో ననుపానముగలిపి పుచ్చుకున్నట్టయితే బద్ధగోష్ఠినివారించును. దీనియనుపానము వేడినీళ్లయినాసరే లేతకొబ్బరికాయనీళ్లతోనైనా పుచ్చుకొనవచ్చును. అప్పటికిని బద్ధగోష్ఠివదలిపోకపోతే యవక్షారమును ఉష్ణజలములోనుంచి పుచ్చుకొనేది. ఇదియంతకంటెనధికము. అక్కడికిని కాకపోతే త్రిఫలకషాయము పెట్టి యవక్షారము మిశ్రమముచేసి పుచ్చుకొన్నట్టయితే యంతకంటె అధికము మూడుదినములు సమముగానిచ్చి నాల్గవదినమందు క్రమముగా వృద్ధిచేయవలయును.

యావత్తదష్టమాషంన వర్ధయేత్పునరితోఽప్యధికం।అదౌరక్తిద్వితయం ద్వితీయవృద్ధౌతురక్తికాత్రితయం । రక్తిపంచక పంచక మహఊర్ధ్వం వర్ధయెన్నియతం॥ ౧౫౩

తా. మొట్టమొదట రెండుగురిగింజలయెత్తు గలది యియ్యవలెను. తర్వాత ౨-౩ రోజులకు ౩ గురిగింజలయెత్తుగల దియ్యవలెను ఇటుల ౫-౬ దినములు జర్గినతర్వాత ౪-౫ గురగింజలయెత్తు చూర్ణమియ్యవలెను. అటుతర్వాత ౬-౭-౮ గురిగింజలపర్యంతమిచ్చి ఇక నంతకంటె నెక్కువ చెయ్యకుండా మందుపుచ్చుకున్నరోజుల కివ్వవలెను.

వాతశరీరకల్పపక్షేదినాని యావంతివర్ధితంప్రథమం । తావంతివర్షశేషేప్రతిలోమం హ్రాసయేత్తదయః ॥౧౫౪॥ తేష్వష్టమాషకేషు ప్రాత



ర్మాసత్రయం సమాశ్రీయాత్ । సాయంచతావదహ్నో మధ్యేమాసద్వయం శేషం ॥౧౫౫॥ ఏవంతదమృతమశ్నన్ కాంతంలభతేచిరస్థితం దేహం। సప్తాహత్రయమాత్రా సర్వరుజోహంతి కిం బహునా॥ ౧౫౬

తా. వాత తత్వముగల శరీరముగలవానికీకాంతము సంవత్సర ముపయోగించవలెను. మొట్టమొదట ౮ మినపగింజల ఎత్తుమొదలుకొని యౌషధము నడపవలయును. అనగా నెనిమిది మినపగింజల యెత్తుచొప్పున ౩ మాసములు నడపవలయును. ఈ ఎత్తు ప్రాతఃకాలములయందేను, మఱిమూడుమాసములు సాయంత్రము ౮ మాషములయెత్తుగానున్ను నడపవలయును,మధ్యాహ్నకాలమందు మూడుమాసములిచ్చేది. ఈలాగున తొమ్మిదిమాసములుగాగా శేషించిన మూడుమాసములున్ను ౮-౭-౬-౫-౪-౩-౨-౧ గా తలక్రిందుగా ౪ దినముల కొకసారి ౩ దినముల కొకసారి తగ్గించుచు నివ్వవలయును. ఈప్రకారముగా నీకాంతమును భక్షించేని చిరకాల జీవితత్వమును బొందును. ౨౧ దినము పుచ్చుకొన్నమాత్రమున సర్వరోగములును హరించును.

ఆర్యాభిరిహనవత్యా సప్తవిధానం యథావదాఖ్యాతం । అమతివిపర్యయసంశయ శూన్యమనుష్ఠానముపనీతం ॥ ౧౫౭॥ మునిరచితశాస్త్రపారంగత్వా సారంసముద్ధృత్య । నిబంధబాంధవానాముపకృత యోపిష్ఠకర్తా॥ ౧౫౮

తా. ఈతొంబది ఆర్యావృత్తములచేతను ౭ విధములున్ను యథాశాస్త్రముగా జెప్పబడినవి. బుద్ధిహీనత-విపరీతబుద్ధి-సంశయముగలబుద్ధి-శూన్యముగానుండుట మొదలయినది లేకుండా నీయనుష్ఠానము చెప్పబడినది. అనగా అయశ్చూర్ణముచేయుట యుపయోగించుటయు జెప్పబడినది. ఈప్రకారము నాగార్జునముని రచియించిన శాస్త్రముయొక్క పారమునుపొంది అందలి సారమునుగ్రహించి శాస్త్రమున కనుకూలమైన యుపకారములను జేయువాడు శ్రేష్ఠకర్మగలవాడగును.

ఇతి భక్షణావిధిః.

## అథ తామ్రప్రయోగః.

రసతస్తామ్రం ద్విగుణం తామ్రాత్కృష్ణాభ్రకంద్విగుణం । ఏతత్సిద్ధంత్రితయం చూర్ణితతామ్రార్ధకైః పృథగ్యుక్తం॥౧౫౯॥ శూలామ్లపి

త్తశోధగ్రహణీ యక్ష్మాదికుక్షిరోగేషు । రసాయనంమహాదే తత్పరిహారో నియమితోనాత్ర॥ ౧౬౦

తా. తామ్రమునిచ్చురీతి యేలాగనగా—రసము ౧ పాలు-తామ్రభస్మము రెండు పాళ్లు కృష్ణాభ్రకమురపాళ్లుగా నిది యీలాగున సిద్ధపరిచి చూర్ణముచేసిన తామ్రార్థములో వేరువేరుగాగలిపి యిచ్చినట్టయితే శూలలు-ఆమ్లము-పిత్తము-నీరుపట్టుట-గ్రహణి-క్షయ-ఉదరరోగములును నివారించును. ఈరసాయనము మహత్తరమయినది. దీనివలన పరిహారము య్యేడి రోగములు ఇందుచెప్పియున్నవిమాత్రము గాక యింకను చాలారోగములకు శాంతిపరుచునట్టిది.

ఇతి తామ్రప్రయోగః.

ఇంకను దీనియం దనుపానములు.

పిప్పలవిడంగమరిచైశ్చూర్ణం ద్వైమాషికం యోజ్యం

తా. పిప్పళ్లు-వాయువిడంగములు- మిరియములు చూర్ణముచేసినదానిలో ఔషధము రెండుమినపగింజలయెత్తుంచి రోగికివ్వవలెను.

లక్ష్మీవిలాసరసము.

పలంకృష్ణాభ్రచూర్ణస్య తదర్ధంరసగంధకె। కర్పూరస్యతదర్ధంతు జాతీకోశఫలేతథా ॥౧౬౧॥ వృద్ధదారకబీజంతు బీజమున్మత్తకస్యచ। త్రైలోక్యవిజయాబీజం విదారీకందమేవచ ॥౧౬౨॥ నారాయణీయథా నాగ చలాంచాతిబలాతథా । బీజంగోక్షురకస్యాపి ఏజ్జలంబీజమేవచ ॥౧౬౩ ఏతేషాంకార్షికం చూర్ణం గృహిత్వావారిణాతతః । నిష్పిష్యవటికాకార్యా త్రిగుంజాఫలమానతః॥ ౧౬౪

తా. కృష్ణాభ్రకము ౧ పలము, రసము అర పలము, గంధకము అర పలము, కర్పూరము అర పలము, జాజికాయ అర పలము, జాపత్రి అర పలము, బొద్దిచెట్టు గింజలు అర పలము, ఉమ్మెత్తగింజలు అర పలము, తక్కిలిగింజలు అర పలము, తెల్లనేలగుమ్మడిదుంప అర పలము, పిల్లపీచర అర పలము(ఇదేశతావరి), నాగచల యనునట్టి సర్పాక్షిబీజములున్ను పెద్దముత్తవ పులగముచెట్టుగింజలు అర పలమున్ను-పల్లేరుగింజలు అర పలము-గన్నేరుగింజలు అర పలము, వీనిని చూర్ణముచేసి దీనిని వర్షమెత్తు తీసికొని మంచినీళ్లతో నూరి మెదిపి ౩ గురిగింజలంత తూసికగల ప్రమాణములైన మాత్రలు చేసేది.



దీనివలన నివారించురోగములు.

నిహంతిసన్నిపాతోత్థాన్ గదాన్ ఘోరాన్సుదారుణాన్।వాతోద్ధాన్ పైత్తికాంశ్చాపి నాస్త్యత్రనియమఃక్వచిత్॥ ౧౬౫

తా. సన్నిపాతమువలన బుట్టిన ఘోరములయిన దారుణములైన రోగములను హరించును. వాతపైత్యమువలన గలిగిన ఘోరవ్యాధులనున్ను హరించును. ఇందుకు సంశయములేదు.

కుష్ఠమేకాదశవిధం ప్రమెహాన్వింశతింతథా।నాడీవ్రణంవ్రణంఘోరంగుదామయభగంధరం॥౧౬౬॥శ్లీపదంకఫవాతోత్థం చిరజంకులజంతథా। గళశోథమంత్రవృద్ధి మతిసారంసుదారుణం ॥ ౧౬౭॥కాసపీనసయక్ష్మార్శః స్థౌల్యదార్బల్యమేవచ।ఆమవాతంసర్వరూపంజహ్వాస్తంభంగళగ్రహం॥ ౧౬౮॥ ఉదరంకర్ణనాసాక్షి ముఖవైజాత్యమెవచ। సర్వశూలంశిరశ్శూలం స్త్రీణాంగదనిషూదనం॥

తా. ౧౧ విధములైన కుష్ఠరోగములు-౨౦ విధములైన ప్రమేహములున్నూ-నారికురుపు-రాచకురుపు-ఆసనగండమాల-భగంధరము-కఫవాతములవలన బుట్టిన పదమనెడు వ్యాధిన్ని ఇది చిరకాలమునుంచి యుండునదియు తండ్రి తాతలకు కలిగి తనకు వచ్చినదిన్ని సర్పి, చల్ది, మొదలయిన మంత్రపు కురుపులకున్ను కంఠమువాచుట, దారుణమైన అతిసారమునున్ను (అనగా కలరా మొ) దగ్గు-పీనస- క్షయ-మూత్రకృచ్ఛ్రము-శరీరము మిక్కిలి లావగుట-మిక్కిలి సన్నమగుట-ఆమవాతమును సర్వవిధమునున్ను నాలుక మొద్దగుట గొంతుపట్టుకొనిపోవుట-ఉదరరోగము-కర్ణరోగము - నాసికారోగము కన్నులరోగము-ముఖమునందు వివర్ణము గలుగుట-సమస్తశూలలున్ను-శిరస్సునందు గలుగు శూలయున్ను స్త్రీసంయోగమువలన గల్గు సుఖరోగములున్ను నివారణమగును.

వటికాంప్రాతరేకైకాం ఖాదేన్నిత్యంయథాబలం। అనుపానమిహప్రోక్తం మాంసపిష్టంపయోదధి॥వారితక్రసురాసీధు సేవనాత్కామరూపధృక్॥

తా. ప్రతిదినము ప్రాతఃకాలమునం దొక్కొక్క మాత్రను పుచ్చుకొనుచు స్థిత్యనుసారముగా భోజనముచేయవలెను. మాంసము-పిండి-పాలు-పెరుగు మజ్జిగ-కల్లు-సారాయి-వీటిని భుజించినయెడల యిష్టమువచ్చినబలము నిచ్చును.

(ఫలము.)

వృద్ధోపితరుణస్పర్థీ నచశుక్రస్యసంక్షయః। నచలింగస్యశైథిల్యం న కేశాయాంతిపక్వతాం॥౧౨౧॥ నిత్యంశతంస్త్రియోగచ్ఛే న్మత్తవారణవిక్రమః। ద్విలక్షయోజనీదృష్టి ర్జాయతేపీష్టికః పరః॥౧౨౨॥ ప్రోక్తః ప్రయోగరాజోఽయం నారదేనమహాత్మనా। రసోలక్ష్మీవిలాసస్తు వాసుదేవేజగత్పతౌ॥౧౨౩॥ అభ్యాసాద్యస్యభగవాన్ లక్షనారీషువల్లభః॥ ౧౨౪

తా. ఈలక్ష్మీవిలాసరసమును సేవించినందువలన వృద్ధుడైనను పడుచువానికంటె నెక్కువబలము గలిగియుండును. శుక్రము నశింపదు, లింగమునకు బిగువు విడువదు, వెంట్రుకలు తెల్లపడవు, నిత్యము ౧౦౦ గురు స్త్రీలతోనైనా రమించవచ్చును, మదపుటేనుగవలె బలముగలుగును, దూరదృష్టిజ్ఞానముగలుగును, రెండులక్షల యోజనములోపలనున్న వస్తువులు దెలియును. ఇది నారదమహాముని జగత్పతియైన వాసుదేవునివిషయమై చెప్పినయోగమగుటచేతను లక్ష్మీవిలాసరస మని పేరు గలిగెను. దీనిని నిత్యాభ్యాసముచేసినవాడు లక్షస్త్రీలతోనైనను క్రీడింపవచ్చును.

ఇతి లక్ష్మీవిలాసరసః

అథ శిలాజతుప్రయోగః.

ఇకను శిలాజతుయొక్క యుత్పత్తిక్రమము దాని శుద్ధిమారణాదులను చెప్పబడును.

హేమాద్యాస్సూర్యసంతప్తాస్స్రవంతిగిరిధాతవః।
జత్వాభంమృదుమృత్స్నాభం యన్మలంతచ్ఛిలాజతు॥ ౧౨౫

తా. హేమము మొదలయిన గిరిధాతువులు సూర్యసంతాపమువలన గరగి లక్కవలెను మృదువై యొండుమట్టివలెను మాలిన్యమును వదలును. దానికి శిలాజితువని పేరు గలిగినది.

అనమ్లమకషాయంచ కటుపాక శిలాజితు॥
నాత్యుష్ణశీతంచధాతుభ్య శ్చతుర్భ్య స్తస్యసంభవః॥ ౧౨౬

తా. దానిరుచి పుల్లగాగాని వగరుగాగాని కారముగాగాని యుండదు. అత్యుష్ణమును చేయదు, అతిశైత్యమునున్ను చేయదు, నాలుగుజాతులలోహములనుండి శిలాజతు ఉత్పత్తియగుచున్నది.



హేమ్నోథరజతాత్తామ్రాత్ చిరంకృష్ణాయసాదపి। మధురంచ సతిక్తంచ జపాపుష్పనిభంచయత్ ॥౧౨౭॥ విపాకేకటుశీతంచ సర్వశ్రేష్ఠంతదాయసం। గోమూత్రసంధిసర్వేషాం సర్వకర్మసుయోగికం॥ ౧౨౮

తా. బంగారమువల్లనుంచిగాని వెండివలనగాని రాగివల్లనుంచిగాని కేవలయినుమువలనగాని సూర్యరశ్మి తాపమువలన గలుగు మలినస్రావము శిలాజతు అనబడును. అది మధురముగాను చేదుగాను నుండి దాసానిపుష్పమువలె ఎఱ్ఱనై యుండును. దాని పాకమునందు కారముగాను చల్లగానుండి యన్నిటికంటె శ్రేష్ఠమై యుండునది ఇనుమువలన బుట్టినది. వీనికన్నిటికిని గోమూత్రమునందు శుద్ధియగును వానిని సర్వకర్మలయందు నుపయోగపర్చవచ్చును.

రసాయనప్రయోగేషు పశ్చిమస్తుప్రశస్యతే। యథాక్రమంవాతపిత్తకఫేషుత్రిమలేషుచ॥ ౧౨౯॥ విశేషేణప్రశస్యంతే మలాహేమాదిధాతుజాః। లోహకిట్టాయతేవహ్నౌ విధూమందహ్యతేంభసి॥ ౧౩౦

తా. రసాయన ప్రయోగములందు నినుమువలనపుట్టిన శిలాజిత్తు శ్రేష్ఠమయినది. ఇక తక్కిన హేమ, రజత, తామ్రములవలన బుట్టినవి వాతపిత్తకఫ జాతములయిన రోగములందు బ్రవేశించును. అగ్నియందుంచితే లోహపు చిట్టెమువలె నగును. అగ్నియందు పొగరాకుండునంతవరకు దహించి నీళ్లలోముంచి చల్లార్పవలయును.

తృణాన్యగ్రకృతంశ్రేష్ఠం అధోగళతితంతువత్ ।
మలినంయద్భవేత్తచ్చ క్షాళయేత్కేవలాంభసా॥ ౧౩౧

తా. తృణములమీద నుంచియుండగా అనగా కాచి నీళ్లలోముంచి గడ్డి పరకలమీదనుంచితే సన్నగా దారములవలె మలినమణగి దిగిపోవును. అటుల పడిన మలినమును దీసి నీళ్లలో కడుగవలయును.

లోహపాత్రేచవిధినా ఊర్ధ్వభూతంతదాహరేత్ । వాతపిత్తకఫఘ్నశ్చ నిర్వ్యూహంతత్సుభావితం॥ ౧౩౨॥ వీర్యోత్కర్షంపరంయాతి సర్వైరేకైకశోపివా । ప్రక్షిప్యోద్ధృతమారాళం పునస్తత్ప్రక్షిపేద్రసే॥

౧౮౩॥ క్షోణ్ణై సప్తాహమేతేన విధినాతస్యభావనా । తుల్యంగిరిజేనజలె చతుర్గుణెభావనౌషధంక్వాధ్యం॥ ౧౮౪

తా. లోహపాత్రమునందు విధియుక్తముగా ఊర్ధ్వభాగమునందుండి తీయవలయును. వాతపిత్తశ్లేష్మములను హరించునట్టి బంగారు వెండి రాగి సీనివలన బుట్టిన శిలాజతు దెచ్చి శుద్ధి చేసి భావన చేసి కలుపవలెను. అందువలన ఔషధము వీర్యవంతమగును. ఇవి యొక్కొక్కటియైనను అన్నిటిని కలిపియైనను సరే కలికడుగునందుంచి తీసి త్రిగ్గి రసమందుంచవలయును. ఈప్రకారముగా దానిని ౭ దినములవరకు భావన చేసి యుంచవలయును. శిలాజతు ఎంతయుండునో అంతకు ౪ రెట్లుదకమునుంచి కషాయముగా కాచవలయును.

తత్క్వాథేపాదాంశేపూతేచోష్ణే ప్రక్షిపేద్గిరిజం । తత్సమరసతాంజాతం సంశుష్కం ప్రక్షిపేద్రసేభూయః ॥౧౮౫॥ పూర్వోక్తేనవిధానేన లోహైశ్చూర్ణీకృతైస్సహ । తత్పీతంపయసాదద్యాత్ దీర్ఘమాయుస్సుఖావహం॥ ౧౮౬

తా. ఆకషాయములో నాల్గోవంతు శేషించునట్లుగాచి దానిలో వేడియుండగా శిలాజతు నుంచవలయును; దానిని ఎండించి త్రిగ్గి రసమందుంచవలయును. ఈప్రకారము చెప్పిన విధిప్రకారం చూర్ణీకృతములైన లోహములలో గూడా కల్పి ఆవుపాలలో జేర్చి పుచ్చుకొన్నట్టయితే దీర్ఘమయిన యాయుష్యమును సుఖమునునిచ్చును.

జరావ్యాధిప్రశమనం దేహదార్ఢ్యకరంపరం । మేధాస్మృతికరం బల్యం క్షీరాశీతత్ప్రయోజయేత్ ॥౧౮౭॥ ప్రయోగస్సప్తసప్తాహస్త్రయశ్చైకశ్చసప్తకః । నిర్దిష్టస్త్రివిధస్తస్య పరోమధ్యోఽవరస్తథా ॥౧౮౮॥ మాత్రాపలంత్వర్ధపలం స్యాత్కర్షంతుకనీయసీ । శిలాజతుప్రయోగేషు విదాహీనిగురూణిచ॥౧౮౯॥ వర్జయేత్సర్వకాలంతు కుళుత్థాన్ పరివర్జయేత్ ।పయాంసియుక్తాని రసాస్సయూషా స్తోయంసముద్రం వివిధాఃకషాయాః।ఆలోడనార్థేగిరిజస్యశస్తాస్తేతేప్రయోజ్యాఃప్రసమీక్ష్యసర్వం॥౧౯౦॥



ఇట్టి శిలాజతు ముదిమిని వ్యాధిని పోగొట్టి దేహమునకు దారుఢ్యముగలుగజేయును; బుద్ధివికాసము, జ్ఞాపకశక్తినియిచ్చి బలమును వృద్ధిపొందించును. పాలతో బుచ్చుకొని యాహారమునందును పాలుపయోగపర్చవలయును. రెండుమాసములనగా నరువది దినములు ఔషధము సేవింపవలయును ($7\times7+3+1+7=60$ దినములు) దీనికిని ఉత్తమమధ్యమాధమములని మూడువిధములు గలిగియున్నది. ౧ పలముమోతాదు ఉత్తమము, అర్ధపలమైతే మధ్యమము,కర్షమెత్తయితే యధమము. శిలాజతుప్రయోగమునందనగా శిలాజతును నుపయోగించుకొను రోగి, విదాహకరములైనట్టియు గురుత్వముగలుగునట్టియు వస్తువులను భక్షింపగూడదు. అందు సర్వకాలమున్ను ఉలవలసంబంధముగల వస్తువులను విడువవలెను. గుగ్గిళ్లుగాని కట్టుగాని వేయించినపప్పుగాని పచ్చడిగాని ఇంకేవిధమైనతినుబండారముగాని వదలివేయవలయును. తుదకు సున్నిపిండిసహా పనికిరాదు.ఎందువలననగా దానికిది విరుగుడుగనుక నేపనియును చేయనియ్యదు. యోగ్యమయిన పాలున్ను పెసరకంది సంబంధమైన కాచినకట్టున్ను ఉప్పునీళ్లున్ను నానావిధకషాయములున్ను ఇవిశిలాజితును ఆలోచనచేయుటయందు మిక్కిలిప్రశస్తములైనవి. ఇవన్ని ఆయాకాలముల ననుసరించి బాగా ఆలోచించి ప్రయోగింపవలయును. ఈలాగున చరకోక్తమయిన శిలాజితు ప్రయోగము చెప్పబడినది.

## అథకామేశ్వరమోదకః..

సమ్యఙ్మారితమభ్రకం కటుఫలం కుష్ఠానుగంధామృతా మేథీమోచరసోవిదారిముసలీ గోక్షురకంచేరకం॥ ౧౯౧॥ రంభాకందశతావరీత్వజముదా మాషాస్తిలాధాన్యకం। యష్టీనాగబలాబలామధురికా జాతీఫలం సైంధవం॥ ౧౯౨॥ భార్గీకర్కటశృంగకంత్రికటుకం జీరద్వయంచిత్రకం। చాతుర్జాతపునర్నవాగజకణా ద్రాక్షాశటీవాసకం॥ ౧౯౩॥ బీజంమర్కటశాల్మలీభవమిదం చూర్ణంసమంకల్పయేత్। చూర్ణార్థావిజయాసితాద్విగుణితా మధ్వాజ్యయోఃపిండితం । కర్షార్థంగుడకాథకర్షమథవా సెవ్యాసతా సర్వదా॥ ౧౯౪

తా. లెస్సగా మారణముచేయబడిన యభ్రకమున్ను, ఏలాపత్రమున్ను (ఆకుపత్రి) చెంగల్వకోష్టున్ను, సుగంధిపాలయున్ను, కరక్కాయలు, (లేకతిప్పసత్తు) సోపున్ను, గిలకచెట్టు దుంపరసమున్ను, తెల్ల నేలగుమ్మడి రసమున్ను, నేలతాడిగడ్డల రసమున్ను,

పల్లేరుకాయలున్ను, పెద్దఏలకులున్ను, అరటిదుంపలు, శతావరి, వామం, నువ్వులు, మినుములు,ధనియాలు,యష్టిమధుకము, పెద్ద,చిన్న, ముత్తువపులగము చెట్లవేళ్లు, కమ్మరేగుమూలము,జాజికాయ,సైంధవలవణము, గంటుభారంగి,కర్కాటకశృంగి,కరకతాడియుశిరకలు, నల్లజీలకర్ర, తెల్లజీలకర్ర, చిత్రమూలము, చాతుర్జాతమున్ను (అవిగాకున్న ఏలకులు లవంగాలు, దాచినిచెక్క ఆకుపత్రి-అనేవిన్ని), గలిజేరు, పెద్దపిప్పళ్లు, ద్రాక్షకాయలు, కచోరాలు, అడ్డసరపువేళ్లు, దూలగొండిగింజలు, బూరుగ, (గొబ్బి) గింజలు ఇవన్ని సమభాగాలుగాదెచ్చి చూర్ణముచేయవలయును. ఇంతచూర్ణములోసగమంతు తక్కిలి చూర్ణమున్ను దానికిద్విగుణము పంచదారయున్ను తేనె, ఆవునెయ్యిన్ని కలిపిముద్దగాజేసి నిత్యమునుకర్షముగానికర్షన్నరగాని. ప్రమాణముగా గుళికలుచేసియుంచి సర్వకాలము భుజింపవలయును.

పేయాక్షీరసితానుకరణౌ స్తంభేప్యయంకామినాం.

తా. ఈయౌషధమును పుచ్చుకొనినతోడనే పంచదార కలిసినపాలు త్రాగినట్లయితే కాముకులకుపయోగించి స్తంభననుజేయును.

ఇంకను దీనిగుణములు చెప్పబడుచున్నవి.

వామావశ్యకరఃసుఖాతిసుఖదః ప్రౌఢాంగనాద్రావకః। క్షీణేపుష్టికరఃక్షయక్షయకరో హన్త్యాశుసర్వామయం॥౧౫॥ కాసశ్వాసమహాతిసారశమనో మందాగ్నిసందీపనో। దుర్నామగ్రహణీప్రమేహనివహా శ్లేష్మాస్రపిత్తప్రణుత్॥ ౧౬॥ నిత్యానందకరోవిశేషకవితా వాచాంవిలాసోద్భవం। ధత్తేసర్వగుణంమహాస్థిరమతి ర్బాలోనితాంతోత్సవః॥౧౭॥ అభ్యాసేననిహంతిమృత్యుపలితం కామేశ్వరోవత్సరాత్। సర్వేషాంహితకారిణా నిగదితశ్శ్రీవైద్యనాథేనసః॥ ౧౮ ॥ వృద్ధానాంమదనోదయో దయకరః ప్రౌఢాంగనాసేవనే। సిద్ధోయంమమదృష్టి ప్రత్యయకరో భూపైస్సదా సేవ్యతాం॥ ౧౯

తా. దీనియందు గలుగుగుణములు స్త్రీవశ్యము, అతిసుఖము, ప్రౌఢస్త్రీలను ద్రవింపజేయుట, కృశించినవానికి బలము, క్షయరోగమునుహరించుట, కాసశ్వాసలను హరించుట, అతిసారశమనము, ఆకలిగలిగించుట, మూలశంక, గ్రహణి అను వీని హరించుట, ౨౦ ప్రమేహములు, శ్లేష్మము,రక్తపైత్యము వీనిని పోగొట్టుటయును గలిగించును నిత్యమునానందమునిచ్చును, విశేషకవిత్వమునందు వాఙ్జాలమునిచ్చును,మతిస్థిరము



గానుండును. బాలుడయ్యేనేని మిక్కిలియుత్సవపరుండైయుండును.ఒకసంవత్సరము పర్యంతము ప్రతిదినముపుచ్చుకొనుట యభ్యసించినట్లయితే జరామరణములను జయించును. ఇది అందరిహితమునుగోరి శ్రీవైద్యనాథుడనెడుపరమేశ్వరుడు చెప్పినయోగము.ఇది వృద్ధులయినవారు ప్రౌఢాంగనాసంగము చేయదలంచిరేనిమదనోదయమునకు అభివృద్ధియగును. ఇది నాకన్నులకు చూచి విశ్వసించినదికావున ప్రభువులు దీనిని సేవింపవలెను.

వస్తువిభాగనిర్ణయం.

అత్రఅభ్రకకళాభాగః। సర్వౌషధీసమావిజయా। విజయాసహితచూర్ణానాం ద్విగుణాసితా। ఏతత్తుచూర్ణం స్వరసాదుపదేశాచ్చ। వస్తుతస్తుపురుషస్యాచితాయాం విజయామాత్రాయాముచితాభ్రమాత్రా ప్రవేశఇతిరసం అన్యథాత్రగుణహానిః। ఏవంమూలికాయోగాంతరేపిరసాభ్రకవిధిః॥ ౨౦౦

తా. ఇందులో అభ్రకము ౧౬ వ వంతు, అన్నిమూలికలతో సమానము తక్కిలి చెక్కచూర్ణము, అంతచూర్ణము గలసినదానితో సమానము పంచదారయు, ఈచూర్ణమును దగినట్టున్ను ఉపదేశప్రకారమున్ను దెలియదగినది. వాస్తవముచేతనైతె పురుషునికి యోగ్యమయిన తక్కిలి చెక్కచూర్ణప్రమాణమందు ఉచితమైనట్టు అభ్రకమును ప్రవేశపెట్టుట శ్రేయము. అటులగాకున్నను గుణహానియగును. రసమును నట్టె ప్రయోగించవలెను. ఈలాగున మూలికా యోగాంతరమునందును రసాభ్రకముల ప్రయోగము.

చూర్ణౌషధానియథాలాభందద్యాత్। అత్రాభ్రార్థంమూర్ఛితరసందదతి దాక్షిణాత్యాః। సర్వచూర్ణపాదాంశంఘృతమధు।ఘృతపాదాంశంమధ్వితి త్రివిక్రమః। సర్వచూర్ణత్రిగుణాసితేతిభట్టః॥ ౨౦౧

తా. చూర్ణసంబంధమైన మూలికలు అన్ని దొరకకపోయినా ౧, ౨ లోపము గానున్నను చాలును.ఇందులో దాక్షిణాత్యులు అభ్రకము బదులుగా మూర్ఛితమైన పాదరసను నుంచుదురు. సర్వచూర్ణములలో నాల్గవవంతు నెయ్యి తేనె లుంచవలెను - ఘృతములో నాల్గవవంతు తేనెయని త్రివిక్రమమతము. సర్వచూర్ణములకు 3 రెట్లు పంచదారయుంచవలెనని భట్టమతము.

ఇతి కామేశ్వరమోదకః.

## అథచూర్ణరత్నం

వృష్యగుణచూర్ణతుల్యం తత్పుటపక్వఘనంసితాద్విగుణా। వృష్యాత్పరమతివృష్యం రసాయనంచూర్ణరత్నమిదం ॥౨౦౨॥ శతావరీవిదారీగోక్షురక్షురక బలాతిబలా ఇతివృష్యగణః । అత్ర గంధమూర్ఛితరసమభ్రాత్వాదికండదతిదాక్షిణాత్యాః ॥౨౦౩॥ అనుపేయందుగ్ధాది.

తా. శతావరి, నేలతెల్లగుమ్మడి, పెద్దపల్లేరు, బఱ్ఱెంకచెక్క, చినముత్తవపులగము, పెద్దముత్తవపులగము ఇవి వృష్యగణమని పిలువబడును. శుక్రవృద్ధికరము లనిభావము, పంచదార యీచూర్ణమునకు ద్విగుణముగాజేర్చి పాకముగాబట్టి ఘనీభావమును పొందినది రసాయనమనెడి చూర్ణరత్నము. దీనియందు దక్షిణదేశీయులు గంధకముచేత మూర్ఛితమైన రసమును బ్రయోగింతురు. దీనిని బుచ్చుకొనగానే పాలు ద్రాగవలయును.

## శృంగారాభ్రకం.

శుద్ధంకృష్ణాభ్రకంచూర్ణం ద్విపలపరిమితంశాణమానం। యదన్యత్ కర్పూరం జాతికోశంసజలమిభకణా । తేజపత్రంలవంగం। మాం సీతాళీశమోచం గజకుసుమగదంధాతకీచేతితుల్యం। పథ్యాధాత్రీవిభీతం త్రికటురథపృథక్త్వర్ధ శాణం ద్విశాణం ॥౨౦౪॥ ఏలాజాతీఫలాఖ్యం క్షితితలవిధినాశుద్ధగంధాశ్వకోలం। కోలార్ధంపారదస్య ప్రతిపదవిహితం పిష్టమేకత్ర మిశ్రం పానీయేనైవకార్యా పరిణతచణకస్వి న్నతుల్యాశ్చవట్యః ॥ ౨౦౫

తా. పరిశుద్ధమయిన కృష్ణాభ్రకచూర్ణము ౨పలములున్న - రసము ౨౦గురిగింజలఎత్తున్న (ఇదే నాలుగుమాషములనియు నందురు) ఇతరవస్తువులన్నియు నొక్కొక్కటి ౨౦ గురిగింజలప్రమాణముగలవిన్ని - ఏదేదియనగా,

జాపత్రి చి x జటామాంసి చి x ఉశిరికపప్పు చి ౨౫ అశ్వకోలము అనగా పెన్నేరు చి ౧౦

వట్టివేరు చి x తాళీశపత్రి చి x నల్లజీడిగింజ చి ౨౫ పాదరసము చి x

నాగకేసరాలు చి x కుంకుమపువ్వు చి x శొంఠిపిప్పలిమిర్యాలు పచ్చకర్పూరం చి x చి ౭౫

పిప్పళ్లు చి x సుగంధి చి x ఏలకులు చి ౧౦



ఆకుపత్రి చి x ఆరెపువ్వు చి x జాజికాయ చి ౧౦ ఇవ్వస్తువు లన్నియు

లవంగము చి x కరక్కాయ పప్పు చి ౨౫ శుద్ధిచేసిన గంధకము చి ౧౦ సమచూర్ణముచేసి

ఈచూర్ణమునంతయు మిశ్రమముచేసి మంచినీళ్లతో నేపండబాతి ఎండనిశనగగింజలంతమాత్రలుచేసి యుంచవలయును.

ప్రాతఃఖాద్యాశ్చతస్రస్తదను చకియచ్ఛృంగబేరంసపర్ణం। పానీయంపీతమంతే ధ్రువ మపహరతిక్షిప్రమాదావికారాన్॥ ౨౦౬ ॥ కోష్ఠేదుష్టాగ్నిజాతాన్ జ్వరముదరరుజో రాజయక్ష్మక్షయంచ కాసం శ్వాసంసశోధం నయనపరిభవం మేహమేదోవికారాన్॥౨౦౭॥ ఛర్దింశూలామ్లపిత్తం గుడరుచి మహాతీగుల్మజాలం విశాలం పాండుత్వం రక్తపిత్తం గరగరళగదాన్పీన సంప్లీహరోగం హన్యాదామాశయోత్థాన్ కఫపవనకృతాన్ పిత్తరోగాన శేషాన్ ॥ ౨౦౮

తా. ఈయౌషధము పుచ్చుకొనుటలో ప్రాతఃకాలమందు ౪ మాత్రలుపుచ్చుకునేది వెంటనే అల్లముపుచ్చుకొని తాంబూలము వేయవలయును. తర్వాత మంచినీళ్లు పుచ్చుకోవలయును. అందువలన రోగవికారములన్నియు మానును. మఱియు జీర్ణకోశమునందుగల దుష్టములయిన యగ్నులను స్వస్థపరుచును. ఇంకను దీనివలన కుదురునట్టి రోగము లేమనగా-

| | | | |
|---|---|---|---|
| జ్వరము | కాసదగ్గు | మెదడునందు వికారములు } | గుల్మరోగములు |
| ఉదరరోగము | శ్వాసము | ఛర్దిగుణము | పాండురోగము |
| రాజయక్ష్మ | మేహనంజు | శూలరోగము | రక్తపైత్యము |
| క్షయరోగము | నేత్రరోగము | ఆమ్లపైత్యము | విషరోగము |
| | మేహము | మధుపైత్యము | సర్పవిషము |

పీనసమనెడుపడిశము- రొమ్ములోనిరోగములు, వీనినిన్ని ఆమాశయమం దుదయించెడి రోగములనన్నిటిని కఫమువలనగాని వాతమువలనగాని పైత్యమువలనగాని గలిగెడు నన్నివిధములైన రోగములను హరించును.

మరిన్ని

బల్యోవృష్యశ్చ భోజ్యస్తరుణతరకరస్సర్వరోగేషుశస్తః । పథ్యం మాంసైశ్చయూషైః ఘృతపరిలులితైర్గవ్య దుగ్ధైశ్చభూయః ॥ భోజ్యంమృష్టంయథేష్టం లలితలలనయాదీయమానం ముదాయత్ ॥ శృంగారాభ్రేణకామీయువతిజనశతా భోగయోగాదతుష్టః॥ ౨౧౦॥ వర్జంశాకామ్లమమాషాదినంకతిచిద థస్వేచ్ఛయాభోజ్యమన్యత్ । క్రీడామోదప్రముగ్ధః సపదిశుభవయావ్యోమరాజంనిషేవ్య । గచ్ఛేదుద్భాయోధభూయః కిమపరమధికంభేషజంనాస్త్యతోన్యద్రోగానీకగజేంద్రసింహాహరణె సింహాభ్రజానాంసమం ॥ ౨౧౧

తా. బలకరమైనదిన్ని వీర్యపుష్టి నిచ్చునదిన్ని భుజింపదగినదిన్ని వయస్సును స్తంభనచేయునదిన్ని సర్వరోగములందు బుచ్చుకొనదగినదిన్ని యయియున్నది. దీనికి పథ్యము: మాంసములు- పెసరకందివగైరాకట్లు- నేతిలో బాగుగవేయించిన కంద మొదలయిన దుంపకూరలు-ఆవుపాలు- దీనితో భుజింపవలయును. పరిశుభ్రమైనట్టియు తనకింపుగానున్నట్టియు తనకు ననురాగముగల ప్రియురాలిచేత నుంచబడినట్టియు నన్నమును సంతోషముతో భుజింపవలయును. ఇట్టిశృంగారాభ్రకమును సేవించినవాడు నూరుగురు స్త్రీలతో భోగించినను తృప్తిలేనంత కామము గలుగును. దీనికి వర్జింపదగినవి: పసరుఆకు కూరలున్ను మామిడికాయయున్ను పులుసున్ను కొన్నిదినములు మానివేయవలయును. ఇట్లు ౧౦ ౧౫దినములైనతర్వాతను ఆవస్తువులనుకూడా భుజింపవచ్చును. కేళీవిలాసముగలవాడై మోహముగలిగి మంచివయస్సుగలవాడై ఈశృంగారాభ్రకమును సేవించినవాఁడు కామాధికుడై స్త్రీసంగమమునందు బలిష్ఠుఁడైయుండును. దీనికి మించిన యౌషధము వేఱొకటి లేదు. రోగములనెడు ఏనుగులకు సింహమువంటిది.

ఇతి శృంగారాభ్రకం.

అథ జయావటీ.

విషంత్రికటుకం ముస్తా హరిద్రానింబపల్లవం । విడంగమష్టకం చూర్ణం భాగమూత్రైస్సమంసమం ॥ చణకాభావటీకార్యా యోగవాహీజయాభిధా॥ ౨౧౨



తా. అతివస- శొంఠి- పిప్పళ్లు- మిరియాలు- తుంగముస్తలు- మండపసుపు- వేపయిగుళ్లు-వాయువిడంగాలు- ఇవన్ని సవస్తువులుచూర్ణముచేసి మేకపంచితముతోనూరి ముద్దగాచేసి శనగగింజలంతమాత్రలు చేయవలయును. దీనివలన యోగముసిద్ధించును. దీనికి జయవటి యని పేరు.

సిద్ధయోగేశ్వరరసము.

శుద్ధసూతంద్విధాగంధం ఖల్లేఘృష్ట్వాతుకజ్జలీం । తయోస్సమం కాంతలోహ మభావె తస్యతీక్ష్ణకం॥ ౨౧౩॥ వేడితందేవదేవేశి మర్దితంకన్యకాద్రవైః॥ యామద్వయంతతఃపశ్చాత్తద్గోళంతామ్రసంపుటే॥ ౨౧౪॥ ఆచ్ఛాద్యైరండపత్రైస్తు ధాన్యరాశౌనిధాపయేత్ । త్రిదినాంతేసముద్ధృత్య పిష్టంవారితరంభవేత్ ॥ ౨౧౫॥ కుమారీభృంగకైరండ కాకమాచీపునర్నవా । నీలీముండీచనిర్గుండీ సహదేవీశతావరీః॥ ౨౧౬॥ ఆమ్లపర్ణీగోక్షురకం కచ్ఛుమూలంవటాంకురం । ఏతేషాంభావయేద్ద్రావై స్సప్తవారాన్పృథక్పృథక్॥ ౨౧౭

తా. శుద్ధిచేసినపాదరసము ౧పాలు-గంధకము౨పాళ్లు ఖల్వమందుంచి కజ్జలిగానూరి ఈరెంటికిసమానముగా కాంతలోహమునుంచవలెను, అదిలేకపోతే తీక్ష్ణలోహభస్మమునైనా యుంచవలెను. ఇదంతయుకలియనూరి కలబందరసముతో రెండుయామములు మర్దించవలయును. తర్వాత దానిని ముద్దగాజేసి రాగిసంపుటంబునందుంచి ఆముదపాకులచేతనుకప్పి ధాన్యరాశియందు 3 దినములుంచి ౪ వదినమందుదీసిన ఆముద్ద నీరైనట్లుండును దానిని మరలనూరి వేరువేరుగానేడేసిసార్లు కలబంద - గుంటకలగర- ఆముదపాకులు- కామంచి - గలిజేరు - నీలిఆకు- బోడసరము-వావిలి - సహదేవి - శతావరి - చింతఆకు-పల్లేరు-దురదగొండివేళ్లు-మఱ్ఱియూడచిగుళ్లు - వీనివీనిరసములచేత భావనచేయవలయును.

త్ర్యూషణత్రిఫలాసోమ రాజీనాంచకషాయకైః । శుష్కేస్మిన్తోలితంచూర్ణం సమమేకాదశావిధం॥ ౨౧౮ ॥ వరావ్యోషాగ్నిబిల్వైలాజాతీఫలలవంగకం। సంయోజ్యమధునాలోడ్య వినుద్య్యేదంభజేత్సదా॥ ౨౧౯॥ రాత్రౌపిబేద్గవాంక్షీరం కృష్ణానాంచవిశేషతః । సంవత్సరాజ్జరామృత్యు రోగజాలంవినాశయేత్ ॥ ౨౨౦

తా. పిమ్మట శొంఠి-పిప్పళ్లు-మిరియాలు - కరకతాణిఉశిరికలు-కషాయములు బెట్టి వానియందున్ను భావనచేసి అది యెండినతర్వాత మరలచూర్ణముచేసి దానిలోనొక్కొక్కటి ౧౧ గురిగింజలయెత్తుచొప్పున త్రికటుకములు - త్రిఫలములు - చిత్రమూలము-మారేడుగుజ్జు-ఏలకులు - జాజికాయ-లవంగములు- వీనిని ప్రత్యేకచూర్ణము జేసి దానిలో గలిపి తేనెపోసికలిపి మర్దనచేసి మాత్ర గుళికలుగాజేసి ఎల్లప్పుడు పుచ్చుకోవలయును. రాత్రియందు కపిలగోవుపాలు పుచ్చుకొనవలయును. సామాన్యపుగోవయిననుసరే వే॥ఒకసంవత్సరమువరకు సేవించెనేని జరామృత్యురోగములను సంహరించును.

వీర్యవృద్ధికరం శ్రేష్ఠం రామాశతసుఖప్రదం । తావన్నచ్యవతేవీర్యం యావదమ్లంనసేవతే॥ ౨౨౧॥ దీపనంకాంతిదంపుష్టి తుష్టికృత్సేవినాంసదా । సుగుప్తఃకథితస్సూతః సిద్ధయోగేశ్వరోవిధిః॥ ౨౨౨

తా. మరిన్ని దీనిగుణములు వీర్యవృద్ధినిజేసి ౧౦౦ గురుస్త్రీలతోరమించినను సుఖమునిచ్చును. వీర్యముస్రవించుటకు పుల్లనివస్తువును నోటవేసికొనవలయును. ఆకలిగలిగించి శరీరమును కాంతిని పుష్టిని తృప్తిని కలుగజేయును. దీనియందుజెప్పినసూతము రసశుద్ధప్రకరణమునజెప్పిశీతిని సిద్ధపర్చి దాచినదిగానుండవలెను.

ఇతి సిద్ధయోగేశ్వరరసః.

## చతుర్ముఖరసము.

రసగంధకలోహాభ్రం సమంసూతాంఘ్రిహేమచ । సర్వంఖల్లతలేక్షిప్త్వా కన్యాస్వరసమర్దితం॥ ౨౨౩॥ ఏరండపత్రైరావేష్ట్య ధాన్యరాశౌ దినత్రయం । సంస్థాప్యచతదోద్ధృత్య సర్వరోగేషుయోజయేత్॥ ౨౨౪

తా. రసము-గంధకము-లోహము-అభ్రకము సమభాగములుగూర్చి పాదరసములో నాల్గవవంతు సువర్ణభస్మముంచి అంతయును ఖల్వములోనుంచి గూడపాలవేళ్ల నిజరసముతోగాని (కలబందరసముతోగాని) మర్దించి ముద్దచేసి ఆముదపుఆకులలోపొదిగి ధాన్యరాశియందు మూడుదినములుంచి నాలుగోదినమందుతీసి సర్వరోగములయందును బ్రయోగింపవలయును. మఱియు దీనిని

ఏతద్రసాయనవరం త్రిఫలామధుసంయుతం। క్షయమేకాదశవిధం కాసంపంచవిధంతథా॥ ౨౨౫॥ కుష్ఠమష్టాదశవిధం పాండురోగాన్ప్రమేహకాన్।శూలంశ్వాసంచహిక్కాంచ మందాగ్నించామ్లపిత్తకం॥ ౨౨౬



వ్రణాన్సర్వాన్సర్వనామహితం విసర్పింవిద్రధింతథా । అపస్మారాన్మహోన్మాదాన్సర్వార్శాంసిత్వగామయాన్॥ ౨౨౭॥ క్రమేణశీతలంహంతి వృక్షమింద్రాశనిర్యథా । పౌష్టికంతుల్యమాయుష్యం పుత్రప్రసవకారణం। చతుర్ముఖేనదేవేన కృష్ణాత్రేయస్యసూచితం॥ ౨౨౮

తా. ఈరసాయన శ్రేష్ఠములో త్రిఫలచూర్ణము తేనెతోనున్ను కలిపి భుజించినట్టయితే ౧౦ విధములక్షయరోగములనున్ను ౫ విధములకాసలనున్ను ౧౮ విధములకుష్ఠులనున్ను పాండురోగములనున్ను ౨౦ ప్రమేహములనున్ను శూలలనున్ను శ్వాసములనున్ను ఎక్కిళ్లనున్ను అజీర్ణములనున్ను ఆమ్లపిత్తమునున్ను (అనగా నజీర్ణమువలనగలిగెడు పుల్లత్రేపులనున్ను) సర్వవిధములయిన రణములనున్ను సమస్తవాతములున్ను విసర్పిన్ని విద్రధిఅనగా కడుపులోనిబల్లలున్ను అపస్మారములనున్ను ఉన్మాదమునున్ను నానావిధమూలశంక వ్యాధులున్ను శరీరమునచర్మవ్యాధులున్ను శీతలమునున్ను వజ్రాయుధము వృక్షమును ఛేదించినట్లు అంతసులభముగా నశింపజేయును. దీనివలనగలిగిన పుష్టితోసహా యాయుష్యమును వృద్ధినొందును. పుత్రసంతానమును గలిగించును. ఈయోగము చతుర్ముఖబ్రహ్మదేవుడు దత్తాత్రేయునకు స్వయముగా నుపదేశించెను.

## అథ గంధలోహః

గంధం లోహం భస్మమథాజ్య యుక్తంసేవ్యం వర్షంవారిణా త్రైఫలేన । శుక్లేకేశే కాలిమా దివ్యదృష్టిః పుష్టిర్వీర్యే జాయతేదీర్ఘమాయుః ॥ ౨౨౯

తా. గంధకము-లోహభస్మము సమభాగాలుగూర్చి తేనెతోనున్ను నేతితోనున్ను కలిపి ఒకసంవత్సరము సేవింపవలయును. త్రిఫలముల రసముతో పుచ్చికొన్నను మంచిది దీనివలన తెల్లపడిన తలవెంట్రుకలు నల్లబడును.దృష్టినిర్మలమై దివ్యదృష్టిగలుగును వీర్యపుష్టిగలుగును దీర్ఘాయుష్యముగలుగును.

ఇతి గంధలోహః.

ఇతిరసేంద్రచింతామణౌ రసాయనాధికారః.

## జ్వరేషు-త్రిపురభైరవరసః తత్రనవజ్వరే.

ఇక జ్వరములవిషయమై చెప్పుచు నవజ్వరమునుగురించి చెప్పుచున్నాడు.

విషటంకవలిశ్చైచ్ఛ దంతిబీజంక్రమాద్బహు। దంత్యంబు మర్దితంయామం రస స్త్రిపురభైరవః॥ బల్లద్వంవ్యోషేణ చార్ద్రస్య రసేనసితయాథవా। దత్తోనవజ్వరం హంతి మాంద్య మానిలశోధహా॥ ౨౩౧॥ హన్తిశూలం సవిష్టమ్భ మర్శాంసి క్రిమిజాన్‌గదాన్। పథ్యం తంత్రేణభుంజీతరసేస్మిన్రోగహారిణి॥ ౨౩౨॥

తా. నాభి-వెలిగారము-గంధకము - తామ్రభస్మము-దంతిచెట్టుగింజలు ఇవన్ని చూర్ణించి దంతివేళ్లరసముతో మర్దించవలెను. ఒక యామము మర్దించినది త్రిపురభైరవ రసమనంబడును. దీనిని త్రికటురసముతో నైనను, అల్లపురసముతో నైనను బుచ్చుకొనవలయును. చీనాపంచాదారతోనైనను పుచ్చుకొనవచ్చును. బలమునిచ్చినవజ్వరమును హరించును. అజీర్ణమాంద్యమును హరించును వాతములను నంజులను హరించును. శూలులను కడుపుబ్బరములను మూలవ్యాధులను పురుగులవల్ల గలిగె రోగములనున్ను హరించును. దీనికి పథ్యము ఏదైనను నారోగ్యమైన యొక వస్తువుతోనే భుజించవలయును. ఇది రోగహరమైనది అనగా చప్పిడి పథ్యము చేయవలయునని భావము.

ఇతి త్రిపురభైరవరసః.

### స్వచ్ఛందభైరవరసము.

తామ్రభస్మవిషంహేమ్న శ్శతధాభావితంరసైః। గుంజార్ధాంశంజయేత్సన్నిపాతం వాభినవంజ్వరం॥ ౨౩౩॥ ఆర్ద్రామ్బుశర్కరాసింధుయుతస్స్వచ్ఛందభైరవః। ఇక్షుద్రాక్షాసితౌర్వారు దధిపథ్యంరుచౌదదేత్॥

తా. తామ్రభస్మము, నాభి సువర్ణభస్మము అనేకరసముల చేతను ౧౦౦ సార్లు భావనచేసి (అనగా గుంటకలగరరసము అల్లపురసము వీనిలో) అల్లపురసముతో సైంధవలవణమున్ను పంచదారయున్ను కలిపిచేయునది. స్వచ్ఛందభైరవమనబడును. ఇందువలన సన్నిపాతములు నూతనజ్వరములును హరించును. దీనికిపథ్యము - చెరుకు - ద్రాక్ష-పంచదార - నక్కదోసకాయ - పెరుగు వీనిలోనేదియిష్టమో వానివ్వవలయును.

### నవజ్వరరిపురసము.

తామ్రంపత్ర చయంప్రతాప్యబహుశో నిర్వాప్య పంచామృతే గోమూత్రేగ్ని జలేబలిద్విగుణితం మ్లేచ్ఛేనపిష్టేనవా లిప్త్వా సప్తమృదం



శుష్కైరథపునఃసాముద్ర యామంపచేత్। యంత్రేలావణకే నవజ్వరరిపుః స్యాద్భుంజయాసమ్మితః॥ అత్ర అనుపానమార్ద్రికం సరసం. ౨౩౪॥

తా. శుద్ధిచేసినరాగిరేకులను అగ్నియందు అనేకపర్యాయములుతపింపచేసి పంచామృతమందున్ను గోమూత్రమందున్ను చిత్రమూల రసమందున్ను చల్లార్చి దానికి రెట్టింపుగంధకమును పిండిచేసి నూరిపట్టించి యేడుపుటములు పెట్టితీసి తిరిగిలావణయంత్రమందు వుప్పుతో ఒకజాము పచనముచేయవలెను. దానిని గురువిందగింజయెత్తు మాత్రలుచేసి అల్లపురసముతోయిచ్చిన సుఖముగ నూతనజ్వరములు హరించును.

### జ్వరధూమకేతురసము.

భవేత్సమం సూతసముద్రఫేనం హింగుళగంధం పరిమర్దయామం। నవజ్వరేబంధయుగస్త్రిస్థస్త్రమార్ద్రాంభసాయాజ్వరధూమకేతుః॥ ౨౩౬॥

తా. పాదరసము- సముద్రపునురుగు- ఇంగిలీకము- గంధకము వీటినిసమభాగములుగావేసి ఒకఝామమర్దించి అల్లపురసముతో మూడుదినములునానపెట్టి దానినినవజ్వరముగలవానికి ఇవ్వవలెను.

### రత్నగిరిరసము.

సూతాభ్రస్వర్ణతామ్రాణి గంధంచార్ధాంశలోహకం। లోహార్ధం మృతవైక్రాంతం మర్దయేత్ భృంగజైఃరసైః॥ ౨౩౭॥ పర్పటీరసవత్పాచ్యం చూర్ణితంభావయేత్పృథక్। సిగ్రువాసకనిర్గుండీ గుడూత్యుగ్రాగ్నిభృంగజైః॥ ౨౩౮॥ క్షుద్రాముండీజయంత్యాద్య మానిర్జ్వమ్యాధతిక్తకైఃకన్యాయాశ్చద్రవైర్భావ్యం త్రిభిర్వారంపృథక్‌పృథక్॥ ౨౩౯॥ తతోలఘుపుటేపాచ్యం స్వాంగశీతం సముద్ధరేత్। మాషోదత్తః కణాధాన్యా యుక్తాశ్చాభినవజ్వరే॥ ౨౪౦॥ కుర్యాత్ జ్వర వినిర్ముక్తం రోగిణంఘుటికాద్వయాత్। అయంరత్నగిరిర్నామ రసోయంయోగవాహకః॥ ౨౪౧॥

తా. పాదరసము-సువర్ణభస్మము-తామ్రభస్మము-గంధకము-సమభాగములుగంధకములో సగభాగము లోహము. లోహములో సగము వైక్రాంతభస్మము ఇవియన్నియుచేర్చి గుంటగలగరాకురసముచేత మర్దించవలెను. తరువాత మునగచెక్క - అడ్డసరపువేరు-వావి

లివేరు-తిప్పతీగె-వేపచెక్క-చిత్రమూలము-గుంటకటగరవేళ్లు-పర్పాటకమువీటిని ప్రత్యేక ప్రత్యేకము చూర్ణముచేసి ఈరసమును వాకుడువేళ్లు-బోడసరము-తక్కిలిచెట్టు - అవిసిచెట్టు- మండూకబ్రహ్మి - కటకరోహిణి-కలబంద-వీటియొక్క రసములచేతను ఒక్కొకదానితో మూడుపర్యాయములు భావనచేయవలెను. దానినిరసపాకముగవండిముద్దచేసి లఘుపుటమందు పుటముబెట్టి స్వాంగశీతలముగాతీయవలెను. దీనినిమాషముయెత్తుమందుతీసి పిప్పళ్లు ధనియాలుకలిసినరసముతో నవజ్వరముకలవానికి యిచ్చినట్టయితే రెండుగడియలకు జ్వరనివర్తి చేయును. ఇదిరత్నగిరిరసమనెడుయోగము.

దీనికిపత్యము.

ముద్గాన్నంముద్గయూషంవా ససీరంతక్రభక్తకం।రసేచోక్తంపత్స్యమస్మిన్ శాకం సర్వజ్వరోదితం॥ ౨౨౨॥ మూర్ఛితాభావెరసెశుద్ధ సూతప్రగాహ్యః॥

తా. పెసరపులగముగాని పెసరకట్టుగాని నీళ్లమజ్జిగగాని అన్నముయందుకలుపుకొనితినవలెను. రసమునకు చెప్పిన పత్స్యమేదీనికిని చేయువలెను. అన్నిజ్వరములకు చెప్పినశాకముతినవచ్చును. మూర్ఛితమైనరసము దొరకనిపక్షమునకు శుద్ధిచేసిన పాదరసము వేయవచ్చును.

శుద్ధసూతప్రకారోయథా.

సూతఃక్షారామ్లమూత్రైర్వసనపరివృతః స్వేదితోత్రయామం కన్యావహ్న్యర్కదుగ్ధైస్త్రిఫలజలయుతైర్మర్దితస్సప్తవారాన్।పాదాంశార్క్యాణయుక్తః సమగగనయుతస్తుత్థతాప్యేనయుక్తఃఊర్ధ్వంపాత్యస్త్రివారంభవతికిలతతః సర్వదోషైర్విముక్తః॥ ఇత్యాది॥ ౨౨౩॥

తా. పాదరసముసర్జక్షారయవక్షారములు ఆమ్లవర్గము, గోమూత్రమువీనితోమిశ్రముచేసి బట్టమూతవేసి మూడుయామములు పర్యంతము ఉక్కలో నుంచినపిమ్మటను గూడపాల-చిత్రమూలము - జిల్లేడుపాలు - త్రిఫలకషాయము-వీనితోప్రత్యేకము ౭ పర్యాయములచొప్పునమర్దించి దానిలోనాల్గవవంతు తామ్రభస్మము దానితోసమానమైన యభ్రకము మైలతుత్థము తీక్ష్ణలోహము వీనితోగల్పి ౩ పర్యాయములు ఆకాశయంత్రమున పాతనము చేయవలయును. ఇటులజేయగా పాదరసముపరిశుద్ధమైసర్వదోషవిముక్తమైనదగును.



శీతారిరసము.

సూతకంటంకణంశుద్ధం గంధంచూర్ణం సమంసమం । సూతాద్ద్విగుణితందేయం జైపాలంతుషవర్జితం॥ ౨౨౪॥ సైంధవం మరిచంచించాత్వగ్భస్మశర్కరాపిచ । ప్రత్యేకంసూతతుల్యంస్యా జ్జంబీరైర్మర్దయేద్దినం॥ ౨౨౫॥ ద్విగుంజంతప్తతోయేన వాతశ్లేష్మ జ్వరాపహం । రసశ్శీతారినామాయం శీతజ్వరహరఃపరః॥ ౨౨౬

తా. శుద్ధిచేసినపాదరసము - వెలిగారము - గంధకము సమభాగాలుపెట్టి సూతముకంటె రెట్టింపుశుద్ధిచేసిన నేపాళాలపల్కులుపెట్టి (పైపొట్టుండకూడదు) సూతముతో సమానముగానుండునట్లు ప్రత్యేకముగా సైంధవలవణము - మిర్యాలు - చింతబెరళ్లుకాల్చినచూర్ణము-పంచదార- ఇవన్నియుంచి నిమ్మపండ్లరసముతో నొకదినము మర్దించి రెండుగురిగింజలతూనికగల దానిమాత్రము మాత్రలుచేయవలయును. దీనినిరెండుగురిగింజలంత తూకముగలమాత్రను వేడినీళ్లతోపుచ్చుకొన్నట్టయితే వాతశ్లేష్మజ్వరములు నశించును. ఇదిశీతజ్వరములను ముఖ్యముగా హరించును.

హింగుళేశ్వరరసము.

తుల్యాంశంమర్దయేత్ఖల్లె పిప్పలీహింగుళంవిషం ।
ద్విగుంజాంమధునాదేయం వాతజ్వరనివృత్తయే॥ ౨౨౭

తా. శుద్ధిచేసినపిప్పళ్లు- ఇంగిలీకము- వసనాభి- ఈమూడున్ను సమభాగాలు తూచిఖల్వమందుంచి ఒకయామము మర్దించితీసి ౨ గురిగింజలతూనికగల దానిని తేనెతో రోగికివ్వగా వాతగతజ్వరములు నివర్తించును. మర్దనచేయుటకెద్దియు చెప్పనప్పుడు మంచినీళ్లతోననిన్ని మర్దనకుకాలము చెప్పనప్పుడు ఒకయామమనిన్ని గ్రహింపవలయును.

శీతభంజీరసము.

రసహింగుళగంధంచ జేపాలంమర్దితంత్రిభిః । దంతిక్వాథేన సమ్మర్ద్యైర సేజ్వరహారః పరః॥ ౨౨౮॥ నవజ్వరంమహాఘోరం నాశయేద్వ్యాహిమాత్రతః। ఆర్ద్రికస్వరసేనాథ ధాపయేద్రక్తికాద్వయం॥ ౨౨౯॥ శర్కరాదధిభక్తంచ పత్థ్యందేయంప్రయత్నతః। శీతతోయంపిబేచ్చాను ఇక్షుముద్గరసోహితైః॥ ౨౩౦॥ శీతభంజీరసోనామ్నా సర్వజ్వరకులాంతకః॥

తా. పాదరసము-ఇంగిలీకము-గంధకము-శుద్ధిజేసిన నేపాళములు. వీనిని దంతివేళ్ల రసములో 3 యామములు మర్దించినట్టయితే ఇది జ్వరహరమైన యౌషధమగును ఇది మహాఘోరమైనను నవజ్వరము నొక్కదినముననే నివారింపజేయును. దీనిని అల్లపురసములో ౨ గురిగింజలయెత్తు గలదానిని శీత జ్వరమున కివ్వవలయును. వారికి పెరుగు అన్నము పత్యము పెట్టించవలయును. శర్కరయున్ను ఉంచవలెను.

## నవజ్వరేభసింహరసము.

శుద్ధసూతంతథాగంధం లోహం తామ్రంచశీశకం। మరీచం పిప్పలీవిశ్వం సమభాగానిచూర్ణయేత్ ॥౨౫౧॥ అర్ధభాగం విషందత్వా మర్దయేద్వాసరద్వయం। శృంగబేరాంబుపానేన దద్యాద్గుం జాద్వయంభిషక్ ॥ ౨౫౨॥ నవజ్వరేమహాఘోరే వాతసంగ్రహణీగదె। నవజ్వరేభసింహోయం సర్వరోగప్రయుహ్యాతే॥ ౨౫౩॥

తా. శుద్ధిచేసిన పాదరసము- గంధకము-లోహము - తామ్రభస్మము-సీసభస్మము మిరియాలు- పిప్పళ్లు- శొంఠి- ఇవి సమభాగాలు చూర్ణముచేయవలెను. సగభాగము నాభి నుంచి రెండుదినములు మర్దన చేయవలయును. అటుల సిద్ధపరిచిన యౌషధమును రెండు గురిగింజలయెత్తు గలదానిని వైద్యు డివ్వవలెను. అల్లమురసముతో నివ్వవలెను. ఇందువలన మహాఘోరమైన నవజ్వరములు హరించును. వాతగ్రహణి హరించును. ఇది నవజ్వరేభ సింహరసము.

## చంద్రశేఖరరసము.

శుద్ధసూతం సమంగధం మరిచంటంకణంతథా। చతుస్తుల్యాసితాయోజ్యా మత్స్యపిత్తేన భావయేత్ ॥౨౫౪॥ త్రిదినం మర్దయేత్తేన రసోయం చంద్రశేఖరః। ద్విగుంజామార్ద్రకద్రావై ర్దేయంశీతోదకంపునః॥౨౫౫॥ తక్రభక్తంచ వృంతాకం పథ్య తత్ర నిధాపయేత్। త్రిదినాశ్లేష్మపిత్తోత్థ మత్యుగ్రంనాశయెజ్జ్వరం॥ ౨౫౬

తా. శుద్ధిచేసిన పాదరసము- గంధకము- మిర్యాలు- వెలిగారము-ఇవి సమభాగాలుగూర్చి ఈనాలుగువస్తువులంత నేలతాడి గడ్డలువేసి చూర్ణముచేసి చేపచేదునందు



భావనచేయవలయును. ఇటుల చేసినదానికి చంద్రశేఖర రసమని పేరుపెట్టబడెను. అల్లపురసముతో దీనిని ౨ గురిగింజల ఎత్తుతూచి రోగికివ్వవలెను. అటుపిమ్మట చన్నీళ్లు దాహమిప్పించవలెను. దీనికి పత్థ్యము-ఆవుచల్లయున్ను ఉస్తివరుగయున్ను, మూడుదినములిచ్చినంతమాత్రమున శ్లేష్మపైత్యములవలన గలిగిన నత్యుగ్రజ్వరములు మానును.

## విషమజ్వరే-మహాజ్వరాంకుశము.

సూతం గంధంవిషం తుల్యం ధూర్తం బీజంత్రిభిస్సమం। తచ్చూర్ణద్విగుణం వ్యోషం చూర్ణంగుంజాద్వయంహితం ॥౨౫౭॥ జంబీరకస్యమజ్జాభి రార్ద్రికస్యరసైర్యుతం। మహాజ్వరాంకుశోనామ్నాజ్వరాణాం మూలకృంతనః ॥ ౨౫౮॥ ఏకాహికంద్వ్యాహికంచ తృతీయక చతుర్థకౌ గసోదత్తోనుపానేన జ్వరాన్ సర్వాన్ వ్యపోహతి॥ ౨౫౯

తా. పాదరసము-గంధకము-నాభి-ఈమూడున్ను శుద్ధిచేసినది సమభాగాలుంచి ఈమూడిటంతభాగము ఉమ్మెత్తగింజలుంచి చూర్ణముచేసి చూర్ణమునకు ౨ అంతలు శొంఠి పిప్పలి మిర్యాలుంచి తిర్గిచూర్ణమంతా కల్పి చూర్ణముచేసి యుంచవలెను ఈ చూర్ణమును రెండు గురిగింజలఎత్తు తూచిదానిని నిమ్మపండు గుజ్జుతోనున్ను అల్లపురసముతోనున్ను కలిపి రోగి కివ్వవలయును అదే మహాజ్వరాంకుశమనేది-జ్వరములను మూలచ్ఛేదముచేయును. దీనివలన ఏకాహిక, ద్వ్యాహిక, త్రయాహ్నిక, చాతుర్థికజ్వరములు నివారింపబడును.

## మేఘనాదరసము.

ఆరం కాంస్యం మృతం తామ్రం త్రిభిస్తుల్యంతుగంధకం। రసేన మేఘనాదస్య పిష్ట్వారుధ్వాపుటేపచేత్ ॥౨౬౦॥ సంచూర్ణ్యపర్ణఖండేన ధాతవ్యోవిషమాపహా। అత్రమాత్రాద్విగుంజాస్యా త్పథ్యందుగ్ధోదనంహితం ॥ పంచామృతపలంచైక మనుపానం ప్రయోజయేత్॥

తా. ఇత్తడిభస్మము-కంచుభస్మము - తామ్రభస్మము, ఇవి సమభాగాలు గూర్చి యీమూడిటి పరిమాణముగా గంధకమునుజేర్చి చిత్రివేళ్లరసముతో మర్దించి ఆముద్దనొక మట్టిపాత్రయందుంచి మూతవేసి చీరమన్నిచ్చి బిగించి పుటమువేయవలెను. తర్వాత

దానిని తీసి చూర్ణముచేసి ఆచూర్ణమును. తమలపాకుతో యిస్తె విషమ జ్వరములు మానును. ఇవ్వవలసిన చూర్ణము రెండు గురిగింజలఎత్తు-దీని కనుపానము పంచామృతము లాకిపలము-భోజనముపాలు, అన్నము.

## విద్యావల్లభరసము.

రసమ్లేచ్ఛ శిలాతాలచంద్ర ద్వ్యగ్న్యర్క-భాగికాః। పిష్ట్వాతాన్ సుయవీశోష్యై స్తామ్రపాత్రోదరేక్షిపేత్ ॥ ౨౬౨॥ న్యస్తంశరావేసంరుధ్య వాలుకామధ్యగంపచేత్ । స్ఫుటంతిప్రీహయో యావత్తచ్ఛిరస్థాశ్శనైశ్శనైః ॥ ౨౬౩॥ సంచూర్ణ్యశర్కరాయుక్తం ద్వివల్లం సంప్రయోజయేత్ । నాశయేద్విషమాఖ్యంచ తైలామ్లాదివివర్జయేత్ ॥ ౨౬౪॥

తా. పాదరసము ౧ పాలు-తామ్రభస్మము ౨ పాళ్లు - తాళకము ౧౨ పాళ్లు మణిశిల 3 పాళ్లు మొత్తమున రసము తామ్రము మణిశిలలయొక్క మొత్తముకంటె రెట్టింపుతాళకమును పెట్టవలయును. ఇవన్నియు చూర్ణించి బియ్యపుకడుగుతో మర్దించి ఆముద్దను రాగిపాత్రయందుంచి దానికి మూకుడు మూతవేసి అరికట్టి వాలుకాయంత్రమధ్యమందు పచనము చేయవలయును. ఈపచనముయొక్క పరిపాక మెంతవరకనగా సదరు మూకుడు మీాదవడ్లగింజలు వేస్తె అవి బద్దలై పేలగింజ కాదగియుండవలెను. అంతకాక తగిలినప్పుడుతీసి మరల చూర్ణముచేసి దానిని రెండువల్లముల ప్రమాణము ప్రయోగించవలెను. ఇది విషమజ్వరములనన్నిటిని యుపసంహరించును. నూనె, పులుసు - వర్జముగా పత్యమునడపవలెను.

## విషమజ్వరాంకుశలోహము.

రసేయుక్తం దుగ్ధభక్తం సనీరంతక్రభక్తకం । అజాదుగ్ధం కేవలం వాఘృతంవాసాధితం హితం ॥ ౨౬౫॥ రక్తచందన హ్రీబేర పాఠాశీరకణాశివా । నాగరోత్పలధాత్రీభిస్త్రిమదేనసమన్వితం॥ ౨౬౬ లోహంనిహంతి వివిధాన్ సమస్తాన్విషమజ్వరాన్॥ త్రిమదం, ముస్తకచిత్రక విడంగాని । మిళిత సమస్త చూర్ణసమంలోహం । విధిరస్యామృత సారలోహవత్ ॥ ౨౬౭

తా. రక్తచందనము, కురువేరు, చిరుబొద్ది (అగరుశొంఠి) వట్టివేరు, పిప్పళ్లు, కరక్కాయపప్పు, శొంఠి, కలవదుంప, ఉశిరికపప్పు, తుంగముస్తలు, చిత్రమూలము, వాయువిళంగాలు, ఇవన్ని చూర్ణముచేసి, ఈచూర్ణ మునకుసమానము లోహభస్మము కలుపవలయును. లోహశుద్ధి అమృతసారలోహమునందు జెప్పినతీరుగా నుండవలయును. ఇది సమస్త విషమజ్వరములను హరించును. దీనికి పత్థ్యము—పొంగునీళ్లు అన్నము-లేదా పాలు అన్నము అది గాకుంటే ఆవుచల్లఅన్నము-ఇది గాకుంటె అచ్చమేకపాలు నెయ్యి అప్పుడు వెన్న కరిగించిననెయ్యి.

## శీతభంజీరసము.

వాసకంతాళకంతుత్థం పారదంటంకగంధకం। సర్వమేతత్సమం శుద్ధం కారవేల్లీరసైర్దినం ॥ ౨౬౮॥ మర్దయేత్తేన కల్కేన తామ్రపాత్రోదరంలిపేత్ । అంగుళ్యర్ధప్రమాణేన తంపచేత్సికతాద్వయే॥ ౨౬౯॥ యంత్రేయావత్స్ఫుటంత్యేవ వ్రీహయస్తస్యపృష్ఠతః। తతస్తుశీతలంగ్రాహ్యం తామ్రపాత్రోదరాద్భిషక్ ॥ ౨౭౦॥ శీతభంజీరసోనామ చూర్ణయేన్మరిచైస్సమం । మాషైకం పర్ణఖండేన భక్షయేన్నాశయేజ్జ్వరం॥ త్రిదినైర్విషమంతీవ్రం ఏకద్విత్రి చతుర్థికం॥ ౨౭౧

తా. అడ్డసరపువేళ్లు-తాళకము-మైలతుత్తము-పాదరసము-వెలిగారము-గంధకము-ఈ అన్నిటితో సమము తామ్రభస్మము చేర్చి కాకరఆకు రసముతో నొక దినము మర్దించవలయును-ఈమర్దించినది బురదపాకముగా నుండగా శుద్ధిపొందిన యొక రాగిపాత్రయందు లోపలిభాగమున అంగుళము మందముగా పూసి దానిని సికతా యంత్రములో బెట్టి పైన ఇసుకగప్పి పచనముచేయవలెను. పై యిసుకమీాద వడ్లగింజవేస్తె పేలగింజయగునంత వేడిరానిచ్చి అంతట పచనము చాలించి అప్పుటనె చల్లారిన తరువాత దీసి దాని యంతమిర్యాలు పోసి చూర్ణముచేయవలెను. ఆచూర్ణమును మాషప్రమాణమును దీసి తమలపాకుతో నమలించవలెను. జ్వరము హరించును. ఎంతవిషమములైనను ఏకాహికద్వ్యాహికత్రయాహ్నికచాతుర్థికజ్వరములు హరించును—ఇచ్ఛాపత్థ్యము.

## సిద్ధప్రాణేశ్వరరసము.

గంధేశాభ్రంపృథగ్వేద భాగమన్యచ్చభాగకం। ఖర్జిటంకయవక్షా రం పంచైవలవణానిచ ॥౨౬౨॥ వారావ్యోషేంద్రబీజాని ద్విజీరాగ్నియమానికాః। సహింగుబీజసారంచ శతపుష్పాశుచూర్ణితా॥ ౨౬౩॥ సిద్ధః ప్రాణేశ్వరః సూతః ప్రాణినాంప్రాణదాయకః। మాషైకంభక్షయేదచ్ఛ నాగవల్లీదళైర్యుతం ॥౨౬౪॥ ఉష్ణోదకానుపానంచ దద్యాత్తత్రపలద్వయం। జ్వరాతిసారేతిసారె కేవలేవజ్వరేపిచ॥౨౬౫॥ ఘోర స్త్రిదోషజెరోగె గ్రహణ్యామస్రుగామయె। వాతరోగేచశూలేచ శూలేచపరిణామజె ॥ ౨౬౬

తా. గంధకము-పాదరసము- అభ్రకము - ఈమూడు ప్రత్యేకము నాలుగుభాగములు తక్కినవి ఒకభాగము-అనగా- నేలతాడి- వెలిగారము - యవక్షారము- పంచలవణములు - కరకతాటి వుసిరికలు - శొంటి-పిప్పలి-మిరియాలు - కొడిశపాల - నల్లజీలకర్ర- తెల్లజిలకర్ర-చిత్రమూలము - వాము- ఇంగువ - మోదుగమాడ - చామంతి పువ్వులు-ఇవియన్నియు చూర్ణముచేయవలెను. ఇదే సిద్ధ ప్రాణేశ్వరరసము. దీనిని మాషప్రమాణముగా తీసుకొని తామలపాకుతో నమలిమింగి రెండుపలములు వేడినీరు తాగవలెను. దీనివలన కుదిరే రోగములు; జ్వరాతిసారము, కేవలాతిసారము, కేవలజ్వరము, ఘోరమైన సన్నిపాత జ్వరము, గ్రహణి, రక్తస్రావపైత్యము, వాతరోగము, శూలనొప్పులు, పరిణామశూల-ఈ గుణములు నివారించును.

## లోకనాధరసము.

### అధ సన్నిపాతె.

పంచభిర్లవణైస్సూతం త్రిభిః క్షారైస్తథైవచ। మర్దయేద్దోషనాశాయ గుణాధిక్యవిధిచ్ఛయా। ఏవం సంశోధ్యసూతేంద్రం రాజికాహింగుశొంఠిభిః॥౨౬౭॥ చూర్ణితైః పిండికాం కృత్వాతన్మధ్యేసూతకంక్షిపేత్ । తతస్తాం స్వేదయేత్పిండీం వస్త్రే బధ్వాతుకాంజికైః॥ ౨౬౮॥ డోలాయంత్రగతాం యత్నా ద్దివ్యేద్యామచతుష్టయం। ఏవశుద్ధం రసంకృత్వాక్రమేణానేన మర్దయేత్॥ ౨౬౯



తా. లోకనాథ రసమునకు రసశుద్ధి చేయువిధము—పంచలవణముల చేతనున్నూ మూడుక్షారముల చేతనున్నూ, పాదరసమునందుగల దోషములుపోవుట కొరకున్నూ గుణాధిక్యము కొరకున్నూ మర్దనచేయవలెను యిటుల మర్దనచేసిన పాదరసమును ఆవాలు ఇంగువ సొంఠి ఈ చూర్ణము మూడిటిని గా నూరి ముద్దగాచేసి దాని మధ్యయందు పాదరసముసుంచి పొదిగి దానిని వస్త్రముచే మూటను గట్టి డోలాయంత్రమందు పెట్టి కాంజికసంబంధమైన ఆవిరిని నాలుగుజాములవరకు ప్రయత్నపూర్వకముగా పచనము చేయవలెను. ఈప్రకారము రసమును శుద్ధిపరచి ఈక్రింది వస్తువులతో కలపవలయును. ఏలాగనగా

గిరికర్ణితధాభృంగ రాజనిర్గుండికాతధా। జయంతీశృంగిబేరంచ మండూలే చతిలచ్ఛదా ॥౨౭౦॥ కాకమాచీతధోన్మత్తోరుచూకశ్చతతఃపరం। ఏతాసామోషధీనాంచ రసతుల్యైర్రసైః క్రమాత్ ॥౨౭౧॥ తత స్తత్సూతరాజస్య కార్యామరిచమాత్రికా। వటికాసన్నిపాతస్య నివృత్యర్థం భిషగ్వరైః ॥౨౭౨॥ ఇయంశ్రీలోకనాథేన సన్నిపాతనివృత్తయే కీర్తితాగుడికాపుణ్యా దృష్టప్రత్యయకారిణీ॥ ౨౭౩

తా. దింటెనవేళ్లు- గుంటగలగర వావిలి - తక్కిలివేళ్లు- అల్లము-బొక్కెనఆకు-వామింటవేళ్లు- కామంచి- వుమ్మెత్త- ఆముదపుచెట్టు-ఈ వోషధులయొక్క సమానమైనరసముల చేత క్రమముగా మర్దనచేసి ఆముద్దను మిరియపుగింజలంత మాత్రలుచేసి యుంచవలెను దీనివలన సన్నిపాతములు నివర్తించును. ఈయోగము శ్రీలోకనాథుడైన శివునిచేత సన్నిపాతనివృత్తికొరకు చెప్పినగుళిక అయివున్నది. ఇది ప్రత్యక్ష ప్రమాణము.

ఇమాం ప్రాప్యవటీం యస్మాత్సన్నిపాతాద్విముచ్యతే। మయూరమీనవారాహఛాగమాహిషసంభవైః ॥౨౭౪॥ ప్రత్యేకేనవాధసర్వైర్వాభావితాచేదియంభవేత్ । డోలాయెత్తత్రతోయాని సుశీతానిబహూనిచ ॥౨౭౫॥ శర్కరాదధిసంయుక్తం భక్తమస్మై ప్రదాపయేత్ ఇక్షోరసస్తథాయోజ్యా రసవీర్యవివృద్ధయే శీతద్రవ్యేభవేద్వీర్యం పిత్తవర్ధేమహారసే॥ ౨౭౬

తా. ఇట్టివటిని పొంది సన్నిపాతము వలన నుండి విముక్తిని బొందుచున్నాడు. నెమలి, చేప, పంది, మేక, దున్నపోతు వీని సంబంధమయిన చేదుల చేతను అన్నిటిని గలిపిగాని యొక్కొక్కటితో గాని భావనచేయవలయును. తర్వాత దానిని చన్నీళ్లలో

ప్రేలాడ గట్టవలెను. తర్వాత చెఱుకురసములో భావనచేయవలయును. అందువలన రసమునకు బలము వృద్ధియగును. చల్లని ద్రవ్యమునందు ఉంచినయెడల బలవత్తరమై రసము సువర్ణమును జీర్ణించుకొనును. ఈ యౌషధమును సేవించువారలు. పంచదార తోడుగాగల పెరుగు కల్పుకొనిన యన్నమును పత్యమునందు సేవించివలెను.

## త్రిదోషహరరసము.

బలిశిలాతాల తామ్రతుత్థో దధిమలటంకని కుంభజామృతాఖ్యం
మిలితమహిపిత్తత స్త్రిధాస్యాద్రుధిరగతశ్చిర సిత్రిదోషహారీ॥ ౨౭

తా. గంధకము- మణిశిల-తాళకము-తామ్రభస్మము. మైలతుత్తము-సముద్రపునురుగు- వెలిగారము-దంతిచెక్క-చేదుపొట్ల-ఇవన్ని కల్పి చూర్ణముచేసి సాముచేదు నందు భావనచేయగా రక్తగతమైన త్రిదోషములను హరించును.

## అగ్ని కుమారరసము.

ద్వాకర్షౌగంధకాద్గ్రాహ్యౌ సూతకాద్ద్వౌతథైవచ । యత్నతస్తూభయం మర్ద్యం హంసపాదీరసైర్దినం ॥ ౨౮ ॥ కల్కస్య వటికాం కృత్వా నిక్షిపేత్కాచభాజనే। కర్షైకమమృతంతత్ర క్షిప్త్వా వక్త్రంనిరోధయేత్ ॥ ౨౯ ॥కూపికాయాః పరాభాగౌ వాలుకాభిః ప్రపూరయేత్। అహోరాత్రంభవేత్స్వర్థం భావ త్తత్రపచేద్రసం ॥ ౩౦॥ దీపమాత్రంసరభ్యమాపావకం వర్ధయేచ్ఛనైః। సాం శీతలతాంజ్ఞాత్వాసమాకృష్యరసంతతః ॥ ౩౧॥ తోలార్ధంమారిచందత్వా తోలార్ధమమృతంతథా। భక్షయేద్రక్తికామేకాం సర్వరోగవినాశినీం ॥ ౩౨॥ సన్నిపాతంతథావాతం శూలం మందాగ్నితామపి। నాశయేద్గ్రహణీగుల్మ క్షయపాండుగదానపి॥ ౩౩

తా. గంధకము ౨ కర్షములయెత్తు, పాదరసము రెండు కర్షములయెత్తు, గ్రహించి తీసికొని యత్నముతో రెంటిని హంసపాదిఆకురసముతో మర్దింపవలయును. గంధకము తగలగానె రసము ఎగిరిపోవును గనుక జాగ్రతగా మర్దింపవలయును. ఆమర్దించినముదను మాత్రలుగా జేసి కాచకుప్పెయందుంచవలయును. వకకర్ష మెత్తు గరళమును దాని



యందుంచి మూతిమూసివేయవలెను. తర్వాత ఆకుప్పెయంతయు మునిగిపోవునట్లు ఇసుకపోయవలయును. ౧ అహోరాత్రమున్ను ౧ పగలున్ను అనగా ౧౨ జాములు దానిని పచనము చేయవలయును. ముందుగా దీపాగ్ని యొద్దనుంచి ఆరంభించి క్రమక్రమముగా వృద్ధిచేయవలయును. గాని యొక్కసారిగా పెద్దమంట ముందుగా వేయకూడదు. ౧౨ జాములు పచనమైన తరువాత అగ్నిన్ని ఔషధమున్ను చల్లారిన తర్వాత దానిని తీసి దానితో తు ½ మిర్యాలున్ను తు ½ అమృతమున్ను కలిపి నూరి గురిగింజ ఎత్తు తూచిన మాత్రల నుపయోగింపవలెను. దీనివలన, సన్నిపాతములు-వాతము- శూలలు - అజీర్ణములు- గ్రహణి- గుల్మము-క్షయరోగము - పాండురోగము-ఇవి నశించును.

## చింతామణీరసము.

సూతం గంధక మభ్రకం సువిమలం సూతార్థభాగం విషం తత్ర త్ర్యంశంజయపాలమమ్లముదితం తద్గోళకం వేష్టితం। పత్రైర్మంజుభుజంగవల్లి జనితైర్నిక్షిప్యఖాతేపుటం। దత్త్వాకుక్కుట సంజ్ఞికంసహద్లైస్సంచూర్ణ్య తత్రక్షిపేత్ ॥ ౩౪॥ భాగార్ధంజయపాలబీజ మమృతం తత్తుల్యమేకీకృతం। గుంజానాగరసింధుచిత్రకయుతా సర్వజ్వరాన్నాశయేత్ । శూలంసంగ్రహణీగదం సజఠరం దధ్యన్నసంసేవినాం। తాపేసేచనకారిణాం గదవతాం సూతస్యచింతామణేః ॥ ౩౫ ॥ అయమేవరసోదేయోఽమృత కల్పేగదాతురే। సన్నిపాతేతథావాతే త్రిదోషే విషమజ్వరే॥ ౩౬ ॥ అగ్నిమాంద్యే గ్రహణ్యాంచ శూలేచాతిస్స్రుతౌపునః । శోథదుర్నామ్నిచాధ్మానే వాతెసామెనవజ్వరే ॥

తా. చింతామణిరస ? మేలాగనగా శుద్ధిచేసియున్నటువంటి పాదరసము గంధకము అభ్రకము విమలభస్మము. ఇవి సమభాగములున్ను పాదరసములో సగభాగము నాభిన్ని నాభిలో 3 వ వంతు నేపాళగింజల పలుకులున్ను ఇవన్ని ముద్దగా నూరి ఆముద్దను చింతపండులో పొదిగి దానిచుట్టుతమలపాకులు చుట్టి, ఒకగోతిలోనుంచి దానిపైన కుక్కుటపుటము పెట్టవలెను. పుటముకాగానే తీసి. దానికి చుట్టిన ఆకులతోగూడా నూరి భాగమున్నర నేపాళగింజల పప్పున్ను దానికి సమానము గరళమున్ను రెండున్ను ఏక

ముచేసి దానికి గురిగింజవేళ్లు శొంఠి సైంధవలవణము చిత్రమూలము వీనిని సమభాగాలు గూర్చి చూర్ణించి ఆ చూర్ణమున్ను పైయున్న యౌషధమున్ను ఏకముచేసి తమలపాకుల రసమున మర్దించి మాత్రలుగా జేసి యుపయోగించినట్టయిన సర్వ జ్వరములు హరించును. దీనివలన కుదిరెడి రోగములు శూలలు గ్రహణి ఉదరములు తాపములు కుదురును. ఈ యౌషధ ముపయోగించి వెంటనే పెరుగన్నము తినవలెను. తాపము గలవారికి స్నానముగాని తడిగుడ్డతో తుడుచుట గానిజర్గించవలెను. ప్రాణముమీదికి వచ్చి బ్రతుకు సంశయమైనరోగి కివ్వవలెను. వెంటనే గుణము లిచ్చును. సన్నిపాతమందున్న వాతమందున్న త్రిదోషవిషమ జ్వరములందున్న అజీర్ణవాతమందున్న వాత గ్రహణియందున్న శూలలయందు నతిసారమందున్న నంజులయందున్న మూలవ్యాధియందున్న ఉదరమురోగమందున్న వాతశ్లేష్మముల వలన గలిగిన నవజ్వరమునందున్న ఉపయోగింపవచ్చును.

## సన్నిపాతసూర్యరసము.

రసేన గంధం ద్విగుణం ప్రగృహ్యాతత్పాదభాగం రవితారహేమ।
భస్మీకృతంయోజయ మర్దయేత్తుదినత్రయం వహ్నౌరసేనఘర్మే॥ ౨౯౭॥
విషంచదత్వా త్ర కలాప్రమాణ నుజాదిపిత్తైః పరిభావయేచ్చ।వస్వద్వయం చాస్యదదీతవిద్వ కటుత్రయార్ద్రా స్వరసప్రయుక్తం తైలేనచాభ్యర్జ్యవపుశ్చకుర్యాత్ స్నానంజలే నాపిచశీతలేన। యావద్భవేద్దుస్సహశీతమస్య మూత్రంపురీషంచ శరీరకల్పః॥ ౨౯౮ ॥ పథ్యేయదీచ్ఛాపరిజాయతేస్య మరీచఖండందధిభక్తకంచ। స్వల్పందదీతార్ద్రక మస్యశాకం దినాష్టకం స్నానవిధించ కుర్యాత్॥ ౨౯౯

తా. పాదరసము ౧ పాలు గంధకము ౨ పాళ్లు తామ్రభస్మం అరపాలు రజతభస్మము అరపాలు సువర్ణభస్మము అరపాలు ఇదంతయు ఏకభస్మముగా జేసి 3 దినములవరకు చిత్రమూలరసముతో మర్దించవలెను. ఎండలో మర్దించవలెను. ఈఅన్నిటిలో ౧౬వ వంతు వసనాభియుంచి మేక మెదలయినవాని చేదులతో భావనచేయవలయును. ఇందు కటుత్రయమున్ను అల్లమున్ను రసముతీసి దానిలోవల్ల ద్వయముఎత్తు ఔషధమునుకల్పి రోగిశరీరమునకు తైలముపూసి చల్లనినీళ్లలో స్నానము చేయించవలెను. ఈస్నానమువంటికి చలి వణుకు పుట్టు నంతవరకు చేయించవలెను. అప్పుడు మూత్రపురీషములు శరీరానుకూలముగానుండును. పత్యము పుచ్చుకోవలెనని రోగికిచ్ఛ గలిగినట్టయితే మిరియాలపొడుము



అన్నమున్ను గడ్డ పెరుగు అన్నమున్ను స్వల్పముగా బెట్టించవలయును. ఇంకా అల్లముతో నేదియైనను చేసిపెట్టవచ్చును. మొదట చెప్పినస్నానవిధిని ౭ దినములవరకు జర్గించవలయును.

యేరసాః పిత్తసంయుక్తాః ప్రోక్తాస్సర్వత్రశంభునా ।
జలసేకావగాహాద్యై ర్బలిన స్తేతునాన్యథాః ॥ 300

తా. ఏరసములు పైత్యయుక్తములైన వని శంభుదేవునిచేత చెప్పబడినవో వానికి ఇదివరకుచెప్పిన జలసేకము స్నానము మొదలయిన వానివలన బలముగలుగును గాని మఱియొక విధమున గలుగదు.

## త్రిదోషిణీ సూర్యరసము.

రసేనగంధం త్రిగుణం కృశానూ రసైర్విమర్ద్యాథదినానిఘర్మే।
రసాష్టభాగంత్వ మృతంచదత్వా విమర్దయెద్వహ్ని జలేన కించిత్ ॥
301॥పిత్తైస్తుసద్భావిత ఏషదేయ స్త్రిదోషనీహార వినాశసూర్యః । అత్ర
మాత్రాబంధః। అనుపాన మార్ద్రకస్య స్వరసః ॥

తా. పాదరసము ౧ పాలు గంధకము 3 పాళ్లున్ను పెట్టి చిత్రమూల రసములో 3 దినములు మర్దించవలెను. ఎండలో మర్దనచేయవలెను. రసములో ౬నిమిదవ వంతు గరళము పెట్టి తిరిగి చిత్రమూల రసముతోనె కొంచెము మర్దించి దానిని మేక నెమలి వరాహము ఇత్యాదులచేదులలో భావనచేసి దీనిని మాత్రకట్టుకట్టి అల్లపురసము అనుపానముతో రోగికివ్వవలెను.

## సన్నిపాతతూలానలరసము.

త్ర్యూషణం పంచలవణం త్రిక్షారంజీరకద్వయం। శతాహ్వాగంధ
సూతాభ్రం యామం సర్వం విమర్దయేత్॥ 302 ॥ చిత్రకార్ద్రకతో
యేన పంచగుంజం ప్రయోజయేత్ । సన్నిపాతేజ్వరాదౌతు సామేజీర్ణేపి
వైద్యరాట్॥ 303 ॥ పానీయంపాయ యిత్వాతు నిర్వాతేస్థాపయేత్తతః।
గదిభక్తం ప్రదాతవ్యం క్షుధితేనేపునర్దదేత్ । ఆముంవాతేచ మందే
గ్నౌ ప్రయుంజీతయథా విధి ॥ 304

తా. శొంఠిపిప్పలి మిర్యాలున్న పంచలవణములున్న త్రిక్షారములున్న రెండు జీలకర్రలున్న శతావరియున్న గంధకము పాదరసము అభ్రకమున్న వీనిని సమభాగా

లుంచి చిత్రమూలము అల్లము వీని రసములతో నొక జాము మర్దించవలెను. దీనిని ౨ గురిగింజలెత్తు మాత్రలుచేసి సన్నిపాతముల మీద బ్రయోగింపవలయును. సన్నిపాతములు సన్నిపాతజ్వరములు, శ్లేష్మసంబంధమైన యజీర్ణములందును నివ్వవచ్చును. ఔషధమివ్వగానే నీళ్లు త్రాగించి గాలిచొరరాని చోటను పరుండబెట్టవలెను. ఆకలిఅయినదని యన్నమును గోరిన పక్షమునకు పెరుగుఅన్నము పెట్టవలెను. ఆకలిలేకపోతే మఱియొకమాత్రను వేయవలెను. దీనివాతరోగమందున్ను మందాగ్నియందున్ను యథావిధిగా బ్రయోగింపవలయును.

## భైరవరసము.

శుద్ధసూతం మృతంతామ్రం సమంటంకణగంధకం । జంబీరఫలమధ్యస్థం డోలాయంత్రే పచేద్దినం ॥౩౦౫॥ మర్దయేద్భావయేద్ద్రావై శ్శిగ్రువాసార్ద్రకనిమ్బజైః । సర్పాక్షీవిజయాబ్రాహ్మీమీనాక్షీహంసపాదికాః ॥౩౦౬॥ హస్తిశుండీరుద్రజటా ధూర్తవాతారివాయసాః । దినైకంమర్దయేదాసాం లోహసంపుటితంపచేత్ ॥ ౩౦౭॥ దినైకంవాలుకాయంత్రే సముద్ధృత్యవిచూర్ణయేత్ తాళకందీప్యకంవ్యోషం విషంజీరకచిత్రకే॥ ౩౦౮॥ ఏభీరససమైర్మిశ్రం ద్విగుంజంభక్షయేత్సదా । సన్నిపాతజ్వరంహంతి ముద్గయూషాశినస్సుఖం॥ ౩౦౯॥

తా. శుద్ధిచేసినపాదరసము నాభి తామ్రభస్మము, వెలిగారము, గంధకము, ఇవి సమభాగములుంచి చూర్ణముచేసి దాని నిమ్మపండులో మధ్యభాగమందుంచి డోలాయంత్రమందొక దినము పచనముచేయవలయును. తర్వాతతీసి మునగచెక్క, అడ్డసరము, అల్లము, వేపచెక్క, వీనిరసములతో మర్దనచేసి మరలవానియందే నానపెట్టవలెను. తర్వాతదానిని సర్పాక్షిచెట్టువేళ్లు, తక్కిలివేళ్లు, మండూకబ్రహ్మి, పొన్నగంటివేళ్లు హంసపాదిసమూలము ములంగి. రుద్రజడ, ఉమ్మెత్త, ఆముదపువేళ్లు, కామంచివేళ్లు వీనియొక్క రసములతో నొక దినము మర్దించి దానిని లోహసంపుటములో బెట్టిపచనముచేయవలయును. ఈపచనమువాలుకాయంత్రమునందు ౮జాములు చేయవలయును, తర్వాతదానిని తీసిచూర్ణము చేయవలయును. ఈచూర్ణమును తాళక ముమిశ్రమము చేసిన్ని, వాము, శొంఠి, పిప్పలి, మిర్యాలు, నీళ్లు జీలకర్ర, చిత్రమూలరసము, ఈరసములతో మిశ్రమముచేసి రెండుగురిజలఎత్తు సేవించవలెను. దీనివలనసన్నిపాత జ్వరములుహరించును. పథ్యము పెసరకట్టు అన్నము.



## జలయోగికరసము.

సూతభస్మసమంగంధం గంధపాదామనశ్శిలా । మాక్షికంపిప్పలీవ్యోషం ప్రత్యేకంచశిలాసమం ॥ ౩౧౦ ॥ చూర్ణయేద్భావయేత్పిత్తైర్మత్స్యమాయూరకైఃక్రమాత్ । సప్తధాభావయేచ్ఛుష్కం దేయంగుంజాద్వయంద్వయం ॥ ౩౧౧ ॥ తాళపర్ణీరసంచాను పంచకోలమథాపివా । నిహంతిసన్నిపాతాఖ్యం రసోయంజలయోగికః ॥ జలయోగంవినాప్యత్ర రసవీర్యంనవర్ధతే॥ ౩౧౨॥

తా. రసభస్మము, గంధకము, సమభాగాలు. గంధకములో నాల్గవవంతుమణిశిల. హేమాక్షికాలు, పిప్పలికట్టె, శొంఠి, పిప్పళ్లు. మిర్యాలు ఇవి ప్రత్యేకము మణిశిలతో సమానభాగములు. వీనిని చూర్ణముచేసి చేప, నెమలి, వీని చేదులతో భావనచేయవలయును. ఇటుల నేడుసార్లుభావనచేసి యెండించి రెండుగురిగింజలఎత్తుతీసి మాత్రచేసి అనుపానము లేతతాటిపట్టరసముతో నివ్వవలెను లేదా పంచకోలకషాయముతో నివ్వవలయును. పంచకోలములు, కరివేప, వేప, ఉశిరిక, వెలగ, చింత, వీనిఆకులులేని యీనలు కషాయముగాపెట్టి అవుషధమును కషాయములో కలుపవలెను ఏకషాయమైనను ముందుబోసిననీళ్లు ౮ వంతు మిగిలినంతవరకు గాచుట. ఈజలయోగికమనెడి యౌషధము సన్నిపాతములనన్నిటిని యణచివేయును జలయోగములేకపోతే యీయౌషధమునకు బలములేదు.

## విశ్వమూర్తిరసము.

స్వర్ణనాగార్కపత్రాణాం గుంజాఃపంచపృథక్పృథక్ । త్రయాణాంత్రిగుణాస్సూతో జంబీరామ్లేనమర్దయేత్ ॥౩౧౩॥ పిష్టితాంనిమ్బకేక్షిప్త్వా డోలాయంత్రేదినద్వయం । పాచయేదారనాళాంతః తస్మాదుద్ధృత్యచూర్ణయేత్ ॥౩౧౪॥ ఊర్ధ్వాధోగంధకందత్వా తాళకంచరసోన్మితం। లోహసంపుటకంకృత్వా క్షిప్త్వాచైవప్రపూరయేత్ ॥ ౩౧౫॥ లవణస్యచచూర్ణేన త్ర్యహంమందాగ్నినాచరేత్ । ఆదాయచూర్ణయేచ్ఛ్లక్ష్ణం దద్యాద్గుంజాచతుష్టయం॥౩౧౬॥ ఆర్ద్రకస్యరసోపేతం శీఘ్రంపథ్యంనదాపయేత్ । విశ్వమూర్తిరసోనామ్నా సన్నిపాతాదిపాప్మజిత్ ॥౩౧౭॥

తా. బంగారు, సీసము, తామ్రము, వీని భస్మములను ప్రత్యేకముగా నైదేసిగురిగింజలయెత్తు తెచ్చి ఈమూడింటి మొత్తమునకు మూడురెట్లు పాదరసముదెచ్చి యివన్ని ఏకముచేశి నిమ్మపండురసము గుజ్జుతోకూడా మర్దనచేసేది. ఈలాగుచూర్ణీకరించినదానిని వేప

చెక్కరసములోనుంచి రెండుదినములవరకును డోలాయంత్రమందు పచనముచేయవలయును. కడుగు కలినీళ్లలో పచనముచేసి ఆడోలాయంత్రమునుండి దానినితీసి ఎండించి చూర్ణముచేయవలెను. తర్వాత నాచూర్ణమును నొక లోహసంపుటమందు బెట్టి ఆసంపుటముకు క్రిందను మీదను అంతటను గంధకమును పూత పూయవలయును.లోహములో నుంచునపుడు దానిలో రసముతో సమానమయిన తాళకము నుంచవలయును.తరువాత వుప్పుచూర్ణముచేసి దాని మధ్యమందు దీనినుంచి మందాగ్నిచేత మూడుదినములు పచనముచేయవలయును.తర్వాత దానిని తీసి చూర్ణముచేసి వస్త్రగాళితము చేసి మెత్తని చూర్ణమునర గురిగింజల ఎత్తు అల్లపు రసముతో నివ్వవలయును విశేషఆకలిలేనిది శీఘ్రముగా పత్థ్యము జర్గించవలదు.విశ్వమూర్తిరసమని దీనిపేరు. సన్నిపాతాదులకు గల దోషములను నివర్తిచేయును.

## వారిసాగరరసము.

శుద్ధసూతంద్విధాగంధం సూతతుల్యంమృతాభ్రకం। నిర్గుండీకాకమాచీచ దుత్తూరార్ద్రకచిత్రకం॥ ౩౧౮ ॥ గిరికర్ణీజయంతీచ తిలపర్ణీచ భృంగరాట్। దంతీశిగ్రుకదంబస్య కుసుమస్యచ కేశరం॥౩౧౯॥జయాకృష్ణామహారాష్ట్రి మర్ద్యమాసాంద్రవైఃక్రమాత్। యామంపృథగ్విశోష్యాథ కటుతైలేనభావయేత్॥ ౩౨౦॥ శరావసంపుటేరుద్ధ్వా వాలుకాయంత్రగం పచేత్। యామైకంతత్సముద్ధృత్య చూర్ణితంకృష్ణలాత్రయం ॥ ౩౨౧ ॥ త్ర్యూషణంపంచలవణం ద్విక్షారంజీరకద్వయం। వచార్ద్రాగ్నియమానీచ సమభాగానికారయేత్ ॥ ౩౨౨ ॥ అనుపానేచతుర్మాషం సన్నిపాతహారం పరం॥ మాహిషందధిపత్థ్యం స్యాద్రసవీర్యవివర్ధనం।సాధ్యాసాధ్యేప్రయోక్తవ్యో రసోయంవారిసాగరః॥ ౩౨౩॥

తా. శుద్ధిచేసిన పాదరసము ౧పాలు, శుద్ధిచేసిన గంధకము ౨పాళ్లు, అభ్రకభస్మ౧పాలు — వీని నొక్కొక్కటిగాజేర్చి మర్దించవలసిన మూలికలరసములు.

౧వావిలి, ౨కామంచి, ౩ఉమ్మెత్త, ౪అల్లము,౫చిత్రమూలము, ౬దింటెనచెట్టు ౭తక్కిలిచెట్టు, ౮వాయింటచెట్టు, ౯గుంటకలగరచెట్టు, ౧౦దంతిచెట్టు, ౧౧మునగచెట్టు, ౧౨కడిమిచెట్టుపువ్వు, ౧౩పొగడచెట్టు, ౧౪నెల్లిచెట్టు, ౧౫గురుగుచెట్టు, ఈఅన్నిటియొక్క రసములచేతను వేరువేరుగా నొక్కొక్కజాము మర్దించి ఎండించి ఆవాళ్ల



నూనెలో భావనచేయవలయును. తరువాతదానిని మూకుళ్ల సంపుటములోనుంచి చీలమన్నిచ్చి వాలుకాయంత్రమందు పచనము చేయవలెను. ఒకజాము వంటఅయినతర్వాత తీసి ఎండించి చూర్ణముచేసి గురిగింజజాతి ౩టియొక్క చెట్లవేళ్లను త్రికటుకములున్ను పంచలవణములున్ను క్షారములురెండున్ను (సర్జక్షారయవక్షారములు) నల్లజీలకర్ర, తెల్లజీలకర్ర, వస, అల్లము, చిత్రమూలము, వాము ఇవన్ని సమభాగములు చేర్చవలయును. వీనినన్నిటిపై యౌషధము నేకముచేసినదానిని ౪మాషములఎత్తు చూర్ణమును అనుపానవిశేషములతో నిచ్చినట్టయిన సన్నిపాతములు హరించును. దీనికిపత్థ్యము బర్రెపెరుగుతో నన్నము పెట్టించవలెను. అందువలన రసము వృద్ధిపొందును. ఇది సాధ్యాసాధ్యములందు ప్రయోగింపవచ్చును.

## వీరభద్రరసము.

త్ర్యూషణంపంచలవణం శతపుష్పాద్విజీరకం । క్షారత్రయంసమాంశేన చూర్ణమేషాంపలత్రయం ॥౩౨౪॥ శుద్ధసూతంమృతాభ్రంచ గంధకంచపలంపలం। ఆర్ద్రకస్యద్రవైఃఖల్లే దినమేకంవిమర్దయేత్ ॥౩౨౫॥ వీరభద్రరసఃఖ్యాతో మాషైకంసన్నిపాతజం। చిత్రకార్ద్రకసింధూత్థమనుపానంజలేనచ ॥౩౨౬॥ (పత్థ్యంతక్రోదనందేయం ద్వివారంచరసోహితః)

తా. శొంఠి పిప్పలి మిర్యాలున్ను పంచలవణాలున్ను పచ్చచామంతి పువ్వులున్ను రెండు జీలకఱ్ఱలున్ను 3 క్షారములున్ను ఇవన్నియు సమభాగాలుగా జేర్చవలెను.

ఇట్లు చేర్చిన యావస్తువుల చూర్ణము 3 ఫలములుపెట్టుకొని, పాదరసము అభ్రకభస్మము గంధకము ఇవిమూడున్ను మూడుపలములు పెట్టి అల్లపురసముతో నొకదినమనగా నెనిమిదిజాములు మర్దన చేయించవలెను. ఇది వీరభద్రరసమని ప్రసిద్ధిపొందినది. దీనిని మాషమెత్తు దీసియివ్వగా సన్నిపాతదోషములు నివారించును, దీని కనుపానములు చిత్రమూలము అల్లము సైంధవలవణము ఈమూడును రసముతీసిన రసముతోగాని కేవలజలము

---

*a* శుద్ధిచేసిన అని వ్రాసినను వ్రాయకపోయినను రస, విష, గంధక, తామ్ర, అభ్రక, లోహభస్మము మొదలైనవాటికి శుద్ధిచేసినవనియె గ్రహింపవలయును. శుద్ధిలేక అవి దేనికిన్ని యుపయోగించవు.

*b* వావిలిచెట్టు మొదలువ్రాసిన ౧౫ విధములచెట్లలో దేనికి వేళ్లుపెట్టవలెనో ఏది సమూలము పెట్టవలయునో ఏది చెట్టుచెక్కకొట్టి తీయవలెనో అవన్ని తదుపయోగమును బట్టి వైద్యులాలోచింపవలెను.

చేతగాని యివ్వవలయును, ఈరోగికి పథ్యము పాలుఅన్నము రెండుపూటలును పెట్టించవలయును.

## త్రినేత్రరసము.

గంధశార్కంగవాంక్షీరై స్త్రిభిస్తుల్యంఖరాతపే । సమ్మర్ద్యశిగ్రుకాద్రావై ర్దినంగోళంవిధాయతం॥ ౩౨౭ ॥ త్రియామంవాలుకాయంత్రే చాంధమూషాగతంపచేత్ । సంచూర్ణ్యసర్వాదష్టాంశం విషంతత్రవిమిశ్రయేత్ ॥ ౩౨౮ ॥ ద్విత్రిగుంజ స్త్రినేత్రోయం ప్రదేయస్సన్నిపాతజం। పంచకోలంపిబేచ్చాను పథ్యంఛాగీపయస్సమం॥ ౩౨౯॥

తా. గంధకము, పాదరసము, తామ్రభస్మము, వీనినన్నిటిని చూర్ణించి యీమూడంత ఆవుపాలతో కలిపి తీక్ష్ణమైన యెండయందుంచి మునగచెక్క రసముతో నొకదినము మర్దించి ఆముద్దను నొకయుండగా జేసి 3 జాములు వాలుకాయంత్రమందు అంధమూషయందుంచి పచనము చేయవలయును. ఇదంతయు నేకచూర్ణముచేసి చూర్ణము మొత్తములో నెనిమిదవవంతు నాభిని చేర్చవలెను. దానికూడా చూర్ణములో కలియునట్లు నూరి ఆచూర్ణమును ౨గురిగింజల యెత్తుగాని ౩గురిగింజలయెత్తుగాని సన్నిపాతరోగులకివ్వవలెను. దీనికనుపానము పంచకోలకషాయము నుద్రాగించవలెను. రోగికి పథ్యము మేకపాలతో నన్నము పెట్టవలెను.

## పంచవక్త్రరసము.

గంధేశటంకమారీచం విషందుత్తూరజై రసైః । దినంసమ్మర్దితంశుద్ధం పంచవక్త్రరసోభవేత్ ॥ ౩౩౦॥ ద్విగుంజామార్ద్రనీరేణ త్రిదోషజ్వరనుత్పరః ।

తా. గంధకము, పాదరసము, వెలిగారము, మిర్యాలు, నాభి వీనిని యుమ్మెత్త ఆకు రసములో౧దినము అనగా ౮ జాములు మర్దించితే పరిశుద్ధమైన పంచవక్త్ర రసమగుచున్నది రెండుగురిగింజలుయెత్తుగలమందును అల్లపురసముతో నివ్వగా త్రిదోషములు హరించును.

## స్వచ్ఛందనాయకరసము.

సూతగంధకలోహాని రౌప్యంసమ్మర్దయేత్త్ర్యహం । సూర్యావర్తశ్చనిర్గుండీ తులసీగిరికర్ణికా॥ ౩౩౦ ॥ అగ్నిమంథార్ద్రకంవహ్ని ర్విజయాధ



జయాసహా। కాకమాచీరసైరాసాం పంచపిత్తైశ్చభావయేత్ ॥౩౩౧॥అంధమూషాగతంపశ్చా ద్వాలుకాయంత్రగందినం । ఆదాయచూర్ణితంఖాదే న్మాషైకంచార్ద్రకద్రవైః॥ ౩౩౨ ॥ నిర్గుండీదశమూలానాం కషాయశోషణంపిబేత్ । అభిన్న్యాసంనిహంత్యాశు రసఃస్వచ్ఛందనాయకః। ఛాగీదుగ్ధేన దుగ్ధైర్వా పథ్యమత్రప్రయోజయేత్ ॥ ౩౩౩॥

తా. పాదరసము,!గంధకము,లోహము, వెండిభస్మము ఇవి సమభాగాలుగూర్చి ప్రొద్దుతిరుగు చెట్టువేళ్లు, వావిలివేళ్లు,తులసిఆకు, దింటెనవేళ్లు,కూరనెల్లిచెట్టువేళ్లు అల్లము, చిత్రమూలము,తక్కిలిచెట్టువేళ్లు,పట్టినెల్లిచెట్టువేళ్లు,పిన్నగోరింటవేళ్లు కామంచివీనియొక్క రసములచేతనున్ను,పంచపిత్తములచేతనున్ను భావనచేయవలెను.౩దినములు మర్దనచేయవలయును. పిమ్మటదానిని అంధమూషయందుంచి వాలుకాయంత్రమందొకదినము పచనముచేసి దానినితీసిచూర్ణముచేసి దానిలోనొకమాష మెత్తుచూర్ణమును అల్లపురసముతో తినవలయును వావిలివేళ్లతో గాని,దశమూలకషాయముతో గాని పుచ్చుకొనవలయును. దీనివలన అభిన్యాసమునశించును ఇదిసన్నిపాతములములలో నొకభేదము. దీనికేస్వచ్ఛందనాయకమని పేరు. దీనికి పథ్యము మేకపాలు అన్నము తినిపించవలెను. రెండవపక్షము ఆవుపాలతోనైనాసరే అన్నము తినిపించవలెను. పంచపిత్తములనగా నెమిలి, చేప,పంది, మేక, బఱ్ఱె ఈజంతువులచేదులు. దశమూలములనగా మారేడు,తక్కిలి, దుందిలము, గుమ్మిడి, కలిగొట్టు, కోలపొన్న, నేలపొన్న, చిన్నములక, పెద్దములక, పల్లేరు ఈ అన్ని చెట్లయొక్క వేళ్లు దశమూలములనబడును. పంచలవణములనగా, సైంధలవణము, సౌవర్చలవణము, కాచలవణము, బిడాలవణము, సముద్రలవణము ఇవిఐన్ను లవణములు.

## జయమంగళరసము.

సూతభస్మాభ్రకౌరంతార ముండతీక్ష్ణాణిమాక్షికం । వహ్నిటంకణవ్యోషం సమంసమ్మర్దయేద్దినం॥ ౩౩౪॥ పాఠానిర్గుండికాషష్ఠీ బిల్వమూలకషాయకైః । తతోమూషాగతంరుద్ధ్వా విపచేద్భూధరేపుటే॥ ౩౩౫॥ మాషైకందశమూలస్య కషాయేణప్రయోజయేత్ । అంజనేనాథవానస్యాత్ సన్నిపాతంజయేజ్జ్వరం॥౩౩౬.॥

తా. రసభస్మము, అభ్రకము, అర్ధళము, కపాలభస్మము, ఉక్కుభస్మము, హేమాక్షికములు, చిత్రమూలము, వెలిగారము, శొంఠి,పిప్పలి, మిర్యాలు ఇవన్ని సమభాగములుగూర్చి చిరిబొద్దివేళ్ళు వావిలివేళ్ళు మారేడువేళ్ళు వీనికషాయములతో నొకదినము

మర్దించవలయును. తర్వాత దానిని మూసలోనుంచి చీలమన్నిచ్చి భూధరపుటమందు పచనము చేయవలెను. దానినితీసి దశమూలకషాయముచేతను 1 మాష మెత్తు ఔషధమును ప్రయోగింపవలయును. కలికముచేతగాని నస్యమువలనగాని సన్నిపాతజ్వరము హరించును.

## నస్యభైరవరసము.

మృతసూతార్క తీక్ష్ణాని టంకణంఖర్పరంసమం । సవ్యోషమర్కదుగ్ధేన దినంసమ్మర్దయేద్దృఢం ॥ అర్కక్షీరయుతంనస్యం సన్నిపాతహరంపరం॥ ౩౩౭॥

తా. రసభస్మము, తామ్రభస్మము, తీక్ష్ణభస్మము, వెలిగారము, ఖపరి, శొంఠి, పిప్పలి, మిర్యాలు ఇవి సమభాగములు గూర్చి జిల్లేడుపాలతో నొకదినము దృఢముగా మర్దించి దానిని జిల్లేడుపాలతో నస్యముచేయవలెను. సన్నిపాతములు హరించును,

నస్యము చేయుటయనగా రోగిని వెలకిల పరుండబెట్టి యీయౌషధమును జిల్లేడుపాలతో పలచనగా జేసి ముక్కురంధ్రములందు జారవిడుచుట.

## ఆనందభైరవరసము.

సూతతీక్ష్ణకణాగంధ మేకాంశంజయపాలకం । సర్వైస్త్రిగుణితం జంభవారిపిష్టందినాష్టకం । నేత్రాంజనేనహంత్యాశు సర్వోపద్రవముల్బణం॥ ౩౩౮॥

తా. పాదరసము, ఉక్కుభస్మము, పిప్పళ్ళు, గంధకము, నేపాళాలు ఇవన్ని సమభాగాలు పెట్టి వీని మొత్తములో 3 రెట్లు నిమ్మపండ్ల రసముగుజ్జున్ను వేసి 8 దినములు గట్టి మర్దన చేయవలయును. దీనిని కన్నులకు కలికము వేయగానన్ని యుపద్రవములుహరించును.

## మోహాంధసూర్యరసము.

గంధశైలనాంభోభిర్మర్దయేద్యామమాత్రకం । తస్యోదకేనసంయుక్తం నస్యంతత్ప్రతిబోధకం ॥ ౩౩౯ ॥ మరిచేనసమాయుక్తం హంతితన్ద్రీప్రలాపకాన్ ॥

తా. గంధకము, పాదరసము, ఉల్లిగడ్డల రసములో నొకజాము బాగామర్దించి ఆఉదకముతోగలిపి నస్యముచేయగా మత్తు ప్రలాపముగల సంధులు హరించును.

## రసచూడామణి.

సూతభస్మవిషంతామ్రం జయపాలంసుగంధకం । హేమతైలేన సంమర్ద్య తతోలఘుపుటందదేత్ ॥ ౩౪౦॥ భావయేత్కాలకద్రావైరజామహిషమీనజైః । పిత్తైఃపృథక్సప్తమితం విషధూమేనశోధయేత్ ॥౩౪౧॥ సప్తవారంత్రివారంవా పశ్చాదార్ద్రేణభావయేత్ । రసచూడామణిస్సిద్ధః సాక్షాత్ శ్రీభైరవప్రోమహాన్ ॥౩౪౨॥ తతోస్యరక్తికాంయుంజ్యాద్గుంజార్ధంవార్ధనింబుయుక్ ॥



తా. రసభస్మము, నాభి, తామ్రము, నేపాళాలు, గంధకము, వీనిని సమభాగాలుగూర్చి హేమతైలముతో మర్దనచేయవలయును. (హేమాక్షిక తైలముతో) తర్వాత దానిని లఘుపుటమందు పచనము చేయవలెను. జిబిలికబీర రసములచేతనున్ను మేక, దున్న, చేప, వీనియొక్క చేదులచేతనున్ను వేఱువేఱుగా నేడుపర్యాయములు భావన చేయవలయును, తర్వాత దానిని వసయొక్క పొడుముతో ధూపమువేయవలెను. ఈపొగ 3 సార్లుగానిలేక 7 సార్లుగాని వేయవలెను. తర్వాత అల్లపురసములో భావనచేయవలయును. ఇటులజేయగా నిది రసచూడామణి యని సిద్ధముగాదగిన యౌషధము ఇది భైరవునిచేత జెప్పబడినది. తర్వాత దీనిని గురిగింజయెత్తు దీసికొని యుపయోగించవలయును. గురిగింజన్నర అయినను నిమ్మపులుసుతో పుచ్చుకొనవలయును.

## దీనివలనకుదిరెడిరోగములు.

మహాఘోరేసన్నిపాతేనవేవాప్యనవేజ్వరే । జలావగాహనంకుర్యాత్స్నేచనంవ్యజనానిలైః॥ ౩౪౩॥ తత్క్షణాన్నమ్మజ్జనస్నానం కుంకుమంచంద్రచందనం॥ ౩౪౪॥ పథ్యంయథేప్సితంఖాద్యం స్వాదేద్ద్రాక్షేక్షుదాడిమం । సితాంసముద్గకరసాం కాంజికస్నానమేవచ॥ ౩౪౫ ॥ శూలేగుల్మాగ్నిమాంద్యాదౌగ్రహణ్యుదరపాప్మసు । వాతేసర్వాంగికేంగ గతేవాప్యనిలెతథా ॥ ౩౪౬ ॥ ప్రసూతివాతేసామేవా స్వానుపానైఃప్రయోజయేత్ । రక్తదోషంవినాచైనం యోజయేద్వర్జయేదిహ ॥ ౩౪౭ ॥ తైలామ్లరాజికామీనక్రోధశోకాధ్వగంక్రమం। బిల్వారనాళమృద్వీఫలవృంతాకమైథునం॥

తా. మహాఘోరమైన సన్నిపాతమునందలి జ్వరము నూతనమైనను ప్రాచీనమైననుసరే ఇట్టివారు దీని నుపయోగపచ్చుకొనినయెడల స్నానముచేయించితుడిచివిసనకఱ్ఱతో విసరించవలయును. వెంటనెస్నానముచేసి కుంకుమపువ్వు, పచ్చకర్పూరము, చందనము, వీనిని మైపూతపూసి ఇష్టమువచ్చినవస్తువులతో నన్నమును భుజింపవలయును. ద్రాక్షపండ్లు చెఱుకులు దానిమ్మపండుగింజలున్ను రుచిచూడవచ్చును. పెసరకట్టు పంచదారలున్ను కలితో స్నానముచేయవలయును, దేనికనగా శూల, గుల్మము, అజీర్ణము, గ్రహణి ఉదరము

సర్వాంగవాతము, ఏకాంగవాతము, సామాన్యవాతము, ప్రసూతివాతము, ఆమవాతము వీనికి వానివానికిచెప్పిన యనుపానములతో నివ్వవలయును.

రక్తదోషమునకు మాత్ర మీయౌషధము నుపయోగింపగూడదు. ఈయౌషధము నుపయోగపఱచుకొనునప్పుడు విడువవలసినవస్తువులు. నూనె, పులుసు, ఆవాలు, చేపలు, క్రోధము, శోకము, మార్గగమనము, ఆయాసపడుట, మారేడు, కడుగు ద్రాక్షపండ్లు, వంకాయలు, మైథునము వీనిని జరుగునట్లు చేసుకొనకూడదు.

## బాడబరసము.

పటునాపూరయేత్థాలీం తన్మధ్యేపటుమూషికాం। తన్మధ్యేరామచీమూషాం తన్మధ్యేసూతకంక్షిపేత్ ॥ ౩౪౯॥ విషంనిర్ఘృష్టసూతాంశం వారిణ్యాలోడ్యసప్తభిః। వహ్నౌంప్రజ్వాలయేచ్చోగ్రం హారంయామచతుష్టయం॥ ౩౫౦॥తద్భస్మతిలమాత్రంతు దద్యాత్సర్వేషుపాప్మసు॥ గ్రహణ్యాంజఠరేశూలె మందాగ్నావపనామయె। యుక్తమేతన్నిహంత్యేవ కుర్యాద్బహుతరంక్షుధాం॥ ౩౫౧॥ తాపేశీతక్రియాంకుర్యాత్ బాడబాఖ్యరసోత్తమే। ఊర్ధ్వంస్వపూరఖండాని లవణస్యప్రతాపయేత్ ॥ ౩౫౨॥ దార్ఢ్యాయకూపికాయంత్రే భూఖగేనపునఃపచేత్ ॥ ౩౫౩॥

తా. చేదుపొట్లతో నొకపాత్రను నింపించి దానిమధ్యను దృఢమైనమూసనునిల్పి ఆమూసమధ్య నింకొక్క రామచీమూసనునిల్పి దానిమధ్యను పాదరసము నుంచవలయును. ఆపాదరసముతో సమానముగా నాభినినుంచి నీళ్లలో నేడుసారులు జాడించి దానిని మూసలోనునిచి గాఢాగ్నియందు నాలుగుజాములు పచింపవలెను అటుతరువాత నాభస్మమును దీసికొని నువ్వుగింజంత ప్రమాణముగల భస్మమును సర్వరోగములందును నివ్వవచ్చును. ఏవనగా, గ్రహిణి, జఠరము, శూల, అజీర్ణము, వాతరోగము, వీనిని ముఖ్యముగా నశింపజేయును. విశేషమైన యాకలికలిగించును. తాపముగానుండియుంటె శీతోపచారములు చేయవలెను. ఈ బాడబమనెడి రసోత్తమునందలిగుణము ఇదియె. దీనిమీద ఉప్పురాళ్లుంచవలయును. దాఢ్యము నిమిత్తము కూపికాయంత్రమందుంచి భూమిపుటమునందు మరల పచనము సేయవలయును.

## సూచికాభరణరసము.

విషంవినాయంరసకర్పూరో నామసర్వరోగోపకారకః। విషంపలమితంసూతం శాణితంచూర్ణయేద్ద్వయం ॥ ౩౫౪ ॥ తచ్చూర్ణంసంపుటే



క్షిప్త్వాకాచలిప్తశరావయోః।ముద్రాంకృత్వాచసంశోష్యతతశ్చూల్యాం నివేశయేత్ ॥ ౩౫౫॥ యావత్సూచ్యాముఖేలగ్నం కూప్యానిర్యాతిభేషజం। తావన్మాత్రోరసోదేయో మూర్ఛితేసన్నిపాతిని॥ ౩౫౬ ॥ క్షురేణప్రహతే మూర్ధ్ని తత్రాంగుళ్యాచఘర్షయేత్ । రక్తభేషజసంపర్కాన్మూర్ఛాతోపిహిజీవతి॥ ౩౫౭॥ తథైవసర్పదష్టస్తు మృతావస్థోపిజీవతి। యదాతాపోభవేత్తస్య మధురంతత్రదీయతే॥ ౩౫౮॥

తా. విషములేకుండా రసకర్పూర మనునట్టిది సర్వరోగముల కుపకరించుచున్నది వసనాభి తు ౩ పాదరసము తు ౩ లున్ను కలిపి ఈరెండును చూర్ణముచేయవలయును. ఆ చూర్ణమును సంపుటమందుంచి పింగాణికళాయిగల మూకుడులయందుంచి ముద్రికనుజేసి దానినెండించి పిమ్మట పొయ్యియందుంచవలెను తర్వాతను చీలమన్నిచ్చి దానిని పచనము చేయవలయును ఎంతవరకనగా పచనమగుచుండగా కుప్పెయొక్క మూతివద్ద సూదినుంచగా లోపలియౌషధ మాసూదికొనకు తగులుకొనువరకు ననగా లోపలినుండి ఎగిరి పైసూదిమొనకంటుకొనును అంతవరకు పచనముగావించి తర్వాత దానిని తీసివేయవలయును.

మూర్ఛరోగియందును సన్నిపాతరోగియందును ఆయౌషధమును సూదిమొనకు నంటుకొనునంతమాత్రము తీసి, తలకు పట్టువేయుటలో మంగలికత్తివలన బయలుకేరిన రక్తముతో మిశ్రమముచేసి వేలితో చమురవలెను. రక్తముయొక్కయు ఔషధముయొక్కయు సంపర్కమువలన మూర్ఛనొందినవాడైనను జీవించును. అలాగుననె సర్పదష్టుడైనవాడు మృతిబొందదగిన యవస్థలోనున్నప్పుడైనను శిరస్సునందు నీయౌషధపు పట్టువలన సర్పవిషమూర్ఛవదలి జీవించును. దీనివలన శరీరమంతయు తాపమెత్తినటుల తెలిసెనేని మధురవస్తువు తినిపించవలెను,

## ఉన్మత్తరసము.

రసగంధకతుల్యాంశం ధుత్తూరఫలజైర్ద్రవైః। మర్దయేద్దినమేకంతు తుల్యాంశంత్రికటుంక్షిపేత్ । ఉన్మత్తాఖ్యోరసోనామ్నా నస్యేస్యాత్సన్నిపాతజిత్ ॥ ౩౫౯ ॥

తా. రసము గంధకము సమభాగాలుపెట్టి ఉమ్మెత్తకాయ రసముతో 1 దినము మర్దించవలెను. దానిపైన అంతకు సమానముగా త్రికటువులను నుంచవలెను. తిరిగి మర్దించవలెను. ఇది యున్మత్తరసము సన్నిపాతముల్లందు నస్యముచేయుట కుపయోగించును.

## భస్మేశ్వరరసము.

భస్మషోడశనిష్కంస్యా దారణోత్పలకోద్భవం । నిష్కత్రయం చమరిచం విషంనిష్కంచచూర్ణయేత్ ॥310॥అయంభస్మేశ్వరోనామ్నా సన్నిపాతనికృంతనః। పంచగుంజామితంభక్షే ద్రార్ద్రకస్యరసేనచ॥ 311॥

తా. అడవియందలి యెరుపిడకలుదెచ్చి కాల్చి తెల్లని భస్మముచేసి ఆభస్మమున16 నిష్కములయెత్తున్ను మిరియాలు 3 నిష్కములెత్తుల్ను నాభి 1 నిష్కముఎత్తున్ను తూచి చూర్ణము చేయవలెను, ఇది సన్నిపాతములను అడంచును. 5 గురిగింజల యెత్తుదీసి అల్లము రసముతో భక్షింపవలయును.

ఇతి జ్వరాణాంసాధారణ్యం.

## అథ అతిసారే.

దరదంవత్సనాభంచ మరిచంటంకణంకణాం। చూర్ణయేత్సమభాగేన రసోహ్యానందభైరవః॥ 312॥ గుంజైకంవాద్విగుంజాంవా బలంజ్ఞాత్వాప్రయోజయేత్ ।మధునాలేహయేచ్చాను కుటజస్యఫలత్వచం॥313॥ చూర్ణితంకర్షమాత్రంతు త్రిదోషోత్థితసారజిత్ । దధ్యన్నందాపయేత్పథ్యం గవ్యజంతక్రమేవవా ॥ 314 ॥ పిపాసాయాంజలంశీతం విజయాచ హితానిశి॥

తా. ఇంగిలీకము, వసనాభి, మిర్యాలు, వెలిగారము, పిప్పళ్లు ఇవన్ని సమభాగాలు చూర్ణముచేసినట్టయితే ఇదే ఆనందభైరవరసము. దీనిని గురిగింజ ప్రమాణముగాని రెండు గురిగింజలయెత్తుగాని రోగియొక్క బలాబలములెరిగి నడిపించవలయును దానిని తేనెలో గల్పి నాకించవలెను. తర్వాత కొడిసెపండు తొక్కలను చూర్ణముచేసి ఆచూర్ణమును కర్షమెత్తు తినిపించవలెను ఇది త్రిదోషములవలన గలిగిన యతిసారములను హరించును వీనికి పత్థ్యము బర్రె పెరుగుఅన్నము అదిలేకపోతే ఆవు మజ్జిగ అన్నమును పెట్టించవలెను. దాహమైనప్పుడు చల్లనినీళ్లివ్వవలెను. రాత్రియందైతే తక్కెలిచెక్క యివ్వవలెను.

## మృతసంజీవనీరసము.

చికిత్సితేగ్రహణ్యాంయె రసాయోగాశ్చకీర్తితాః । అతీసారంచ యేహన్యుర్దీపయంత్యనలంనృణాం ॥ 315 ॥ శుద్ధసూతం సమంగంధం సూతపాదంవిషంక్షిపేత్ । సర్వతుల్యంమృతంచాభ్రం మర్దయేందుత్థార



జైర్ద్రవైః॥ 316॥ సర్పాక్ష్యాశ్చద్రవైర్యామం కషాయేణాథ భావయేత్ । ధాత్రీచాతివిషాముస్తా శుంఠీబాలకజీరకం॥ 317॥ యమానీధాతకీ శుంఠీ పాఠాపథ్యాకణాన్వితా । కుటజస్యత్వక్చబీజం కపిత్థందాడిమంతిలాః॥ 318॥ ప్రత్యేకంకర్షమాత్రంస్యా కల్కితం క్వథితంజలైః । కల్కాచ్చతుర్గుణంతోయం క్వాథ్యంపాదావశేషితం॥ 319॥ అనేనత్రిదినం భావ్యం పూర్వోక్తంమర్దితంరసం ।రుధ్వాతద్వాలుకాయంత్రే క్షణంమృద్వగ్నినాపచేత్ ॥ 320॥ మృతసంజీవనోనామ్నా రసోగుంజాచతుష్టయం। దాతవ్యమనుపానేన చాసాధ్యమపి సాధయేత్ ॥ 321 ॥ నాగరాతివిషాముస్తా దేవదారువచాకణా । యమానీవాలకంధాన్యం కుటజస్యత్వచాభయా ॥ 322॥ ధాతకీంద్రయవాబిల్వ పాఠామోచారసంసమం। చూర్ణితంమధునాలేహ్యమనుపానంసుఖావహం॥ 323॥

తా. గ్రహణిచికిత్సయందు యేరసములుయే యోగములు చెప్పబడునో ఆయౌషధములే అతిసారమునున్ను పోగొట్టును, ఆకలి గలిగించి సుఖమిచ్చును.

పాదరసము ౧ పాలుగంధకము ౧ పాలువసనాభి పాతికపా లుంచవలెను. ఈ అన్నిటికి సమానము అభ్రకభస్మమునుంచిఉమ్మెత్త ఆకులరసముతో మర్దించవలెను. సర్పాక్షి వేళ్లరసముతో నొకజాము మర్దించి ఆముద్దను ఈ క్రింద జెప్పిన వస్తువుల కషాయములో భావనచేయవలెను.

ఉశిరికపప్పు,అతివస,తుంగముస్తలు,శొంఠి, కురువేరు , జీలకర్ర,వాముము,ఆరెపువ్వు ఆగశొంఠి, చిరిబొద్దివేళ్లు,కరక్కాయలు,పిప్పళ్లు,కొడిసెచెక్క కొడిసెగింజ, వెలగవేళ్లు , దానిమ్మవేళ్లు, నువ్వులు ఇవన్నికర్షమాత్రము చొప్పున వేసి ముద్దచేసి కషాయము కాచవలెను. ఆముద్దకంటె నాలుగు రెట్లు నీరుపోసి నాల్గోవంతు మిగులువరకు కాచవలెను. పూర్వము ఉమ్మెత్తరసముతోను సర్పాక్షిరసముతోను మర్దించినముద్దను ఈ కషాయయమునందు 3 దినములు భావనచేయవలెను (అనగా నానపెట్టవలెను) దానిని తీసి ఒక సంపుటమందుంచి చీలమన్నిచ్చి వాలుకాయంత్రమందు క్షణమాత్రము (మృదువయిన అగ్నియందు) పచనముచేసేది. (వాలుకా యంత్రమునందుంచిన యిసుకయంతయు బాగాకాలిన తర్వాత క్షణమాత్రము పచనముచేయవలెననిభావము) ఇది మృతసంజీవనియనెడు నౌషధము. ఈరసము ౪ గురిగింజలెత్తును (తగిన) యనుపానముతో నివ్వగా నెంత యసాధ్యమైన రోగమయినను సాధ్యముగానగును. తగిన యనుపానమన గా-శొంఠి,అతి

వస,తుంగముస్తలు, దేవదారు, వస, పిప్పళ్లు, వాముం, కరువేరు, ధనియాలు కొడిసెపండు చర్మము, కరక్కాయ,ఆరెపువ్వు,కొండమల్లి,మారేడు, చిరిబొద్దివేళ్లున్ను అరటిదుంప, ఇవన్ని సమభాగాలు చూర్ణించి తేనెతో నాకించిన నిది మంచియనుపానము.

కనకసుందరరసము.

శుద్ధసూతంసమంగంధం మరిచంటంకణంతథా। స్వర్ణబీజంసమం మర్ద్యం భృంగద్రావై ర్దినార్ధకం॥ ౩౨౪॥ సూతతుల్యంవిషంయోజ్యం రసః కవకసుందరః। యుక్తోగుంజాద్వయంహన్తి వాతాతీసారమద్భుతం॥ ౩౨౫॥ దధ్యన్నందాపయేత్పథ్యం ఆజంవాథగవాందధి ॥

తా. శుద్ధిచేసినపాదరసము, గంధకము, మిర్యాలు, వెలిగారము, సమభాగములు ఉమ్మెత్తగింజలు ఇవన్నిటి యంతభాగము చేర్చవలెను, గుంటకలగర రసముతో దినముపూట (12జాములు) మర్దించవలయును, మొదట పెట్టిన పాదరసముతో సమానముగా నాభిని పెట్టి మరిన్ని మర్దించవలయును. దీనికి కనకసుందర రసమని పేరు, ఇదివాతాతి సారములను హరించును, 2 గురిగింజల యెత్తుకంటె నెక్కువయివ్వగూడదు, దీనిని పుచ్చుకొను రోగికి పత్థ్యమేమనగా పెరుగుఅన్నము తినవలెను ఆపెరుగైనా మేకదిగాని ఆవుదిగాని కావలెనుగాని యింకొక్కటి పనికిరాదు, ఇది కనకసుందరరసము.

కారుణ్యాసాగరరసము.

రసభస్మద్విధాగంధం తస్యతుల్యంమృతాభ్రకం। దినంసర్షపతైలేన పిష్ట్వాయామంవిపాచయేత్ ॥ ౩౨౬॥ రసంమార్కవమూలోత్థై ర్నిర్యాసైస్సంవిమర్ద్యచ। త్రిక్షారపంచలవణ విషవ్యోషాగ్నిజీరకైః॥ ౩౨౭॥ సచిత్రకైస్సమానాంశైర్యుక్తః కారుణ్యసాగరః। మాషద్వయంప్రయుంజీత రసస్యాస్యాతిసారకే ॥౩౨౮॥ సజ్వరేవిజ్వరేవాథశూలెచ శోణితోద్భవే। నిరామెశోధయుక్తేవా గ్రహణ్యాంసానుపాలకః॥ ౩౨౯॥ అనుపానంవినాప్యేష కార్యసిద్ధింకరిష్యతి ॥

తా. రసభస్మం 1పాలు, గంధకము 2పాళ్ళు ఈమొత్తమంత అభ్రకభస్మముఒక దినము ఆవనూనెతోనూరి 1 జాముపచనము చేయవలయును, గుంటకలగర వేళ్ళవలన బుట్టినరసముచేతనున్ను బూరగచెట్టు వేళ్ళరసముచేతనున్ను మర్దించిదానిలో క్షారత్రయము పంచలవణములు, వస, శొంఠి పిప్పలి మిర్యాలు, అశోకపు పువ్వు, జీలకఱ్ఱ, చిత్రమూలము ఇవన్నిసమభాగాలుజేర్చి సిద్ధపరచబడినది కారుణ్యాసాగర మనెపేరుగలది. దీనిని రెండు మాషములయెత్తు ప్రయోగించగా జ్వరముతోనుండినా సరే జ్వరములేకనైనాసరే కలిగిన అతిసారమును నివర్తిచేయును. రక్తమువలన గలిగిన శూలలయందున్ను, ఆమములేక పోయినను, శరీరము, నంజుగలిగిన దానికిన్ని గ్రహణీరోగమందున్న అనుపానవిశేషములతోనివ్వవలయును. అనుపానములేకుండా యిచ్చినను కార్యసిద్ధికరమగుచున్నది.



బృహన్నాయికాచూర్ణము.

చిత్రకంత్రిఫలావ్యోషం విడంగంరజనీద్వయం । భల్లాతకంయమానీచ హింగుర్లవణపంచకం॥ ౩౨౯ ॥ గృహధూమోవచాకుష్ఠం ఘనమత్రచగంధకం । క్షారత్రయంచాజమోదాపారదంగజపిప్పలీ ॥ ౩౩౦ ॥ ఏతేషాంచూర్ణితంయావత్తావచ్ఛక్రాశనస్యచ । అభ్యర్చ్యనాయికాం ప్రాతర్యోగినీంకామరూపిణీం॥ ౩౩౧ ॥ బిడాలపదమాత్రంతు భక్షయేదస్యగుండకం। నుందాగ్నికాసదుర్నామ ప్లీహపాండు చిరజ్వరాన్ ॥౩౩౨॥ ప్రమేహాశోథవిష్టంభ సంగ్రహగ్రహణీహరః।సర్వాతీసారశమనః సర్వశూలవినాశనః॥ ౩౩౩ ॥ ఆమవాతగదోచ్ఛేదీ సూతికాతంకనాశనః। నైతస్మిన్వ్యాధయస్సంతి వాతపిత్తకఫోద్భవాః ॥ ౩౩౪ ॥ కాష్ఠమపృదరేతస్య భక్షణాద్వ్యాతిజీర్ణతాం । వార్యన్నంచకషాయంచ స్నానం పిశితభోజనం॥ ౩౩౫॥ కాంజికామ్లంసదాపథ్యం దగ్ధమీనంతథాదధి। తస్మాదసౌసదాసేవ్యాగుండకోనాయికాకృతః॥ ౩౩౬ ॥ అత్రరజనీద్వయస్థానే జీరకద్వయమితి కేచిత్ పఠంతి॥

తా. బృహన్నాయికా చూర్ణమున కుపయోగించువస్తువులు. చిత్రమూలము, కరక్కాయలు, తాడికాయలు, ఉశిరికపప్పు, శొంఠి, పిప్పళ్లు,మిర్యాలు, వాయువిళంగాలు, మండపసుపు, కస్తూరిపసుపు, * నల్లజీలకఱ్ఱ, * తెల్లజీలకఱ్ఱ, నల్లజీడిగింజ, వాము, ఇంగువ, పంచలవణాలు, కరుమూపము, వస, చెంగల్వకోష్టు, చిత్తివేళ్లు తుంగముస్తలు, గంధకము, క్షారత్రయము,ఖురాసానివాము,పాదరసము, పెద్దపిప్పళ్లు,ఇవన్నిసమభాగాలు.

వీని అన్నిటియొక్క చూర్ణముతో సమానముగా వావిలిచెక్కగాని వేళ్లుగాని చూర్ణముచేసి దానినికలపవలయును. ఇట్టిచూర్ణమును రోగికిచ్చు నపుడు వైద్యుడు ముందుగా

ఈగుర్తుగలవి రెండును పసుపులు రెండింటికి బదులుగా చేర్చుకోవలెను.

కామరూపురాలై యోగీశ్వరురాలైన నాయికాదేవిని ముందుగా ప్రాతఃకాలమం
దు పూజించి పిల్లి అడుగు పరిమాణముగా చేతినిపట్టుకుని దానిలో నిమిడి వచ్చినంత చూ
ర్ణమును దీసికొని భక్షించవలయును దీనివలన కుదురునట్టి రోగములెవ్వియనఁగా అజీర్ణ
ము, కాస, మూలవ్యాధి, ఉబ్బసము, పాండువు, పురాణజ్వరము, ప్రమేహము, నంజునీ
రు, కడుపుబ్బుట, గ్రహణివిరేచనము, నొప్పియు, వీటిని హరించును. అన్నివిధములయిన
అతిసారములను పోగొట్టును సమస్తశూలలను నశింపజేయును ఆమవాతమును పోగొట్టును
బాలింత సంబంధమైన వాతమును పోగొట్టును. దీనిని పుచ్చుకుంటూవుంటె వాతపిత్తకఫ
ముల సంబంధమైన యేరోగములున్ను జేరవు. కొయ్యలనైనా తినినట్టయితే జీర్ణములగు
నంత జఠరాగ్ని యుద్దీపించును. ఈరోగికి పథ్యమేలాగంటె-నీళ్లలోనున్న అన్నము
న్ను వగరువస్తువులున్ను స్నానముచేయడమున్ను మాంసభక్షణమున్ను పుల్లగంజిలోని
యన్నమున్ను కాల్చినచేపలున్ను ఎప్పుడున్ను పథ్యము పెరుగున్ను పథ్యమేయయి
యున్నది ఈనాయికచేత చెయ్యబడిన చూర్ణము ఎల్లప్పుడు సేవించదగినది. ఇందు పసు
పులు రెండని చెప్పియున్నచోట రెండుజీలకఱ్ఱ లని కొందరు వైద్యులు చెప్పినారు అది
న్ని అంగీకరించవచ్చును. లేక అవి రెండున్ను ఇవి రెండున్నూ వేయవచ్చును. శక్రాశనమను
పదమునకర్థము. వావిలియని వ్రాసియున్నది. ఇందుకురాతిసున్నమనికొందరర్థము చెప్పిరి.

## పంచామృతపర్పటీ.

అష్టౌగంధకతోలకారసదళంలోహంతదర్ధంశుభం లోహార్ధంచవరా
భ్రకంసువిమలం తామ్రంతథాభ్రార్ధకం । పాత్రేలోహమయేచమర్ద
నవిధౌ చూర్ణీకృతైశ్చైకదా ద్రవ్యావాదరవహ్నౌ నాతిమృదులాపాకంవి
దిత్వాదలే । రమ్భాయామలఘుచాలయేత్పటురియం పంచామృతాపర్ప
టీ॥ ౩౮౭॥ ఖ్యాతాక్షౌద్రఘృతాన్వితా ప్రతిదినంగుంజాద్వయంవృద్ధితః ।
లోహెమర్దనయోగతఃసువిపులం భక్ష్యాక్రియాలోహవత్ । గుంజాష్టావధ
వాత్రికంత్రిగుణితం సప్తాహమేవంవిధిః॥ ౩౮౮॥ నానావర్ణగ్రహణ్యామరు
చిసముదయె దుష్టదుర్నామకేపి । ఛర్ద్యాందీర్ఘాతిసారేజ్వరభవకలితే రక్త
పిత్తేక్షయేపివృష్యాణాంవృష్యదాంగేవలిపలితహరానేత్రరోగైకహంత్రీతు
ల్యాందీప్తిస్థిరాగ్నిం పునరపినరకంరోగి దేహంకరోతి॥ ౩౮౯॥

తా. గంధకము ౮ తులాలు పాదరసము ౪ తులాలు లోహము తు ౪ లు శ్రే
ష్టమైన యభ్రకముతు ౨లు తామ్రభస్మము ౧ తులము వీనినన్నిటిని లోహపాత్రయందు



చేర్చి ఒకపర్యాయమేమర్దనచేసి ఆద్రవ్యమును రేగుకట్టెలబొగ్గులతో రేగుకట్టెలు పొయ్యి
క్రింద పెట్టి కాల్చిగాని అతిమృదువుగా పాకముచేసి పాకమునెఱింగి దింపితీసి అరటిఆకు
యందు పరచవలయును కొంచెము కదల్చవలెను ఇదే పంచామృతపర్పటియనంబడును.
ఈపంచామృతపర్పటిని దినము రెండుగురువింద గింజలప్రమాణమున తేనెతోగాని (నేతి
తోగాని)కలిపి పుచ్చుకొనవలెను మర్దనయోగనమువలన లోహమందుయేయేపథ్యము చె
ప్పబడ్డదో ఆపథ్యమే దీనికిన్ని జరపవలెను. ఔషధము పుచ్చుకొనుటలో మొదటి
రోజును రెండుగురుగింజలుయెత్తు రెండవరోజున మూడుమూడవరోజున నాలుగు ఈ
లాగున యేడురోజులవరకు జరిగించవలెను. అప్పటికి వీనివృద్ధి యెనిమిదిగురిగింజలయెత్తు
గాని తొమ్మిది గురిగింజలయెత్తుగాని అంతకంటె హెచ్చు ఉండకూడదు. దీనివలన కుదురు
రోగముల వివరము. నానావర్ణములయిన గ్రహణి, అరుచి, మూలశంక, ఛర్ది దీర్ఘకాల,
అతిసారము,జ్వరయుక్తమైన రక్తపైత్యము, క్షయరోగము, శుక్లనష్టము శరీరకృశత్వము,
శరీరముముడతలుపడుట, నేత్రరోగమును హరించునుమరియుశరీరమునకు కాంతిగలుగజేసి
స్థిరమైన జఠరాగ్నికలుగునట్టుచేసి కృశించినరోగియొక్క దేహమును యెప్పటివలె దృఢ
మైన దానిగాజేయును. ఇది పంచామృతపర్పటీ.

## అల్పనాయికాచూర్ణము.

త్రిశాణాంపంచలవణం ప్రత్యేకంత్ర్యూషణంపిచుః । గంధకాత్
మాషకానష్టౌ చతుర్మాషకాత్ రసాత్ ॥ ౩౯౦॥ ఇంద్రాశనాత్పలంశా
ణ త్రితయాధికమిష్యతే । ఖాదేన్మిశ్రీకృతాచ్చూర్ణ మనుపేయంచకాంజి
కం । మాషకాదిక్రమేణైవ మనుయోజ్యరసాయనం॥ ౩౯౧॥ అత్యంతా
గ్నికరంచాత్ర భోజనంసర్వకామికం । ప్రసిద్ధయోగినీనాయా ప్రోక్తం
చూర్ణంరసాయనం॥ ౩౯౨॥

తా. పంచలవణములున్నూ ఒక్కొక్కటి మూడుశాణములయెత్తున్నూ శొంఠి
పిప్పలి మిరియాలు గురుగువేళ్లు గంధకము ఇవియన్నియే ఒక్కొక్కటియెనిమిది మా
షములయెత్తున్నూ పాదరసము నాలుగుమాషములయెత్తున్నూ వావిలివేళ్లు ఒకపలము
మూడుశాణములకంటె అధికముగా నుంచవలెను ఇవి యన్నియుకలిపి చూర్ణముచేసి
ఆచూర్ణములోనుంచి ఒక్కశాణమెత్తు తీసుకొని భక్షించవలెను. దీనికి అనుపానము
కలి! ఇది అత్యంతమైనజఠరాగ్నిని కలుగజేయును. ఇదిరోజుకుమాషమెత్తుచొప్పున హె
చ్చుచేయుచు యేడుమాషములకంటె ఎక్కువచూర్ణములేకుండా భక్షించవలెను. భోజన

మునందు అన్నివస్తువులు భుజించవచ్చును. ఇది ప్రసిద్ధమైన యోగినీనాయక చెప్పినటువంటి చూర్ణమయియున్నది.

### హంసపోటలీరసము.

దగ్ధాంకపర్దకాంపిష్ట్వా త్ర్యూషణం టంకణంవిషం । గంధకంశుద్ధసూతంచ తుల్యంజంబీరజైర్ద్రవైః ॥ ౯౩ ॥ మర్దయేత్ భక్షయేన్మాషం మరిచాజ్యంలిహేదను । నిహంతిగ్రహణీరోగం పత్యంతక్రాదనంహితం॥ ౯౪॥

తా. గవ్వలుకాల్చినభస్మమున్నూ శొంటి, పిప్పలిమిరియాలున్నూ వెలిగారము, నాభి, గంధకము పాదరసము ఇవియన్నియు సమభాగములు పెట్టినూరి నిమ్మపండ్లరసముతో మర్దన చేయవలెను. ఆమర్దనచేసినఔషధమునుఒకమాష మెత్తుతీసి భక్షించవలెను అనంతరమందు మరిచాజ్యమునునాకవలెను- (తేనె) ఇదిహంసపోడలీరసము-

### గ్రహణీకవాటరసము.

తారమౌక్తికహేమాని సారశ్చైకైకభాగికాః। ద్విభాగోగంధకస్సూత స్త్రిభాగోమర్దయేదిమాన్ ॥౯౫॥ కపిత్థస్వరసైర్గాఢం మృగశృంగీతతఃక్షిపేత్ । పుటేన్మధ్యపుటేనైవ తతఉద్ధృత్యమర్దయేత్ ॥ ౯౬॥ బలారసైస్సప్తవారాన పామార్గరసైస్త్రిధా।లోధ్రప్రతివిషాముస్తాధాతకేంద్రయవామృతాః॥ ౯౭॥ ప్రత్యేకమేతత్స్వరసై ర్భావనాస్యాత్త్రిధాత్రిధా మాషమాత్రోరసోదేయో మధునామరిచైస్తథా॥ ౯౮॥ హన్యాత్సర్వానతీసారాన్ గ్రహణీంసర్వజామపీ । కవాటీగ్రహణీరోగే రసోయంవహ్నిదీపకః॥ ౯౯ ॥

తా. వెండిభస్మము, ముత్యభస్మమును,సువర్ణభస్మము,తుంబుర్లు, ఇవియొక్కొక్కభాగము గంధకము౨భాగములు, పాదరసము ౩భాగములు వీనినన్నిటినిజేర్చి వెలగకాయలేతగుజ్జురసముతోగట్టిగామర్దనచేయవలయును, తర్వాతదానిని ఒకమృగముయొక్క కొమ్ముతో జ్జిలోబెట్టియుంచిదానికిచీలమన్నుయిచ్చిమధ్యమపుటము పెట్టవలెనుపుటమైనతర్వాతనుదీసిచిన్నముత్తవపులగపువేళ్లరసముతో నేడుపర్యాయములుమర్దించవలయును. ఉత్తరేణువేళ్లరసముతోమూడుపర్యాయములుమర్దించవలయును ఇదిప్రత్యేకముగా వానియొక్కనిజరసములచేతను భావనచేయవలెను అవియేవియనగా లొద్దుగచెక్క అతివస తుంగముస్తలు ఆరెచెక్క కొడిశపాల తిప్పతీగెయున్నూ, దీనినిమాషమాత్రముతీసి మిరియాలచూర్ణముతో



కలిపి తేనెతో యిప్పించవలెను. ఇదిఅన్నివిధములయినఅతిసారములనున్ను అన్నివిధములయినగ్రహణులనున్నూ పోగొట్టును. ఆకలి వృద్ధి చేయును ఇదేగ్రహణికవాటము.

### గ్రహణీవజ్రకవాటరసము.

మృతసూతాభ్రకంగంధం యవక్షారంసటంకణం । అగ్నిమంథంవచాంకుర్యా త్సూతతుల్యానిమాన్ సుధీః ॥ ౧౦౦ ॥ తతోజయంతీజంబీరభృంగద్రావైర్విమర్దయేత్ । త్రివాసరంతతోగోళం కృత్వాసంశోష్యధారయేత్ ।లోహపాత్రేశరావంచతత్వో పరివిముద్రయేత్ ॥౧౦౧॥అధోవహ్నింశనైఃకుర్యాత్ యామార్ధంతతఉద్ధరేత్। రసతుల్యామతివిషాం దద్యాన్మోచరసంతథా॥ ౧౦౨॥ కపిత్థవిజయాద్రావై ర్భావయేత్సప్తధాపృథక్ । ధాతకీంద్రయవాముస్తా లోధ్రప్రతివిషామృతాః॥ ౧౦౩॥ ఏతద్ద్రవైర్భావయిత్వాదినైకంచవిశోధయేత్ । రసంవజ్రకవాటాఖ్యం మాషైకంమధునాలిహేత్ ॥ ౧౦౪॥ వహ్నింశొంఠింవిడంబిల్వం లవణంచూర్ణయేత్సమం । పిబేదుష్ణాంబునాచాను సర్వజాంగ్రహణీంజయేత్ ॥ ౧౦౫॥

తా. నాభి, పాదరసము, అభ్రకము, యవక్షారము, వెలిగారము, నెల్లివేళ్లు, వస, ఈరెంటిని పాదరసముతో సమానముగా పెట్టవలెను. తరువాత తక్కలిఆకు, నిమ్మపండ్లు, గుంటగలగర, వీటిరసములచేతను ఒక్కొక్కరసముతో ఒక్కొక్కరోజు చొప్పున మూడురోజులుమర్దించి దానినొకముద్దగాజేసి కొంచెముయెండించి ఒకయినుపపాత్రయందుంచి ఒకమూకుడుమూతవేసి పైనశీలమన్నిచ్చిబంధించవలెను. దానిని ఒకపొయిమీద పెట్టి దానిక్రింద మెల్లగా చిన్నమంట పెడుతు ఒక యర్ధయామము పచనముచేసి తీయవలెను. పిమ్మటరసముతో సమానముగా అతివసనున్నూ అరటిదుంపరసమున్నూ వెలగకాయరసమున్నూ తక్కలివేళ్లరసమున్నూ ఒక్కొక్కరసములో యేడేసిపర్యాయములు భావనచేయుచుండవలెను అంతట ఆరెవేళ్లు, కొడిశపాల, తుంగముస్తలు, లొద్దుగవేళ్లు, అతివస, తిప్పతీగ, ఈఅన్నిటిరసమును యేకముచేసి దానిలో ఒకదినము భావనచేసి యెండింపవలెను. ఇది గ్రహణీవజ్రకవాటమనేరసము. దీనిని ఒక్కమాషము ప్రమాణముగా తేనెతో నరగదీసి పుచ్చుకొనవలెను. ఇదిపుచ్చుకోగానే అనుపానము పుచ్చుకొనుటకు చిత్రమూలము, శొంఠి, బిడాలవణము, మారేడుగుజ్జు, సముద్రలవణము, వీటినిచూర్ణముగాజేసి దగ్గిరయుంచుకొని గ్రహణీవజ్రకవాటరసము పుచ్చుకొన్నతోడనే ఈచూర్ణమును వేడినీళ్లలోకలిపితాగవలెను. దీనివల్లసమస్తగ్రహణులు పోవును.

## గగనసుందరరసము.

రసగంధాభ్రకాణాంచ భాగానేకద్వికాష్టకాన్ సంచూర్ణ్యసర్వరోగేషు యుంజ్యాద్వల్లచతుష్టయం॥ ౨౦౬॥ గ్రహణీక్షయగుల్మార్శో మేహధాతుగతజ్వరాన్। నిహంతిసూతరాజోయం మండలేకస్య సేవయా॥ ౨౦౭॥

తా. పాదరసము ఒకపాలు, గంధకము రెండుపాళ్లు, అభ్రకము యెనిమిదిపాళ్లు, వీటిని చూర్ణముచేసి సర్వరోగములయందును నాలుగువల్లములయెత్తు యివ్వవలెను. దీనిని మండలము దినములు సేవించుటచేత గ్రహణి, క్షయము, గుల్మము, మూలశంక, మేహము, శుక్లగతజ్వరములు, ఇవియన్నియు హరించును.

## పూర్ణాభ్రకరసము.

సూతంగంధంచాశ్వగంధాం గుడూచీంయష్టీతోయే మర్దయేదేకఘస్రం। క్షుద్రంశంఖంమౌక్తికంలోహకిట్టం భస్మీభూతంసూతతుల్యంచదద్యాత్॥ ౨౦౮॥ భూకూష్మాండైర్వాసరం తద్విమర్ద్యాద్గోళంకృత్వాభూధరేతంపుటేత్తు। చూర్ణంకృత్వానాగవల్లీ రసేనదద్యాదేవంమర్దయిత్వైకమాషం॥ ౨౦౯॥ మధ్వాజ్యాభ్యాంపూర్ణచంద్రం రసేంద్రంపుష్టింవీర్యందీపనంచైవకుర్యాత్। ప్రాయోయోజ్యంపిత్తరోగేగ్రహణ్యామర్శోరోగేపిత్తలేప్రోలయుక్తం। స్త్రీణాంతాపేశాల్మలీనీరయుక్తం మాత్రామానంకాలదేశంవిభజ్య॥ ౨౧౦॥

తా. పాదరసము, గంధకము, పెన్నేరుదుంపలు, తిప్పసత్తు, వీటిని సమభాగములు చేర్చి అతి మధురపురసముతో ఒకదినము మర్దనచేయవలెను. తరువాత చిరుశంఖములు, ముత్యములు, కిట్టభస్మములున్నూ మండూరమున్నూ పాదరసముతో సమానముగా భాగములు పెట్టియేకచూర్ణముచేసి నేలగుమ్మిడి రసముతో ఒకవారము మర్దనచేసి దానిని ముద్దగాజేసి భూధరపుటమునందు పెట్టవలెను దానిని తీసి తిరుగ చూర్ణముచేసి తమలపాకురసముతో ఒకదినము మర్దనచేయవలెను దానిని ఒక మాషమెత్తు తీసితేనెనెయ్యి, వీటి అనుపానముతో యివ్వవలయును. దీనివలన పుష్టి, వీర్యము, దీపనము కలుగును దీనిని తరుచుగా పిత్తరోగమందును గ్రహణియందును మూలశంకయందును ఉపయోగపర్చవలెను. కేవలపైత్యమందు బోళ(బాలింతబోలు)సహితముగా యివ్వవలయును. స్త్రీలకు తాపముగలిగినప్పుడు బూరుగవేళ్లరసముతో యివ్వవలయును. మాత్రపరిమాణము దేశకాలములనెరిగి యివ్వవలెను. ఇది పూర్ణాభ్రకరసము.



## త్రిసుందరరసము.

శుద్ధసూతంమృతంచాభ్రం గంధకంమర్దయేత్సమం। లోహపాత్రేఘృతాభ్యక్తే క్షణమృద్వగ్నినాపచేత్॥ ౨౧౧॥ చాలయేల్లోహదండేన అవతార్యవిభావయేత్। త్రిదినంజీరకక్వాథైర్మాషైకంభక్షయేత్సదా॥ గ్రహణీశాంతిమాయాతి సర్వోపద్రవసంయుతా॥ ౨౧౨॥

తా. పాదరసము, అభ్రకభస్మము, గంధకము ఇవి యన్నియు సమభాగములు గూర్చి నీళ్లతోమర్దించి నెయ్యిపూసిన లోహపాత్రయందుయుంచి మృదువగు యగ్నిచే క్షణమాత్రము పచనము చేయవలెను పచనము చేయునప్పుడు లోహపుకడ్డీతో కలుపవలెనుతర్వాత దానినిదించి జీలకర్రకషాయమునందు మూడుదినములు భావనచేసిన తర్వాత మాషమాత్రప్రమాణముగల ఔషధమును తీసుకుని భక్షించుచుండవలెను(మాషమనగా రెండుగురిగింజలన్నర తూనికగలది) దీనివలన గ్రహణిసంబంధమైన అన్నియుపద్రవములు నశించును.

## మధ్యనాయికాచూర్ణము.

కర్షంగంధకమర్ధపారద యుతంకుర్యాచ్ఛుభాంకజ్జలీం। ద్వ్యేకాంశంత్రికటోశ్చపంచలవణాత్ సార్ధంచకర్షంపృథక్॥ ౨౧౩॥ సార్ధాక్షంద్విపలంవిచూర్ణ్యమసృణంశక్రాశనామ్నిశ్రితాం। ఖాదేచ్ఛాణమతోనుకాంజికపలం మందాగ్నిసందీపనం॥ ౨౧౪॥ స్వేచ్ఛాభోజనతోరసాయనమిదంచూర్ణాదికోపద్రవైః పేయాచ్చాత్రతుకాంజికంవదతిసామధ్యనాయీ యోగినీ ౨౧౫॥ త్రీన్దోషాన్ జ్వరకుష్ఠపాండుజఠరాతీసారకాసక్షయప్లీహార్శోగ్రహణీర్జయేన్మతిబలస్మృత్యాయురోజఃప్రదం॥ ౨౧౬॥ ద్వ్యేకాంశంప్రత్యేకం- సార్ధాక్షంసార్ధకర్షం-ద్విపలంచ॥

తా. గంధకము ౧కర్షమెత్తు పాదరసము అరకర్షముదీనినిఖజ్జలీగానూరిముద్ద చేయవలయును. శొంఠి౨కర్షములు పిప్పళ్లు౨ కర్షములు మిర్యాలు రెండు కర్షములు సైంధపలవణము ౧౻ కర్షము సౌవర్చలవణము ౧౻ కర్షము బిడాలవణము ౧౻ కర్షము, కాచలవణము౧౻ కర్షముసముద్ర లవణము౧౻ కర్షము వీని అన్నిటిమీదను వావిలి వేళ్లచూర్ణము రెండుపలములువేసి, అన్నిటినిమిశ్రమము చేసి ౧శాణమెత్తుదీసి భక్షించవలెను వెంటనే కలిగపలము పుచ్చుకొనవలయును దీనివలన మందాగ్ని, సందీపిత మగును. ఈరసాయనము

పుచ్చుకొనుటకు భోజనము నందు ఇచ్ఛా భోజనము చేయవలయును చూర్ణము పుచ్చుకొనుటయందు కేవలచూర్ణమయ్యేనేని మ్రింగుటకు పద్రవము చేయునుగనుక కలికలిపిగాని నోటవేసుగా బోసికొనిగాని యనుపానము చేయవలయును దీనివలన కుదురునట్టి రోగములు, త్రిదోషములవలనగలుగుజ్వరములున్ను కుష్టరోగములు పాండు రోగ ములున్ను ఉదరరోగములు అతిసారములున్ను కాస, క్షయ, ప్లీహము (ఉబ్బసము) మూలశంక, గ్రహణి, యీరోగములను జయించును బుద్ధివికాశము, బలము, జ్ఞాపకశక్తి, ఆయుష్యము కాంతి, వీనినిగలుగజేయును, (ఇందులోజెప్పియున్న ద్వ్యక్షాంశమనగా౨ కర్షములు అందు చెప్పిన ౩వస్తువులకున్ను, సార్ధాక్షమనెది ౧౼కర్షము. పంచలవణములలో నొక్కొక్క దానికిన్ని ద్విపలం ౨ పలములు వావిలి చెట్టుకున్ను సంబంధించుకొనవలయు నని గ్రంథకారుని యుద్దేశ్యము వ్రాసియున్నది.)

## రసపర్పటిక.

గంధేశకజ్జలీంలోహేద్రుతాం బాదరవహ్నినా। గోమయోపరివిన్యస్త కదలీదళపాతనాత్ ॥ ౨౧౭॥ కుర్యాత్పర్పటికాకారా మస్యరక్తిద్వయంక్రమాత్ । దశకృష్ణాలకంయావత్ ప్రయోగఃప్రహరార్ధితః॥ ౨౧౮॥ తదూర్ధ్వంబహుపూగస్య భక్షణందివసేపునః। తృతీయఏవమాంసాజ్యదుగ్ధాన్యత్రవిధీయతే॥ ౨౧౯॥ వర్జ్యంవిదాహిస్త్రీరంభా మూలంతైలంచసార్షపం। గ్రహణీక్షయకృష్ణార్శః శోథాజీర్ణాదినాశినీ॥ ౨౨౦॥

తా. గంధకము, పాదరసము, కలిపినూరిన ముద్దను లోహమందుంచి ఈ మూటిని రేగుకట్టెలయగ్నియందు గరగించి యీలాగా నొక గోమయరాశి యందొక దోనెవలె చేసి దానిమీద అరటియాకు పరిచి, దానిమీద పోయవలెను దానినొక ప్రమిదెలో నుంచి బిళ్లగాజేసి దానిలోనుండి ౨గురిగింజలయెత్తు మొదలు ౧౦గురిగింజలంత ఎత్తునుదాకా పెంచి ప్రయోగించవలయును అంతకు మిక్కిలి పెంచగూడదు ఈయౌషధమును దినిన తర్వాత అనేకపోకలు నమలవలెను ఇది మొదటిరోజున చేయురీతి. మూడవదినమందు మాంసము, నెయ్యి, పాలు భక్షించవలెనని విధించబడుచున్నది. దీనియందు వర్జింప వలసియున్న వేమనగా విదాహము గలిగించు వస్తువులను తినగూడదు స్త్రీసంసర్గముకూడదు అరటికాయలు, ముల్లంగిదుంప, నూనె, ఆవ, ఇవి; దీనివలన గ్రహణి, క్షయరోగము, నల్లని మూలశంక, నంజు, అజీర్ణము ఇవి కుదురును.



## కనకసుందరరసము.

హింగుళంమరిచంగంధం పిప్పలీటంకణంవిషం। కనకస్యచబీజాని సమాంశంవిజయాద్రవైః॥ ౨౨౧॥ మర్దయేద్యామమాత్రంతు చణమాత్రావటీకృతా। భక్షణాద్గ్రహణీంహంతి రసఃకనకసుందరః॥ ౨౨౨॥ అగ్నిమాంద్యంజ్వరంతీవ్ర మతీసారంచనాశయేత్ । పథ్యన్నందాపయేత్పథ్యం మహాతక్రోదనంచరేత్ ॥ ౨౨౩॥

తా. ఇంగిలీకము, మిర్యాలు, గంధకము, పిప్పళ్లు, వెలిగారం, నాభి, ఇవిసమభాగాలుగూర్చి, వీటిఅన్నిటికిసమముగా శుద్ధిచేసిన యుమ్మెత్తవిత్తులుజేర్చి చూర్ణించి తక్కలివేళ్లరసముతో నొకజాముమర్దించి దానిని శనగగింజలంతలేసి మాత్రలుచేసి భక్షించుటవలన గ్రహణిని నశింపజేయును. ఇంకను అగ్నిమాంద్యమును జ్వరమున్ను అతిసారమును న్ను పోగొట్టును. ఈరోగికి పథ్యము పెరుగుతోకలిపినయన్నము భక్షించవలెను లేదా మంచిచిక్కనిమజ్జిగ పలచగాపోసికొని యన్నమును భక్షింప వలెను. మహాతక్ర మనగా కవ్వముతోచిలుకక చేతితోచేసిన మంచిమజ్జిగ. ఇదేకనక సుందరరసము.

## విజయభైరవరసము.

సూతకంగంధకంలోహం విషంచిత్రకపత్రకం। విడంగరేణుకాముస్తమేలాగ్రంధికకేసరం॥ ౨౨౪॥ ఫలత్రయంత్రికటుకం శుద్ధభస్మతథైవచ। ఏతానిసమభాగాని ద్విగుణోదీయతేగుడః॥ ౨౨౫॥ కాసేశ్వాసేక్షయేగుల్మే ప్రమేహేవిషమజ్వరే। లూతాయాంగ్రహణీమాంద్యే శూలేపాండ్వామయేతథా॥ హస్తపాదాదిరోగేషు గుడికేయంప్రశామ్యతే॥

తా. పాదరసము, గంధకము, లోహము, నాభి, చిత్రమూలము, ఆకుపత్రి వాయువిళంగాలు, రేణుకలు, తుంగముస్తలు, ఏలకులు, గ్రంధితగరము, కుంకుమపువ్వు, కరక్కాయలు, తాడికాయలు, ఉశిరికపప్పు, శొంఠి, పిప్పళ్లు, మిర్యాలు, తామ్రభస్మము, వీనిని సమభాగాలుగూర్చి వీనికిరెట్టింపు పాతబెల్లముజేర్చి గుళికలుగాజేసి యిచ్చితే కాసశ్వాసలు, క్షయగుల్మములు, ప్రమేహము, విషమజ్వరము, లూటియను కురుపుజాతియున్ను గ్రహణియున్ను మాంద్యము శూల, పాండురోగము చేతులుకాళ్లు పట్టుకొనియెడురోగములున్ను శమించిపోవును.

## కణాదిలేహ్యము.

కణానాగరపాఠాభి స్త్రివర్గద్వితయేనచ । బిల్వచందనహ్రీబేరైస్స ర్వాతీసారనుస్మృతః॥ ౨౭॥ సర్వోపద్రవసంయుక్త మపిహంతిప్రవాహి కాం । నానేనసదృశోలేహో విద్యతేగ్రహణీహరః॥ ౨౮॥ త్రివర్గద్విత యంత్రిఫలత్రిమదేసర్వచూర్ణసమం। ఏవంవక్ష్యమాణలోహః ప్రయోగో పిమంతవ్యం॥

తా. పిప్పళ్లు, శొంఠి, చిరిబొద్ది, త్రిఫలములు, త్రిమదములు, (మినుమయారవ రాహములచేదులు) మారేడుగుజ్జు,చందనము, కురువేరు. వీనిని సమభాగాలుచూర్ణముచేసి యి చ్చినట్టయితే సమస్తములయిన యతిసారములున్ను పోవును. ఎన్ని యుపద్రవములతో ను న్నప్పటి కయినను అతిసారములను నివర్తించును. గ్రహణిని హరించువిషయమై దీనితో సమానమైన లేహములేదు ఇందులోచెప్పిన త్రిఫలత్రిమదములు మిగిలిన సర్వవస్తువుల చూ ర్ణము అంతటితో సమానముగా బెట్టవలయును. ఈలాగుననె ముందుజెప్పబోవు లోహప్ర యోగమునందును నెఱుంగునది.

## అర్శోరోగచికిత్స.

### అగ్నిముఖలేహము.

త్రివృచ్చిత్రకనిర్గుండీస్నుహీముండతికాజటాః ।ప్రత్యేకశోష్టపలికా జలద్రోణేవిపాచయేత్ ॥ ౨౬॥ పలత్రయంవిడంగస్య వ్యోషాద్ద్వయం పృథక్పృథక్ । త్రిఫలాయాఃపలాః పంచ శిలాజతుపలంన్యసేత్ ॥ ౨౭॥ దివ్యౌషధిహతస్యాపి వైహంగమహతస్యవా । పలద్వాదశకందేయం రు క్మలోహస్యచూర్ణితం॥ ౨౮ ॥పలైశ్చతుర్వింశత్యావా మధుశర్కరయో రపి । ఘనీభూతేసుశీతేపి దాపయేదవతారితే॥ ౨౯॥ ఏతదగ్నిముఖంనా మ దుర్నామాంతకరంపరం । మందమగ్నింకరోత్యేష కాలభాస్కరతేజ సం॥ ౩౦॥ పర్వతానపిజీర్యంతే ప్రాశనాదస్యదేహినాం । గురువృష్యాన్న పానాది పయోమాంసరసోహితః॥ ౩౧॥ దుర్నామపాండుశ్వయథు కుష్ట ప్లీహోదరాపహం। ననరోగో స్తియంచాపి ననిహన్యాత్తృణాదిదం॥ ౩౨॥ కరీరకాంజికాదీని వర్జయేత్ప్రయత్నతః । భవత్యత్రాన్యథాలోహం దే హేకిట్టంప్రజాయతే॥ ౩౩ ॥ జటామూలంఅర్శఘ్నేతి పాఠేభూమ్యామలకీ క్వాథస్త్వష్టభాగావశేషతః । విడంగాదిప్రక్షేపచూర్ణం । రుక్మ లోహ



కృష్ణలోహం । కాంతలోహవ్యతిరిక్తం। మధుశర్కరయోర్మిళిత్వా చతు ర్వింశతిపలానిపునరపిఘృతమధుభ్యాంలేహ్యం। చూర్ణలోహంపాకవదితిత్రివి క్రమః । సర్వక్రియాఅమృతసారవత్ ॥

తా. తెల్లతెగడ, చిత్రమూలము, వావిలి, చెముడు, బోడసరము, జటామాంసి వీనిని ప్రత్యేకము ౮ దేసిపలములు నీళ్లకాగులో పచనముచేయవలయును. వాయువిళంగా లు 3 పలములు. శొంఠి ౨ పలములు, పిప్పళ్లు ౨ పలములు, మిర్యాలు ౨ పలములు, క రక్కాలు ౫ పలములు, తాడికాయలు ౫ పలములు, ఉశిరికపల్కులు ౫ పలాలు, శిలాజితు ౧ పలము, కృష్ణలోహము, ౧౨ పలములు అనగా కాంతలోహముకాక వేఱొ కభేదమయినది ఇదిదివ్యౌషధి హతునకున్ను పక్షిపోరినవానికిని యుపయోగమునందు జే ర్పవలెను. (అనగా పెట్టు మంగు లోపలనుంచుట)గద్దగాని గుడ్లగూబగాని ఇట్టి పక్షులు నెత్తినవాలిన వాడు బ్రతుకుటదుర్లభమైన రోగము వచ్చును వానికీయౌషధము పనికి వ చ్చును. అనిభావము. పంచదార ౧౨ పలములు తేనె ౧౨ పలములు. ఇదంతయు ఘనీ భవించి ముద్దకట్టినపిమ్మటను దీసి చల్లనిచోట నుంచవలయును. ఇది అగ్నిముఖమని పేరుగ లది. ఇది ముఖ్యముగా మూలశంకలను నివారింపజేయును. మందమైనయగ్నిని అనగా ఆ కలిని అభివృద్ధినొందించును. తినినట్టయినా రాళ్లనైనా జీర్ణింపజేయును. గురుత్వముగల ది పుష్టినిచేసునట్టి అన్నపానాదులు, పాలు, మాంసము ఇది దీనికి పథ్యములు. దీనివలన కుదురునట్టిరోగములు, మూలవ్యాధి, పాండురోగము, ఉబ్బసము, శ్వాస, కుష్టు,పీనస,ఉద రరోగములు నశించును. ఇది భుజించినవాని కేరోగమునునుండదు. ఎట్టిరోగమునైనను తృ ణమాత్రములో బోగొట్టును. దీనిని సేవించువాడు. వెదురుబోడు, గంజి, కలి మొదలైన వి యెంతమాత్రము భుజింపరాదు. వకవేళ వానిని భుజించిరేని యిందలిలోహము ఉదర ములో చిట్టముకట్టును. జటామూలె అర్శఘ్నా అనేపాఠమునందు జటామాంసి, ముల్లంగి, నే లయుసిరిక అనియర్థము చెప్పవలయును. కషాయము ఎప్పుడును ౮వభాగము నీరు నిలవ యుండునట్లు ముందుపోసిననీరును కాచవలయును. మొదటచెప్పిన వాయువిళంగాలుమొ దలయినవస్తువుల చూర్ణమును కషాయములో నుంచవలసినది రుక్మలోహమనగా కాంతలో హవ్యతిరిక్తమయిన లోహవిశేషము, పంచదార తేనెగలిసి ౨౪ పలములు. ఈచూర్ణము లోను లేహపాకము నిమిత్తము నెయ్యి, తేనె, వీనిని యుక్తప్రకారముచేర్చి లేహ్యము గా జేయవలెను. దీనియందు జేయవలసిన కార్యములన్నియు అమృతసారలేహ్యమునందు జెప్పినరీతిగా వంట మొదలయినవి జరిగించవలెను. మునుపుచెప్పిన ఈశ్వరమతలోహమిం దు జేర్పవలయును.

## పీయూషసింధురసము.

శుద్ధంసూతంషడ్గుణాజీర్ణగంధం కాచెపాత్రేవాలుకో యంత్రయోగాత్ । భస్మీకృత్యాయోజయెదత్రహెమ తత్తుల్యాంశంభస్మలోహాభ్రయోశ్చ॥ ౪౩౪॥ సూతాత్తుల్యంగంధకంమేళయిత్వా ఖల్లెమర్ద్యం శూరణస్యద్రవేణ।దంతీముండీకాకమాచీచ భృంగోఽర్కాగ్నీ చైవ సప్తధైషాంరసేన॥౪౩౫॥ క్షిప్త్వాపశ్చాద్ధాన్యరాశౌత్రిఘస్రంచూర్ణంకృత్వామాషమాత్రందదీత । అర్శోరోగెదారుణెచగ్రహణ్యాం శూలేపాండావమ్లపిత్తేక్షయే చ॥ ౪౩౬॥ శ్లేష్మంక్షౌద్రంచానుపానం ప్రశాంతం రోగోక్తంవామాషషట్ప్రయోగాత్ సర్వేరోగాయాంతినాశంజరాయాం కర్షద్వంద్వంసేవనీయంప్రయత్నాత్ ॥ ౪౩౭॥పథ్యందద్యాదమ్లతైలాదియోషిద్వర్జం దేయంసర్వరోగప్రశాంత్యైపుష్టింకాంతింవీర్యవృద్ధింసుదార్ఢ్యంసేవాయుక్తో మానవస్సంలభేత॥

తా. పాదరసము ౧ పాలు గంధకము ౬ పాళ్ళున్ను కలిపికాచకుప్పెయందుంచి వాలుకాయంత్ర మార్గముగా భస్మము చేసి దానియందు హేమభస్మమునున్ను దానితో తుల్యభాగములుగా లోహమును అభ్రకమును సూతమునకు సమానము గంధకము కల్పి ఖల్వమందుంచి అడవి కందదుంపల రసముతో మర్దించదగినది. తర్వాత దంతివేళ్ళు బోడసరము, కామంచి, గుంటకలగర, జిల్లేడు వేళ్ళు, చిత్రమూలము, వీనితో ప్రత్యేకము 7 పర్యాయములుగా భావన చేయ వలయును. తర్వాత దానినితీసి యొకపాత్రమందుంచి 3 దినములవరకు, ధాన్యరాశియం దుంచవలయును, తర్వాత దానినితీసి చూర్ణముచేసి ౧ మాష మెత్తు చూర్ణమును యివ్వవలెను. మూలశంక, దారుణమైనగ్రహణి,శూల,పాండురోగము, ఆంబపైత్యము, క్షయరోగము, వీనియం దీయౌషధము నుపయోగపరుపవలెను, దీని కనుపానమునకు తేనె మిగుల శ్రేష్ఠమైనది, శాంతమైనదియును, రోగోక్త ప్రకారము ౬ మాషముల ప్రమాణ ముపయోగించుటవలన సర్వరోగములు నశించును, ముసలివాడు ౨ మాషముల ప్రమాణమును ప్రయోగించుకొన్న యెడల సుఖముగలుగును. దీనికి పథ్యము పులుసున్ను నూనె ఆవ గుమ్మడి బచ్చలిన్ని వర్జముచేసి మరియివ్వవలెను. స్త్రీ సంసర్గకూడదు సర్వరోగములు శాంతించి దేహమునకు గాంతిన్ని పుష్టిన్ని వీర్యవృద్ధిన్ని దార్ఢ్యమున్ను లభించును.



## షడాననరసము.

వైక్రాంతతామ్రాభ్రకగంధకానాం రసస్యకాంతస్య సమానభాగం చూర్ణంభవేత్తైనషడాననోయం అర్శోరినాశాయచవల్లమాత్రం॥

తా. వైక్రాంతభస్మము, తామ్రభస్మము, అభ్రకము, గంధకము, పాదరసము, కాంతలోహము సమానభాగములు చూర్ణముచేసి యుంచవలెను ఇది షడాననమని పేరుగలరసము. మూలశంకఅనెడు శత్రువునకు నాశనకరమైనది,వల్లమాత్రముకంటె నెక్కువగా సేవించవలదు, అదె సర్వవిధములయిన అర్శలనున్ను పోగొట్టును.

## అర్శకుఠారము.

సూతంతామ్రంమృతంలోహం ప్రత్యేకంచపలత్రయం । త్ర్యూషణంలాంగలీదంతీ చిత్రకంపిబుకంతథా ॥ ౪౪౦॥ ప్రత్యేకంద్విపలంయోజ్యం యవక్షారంచటంకణం। తథాపంచపలాయోజ్యా సైంధవంపలషంచకం॥ ౪౪౧॥ ద్వాత్రింశత్పలగోమూత్రం స్నుహీక్షీరంచతత్సమం। మృద్వగ్నినాపచేత్సమ్యస్థాల్యాంయావత్సుపిండితం । మాషద్వయంయదాఖాదే ద్రసోహ్యర్శఃకుఠారకః॥ ౪౪౨॥

తా. పాదరసము, తామ్రము, లోహభస్మము, ఇవియొక్కొక్కటి 3పలములచొప్పున ౯ పలములు శొంఠిపిప్పలిమిర్యాలు, చెన్నచెర్లగడ్డ, దంతివేళ్లు, చిత్రమూలము, గోగుగింజలు, ఇవియొక్కొక్కటి రెండుపలములచొప్పున ౧౪ పలములున్ను యవక్షారము, వెలిగారము, ఒక్కొక్కటి ౫ పలములచొప్పున ౧౦ పలములున్ను సైంధవలవణము ౫ పలములున్ను వీనినిసమచూర్ణముచేసి 3౨ పలముల గోమూత్రమున్ను జెముడుపాలు 3౨ పలములున్ను ఇవన్నికల్పి యొకపాత్రయందుంచి మృదువయినఅగ్ని చేత అదియంతాముద్దగా గట్టువరకునువండి ముద్దగాజేసియుంచి ౨ మాషముల యెత్తుమందును భక్షించినట్లయితే ఇది అర్శోరోగములను కుఠారమువలె ఖండించును.

## భల్లాతకలోహము.

చిత్రకంత్రిఫలాముస్తం గ్రంథికంచవికామృతా । హస్తిపిప్పల్యపామార్గ దండోత్పలకుఠెరకాః॥ ౪౪౩॥ ఏషాంచతుఃపలాన్భాగాన్జలద్రోణెవిపాచయేత్ । భల్లాతకసహస్రద్వే ఛిన్నాత్త్రైవదాపయేత్ ॥ తేనపాదావశేషేణలోహపాత్రె పచేద్భిషక్ । తులార్థంతీక్ష్ణలోహస్య

ఘృతస్య కుడవద్వయం॥ ౪౪౫॥ త్ర్యూషణం త్రిఫలా వహ్ని సైంధవం విడమా
ద్భిదం। సౌవర్చలం విడంగాని పలికాంశాని కల్పయేత్॥ ౪౪౬॥ కుడవం వృ
ద్ధదారస్య తాలమూల్యాస్తథైవచ। శూరణస్య పలాన్యష్టౌ చూర్ణం కృ
త్వా వినిక్షిపేత్॥ ౪౪౭॥ సిద్ధశీతే ప్రదాతవ్యం మధునః కుడవద్వయం। ప్రా
తర్భోజనకాలేవా తతః స్వాదేముఖావలం॥ ౪౪౮॥ అర్శాంసి గ్రహణీదోష
పాండురోగమరోచకం। క్రిమిగుల్మాశ్మరీమోహాన్ శూలం చాశువ్యపోహతి॥
కరోతిశుక్రోపచయం వలీపలితనాశనమ్। రసాయనమిదం శ్రేష్ఠం సర్వరో
గహరం పరం॥ ౪౫౦॥

తా. చిత్రమూలము, త్రిఫలములు, తుంగముస్తలు, గ్రంథితగరము, చవ్యము, తిప్పసత్తు, గజపిప్పళ్లు, ఉత్తరేణు, కోలజెముడు, గగ్గెరచెట్టువేళ్లు, ఒక్కొక్కటి ౪ పలములచొప్పున భాగములేర్పర్చి లోహపు నీటికాగులో వేసి కషాయము కాచవలయును. ౨౦౦౦ నల్ల జీడిగింజలు చితగగొట్టి ఆనీటికాగులోనే వేయవలయును. ఇదంతయును నాల్గోవంతుమిగులునట్లుగా కషాయమును సిద్ధపరచవలయును. తరువాతను తీక్ష్ణలోహము తులంనరమున్ను నెయ్యి శేర్లు ౨న్ను పోసియుంచి దానియందు క్రింద వ్రాసినవస్తువులను చూర్ణము చేసి దానిని పోయవలయును.

శొంఠి ౧ పలము, పిప్పళ్లు ౧ పలము, మిర్యాలు ౧ పలము, !కరక్కాయలు ౧ పలము, తానికాయలు ౧ పలము, ఉశిరికపప్పు ౧ పలము, చిత్రమూలము, ౧ పలము, సైంధవలవణము, ౧ పలము, నేలతంగేడువేళ్లు ౧ పలము, సౌవర్చలవణము ౧ తులము, వాయువిళంగాలు ౧ పలము, ఈవస్తువులున్ను బొద్దివేళ్లు ౧ శేరున్ను నేలతాడిగడ్డల చూర్ణము శే ౧ న్ను అడవికందపలములు ౮న్ని ఇవన్నియు నేకచూర్ణముగా మెత్తనగాజేసి దానియందుపొయ్యవలెను. అదియంతయు ముద్దపాకమై చల్లారినతరువాత శే ౨ ర్లు తేనెను పోయవలయును. ప్రాతఃకాలమునందుగాని భోజనకాలమునందుగాని భక్షించవలెను, ఉశిరికకాయంతముద్దను భక్షించవలయును దీనివలన మూలశంకలు, గ్రహణి, దోషము, పాండురోగము, అరోచకము, క్రిమిశూల, గుల్మము, మూత్రకృచ్ఛ్రము, మోహము, శూల ఇవన్నియును హరించును, శుక్లవృద్ధియగును, ముదిమిహరించును. ఈరసాయనము ముఖ్యముగా మూలశంకకైనను దానిని వినియోగపర్చుకున్నేర్పతిని బట్టి చాలారోగములు కుదుర్చును.

## నిత్యోదితరసము.

మృతసూతాభ్రలోహార్క విషంగంధం సమంసమం। సర్వతుల్యంచ



భల్లాత ఫలమేకత్ర చూర్ణయేత్॥ ౪౫౧॥ ద్రవైశ్శూరణకందోత్థైః ఖల్వే
మర్ద్యం దినత్రయం। మాసమాత్రం లిహేదాజ్యైః రసశ్చార్శాంసి నాశయే
త్॥ ౪౫౧॥ రసోనిత్యోదితోనామ గుదోద్భవకులాంతకృత్। హస్తేపాదేము
ఖేనాభౌ గుదేవృషణయోస్తథా॥ ౪౫౨॥ శోథోహృత్పార్శ్వశూలంచ
యస్యాసాధ్యోర్శసోహిజః। అసాధ్యస్యాపికర్తవ్యా చికిత్సా శంకరోదితా॥

తా. రసభస్మము, అభ్రకము, లోహము, తామ్రము, నాభి, గంధకము ఇవన్ని సమభాగములు, అన్నిటితో సమానభాగము నల్లజీడిగింజలున్ను ఇవన్ని ఏకచూర్ణముగా జేయవలెను. ఈచూర్ణమును ఖల్వమందుంచి అడవికందరసముతో మూడుదినములు మర్దించవలయును, దీనిని ఆవునెయ్యి అనుపానముతో నెలదినములు సేవించవలయును మూలశంక సంబంధమైన మొలకలు, మొలలు, మొదలయినవి నశించును, నిత్యోదితమనెడి యీరసమువలన గుదసంబంధమైన యన్ని జాడ్యములు నివర్తియగును, ఇంతియగాక హస్తమునందు పాదమునందు ముఖమునందు నాభియందు గుదమునందు అండములందును గలిగిన వాపున్ను హృదయమందున్ను పార్శ్వములందును గలిగెడు శూలలనున్న మూలశంక సంబంధమైన యసాధ్యములయిన యేజబ్బులనైనను ఇది యమోఘముగా కుదుర్చును అసాధ్యములైన వానికయినను దీనివలన చికిత్స జర్గించవలయునని శంకరుడు స్వయముగా జెప్పెను.

## చక్రబద్ధము.

దినత్రయం గంధసమం రసేంద్రం విమర్దయేచ్ఛ్వేతవసుద్రవేణ। తా
మ్రస్య చక్రేణ నిబధ్య వహ్నౌ హరీతకీ భృంగరసైర్విమర్ద్య॥ ౪౫౪॥ కటు
త్రయేణాస్య దదీత గుంజాద్వయం మరుత్పాయురుజః ప్రశాంత్యై॥ ౪౫౫॥

తా. గంధకము, పాదరసము సమభాగాలు పెట్టి తెల్లజిల్లేడు వేళ్ళరసముతో (లేదా తెల్లబక పుష్పమురసముతో) 3 దినములు అనగా ౨౪ జాములు మర్దన చేయవలెను, దానిని రాగిచక్రమందు బంధించి, చిత్రమూలము, కరక్కాయపల్కులు, గుంటకలగరరసములతో మర్దించవలెను, ఇట్లు సిద్ధపర్చబడిన యీయౌషధము ౨ గురిగింజలయెత్తుగా తూచి త్రికటువులయొక్క రసములోగాని కషాయముతోగాని యివ్వవలయును, దీనివలన గుదసంబంధమైన వాయురోగములు శాంతించును.

## చంద్రప్రభాగుళిక.

క్రిమిరిపుదహనవ్యోష త్రిఫలామరదారుచవ్యభూనింబం। మా

గఢిమూలంయుక్తం సశఠివచం మాక్షికంచైవ ॥౨౧౬॥ లవణక్షారనిశా యుగకుస్తుంబురుగజకణాతివిషాః । కర్షాంశకాన్యేవసమాని కుర్యాత్ పలాష్టకంచాశ్మజతోర్వివదధ్యాత్ ॥౨౧౭॥ నిష్పత్రశుద్ధస్యపురస్యధీమాన్ పలద్వయంలోహరజస్తథైవ । సితాచతుష్కంపలమత్రవంశ్యా నికుంభకుంభత్రిసుగంధియుక్తం ॥౨౧౮॥ చంద్రప్రభేయం గుడికాప్రయోజ్యా అర్శాంసినిర్ణాశయతేషడేవ ।

తా. వాయువిళంగాలు, చిత్రమూలము, శొంఠి, పిప్పళ్లు, మిర్యాలు, కరక, తాడియు శిరికలు, దేవదారువేళ్లు, చవ్యము, నేలవేము, పిప్పలికట్టె, తుంగముస్తలు, కచోరము, వస, హేమాక్షికము, సైంధవసౌవర్చల లవణములు, యవక్షారసర్జక్షారములు, ౨న్ను, పసుపు, కస్తూరిపసుపు, ధనియాలు, పెద్దపిప్పళ్లు, అతివస, ఇవన్ని కర్షము కర్షమెత్తుచొప్పున సమభాగములు గూర్చవలయును. శిలాజితు ౮ పలములు నిలుపవలయును. తర్వాతశుద్ధిచేసి పత్రములేనియట్టు చేసినగుగ్గిలమును ౨ పలములున్ను లోహభస్మము ౨ పలములున్ను, నేలతాడి ౪ పలములున్ను తవాక్షీరి, దంతిచెట్టువేళ్లు, తెల్లతెగడయున్ను సుగంధిత్రయమున్ను వీనితోగలిపి చూర్ణము చేయవలెను. ఇవి యొక్కొక్కటి పలము చొప్పున నుండవలయును. వీనినన్నిటిని ఏకగ్రీవముగా చూర్ణముచేసి యుంచవలయును దీనిని గుళికలుచేయగ, దీనికి చంద్రప్రభయని పేరుగల గుళికయగును. ఇది ౬ విధములయిన యర్శోరోగములను నశింపజేయును.(ఇంకను దీనివలన నెమ్మదిపడి సుఖముగలిగించు రోగములు ఏవనగా.)

భగంధరంపాండుకకామలాశ్చ నిర్ణాశవహ్నేఃకురుతేచదీప్తిం । హన్త్యామయాన్పిత్తకఫానిలోత్థాన్ నాడీగతేమర్మగతేవ్రణేచ॥గ్రంధ్యర్బుదే విద్రధిరాజయక్ష్మమెహేభగాఖ్యేప్రబలేచయోజ్యా । శుక్రక్షయేచాశ్మరిమూత్రకృచ్ఛ్రి శుక్రప్రవాహేష్వుదరామయేచ ॥ భక్తస్యపూర్వంసతతంప్రయోజ్యా తక్రానుపానంత్వథమస్తుపానం ॥ ఆజోరసోజాంగలజోరసోవా పయోథవాశీతజలానుపానం । బలేననాగస్తురగోజలేనదృష్ట్యా సుపర్ణశ్రవణేవరాహః ॥ వలీపలితనిర్ముక్తో వృద్ధోపి తరుణాయతే ॥ నపానభోజ్యేపరిహారమస్తి నశీతవాతాతపమైథునేషు । శంభుం సమభ్యర్చ్యచహృత్ప్రసాదే నాప్తోగుడోచంద్రసమాప్రసాదాత్ ॥౨౬౭॥



తా. భగంధరము పాండురోగము కామిలరోగము అగ్నిమాంద్యము పైత్యరోగము శ్లేష్మజాతి వాయురోగము నాడీవ్రణము మర్మవ్రణము గ్రంధులు అర్బుదములు విద్రధి రాజయక్ష్మ మేహారణము శుక్లనష్టము శిలామేహము మూత్రకృచ్ఛ్రము ఉదరరోగము ఈరోగముల నన్నిటిని హరించును. మఱియు నీయౌషధమును భోజనముచేయబోవునప్పుడు భోజనముకంటె ముందుగా పుచ్చుకొనవలయును దీనికనుపానముగా మజ్జిగ నివ్వవలయును పెరుగుమీది తేటనైనా పుచ్చుకోవలెను. మేకమజ్జిగయైనను గొఱ్ఱెమజ్జిగయైనను పాలయినను చల్లని నీళ్ళయినను అనుపానముగా బుచ్చుకోవలెను. దీనివలన నేనుగంతబలముగలిగి గుఱ్ఱమంత సత్తువ త్వరగలిగి కనుదృష్టికి గరుడుని యంతవాడై వినికికి వరాహమంతవాడై యుండును. మఱియు ముదిమివలన గలిగిన ముడతలుతీరి శరీరము దారుఢ్యము గలుగును వృద్ధుడైనను తరుణుని వలెనగును. పథ్యమేదియునులేదు. పానభోజ్యములయందు విడువదగినదిలేదు శీతవాతాతపమైధునములయందును విడువదగినదిలేవు. అయితే ఔషధసేవారంభమునందు పరమేశ్వరుని పూజించి హృదయమునందు నిర్మలత్వముగ నునిచికొని యీగుళికసేవించగా చంద్రసమానకాంతిగలవాడై సుఖించును. చంద్రప్రభాగుళిక యోగమందు చెప్పిన మాక్షికశబ్దమునకు హేమాక్షికములు చేర్చవలెను.

## అభ్రమాక్షికం స్వర్ణమాక్షికం.

వ్యా॥ యుగశబ్దస్య త్రిష్వేవసంబంధః, తేన సైంధవసౌవర్చలే, యవక్షారసర్జికాక్షారౌ, హరిద్రాదారుహరిద్రే, కించ దశమూలక్వాథే చతుర్గుణేడశిష్టే, పత్రాదిరహితనిరవకరగుగ్గులుం, ప్రక్షిప్య ఆలోడ్యవస్త్రపూతంవిధాయ, ప్రచండాతపేవిశోష్య, పిండితగుగ్గులోః పలద్వయం, సితాచతుష్కమితి పలచతుష్కం,నికుంభోదంతీ;కుంభస్త్రివృతా;ఏతయోఃప్రత్యేకం ఫలమేకం,ఛాయాశుష్కవటీకార్యా.ఇయం చంద్రప్రభాగుడికా॥

తా. ఈ యోగమునందు సందేహములకు నుత్తరములు యుగశబ్దమన్నందువలన లవణములు రెండేగ్రహించవలెను. అవిసైంధవలవణము, సౌవర్చలలవణములు మాత్రమె క్షారములలో యవక్షారసర్జక్షారములు రెండున్ను పసపు కస్తూరిపసుపులు, ఇంతేకాగుండా దశమూల కషాయమునందు నాలుగు రెట్లుశేషముగానున్న దానిలో రేకులులేకుండామాలిన్యములేకుండా నున్నగుగ్గిలమునుంచివేసి కలియపెట్టి వడియబోసి తీవ్రాతపమునందు ఎండబెట్టి తరువాత గుళికలుచేయుట చూర్ణముచేసిన గుగ్గిలము రెండు పలములు, సితాచతుష్కమనగా నేలతాడి నాల్గుపలములు నికుంభమనగా దంతిచెట్టు, కుంభమనగా తెల్లతెగడ, ఈరెంటికిని ఒక్కొక్కపలము, ఇవన్ని నీడనెండించి వటుకలుచేయవలెను.

## అథా జీర్ణాధికారః.

### క్రవ్యాదయోగము.

ద్విపలం గంధకం శుద్ధం ద్రావయిత్వా వినిక్షిపేత్ । పారదం పలమానేన మృతశుద్ధాయసీ పునః ॥ తేన మానేన సంమిశ్ర్య పంచాంగుళదళే క్షిపేత్ । తతోవిచూర్ణ్య యత్నేన నిక్షిప్యా యసపాత్రకే ॥ చుల్ల్యాం నివేశ్య యత్నేన జ్వాలయే న్మృదునానలమ్ । ప్రస్థమాత్రం రసం సమ్యక్ జంబీరస్య ప్రయోజయేత్ ॥ సంచూర్ణ్య పంచకోలోత్థైః కషాయై స్సామ్లవేతసైః । భావనాఖలు దాతవ్యాః పంచాశత్ప్రమితా స్తథా ॥ భ్రష్టటంకణచూర్ణేన తుల్యేన సహమేళయేత్ । తదర్థం కృష్ణలవణం సర్వతుల్యం మరీచికమ్ ॥ స ప్తథా భావయే త్పశ్చాత్ చణకక్షారవారిణా। తతస్సంశోష్య సంపిష్య కుప్యాస్తు జఠరే క్షిపేత్ ॥ అత్యర్థ గురుమాంసాని గురుభోజ్యాన్యనేకశః । భక్షిత్వా కంఠపర్యంతం చతుర్వల్లమితం రసమ్॥ పట్వమ్లతక్రసహితం పిబే త్తదనుపానతః । క్షిప్రం తజ్జీర్యతే భుక్తం జాయతే దీపనం పునః ॥ రసః క్రవ్యాద నామాయం ప్రోక్తో మంథాన భైరవైః । సింహళక్షోణి పాలస్య బహుమాంసప్రియస్యచ ॥ దిష్టోగ్రే మాసమాసాద్యై ర్భైరవానందయోగినా । కుర్యా ద్దీపన ముద్ధతంచ పవనం దుష్టామయోచ్ఛోషణం తుండస్థౌల్యనిబర్హణం గదహతిం శూలార్తి శూలాపహమ్ । గుల్మప్లీహవినాశనం లఘుభుజాం విధ్వంసనం స్రంసనం వాతగ్రంథి మహోదరాపహరణం క్రవ్యాదనామారసః ॥ ౨౭౨ ॥

తా. శుద్ధిచేసినగంధకము ౨ పలములును కరగించియుంచవలెను. ౧ పలము పాదరసమున్ను ౧ పలము లోహభస్మమున్ను కలిపి ఆముదపాకులలో పొదిగియుంచవలెను, తర్వాత ప్రయత్నపూర్వకముగా చూర్ణముచేసి యొక యినుపపాత్రయం దుంచవలయును. దానిని పొయ్యియందుంచి మృదువైన యగ్నిని మృదువుగా మంటవేయుచు పచనముచేసి ప్రస్థప్రమాణమైన నిమ్మపండ్లరసమును దానిలో పోయవలయును (అనగా మానెడు) తర్వాత పంచకోలముల కషాయములచేతనున్ను పుల్ల ప్రబ్బలిరసముచేతనున్ను ౫౦ సార్లు భావనచేయవలయును. తరువాతను వేయించినవెలిగారముయొక్క చూర్ణమును పైన చెప్పియున్న చూర్ణ ప్రమాణముగానుంచి కలపవలెను దానిలో సగము సైంధవలవణము చూర్ణము



గలుపవలయును ఈ అన్నిటితో సమానముగా మిరియముల చూర్ణమునుచేసి, శనగలను కడిగిననీళ్లతో నేడుపర్యాయములు భావనచేసి యెండించి నూరి కుప్పెయొక్కలోపలను వేసి యుంచవలెను. దీనివలన గలుగుగుణములు మిక్కిలి గురుత్వముగలిగించు మాంసములను గురుత్వముగలిగెడు భోజనమున్ను అనేకములుగా కంఠ పర్యంతము భక్షించినను నీ యౌషధము ౪ వల్లములమాత్ర ముపయోగించెనేని భక్షించినదంతయు జీర్ణమై వెంటనే ఆకలి కలుగును, ఇది క్రవ్యాదరసమని మంథానభైరవులనే వారిచేత చెప్పబడినది. సింహళదేశపురాజు మిక్కిలి మాంసభక్షణప్రియుడై యుండెను వానివలన నాతని కజీర్ణవ్యాధి సంభవింపగా నాతని కారోగ్యము నిమిత్తము భైరవానందయోగిచేత నీ యౌషధముపదేశింపబడినది. మాసమాసములకు నీ యౌషధ ముపయోగపర్చువాడై యుండెను. దీనివలన నివారించురోగములు అధికమైన వాయువులను హరించును మందమునణంచును, దుష్టరోగముల నణంచును శరీరస్థూలత్వమును వదలించును, ఉదరరోగములను పోగొట్టును. శూలసంబంధమైన బాధలను శూలలనుగూడ నివారించును. గుల్మమును,ప్లీహమును సంబంధించిన రోగము నశింపజేయును,లఘువుగా భక్షించువారికి బాధకమై యుండును కావున నీ యౌషధము సేవించువారు కడుపునిండగా నింక నెక్కువగా భుజించియుండవలెను వాత సంబంధమైన కురుపులు కణుతులు మొదలైన వానినిన్ని మహోదరమనెడి రోగమునున్ను నపహరించును క్రవ్యాదరసమని దీనికి సార్థకమయిన నామధేయమై యున్నది.

ఈక్రవ్యాదరసమును రామరాజవైద్యుండు వేఱొకతీరుగా వ్రాసెను.

పలంరసస్యద్విపలం వలేస్స్యాచ్ఛుద్ధాయసీచార్ధపలప్రమాణా । సంచూర్ణ్యసర్వంద్రుతమగ్నియోగా దేరండపత్రేషునివేశనీయం ॥ పిష్ట్వాథతాంపర్పటికాంవిధాయ లోహస్యపత్రేమరపూతమస్మిన్ । జంబీరజంపక్వరసంపలాని శతంతలేస్యాగ్నిమథాల్పమాత్రం ॥ జీర్ణైరసేభావితమేతదేత్తై స్సుపంచకోలోద్భవవారిపూరైః । సవేతసామ్లైశ్శతమత్రయోజ్యాం సమంరజష్టంకణజంసుభృష్టం ॥ బిడంతదర్ధంమరిచంసమంచ తత్స ప్తధార్ద్రిచణకామ్లవారా । క్రవ్యాదనామ్నా భవతిప్రసిద్ధో రసస్తుమంథానకభైరవోక్తః॥ మాషద్వయంసైంధవతక్రపీత మేతస్యధనైః ఖలుభోజనాంతే। గురూణిమాంసానిపయాంసిపిష్ట కృతానిసేవ్యానిఫలానియోగాత్ । మాత్రాతిరిక్తాన్యపిసేవితాని యామద్వయాజ్జారయతిప్రసిద్ధః॥ ౨౭౩॥

తా. పాదరసము పలము గంధకము రెండుపలములు లోహభస్మము అరపలము దీనిని చూర్ణముచేసి అగ్నిశిఖవలనకరిగి ముద్దకాగా ఆముద్దను ఆముదపుఆకులలోపొదిగియుం

చవలయును. కొంతసేపు అయినతరువాత దానినినూరి ఒక లోహపాత్రమందు యుంచి దానిలోనిమ్మపళ్లరసము నూరుపలములుపోసి ఒకపొయిమీద పెట్టి కొద్దిపాటు శగచేతను కాపవలెను. ఆరసమంతయు జీర్ణమైనతరువాత దానిని పంచకోలకషాయముల చేతనున్నూ పుల్లప్రబ్బలిరసము చేతనున్నూ నూరుపలములరసముగాచేసి అందులోపోయవలెను ఆరసము కూడాయి ంకినతరువాత మొదటిముద్దతో సమానమైన వేయించిన వెలిగారపుపొడుమున్నూ దానిలోసగము బిడాలవణమున్నూ రెండిటితో సమానము మిరియములున్నూ చూర్ణముచేసి యేడుపర్యాయములు శనగపులుసుతో భావనచేసి ఆపైముద్దతో కలుపవలెను. ఇదేక్రవ్యాది అనేరసమని మంథానకభైరవుడు చెప్పెను. ఈఅవుషధమును రెండుమాషములయెత్తు తీసి సైంధవలవణముకలిసినమజ్జిగతో భోజనానంతరము పుచ్చుకొనవలయును. అభోజనము గురుత్వముగలమాంసములును పాలుపిండివంటలు అరటిపళ్లు మొదలయినఫలములు తన భోజనపరిమాణముకంటె యెక్కువగాభుజించినప్పటికిని రెండుజాములలో సంపూర్ణముగా జీర్ణమును చేయును.

## క్రిమిఘాతినీగుళిక.

రసగంధాజమోదానాం క్రిమిఘ్నబ్రహ్మబీజయోః। ఏకద్విత్రి చతుః పంచ తిందోర్బీజస్యషట్కమాత్॥ సంచూర్ణ్యమధునాసర్వం గుడికాం క్రిమిఘాతినీం।ఖాదేత్ పిపాసుస్తోయంచ ముస్తానాం క్రిమిశాంతయే । ఆఖుపర్ణీకషాయంచ పిబేచ్చానుసశర్కరం॥ ౮౭౫॥

తా. పాదరసముఒకపాలు గంధకము రెండుపాళ్లు వాము మూడుపాళ్లు వాయువలవంగాలు నాలుగుపాళ్లు మోదుగమాడలు అయిదుపాళ్లు తుమికీగింజలు ఆరుపాళ్లు ఇవియన్నియు చూర్ణముచేసి అవియన్నియు తేనెతో గుళికలుచేసి దానినినమలి తుంగముస్తరసమును పుచ్చుకొనవలెను. తరువాత ఎలుకచెవిచెట్టుకషాయమును పంచదారతో పుచ్చుకొనవలెను. దీనివలన కడుపునందుగలపురుగులు నశించును.

## అజీర్ణకంటకరసము.

శుద్ధసూతం విషంగంధం సమంసర్వంవిచూర్ణయేత్ । మరిచం సర్వతుల్యాంశం కంటకార్యాఫలద్రవైః॥ మర్దయేద్భావమేత్సర్వమేకవింశతివారకం । వటీంగుంజాత్రయంఖాదే త్సర్వాజీర్ణప్రశాంతయే॥ అజీర్ణకంటకస్సోయం రసోహంతి విశూచికాం॥ ౮౭౬॥



తా. పాదరసము నాభి గంధకము ఈమూడుసమభాగములు చూర్ణము చేయవలెను. ఈఅన్నిటితో సమానభాగము మిరియములు ఇవియన్నియు ఏకచూర్ణముచేసి నేలములకాయల రసముతో మర్దనచేయవలెను అటుల మర్దనచేసినదానిని ఆరసముతోడనే యిరువదియొక పర్యాయము భావనచేయవలెను. తరువాత దానిని మూడుగురిగింజలయెత్తుమాత్రను చేసుకొని సమస్త అజీర్ణములుపోవుటకొరకు పుచ్చుకొనవలయును ఇది అజీర్ణకంటకరసము. దీనివల్ల అన్ని అజీర్ణములు పోవుటయే గాక విశూచిజాడ్యమున్నూ పోవును.

## హుతాశనరసము.

గంధేశటంకాశ్చైకైకా విషమత్రతిభాగకం। అష్టభాగంతుమరిచం జంభాంభోమర్దితందినం॥ తద్వటీంముద్గమానేన కృత్వాద్రేణప్రయోజయేత్ । శూలారోచకగుల్మేషు విశూచ్యాంవహ్నిమాంద్యకే। అజీర్ణసన్నిపాతాది శైత్యజాడ్యేశిరోగదే॥ ౮౭౭॥

తా. గంధకము పాదరసము వెలిగారము ఒక్కొక్కభాగము నాభిమూడుభాగములు మిరియములు ఎనిమిదిభాగములు ఇవి యన్నియు చూర్ణముచేసి నిమ్మపళ్లరసముతో ఒక్కదినము (అనగా యెనిమిదిజాములు)మర్దించవలెను. అది పెసరగింజలంత మాత్రలుచేసి శూలలయందు అరోచకమందు గుల్మములయందు విశూచియందు ఆకలిమందమందు అజీర్ణమందు సన్నిపాతము మొదలయిన శైత్యజాడ్యములయందు శిరోబాధయందును అల్లపురసముతో ప్రయోగించవలెను.

## అమృతగుళిక.

కుర్యాద్గంధ విషవ్యోషత్రిఫలాపారదైస్సమైః । భృంగాబు మర్దితైర్ముద్గమాత్రామృతవటీంశుభాం।అజీర్ణశ్లేష్మవాతఘ్నీందీపనీం రుచివర్ధనీం.

తా. గంధకము నాభి పాదరసము శొంఠి పిప్పలి మిరియాలు కరకతాడివుసెరికలు ఇవి యన్నియు సమభాగములు చూర్ణముచేసి గుంటకలగరరసముతో మర్దనచేయవలెను. దీనిని పెసరగింజ ప్రమాణముగాతీసి పుచ్చుకున్న పక్షమున అజీర్ణవాతమును శ్లేష్మవాతమును పోగొట్టి జఠరాగ్నిని వృద్ధిపరచి రుచి గలుగజేయును.

## అగ్నికుమారరసము.

టంకణం రసగంధౌచ సమంభాగ త్రయంవిషాత్ । కపర్దశంఖౌత్రిణవౌవసుభాగంమరీచకం।దినంజంభాంభసాపిష్టం భవేదగ్నికుమారకః

విశూచీ శూలవాతాది వహ్నిమాంద్యేద్విగుంజకః । అజీర్ణసంగ్రహాణ్యాంవా ప్రయోజ్యోయం నిజౌషధైః॥ ౪౮_౨॥

తా. వెలిగారము పాదరసము గంధకము ఈమూడు సమభాగములు నాభి మూడు భాగములు గవ్వభస్మముమూడు భాగములు శంఖభస్మము తొమ్మిది భాగములు మిరియాలు యెనిమిది భాగములు ఇవియన్నియు ఒకదినము నిమ్మపళ్ళరసముతో మర్దించవలెను. ఇది అగ్నికుమారక రసము దీనిని రెండు గురిగింజలయెత్తు ఔషధమును తీసుకొని విశూచియందు శూలలయందు వాతాదులయందు అగ్నిమాంద్యమందు అజీర్ణమునందు గ్రహణియందు వాటివాటికితగిన అనుపానములతో యివ్వవలయును.

## అగ్నిజననీరసము.

పలైకం మూర్ఛితంసూతం మరిచంహింగు జీరకం।ప్రతికర్షంవచాంశొంఠింతత్సర్వంమార్కవద్రవైః ॥ దినంపిష్ట్వాలిహేన్మాషం మధునావహ్నిదీప్తయె।కర్షైకం భక్షయేచ్చాను దాడిమంనాగరంగుడైః॥౪౮౪॥

తా. మూర్ఛితమైన పాదరసము ఒకపలము మిరియములుఒకపలము ఇంగువ జీలకర్ర వస శొంటి (ప్రతికర్షము)వీటిన్ని సమభాగములుచేసి గుంటకలగరాకు రసముతో ఒకదినము మర్దనచేసి ఆఅవుషధమును ఆకలిపుట్టెకొరకు తేనెతోటి నాకవలయును దాని తరువాత దానిమ్మపండు శొంఠి బెల్లము ఇవియన్నియు కర్షమెత్తు తినవలెను.

ధాన్యాభ్రంసూతకంతుల్యం మర్దయేన్మారికద్రవైః॥ దినైకంతిలకల్కేన పటంలిప్త్వాథవర్తికాం । కృత్వైవతస్యాతైలేన విలిప్యచపునఃపునః। ప్రజ్వాల్యతామధఃపాత్రే సతైలఃపారదఃపచేత్ ॥ సదినంభూధరేపక్వో భస్మీభవతినాన్యథా । యోగితోరసయోగేశ తత్తద్రోగహరోభవేత్ ॥ మర్దనంతప్తఖల్లేస్య విశేషాదగ్నికారకః॥ ౪౮౮॥

తా. ధాన్యాభ్రకమునున్ను పాదరసమునున్ను సమభాగాలుగా గూర్చి వేపచెక్కరసముతో ఒక దినముమర్దించి నువ్వులు నీళ్లతో నూరి పిండిలాగున జేసి దానితో నొక గుడ్డకు పూతపూసి ఆరించి దాని నొకవత్తిగా జేసి నువ్వులనూనెతోడనే దాని మీద తరుచుగా పూసి,దానిని మండింపజేసి దానిక్రింద నొకపాత్రలో ధాన్యాభ్రకమును పాదరసమును కలిపివేపచెక్క రసముతో నూరినముద్దనుంచి యుండవలెను ఈ వెలిగెడు దీపమువలన గుడ్డకురాచిన నువ్వుల పిండి కరిగి ఆ అడుగు పాత్రలో నూనె యయిపడును. అట్టి నూనె కలపిన పాదరసమును భూధరపుటమందు నొక దినము పాకముకాగా, రసము



భస్మమై నిలుచును ఇంకొక్కవిధము భస్మము చేయుటకులేదు. ఇట్టి యోగము వలన యోగము చేయబడిన భస్మమునే యాయారోగముల కుపయోగ పర్చుకొనవచ్చును. దీని యొక్క మర్దన ముతప్తఖల్వమందు చేసిరేని అగ్ని విశేషముగలుగజేయును అగ్నిఅనగా ఆకలియని యెఱుగునది.

అత్రప్రకరణేవక్ష్యేశుద్ధ సూతస్యమారికాః। ఓషధీర్వ్యాస్సమస్తావా వ్యస్తావాష్టాదశోత్తరాః ॥ యోజితాఘ్నంతిదేవేశి సూతంగంధంవినాపితాః ।

తా. ఓ పార్వతీ! ఈప్రకరణమునందు, శుద్ధసూతమునకు మారకములైన యోషధులను జెప్పుచున్నాను. ఈచెప్పెడి యోషధులన్నియు గలిపిగాని ఒక్కొక్కటిగాగాని యీ ౧౮ టి కంటెతక్కువ లేకుండా గంధకము లేకపోయినను పాదరసమును మారకము చేయును. అవియే వేవియనగా,

మేఘనాదోవజ్రవల్లీ దేవదాళీచచిత్రకం। బలాముండీజయంతీచ కర్కోటీతుంబికాతథా ॥ కటుతుంబీకందరంభా కంధవారణశుండికా । కోషాతక్యమృతాకందం కన్యకాచక్రమర్దకం ॥ బ్రహ్మబీజంచభూధాత్రీ నాగవల్లీవరీతథా। స్నుహ్యర్కదుగ్ధంతులసీ ధుత్తూరోగిరికర్ణికా ॥ సూర్యావర్తఃకాకమాచీ గుంజానిర్గుండికాతథా। లాంగలీసహదేవీచ గోక్షురంకాకతుండికా ॥ జాతీలజ్జాళుపటుకే హంసపాదభృంగరాజకం। గోపాలాపుటమేతాభి ర్వజ్రమూషాగతంచరేత్ ॥౪౯౪॥

తా. రసమారకౌషధులు, ౧ చిత్తివేళ్లు, ౨ నల్లేరు, ౩ దేవతాళము ౪ చిత్రమూలము ౫ ముత్తవపులగమువేళ్లు, ౬ బోడరసము, ౭ తక్కిలిచెట్టు, ౮ డావుడంగివేళ్లు ౯ సారవేళ్లు, ౧౦ చేదానపవేళ్లు, ౧౧ అడవికంద, ౧౨ అరటిదుంపలు, ౧౩ ముల్లంగి దుంప, ౧౪ చేదుబీర, ౧౫ తిప్పతీగవేళ్లు, ౧౬ గూడపాల, ౧౭ చక్రవర్తివేళ్లు, ౧౮ ప్రొద్దు తిరుగుడుచెట్టువేళ్లు, ౧౯ కామంచివేళ్లు, ౨౦ గురిగింజచెట్టువేళ్లు, ౨౧ వావిలివేళ్లు, ౨౨ చెన్నచెఱువువేళ్లు, ౨౩ సహదేవివేళ్లు, ౨౪ పల్లేరువేళ్లు, ౨౫ కాకిదొండదుంప, ౨౬ జాజివేళ్లు, ౨౭ అత్తిపత్తవేళ్లు, ౨౮ చేదుపొట్ల, ౨౯ హంసపాదిఆకు ౩౦ గుంటకలగర, ౩౧ మోదుగమాడలు, ౩౨ నేల యుశిరికసమూలం, ౩౩ తమలపాకులు, ౩౪ శతావరి, ౩౫, జెముడుపాలు, ౩౬ జిల్లేడుపాలు, ౩౭ తులసి, ౩౮ ఉమ్మెత్త ఆకు,౩౯ దింటెనవేళ్లు ౪౦ గొల్లజిడ్డుతీగ, ఈ అన్నిటితోను మర్దించి వజ్రమూషయందుంచి పుటము

పెట్టవలెను అన్ని సంప్రాప్తముకాకపోతే వీనిలో నెవ్వియైన ౧౮ కంటె ఎక్కువగా వస్తువులు సంపాదించి అన్ని కల్పిగాని ఒక్కొక్కటిగా గాని మర్దించిమరీ పుటము పెట్టవలెను.

## వజ్రమూషావిధి.

గ్రావాదగ్ధాస్తుషాదగ్ధా దగ్ధావల్మీకమృత్తికా। లోహకిట్టంతుషు స్సార్ధ మజాక్షీరేణమర్దయేత్ ॥నృకేశశణసంయుక్తా వజ్రమూషాశతక్రూతిః॥

తా. కాల్చినరాళ్లున్ను కాల్చినయూకయున్ను కాల్చినపుట్టమన్నున్ను ఇనుపచిట్టెయున్ను పొడుముగా గొట్టి మేకపాలతో రెండుజాములు మర్దించవలెను పిమ్మట మనుష్యుల తలవెంట్రుకలున్ను జనపనార పీచెలున్ను కలిపి మర్దించగా మూషాకారముగా జేసి యుంచితే అదే వజ్రమూషయనంబడును.

## మూషాంతరంయథా.

మృత్తైన్నకాషద్గుణతుషా ఖ్యాతామూషాద్రఢీయసీ। భక్తాంగారప్లుతాలోహ ద్రావణశోధనేస్థితా॥ ౪౯॥

తా. పుట్టమన్ను ౧ భాగము కాల్చినఊక ౬ భాగములు జేర్చి నూరినదానిని మూషగా చేసియుంచినది దృఢమయిన మూషయని ప్రసిద్ధిపొందినది. ఇదే అన్నరసము బొగ్గుపొడుముతో గలిపినపక్షమున లోహమునుకరగించుటకును శుద్ధిచేయుటకును పనికి వచ్చుచున్న మూషయగును.

## మతాంతరం.

అప్రసూతాగవాంమూత్రైః పేషయేదుక్తమూలికాః।తద్ద్రవై ర్మర్దయేత్సూతం తుల్యగంధకసంయుతం॥ తప్తఖల్వే చతుర్యామమవిచ్ఛిన్నంవిమర్దయేత్ । తత్పిండంపాచయేద్యంత్రే త్రిసంఘట్టె మహాపుటె॥ఏవం దశపుటైర్మార్యం మర్ద్యంపాచ్యం పునఃపునః। తదుద్ధృత్యపునర్మర్ద్యం వజ్రమూషాంనిరోధయేత్ ॥భూధరాఖ్యేపుటేపచ్యా ద్దశధాభస్మతాం వ్రజేత్। ద్రవైఃపునఃపునర్మర్ద్యం సిద్ధోయంభస్మసూతకః॥మూలికామారితస్సూతో జారణాక్రమరాజతైః। నక్రమెద్దేహలోహేషు రోగహర్తాభవేద్ధ్రువం॥౫౦॥



తా. రసభస్మముచేయుటకు మతాంతరమును జెప్పుచున్నాడు ఒకయీతయైనను ఈనని ఆవుపెయ్యయొక్కమూత్రములచేత నిదివరకుచెప్పియున్న మూలికలను రసముతీసి దానితోముందుగా నూరవలెను ఈమర్దనయందురసమును గంధకమునున్ను గలిపి మర్దించవలెను. మరియువీనిమర్దనను తప్తఖల్వమందుంచి నాలుగుజాములు విశ్రాంతిలేకుండా మర్దించవలయును. ఆముద్దను త్రిసంఘట్టమనెడుయంత్రమందు మహాపుటమునందు పచనము చేయవలయును ఈప్రకారము పదిపుటములచేతను మారణముచేయుచు మర్దనచేయుచు మాటిమాటికిపచనముచేయుచు పదిపర్యాయములైనతర్వాత దానినితీసి తిర్గిమర్దనచేసి వజ్రమూషయందుంచి నిరోధించి భూధరమనెడిపుటమందుంచి పదిసార్లుపచనముచేయగా రసముభస్మమైపోవును. మూలికాద్రవములచేతనే మర్దనచేయవలయును ఇది సూతభస్మమనియెడు దివ్యౌషధమగును, ఇవ్విధంబున మూలికలచేత మారకముచేయబడినట్టు జారణక్రమమునందు ప్రకాశమై దేహలోహములలోజేరి రోగహరణముజేయును నిశ్చయము.

## రామబాణగుళిక.

పారదామృతలవంగగంధకంభాగయుగ్మమరిచేనమిశ్రితం। అత్రజాతిఫలమర్ధభాగికం తింత్రిణీఫలరసేనమర్దితం॥ మాషమాత్రమనుపానసేవితం రామబాణగుళికారసాయనం। నాగపత్రమరిచేనభక్షితం సద్యశ్రజఠరాగ్నివర్ధితం॥ శ్లేష్మనాశముపైతిచార్ద్రకర్సైః నిర్గుండికాయాద్రవైర్వాతఃపిత్తముపైతిధాన్యకజలైర్వాసాత్రిదోషంహరేత్। శుంఠీసింధుహరీతకీభిరుదరేక్వాథైశ్చ పౌనర్నవైః॥ శోథపాండుపదేనిహంతి గుడికారోగార్తివిధ్వంసినీ॥ వహ్నిమాంద్యదశవక్త్రనాశనో రామబాణఇతివిశ్రుతోభువి।సంగ్రహగ్రహణికుంభకర్ణకం ఆమవాతఖరదూషణాజయేత్॥ ౫౧॥

తా. పాదరసము, కరక్కాయలు, లవంగములు, గంధకము ఇవి యొక్కొక్కపాలు మిర్యాలు ౨ భాగాలు. జాజికాయ అరపాలు, ఇవన్ని కల్పి చింతపండురసముతో మర్దనచేయవలయును దీనిని మాషప్రమాణమును అనుపానములచేత సేవింపవలయును. మిర్యాలుతోగాని తమలపాకుతోగాని భక్షించినట్టయితే జఠరాగ్నిని వృద్ధిపొందించును. అల్లపురసముతో బుచ్చుకొనినట్టయితే శ్లేష్మము నాశమునొందును వావిలాకురసముతో పుచ్చుకొనగా వాతము హరించును. ధనియాలరసముతో పుచ్చుకొనగా పైత్యము హరించును అడ్డసరవేళ్ల కషాయముతో పుచ్చుకొనగా త్రిదోషములు హరించును. శొంఠి సైంధవలవణము, కరక్కాయల కషాయము తోబుచ్చుకొనగా ఉదరరోగములు నివర్తిం

చును. గలిజేరువేళ్లకషాయము చేతను నంజులు శాంతించును. పాండురోగమున్ను హరించును ఈగుళికరోగములవలన గలిగెడుబాధలను హరింపజేయును. మరియుమందాగ్నియనెడు రావణాసురుని సంహరించునదియు, సంగ్రహాగ్రహణియనెడు కుంభకర్ణుని వధించును. ఆమమువాతము అనేకరదూషణులను ఈరామబాణము జయించును కావుననే దీనికి రామబాణము అని పేరుసార్థకము (ఇందులో అమృతమనుదానికి కొందఱు గరళమని యర్థముచేయుదురు.)

## అగ్నికుమారరసము.

టంకణంరసగంధౌచ సమభాగంత్రయంవిధాత్ । కపర్దంస్వర్జికాక్షారం మాగధీవిశ్వభేషజం ॥ పృథక్పృథక్కర్షమాత్రం వసుభాగం మరీచికం । జంబీరామ్లైర్దినంపిష్టం భవేదగ్నికుమారకః ॥ విశూచీశూలవాతాది వహ్నిమాంద్యప్రశాంతయె ॥

తా. వెలిగారము, పాదరసము, గంధకము ఈమూడును సమభాగములుగా జేర్చవలెను. గవ్వభస్మము, సర్జక్షారము, పిప్పళ్లు, శొంఠి, ఇవి వేరువేరుగా కర్షముకర్షమెత్తుజేర్చి మిర్యములు ౮ భాగములు(దీనికేకొందరు ౪ భాగములందురు) దీనినన్నిటిని నిమ్మపండ్లరసములో నొకదినము మర్దనచేయగానదియె యగ్నికుమార మనంబడును విశూచి, శూలనొప్పులు వాయువు ఇట్టిరోగములనున్ను మందాగ్నిని శాంతిపొందించును.

## లఘ్వానందము.

పారదం గంధకం లోహ మభ్రకం విషమేవచ । సమాంశం మరిచం చాష్టౌ టంకణంచ చతుర్గుణమ్ ॥ భృంగరాజరసై స్సప్త భావనా శ్చామ్లదాడిమైః । గుంజాద్వయం పర్ణఖండై స్స్వాదేత్సాయం నిహంత్యసౌ ॥ వాతశ్లేష్మ మయా రోగా న్మందాగ్నిం గ్రహణీం జ్వరమ్ । అరుచిం పాండుతాంచైవ జయే దచిరసేవనాత్ ॥ ౫౧౦॥

తా. పాదరసము,గంధకము,లోహము, అభ్రకము, నాభి ఇవి సమాంశములు. మిర్యాలు౮భాగములు వెలిగారము నాల్గుభాగములు వీనినినూరి గుంటకలగర రసములోను, చింతపండుపులుసులోను, దానిమ్మపండ్లరసములోను, ౭భావనలు చేయవలయును. దానిని రెండుగురిగింజలయెత్తు తమలపాకులతోతినవలెను. సాయంకాలమందు బుచ్చుకొనవలయును వాతశ్లేష్మములవలన గలిగినరోగములను హరించును మందాగ్నినిన్ని గ్రహణిన్ని జ్వరమునున్ను అరుచినిన్ని పాండురోగమునున్ను కొద్దిదినములలోనే జయించును.



## మహోదధి.

ఏకైకం విషసూతంచ జాతీ టంకద్వికం ద్వికమ్। కృష్ణాత్రికం విశ్వషట్కం దగ్ధం కపర్దకం తథా ॥ దేవపుష్పం బాణమితం సర్వాం సమ్మర్ద్యయత్నతః । మహోదధీ వటీనామ్నా నష్టమగ్నిం ప్రదీపయేత్ ॥

తా. నాభి౧పాలు, పాదరసము౧పాలు, జాజికాయలు ౨పాళ్లు వెలిగారము౨పాళ్లు పిప్పళ్లు౩పాళ్లు శొంఠి౬పాళ్లు గవ్వలభస్మము ౬పాళ్లు, లవంగాలు ౫ పాళ్లు ఇవన్నియత్నపూర్వకముగా మర్దనచేసి వటుకలుజేయగా నిదిమహోదధివటి యనిపించుకొనును. ఆకలిమాంద్యము దీనివలనకుదిరి మంచియాకలిని గలుగజేయును.

## చింతామణిరసము.

రసగంధం మృతం శుద్ధం మృతమభ్రం పలత్రికమ్ । త్ర్యూషణం బీజజైపాలం సముఖల్లె విమర్దయేత్ ॥ ద్రోణపుష్పీరసై ర్భావ్యం శుష్కం తద్వస్త్రగాలితమ్ । చింతామణి రసో హ్యేష అజీర్ణే శస్యతే సదా ॥ జ్వర మష్టవిధం హంతి సర్వశూలహరః పరః। గుంజైకంచ ద్విగుంజంవా ఆమవాతహరం పరమ్ ॥ ౫౧౧ ॥

తా. పాదరసము, గంధకము, తామ్రము, అభ్రకభస్మము, ఇవిమూడేసి పలములు, త్రికటువులున్ను నేపాళగింజలున్ను ఇవి సమభాగాలు పెట్టి ఖల్వములోనునిచిద్రోణపుష్పరసములచేతను అనగా నేనుగుతుమ్మి చెట్టురసముతో మర్దనచేసి ఎండించి చూర్ణము చేసిన వస్త్రగాళితము చేసిన యా చూర్ణమే చింతామణిరసమని పేరుగలది. ఇది అజీర్ణములయందు ప్రశస్తమైనది ౮ విధముల జ్వరములను హరించును సమస్త శూలలను పోగొట్టును ఒకగురిగింజపరిమాణముగా తూచిచూచి పుచ్చుకొనవలయును దీనివలన ఆమవాతములు హరించును.

## లఘుపానీయభక్తగుడిక.

రసోర్ధభాగికాస్తుల్యా విడంగమరిచార్ద్రికాః । భక్తోదకేనసమ్మర్ద్య కుర్యాద్గుంజాసమాన్గుడాన్॥ భక్తోదనానుపానైకా సేవ్యావహ్నిప్రదీపనీ। వార్యన్నంభోజనంచాత్ర ప్రాయోసాత్మ్యకమిష్యతే॥ ౫౧౨॥

తా.పాదరసము ౪పాలు వాయువిళంగాలు ౧పాలు మిర్యాలు ౧పాలు అల్లము ౧పాలు వీనిని అన్నముమీద తేరినతరవాణి నీరులోసమ్మర్దించి గురిగింజలంతలేసి మాత్రలుచేయ

వలెను. అన్నముపై తేటనీరు దీనికనుపానము ౧మాత్ర సేవించగా నాకలి పెరుగును భోజనము చేయుటయును తరవాణిలోనియన్నమే భుజింపవలెను ఇదేతరుచుగా దానికాహారము.

### రాజవల్లభరసము.

రసనిష్కంగంధకైకం నిష్కమాత్రం ప్రదీపనం । సార్ధపలం ప్రదాతవ్యం చుల్లికాలవణం తతః ॥ ఖల్లేనమర్దయేత్తత్తు సూక్ష్మవస్త్రేణగాలయేత్ । మాషమాత్రః ప్రదాతవ్యో భక్తమాంసాదిజారకః । అజీర్ణేషుత్రిదోషేషు దేయోయం రాజవల్లభః॥ ౫౧౯॥

తా. రసము నిష్కమెత్తు గంధకము ౧నిష్కము దీనిలో పొయిలోవేసి వేయించి నయుప్పు పలమున్నర, ఇవన్ని ఖల్వములోపోసి నూరి వస్త్రగాళితముచేసి వేయవలయును ఇదియొక మాషమాత్రము పుచ్చుకొన్నట్టయితే అన్నము మాంసము మొదలయినది అతి వేగముగా జీర్ణించును, త్రిదోషాజీర్ణములందును నిది బాగా నివారకమగును.

### పాండ్వారిరసము.

రసగంధకలోహైక్యం పాండ్వారిఃపుటితస్తథా ।
కుమార్యాక్తశ్చతద్వల్లం పాండుకామిలగర్వనుత్ ॥ ౫౨౦॥

తా. రసము, గంధకము, లోహము, ఇవన్నియు భస్మములే సమభాగములు జేర్చి కలబంగరసముతో తడిపి పుటమువేసి తీసిమాత్రలుగాజేసి వల్లమాత్రము సేవించినట్టయితే పాండురోగమును కామిలరోగము వీనియొక్క గర్వమును హరించును, పాండుకామిలలు నివారణ మగును.

### పాండుసూదనరసము.

రసంగంధంమృతంతామ్రం జయపాలంచగుగ్గులుం। సమాంశమాజ్యసంయుక్తం గుడికాంకారయేన్మితాం ॥ ఏకైకాంఖాదయేద్వైద్య శోథపాండ్వపనుత్తయే । శీతలంచజలంచామ్లం వర్జయేత్పాండుసూదనే ॥

తా. రసము, గంధకము, తామ్రభస్మము, నేపాళములు, గుగ్గిలము, ఇవిసమభాగాలుగూర్చి నేతితో మర్దించి గుడికలను మితముగాజేయవలెను. అనగా నన్నియు సమాన తూనికగలవిగావల్లప్రమాణము చేయవలెను, వీనిని వైద్యుడు నంజు, పాండురోగములనివారణకొఱకు రోగిచేత నమలించవలయును, దీనికి పథ్యముచల్లని నీళ్ళున్ను పులుసున్ను వర్జింపవలసినది, పులుసు అనిచెప్పుటచేత నే నూనె ఆవ గుమ్మడి ఇట్టివి వర్జింపవలయుననియే తెలిసికొనవలయును.



వంగసూతకయోఃకృత్వా సారాంశంకన్యకార్ద్రకైః । సంమర్ద్యవర్తికాంకృత్వా పాచయేత్కాచభాజనైః ॥ యావచ్చంద్రనిభాశుభ్రా శ్రీవంగేశో మహాగుణః । పాండుప్రమేహదౌర్బల్య కామలాదాహనాశనః॥

తా. వంగభస్మము, పాదరసము, వీని సమముగా చేర్చి గూడపాల అల్లపురసములయొక్క సారాంశమును(సత్తును)దీసి మేలైన రసముతో మర్దించి వత్తిజేసి కాశీకుప్పెలో పచనము చేయవలయును. తెల్లబడువరకును పచనముచేసి తీయవలయును ఇదేవంగేశ్వరరసము, పాండు, ప్రమేహము, దుర్బలము. కామిల, తాపముహరించునట్టి మహాగుణముగలది.

### పాండునిగ్రహరసము.

అభ్రభస్మరసభస్మగంధకం లోహభస్మముసలీవిమర్దితం । శాల్మలీజరసతోగుడూచికాక్వాథకైస్సుపరిమర్దయేద్దినం ॥ భావయేత్త్రిఫలకన్యకార్ద్రకా వహ్నిశిగ్రుజరసైశ్చసప్తధా । జాయతేహి భవజోమృతప్రవః శుష్కపాండువినివృత్తిదాయకః ॥ వల్లయుగ్మపరిమాణతస్త్విమం లేహయేచ్చఘృతమాక్షికాన్వితం । పథ్యమత్రపరిభాషితం పురాయత్తదేవపరివర్జ్యవర్జనం॥ శోథపాండువినివృత్తిదాయకః సేవితస్తుఘటించికాద్రవైః। నాగరాగ్నిజయపాలకైస్తువా వజ్రిదుగ్ధపరిపక్వసర్పిషా ॥ తక్రభక్తమిహభోజయేదితి స్నిగ్ధమన్నమితినూతనంత్యజేత్ ॥ ౫౨౨॥

తా. అభ్రకభస్మము, రసభస్మము, గంధకము, లోహభస్మము, వీనిని నేలతాడిగడ్డలరసముతో మర్దించవలెను. దీనిని మరల బూరుగవేళ్లరసము తిప్పతీగకషాయములతో నొకదినముమర్దించవలయును. తరువాత త్రిఫలములు, గూడపాల, అల్లము, చిత్రమూలము, మునగచెక్క, వీనిరసములచేత నేడుపర్యాయములు భావనచేయవలయును అప్పుడిది అమృతమువంటి యౌషధమగును. శుష్కపాండువును నివర్తింపజేయును. 2 వల్లముల పరిమాణముగల యౌషధమును నేతితోగాని తేనెతోగానికలిపి నాకవలయును. దీనికిపథ్యము ఇదివరకు జెప్పినప్రకారముగానే యెంచవలయును. శోథపాండురోగముగలవానికి శొంఠి చిత్రమూల నేపాళములతోనైనా జెముడుపాలు నేతిలోపోసి పాలినుకువరకుకాచి ఆ నేతితోనైనా కొండచింతరసముతోనైన నివ్వవలయును చల్ల అన్నముభోజనము, కొత్తబియ్యపుటన్నము పనికిరాదు.

అనిలరసము.

తామ్రభస్మరసభస్మగంధకం వత్సనాభమపితుల్యభాగికం । వహ్ని
తోయపరిమర్దితుంపచేద్యామపాదమథమందవహ్నినా ॥ రక్తికాయుగళ
మానతోనిల శ్శోథపాండుఘనపంకశోషకః ॥ ౫౩౦ ॥

తా. తామ్రభస్మము, రసభస్మము, వసనాభి, ఇవన్నిసమభాగములుగాజేర్చి చిత్రమూలకషాయముతో మర్దించబడి గజాముమీద పాతికఅనగా ౭గడియలవరకు మందాగ్నిచేత పచనముచేసినదానిని ౨గురిగింజలఎత్తు సేవించగా శోథపాండురోగము అనేడుగొప్పపంకమును శోషింపజేయును.

లోహసుందరరసము.

సూతభస్మమృతలోహగంధకా భోగవర్ధితమదేవినిక్షిపేత్ । దీర్ఘ
తానుకృతకూపికోదరే మృత్స్నయాచపరివేష్ట్యతాంక్షిపేత్ ॥ ఛుల్లికోపరి
చకూపికాముఖే ప్రక్షిపేచ్ఛపరశాల్మలీద్రవం । త్రైఫలంవసుగుడూచికార
సంపాచయేత్తు మృదువహ్నినాదినం ॥ స్వాంగశీతల మిదంప్రగృహ్యాచ
త్ర్యూషణార్ద్రకరసేనభావయేత్ । లోహసుందరరసోయమీరితః శుష్క
పాండువినివృత్తిదఃపరః ॥ ౫౩౧ ॥

తా. రసభస్మము, లోహభస్మము, గంధకము, పాముచేదునందుంచవలెను. పొడుగుగానుండు కాచకుప్పెయందు లోపలకుంచి మట్టిపూసి గుడ్డచుట్టి యీయౌషధముదానిలోనుంచవలెను. దానిని పొయ్యిమీదనునిచి క్రిందమృదువుగా మంటవేయుచు కూపియొక్క ముఖద్వారములోనుంచి బూరుగ వేళ్ళరసమును, త్రిఫలరసమును తిప్పతీగరసమును బోయుచు పాకముచేయవలయును. ఒకదినము అనగా ౮ జాములు పాకముచేయవలెను. తరువాత దానిని స్వాంగశీతలమునందీసికొని శొంఠిపిప్పలి మిర్యాలకషాయమునందును అల్లమురసమందును భావనచేయవలెను ఇదేలోహసుందరరసము. దీనివలన శుష్కపాండురోగము హరించును.

ధాత్రీలోహము.

ధాత్రీలోహరజోవ్యోష నశాక్షౌద్రాద్యశర్కరాః ।
లోహోనివారయేత్తస్య కామిలాసహలీమకాం ॥ ౫౩౨ ॥

తా. ఉశిరికపప్పు, లోహభస్మము శొంఠిపిప్పలి మిరియాలు, నశమూలము చూర్ణించి తేనె, తెగడ, నేలతాడి, వీనినిగలిపి పుచ్చుకొనినవారికి కామిలరోగము పాండుహలీమకము (ఉబ్బసము) వీనిని లోహము నివారించును.



కాంశ్యపిష్టిరసము.

పాండురోగోదితాయోగా ఘ్నంతి తేకామిలామపి । ప్రయుక్తాభిష
జాయుక్త్యా తద్వచ్ఛోక్తంహలీమకం ॥ కాంస్యేనపిష్టికాంకృత్వా దేవదా
లీరసప్లుతాం । తీక్ష్ణగంధరజోయుక్తా యుక్త్యాహన్యాద్ధలీమకం ॥ ౫౩౩ ॥

తా. పాండురోగమునకు జెప్పినయోగములే కామిల రోగములను హరించును, ఉక్కుభస్మము గంధకభస్మములో గలిపి దేవతాళపు రసములోదడిపి కంచుచేతను ముద్దగాచేసి వైద్యుడు యుక్తిచేతను హలీమకమనెడి రోగమును హరింపజేయవలయును.

ద్విహరిద్రాద్యలోహము.

లోహచూర్ణంనిశాయుగ్మం త్రిఫలాంకటురోహిణీం ।
ప్రలిహ్యామధుసర్పిర్భ్యాం కామిలార్తస్సుఖీభవేత్ ॥ ౫౩౪ ॥

తా. లోహభస్మమును పసుపు.కస్తూరిపసుపు,కరక్కాయ బెరళ్లు తాడికాయలు ఉశిరికపప్పు కటుకరోహిణి వీనిచూర్ణమును తెనెతోనున్న నేనితోనున్న కలిపినాకినట్టయితే కామిలబాధలుపడెడువాడు సుఖపడును.

అథరక్తపిత్తే.

సుధానిధిరసము.

సూతంగంధంమాక్షికంలోహచూర్ణం సర్వంఘృష్టంత్రైఫలేనో
దకేన । మూషామధ్యేభూధరేతత్పుటిత్వా దద్యాద్గుంజాంత్రైఫలేనో
దకేన ॥ లోహపాత్రేగోపయః పాచయిత్వా రాత్రౌదద్యాద్రక్తపిత్తప్ర
ణుత్త్యై ॥ ౫౩౫ ॥

తా. పాదరసము, గంధకము, హేమాక్షికము, లోహచూర్ణము, ఇవన్నియు సమభాగములునూరి త్రిఫలకషాయముతో మర్దించవలెను. దానిని మూసయందుంచి బిగించి భూధరపుటము వేయవలయును దానిని గురిగింజఎత్తు త్రిఫలోదకముచేత నివ్వవలయును లోహపాత్రయందు ఆవుపాలుకాచి రాత్రియందు రోగికిప్పించవలెను దానివలన రక్తపిత్తములు హరించిపోవును.

శర్కరాద్యలోహము.

శర్కరాతిలసంయుక్తం త్రికత్రయసమన్వయాత్ ।
రక్తపిత్తంనిహంత్యాశు సర్వరోగహరోపిసః ॥ ౫౩౬ ॥

తా. పాదరసము, నాభి, గంధకము, శొంఠి, పిప్పళ్లుమిర్యాలు, కరక్కాయలు, తాడికాయలు, ఉశిరికపప్పు, లోహభస్మము, ఇవన్నియుచూర్ణముచేసి పంచదారనువ్వులుకలిపి గుళికలుచేసియివ్వగా రక్తపిత్తములను ముఖ్యముగాహరించును. అనుపాన విశేషముల చేత నింకననేకరోగముల నశింపజేయును. త్రికత్రయమనగా మూడుజంటలుగల మూడువస్తుజాతములు ఔషధముయొక్క పేరులోనే లోహమనియున్నందునను నిదివరకు వచ్చిన యౌషధములన్నిటికి లోహశబ్దము చివరనున్న వానికి లోహముగలియుచు వచ్చినదిగావున లోహమున్ను గలియవలయును.

## ఖండకాద్యలోహము.

శతావరీచ్ఛిన్నరుహా వృషముండతికా బలా। తాలమూలీచ గాయత్రీ త్రిఫలాయ స్త్వచ స్తథా ॥ భార్గీ పుష్కరమూలంచ పృథక్పంచపలానిచ। జలద్రోణేవిపక్తవ్య మష్టభాగావశేషితమ్ ॥ దివ్యౌషధిహతస్యాపి మాక్షికేణ హతస్యవా। పలద్వాదశకం దేయం రుక్మలోహస్య చూర్ణితం । ఖండతుల్యం ఘృతందేయం పలషోడశికంబుధైః । పచేత్తథాయసే పాత్రే గుడపాకో మతో యథా ॥ ప్రస్థార్థం మధునోదేయం శుభాశ్మజభకత్వచః। శృంగీవిడంగం కృష్ణాచ శుంఠ్యజాజీ పలంపలమ్ ॥ త్రిఫలా ధాన్యకం పత్రం హ్యాక్షుం మరిచకేశరమ్। చూర్ణం దత్వా సుమథితం స్నిగ్ధభాండేనిధాపయేత్ ॥ యథాకాలం ప్రయుంజీత బిడాలపదకం తతః। గవ్యక్షీరానుపానంచ సేవ్యం మాంసరసం పయః ॥ గురువృష్యానుపానంచ స్నిగ్ధమాంసాదిబృంహణామ్ । రక్తపిత్తంక్షయం కాసం పక్తిశూలం విశేషతః ॥ వాతరక్తం ప్రమేహంచ శీతపిత్తం వమిం క్రిమిమ్ । శ్వయథుం పాండురోగంచ కుష్టం ప్లీహోదరం తథా । ఆనాహం రక్తసంస్రావ మమ్లపిత్తం నిహంతిచ । చక్షుష్యం బృంహణాం వృష్యం మంగళ్యం ప్రీతివర్ధనమ్। ఆరోగ్యపుత్రదం శ్రేష్ఠం కాయాగ్నిబలవర్ధనమ్ ॥ శ్రీకరం లాఘవకరం ఖండకాద్యం ప్రకీర్తితమ్ ॥ ఛాగం పారావతం మాంసం తిత్తిరిః కృకరా శ్శశాః । కురంగాః కృష్ణసారాశ్చ తేషాం మాంసానియోజయేత్ ॥ నారికేళపయఃపానం సునిషణ్ణక వాస్తుకమ్ । శుష్కమూలకజీరాఖ్యం పటోలం బృహతీఫలమ్ ॥ ఫలంవార్తా



కుపక్వామ్రం ఖర్జూరం స్వాదుదాడిమమ్ । కకారపూర్వకం యచ్చ మాంసంచానూపసంభవమ్ ॥ వర్జనీయం విశేషేణ ఖండకాద్యం ప్రకుర్వతా ॥ ౫౫౩ ॥

తా. శతావరి ౫ పలములు తిప్పసత్తు ౫ పలములు వృషభకమనెడుగ్రంధిద్రవ్యము ౫ పలములు బోడసరము ౫ పలములు చిన్నముత్తవపులగము ౫ పలములు నేలతాడిగడ్డలు ౫ పలములు చంద్రచెట్టువేళ్లు ౫ పలములు కరక్కాయచెక్కలు ౫ పలములు తానికాయ ౫ పలములు లోహభస్మము ౫ పలములు దాచినిచెక్క ౫ పలములు గంటుభారంగి ౫ పలములు పుష్కరమూల మనెడు గ్రంధిద్రవ్యము ౫ పలములు వీనినన్నిటిని నొకబానయందుంచి నీళ్లుపోసి కషాయముగాకాచి ౮ వంతు మిగులునట్లు కాగినతర్వాత దీసి దివ్యౌషధిచేత హతుడైనవానికిని మాక్షికముచేత హతుడైనవానికిని యివ్వవలసినది. కాంతలోహభస్మం ౧౨ పలములందుంచి ౧౨ పలములు పటికబెల్లపు చూర్ణమునుంచి దీనికిసమానముగా ఆవునెయ్యిపోసి యినుపబాండిలీయందు గుడపాకముగా పచనముచేయవలయును. ప్రస్థములో సగము తేనె యుంచవలెను. తర్వాత శిలాజతున్ను లొద్దుగచెక్కయున్ను కర్కాటకశృంగి, వాయువిళంగాలు, పిప్పళ్లు శొంఠి, జీలకర్ర, ఇవన్నిపలము పలముచొప్పునను, కరక్కాయలు తాడికాయలు ఉశిరిక ధనియాలున్ను ఆకుపత్రిన్ని తాండ్రేడివేళ్లున్ను మిర్యాలు, నాగకేశరాలు, వీనిని పలముచొప్పునతెచ్చిచూర్ణముచేసి వస్త్రగాళితముచేసి నున్నని భాండమందుంచవలయును. తర్వాత దానిని కాలానుకూలముగా పిల్లి అడుగు ప్రమాణము తీసుకొని యీచూర్ణమును పైలేహమునుగలిపి ఆవుపాలతో మిశ్రముముచేసి పుచ్చుకొనవలయును. (శేనెగల్పినపరకైన లేహపాకములో నీచూర్ణమును గలిపియైనను లేక దీని వేరెయుంచి పిల్లి అడుగుప్రమాణముతీసి దానితోకల్పియైనను ఆవుపాలు అనుపానముతో బుచ్చుకొనవలయునని భావము) మాంసరసమున్నుపాలున్ను పుచ్చుకొనదగినవి. గురుత్వమున్ను ధాతుపుష్టిన్ని గలుగువస్తువులను పానముగాబెట్టుకొని భుజించవలయును. మాంసవృద్ధియగును దీనివలన కుదిరెడిరోగములు. రక్తపిత్తము ౧, క్షయరోగము ౨, కాసరోగము ౩, పదివిధములైనశూలలు ౪, వాతము ౫, రక్తప్రమేహము ౬, శీతపైత్యము ౭, వమనగుణము ౮, క్రిమిరోగము ౯, దగ్గువగర్పు ౧౦, పాండురోగము ౧౧, కుష్టు ౧౨, పీనస, ౧౩ ఉదరరోగములు ౧౪, ఆనాహము ౧౫, రక్తస్రావము ౧౬, అమ్లపైత్యం ౧౭, ఈరోగముల నివారణచేయును. నేత్రములకు చలవగలిగి దేహబలముగలిగి శుక్లవృద్ధియై మంగళకరమై క్షేమఉత్సాహములుగలిగి, ఆరోగ్యమును పుత్రసంతానమును శరీర

మునకు బలమును జఠరాగ్నిని వృద్ధిపరచును. దేహమునకు గాంతినిచ్చి లాఘవముగానుండును. ఇదె ఖండకాద్యలోహమని చెప్పబడును. దీనికిపథ్యములు. మేక, పావురము, తీతువ, గుడ్డికొక్కెర, కుందేలు, లేడి, ఇత్తి, వీనియొక్కమాంసములు శ్రేష్ఠములు. కూరలలో, కొబ్బరికాయలోనినీరు, నీరుచెంచలి, చక్రవర్తికూర, పాపటకాయలవరుగు, జీలకర్ర, పొట్లకాయ, నేలములగకాయలు, వాకుడుకాయలు, పండినమామిడిపర్గు, ఖర్జూరకాయలు, తియ్యదానిమ్మపండుగింజలు, ఇవిపథ్యములు. కకారపంచకము, (ఇదివరలో జెప్పబడినవి) నీటిలోనిజంతువుల మాంసమున్ను విడిచిపెట్టవలెను. ఇవి అపథ్యములు.

## అథరాజయక్ష్మాదౌ అమృతేశ్వరము.

రసభస్మామృతాసత్వం లోహంమధుఘృతాన్వితం ।
అమృతేశ్వరనామాయం షడ్గుంజీరాజయక్ష్మనుత్ ॥ ౫౫౨॥

తా. రసభస్మము, తిప్పసత్తు, లోహము వీనిని తేనె, నెయ్యి వీనితో గలిపి లేహ్యపాకముగానుంచి ౬ గురిగింజల ప్రమాణము రోగికిచ్చినట్టయితే రాజయక్ష్మఅనెడు క్షయరోగమును, నివర్తింపజేయును.

## రత్నగర్భపోటలీరసము.

రసంవజ్రంహేమతారంనాగం లోహంచతామ్రకం । తుల్యాంశం మారితంయోజ్యం ముక్తామాక్షికవిద్రుమం॥ శంఖంచతుల్యంతుల్యాంశం సప్తాహంచిత్రకద్రవైః । మర్దయిత్వావిచూర్ణ్యాథ తేనపూర్యంవరాటకం। టంకణంరవిదుగ్ధేనపిష్ట్వా తన్ముఖమంధయేత్ । మృద్భాండేతాంనిరుధ్యాథ సమ్యగ్గజపుటేపచేత్ ॥ ఆదాయచూర్ణయేత్సర్వం నిర్గుండ్యాస్సప్తభావనాః। ఆర్ద్రికస్యద్రవైస్సప్త చిత్రకస్యైకవింశతిః ॥ ద్రవైర్భావ్యంతతశ్శోష్యం దేయం గుంజాచతుష్టయం । క్షయరోగంనిహంత్యాశు సాధ్యాసాధ్యంన సంశయః ॥ యోలయెత్పిప్పలీక్షౌద్రైః స్వఘృతైర్మారిచైశ్చవా । మహారోగాష్టకేకాసే జ్వరేశ్వాసేతిసారకే। పోట్టలీరత్నగర్భోయం యోగవాహేని యోజయేత్ ॥ ౫౬౦॥

తా. రసభస్మము, వజ్రభస్మము, సువర్ణభస్మము, రజతభస్మము, నాగ (సీస) భస్మము, కాంతలోహము, తామ్రభస్మము, ఇవి సమభాగాలుగూర్చి యివన్ని ముత్యాల భస్మము, హేమాక్షికభస్మము, పొగడభస్మము, శంఖభస్మము ఇవన్ని చేర్చి చిత్రమూల



కషాయముతో నేడుదినముల పర్యంతము మర్దనచేసి ఆమర్దించినదానిని ఎండించిచూర్ణము చేసి ఆచూర్ణమును గవ్వలోబోసి వేయవలయును, అటులపోసి దానినోటికి రంధ్రములేకుండా వెలిగారమును జిల్లేడుపాలతో నూరిన ముద్దను దానికిఘట్టించి గవ్వనోరంతటను మూసి, దానినొక కుండయందుంచి తరువాత లెస్సగా గజపుటమందు పచనము చేయవలయును. తరువాత దానినితీసి తిరిగిచూర్ణము చేసి వావిలిరసములోనున్ను అల్లపురసములోనున్ను ఏడేసిపర్యాయములు. వేరుగాభావనచేసి, మరల చిత్రమూల రసములో ౨౧ పర్యాయము భావనలు చేయవలయు. ద్రవముల చేత నీవిధముగా భావనలుచేసి యయినతర్వాత దానిని శుష్కముగాచేసి చూర్ణించి దానిని ౪ గురిగింజలయెత్తురోగికిచ్చినట్టయితే క్షయరోగమును శీఘ్రముగా నశింపజేయును సాధ్యాసాధ్యములసంశయమక్కరలేదు దేనినైనాకుదుర్చును. పిప్పళ్ళు తేనె గల్పియైననుసరే మిర్యాలువేసి కాచిన నేతితోనైనాసరే, యీయౌషధము నిచ్చినట్టయిన ౮ క్షయజాతులున్ను కాసజ్వరమున్ను శ్వాస అతిసారమునందున్ను గుణముగలిగించి దోషములహరించును.

## మృగాంకరసము.

స్యాద్రసేనసమంహేమ మౌక్తికంద్విగుణంభవేత్ । గంధకస్తుసమస్తైనరసపాదస్తుటంకణం ॥ సర్వంతద్గోలకంకృత్వా కాంజికేనవిశోధయేత్ । భాండేలవణపూర్ణేథ పచేద్యామచతుష్టయం ॥ మృగాంకసంజ్ఞికోజ్ఞేయోరోగరాజనికృంతనః।రసస్యభస్మనాహేమ భస్మీకృత్యప్రయోజయేత్ ॥

తా. పాదరసము సువర్ణభస్మము సమభాగాలు రసమునకు రెట్టింపు మౌక్తికభస్మము గంధకము మౌక్తికభస్మముతో సమానము. రసములో నాల్గవవంతు వెలిగారము, ఇవన్ని ముద్దపాకముగానూరి యొక గోళాకారముచేసి కలితో శోధించవలయును తర్వాత దానినొకకుండలో ముందు ఉప్పుతో నిండించి దానిమీద నీగోళమునుంచి నాల్గుజాములు పచనము చేయవలయును ఇది మృగాంకమనెడి యౌషధము. ఇది రాజయక్ష్మయనెడురోగమును. సంహరించును రసభస్మముతో సువర్ణమును భస్మముచేసి ప్రయోగించవలయును.

గుంజాచతుష్టయంచాస్య మరిచైర్భక్షయేద్భిషక్।
పిప్పలీదశకైర్వాపి మధునాలేహయేద్బుధః॥ ౫౬౨॥

తా. నాల్గుగురిగింజలయెత్తు ఔషధమును మిర్యాలరసముతో భక్షింప జేయవలయును. లేదా పదిపిప్పళ్ళుచూర్ణించి అదిన్ని అవుషధమును గలిపి తేనెలో మెదపి నాకించవలయును.

పథ్యం సులఘుమాంసేన ప్రాయశోఽస్య ప్రయోజయేత్ । వ్యంజనైర్ఘృతపక్వైశ్చ నాతితీక్ష్ణై రహింగుభిః ॥ ఏలాజాతీమరీచైస్తు సంస్కృతై రవిదాహిభిః । వృంతాకతైలబిల్వాని కారవేల్లంచవర్జయేత్ ॥ స్త్రియంపరిహరేద్దూరే కోపంచాపిపరిత్యజేత్ ॥ ౨౬౬ ॥

తా. పథ్యము, లఘువైన మాంసముతోడనే భోజనము చేయించవలెను. నేతితో వేపుడు చేయించినకూరలు, అతి వుప్పలేక కారములేక ఇంగువలేనివిగా నుండవలెను. ఏలకులు జాజికాయ మిర్యములు వీనితో సంస్కరింపబడి విదాహము లేనివిగా నుండవలయును. దీనికి అపథ్యములు, వంకాయ, వుస్తికాయ, నూనె, మారేడు, కాకరకాయ వీనినివదలివేయవలయును. స్త్రీని అనగా భార్యను చూడనైన చూడరాదు దూరముగా నుంచవలెను. కోపమును వదలివేయవలెను, అనగా నేసంగతికైనను నొరులతో కోపసంభాషణ జరిగించరాదు. ఇవన్ని రోగమునకు ప్రాబల్యమును జేయును.

వల్లీ తువరికానామ తన్మూలం క్వాథయేత్పలం । తంక్వాథంపాయయేద్రాత్రౌ కటుకత్రయసంయుతం । త్రిశూలీయాసమాఖ్యాతా తన్మూలంక్వాథయేత్పలం ॥ కటుత్రయసమాయుక్తం పాయయేత్కాసశాంతయే । ఈషద్ధింగుసమాయుక్తం కాకినీమూలమేవచ । భక్షయేత్పేయభక్ష్యేషు సర్వవాంతిప్రశాంతయే ॥ మార్కండీపత్రచూర్ణస్య గుడికాం మధునాకృతాం । ధారయేత్సతతంవక్త్రే కాసవిష్టంభనాశినీం ॥ ఛాగమాంసంపయశ్ఛాగం ఛాగంసర్పిస్సనాగరం । ఛాగోపసేవాశయనంఛాగమధ్యేతుయక్ష్మనుత్ ॥ శుక్రాయత్తంబలంపుంసాం మలాయత్తంహిజీవనం । అతోవిశేషాత్సంరక్షేత్ యక్ష్మిణోమలరేతసీ ॥ ౨౭-౧ ॥

తా. అల్లిదుంప, తువరిమన్నె దుంప, ఇవి రెండున్ను ఒకపలము నిల్చునట్లు కషాయము కాచి ఆకషాయములో శొంఠి పిప్పలి మిర్యాలపొడుము వేసి రాత్రికాలమందు పానము చేయించవలయును. ఏనుగపల్లెరువేరు ఒకపలము కషాయము కాపించవలయును. దీనిలో కటుత్రయ చూర్ణమునువేసి కాస శాంతించునిమిత్తము పానము చేయించవలయును. వాంతులు నివారించుటకు ఇంగువ కొంచెము కలిపి కాకి దొండవేరు కషాయమును త్రాగించగానున్ను పానముచేసే లేక నమలేవస్తువులందు గలిపి తినిపించగానున్ను వాంతులు శాంతించును. మార్కండఆకు ఎండించి చూర్ణముచేసి తేనెతో దానిని పాకముపట్టి మాత్రగా జేసి ఎప్పుడు నోటనుంచుకొనవలయును. దీనివలన దగ్గు, విరోచనబద్ధము కట్టు



పడును మేకమాంసము మేకపాలు, మేకనెయ్యి శొంఠి, మేకలవెంట దియగుట మేకల మందమధ్యను పడుకోవడము ఇవి రాజయక్ష్మయనెడు క్షయరోగమును నివారించును.

మహామృగాంకరసము.

రసభస్మ హేమభస్మతుల్యం గుంజాద్వయంద్వయం ।
పూర్వవదనుపానేన మృగాంకోయంక్షయాపహః ।
ఛాగదుగ్ధానుపానేన దశరక్త్యాదిమాత్రయా ॥ ౨౭౩ ॥

తా. రసభస్మము, సువర్ణభస్మము ౨ గురిగింజలంత ఎత్తుదెచ్చి పూర్వమువలెననుపానముబెట్టి యిచ్చినట్టయితే క్షయరోగమును పోగొట్టును. మేకపాలు అనుపానముతో ౧౦ గురిగింజలంత ప్రమాణమయ్యేవరకు క్షయరోగము శాంతించును. దీనికిని పథ్యపానములు పూర్వమువలె ననగా మృగాంకరసమునందు జెప్పిన చొప్పుననే నడపవలయును.

లోకేశ్వరరసము.

పలం కపర్దచూర్ణస్య పలం పారదగంధయోః । మాషష్టం కణకస్యైకో జంబీరాద్భి ర్విమర్దయేత్ ॥ పుటే ల్లోకేశ్వరంనామ్నా లోకనాథోయముత్తమః । బుతే కుష్ఠం రక్తపిత్త మన్యాన్రోగాన్ క్షయం నయేత్ ॥ పుష్టివీర్యప్రసాదౌజః కాంతిలావణ్యదఃపరః । కోస్తి లోకేశ్వరాదన్యో నృణాం శంభుముఖోదితాత్ ॥ ౨౭౬ ॥

తా. గవ్వలభస్మము ౧పలము, పాదరసము ౧పలము గంధకము ౧పలము వెలిగారము మాషపరిమాణము, వీనినన్నిటిని నిమ్మపండ్లరసముతో మర్దింపవలయును. తరువాత దానిని పుటముపెట్టవలయును. ఇది లోకేశ్వరమనెడురసము ఇదిలోకనాథునితో సమానము. కుష్ఠరోగముతప్ప, రక్తపిత్తముతప్ప, తక్కినయన్నిరోగములను నివర్తిచేయును. పుష్టివీర్యము, నైర్మల్యము, తేజస్సు, కాంతి, లావణ్యము, వీనినన్నిటినిచ్చును శంభుమూర్తివాక్యమువలన గలిగిన యీలోకేశ్వరరసముకంటె నన్యమైనయుత్తమౌషధము ఇకయేమున్నది.

పర్పటీరసము.

భాగౌ రసస్య గంధస్య ద్వావేకో లోహభస్మతః । ఏతద్ద్రుతం ద్రవీభూతం మృద్వగ్నౌ కదళీదళే ॥ పాతయే ద్గోమయగతే తదూర్ధ్వోపరి యోజయేత్ । తతఃపిష్ట్వా ద్రవై రేభి ర్మర్దయే త్సప్తధా పృథక్ ॥

భార్గీముండీచాతిబలా జయా నిర్గుండికోద్రవైః। ఘోషారసైకన్యాద్రవై శ్శుష్కంశుష్కం పుటేల్లఘు ॥ ఆగంధం పర్పటీనామ్నా ఖర్పరీతో రసోభవేత్ । సర్వరోగహరశ్చైవ వల్లవృద్ధ్యా ద్విమాసకః ॥ తాంబూలవల్లీ పత్రేణ కాసశ్వాసహరఃపరః । సకలస్స్వరసాక్వాథో నుపానం నాసగోజలమ్ ॥ అమ్లికాతైలవార్తాకు కూశ్మాండముపలీఫలమ్ । వర్జ్యం మాసత్రయం సర్వం కఫకృత్ స్త్రీముఖాదికమ్ ॥ ౫౮౯ ॥

తా. పాదరసము ౨పాళ్లు గంధకము ౨పాళ్లు లోహభస్మము ౧పాలు ఇవి చేర్చి మృదువైనయగ్నియందు ద్రవముగానగునట్లు పాకముచేసి యొకగోమయపిండముచేసి దానిని గుంటగాజేసి దానిమీద నొకయరటియాకుపరిచి దానిలోగుమ్మరించి దానిపైన యొకయరటియాకు మూతవేసియుంచవలెను. తరువాతదానినిదీసి యీచెప్పబోవువస్తువులరసములతో వేరువేరుగా నేడుపర్యాయములు మర్దనచేయవలయును. ఆవస్తువు లెవ్వియనగా గంటుభారంగి, బోడసరము, పెద్దముత్తవపులగము, తక్కాలి, వావిలి, కొఱ్ఱులు, సదాపచెట్టు, గూడపాల, వీనితోనొక్కొక్కరసముతో మర్దించి అదియెండినతర్వాత మరలనారసమేపోసిమర్దించి ఈలాగున నేడుపర్యాయములుకాగానేమరియొకదానిరసముతోనున్నట్టుల నేమర్దించి ఆప్రకారమాచెప్పిన మూలికలన్నింటితోడనుమర్దించవలయును. ఒకపర్యాయమెండించినదానిని లఘుపుటము వేయుచు తీయుచు మర్దించుచుండవలయును. ఈలాగున కఫరితోనుజేర్చి ఏలాగయినాగంధకభాగము జీర్ణించువరకు మర్దన పుటములు పెట్టుచురావలెను. గంధకముజీర్ణముకాగానే తీసివేయవలెను. ఇదేపర్పటీరసము. ఇదిసర్వరోగహరమైనది. ౧ల్లప్రమాణముగలది పీటిఅనుపానముతో రెండుమాసములు సేవింపవలయును. తమలపాకుఅనుపానముతో బుచ్చుకొన్నట్టయితే కాసశ్వాసములు హరించును. పైనచెప్పినవస్తువులన్నియు నిజరసముతో మర్దించవలెను. నిజరసమురానిపక్షమునకు కషాయముపెట్టి ౧౭భాగము శేషించినప్పుడు తీసి దానితో మర్దించవలయును. ఆపుపంచితము అనుపానముతో బుచ్చుకొనవలయును. దీనికిఅపథ్యవస్తువులు చింతపండు నూనె, వంకాయ, గుమ్మడి రెండువిధాలు, కొబ్బరికాయ, కఫముచేయువస్తువులు స్త్రీసంయోగము ఇవివిడువవలెను.

లోకేశ్వరపోటలీరసము.

రసస్యభస్మనా హేమ పాదాంశేనప్రకల్పయేత్ । ద్విగుణంగంధకం దత్వా మర్దయేచ్చిత్రికాంబునా ॥ వరాటకాంశ్చసంపూర్య టంకణేననిరుధ్యచ । భాండేచూర్ణప్రలిప్తేథ క్షిప్త్వారుద్ధ్వాతమృత్స్నయా ॥ శోషయిత్వా



పుటెదత్తే చాతిమాత్రేపరాహ్ణకే । స్వాంగశీతలముద్ధృత్య చూర్ణయిత్వా థవిన్యసేత్ ॥ ఏషలోకేశ్వరోనామ వీర్యపుష్టివివర్ధనః । గుంజాచతుష్టయం చాస్య పిప్పలీమధుసంయుతం॥ఖాదయేత్పరయాభక్త్యాలోకేశస్సర్వదర్శనః

తా. రసభస్మము ౪పాళ్లు సువర్ణభస్మము౧పాలు గంధకము ౮పాళ్లు చేర్చి చిత్రమూలపుటుపులకషాయముతో మర్దింపవలయును. ఆమర్దించినదానిని గవ్వలలోనిండించిపెట్టి వెలిగారముతో మూతవేసి (అనగా వెలిగారము జిల్లేడుపాలతో నూరి ఆనూరినదానిని పైపూతపూసి గవ్వయొక్క రంధ్రభాగము మూసియనుట) సున్నములోపలపూసిన భాండమునందు దానిలోనుంచి మట్టితో కుండనోరు మూసివేయవలయును. పైనబూసినమట్టి యెండినతరువాత, ౩జాములు గాఢాగ్నిలోపుటమువేసి సాంగశీతలమునదించి తిరిగి దానిని చూర్ణముచేసి యుంచవలయును. ఇదిలోకేశ్వరరసము. వీర్యపుష్టినిచ్చునట్టిది ౪గురిగింజలప్రమాణము (చిన్నమెత్తు) చూర్ణముదీసి పిప్పళ్లచూర్ణము తేనెయుకలిపి భక్షింపవలెను. సర్వమైనరోగములకును దీనినిచూడవలసినది. భక్షించువానికిభక్తియుండవలెను. దీనివలన నివారించురోగము లెవ్వియనగా.

అంగకార్శ్యేగ్నిమాంద్యేచకాసె పిత్తేరసస్స్వయం॥మరిచైర్ఘృతసంయుక్తైః ప్రదాతవ్యోదినత్రయం । లవణంవర్జయేత్తత్రసాజ్యందధి చ యోజయేత్ । ఏకవింశద్దినంయావన్మరిచం సఘృతంపిబేత్ ॥ పథ్యంమృగాంకవద్జ్ఞేయం శయితోత్తానపాదతః ॥ యేశుష్కావిషమానలైఃక్షయరుజావ్యాప్తాశ్చయేకుష్ఠినో। యేపాండుత్వహతాఃకువైద్యవిధినా యెశోషిణోదుర్భగాః।యేతప్తావివిధైర్జ్వరైర్భ్రమమదోన్మాదైఃప్రమాదంగతాస్తేసర్వేవిగతామయాహ్యజవాస్యుః పోట్టలీసేవయా॥ ౫౯౦॥

తా. శరీరముకృశించి అగ్నిమాంద్యమైనవారికి కాసపైత్యములవారికి నీరసము మిరియపుపొడుము గలిసిన నేతితో ౩దినము లివ్వవలయును. అట్టిరోగికి లవణపదార్థములవదలి నేతితోగూడిన పెరుగును కలిసినభోజనము చేయించవలెను. ఈలాగున నిరువదియొక్కదినములు నేతితోకలిపిన మిరియపుచూర్ణముతో తినవలెను. దీనికిపథ్యము మృగాంకరసమునకు జెప్పినరీతియని యెఱుంగునది, పడుకొనునప్పుడు పాదములు పైకెత్తి పరుండవలెను. విషమాగ్నిచేత నెవ్వరు కృశించిరో క్షయరోగము కుష్ఠరోగము గలవారలెవ్వరో ఎవరు పాండురోగముగలిగి కుచ్ఛితవైద్యములచేత నెవ్వరు శుష్కించిపోవుదురో నానావిధములయిన జ్వరములచేతను భ్రమమదము ఉన్మాదములచేత నెవ్వరుప్రమాదమునొంది

రో వారందరీయౌషధసేవచేతను రోగవిముక్తులై గుఱ్ఱమునకున్నంత జవగలవారై యుందురు.

## రాజమృగాంకరసము.

రసభస్మత్రయోభాగాః భాగైకం హేమభస్మకం । మృతతామ్రస్యభాగైకం శిలాగంధకతాళకం ॥ ప్రతిభాగద్వయంసిద్ధమేకీకృత్యవిచూర్ణయేత్ । వరాటీఃపూరయేత్తేన అజాక్షీరేణటంకణం ॥ పిష్ట్వాతేనముఖంరుద్ధ్వా మృద్భాండేపరిరోధయేత్ । శుష్కంగజపుటేపాచ్యం చూర్ణయేత్స్వాంగశీతలం ॥ రసోరాజమృగాంకోయం చతుర్గుంజఃక్షయాపహః। దశభిఃపిప్పలీఃక్షౌద్రై మరిచైకోనవింశతిః । సఘృతైర్దాపయిత్వాథ వాతశ్లేష్మోద్భవేక్షయే॥ ౫౯౪॥

తా. రాజమృగాంక యోగమును జెప్పుచున్నాడు. రసభస్మము ౩ పాళ్లు సువర్ణభస్మము ౧ పాలు తామ్రభస్మము ౧ పాలు మణిశిల ౨ పాళ్లు గంధకము ౨ పాళ్లు తాళకము ౨ పాళ్లు ఈవస్తువుల నేకముచేసి చూర్ణముచేయవలయును. ఆచూర్ణమునుపట్టినన్ని గవ్వలనిండా కూరవలయును. పిమ్మట మేకపాలతో వెలిగారమునునూరి ఆముద్దతో గవ్వలనోటిభాగమును మూసివేయవలయును. వానినన్నిటిని నొకకుండయందుంచి శీలమన్ను యివ్వవలయును. దానినెండించి గజపుటమునందు పుటమువేయవలెను. దానిని స్వాంగశీతలమునదీసి చూర్ణముచేయవలెను. ఇదే రాజమృగాంకమనియెడు రసము. ౪ గురిగింజల ప్రమాణము నిచ్చినట్లైతె క్షయరోగమును హరించును. ౧౦ పిప్పళ్లు ౧౯ మిరియాలున్ను నూరినచూర్ణమును తేనెతోగలిపి రాజమృగాంకమును సేవింపవలయును. తేనెబదులు నేతితోనైనా కలిపి యిప్పించవలయును, ఇది వాతశ్లేష్మములవలన గలిగిన క్షయరోగమునకు పనికివచ్చును.

## శిలాజత్వాదిలోహము.

శిలాజతుమధువ్యోష తాప్యలోహరజాంసియః ।
క్షీరభుజ్నోచితస్యాశు క్షయక్షయమవాప్నుయాత్ ॥ ౫౯౫॥

తా. శిలాజత్తు, తేనె, శొంఠి, పిప్పళ్ళు, మిర్యాలు, హేమాక్షికము, లోహము, వీనిని ఏకచూర్ణముచేసి, తేనెతోగలిపి గుళికలుచేసి క్షయరోగికిస్తే క్షయరోగము నశించును, పాలుఅన్నమును తినవలెను, ఇక నెట్టియుగూడదు.



## గోరసనావటుక.

గోరసనానామౌషధిరస్యాస్సత్వంవిమిశ్రితమజాయాః పయసాయః ఖలుపాస్యతి జేష్యతియక్ష్మాణమత్యుగ్రం ॥ రమనాయశస్తదుక్తో యక్ష్మాణివనజకటుజటోలికామజ్జా। సలిలోమర్దనవిధినా వటికాకార్యాథవాశుష్కా॥

తా. బఱ్ఱెంకచెట్టుఅనియొకయోషధియున్నది దానియొక్క రసములోనిసత్వమును మేకపాలతోగలిపి యెవ్వడుపానము చేయగలడో వాడు మహోగ్రమైన క్షయరోగము నుజయించును. ఇంకను నొకవిధము, శంఖభస్మము త్రికటువులు జటామాంసిలోని మజ్జ, ఇవన్ని మర్దనవిధిచేసే తీరున మంచినీళ్ళతో మర్దనచేసి యెండించివటుకలుగాజేసిదానిని మేకపాలతో పుచ్చుకొనినను క్షయరోగముమానును.

## సూర్యావర్తరసము.

సూతార్ధో గంధకోమర్ద్యో యామైకం కన్యకాంబునా । ద్వయోస్తుల్యం తామ్రపాత్రం పూర్వకల్కేనలేపయేత్ ॥ దినైకం వాలుకాయంత్రే పక్వమాదాయచూర్ణయేత్ । సూర్యావర్తో రసోహ్యేష ద్విగుంజశ్శ్వాసభిద్భవేత్ ॥ ౫౯౭ ॥

తా. పాదరసము ౨ పాళ్లు గంధకము ౧ పాలు రెండును గలిపిగూడ పాలవేళ్ల రసములో ౧ జాము మర్దించవలయును. ఈరెంటికి తుల్యమయిన రాగిపాత్రయందీ మర్దించిన కల్కమును బూసి, ఒకదినము వాలుకాయంత్రమునందు పచనముచేసి పక్వమైనదానిని తీసి చూర్ణముచేయువలెను. ఇదే సూర్యావర్తరసము. ౨ గురిగింజలెత్తు పుచ్చుకొనగా శ్వాసలను హరించును (తేనెతోగాని, తమలపాకుతోగానిపుచ్చుకొనవలయును).

## రసేంద్రగుళిక.

కర్షం శుద్ధరసేంద్రస్య గంధకస్యాభ్రకస్యచ । తామ్రస్య హరితాళస్య లోహస్యచ విషస్యచ ॥ మరిచస్యచ సర్వేషాం శ్లక్ష్ణచూర్ణం పృథక్పృథక్ । మానోమ్లో ఘంటకర్ణంచ నిర్గుండీ కాకమాచికా ॥ కేశరాజం భృంగరాజ స్వరసేనసుభావితామ్ । కలాయ పరిమాణాంతు వటికాం కారయేద్భిషక్ ॥ కృత్వాదౌ శివమభ్యర్చ్య ద్విజాతీన్ పరితోష్యచ। జీర్ణాన్నే భక్షయేత్పశ్చా జ్జీర్ణమాంసరసాశనః ॥ అపివైద్యశతైస్త్యక్త

మమ్లపిత్తం నియచ్ఛతి । కాసం పంచవిధం హంతి శ్వాసంచైవ సుదుర్జయమ్ ॥ ౬౦౪ ॥

తా. గంధకము, అభ్రకము, తామ్రము, అర్దళము, లోహము, నాభి, మిర్యాలు ఇవి సమభాగాలు వేరువేరుగా చూర్ణముచేసి వస్త్రగాళితముచేసి యీ చూర్ణములను ప్రత్యేకముగా రసమందుంచి మర్దించి పుల్లప్రబ్బలి, మొక్కపుచెట్టుయొచెక్క, వావిలిచెక్క, కామంచిచెట్టు, కురువేరు, గుంటకలగర వీని వీని నిజరసములచేతను భావనచేసి, వైద్యుడు లంకలంతలేసి మాత్ర వటుకలుచేసి ముందుగ భగవంతుని బూజించి బ్రాహ్మణ సంతర్పణచేసి అన్నము తినినతర్వాత జీర్ణమునకు వచ్చినది కనిపెట్టి జీర్ణమాంసరసముతో దినగా నదివరకనేకవైద్యులు కుదరదని విడిచిపెట్టినదైనను. ఆమ్లపైత్యము నడంచును అయిదు విధములకాసలనున్ను శ్వాసలనున్ను హరింపజేయును.

## శ్వాసహేమాద్రిరసము.

ఆచ్ఛాదితశిలాం తామ్రం ద్విగుణం వాలుకార్ధయే । పక్త్వా సంచూర్ణ్యగంధేశౌ దినార్ధం తాం పునఃపచేత్ ॥ శ్వాసహేమాద్రినామాయం మహాశ్వాసవినాశనః । వర్ణవృద్ధికరోహ్యేష సువర్ణస్యనసంశయః॥

తా. గంధకమున్ను పాదరసమున్ను సమభాగాలుపెట్టి వాలుకాయంత్రమందుంచి పైన కాయగాయిమూతవేసి ౨ జాములువండి తీసి మూడున్ను కల్పి చూర్ణముచేసి దానిని మరల నెప్పటివలె దినమున్నర పచనముచేసేది. ఇదిశ్వాసహేమాద్రియని పేరుగలది. మహాశ్వాసలను నివారించును. శరీరమునకు గాంతి నిచ్చును. బంగారువంటి కాంతి నిచ్చును.

## అథ హిక్కాదౌ.

## పిప్పల్యాదిలోహము.

పిప్పల్యామలకీ ద్రాక్షా కోలాస్థి మధుశర్కరా ।
విడంగపుష్కరైర్యుక్తో లోహోహంతి సుదుర్జయామ్ ॥
ఛర్దిం హిక్కాం తథా తృష్ణాం త్రిరాత్రేణ నసంశయః ॥ ౬. ౦౭ ॥

తా. పిప్పళ్లు, ఉశిరికపప్పు, ద్రాక్షపండ్లు, రేగుగింజగుజ్జు, తేనె, పంచదార, వాయువిళంగాలు, పుష్కరమూలము వీనినన్నిటిని చూర్ణముచేసి వీనిలో లోహముకల్పి సేవించితే వాంతి, ఎక్కిళ్లు, విదాహము, ఇవి మూడుంరాత్రుళ్లలో నివారించును.



## మేఘడంబరరసము.

తండులీయద్రవైః పిష్టం సూతం తుల్యంచపిష్టకమ్ । వజ్రమూషాగతంచైవ భూధరే భస్మతాం నయేత్ ॥ దశమూలకషాయేణ భావయేత్ప్రహారద్వయమ్ । గుంజాద్వయం హరత్యాశు హిక్కాం శ్వాసం నసంశయః । అనుపానేన పాతవ్యో రసోయం మేఘడంబురః ॥ ౬౦౯ ॥

తా. పాదరసము, గంధకము, సమభాగాలు చేర్చి చిర్రివేళ్లరసముతో నూరి ఆ పిండిని వజ్రమూషయందుంచి భూధరపుటమునందు భస్మముచేయవలెను. ఆచూర్ణమును దశమూలకషాయములో ౨ జాములు నాననిచ్చి ౨ గురిగింజల ప్రమాణము సేవింపగా ఎక్కిళ్లు, శ్వాస, నివారించును. దీని కనుపానము దశమూలకషాయముతో నేద్రాగదగ్గది.

## తృష్ణాయాం.

తామ్రచక్రికయాబద్ధం సూతంతాళంసతుత్థకం ।
వటాంకురరసైర్దద్యాం తృష్ణాహృద్వల్లమాత్రతః॥ ౬౧౦॥

తా. తామ్రచక్రికచేత కట్టబడిన పాదరసమున్ను తాళకము మైలతుత్తమున్ను మర్రిఊడల అంసురాలరసముతో మర్దించిదానిని వల్లప్రమాణమునిచ్చినట్టయితే విదాహము బహరించును. తామ్రచక్రిత హంసపాదిసూకు.

## అథోన్మాదే.

ఉన్మాదేపర్పటీహృద్యా సాజీవీపయసాన్వితా ।
అపస్మారేచతత్ప్రోక్తం ఏతయోరాజ్యకేనవా॥ ౬౧౧॥

తా. ఉన్మాదమునకు పర్పాటకము చూర్ణించి మేక, గొఱ్ఱె యీ రెండింటిపాలతో ద్రాగించవలెను అపస్మారమునకు నిదియే యౌషధము. మేక, గొఱ్ఱెల నేతితోనైనా పుచ్చుకొనవచ్చును.

## ఉన్మాదాంకుశము.

త్రిదినంకనకద్రావైర్మహారాష్ట్రిరసైఃపునః । విషముష్టేశ్చతోయేన సమూల్యాప్యార్కచక్రికాం॥ కృత్వాతప్తాంసగంధాంతాం యుక్త్యాబంధనమానయేత్ ।తత్సమంకాలకం బీజమభ్రకం గంధకంవిషం।మర్దయేత్త్రిదినంసర్వం వల్లమాత్రంప్రయోజయెత్ ॥ ౬౧౩॥

తా. జిల్లేడు, దూసరవేళ్లను సమభాగాలు చూర్ణించి దానిని ఉమ్మెత్తాకురసముచేతనున్ను దుంపరాష్ట్రిపు రసముచేతనున్ను విషముష్టివేళ్ల రసముచేతనున్ను మర్దించి గంధకమువేసి దానినికాచి యుక్తిచేత బంధించవలెను దీనికి సమానము జుబిలిక బీరవిత్తులున్ను అభ్రకము గంధకము నాభివీనిని 3 దినములు మర్దింపవలయును. ఈ యౌషధమును వల్లప్రమాణము ప్రయోగించవలెను.

## త్రికత్రయాద్యలోహము.

యద్భేషజమపస్మారే తదున్మాదేచకీర్తితం॥ ౬౧౪॥
త్రికత్రయసమాయుక్తం జీవనీయయుతంత్వచం।
హన్త్యపస్మారమున్మాదం వాతవ్యాధింసుదుస్తరం॥ ౬౧౫॥

తా. అపస్మారమునకు చెప్పినదే యున్మాదమునకును నుపయోగించవచ్చును. రసవిష గంధకములు శొంఠి పిప్పలి మిర్యాలు కరక తాడి యుశిరికలు పాలచెట్టుగింజలు దాచిని చెక్క ఇవి సమభాగాలు వీనిచూర్ణము అపస్మారమును ఉన్మాదమును వాతవ్యాధిన్ని హరించును.

## స్వచ్ఛంద భైరవము.

గంధానమాక్షికమయ స్సరసావిషాణి సూతేంద్రటంకణకటుత్రయమగ్నిమంథం।శృంగింశివాందృఢతరంసురసేభశుండీ ర్నిరేణుఘృష్ట మలినామయహారిబంధం॥ ౬౧౬॥

తా. గంధకము, హేమాక్షికములు, ఇనుపభస్మము, వావిలిచెక్క, వసనాభి, పాదరసము, వెలిగారము, కటుత్రయము, తక్కిలిచెక్క, కర్కాటకశృంగి, కరక్కాయలు, సర్పాక్షిచెక్క, ముల్లంగి, గుంటగరలరసముతోనూరి ముద్దచేసి యుంచవలయును.

రాస్నామృతాదేవదారుశుంఠీ ముస్త్రశృతంపయః సగుగ్గులంపిబేత్కోష్ణ మను పానంసుఖావహం॥అత్రసురసానిర్గుండీ శృంగింవినాపికుర్వంతి॥
అయమేవస్వచ్ఛందభైరవః.

తా. దుంపరాష్ట్రిము, తిప్పసత్తు, దేవదారు, శొంఠి, తుంగముస్తలు వీనిని చూర్ణముచేసి కాచినపాలలోనుంచి శుద్ధిచేసిన గుగ్గిలమును గలిపి గోరువెచ్చగానుండగ దానిని పానముచేయవలెను. (ఇందులో సురసయనగా వావిలి, కర్కాటకశృంగి లేకుండానే కొందఱుచేయుదురు.)



## విజయభైరవతైలము.

రసగంధశిలాతాలంసర్వం కుర్యాత్సమాంశకం। చూర్ణయిత్వాతతశ్శ్లక్ష్ణ మారనాళేనపేషయేత్ ॥ తేనకల్కేనసంలిప్య సూక్ష్మవస్త్రంతతఃపరం। తైలాక్తంకారయేద్వర్తి మూర్ధ్వభాగేచతాపయేత్ ॥ వర్త్యధఃస్థాపితేపాత్రే తైలంపతతిశోభనే। లేపయేత్తేనగాత్రాణి భక్షణాయచదాపయేత్ ॥ నాశాయసూతతైలంత ద్వాతరోగానశేషతః। బాహుకంపంశిరఃకంపం జంఘాకంపంతతఃపరం ॥ ఏకాంగంచతథావాతం హంతిలేపాన్నసంశయః। రోగశాంత్యై ప్రదాతవ్యం తైలంవిజయభైరవం॥ ౬౧౭॥

తా. పాదరసము, గంధకము, మణిశిల, తాళకము ఇవన్నిసమాంశములుగా దెచ్చి సన్నవస్త్రమునందు బూయవలయును. దాని నారనిచ్చి వత్తిగాజేసి నూనెలోముంచి నిలపబెట్టి పైనదీపము వెలిగించవలయును. ఆవత్తికింద నొకపాత్రమునుంచవలయును, అప్పుడాపాత్రయందు పైనకాలుచున్న వత్తినుండి చమురుదిగును. ఆతైలముచేత వాతరోగియొక్క శరీరమంతటను బూతపూయవలెను. దానినేలోపలికి నియ్యవలయును ఈసూతతైలము సమస్తవాతరోగములను హరించును. బాహుకంపము, శిరఃకంపము, పిక్కలకంపము, ఏకాంగకంపము,గల వాతమును పైరాచుటచేతనే హరించును. రోగశాంతికొఱకు దీనినె లోపలికివ్వవలెను.

## పిష్టీరసము.

సూతాత్పంచార్కతశ్చైకం కృత్వా పిష్టిం సుగన్ధకమ్। సూతాంశం నాగవల్ల్యాశ్చ ద్రవైఃపిష్ట్వా ప్రలేపయేత్ ॥ తామ్రపత్రీం ప్రలిప్యైతాం రుద్ధ్వా గజపుటే పచేత్। ద్విగుంజం త్ర్యూషణేనార్ధం వపుర్వాతం సకంపకమ్ ॥ నిహంతి దాహసంతాప మూర్ఛా పిత్తసమన్వితమ్ ॥

తా. పాదరసము ౫పాళ్లు తామ్రభస్మము ౧పాలు గంధకము ౧పాలు నూరిముద్దచేసి పాదరసమునంతపరిమాణముగా తమలపాకులరసముతో మర్దనచేసి శుద్ధిచేసినయొకరాగిరేకునందు ఆమర్దనచేసినముద్దను బురదపాకముగాబూసి దానినిమూసి చీలమన్నిచ్చి గజపుటమునందు పచనముచేయవలయును. దానిని తీసి రెండుగురిగింజలంతప్రమాణము గలదానిని కటుత్రయముతోపుచ్చుకొనవలయును. దీనివలన సర్వాంగకంపమనియెడు వాత ముపసంహృతమైపోవును. ఇంకను దాహము, సంతాపము, మూర్ఛ, పిత్తము వీనితోగూడినవాతమును నశించును.

## కాలకంటకరసము.

వజ్రసూతాభ్రహేమార్క తీక్ష్ణముండం క్రమోత్తరమ్ ॥ మారితం మర్దయేదమ్లవర్గేణ దివసత్రయమ్ । త్రిక్షారం పంచలవణం మర్దితస్యసమం మతమ్ ॥ దత్వా నిర్గుండికాద్రావం మర్దయే ద్దివసత్రయమ్ । శుష్కమేతద్విచూర్ణ్యాథ విషంచాస్యాష్టమాంశతః ॥ టంకణం విషతుల్యాంశం దత్వా జంబీరజద్రవైః । భావయే ద్దినమేకంతు రసోయం కాలకంటకః ॥ దాతవ్యో వాతరోగేషు సన్నిపాతే విశేషతః । ద్విగుంజా మార్ద్రికద్రావై ర్ఘృతై ర్వా వాతరోగిణామ్ ॥ నిర్గుండీ మూలచూర్ణంతు మహిషాఖ్యంచ గుగ్గులుమ్ । సమాంశం మర్దయే దాజ్యే తద్వటీకర్షసమ్మితా ॥ అనుయోజ్యా ఘృతైర్నిత్యం స్నిగ్ధముష్ణంచభోజనమ్ । మండలాన్నాశయే త్సర్వాన్వాతరోగా న్నసంశయః । సన్నిపాతే పిబేచ్చాను రవిమూలకషాయకమ్ ॥ ౬౩౧ ॥

తా. వజ్రభస్మము ౧పాలు పాదరసము ౨పాళ్లు అభ్రకము ౩పాళ్లు హేమాక్షికాలు ౪పాళ్లు తామ్రభస్మము ౫పాళ్లు తీక్ష్ణభస్మం ౬పాళ్ళు మండూరము ౭పాళ్ళు ఇవన్నియొకచోటచేర్చి ఆమ్లవర్గముతో మర్దించవలయును. నిమ్మరసము, చింతపండురసము, పులిచెంచలిరసము, పుల్లప్రబ్బలిరసము, మాజీఫలరసము వీనితోమర్దనచెయ్యవలయును. ఇవన్నియు సమభాగములుగా నుండవలయును. ఈమర్దింపబడినదానితో సమానముగా క్షారత్రయము, పంచలవణముచేర్చి తర్వాతవానిరసముతో ౩దినములు మర్దింపవలయును. ఆమర్దించినదానినెండించి చూర్ణముచేసి దానిలో నెనిమిదవవంతునాభికలిపి దీనితోసమానముగా వెలిగారమునుజేర్చి నిమ్మపండ్లరసములో నొకదినము భావనచేయవలయును. ఇది కాలకంటకరసము. దీనిని వాతరోగములందు విశేషముగా సన్నిపాతములయందును ౨గురిగింజలయెత్తు అల్లమురసముతోగాని వాతరోగులకు నేతితోగాని యివ్వవలయును. వావిలివేళ్లచూర్ణము, మహిసాక్షి, గుగ్గిలము, ఇవిసమాంశములుజేర్చి నేతితోమర్దించి వటుకలుచేసి కర్షమెత్తువటుకను నేతితోఅనుపానముపెట్టి యివ్వవలయును. మృదువైయుష్ణమైన భోజనముపెట్టించవలెను. ఇట్లు ౪దినములుసేవించితే ఎట్టివాతరోగములనైనా సంహరించును దీనిని సన్నిపాతరోగికిచ్చినట్టయితే జిల్లెడువేరుకషాయమును వెంటనే ద్రాగించవలయును.

## అర్కేశ్వరరసము.

రసస్యభాగాశ్చత్వారోగంధకస్యదశైవతే। తామ్రస్యవటికాయాశ్చ దత్వాచైనామధోముఖీం ॥ సమ్యక్సిరుధ్యతస్యాశ్చ దద్యాదూర్ధ్వంశరావకం । భాండేనిరుధ్యయత్నేనభస్మనాపూర్యభాండకం ॥ అగ్నింప్రజ్వాలయేద్యామం ముఖంతస్యనిరుధ్యచ । స్వాంగశీతంసముద్ధృత్య తత్తామ్రం చూర్ణయేద్భృశం ॥ భావయేదర్కదుగ్ధేన పుటిత్వాదశధా పునః । రసోర్కేశ్వరనామాయం లవణాదివివర్జితః । మాషమాత్రప్రయోగేణ మణ్డలాదివినాశనః॥ ౬౩౨॥



తా. పాదరసము నాలుగుభాగాలు, గంధకము ౧౦భాగాలు, తామ్రమువటికచేసి దానినిఅధోముఖముగానుంచి లెస్సగాశీలమన్నిచ్చి దానిమీద నొకమూకుడుమూత వేయవలయును. దానినంతయును నొకభాండమునందునిరోధించి దానినిండనుభస్మము వెలిబూడిదతోనిండించిఅగ్నిజ్వాలచేయించి పొయిమీద దీనినుంచి యొక్కఝాము వంటచేయవలెను. పాకముచేయునప్పుడు కుండమూతిమూయవలయును. సాంగశీతలమునందు దానిని తీసి యాతామ్రమునుబాగుగా జూర్ణమునుగాజేసి జిల్లేడుపాలతో మర్దించిమర్దించి పదిమారులు పుటముపెట్టవలయును. ఇదిఅర్కేశ్వరరసము. ఉప్పులేనిభోజనముచేయవలయును. మాషమాత్ర ముపయోగించుటచేతను మండలవాతాదులు వినాశమొందును.

## తాలకేశ్వరరసము.

ఏకభాగోరసస్యాస్య శుద్ధతాళకభాగికాః। అష్టౌస్యుర్విజయాయాశ్చ గుడికాంగుడకశ్చుభాం ॥ ఏకైకాంభక్షయేత్ప్రాతశ్ఛాయాయాముపవేశయేత్ । తాలకేశ్వరనామాయం యోగోఽస్పర్శవినాశనః॥ మండలంచనిఘృష్యాథ చిత్రకేణోపలేపయేత్ । అల్పాస్పర్శప్రదోషేతు రక్తంనిస్సార్య దేశతః। విషలేపంప్రకుర్వీత వాతారేర్బీజలేపనం॥ ౬౩౩॥

తా. పాదరసము ౧ భాగము, శుద్ధిచేసినతాళకము ౮ భాగములు, తక్కిలిచెక్క ౮ భాగములున్ను గలియనూరి గుడికలుగాజేసి యుంచవలయును. ఒక్కొక్కగుడికను ప్రాతఃకాలమునందు భక్షింప జేయవలయును, ఎండతగలకుండా నీడనుండవలయును. తాళకేశ్వరమనెడు నీయోగము అస్పర్శమనెడి కుష్టురోగమును నశింపజేయును. పెద్దమండలముగా నుండెనేని దానిని గోకి చిత్రమూలరసముపట్టించవలెను, చిత్రమూలమువేరును నీటనరుగదీసి దానిపై పూయవలయును. కొద్దిగానుండు మచ్చలు గలప్రదేశమునందు ఆప్రదేశమునందు కొంచెము రక్తమీవలకు వచ్చునట్టుజేసి దానిమీద నాభి నరుగదీసిపూయవలయును. దానిపైన ఆముదపుగింజల నలుగగొట్టి ఆపిండిని పూయవలయును.

అర్కేశ్వరరసము.

రసేనగంధంద్విగుణంవిమర్ద్య తామ్రస్యచక్రేణసుతాపితేన । ఆచ్ఛాదయిత్వాథతతఃప్రయత్నా చ్చక్రేవిలగ్నంచతతః ప్రగృహ్య । సంచూర్ణ్యచద్వాదశభార్కదుగ్ధైః పుటేతవహ్నౌత్రిపలాజలైశ్చ । సంభావితోర్కేశ్వరఏషసూతో గుంజాద్వయంచాస్యఫలత్రయేణ ॥ దదీతమాషత్రితయేనసుప్తి వాతాద్విముక్తోభవేద్ధితాశీ। క్షారంసుతీక్ష్ణందధిమాంసమాషం వృంతాకమధ్వాదివివర్జనీయం॥౬౮౧॥

తా. రసము ౧ పాలు గంధకము ౨ పాళ్ళు మర్దించి చక్రాకారమయిన రాగిరేకును బాగుగాకాచి దానిమీద ఆచ్ఛాదనచేసియుంచి ఆవేడిరేకున అంటినదానినితీసుకొని చూర్ణముచేసి ౧౨ సార్లుపుటమువేసి చిత్రమూలము త్రిఫలములకషాయముతో లెస్సగాభావనచేసియుంచగా నదియేయర్కేశ్వర రసము అని చెప్పబడును. త్రిఫల రరసముతో రెండు గురిగింజలయెత్తుగాని మాషత్రయముగాని రోగికిచ్చినట్టయితే సుప్తివాతమువలన విముక్తుడగును, హితమైనవస్తువులను దినవలెను. ఉప్పు, కారము, పెరుగు, మాంసము, మినుము, వంకాయ, తేనె, మద్యము, వీనిని వదలివేయవలయును.

సిద్ధతాళకేశ్వరము.

తాళసత్వచతుర్థాంశం సూతకృత్వాచకజ్జలీం। సోమరాజీకషాయేణ మర్దయిత్వాపునఃపునః ॥ అధోభూధరగంపాచ్యం కాచకుప్యాందినత్రయం। తాళేనసదృశంకించిదౌషధం కుష్టరోగిణాం।సర్వంవాతవికారఘ్నం గ్రంధిశోధనివారణం॥ ౬౮౩॥

తా. తాళకము ౪ పాళ్లు పాదరసము ౧ పాలు వీనిని ముద్దగాచేసి క్రాలుగచ్చవేళ్ల కషాయముతో మర్దించవలెను. ఇట్లు ౪ పర్యాయములు మర్దించి భూధరయంత్రమనెడు పాతాళయంత్రమందు కాచకుప్పెలోపెట్టి 3 దినములు వంటచేయవలయును. తాని కాయంత ఔషధమును కుష్ఠరోగుల కివ్వవలయును వాతరోగుల కిచ్చినట్టయితే వాత వికారముల నణంచుటయేకాక వాతగ్రంధులను వంజులను నివారించును.

త్రిగుణాఖ్యరసము.

గంధకాష్టగుణంసూతం శుద్ధం మృద్వగ్నినాక్షణం। పక్త్వావతార్యసంచూర్ణ్య చుంచూన్యభయాయుతం ॥ సప్తగుంజమిదంఖాదే ద్వర్ధయేచ్చదినేదినే। గుంజైకైకక్రమేణైవ యావత్స్యాదేకవింశతి ॥ క్షీరాజ్యశర్కరామిశ్రం శాల్యన్నంపథ్యమాచరేత్ । కంపవాతప్రశాన్త్యర్థం నిర్వాతేనివసేత్సదా ॥ త్రిగుణాఖ్యోరసోనామ పక్షాత్కంపవాతనుత్ ॥



తా. గంధకము ౧ పాలు పాదరసము ౨ పాళ్ళు, ఈరెంటిని మృదువయిన యగ్నిచేత క్షణమాత్రము కాచి శుద్ధమైన యీ రెంటిని దింపి చూర్ణముచేసి ఆముదపు వేళ్ళున్ను కరక్కాయ పల్కులున్ను కలిపి, మొదట ౭ గురిగింజలయెత్తు గలదానిని పుచ్చుకొనవలయును. దినదినము ఒక్కొక్క గురిగింజ ప్రమాణమును ఎచ్చుచేయుచు ౨౧ గురిగింజలఎత్తు పర్యంతము వృద్ధిచేయవలయును. దీనివలన కంపవాతములణంగును. ఈరోగికి పథ్యము, పాలు నెయ్యి పంచదారకలిసిన తెల్లబియ్యపు అన్నమును దినవలయును. గాలి లేని ప్రదేశమునందు రోగి నుంచవలయును. ఇది త్రిగుణాఖ్యరసము 3 పక్షములకు అనగా ౪౫ దినములకు కంపవాతమును పోగొట్టును.

రక్తపిత్తేచయేయోగాస్తా న్పిత్తేష్వపియోజయేత్ ॥ ౬౮౫॥

తా. రక్తపిత్తమునందు చెప్పినయోగములు కేవలపైత్యమునందు నుపయోగించుకొనవలెను.

అథవాతరక్తే.

గుడూచీలోహము.

కనకభుజగవల్లీ మాలతీపత్రపూర్వా దళరసకునటీభి ర్మర్దితస్తైలయోగాత్ । అపహరతిరసేంద్రః కుష్ఠకండూవిసర్పి స్ఫుటితచరణరంధ్రం శ్యామలత్వం నరాణామ్ ॥ అస్య తైలస్యలేపేన వాతరక్తంప్రశామ్యతి లేపసూతః అత్రార్కేశ్వరోపియోజ్యః ॥ గుడూచీసార సంయుక్తం త్రికత్రయసమన్వయాత్ । వాతరక్తం నిహంత్యాశు సర్వరోగహరోపి సః ॥ అత్ర లోహఇతి శేషః, అస్యనామగుడూచీ లోహమితి.

తా. పాదరసము, ఉమ్మెత్తఆకురసము, తామలపాకులరసము, మాలతీపత్రములు వీనియొక్కఆకులరసముచేతనున్ను నేపాళమణిశిలచేతనున్ను తైలముతోగలిపి మర్దనచేయబడినదై కుష్టురోగమును కండూతిరోగమును విసర్పిరోగమును కాలుబ్రద్దలై రంధ్రము పడిన రోగమునున్ను శరీరమంతటను నల్లపడిపోయెడి రోగమునున్ను హరించును. ఈతైలము మర్దనచేయుటచేత వాతరక్త ముపశమించును. దీనిని లేపముచేయునపుడు అర్కేశ్వరరసమును దీనిలో గలపవలయు. తిప్పతీగయొక్క సారముతోకలిసిన దానితో త్రిక

త్రయమును సంబంధపర్చిన యెడల వాతరక్తమును హరించును మరియు ననేకరోగములను హరించును, తిప్పతీగరసముతోపాటు లోహభస్మముగూడను జేర్చవలయునని యెఱుంగునది.

### పవనాశనరసము.

ప్రక్షిప్య గంధం రసతుల్యభాగం కల్వప్రమాణంచవిధం సమస్తాత్ । కృశానుతోయేనచ భావయిత్వా వల్లం దదీతాస్య మరుత్ప్రశాంత్యై ॥ అపస్మారే తథోన్మాదే సర్వాంగవ్యథనేపిచ । దేయోయం వల్లమాత్రంతు సర్వవాతనివర్తయే ॥ ౬౫౧ ॥

తా. పాదరసము, గంధకము సమాంశములుగూర్చి చిత్రమూలకషాయములో భావనచేసి మర్దించి కల్వప్రమాణముగా(అనగా ౨ గురిగింజలెత్తు)వాయురోగి కివ్వవలయు. వాయువు శాంతించును. దీనిని అపస్మారరోగికిన్ని ఉన్మాదరోగికిన్ని సర్వాంగ కంపవాతరోగికిన్ని వల్లమాత్రముగా నివ్వదగినది. అన్నివాతములు దీనివలన నివర్తించును.

### ఆమవాతారిః.

ఏరండమూల త్రిఫలా గోమూత్రం చిత్రకం విషమ్ ।
గుంజైకా ఘృతసంపన్నా సర్వాన్వాతాన్వినాశయేత్ ॥ ౬౫౨ ॥

తా. ఆముదపుచెట్టువేళ్ళు, త్రిఫలములు, చిత్రమూలము, నాభి, వీనిని గోమూత్రముతో మర్దనచేసి, చేసినముద్దలో నొకగురిగింజంత తూనికగల దానినిదీసి నేతితో గలిపిపుచ్చుకొనగా సమస్తవాతములు వినాశనమగును.

### వృద్ధదారాద్యలోహము.

వృద్ధదారత్రివృద్దంతీకరికర్ణాగ్నిమానకైః ।
త్రికత్రయసమాయుక్త మామవాతాంతకంద్వయః ।
సర్వానేవగదాన్హంతి కేసరీకరిణోయథా ॥ ౬౫౩ ॥

తా. బొద్దిచెట్టుసమూలము, తెల్లతెగడ, దంతివేళ్ళు, ములుమోదుగచెట్టువేళ్ళు, చిత్రమూలము, వేపచెక్క, బూరుగబంక, త్రికత్రయముతో గల్పి సూక్ష్మచూర్ణముచేసి దానితో లోహముగలిపి దానిని అనుపానాల ప్రకారము ఇచ్చినట్టయితే నిది సమస్తరోగములను ఏనుగుల నీసింహము హరించును.



### ఆమవాతారివటిక.

రసగంధక లోహార్కతుల్యటం కణాసైంధవాన్ । సమభాగైర్విచూర్ణ్యాథ చూర్ణాద్విగుణగుగ్గులుః ॥ గుగ్గులోః పాదికందేయం త్రిఫలాచూర్ణముత్తమం । తత్సమంచిత్రకస్యాథ ఘృతేనవటికాంకురు ॥ ఖాదేన్మాసద్వయంచేదం త్రిఫలాజలయోగతః । ఆమవాతారివటికా పాచికాభేదికాతతః ॥ ఆమవాతంనిహంత్యాశు గుల్మశూలోదరాణిచ । యకృత్ప్లీహానమష్ఠీలాం కామలాంపాండుకామలాం ॥ హలీమకామ్లపిత్తేచ శ్వయథుంశ్లీపదార్బుదాన్ గ్రంథిశూలంశిరాశూలం గృధ్రసీంవాతరోగహా ॥ గళగండంగండమాలాం క్రిమికుష్ఠవినాశినీ । ఆమవాతేప్యతీవోగ్రే దుగ్ధం ముద్గంచవర్జయేత్ ॥ ౬౫౪ ॥

తా. రసము, గంధకము, లోహము, తామ్రము, ఇవి సమభాగములు. వీటితో సమము వెలిగారము, సైంధవలవణము, ఈరెండును సమభాగములు. వీనిని చూర్ణముచేసి చూర్ణముకంటె రెట్టింపు గుగ్గిలమున్ను గుగ్గిలములో నాల్గవవంతు కరకతాడి యుశిరికల చూర్ణమున్ను ఈచూర్ణముతో సమానము చిత్రమూలము చూర్ణమున్ను ఈయావత్తుచూర్ణమునుఆవునేతినోమర్దించి వటుకలుచేసియుంచవలయును. దీనిని రెండుమాసములపర్యంతము త్రిఫలముల కషాయముతో తినవలయును ఇది ఆమవాతారివటియని చెప్పబడును ఇదిఆకలి పుట్టునట్లు చేయుటయువిరోచనము ఝూడించుటయునుజేసి ఆమవాతమును శీఘ్రముగా బోగొట్టును. మఱియు గుల్మమును శూలలను, ఉదరములను, గండెవాతమును పీనసను, అష్టీలను, కామర్లను, పాండుకామర్లను, హలీమకముకమును, ఆమ్లమును, పిత్తమును, దగ్గు, ఉబ్బసమును, నారికురుపులను, అర్బుదమనెడుజాతి కురుపులను, వాతగ్రంధులను, శూలమును, నక్కశూలలను, గృధ్రసియనెడు పక్షవాతమున్ను గళరోగమును, గండమాలను, క్రిములను కుష్టును వీనిని సాఫుగాహరించును. ఆమవాతము అధికముగానున్న పక్షమునకు పాలు, పెసరపప్పు, వీనిని వర్జింపవలయును.

### అథశూలే.

### విద్యాధరాభ్రము.

విడంగముస్తత్రిఫలాగుడూచీ దంతీత్రివృచ్చిత్రకటూని చైవ ।

ప్రత్యేక మేషాంపిచుభాగచూర్ణం పలానిచత్వారిచసోమనస్య॥గోమూత్రసి ద్ధస్యపురాతనస్య కిమ్వాస్యదేనియానిచిరాటికాయాః। కృష్ణాభ్రచూర్ణస్య పలంవిశుద్ధం నిశ్చంద్రకంశ్లక్ష్ణమతీవసూతాత్ ॥ పాదోనకర్షంస్వరసేనఖ ల్లం శిలాతలెనున్యమనోదనస్య। సంశోష్యపశ్చాదతిశుద్ధ గంధ పాషాణ చూర్ణేనపిచూంబితేన ॥ యుక్త్వాతతఃపూర్వరజాంసిదత్వాసర్పిర్మధుర్భ్యా మవమర్ద్యయత్నాత్ ।నిధాపయేత్స్నిగ్ధవిశుద్ధభాండే తతఃప్రయోజ్యేస్య రసాయనస్య॥ ప్రాఙ్మాషకాద్వావధకాత్రయోవా గవ్యం పయోవాశిశిరంజ లంవా।పిబేదయంయోగవరఃప్రభూతకాలప్రణష్టాననదీపకేషు ॥ యోగోని హన్యాత్పరిణామశూలం శూలంతథాన్నద్రవసంజ్ఞికం॥ యక్ష్మాంమ్లపిత్తం గ్రహణీంప్రవృద్ధాం జీర్ణజ్వరంలోహితకంచకుష్టం। నసంతితేయాననిహంతి రోగాయోగోత్తమస్సమ్యగుపాస్యమానః॥ ౯౯౫॥

తా. వాయువిళంగాలు తుంగముస్తలు కరక్కాయలు ఉశిరికలు తాడికాయలు తిప్పతీగ దంతివేళ్ళు తెల్లతెగడ చిత్రమూలము శొంఠి పిప్పళ్ళు మిర్యాలు బూరుగవేరు ఇవిసమభాగాలుకూర్చి క్రాలుగచ్చ ర పలములు చాలకాలమునుండియుండిన ఊరగాకర, దీనిని గోమూత్రమునందు నానబెట్టియుంచవలయును, బాగాశుద్ధిచేసి తళుకులేకుండజేసిన కృష్ణాభ్రక చూర్ణము ౪పాలు పాదరసము ౩౦౪పాలు, ఊక సెగగలుగజేసి యొకశిలాప్రదేశమునందు ఖల్వమును నిలిపిమర్దించి శోషింపజేసి తర్వాతగంధకము సూదంటురాయిచూర్ణమును మిశ్రమముగా నూరి ఇదివరకుచేర్చిన పదార్థములచూర్ణమును యుక్తిగాగలిపి నెతి తోడనున్ను తేనెతోడనున్ను మెలుకువగా మర్దించియుంచవలయును. దానినినేతితో నదివరకుతడిసి లోపలనున్నగా మెరుగుగా నున్నకుండలోనుంచి ధాన్యపుటమున నునిచితీసి రోగముల విషయమై ప్రయోగించవలయును. ఇది రెండుమాషములుగాని 3 మాషముల ఎత్తు గలదానినిగాని తీసి ఆవుపాలతోనైనాసరే లేక చన్నీళ్ళతోనైనాసరే కలుపుకొని ద్రాగవలెను. దీనివలన నెమ్మదించువ్యాధులు చాలకాలము నుండియుండిన శుక్లనష్టము మొగము తెలివితప్పియుండుట ఆకలిలేకుండుట అనువాటినిన్ని పరిణామశూలనున్ను అన్నద్రవమనెడుశూలనున్ను క్షయరోగమునున్ను ఆమ్లపిత్తమునున్ను గ్రహణినిన్ని జీర్ణజ్వరమునున్ను రక్తస్రావమునున్ను కుష్ఠరోగమునున్ను వీనిని హరించును పెక్కుమాటలేల? దీనివలన కుదరని రోగములు లోకంబునలేవు దీనిని లెస్సగా ఉపయోగించవలెను అన్నద్రవమనగా



అన్నముతిని లేవగానే శూలనొప్పి వచ్చి తినినఅన్నమును, వమనముచేయించును, వెంటనె నొప్పిఆగిపోవును.

## పథ్యాలోహము.

పథ్యాలోహ రజశ్శుంఠీ తచ్చూర్ణం మధుసర్పిషా।
పరిణామరుజం హంతి వాతపిత్తకఫాన్వితామ్ ॥ ౯౯౬ ॥

తా. కరక్కాయలున్ను,లోహభస్మమున్ను, శొంఠిన్ని,వీని చూర్ణమును తేనెతోనున్ను నేతితోనున్ను పుచ్చుకున్నట్టయితే వాతమువలన గాని పైత్యముచేతనుగాని కఫముచేతనుగాని సంభవించిన పరిణామశూలను హరించును.

## కృష్ణాభ్రలోహము.

కృష్ణాభయాలోహచూర్ణం లేహయేన్మధుసర్పిషా।
పరిణామభవం శూలం సర్వంహంతి త్రిదోషజమ్ ॥ ౯౯౭ ॥

తా. పిప్పళ్లు, కరక్కాయలు, లోహభస్మము వీనిని సమచూర్ణముచేసి తేనెతోగాని మిశ్రమముచేసి పుచ్చుకొన్నట్టయితే త్రిదోషములవలన గలిగిన నానావిధములైన పరిణామశూలలను హరించును.

## మధ్యపానీయభక్తగుళిక.

కృష్ణాభ్రలోహ మలశుద్ధవిడంగచూర్ణం ప్రత్యేకమేకపలికం విధివద్విధాయ। చవ్యం కటుత్రయఫలత్రయ కేశరాజ దంతీపయోదచపలానలఖండకర్ణాః ॥ మానోల్లశుక్లబృహతీత్రివృతాస్ససూర్య వర్తాః పునర్నవకయాసహితం త్విమీషామ్। మూలం ప్రతిప్రతిసుశోధిత మక్షమేకం చూర్ణం తదర్ధరసగంధకసంయుతంచ ॥ కృత్వార్ద్రకీయ రససమ్మిళితంచ భూయః సంపిష్య తస్య విధివద్గుడికాకృతాసా। హంత్యామ్లపిత్తమరుచిం గ్రహణీమసాధ్యాం దుర్నామకామలభగంధరశోషశోథాన్ ॥ శూలంచ పాకజనితం సతతంచమందం సద్యఃకరో త్యుపచితం చిరమంతరాగ్నిమ్। కుష్టాన్నిహంతి పలితంచవలింప్రవృద్ధాం శ్వాసంచ కాసమపి పాండుగదాన్నిహన్యాత్ ॥ వార్యన్నమాషదధికాంజిక మస్యతక్ర వృతామ్లతైలపరిపక్వభుజోయథేష్టం। శృంగాటబిల్వ గుడకంచటనారికేళ దుగ్ధాని సర్వవిదళం కదళీఫలంచ ॥ వ్యాయామమైథునపరిశ్రమ వహ్నితాప తప్తాంబుపాన పనసాదివివర్జయేత్తు॥ఆర్ద్రికస్వరసమంబుపానీయంచానుపేయమ్॥ ౯౯౮॥

తా. కృష్ణాభ్రకము, మండూరము, వాయువిళంగాలు ఇవన్ని ఒక్కొక్కపలము చొప్పునచేర్చి దానిలో-చవ్యము, శొంఠి పిప్పలి మిర్యాలు, కరకతాడి,యుశిరికలు, కురువేరు, దంతివేరు, (చిత్రివేళ్ళు) తుంగముస్తలు, పిప్పలికట్టె, చిత్రమూలము, నల్లేరు, చిట్టాముట్టివేళ్ళు, తెల్లనేలములగ, తెల్లతెగడ, ప్రొద్దుతిరుగుడుచెట్టువేరు, తెల్లగలిజేరు ఇవన్నియును ప్రతివస్తువుయొక్క వేళ్ళు బాగుగాశోధించి యొక్కొక్కయక్షముచొప్పునచేర్చి చూర్ణముచేసి అక్షములో సగముపాదరసమున్ను, గంధకమున్నుకలియనూరి అల్లపురసముతో గలిపి మర్దించి విధియుక్తముగాగుళికలుచేసి యుంచవలెను. దీనివలన నివారించురోగము ఆమ్లపిత్తము, అరుచి, అసాధ్యమయినగ్రహణి, దుర్నామము, కామిల, భగంధరము, శోష, నంజు, శూల, అతితాపము, శైత్యమాంద్యము పీనినడచినవెంటనె మిక్కిలి ఆకలిగలుగజేయును. కుష్ఠరోగమును వెంట్రుకలునెరయుటను శరీరము ముడుతలుపడుటను, శ్వాసములను, కాసలను, పాండురోగములను సంపూర్ణముగాహరించును. దీనికిపథ్యములు.నీళ్లలోనియన్నము, మినుములు, పెరుగు, కలి, పులిమజ్జిగ, ఉసిరిక, తైలపక్వవస్తువులు (తైలమనగా నిచటనెయ్యి) వీనిని యథేచ్ఛముగా బుచ్చుకొనవచ్చును. అల్లము, మారెడుగుజ్జు బెల్లము కొబ్బరిపాలు ప్రబ్బలిన్ని (నీటిప్రబ్బలి, మెట్టప్రబ్బలి, అనెవిమూడున్ను) అరటిపండ్లున్ను ఇవిన్ని పుచ్చుకొనవచ్చును. ఇక విడువవలసినవేవియనగా దూరమునడుచుట, మైథునము, పరిశ్రమము, నిప్పుసెగకాగుట, వేడినీళ్ళుత్రాగుట,పనసతొనలు వగైరాలుతినుట, వీనినివదలివేయవలయును. ఇద్దానిని పుచ్చుకొనునప్పుడు ఔషధముపుచ్చుకోగానె అల్లపుకొమ్ము నిజరసమున్ను అదిపుచ్చుకున్నతర్వాత మంచినీళ్ళున్ను వెంటనే పుచ్చుకొనవలయును.

## పీడాభుంజీరసము.

వ్యోమపారదగంధాశ్మజయపాలకటంకణాః । వహ్నిచంద్రశాల ద్విద్విభాగాజంభాంభసాగ్రహం॥పిష్ట్వాకోలమితాఃకృత్వా గుడకాంజికతో వటీః । విచరేదామశూలాదౌ క్రిమిశూలేవిశేషతః ॥ పథ్యంతత్రోదనం చాత్రజంభార్థశీతలాఃక్రియాః॥ ౬౭౫॥

తా. అభ్రకము, పాదరసము, గంధకము, మణిశిల, నేపాళాలు, వెలిగారము ఇవన్నియొక్కొక్కభాగము గలవి. చిత్రమూలము, కంపిల్లము, లేకువేళ్లు ఇవిరెండేసిభాగములు ఇవన్ని చూర్ణించి నిమ్మపండ్లరసముతో మర్దించిన్ని, బెల్లపుకలితోనున్ను మర్దించిన్ని వటికలుచేసి ఆమశూలాదులయందు నడపవలెను. క్రిమిశూలయందు ముఖ్యముగా నడపవలయును. దీనికిపథ్యము మజ్జిగఅన్నము తినవలెను నిమ్మకాయ ఊరుగాయ నక్కరకువచ్చును. ఇంకా శీతలోపచారక్రియలు చేయవలయును.



## శుద్ధసుందర రసము.

సమంతామ్రదళంలిప్త్వా రసేంద్రేణద్విగంధకం । మృదువస్త్రేణసమావేష్ట్య పటువస్త్రేపుటందదేత్ ॥ సంచూర్ణ్యహేమవాతాది చిత్రకవ్యోషజైర్ద్రవైః । షోడశాంశంవిషందత్వా చూర్ణయిత్వాస్యవల్లకం ॥ ప్రాగుక్తైరనుపానైశ్చ సద్యోజాతంచవాతజం । కఫజంపంక్తిశూలంచ హన్యాత్ శ్రీశివశాసనాత్ ॥ ౬౭౬॥

తా. రసము ౧ పాలు గంధకము రెండుపాళ్లు, ఇవి కలియనూరి, సమానమయిన యొకరాగిరేకుకు దళముగా బూతపూసి, మృదువైనవస్త్రమునకు చుట్టిగట్టివస్త్రముదానిపై నచుట్టి పుటముపెట్టవలెను. దానినితీసి, హేమాక్షీకములు, ఆముదపువేళ్ళు, చిత్రమూలము, త్రికటువులు వీసిరసములుదీసి ఇందులో 16వవంతు నాభినివేసి చూర్ణముచేసి దీని మాత్రను వెనుకచెప్పిన యనుపానములచేతను(అనగా అల్లపురసముతోను)యిప్పించవలెను. దీనివలన సద్యోజాతశూలలు వాతశూలలును హరించును. ఇంకను కఫజాతివలన బుట్టినశూలలున్ను పంక్తిశూలలనున్ను శ్రీశివశాసనమువలన నశింపజేయును.

## శంఖవటి.

చించాక్షారపలంపటుత్రవజపలంనింబూరసేకల్కితం। తస్మిన్ శంఖపలంసుతప్తమసకృన్నిర్వాప్యశీర్ణాంవిధిః । హింగువ్యోషపలం రసామృతవలీన్నిక్షిప్యనిష్కాంశికాః । రుద్ధ్వాశంఖవటీక్షయగ్రహణికారుక్పంక్తిశూలాదిషు॥ ౬౭౭॥

తా. చింతబెరళ్ళుకాల్చిన భస్మమున్ను, చేదుపాట్లసమూలమున్ను, ఈరెండున్ను పలముపలముచొప్పున తెచ్చి వేపచెక్కరసముతో పిండిగానూరి దానియందు అనేకపర్యాయములు కాల్పుపొందిన శంఖమునుదెచ్చి చల్లార్చి అందువలన నేర్పడినచూర్ణమును పలమున్ను, ఇంగువయున్ను, త్రికటువులున్ను పలప్రమాణముజేర్చి, రసము, నాభి, గంధకము, వీనిని నిష్కనిష్కప్రమాణములగువాని నుంచి ఇదంతయు నేకముగా జేసి కట్టి చీలమన్నిచ్చి పుటములోదీసి వటుకలు చేయవలయును.క్షయరోగము గ్రహణిబాధ పంక్తిశూలలు మొదలయినవానియం దుపయోగపర్చవలెను. ఇది శంఖవటి యనంబడు.

## జ్వరశూలహరరసము.

రసగంధకయోఃకృత్వా కజ్జలీంభాండమధ్యగాం । తత్రాధోవదనాం తామ్రపాత్రీం సంరోధ్యశోషయేత్ ॥ పాదాంగుష్ఠప్రమాణేన చూల్యాం

జ్వాలేనతాందహేత్ । యామద్వయంతత స్తత్ర స్సరసపాత్రం సమాహరేత్ ॥ సంచూర్ణ్యగుంజాయుగళం త్రితయంవావిచక్షణః । తాంబూలదళ యోగేన విద్యాత్సర్వజ్వరప్రణుత్ ॥ జీరసైంధవసంలిప్త రవక్త్రాజ్వరిణోదినం । అస్యసుప్రావృతస్యాత్ర యామార్థాద్విజ్వరాకృతి ॥ స్వేదోద్గమోభవత్యేవ దేవిసర్వేషుప్రాప్తసు। చాతుర్థికాదీన్ విషమాన్ నవమాగామినంజ్వరం। సాధారణంసన్నిపాతం జయత్యేవనసంశయః॥ ౯౨॥

తా. రసగంధకములు కజ్జలీగానూరి యొకభాండము మధ్యమునందుంచవలయును. దానిమీద నొకరాగిపాత్రమును తలక్రిందుగా బోర్లించవలయును దానిని సందులేకుండునట్లు బిగించి ఎండపెట్టవలెను. దానిని కాలిబొటనవ్రేలంత లావు పొడుగుగల నొకపొయ్యిచేసి దానిమీదనుంచి, దానినిదహింపవలయును. ఇట్లు ౨ ఝాములయిన తరువాత దానిమీదనున్న రసపాత్రమును దీసివేయవలయును. దానిలోనియౌషధమును తీసి చూర్ణమునుజేసి ౨ గురుగింజలుగాని 3 గురుగింజలెత్తుగాని తమలపాకులోకలిపి యిచ్చినట్టయితే సమస్తజ్వరములును హరించును. జీలకర్ర, సైంధవలవణము దీనినిచూర్ణించి నోటను ౧దినము రాయవలెను. దానిని బట్టబాగాకప్పి ౪ గడియలుంచగా జ్వరము హరించి చెమటపట్టుట అనునివి అన్నివిధజ్వరములకు గలుగును. చాతుర్థికము మొదలయిన విషమజ్వరము నూతనముగావచ్చిన జ్వరములనున్ను సాధారణ సన్నిపాతములను జయించును సంశయములేదు.

## శూలకేసరిరసము.

శుద్ధసూతంద్విధాగంధం యామైకం మర్దయేద్దృఢం । తయోస్తుల్యంశుద్ధతామ్రం సంపుటేతన్నిరోధయేత్ ॥ ఊర్ధ్వాధోలవణందత్వా మృద్భాండేధారయేద్భిషక్।తతోగజపుటేపక్త్వాస్వాంగశీతంసముద్ధరేత్ ॥ సంపుటంచూర్ణయేత్సూక్ష్మం పర్ణఖండేద్విగుంజకం । భక్షయేత్సర్వశూలార్తోహింగుశుంఠీచజీరకం॥ వచామరిచజంచూర్ణం కర్షముష్ణజలైఃపిబేత్ ।అసాధ్యంసాధయేచ్ఛూలం రసశ్శూలకకేసరీ॥ ౯౩॥

తా. పాదరసము ౧పాలు గంధకము౨పాళ్లు ఈరెంటిని నొకజాముకాలము దృఢముగామర్దింపవలయును. ఈరెంటికినిసమానముగా శుద్ధతామ్రమునుదెచ్చి యిదంతయు నొకసంపుటమునందు బెట్టవలయును. దానినొకకుండయందుంచవలయును. ఉంచుటలో అడ్డుగునకొంతఉప్పువుబోసి దానిమీద సంపుటమునుబెట్టి పైభాగమంతయు మూతవరకును



ఉప్పుబోసి పైనమూతవేసి చీలమన్నిచ్చి యెండించి గజపుటము వేయవలయును. తరువాత దానిని సాంగశీతలముగాగానిచ్చి తీసివేసి యాసంపుటమును చూర్ణముచేసి వస్త్రగాళితము చేసి ఆచూర్ణమును ౨గురుగింజలంత దీసి తమలపాకుతో దినిపించవలయును. దానివలన సకలశూలలును హరించును. దానికి సదుపాయముగా ఇంగువ, శొంఠి, జీలకర్ర, వస,మిరియాలు వీనినన్నిటిని చూర్ణించి యీచూర్ణమును కర్ష మెత్తుదీసికొని వేడినీళ్లతో బుచ్చుకొనవలయును. అసాధ్యశూలలనన్నిటిని హరించును.

## చతుస్సమలోహము.

అభ్రంతామ్రంరసంలోహం ప్రత్యేకంసంస్కృతంపలం । సర్వమేతత్సమాహృత్య గృహ్ణీయాత్కుశలోభిషక్॥ ఆజ్యేపలద్వాదశకే దుగ్ధేవత్సరసంఖ్యకే । పక్త్వాతత్రక్షిపేచ్చూర్ణం సపూతంఘనతంతునా॥విడంగత్రిఫలావహ్ని త్రికటూనాంతథైవచ। పిష్ట్వాపలోన్మితానేతాన్ యధాసమ్మిశ్రితాంనయేత్॥ తతఃపిష్టంశుభేభాండే స్థాపయేత్తుంవిచక్షణః। ఆత్మనశ్శోభనేచాహ్ని పూజయిత్వారవింగురుం॥ ఘృతేనమధునాపిష్ట్వా భక్షయేన్మాషకాదికం । అష్టౌమాషాన్ క్రమేణైవ వర్ధయేత్సుసమాహితః॥ అనుపానంచదుగ్ధేన నారికేళోదకేనవా । జీర్ణేలోహితశాల్యన్నం దుగ్ధమాంసరసాదయః॥ రసాయనావిరుద్ధాని అన్యాన్యపిచకారయేత్ । హృచ్ఛూలం పార్శ్వశూలంచ ఆమవాతం కటీగ్రహమ్।గుల్మశూలం శిరశ్శూలంయకృత్ప్లీహావిశేషతః॥అగ్నిమాంద్యం క్షయం కుష్ఠం కాసంశ్వాసంవిచర్చికాం। అశ్మరీంమూత్రకృచ్ఛ్రంచ యోగేనానేననాశయేత్ ॥ ౯౬॥ విడంగాదీనామష్టానాం మిళిత్వాపలమానత్వ మితిక్రమః ॥

తా. అభ్రకము, తామ్రము, పాదరసము, లోహము, ఇవన్నిశుద్ధిచేసినవి పలము పలము చొప్పున నాల్గుపలములు. వీనినన్నిటిని గ్రహించి వీనిని ౧౨ పలముల ఆవునెయ్యి ఏడాదిగడచిన దూడగల ఆవుపాలు ౧౨ పలములు కలిపి దానియందీచూర్ణమును వేయవలెను. ఈచూర్ణము వేయకమునుపు దానిని మందమైన గట్టివస్త్రములో వస్త్రగాళితముచేయవలయును. ఈ ప్రకారముగా కాచినతర్వాత దానిలో వాయువిళంగాలు త్రిఫలములు చిత్రమూలము త్రికటువులు ఈ ౮ న్ని కలిసి యొకపలమగునట్లు తెచ్చి చూర్ణముచేసి పైదానిలో గలుపవలయును. ఈ ౮ వస్తువులును ౮ పలములని కొందరిమ

తము. యెనిమిదివస్తువులున్ను కలిసి ౧ క పలమని త్రివిక్రమమతము ("తతః పిష్టం శుభే భాండే") అని దీనినంతను పిండిగా జెప్పినందున ౧౨ పలముల నెయ్యి పాలు కలిసిన పలచని వస్తువు పిండివలె కాగలందులకు పలము చూర్ణము చాలదు గనుక ౪ పలములే యుక్తమని యెంచవచ్చును. ఇటుల సిద్ధమైన పిష్టమును నొక యుక్తమయిన కుండయం దుంచవలయును. తర్వాత తనకు మంచిదైన శుభదినమునందు సూర్యునిని, తనగురువును బూజించి నెయ్యితోనున్ను తేనెతోనున్ను కలిపి ౧ మాషము ఎత్తు మొదలుకొని ౪ దినములకు ౪ మాషములెత్తు అగునంతవరకును క్రమవృద్ధిగా బెంచి యికనంత కెక్కువ కాకుండా జాగరూకుడై సేవింపవలయును. దీని కనుపానము. పాలతోనైనా నారికేళోదకముతోనైనా జరుపవలయును. ఇది జీర్ణమైనంత సేపటికి, ఎఱ్ఱబియ్యపుటన్నము అనగా ఎరడ్ల వడ్లబియ్యముతో చేసినయన్నము, పాలు, మాంసరసము మొదలైనటువంటి యీ యౌషధమునకు విరోధములుగాని వస్తువులను ఇతరములయిన వానిని సయితమును తిననివ్వవచ్చును. దీనివలన నివర్తించురోగము లెవ్వియనగా- హృదయశూల, పార్శ్వశూల, ఆమవాతము, కటిగ్రహవాతము, గుల్మశూలము, శిరశ్శూలము, గుండెలలో శూలరోగము, పీనసవాతము, అగ్నిమాంద్యము, క్షయరోగము, కుష్ఠురోగము, కాసశ్వాసలు, విచర్చికయనెడు రక్తవాతము, శిలామేహము, మూత్రకృచ్ఛ్రము, ఇవన్ని యీయోగమువలన నశించును. విళంగములు, త్రిఫలములు, త్రికటువులు, చిత్రమూలము ఈ ౪ న్ని కలిసి ఒకపలమని త్రివిక్రముడను వైద్యునిమతము.

## త్రికత్రయలోహము.

త్రికత్రయసమాయుక్తం తాలమూలీశతావరీ।<br>
యోగోనిహంతిశూలాని దారుణాన్యయసోరజః॥ ౧౯౭॥

తా. శొంఠి పిప్పలిమిరియాలు, కరకతాడి, యుశిరికలు, పాదరసము, నాభి, గంధకము, ఇవన్ని సమభాగాలు లోహభస్మము ౨ పాళ్లు గలిపి చూర్ణము చేయుటలో గలపవలయును. ఈయోగము దారుణమైన యెట్టిశూలలనైనను హరించును.

## లోహాభయచూర్ణము.

మూత్రాంతఃపాచితాంశుష్కాం లోహచూర్ణసమన్వితాం।<br>
సగుడామభయామద్యా త్సర్వశూలప్రశాంతయే॥ ౧౯౮॥

తా. కరక్కాయపల్కులను గోమూత్రమునందు వేసి పచనముచేసి వానిని ఎండించి చూర్ణముచేసి దానిలో లోహభస్మమునుగలిపి బెల్లముఅనుపానముతో పుచ్చుకుంటే అన్నివిధములశూలలున్ను నివారించును.



## శర్కరాలోహము.

త్రిఫలాయా స్తతోధాత్ర్యా శ్చూర్ణంవాకాలలోహజం। శర్కరాచూర్ణసంయుక్తం సర్వలోహేషులేహయేత్ ।అస్మిన్ప్రయోగేఆమలక్యా భాగద్వయంబోద్ధవ్యం॥ ౧౯౯॥

తా. కరక్కాయలు ౧పాలు, తాడికాయలు ౧పాలు, ఉశిరపప్పు రెండుపాళ్ళున్ను చూర్ణించి లోహభస్మమునుగలిపి నేలతాడిగడ్డలచూర్ణముతో గలిపిగాని పంచదారతోగాని కలిపి తినవలయును, అన్నిశూలలకును నివారకమయినది (ఇందులో ఉశిరిక రెండు భాగాలు).

## త్రిఫలాలోహము.

సంయుక్తంత్రిఫలాచూర్ణై తీక్ష్ణాయశ్చూర్ణముత్తమం।<br>
ప్రయోజ్యంమధుసర్పిర్భ్యాం సర్వశూలవినాశనః॥ ౨౦౦॥

తా. త్రిఫలములు సమభాగాలుగా చూర్ణముచేసి దానియందు ఉక్కుభస్మమును గలిపి అంతయుమిశ్రమముచేసి తేనెతోనో నేతితోనో సందర్భానుసారముగానిచ్చేది సకలశూలలును మానును.

## ఆమ్లపిత్తాంతకరసము.

మృతసూతార్కలోహానాం తుల్యాంపథ్యాంవిమర్దయేత్ ।<br>
మాషత్రయంవిహేత్క్షౌద్రై రమ్లపిత్తప్రశాంతయే॥ ౨౦౧॥

తా. రసభస్మము, తామ్రభస్మము, లోహభస్మము, ఇవిసమభాగాలు వీనిఅన్నిటితోసమము కరక్కాయలు వీనినిమర్దించి చూర్ణముచేసి 3మాషములఎత్తు తేనెతోగలిపిపుచ్చుకొనగా ఆమ్లపిత్తము హరించిపోవును.

## లీలావిలాసరసము.

రసోబలిర్వ్యోమవరిష్టులోహం ధాత్ర్యక్షనీరైస్త్రిదినంవిమర్ద్య।తదల్పభృష్టంమృదుమార్కరేణ సమ్మర్దయేదస్యచవల్లయుగ్మం॥ హన్త్యామ్లపిత్తంమధునావిలీఢం లీలావిలాసోరసరాజఏషః। దుగ్ధంసకూశ్మాండరసం సధాత్రీ ఫలంశనై స్తత్సహితంభజేద్వా॥ ౨౦౨॥

తా. పాదరసము, గంధకము, అభ్రకము, శతావరి, లోహము వీనిని ఉశిరిక, తాండ్ర, వేళ్లరసముతో 3 దినములు మర్దించి దానిని కొంచెము కాచి తర్వాత గుంటకలగర

రసముతో మర్దించవలయును. దానిని ౨ వల్లముల ప్రమాణము సేవించినట్టయితే ఆమ్లపిత్తమడంచును. దీని కనుపానము తేనె, పాలు, బూడిదగుమ్మడికాయరసము, ఉశిరకపండు వీనితోనైనా సరే భుజించవలయును.

### క్షుధావతీవటిక.

గగనాద్ద్విపలంచూర్ణం లోహస్యపలమాత్రకం। లోహకిట్టాత్ పలంచార్ధం సర్వమేకత్రసంస్థితం॥ మండూకపర్ణీ చోశీర తాలమూలీరసైః పునః। రవిభృంగకేశరాజ కోలామాత్రిషజై రసైః॥ త్రిఫలాభద్రముస్తాభిః స్థాలీపాకాద్విచూర్ణితం। రసగంధకయోఃకర్షం ప్రత్యేకంగ్రాహ్యమేవచ॥ తన్మర్దితంశిలాఖల్లే యత్నతఃఖజ్జలీకృతం। వచాచవ్యంయమానీచ జీరకే శతపుష్పికా। వ్యోషంముస్తంవిడంగంచ గ్రంధికంఖరమంజరీ॥ త్రివృతా చిత్రకోదంతీ సూర్యావర్తస్సితస్తథా। భృంగమానకలాయాశ్చ ఘంటాకర్ణికఏవచ॥ దుదోత్పలంకేశరాజ కాలావకకలోపిచ। ఏషామర్ధపలం గ్రాహ్యాం పటఘృష్టంసుచూర్ణితం॥ ప్రత్యేకంత్రిఫలాయాశ్చ పలార్ధం పలమేవచ। ఏతత్సర్వంసమాలోడ్య లోహపాత్రేచభావయేత్॥ ఆతపె దండసంఘృష్ట మార్ద్రికత్వరసైస్త్రిధా। తద్రసేనశిలాపిష్టం గుడికాంకారయేద్భిషక్॥ వదరాస్థినిభాశ్శుష్కా స్సుతప్తైతస్నిధాపయేత్। తత్ప్రాతర్భోజనాదాతు సేవితంగుడికాత్రయం॥ ఆమ్లోదకానుపానంచ హితం మధురవర్జితం। దుగ్ధంచనారికేళంచ వర్జనీయంవిశేషతః॥ భోజ్యంయథేష్టమిష్టంచ వారితక్రామ్లకాంజికాన్। హన్త్యామ్లపిత్తంవివిధం శూలజంపరిణామజం॥ పాండురోగంచసర్వంచ శోథోదరగుదామయాన్। యక్ష్మాణం పంచకాసంచ మందాగ్నిత్వమరోచకం॥ ప్లీహానంశోషమానాహ మామవాతజ్వరామయం। గుడీక్షుధావతీసేయం విఖ్యాతారోగహారిణీ॥ ౭౧౬॥ గ్రంధికంపిప్పలీమూలం ఖరమంజరీఅపామార్గః। కాలావకకడకావిపాకడా ఇతి యస్యప్రసిద్ధిః। కలాయప్రమాణాం వటీంకృత్వావ్యవహరంతి॥

తా. అభ్రకము రెండుపలములు లోహము వకపలము మండూరం పలన్నర ఈ మూడు ఒకచోట చేర్చి మంజిష్ఠ, వట్టివేరు, నేలతాడి, జిల్లేడువేళ్ళు, గుంటగలగర, కురువేరు, రేగువేళ్ళు చిర్రివేళ్ళు అన్నివస్తువులయొక్క రసములతో అన్నిసారుబుమర్దించిత్రిఫల



ములున్నూ పెద్ద తుంగముస్తలున్నూ కషాయపాకముచేసి దానితోటి ముద్ద పాకముగా వండి దానినితీసి యెండించి చూర్ణముగాచేసి దానిని పాదరసము గంధకము కర్ష ప్రమాణములుగా తెచ్చి దానిని శిలాఖల్వమందు యుంచి దానిని ఖజ్జలిగాజేసి దాన్నిన్నీ, వస చవ్యము వాము నల్లజీలకర్ర తెల్లజీలకర్ర సదాపవేళ్ళు త్రికటుకములు తుంగముస్తలు వాయువిళంగములు పిప్పలికట్టె ఉత్తరేణి తెల్లతెగడ చిత్రమూలము దంతివేళ్ళు పొద్దుతిరుగుడు చెట్టువేళ్ళు తెల్లగరిక గుంటగలగర వేపచెక్క లంకలు గిలగిచ్చవేరు కోలజముడు కురువేరు కడకాలిపాకడ అనేమూలిక వీటికి ఒక్కొక్కటి అరపలము వంతున తెచ్చి మృదుచూర్ణముచేసి యుంచవలెను, పలన్నరపలన్నరవంతున త్రిఫలములను దెచ్చి వేరేచూర్ణము చేసి వేరేవస్త్రకాళితంచేసి ఆచూర్ణము ఈచూర్ణముఏకముచేసి ఒక లోహపాత్రమందు యెండలో కొయ్యతోనలగకొట్టిన అల్లపురసముతో మూడుపర్యాయములు భావనలుచేయవలెను. ఆరసముతోటి మణిశిలముద్దగానూరి పైముద్దతో కలిపి బాగుగమర్దనచేసి పాలమురేగుగింజలంత మాత్రలుచేసి యెండించి దాచవలెను. దానిని ఆమాత్రలను ప్రాతఃకాల భోజనపూర్వమందు మూడుమాత్రలును పచ్చిపులుసు అనుపానముతో పుచ్చుకొనవలెను. దీనికి మధురవస్తువులు తినగూడదు. పాలు కొబ్బరికాయలోని నీళ్ళుపుచ్చుకోగూడదు. యిక యిష్టము వచ్చినభోజనమనగా తరవాణి పుల్లమజ్జిగ పులికడుగు ఇవి ఆమ్లపిత్తమునున్నూ నానావిధములయిన శూలలున్నూ, పరిణామశూలనున్నూ, పాండురోగమునున్నూ, సమస్తమైన వంజులున్నూ, ఉదరములు, మూలశంక మొదలయినవి, క్షయరోగము, కాసములుఅయిదు, మందాగ్ని, అరోచకమునున్నూ, పీనసను, శోష, వాపు, ఆమవాతము, ఆమజ్వరము, ఈగుణముల నన్నిటిని హరించును. ఇది క్షుధావతీగుళికయని దీనికిపేరు సమస్తరోగములను పోగొట్టును.

### వక్త్రశుద్ధిచూర్ణము.

విచూర్ణ్యగంధాశ్మపలంవిశుద్ధం రసద్వికర్షేణసమంచఖల్లయేత్। రసార్ధసౌవర్చలచూర్ణయుక్తం తత్ఖల్లితంఖల్లశిలాసు యత్నతః॥ సూర్యావర్తకకర్ణమోటకరసై ర్వాస్తాప్యతత్కల్వలం। నైపాళోద్భవతామ్రకం పలమితం తత్కంఠవేధాయితం॥ తేనాలప్యచకజ్వలేనసుచిరం జంబీరనీరస్థితం। ఖల్లాశ్మార్పితమేతదాతపధృతం పిండీకృతంచూర్ణితం॥ అథాతో ఘటతలైస్సంచూర్ణ్యనిహితం రక్తిత్రయంయోజయేత్॥ తత్కాలోచితవక్త్ర శుద్ధిరుచితాచూర్ణంవినాప్రత్యకం। హంత్యేతద్వమనామ్ల పిత్తక

భవాః పాండ్వగ్నిమాంద్యజ్వరాత్ ॥ ౭-౨౦ ॥ రక్తీవర్ధితమాషఏషనియతో లోహోక్తసర్వోవిధిః ।

తా. గంధకము మణిశిల ఇవి శుద్ధిచేసినవి పలము పలమున్ను రెండుకర్షములు పాదరసమున్ను ఇవి ఖల్వములోనుంచి నూరవలయును. రసములో సగము సౌవర్చలవణమున్ను కలిపి ఖల్వశిలలయందు యత్నపూర్వకముగా మర్దించవలయును. మర్దించుట వేనితోననగా సూర్యావర్తమనగా ప్రొద్దుతిరుగుడుచెట్టువేళ్ళున్ను(ఛిడా)అనేచెట్టువేళ్ళున్ను, వీనియొక్క రసములచేతను మర్దించవలయును. పిమ్మట నేపాళగింజలు, తామ్రభస్మము పలము తెచ్చి దానినికంఠవేధముగా మర్దించి వెనుకటిముద్దను నొకకుండయందుంచి దానియందు నిమ్మపండ్లరసములో నాననిచ్చినతర్వాత రాతిఖల్వమందుంచి ఎండించి చూర్ణముచేసి పిమ్మట కుండఅడుగున లోపల నుంచినట్టయితే సిద్ధౌషధమగును. దీనిని 3 గురిగింజలంత ప్రమాణమును దీసి రోగికి వాడవలయును. తత్కాలోచితమైన వక్త్రశుద్ధికి తగినదైయుండును. ప్రతిదినము తాంబూలము వేయునపుడు సున్నమునకుబదులుగానీచూర్ణము నుపయోగపరుపవలయును ఇది వమనములను ఆమ్లపిత్తమును వీనివలన బుట్టిన పాండువు అగ్నిమాంద్యమువలన గలిగిన జ్వరములను హరించును. గురిగింజ ప్రమాణమునుండి మాషపరియంతము పెంచి అంతటనిలుపవలయును. దీనినియమములన్నియు లోహమునకుజెప్పినరీతియే యంతయు నెఱుంగునది.

## సూర్యావర్తపాకతామ్రము.

ఆమ్లోదనాంబురుబుమూలరసేనిమగ్నం కృష్ణాభ్రకం వసనబద్ధమహానిసప్త । పిష్ట్వాకించిదుపశోష్య పలప్రమాణం న్యగ్రోధదుగ్ధపలయుక్త మధోపుటేత్తం ॥ మాషాష్టకంపృథక్చ త్రికటోర్వరాయాః సంయోజ్యచాజ్యమధునే చచిరంవిమర్ద్యం। తప్తానుపానముపయుక్తమిదంనిహంతి శూలామ్లపిత్తవమనానిహితాశనోదితః॥ ౭-౨౧॥

తా. కృష్ణాభ్రకమును తరవాణినీటిలోనున్ను ఆముదపువేళ్ళరసములోనున్ను తడిపి ఒకగుడ్డనుకట్టి ఏడుదినములుంచవలయును. తర్వాతదానినిదీసి నూరి కొంచెముఎండించి పలప్రమాణము మఱ్ఱిపాలతోగలిపిపాతాళపుటమువేయవలెను. త్రికటుకములు త్రిఫలములు వీనిసమభాగములునూరి నెయ్యి తేనె వీనినిగలిపి చిరకాలముమర్దించి అనగా నేడుదినములు ఆఱుజాములు మర్దించవలయును. తప్తమయినఅనుపానముతో నుపయోగించినట్టయితే శూలలను ఆమ్లపిత్తమును వమనములను హరించును. హితమైనవిభుజింపవలెను అనగా ఇచ్ఛాపథ్యమని తాత్పర్యము.



## బృహత్పానీయభక్తగుడిక.

త్రికటుత్రిఫలాముస్తా విడంగామృతచక్రికం । యమానీహపుషాహింగు తంబువర్ణబలత్రయం॥ భల్లాతశతపుష్పాచ ధాన్యకంజీరకద్వయం। అజామోదావచాశృంగీ రోహిషంబృహతీద్వయం ॥ వానరాహ్వయవాతారి బాణాముండికాహ్వయం । కుఠారచ్ఛిన్నకంథాచ అక్షుపీతంశుభాంజనం ॥ సూర్యావర్తస్త్రివృద్దంతీ భద్రోత్కటపునర్ణవాః। భార్గీపలాశమూలంచ మేధావీంద్రాశనశ్శరీ ॥ తేజోవతీగవాక్షీచ నీలిన్యాలాధపుంఖికా । కరికర్ణపలాశంచ గృధ్రనఖ్యాశతావరీ ॥ గోధోపత్యధనంకుశో బృహత్పత్రకులాహలా। సర్పదంష్ట్రికలామూలం రాజానంభృంగకేశయోః ॥ వృద్ధదారకసంపాకా వలెత్రసురిషస్తథా । దండోత్పలంవరుణకం సుదర్శఖరమంజరీ ॥ తాలమూల్యస్థిసంహార ఖండకర్ణోరుదంతికా, కర్షమాత్రంతుసంగ్రాహ్య మేతేషాంతుపృథక్పృథక్ ॥ ఏకపత్రీకృతంకృష్ణ మభ్రకంచపలాష్టకం । ఆశుభక్తామ్లపానీయే స్థాపనీయందినత్రయం॥ శుష్కచూర్ణీకృతం పశ్చాత్ పుటయేద్గోమయాగ్నినా । మానాస్థిసంజ్ఞకందానాంభృంగాభ్రత్రిఫలారసైః॥ ఏవందద్యాచ్ఛలౌహస్య షట్పలస్యయథాక్రమం । పశ్చాదేకీకృతంసర్వం పుటయేదామ్రమానయోః ॥ పారదార్ధపలంశుద్ధం గంధకంచపలంతథా। సర్వమేకీకృతంశ్లక్ష్ణం పేషయేదార్ద్రకాంబునా॥షణ్మాసకమితాశ్చైవ వటికాఃకారయేద్భిషక్ । గుడీత్రయంభక్షయిత్వా అమ్లంచానుపయఃపిబేత్ ॥ నాగార్జునేనమునినా నిర్మితాహితకారిణా । సర్వరోగహారీచైషా గుడికాచామృతోపమా ॥ అనేనవర్ధతేపుష్టి రగ్నివృద్ధిశ్చజాయతే। సర్వరోగావినశ్యంతి ఆమజీర్ణజ్వరాదయః ॥ ఆమ్లపిత్తంచగుదజం గ్రహణీంనాశయేదపి। కామలాంపాండురోగంచ వలీపలితనాశనం॥సకలాఃపక్షిణోభక్ష్యా మాంసంచసకలంతథా। వార్యన్నందధిశాకంచ తక్రంచాపియథేచ్ఛయా ॥ సర్వామ్లంతింతిడీవర్జం మద్యమాషంచభక్షయేత్ । కాంజికంచామ్లమాషంచ మూలకంచైవభక్షయేత్ ।నభక్షయేచ్ఛుష్కపత్రంక్షీరంచైవవివర్జయేత్ । మధురంనారికేళంచ వర్జనీయంవిశేషతః ॥ రోహిషం రోహితకం తేజోవతి చక్రీ పుంఖకః శరపుంఖా మూలం రుద

స్త్రికా రుదన్తీ లవణత్రయం సైంధవసౌవర్చలబిడానివానరాంధయః శూక శింబీమూలం వాతారి రేరండమూలం వాలానీలభిండీ అత్యుతీతం శ్వేత బుధ్నామూలం మేధావీ బ్రాహ్మీతిఖ్యాతా గవాక్షీ గోరక్షకర్కటీ నీలినీ నీలీ గోధాపదీ గోహాలియా సర్పదంష్ట్రావిచ్ఛాతీఅన్యత్తు గురోర్జ్ఞేయం॥

తా. త్రికటువులు త్రిఫలములు తుంగముస్తలు వాయువిళంగాలు తిప్పతీగ వాము బోడతరము ఇంగువ తంబుపర్ణము చిట్టాముదము వేరు పెద్దముత్తవపులగము చినముత్తవపులగము నల్లజీడిగింజలు సదాపచెక్క ధనియాలు నల్లజీలకర్ర జీలకర్ర కురాసానివామం వసకొమ్ములు కర్కాటకశృంగి ములుమోదుగవేరు నేలములకవేళ్ళు వాకుడువేళ్ళు దూలగొండివేళ్ళు ఆముదపువేళ్ళు నల్లగోరింట సముద్రపుకొబ్బరివేరు పిరంగిచెక్క కంధయనెడిద్రవ్యము తాండ్రచెక్క పచ్చగోరింటవేరు శోభాంజనము ప్రొద్దుతిరుగుడువేళ్లు నల్లతెగడ దంతివేరు పెద్దతుంగముస్తలు గలిజేరు గంటుభారంకి మోదుగవేళ్లు సరస్వతిఆకు వావిలిచెక్క కచోరములు జ్యోతిష్మతితీగె పిల్లపాపరచెట్టు నీలిచెట్టువేళ్ళు ఏలకులు ములువెంపలి ములుమోదుగ నల్లఉప్పి శతావరి చెప్పుతట్టచెట్టు రెల్లుదుంప అరటిదుంప చేదుపొట్లనాగేటిచాలుకూర తేలుకొండివేరు లంకలు పట్టివేరు కురువేరు గుంటగలగర బొద్దికూర ముషిణిగవేళ్ళు సుంగధపాలవేళ్ళు అడ్డసరము కోలజముడు ఉలిమిరివేళ్ళు దూసరివేళ్ళు ఉత్తరేణివేళ్ళు నేలతాడివేళ్ళు అస్థిసంహారము(కొండపిండివేళ్ళు)నల్లేరు (పెద్దదంతివేళ్ళు) ఈవస్తువులు కర్షమెత్తు కర్షమెత్తువంతున సంపాదించి ఇవి యన్నిన్నీ చూర్ణముచేసి ఆ చూర్ణమును వేరుగానుంచి యెనిమిదిపలముల కృష్ణాభ్రకమును ఏకముగా కలిపి తొలిరోజున పట్టిన పుల్లనీళ్ళలో మూడుదినములు నానవేయవలెను. దానినియెండించి చూర్ణముచేసి ఆవుపేడపిడకలతో పుటమువేయవలెను. దానినిపుటములోనుంచితీసి వేపచెక్క అరటిదుంప, గుంటగలగర, చిర్రివేళ్ళు, త్రిఫలములు, వీటియొక్కరసములచేత మర్దించి దానిని మరల ఆమ్రమానములయందు పుటమువేయవలెను. (ఆమ్రమానములనగా చింతబెరళ్ళు, మామిడిబెరళ్ళున్ను) ఆపుటమువేసినదానిని తీసి పాదరసము ఒకపలము గంధకము అరపలము చపలము అరపలము ఈమూడు ఏకముచేసి పైనపుటమువేసిన అభ్రకమున్ను వేరుగానుంచిన చూర్ణమున్ను ఏకముగాకలిపి అల్లపురసముతో మర్దించవలయును. ఆమర్దించిన ముద్దను ఆరుమాసములకు సరిపడ వటుకలుచేయవలెను. తరువాత మూడేసిమాత్రలు వంతున పుచ్చుకుంటూ తోడనే చింతపండున్ను నీళ్ళున్ను పుచ్చుకొనవలెను. అనగా చింతపండును నోట వేసుకుని చప్పరించి మింగి తరువాత నీరుత్రాగవలెను. లోకహితము



గోరిన నాగార్జునముని చేతను ఈఅమృతోపమానమైన గుడిక నిర్మించబడినది దీనిచేతను పుష్టిన్నీ అగ్నివృద్ధిన్నీ కలుగును. ఆమజ్వరము జీర్ణజ్వరము మొదలయిన సమస్తరోగములు నశించును. అందుముఖ్యముగా ఆమ్లపిత్తము మూలశంక మొదలయినవి గ్రహణికా మెరులు పాండురోగము బాల్యములో వెంట్రుకలు నెరసి శరీరము ముడతలుపడుట వీటిని నశింపజేయును. దీనికి పథ్యము. తినే అన్నివిధములయిన పక్షులమాంసమున్ను పుల్లనీళ్లఅన్నమున్ను పెరుగు, పెరుగుతోటకూర మజ్జిగ యథేచ్ఛముగా పుచ్చుకొనవచ్చును. చింతపండు తప్ప అన్ని పుల్లనివస్తువులున్ను తినవచ్చును మద్యము మినుము భక్షించవచ్చును గంజి పోసుకొనవచ్చును పులియబెట్టిన మినపఅట్టు తినవచ్చును ముల్లంగిదుంప తినవచ్చును. తినగూడనివి యెవ్వియనగా యెండిన ఆకువరుగులు, పాలు, పాలువచ్చేకూరలు, మధురవస్తువులు కొబ్బరికాయనీళ్ళు యివివర్జించవలెను. ఆవనూనె గుమ్మడిబచ్చలి యివియుకూడా వర్జితములె యయియుండును.

## ఆమలాద్యలోహము.

ఆమలాపిప్పలీమూలం తుల్యయాశితయాసహ । రక్తపిత్తాహరో లోహో యోగరాడితివిస్తృతః ॥ వృష్యోగ్నిదీపనోచల్యో మహామ్లపిత్తనాశనః । పిత్తోత్థాన్వాతపిత్తోత్థాన్నిహంతివివిధాన్గదాన్ ॥ ౨౪౩॥

తా. నేలవుసిరికవేళ్ళున్ను పిప్పలికట్టెయున్ను ఈరెండు సమానభాగములుగా నూరి ఈరెండిటికిసమానముగా నేలతాడిగడ్డలచూర్ణమున్ను లోహభస్మమున్ను ఏకముగాకలిపి యుంచవలెను. ఇదిరక్తపిత్తములను హరించును. ఇది యోగరాడని చెప్పబడును. వీర్యపుష్టి రక్తపుష్టి ఆకలిగలిగించును. ఆమ్లపిత్తమును వాతపిత్తమును రక్తపిత్తమును హరించును. ఇంకపైత్యమువలనపుట్టు ఇతరరోగములనున్ను హరించును.

## మంథానభైరవరసము.

మృతంసూతంమృతంతామ్రం హింగుపుష్కరమూలకం । సైంధవంగంధకంతాళం వటుకీంచూర్ణయేత్సమం ॥ పునర్నవాదేవదారు నిర్గుండీతండులీయకైః । తిక్తాకోషాతకీద్రావై ర్దినైకంమర్దయేద్దృఢం ॥ మాషమాత్రంవిహేత్క్షౌద్రె రసోమంథానభైరవః । కఫరోగప్రశాంత్యర్థం నింబక్వాథంపిబేదను॥ ౨౪౪॥

తా. రసభస్మము, తామ్రభస్మము, ఇంగువ, పుష్కరమూలము, సైంధవలవణము, గంధకము, తాళకము, బోడసరము వీనిని సమభాగాలు చూర్ణముచేసేది తర్వాత దానిని

గలిజేరు, దేవదారు, వావిలి, చిట్టి చేదుబీర, వీనివేళ్ళరసములతో నొకదినముఅనగా ౧జాములు దృఢముగా మర్దించవలయును తర్వాతదానినితీసి మాషప్రమాణముగా మాత్రచేసి తేనెతో గలిపి నాలికతో సేవించవలయును. ఇదికఫసంబంధమైన రోగములను శాంతిపర్చును అది పుచ్చుకున్నతరువాత వేపచెక్కకషాయమును కొంచెము పుచ్చుకొనవలయును.

## బృహదగ్నికుమారము.

సూతగంధకనాగానాం చూర్ణంహంసాంఘ్రివారిణా । దినంఘర్మే విమర్ద్యాథ గోళకంతస్యయోజయేత్ ॥ కాచకుప్యాంచసంవేష్ట్య తాంత్రిభిర్మృత్పటైర్దృతం । ముఖంసంరుధ్యసంశుష్కంస్థాపయేత్సికతాహ్వయే॥ సార్థందినంక్రమేణాగ్నిం జ్వాలయేత్తదధస్తతః । స్వాంగశీతలముద్ధృత్య షడంశేనామృతంక్షిపేత్ ॥ మారితాన్యర్ధభాగేన సర్వమేకత్రమర్దయేత్ । అయమగ్నికుమారాఖ్యో రసోనామ్నాస్యరక్తికా ॥ తాంబూలీదళసంయుక్తం హంతిరోగానమూనయం । వాతరోగాక్షయంకాసం శ్వాసంపాండుంకఫోల్బణం ॥ అగ్నిమాంద్యంసన్నిపాతం పథ్యంశాల్యాదికంలఘు । జలయోగప్రయోగోపి శస్తస్తాపప్రశాంతయే॥ ౨౪౨॥

తా. పాదరసముభస్మము గంధకముభస్మము నాగభస్మము వీనిని హంసపాదియాకురసముతో నొకదినము ఎండలోమర్దించి ముద్దగాజేసీ దానిని కాచకుప్పెయందుంచి ౩శీలమన్నులిచ్చి అనగాబట్టచుట్టి మన్నుబూతపూసి దానినారనిచ్చి మళ్లీగుడ్డచుట్టిమన్నుబూసియెండించి తిరిగిగుడ్డచుట్టి పయినమన్నుపూతపూసి యెండించవలెను. ఇట్లు౩సార్లు చీలమన్నులిచ్చినదానిని నోరుమూసి బాగాయెండించి దినమున్నరకాలము దానిక్రిందనగ్నినుంచి ప్రజ్వాలయుక్తముగాజేసి పొయ్యిమీదపచనముచేయవలెను. దానిని సాంగశీతలమునదీసి దానిలోనారవవంతు అమృతమును (గరళము) జేర్చవలయును ఇదివరకు కొంచెముమట్టుకు మర్దనయయినవానిని దీనితోగలిపి ఏకముగాజేర్చి బాగామర్దించవలయును ఇది అగ్నికుమారమనెడు పేరుగలయౌషధము. దీనిని ఒకగురిగింజఎత్తుదీసికొని తమలపాకుతోకూడా నమలవలయును. ఇందువల్ల నీక్రిందవ్రాసినరోగములు నశించును వాతరోగములు క్షయ కాస శ్వాసలు పాండురోగము అధికమైనశ్లేష్మము అగ్నిమాంద్యము సన్నిపాతము జలానుపానముతో తాపశాంతిచేయును దీనికిపథ్యము వరియన్నమును లఘువుగా భుజింపవలయును.



## పంచాననరసము.

సూతంగంధోద్రవైర్ధాత్ర్యా మర్దయేద్గోస్తనీద్రవైః । యష్టిఖర్జూరసలిలైర్దినంహృద్రోగజిద్రసః ॥ ధాత్రీచూర్ణంసితాంచాను పిబేద్రోగాపనుత్తయే॥ ౨౪౩॥

తా. పాదరసము, గంధకము, వీనిని ఉశిరికవేళ్లరసముచేతను ద్రాక్షపండ్ల రసముచేతను, యష్టిమధుకము ఖర్జూరపుపండ్లు నానవేసిన యుదకముతోనున్నూ ఒకదినముమర్దనచేయవలయును. దీనినికర్షమాత్రము ఉశిరికపప్పు చూర్ణమునున్ను పంచదారనున్ను గలిపి భక్షించినట్టయితే హృదయరోగము నివారించును.

## హృదయార్ణవము.

సూతార్కగంధకంక్వాథే వరాయామర్దయేద్దినం ।
కాకమాచ్యావటీంకృత్వా చణమాత్రంచభక్షయేత్ ॥
హృదయార్ణవనామాయం హృద్రోగదళనోసరః॥ ౨౪౪॥

తా. పాదరసము తామ్రభస్మము గంధకము వీనిని త్రిఫలకషాయమునందు ౧ దినము మర్దించవలయును. తర్వాత కామంచివేళ్ళరసముతో మర్దించవలయును. తర్వాతదానిని సెనగగింజలంతమాత్రను భక్షించవలెను. హృదయరోగములు మానును.

## గుంజాగర్భరసము.

నిష్కత్రయరసస్యాస్య గంధకస్తుర్యభాగికః। గంధకేన జయాచూర్ణం నింబబీజంసమానకం ॥ గుంజాబీజం తదర్ధంస్యాత్ తదర్ధంజయపాలకం । నింబద్రవేణసంమర్ద్య కాకమాచ్యాదినాంతకం॥ దుత్తూరకజయంతీభ్యాం గుడికాంకారయేత్సుధీః । గుంజాగర్భరసోనామ్నా దాతవ్యో ఘృతసంయుతః॥హింగుసైంధవసంయుక్తంమండంపథ్యాయదాపయేత్ ॥౨౪౫॥

తా. పాదరసము 3 నిష్కములఎత్తు దీనిలో ౪-వ భాగము గంధకము నెల్లివేళ్ళచూర్ణము గంధకముతో సమభాగము, వేపగింజలుదీనితో సమానము, గురుగింజలోనిపప్పు ఒకదానిలో సగభాగము దీనిలోసగము నేపాళపుపల్కులు, వీనిని వేపచెక్కరసముతో మర్దించి కామంచిఆకులరసముతో నొకదినము మర్దించి, ఉమ్మెత్తవేళ్ళు తక్కిలివేళ్ళరసముతోమర్దించి గుడికలుచేయవలయును ఇది గుంజాగర్భరసము. దీనిని నేతితో అనుపానముపెట్టి యివ్వవలయును. దీనికిపథ్యము. ఇంగువ, సైంధవలవణమున్ను గలిపిన పెరుగుమీఁడితేటను నన్నముతోగలిపి భక్షించవలయును.

## అథ అశ్మరీప్రమేహాదా.

### ఆనందభైరవివటి.

తిలాపామార్గయోఃకాండం కారవేల్ల్యావయస్యచ। పలాశకాష్ఠసం
యుక్తం తుల్యంసర్వందహేత్పుటె ॥ నిష్కైకమజామూత్రైర్వటీంచా
నందభైరవీం । పాయయేదశ్మరీంహంతి సప్తరాత్రాన్నసంశయః॥ ౭౯౦॥

తా. నువ్వుచెట్టుకాడ, ఉత్తరేణిచెట్టుకాడ, కాకరతీగకాడ, తిప్పతీగకాడ, మోదుగకొమ్మ, ఇవన్ని సమభాగాలుగూర్చి పుటములోదహించవలెను. ఆచూర్ణమునునిష్కనిష్కప్రమాణమును మేకపంచితముతో వటికలు చేయవలయును. దీనిని అజామూత్రముతో ద్రాగించినట్టయితే ౭ దినములకు అశ్మరిరోగము నశించును సంశయములేదు. అశ్మరి యనగా రాళ్లు మూత్రమునుండి పడునట్టి శిలామేహము.

### పర్పటీరసము.

ఇంద్రవారుణికామూలం సవచంక్షీరపాచితం ।
పర్పటీరససంయుక్తం సప్తాహాదశ్మరీంప్రణుత్ ॥ ౭౯౧॥

తా. పాపరవేళ్లున్ను, వసయున్ను, సమభాగాలు గూర్చి పాలతోవండి యుంచవలెను. దానినిపర్పాటకరసముతో ౭ దినములు పుచ్చుకొన్నట్టయితే అశ్మరినశించును.

### పాషాణభేదనరసము.

మృతంసూతంద్విధాగంధం శ్వేతపౌనర్ణవాద్రవాత్ । భావనాత్రి
తయందేయం రుద్ధ్వాతంభూధరెపుటేత్ ॥ పాషాణభేదీచూర్ణంతు సమం
యోజ్యంవిమర్దయేత్ । నిష్కమశ్మరికాంహంతి పూర్వోక్తాదనుపానతః॥
యోగవాహైః ప్రయుంజీత రసానశ్మరిశాంతయే॥ ౭౯౩॥

తా. రసభస్మము ౧ పాలు, గంధకము ౨ పాళ్లు వీనిని తెల్లగలిజేరు రసములో మూడు భావనచేసి దానిని పుటముపెట్టవలెను. భూధరపుటము పెట్టవలయును. దానిని తీసి కొండపిండి చెట్లు సమూలము చూర్ణించి పుటములోనుంచి తీసినదానితో సమానముగాను గలిపి తెల్లగలిజేరు రసముతోడనే మర్దింపవలయును. పర్పాటక రసమును అనుపానముగా నెంచుకొని నిష్కప్రమాణము సేవించెనేని అశ్మరి హరించును. అశ్మరి శాంతించెడి యుపరసము లెవ్వియైన ననుపానములు బెట్టవచ్చును.



### లోహచూర్ణము.

భేషజైరశ్మరీప్రోక్తైర్మూత్రకృచ్ఛ్రముపాచరేత్ । అయోరజ
శ్శ్లక్ష్ణపిష్టం మధునాసహయోజితం ॥ మూత్రకృచ్ఛ్రంనిహంత్యాశు త్రిభి
ర్లోహైర్నసంశయః ॥

తా. అశ్మరియందు జెప్పినఔషధములనే మూత్ర కృచ్ఛ్రియందును నుపయోగింపవలెను. ఆయౌషధము లెవ్వియనగా. రసభస్మము, గంధకము తెల్లగలిజేరు రసములో భావనచేసి పుటమువేసి తీసి దానిలో లోహమును మిశ్రమముచేసి సమచూర్ణముచేసి దానిని తేనెతో గలిపికొని ప్రయోగించినట్టయితే మూత్రకృచ్ఛ్రము నశించును.

### త్రివిక్రమరసము.

మృతంతామ్రమజాక్షీరైః పాచ్యంతుల్యైర్గతేద్రవే । తత్తామ్రం
శుద్ధసూతంచ గంధకంచసమంసమం ॥ నిర్గుండీస్వరసైర్మర్ద్యం దినంతద్గో
లమంధయేత్ । యామైకంవాలుకాయంత్రెపక్త్వాయోజ్యంద్విగుంజకం॥
బీజపూరస్యమూలంచ సజలంచానుపానయేత్ । రసస్త్రివిక్రమోనామ్నా
మాషైకానశ్మరీంప్రణుత్ ॥ ౭౯౭॥

తా. తామ్రభస్మమును మేకపాలతో వండి పాలన్ని దానియందిగికిన తర్వాతను దీసి ఆతామ్రమున్ను పాదరసమున్ను గంధకమున్ను సమభాగాలు గూర్చి వావిలి వేళ్ళ రసముతో నొకదినము (౮జాములు) మర్దించి ఆగోళమును అంధమూసలో నునిచి శీలమన్నిచ్చి వాలుకా యంత్రమునందు ౧ జామువండి తీసి దానిని ౨ గురిగింజలెత్తుగల యౌషధము నివ్వవలయును. దీని కనుపానము మాదీఫలము చెట్టుయొక్క వేరునూరిన రసముతో నివ్వవలయును. ౧ మాష మెత్తు అయితే అశ్మరి నశించిపోవును.

### వంగేశ్వరరసము.

రసేనవంగంద్విగుణం ప్రగృహ్య విద్రావ్యనిక్షిప్యసముద్రజేతం ।
విమర్దయేదమ్లజలేనగోళం కృత్వానుసంవేష్ట్య పుటేతతీవ్రం॥తతఃక్షిపేత్త
జ్జలపాత్రమధ్యే నీరంతుసంత్యాజ్య గృహాణసూతం। తద్వల్లయుగ్మం మధు
నాసమేతం తదీతపత్థ్యంమధురంసముద్గం ॥ బిల్వోత్థపిత్తంచవిపాచ్యతక్రె
దదీతహింగుందధివర్జయేచ్చ । వంగంవినారసభస్మేదం సర్వరోగనివారకం॥
౭౭౦॥ లవణస్యాత్రవింశతిభాగాః ॥

తా. రసము ౧ పాలు, వంగము ౨ పాళ్లు తెచ్చి దానినికరగించి ౨౦ భాగముల ఉప్పులో నునిచి, తీసి చింతపండురసముతో దానిని మర్దించి ముద్దజేసి చీలమన్నిచ్చి తీవ్రమైన పుటము పెట్టవలెను. అనగా గజపుటము, దానిని తీసి జలపాత్ర మధ్యమందు వేయవలయును. అంతట నాపాత్రలో నీరు పరిహరించి పాదరసమును బైలుకు దీయవలయును, ఇది రసవంగము. దీనిని రెండు వల్లములప్రమాణమును తేనెతో నివ్వవలయును. దీనికి పథ్యము, పెసరపప్పు, మధురవస్తువులు, మారేడుపండులో గుజ్జును దీసి వండి మజ్జిగలో వేసి యామజ్జిగను పథ్యముగా నివ్వవచ్చును. ఇంగువ పెరుగు నీ రోగికి పనికిరావు. వంగము లేకున్నను రసభస్మము యొక్కటియైనను పనిచేయును సర్వరోగములు అనగా, అశ్మరీ మూత్రకృచ్ఛ్రసంబంధమైన వానిని నశింపజేయును. ఇందు ఉప్పు ౨౦ భాగములు.

## మేహహరరసము.

ఏకసూతోద్విధావంగః సర్వద్విగుణగంధకః। కూపీపక్వో మేహసేతు వంగస్థానేథవావిధుః॥ గంధేనసూతంద్విగుణంప్రగృహ్య విమర్దయేద్గో క్షురనీరయుక్తం। శుష్కంచకృత్వాధసుతప్తతామ్ర చక్రంచతస్యోపరి విన్యసేచ్చ॥ చక్రేబిలాగ్నించతతఃప్రగృహ్య మూషోదరేధ్మాపయటంకణేన। సంగృహ్యచక్రేచనిధాయగోళం త్రిసప్తకాన్మేహవిముక్తిమేతి॥ ౨౨౩॥

తా. పాదరసము ౧ పాలు, వంగము ౨ పాళ్ళు, గంధకము ౬ పాళ్ళు నూరి కుప్పెయందు పచనము సేయగా నది మేహసేతు వనంబడును. వంగమునకు బదులు పచ్చకర్పూరము కొందఱి మతము. ఇది మేహసేతువు. మఱియు, గంధకము ౧ పాలు, పాదరసము ౨ పాళ్ళు, వీనినేకము చేసి పల్లేరువేళ్ళరసముతో మర్దనచేయునది. ఆముద్దను శుష్కింపజేసి, శుద్ధిచేసిన రాగిని చక్రాకారముగా జేయించి ఆముద్దపైన బోర్లించి చక్రమునందు నగ్నినుంచి పిమ్మట దీసికొని మూషలోనుంచి దానిలో వెలిగారమును వేసి కొల్మిలో నూదించవలయును. ఆ చక్రములను దీసికొని గోళాకారమయిన ముద్ద నందుంచవలయును దీనిని ౨౧ రోజులు పుచ్చుకొన్నట్టయితే మేహములు విముక్తియగుచున్నవి.

## వంగావలేహము.

బంగభస్మద్వివల్లంచ లేహయేన్మధునాసహ। తతోగుడసమంగంధం భక్షయేత్కర్షమాత్రకం॥ గుడూచీసత్వమథవా శర్కరాసహితంతథా। సర్వమేహవినిర్ముక్తో మండనాజ్ఞాయతేనవః॥ ౨౨౪॥



తా. వంగభస్మమును రెండువల్లముల ప్రమాణము తేనెతోటి మిశ్రమముచేసి నాకవలెను. దానితరువాత మంచిగంధము బెల్లముకలుపుకొనికర్షమాత్రముతినవలెను. అటుగాని పత్తముకు తిప్పసత్తు, పంచదార, కలుపుకునైనను తినవలెను. ఇది మేహములనన్నిటిని పోగొట్టును. మండలము రోజులు సేవించిన బలమువచ్చును.

## ప్రమేహసేతు.

సూత్రకాభ్రంవటక్షీరం మర్దయేత్ప్రహరద్వయం। విపాచ్య పంకమూషాయాం సర్వరోగహరఃపరః॥ విశేషాన్మేహరోగేషు త్రిఫలామధుసంయుతం। యుంజీతవల్లమేకంతు రసేంద్రస్యాస్యవైద్యరాట్॥ ౨౨౫॥

తా. పాదరసము, అభ్రకము సమభాగములు. పాదరసముకంటె రెట్టింపు గంధకము ఈమూడుచేర్చి మఱ్ఱిపాలతో రెండుజాములు మర్దించవలయును. దానిని పంకమూషయందు వండగా ఈప్రమేహసేతువ మేహరోగములయందు అన్నిటిని పోగొట్టును. దీనిని త్రిఫలచూర్ణమును తేనెతోకలిపి అనుపానముగా పుచ్చుకొనవలెను. ఒకవల్లముప్రమాణము పుచ్చుకొనవలెను.

## జవాదళనవటి.

రసవళివిషవహ్నిత్రైఫలంవ్యోషయుక్తం। సమనవమిసరైర్ద్వైగుణస్యాద్గుణోఽథ। జఠడగదసమీరశ్లేష్మమేహాన్సగుల్మాన్। హరతిర్ఝుడితిపుంసాం వల్లమాత్రావటీయం॥ ౨౨౬॥

తా. పాదరసము, గంధకము, నాభి, చిత్రమూలము, త్రిఫలములు శొంఠి పిప్పలి ఇవి ౯ సమభాగములు, మిర్యాలు ౨ భాగములుజేర్చి వీనిని సమచూర్ణముగాజేసి వటుకలుచేసి వల్లమాత్రము పుచ్చుకొన్నట్టయితే ఉదరగతములైన వాతపిత్తశ్లేష్మములను గుల్మములను శీఘ్రముగా హరించును.

## తారకేశ్వరరసము.

మృతేసూతాభ్రవంగానాం మర్దయేన్మధునాదినం। తారకేశ్వరనామాయం మాషకంబహుమూత్రజిత్॥ ఉదుంబరఫలంపక్వం చూర్ణితం కర్షమాత్రకం। సన్నిహేన్మధునాసర్వ మనుపానంసుఖావహం॥ ౨౨౭॥

తా. రసభస్మము, వంగభస్మము, అభ్రకభస్మము ఈమూటిని ఒకదినము మర్దించవలెను ఇది తారకేశ్వరరసము. మాషప్రమాణము సేవించినయడల బహుమూత్రములను

జయించును. పండిన మేడిపండును చూర్ణముచేసి కర్షమాత్రము అనుపానము పెట్టవలెను ఇవి యన్నియుకలిపి తేనెతో పుచ్చుకొనవలెను. దీనివలన సుఖముగలుగును.

## ఇంద్రవటి.

మృతంసూతంమృతంవంగ మర్జునస్యత్వచాసితాం । తుల్యాంశం మర్దయేత్ఖల్లే శాల్మల్యామర్దయేద్ద్రవైః॥ దినాంతేవటికాకార్యా మాష మాత్రాప్రమేహహా । ఏషాఇంద్రవటీసంజ్ఞా మధుమేహప్రనాశినీ॥౭౮౨॥

తా. రసభస్మము వంగభస్మము మద్దిచెక్క నేలతాడి ఇవి సమానభాగములుచేర్చి ఖల్వమందు యుంచి బూరుగవేళ్ల రసముచేత మర్దించవలెను. ఈమర్దన నాలుగుజాములు చెయ్యవలెను. సాయంకాలమందు మాషమాత్రపువటికలు చెయ్యవలెను ప్రమేహమును పోగొట్టును. మధుమేహములనుకూడా జయించును.

అర్శోవికారోక్తచంద్రప్రభాప్యత్ర కర్తవ్యా.

తా. అర్శోవిభాగమందు జెప్పిన చంద్రప్రభాగుళికయు దీనికిప్రయోగించవచ్చును.

## అధోదరేషు.

## అగస్తిరసము.

రసోంశుమాలీజయపాలలోహ శిలావనిద్రావళయస్సమాంశాః । వ్యోషాగ్నిభృంగార్ద్రికనింబనీరైః నిర్గుండికారగ్వధమూలకాద్భిషక్ । పృథక్విమర్ద్యోదరనాశనోయమగస్తిసూతఃసశివాగుడోయంసంపాచనాదిక్రమశుద్ధదేహే వల్లద్వయోధక్రమసంయుతోవా॥ కంపిల్లచూర్ణేనసమంచదత్వా జలోదరాదీన్జయతీహరోగాన్॥౭౮౩॥

తా. పాదరసము, తామ్రము, నేపాళమణిశిల, లోహము, శిలాజితు, పసపు,గంధకము, ఇవియన్నియు సమభాగములుచేర్చి త్రికటువులు, చిత్రమూలము, గుంటగలగర, అల్లము, నిమ్మపండ్లరసము, వావిలిచెట్టు, రేలవేళ్ళు, వీనిరసములతో వేరువేరుగా మర్దనచేసియుంచితే ఇదే అగస్తిరసము అని అనిపించుకొనును. ఇది ఉదరరోగములను నివారించును. కరక్కాయలపొడుము బెల్లము అనుపానముతో రెండు వల్లములప్రమాణము సేవించవలెను. ఇంతకుపూర్వము ఉదరమునకు సంపాచనసంస్కారము చేయవలెను. సంపాచన సంస్కారమనగా పెరిగిన ఉదరముమీద నూనెరాసి ఆపైన ఆముదపు ఆకులతో కొంతసేపు కట్టి అంతట వావిలిఆకువేసికాచిన వేడినీళ్లుపోసి వులవపిండితోరుద్ది కడిగివేసి



సలసలమసులునీళ్ళలో గొంగళిముక్కను తడిపి ఉదరమున కాయవలెను. ఇదే సంపాచన సంస్కారము కంపిల్లచూర్ణమును జలోదరము గలవారలు అనుపానముగా పుచ్చుకొనవలెను. ఇది జలోదరము మొదలయిన రోగములను హరించును.

## వైశ్వానరరసము.

రసకంగంధకంచాభ్రం శిలాజత్కాంతలోహకం। త్రికటుశ్చిత్రకం కుష్ఠం నిర్గుండీముసలీవిషం ॥ అజామోదాచసర్వేషాం ద్వాద్వాభాగౌ ప్రకల్పయేత్ । చూర్ణీకృత్యతతస్సర్వం నింబక్వాథేనభావయేత్ ॥ ౭౮౪॥ భావయేదేకవింశచ్చ భృంగరాజేనసప్తధా। మధునాగుడికాంకుర్యాం రజన్యాంతాంప్రదాపయేత్। వైశ్వానరాభిధోయోగో జలోదరవిశోషణః॥

తా. పాదరసము, గంధకము, అభ్రకము, శిలాజిత్తు, కాంతలోహము, త్రికటుకములు, చిత్రమూలము, కంకోష్టము, వావిలి, నేలతాడి, అతివస, వామము ఇవన్ని రెండేసి భాగములుగల్పించి చూర్ణముచేసి వేపచెక్క కషాయములో భావనచేయవలయును. ౨౧ భావనలుచేసి, గుంటకలగరరసముతో, నేడుసార్లు భావనచేసి తేనెతో గుడికలు చేయవలెను. గుడికలనెండించి రాత్రిళ్ళుపయోగపర్చవలెను జలోదరములను నశింపజేయును.

## విద్యాధరరసము.

గంధకంతాళకంతాప్యం మృతతామ్రంమనశ్శిలా । శుద్ధసూతం చతుల్యాంశం మర్దయేద్భావయేద్దినం॥ పిప్పల్యాస్సుకషాయేణ వజ్రీక్షీరేణభావయేత్ । నిష్కార్ధంభక్షయేత్క్షౌద్రే గుల్మంప్లీహాదికంజయేత్ ॥ రసో విద్యాధరోనామ గోదుగ్ధంచపిబేదను॥ ౭౮౫॥

తా. గంధకము, తాళకము, హేమాక్షికము, తామ్రభస్మము, మణిశిల, పాదరసము ఇవిసమభాగాలు జేర్చి పిప్పలికట్టెయొక్క కషాయముచేతమర్దించి జెముడుపాలలో భావనచేయవలయును. దానినితేనెలో అరనిష్కముఎత్తు భక్షించినట్టయితే గుల్మము ప్లీహాములు నశించును. దీనిని పుచ్చుకొన్నతోడనే ఆవుపాలను పుచ్చుకొనవలయును.

## మహావహ్నిరసము.

చతుస్సూతస్యగంధాష్టౌ రజనీత్రిఫలాశివా । ప్రత్యేకంచద్విభాగంస్యాదేకీకృత్యవిచూర్ణయేత్ ॥ జయంతీస్నుక్పయోభృంగ వహ్నివాతారితైలకైః। ప్రత్యేకేనక్రమాద్భావ్యం సప్తవారంపృథక్పృథక్॥ మహావ

హ్నిరసోనామ నిష్కముష్ణజలైఃపిబేత్ । విరేచనంభవేత్తేన తత్రభుక్తంస సైంధవం॥ దినాంతేదాపయేత్పథ్యం వర్ధయేచ్ఛీతలంజలం । సర్వోదరహరఃప్రోక్తో మూఢవాతహరఃపరః॥ ౯౨॥

తా. పాదరసము ౪ పాళ్ళు గంధకము ౮ పాళ్ళు పసపు ౨ పాళ్ళు కరక్కాయలు ౨ పాళ్ళు తాడికాయలు ౨ పాళ్ళు ఉశిరికపప్పు ౨ పాళ్ళు ఇవన్నియు నేకముగాజేసి చూర్ణముచేయవలెను. తక్కిలిచెక్కరసము, జెముడుపాలు, గుంటకలగరరసము, చిత్రమూలరసము, ఆముదము, వీనిలో ప్రత్యేకముగా ఒక్కొక్కదానిలో ౨ పర్యాయములుచొప్పున భావనచేయవలయును. ఇదిమహావహ్నిరసము. నిష్కప్రమాణము వేడినీళ్లలో పుచ్చుకొన్నట్టయితే విరేచనములైపోవును. సైంధవలవణముతో మిశ్రమమయిన మజ్జిగ అన్నము పెట్టించవలయును. ఇదియైనను సాయంకాలమునందు పెట్టించవలయును. చన్నీళ్ళు డ్రాగించవలెను. ఇందువలన నుదరరోగములు హరించును. మూఢవాతమున్ను దీనివలననే హరించును.

## త్రైలోక్యోదుంబరరసము.

ద్వాభాగౌశివవీర్యస్య గంధకస్యచతుష్టయం । అభ్రవహ్నివిడంగానాం గుడూచీసత్వనాగయోః॥ కృష్ణజీరకటూనాంచ లవణక్షారయోరపి । ప్రత్యేకంభాగమాదాయ మర్దయేత్సురసాద్రవైః॥ బీజపూరరసైర్భావ్యో మర్దయిత్వావిశోషయేత్। త్రైలోక్యోదుంబరోనామ వాతోదరనికృంతనః॥ గుంజాత్రయక్రమేణాముం దదీతఘృతసంయుతం। భోజయేత్స్నిగ్ధముష్ణంచ పాయసంచవివర్జయేత్॥ ౯౬॥

తా. పాదరసము ౨పాళ్లు గంధకము ౪పాళ్లు అభ్రకము ౧పాలుచిత్రమూలము ౧పాలు వాయువిళంగాలు౧పాలు తిప్పసత్తు౧పాలు సీసభస్మము౧పాలు నల్లజీలకర్ర౧పాలు త్రికటువు లొక్కొక్కపాలు పంచలవణములు ఒక్కొక్కపాలు క్షారములు౨న్ను ౨పాళ్లు ఇవన్నిజేర్చి వావిలిచెక్కరసముతో మర్దనచేయవలయును తర్వాతమాదీఫలరసముతో మర్దించి ఎండించవలయును. ఇదే త్రైలోక్యోదుంబరరసము. వాతములను ఉదరములను నివారించును. 3 గురిగింజల ప్రమాణమైనదానిని నేతితోగలిపి యివ్వవలయును. మృదువై వేడియగు నన్నమును భుజింపజేయవలయును దీనికి పరమాన్నము అపథ్యము.



## చక్రధరరసము.

తామ్రచక్రేరసంశుద్ధం తుల్యంగంధంవినిక్షిపేత్ । మర్దయేద్వహ్నియుగద్భిర్గుడూచీసురసాద్రవైః॥ పిప్పలీజీరకైర్యుక్తైశ్చ త్రిక్షారంపటుపంచకం। సూతతుల్యంపృథగ్యోజ్యం రంభాంభోమర్దితంక్షణం॥ తతోలోహ్యపాత్రేగ్ని రసైస్సంఖేదితఃక్షణం। గుంజాద్వయందదీతాస్య శుంఠ్యాజ్యేనార్ద్రికేనవా॥ ౯౮॥

తా. తామ్రచక్రమందు పాదరసమును గంధకమును నాభిని వీనినిసమభాగములు జేర్చి చిత్రమూల కషాయముతోనున్ను తిప్పతీగరసముచేతనున్ను వావిలిరసముతోనున్ను మర్దించవలయును. దానిలో పిప్పళ్ళు జీలకర్ర క్షారత్రయము పటుపంచకము నునిచి పాదరసముతో సమానముగా వేరుగాజేర్చి అరటిదుంపరసముతోమర్దించవలయును. తర్వాత దానిని లోహపాత్రమందుంచి చిత్రమూలరసముతో క్షణమాత్రము మర్దించవలెను. పిమ్మట దానిని ౨ గురిగింజలెత్తుదీసి నెయ్యిశొంఠివేసి కాచినదానితోగాని అల్లపురసముతోగాని యివ్వవలయును. దీనివలన వాతోదరములు మానును.

## వంగేశ్వరరసము.

రసవంగకయోరేక స్త్వారస్తామ్రకగంధయోః । అర్కక్షీరేణసమ్మర్ద్య పుటయేన్మృదునాగ్నినా ॥ ఏషవంగేశ్వరోనామగుల్మప్లీహనికృంతనః। గుంజాద్వయందదీతాముం అథచూర్ణఘృతాన్వితం॥ ౧౦౧॥

తా. రసము ౧ పాలు వంగభస్మము ౧ పాలు తామ్రభస్మము ౨ పాళ్ళు గంధకము ౨ పాళ్ళు ఇవన్నియు జిల్లేడుపాలతో మర్దనముచేసి మృదువయిన యగ్నిచేత పుటము వేయవలెను. ఇదేవంగేశ్వరరసము. గుల్మరోగమును ప్లీహరోగములను పోగొట్టును. రెండుగురిగింజల తూకముగలదాని నివ్వవలయును. ఈచూర్ణమును నేతితో గలిపి యివ్వవలయును.

## ఉదరారిరసము.

పారదంశిఖితుల్యంచ జైపాలంపిప్పలీసమం । ఆరగ్వధపలాన్మజ్జావజ్రీదుగ్ధేనమర్దయేత్॥ మాషమాత్రంవటీంఖాదేత్ స్త్రీణాంజలోదరంజయేత్ । చించాఫలరసంచాను పథ్యందధ్యోదనంహితం॥ రక్తోదరహారంచైవ కఠినేనోదరేణతు॥ ౧౦౩॥

తా. పాదరసము ౧ పాలు మైలతుత్తం ౧ పాలు(ఇచట మయూరశిఖిగాని చిత్ర మూలముగాని కొందరు చేర్చుదురు) నేపాళాలు ౧ పాలు పిప్పలికట్టె ౧ పాలు రేలకాయలు పండినతర్వాత దానిలోని గుజ్జుతీసి యదిన్ని ౧ పాలువేసి జెముడుపాలతో మర్దించవలెను. మాషప్రమాణమైనవటిని తినవలెను. స్త్రీలసంబంధమయిన జలోదరమును హరించును. దీనితో ననుపానము చింతపండురసము పెరుగునన్నమును పథ్యము. రక్తోదరములు, కఠినోదరములు దీనితో హరించును.

రోహితకాదిలోహము.

రోహీతకసమాయుక్తం త్రికత్రయయుతంత్వయః।
ప్లీహానమగ్రమాంసంచ యకృత్ హంతిచదారుణం॥ ౨౦౭॥

తా. లోహభస్మమును, మలుమోదుగ, త్రికటువులు, త్రిఫలములు, త్రివిషములును గలిపిన చూర్ణముతోగలిపి పుచ్చుకొనవలయును. దీనివలన పీనస, గుండెపట్టు, అగ్రమాంసము, దారుణమైన గుండెరోగములును హరించును. దీనియందు మందుపరిమాణము చెప్పలేదు గావున రెండుగురిగింజలయెత్తు పుచ్చుకొనవలయును. అనుపానము తేనెతో పుచ్చుకొనవలయును. పథ్యము చెప్పలేదు గావున నిచ్ఛాపథ్యము జరుపవలయును.

నారాచరసము.

సూతంటంకణతుల్యాంశం మరిచంసూతతుల్యకం। గంధకంపిప్పలీశుంఠీ ద్వాద్వాభాగావిచూర్ణయేత్॥ సర్వతుల్యంక్షిపేద్దంతీ బీజానిని స్తుషాణిచ। ద్విగుంజం రేచనంసిద్ధం నారాచోయంమహారసః॥ గుల్మప్లీహోదరంహంతి పిబేత్తుచోష్ణవారిణా॥ ౨౦౮॥

తా. పాదరసము, వెలిగారము సమభాగములు. పాదరసముతో సమానభాగము మిర్యాలు, గంధకము ౨ భాగాలు, పిప్పళ్ళు ౨ భాగాలు, శొంఠి ౨ భాగాలుచేర్చి యివన్నియు చూర్ణము చేయవలయును. ఈ అన్నిటికి సమానముగా పొట్టుతీసిన దంతిబీజములుంచవలెను.ఇది రెండుగురిగింజలంత పుచ్చుకొనవలయును. విరేచనములగును ఇది సిద్ధమయిన నారాచమనియెడురసము. దీనివలన గుల్మములు, ప్లీహములు, ఉదరములు నశించును. దీనిని వేడినీళ్ళ అనుపానమున బుచ్చుకొనవలయును.

తామ్రప్రయోగము.

కేవలంజారితంతామ్రం శృంగిబేరరసైస్సహ।
ద్విగుంజంభక్షయేత్ప్రాతస్సర్వోదరవినాశనః॥ ౨౦౯॥



తా. కేవల తామ్రభస్మమును అల్లపురసముతో ౨ గురిగింజలెత్తు పుచ్చుకొనెనేని అన్నివిధములయిన యుదరములును నశించును.

ఇచ్ఛాభేదీరసము.

సూతంగంధంచమరిచం టంకణంనాగరాభయే। జైపాలబీజసంయుక్తం క్రమోత్తరగుణంభవేత్॥ సర్వగుల్మోదరేదేయః ఇచ్ఛాభేదీత్యయంరసః। ద్విత్రిగుంజాంవటీంభుక్త్వా తప్తతోయంపిబేదను॥ ౨౧౦॥

తా. పాదరసము, గంధకము, మిరియాలు, వెలిగారము, శొంఠి, కరక్కాయలు ఇవన్ని సమభాగములు. వీని అన్నిటియంత నేపాళగింజలు సంపాదించి ఏకచూర్ణముగాజేసి ౨ లేక 3 గురిగింజల ప్రమాణము వటుకలంజేసి వేడినీళ్ళతో బుచ్చుకొనవలయును.

గురుప్రకారఇచ్ఛాభేదీరసము.

శుంఠీమరిచసంయుక్తం రసగంధకటంకణం। జేపాలస్త్రిగుణఃప్రోక్తః సర్వమేకత్రచూర్ణయేత్॥ ఇచ్ఛాభేదద్విగుంజస్స్యాత్ సితయాసహదాపయేత్। యావత్తుచూర్ణకంపీత్వా తావద్వేగాన్విరేచయేత్॥ తక్రోదనంఖాదితవ్యం ఇచ్ఛాభేదీయథేచ్ఛయా। దోషాఃకదాచిత్కుప్యంతి జితాలంఖనపాచనైః॥ యేతుసంశోధనైశ్శుద్ధా నతేషాంపునరుద్భవః। బాలవృద్ధావతిస్నిగ్ధ క్షతక్షీణామయార్దితః॥ శ్రాంతస్తృషార్తఃస్థూలశ్చ గర్భిణీచనవజ్వరీ। నవప్రసూతానారీచ మందాగ్నిశ్చమదాత్యయీ॥ శూలార్దితశ్చరూక్షశ్చ నవిరేచ్యాఃవిజానతా॥ ౨౧౧॥

తా. శొంఠి, మిరియాలు, పాదరసము, గంధకము, వెలిగారము ఇవియన్నియు నొక్కొకపాలు నేపాళము మూడుపాళ్ళు ఇవియన్నియు మేళనచేసిచూర్ణముచేసి రెండు గురిగింజలవంతున పంచదారతో మిశ్రమముచేసి యివ్వవలయును. చూర్ణమును పుచ్చుకొన్న ప్రమాణమునుబట్టి విరోచనములు వేగముగానగును. అయిన తరువాత మజ్జిగఅన్నము నుతినవలెను. ఒకానొకప్పుడు దోషములుఅధికములయి లంకణములుముదిరి రోగముకుదరనప్పుడు యీఅవుషధముచేత విరేచనద్వారా రోగములుపోయి యికను ఆదోషములుపుట్టవు అయితే ఈఅవుషధమును బాలురకు వృద్ధులకు శరీరము నీరుపట్టినవారలకు గాయముపడినవారలకు క్షీణించే వారికి ఆయాసపడినవారికి దాహముగొన్నవారికి స్థూలకాయునికి గర్భిణీస్త్రీకి క్రొత్తగా జ్వరమువచ్చినవారికి బాలింతరాలికి ఆకలి మందగించినవారికి మదముయెక్కినవారికి శూలనొప్పిగలవారికి రూక్షగలవారికి ఈఅవుషధమును ఇవ్వగూడదు.

## భేదినీవటి.

త్రికంటకంచపయసః పిప్పల్యావటికాకృతా।
భేదినీయంసిద్ధమతీ మహాగదనిషూదినీ॥ ౮౧౬॥

తా. పల్లేరువేళ్ళు, పిప్పలికట్టె ఈరెండును ఆవుపాలతో నూరి వటికచేసి యిచ్చెది. ఇది సిద్ధమతమందు యేర్పడిన భేదినీవటి. ఇది గొప్పరోగములనుగూడ పోగొట్టును.

## అథ వృద్ధిశ్లీపదాదౌ.

## ని త్యా న ం ద ర స ము.

హింగులాసంభవంసూతం గంధకంమృతతామ్రకం। కాంశ్యంవంగంహారితాళం తుల్యంశంఖవరాటకం॥ త్రికటుత్రిఫలాలోహం విడంగంకటుపంచకం। చవికాపిప్పలీమూలం హపుషాచవచాతథా॥ శఠీపాఠాదేవదారు యేలాచవృద్ధదారకం। హారీతకీరసందత్వా పంచగుంజాన్వితాంశుభాం॥ ఏకైకాంఖాదయేద్రోగీ శీతలంచజలంపిబేత్। శ్లీపదంకఫవాతోత్థం రక్తమాంసాశ్రితంచయత్॥ మేదోగతంధాతుగతం హంత్యవశ్యంనసంశయః। అర్బుదంగండమాలంచ అంత్రవృద్ధించిరంతనీం॥ వాతవృద్ధింశ్లేష్మవృద్ధిం సర్వాదైవనిహంతిచ। వాతపిత్తేశ్లేష్మవాతే గుదరోగే క్రిమౌతథా॥ అగ్నివృద్ధింకరోత్యేషా బలవర్ణంచసుస్థితాం। శ్రీమద్గహననాథేన నిర్మితోవిశ్వసంపదే॥ నిత్యానందరసోనామ్నా శ్లీపదవ్యాధిఘాతకః। ఆనందయతిలోకేశః శివోబాణాసురంయథా॥ తద్వైవరోగిణంనిత్యం బ్రధ్మవృద్ధౌచసర్వజే। రక్తజేపిత్తజేచాపి యోజ్యంపథ్యంసదాబుధైః॥ నిత్యానందరసశ్చాయం యత్నతఃశ్లీపదేగదె। కార్యాభిషగ్భిర్జ్ఞానద్భి ర్యథాశక్తినసంశయః॥ ౮౨౬॥

తా. ఇంగిలీకములోనుంచి తీసినపాదరసము, గంధకము, తామ్రభస్మము, కంచుభస్మము, వంగభస్మము, హారిదళము, లోహము ఇవి యన్నియు సమభాగములు శంఖభస్మము గవ్వభస్మము వీటిఅన్నిటితో సమానభాగము ఈవస్తువులను ఏకముచేసి త్రికటువులు, త్రిఫలములు, వాయులవంగాలు, కటుపంచకము, చవ్యము,పిప్పలిమోడి, బోడసరము, వస, కచ్చూరములు, చిరిబొద్ది, దేవదారు, యేలకితీగెలు, పెద్దబొద్ది, కరక్కాయలు, వీటియొక్క రసములతో ప్రత్యేకము ప్రత్యేకము మర్దించి అయిదుగురిగింజల తూనికగల



మాత్రలుగా చేసి రోగికి ఒక్కొక మాత్రవంతున యిచ్చుచు చన్నీళ్ళు యిప్పించవలెను దీనివలన కఫవాతముల వల్లపుట్టిన శ్లీపదము రక్తగతమైనను మాంసగతమైనను మేదోగతమైనను ధాతుగతమైనను నశించును.మరియుదీనివలనఅర్బుదము గండమాల అంత్రవృద్ధి వాతవృద్ధి శ్లేష్మవృద్ధి ఇవి నశించును మరిన్ని వాతపిత్తము,శ్లేష్మవాతము,గుదరోగము,క్రిమిరోగము ఇవన్నీ నశించును. అగ్నివృద్ధి చేసి బలమును వర్ణమును ఇచ్చును. ఈఅవుషధమును లోకహితముకొరకు గహననాథుడు రచియించెను. ముఖ్యముగా యిది శ్లీపదవ్యాధిని పోగొట్టును. ఆనందమును బాణాసురునికి శివుడుగలుగజేసినటుల ఆనందమును గలుగజేయును ఇది రోగిని గురించి నిత్యమును ఆనందమును గలుగజేయునది. రక్తమువలన బుట్టిన పైత్యమువలన బుట్టిన అండవృద్ధిని నణచి ఆనందమును వృద్ధిపరచును. దీనికి పథ్యము దేశకాలములనెరింగి చెప్పవలయును. ఇదే నిత్యానందరసము తెలివిగల వైద్యులు దీనిని శ్లీపదరోగమందు యత్నముగా నడుపవలెను.

## హింగుళరసప్రకారము.

యామంజంబీరాదిద్రవ పరిమర్దితాద్గంగాయంత్రేణ డంబురవాలుకాచకుప్యాంవా గ్రాహ్యోరసః। తదనుసపటుకాంజికేదినం స్వేద్యః అస్యసర్వస్య యోగార్హ త్వేపియద్ధాత్రోపన్యాసస్తదన్యప్రక్రియా పరిశుద్ధిరసనివారణార్థం కించ।హింగులేనరవేఃపత్రం లిప్త్వాగ్రాహ్యస్తతోరసః। తత్తామ్రంజారయేత్తేన తామ్రేణస్యాత్పృథక్శ్రమః॥ ౮౨౭॥

తా. ఇంగిలీకము నిమ్మపళ్ళరసముతో ఒకజాము మర్దించి దానిని గంగాయంత్రముచేత డమరుకయంత్రము వాలుకాయంత్రము ఈయంత్రములచేత కుప్పెయందు రసము గ్రహించవలెను. పిమ్మట ఆరసమును చేదుపొట్లకలిసిన గంజియందు ఒకదినము నానవెయ్యవలెను. ఈరసమంతయు ఒకయోగమందు ప్రయోగించవలసినప్పటికి దీనిలో వుసిరిక చూర్ణమును కలిపినట్టయితే మరివకప్రకారముగాతీసిన రసమునందలి దోషమును పోగొట్టును. ఇంతేకాకుండా ఇంగిలీకమునునూరి జిల్లేడాకులకుపట్టించి ఒకపాత్రయందు యుంచి యెండను బెడితే ఆరసము ఆపాత్రలోనికి జారును అటులతీసిన రసము ఒకరాగిరేకుయందు వుంచవలెను.ఆతామ్రిమును ఆరసముగ్రహించును. దానితో ప్రత్యేకముగా పనిచేయవలెను. ఇందులచెప్పిన కటుపంచకమనగా నేలవేము, చేదుబీర, చేదుసొర, చేదుపొట్ల, చేదుపుచ్చ ఇవి.

## యోగరాజము.

ప్రఖ్యాతంసర్వరోగేషు సూతభస్మక కేవలం । యోజయేద్యోగరాజంస్యా శ్లీపదస్యనివృత్తయే॥ అంత్రవృద్ధౌయోగవాహాన్ రసాంశ్చపర్పటీమపి। యోజయేపరిశుద్ధస్య మాషమేరండతైలతః॥ ౨౯॥ శోధఃలోహప్రయోగోప్యత్రయోజ్యః ।

తా. సర్వరోగములయందు కేవల రసభస్మము ప్రయోగించవచ్చును. ఇది యోగరాజము. దీనిని శ్లీపదము నివారణకొరకు ముఖ్యముగా వాడవలయును. పేగుపట్టుటయందు దీనిలో పర్పాటకచూర్ణము కలిపి ఆముదముతో ఒకమాష మెత్తు ఇవ్వవలెను. శోధః లోహప్రయోగము దీనికి అక్కరకువచ్చును.

## అథార్బుదే.

### రౌద్రరసము.

శుద్ధసూతంసమంగంధం మర్ద్యంయామచతుష్టయం । నాగవల్లీదళయుక్తైః మేఘనాదపునర్నవా॥ గోమూత్రపిప్పలీయుక్తం మర్ద్యంరుద్ధ్వాపుటేల్లఘు।అహేఘ్నైరైరసోరౌద్రోగుంజామాత్రోర్బుదంజయేత్ ॥ ౩౦॥

తా. పాదరసము, గంధకము, వీటిని తమలపాకుల రసముతోనున్ను చిత్రవేళ్ళ రసముతోనున్ను గలిజేరు రసముతోనున్ను గోమూత్రముతోనున్ను పిప్పళ్ళ రసముతోనున్ను నాలుగేసి జాములు మర్దించి ఆమర్దించిన ముద్దను లఘుపుటము వేయవలెను. దానినిదీసి అర్బుదరోగముగలవాడు ఒకగురిగింజప్రమాణము తేనెతో పుచ్చుకొనవలెను. అర్బుదము హరించును.

తుల్యంజైపాలబీజంచ నింబతోయేనమర్దయేత్ । తత్పాదోదధిమాంసాని విశీర్యంతినసంశయః ॥ కేవలతోయేనాపితుల్యాదిప్రలేపః—

తా. తుల్యమున్ను నేపాళగింజలున్ను సమభాగాలు వేపచెక్కరసములో మర్దించి దానిని పూతపూసినట్టయితే దుర్మాంసను లూడిపడిపోవును. కేవలమునీళ్లతోనూరి పట్టించిననుసరే పాదమందులేచునట్టి శ్లీపదము నివారణమగును తుల్యమనగా మైలతుత్తము.

## విద్రధౌ.

సర్వరోగోదితంసర్వం విద్రధౌచప్రయోజయేత్ ।
వ్రణవత్కర్మకుర్వీత యోగవాహంభిషగ్వరః॥ ౩౩॥



తా. విద్రధియందు సర్వరోగమందు జెప్పిన సమస్తమును యోగవాహముగు ప్రయోగింపవలయును. దీనికి రణమునకు జేయువైద్యము చేయవలయును.

## అథ శోథే.

కటుకంత్ర్యూషణందంతీ విడంగంత్రిఫలాతథా । చిత్రకోదేవదారుశ్చ వృద్ధదారణపిప్పలీ ॥ చూర్ణాన్యేతానితుల్యాని ద్విగుణంస్యాదయోరజః । క్షీరేణపీతమేతత్తు శ్లేష్మంశ్వయధునాశనం॥ ౩౪॥

తా. కటుకరోహిణి, శొంఠి, పిప్పలి, మిర్యాలు, దంతి, వాయువిడంగాలు, కరక, తాడి, యుశిరికలు, చిత్రమూలము, దేవదారువు, బొడ్డివేళ్ళు, పిప్పలికట్టె ఇవి సమభాగాలు చూర్ణముచేసి రెండింతలు లోహభస్మముగలిపి, పాలు అనుపానములో ద్రాగినట్టయితే నంజుగుణము నివారించును.

### కటుకాదిలోహము.

వ్యోషంత్రివృత్తిక్తకరోహిణీచ సాయోరజస్త్రిఫలారసేన ।
పీతంకఫోత్థంశమయేత్తుశోథం గవ్యేనమూత్రేణహరీతకీచ॥ ౩౫॥

తా. త్రికటుకములు, తెగడ, నేలవేము, కటుకరోహిణి ఇవన్ని కరక్కాయయున్ను చూర్ణముచేసి దీనిలో లోహభస్మము గలిపి త్రిఫలములరసముతో పుచ్చుకొన్నట్టయితే శ్లేష్మజాతినంజును పోగొట్టును. గోమూత్రములోనైనను బుచ్చుకొనవలయును.

### వ్యోషాదిలోహము.

త్రికటుత్రిఫలాదంతీ మార్గత్రిమదశుంఠకైః ।
పునర్నవాసమాయుక్తైః యుక్తోహంతిసుదుర్జయం ।
లోహశ్శోథోదరంస్థౌల్యం మేదోగుదనసంశయః॥ ౩౬॥

తా. శొంఠి, పిప్పళ్ళు, మిర్యాలు, కరక్కాయలు, తాడికాయలు, ఉశిరికపప్పు, దంతి, ఉత్తరేణి, తుంగముస్తలు, చిత్రమూలము, విళంగాలు,అగరుశొంఠి, గలిజేరు వీనిని చూర్ణముచేసి యీచూర్ణములతో లోహమును గలిపి పుచ్చుకొనగా నంజు, ఉదరము స్థూలమగుట, మేదస్సున గలిసిన రోగములు గుదరోగములును నశించును. సంశయములేదు. శుంఠకమనగా శుష్కవాలమూలకము కురువేరని కొందరు.

## అథ స్థౌల్యే.

### త్ర్యూషణాదిలోహచూర్ణము.

త్ర్యూషణాత్రిఫలాచూర్ణం చిత్రకంబిడిమార్ద్భిదం । వాకుచీసైంధవంచైవ సౌవర్చలసమన్వితం ॥ అయశ్చూర్ణసమాయుక్తం భక్షయే న్మధుసర్పిషా । స్థౌల్యాపకర్షణంశ్రేష్ఠం బలవర్ణాగ్నివర్ధనం ॥ మేహఘ్నం కుష్ఠశమనం సర్వవ్యాధిహరంపరం । నాహారేయంత్రణాకార్యా నవిహారే తథైవచ ॥ త్ర్యూషణాద్యమిదంచూర్ణం రసాయనమనుత్తమం॥ ౨౪౦॥

తా. త్రికటువులు, త్రిఫలములు, చిత్రమూలము, తంగేడు, బావంచాలు, సైంధవలవణము, సౌవర్చలలవణము, ఇవన్ని చూర్ణముచేసి దానిలో లోహమును గలిపి తేనెతో నైనను నేతితో నైనను పుచ్చుకోవలెను. దీనివలన స్థౌల్యముహరించును. బలమును కాంతిని ఆకలిని వృద్ధిపొందించును మేహములను అణంచును కుష్ఠరోగ ముపశమిల్లును. చర్మగతరోగములను హరించును ఆహారము మానగూడదు. విహారము జర్గించుచుండవలయును.

### భగంధరహరరసము.

సూతస్యద్విగుణేనశుద్ధబలినా కన్యాపయోభిస్త్ర్యహం । పిష్ట్వాతామ్రమయంసమస్తతులితం పాత్రంవిధాయోపరి । స్వేద్యంయామయుగం సభస్మపిఠరే నింబూజలైస్సప్తధా । సాకంతత్పుటయేద్భగంధరహరో గుంజోన్మితస్స్యాదితి ॥ ౨౪౧ ॥

తా. పాదరసము ౧పాలు గంధకము ౨ పాళ్ళు తామ్రభస్మము 3 పాళ్ళు గూడపాలరసముచేతను 3 దినములు మర్దించి ఒకపాత్రయందుంచి ౨ జాములు స్వేదముగలగజేసి దాని నొకపిడతయందుంచి వేపచెక్కరసముతో ౭ సార్లు భావనచేసి పుటమువేయవలయును. దీనిని ఒక గురిగింజ పరిమాణము సేవించిన, భగంధరము హరించును.

### ఉపదంశే.

యోగవాహిరసాస్సర్వే సర్వరోగోదితానపి। ఉపదంశేప్రయుంజీత ధ్వజమధ్యేశిరావ్యధః॥ ౨౪౨॥

తా. సర్వరోగములందును జెప్పిన యోగవాహిరసములను ఉపదంశరోగమునందు నుపయోగపరచవలెను. కామదండమునందలి నరములబాధ నివారించును. రసము, గంధకము, మైలతుత్తము, ఇంగిలీకము, పాలతుత్తము, కపురి, వీనిలోని వనుకూలమునుబట్టి చేర్చవలయును. ఇవి యోగవాహిరసములు.



## అథ కుష్ఠాదౌ.

### మహాతాళేశ్వరరసము.

తాలతాప్యశిలాసూతం గంధంసైంధవటంకణం । సమాంశంచూర్ణయేత్ఖల్లే సూతద్విగుణగంధకం ॥ గంధతుల్యంమృతంతామ్రం జంబీరైర్దినపంచకం। మర్దయేత్షడ్భిఃపుటైఃపాచ్యం భూధరేసంపుటోదరే॥ పుటేపుటే ద్రవైర్మర్ద్యం సర్వమేతత్పుటత్పలం । ద్విపలంజారితంతామ్రం లోహభస్మచతుఃపలం ॥ జంబీరామ్లేనతత్సర్వం దినమర్ద్యంపుటేల్లఘు । త్రింశదంశంవిషంచాస్య క్షిప్త్వాసర్వంవిచూర్ణయేత్ ॥ మహిషాజ్యేనసంమిశ్రం నిష్కార్ధంభక్షయేత్సదా । మధ్వాజ్యైర్వాకుచీచూర్ణం కర్షమాత్రంపిబేదను । సర్వాన్కుష్ఠాన్నిహంత్యాశు మహాతాళేశ్వరోరసః॥ ౨౪౯॥

తా. తాలకము, హేమాక్షికము, మణిశిల, పాదరసము, గంధకము, వెలిగారము, ఇవన్ని సమభాగములేగాని గంధకము పాదరసముకంటె రెట్టింపు, గంధకముతో సమానభాగము తామ్రభస్మము చేర్చి నిమ్మపండ్లరసముతో నైదుదినములు మర్దించవలయును. ౬ పుటములువేసి పచనముచేయవలయును. సంపుటోదరమునందు భూధరపుటము పెట్టవలెను. ప్రతిపుటము దీయగానే జంబీరరసముతో మర్దించుచురావలెను. ఇదియంతయును ౬ పలముల ప్రమాణము గలిగియుండవలెను. తామ్రిభస్మము, జారితమయినది ౨ పలములు లోహభస్మము ౪ పలములు ఇదంతయునుజేర్చి నిమ్మపులుసుతో మర్దించి లఘుపుటము వేయవలయును. ఇంతలోనున్న ౩౦వ వంతు నాభిని జేర్చవలయును. అదియంతయు కలియునట్లు చూర్ణముచేయవలెను. బఱ్ఱె (గేదె) నేతితోకలిపి మూడు మాడలెత్తు భక్షించవలెను. బావంచాలచూర్ణమును, తేనె, నెయ్యి, ఈరెంటిలో నేదైననొకదానితో గలిపి వెంటనె పుచ్చుకొనవలయును. సమస్తకుష్టులను బోగొట్టును.

### కుష్ఠకుఠారరసము.

భస్మసూతసమోగంధో మృతాయస్తామ్రగుగ్గులుః । త్రిఫలాచమహానింబ శ్చిత్రకశ్చశిలాజతు॥ ఇత్యేతచ్చూర్ణితః కుర్యాత్ప్రత్యేకంశాణషోడశః॥ చతుష్షష్టికరంజస్య బీజచూర్ణంప్రకల్పయేత్ ॥ త్రతుష్షష్టిమ్మృతంచాభ్రం మధ్వాజ్యాభ్యాంవిలోడయేత్ । స్నిగ్ధభాండస్థితంఖాదేత్ ద్వినిష్కంసర్వకుష్టజిత్ ॥ రసఃకుష్ఠకుఠారోయం గలకుష్ఠనివారణః॥ ౨౫౦॥

తా. రసభస్మము, గంధకము, లోహభస్మము, తామ్రభస్మము, గుగ్గిలము, త్రిఫలములు, తురకవేప (పంపరపనసవేరు), చిత్రమూలము, శిలాజిత్తు ఇవన్ని చూర్ణములు చేసి, ఇదంతయు నొక్కొక్కటి ౧౼ శాణములుండవలయును. గానుగగింజలచూర్ణము ౬౪ శాణములు అభ్రకభస్మము వీనినంతయు నేకచూర్ణముచేసి తేనెతోగలిపి నెయ్యిపోసి ఏకముగా నాలోడించి నేతితో తడిసి బిడ్డుగలిగిన కుండయందుంచి నిత్యము రెండు నిష్కములు పరిమాణముగా సేవింపవలయును. అన్నివిధముల కుష్ఠములను నివారించును.

## శ్విత్రలేపనము.

కుంజాఫలాగ్నిచూర్ణంచ లేపితం శ్వేతకుష్ఠనుత్ ।
శిలాపామార్గభస్మాపి పిష్ట్వాశ్విత్రంప్రలేపయేత్ ॥ ౮౫౧॥

తా. గురిగింజపూసలు చిత్రమూలము చూర్ణముచేసి శ్వేతకుష్ఠుమీద నీళ్లతోగలిపి వ్రాసికొన్నట్టయితే శ్వేతమునశించును. మఱియు మణిశిల ఉత్తరేణిభస్మముచేసి ముద్దగా నూరి పైనవ్రాసినను కుష్ఠుసంబంధమైన శ్వేతము నశించును.

## సవర్ణకరణలేపము.

హాకుచీమూత్రసంపిష్టా హరితాళాచ్చతుర్గుణాః ।
సవర్ణకరణోలేపః శ్విత్రాదానాస్త్యతఃపరం॥ ౮౫౨॥

తా. బావంచాలను గోమూత్రముతోనూరి దానికి నాలుగురెట్లు అర్ధళము వేసినూరినలేపనద్రవ్యమును బొల్లి మొదలయినదానికి పూయగా బొల్లిపోయి శరీరముతో సమానచ్ఛాయయగును. ఇట్టి శ్వేతములకు దీనికిమించిన యౌషధములేదు.

## క్షీరగంధము.

గంధకార్ధపలంశుద్ధం పీతందుగ్ధేనసప్తకం ।
దుగ్ధాన్నభోజినోహంతి కండుపామావిచర్చికా॥ ౮౫౩॥

తా. గంధకము శుద్ధిచేసినదానిని పాలతో మిశ్రీకరించి ౭ దినములు పుచ్చుకొనగా కండూతిగజ్జితీట దద్దుర్లు మొదలయినవి హరించును. పాలునన్నమును తినవలెను.

## కుష్ఠదళనము.

గంధంరసంవాకుచికోత్థబీజం పలాశబీజంచకృశానుశుంఠీ ।
శ్లక్ష్ణానిమధ్వాజ్యయుతానికృత్వా సేవేతకుష్ఠీప్యహితాసనంతు ॥



తా. గంధకముగాని పాదరసముగాని ఉండ్రచెట్టుగింజలు మోదుగగింజలు చిత్రమూలము శొంఠి, ఇవి మృదుచూర్ణముచేసి తేనెతోగాని నేతితోగాని మెదపినదానిని భుజింపవలెను.

## చంద్రాననరసము.

సూతవ్యోషాగ్నేయస్తుల్యాస్త్రిభాగోగంధకస్యచ । కాకోదుంబరికాక్షీరైః సర్వమేకత్రమర్దయేత్ ॥ మాషమానేనగుడికాం కృత్వాతస్యప్రయోజయేత్ । దేహశుద్ధింపురాకృత్వా సర్వకుష్ఠానినాశయేత్ । ఏషచంద్రాననోనామసాక్షాత్ శ్రీభైరవోదితః ॥ హంతికుష్ఠంక్షయంశ్వాసం పాండురోగంహలీమకం ॥ అస్పర్శ్యాజీర్ణశూలాని సన్నిపాతంసుదారుణం॥ ౮౫౭॥

తా. పాదరసమున్ను త్రికటువులున్ను చిత్రమూలమున్ను మూడును సమానభాగములు. ఈమూడింటికి సమానము గంధకము వీటిని బ్రహ్మమేడిపాలతోటి మర్దించవలెను. మాషప్రమాణ గుడికలుచేసి కుష్ఠరోగికి యివ్వవలెను. ముందుగా దేహశుద్ధిని చేసుకొని పుచ్చుకొనవలెను. దేహశుద్ధిఅనగా విరోచనములు అయ్యేటట్టు అవుషధము పుచ్చుకొని తరువాత ఈ అవుషధము ఆరంభించవలయును. సమస్తకుష్ఠులు నశించును. ఇది చంద్రాననరసము. భైరవప్రోక్తము. ఇదికుష్టమును క్షయరోగమును శ్వాసను పాండురోగమును హలీమకమను రోగమును అజీర్ణశూలలను సన్నిపాతములను నశింపజేయును.

## తాళకేశ్వర రసము.

నాగస్యభస్మశాణైకం తోలైకంపారదస్యచ । ద్వినిష్కంశుద్ధతాళస్య సమభూతంగవాంజలైః॥ విపచేత్ షోడశగుణైఃశనైస్తజ్జీర్యతేయథా। ఘనేంద్రిఘ్రసంజంబీర కుమారీవజ్రకల్కజైః ॥ రసైర్భృంగస్యచాంభోభిర్యుతంవల్లత్రయందదేత్ ॥ కుష్ఠేచాస్థిగతేవాపి శాఖానాశావిదూషకే । స్వరభంగేక్షతక్షీణే మందలేషుమహీత్స్వపి॥ ఔదుంబరంహంతిశివామధుభ్యాంకృత్స్నంచకుష్ఠం । త్రిఫలాజలేనగుడార్ద్రికాభ్యాం గజచర్మసిధ్మవిచర్చికాస్ఫోటవిసర్పకండూః ॥ నిహంతిపాండుంవివిధాంవిపాదీం సరక్తపిత్తంకటుకేసితాభ్యాం । ఖాదేత్ వికారాననమృతాయుతేన క్వాథేనపత్యంసఘృతంసముద్గం । తక్రంచమాంసందలినాంచయోజ్యం జాతేవికారేకే నశితంపయశ్చ॥ ౮౬౨॥

తా. నాగభస్మము ౧ శాణము, పాదరసభస్మము ౧ తులము, తాళకభస్మము ౨ నిష్కములు, ఇవికలిపి ౧౬ రెట్లు గోమూత్రమునందు గోమూత్రము ఇగిరిపోవువరకు పచనము చేసినదానినితీసి నిమ్మపండ్లరసముతో నొకరోజున్ను కలబందరసముతో నొకరోజున్ను నల్లేరురసముతో నొకరోజున్ను 3 దినములు మర్దించి దానిని 3 వల్లముల ప్రమాణము నుతీసి, గుంటగలగరరసముతోనున్ను నీళ్లతోనున్ను ఇవ్వవలయును. దీనివలన అస్థిగతకుష్ఠములున్ను నశించును. శాఖానాశమందును విస్ఫోటకమందును, స్వరభంగమందును గాయము దెబ్బతగిలిక్షీణించినవానియందునుమహామండలమునందునుశాంతిగలిగించును. శరకాయచూర్ణము, తేనె యీ అనుపానమువలన ఔదుంబరకుష్ఠము హరించును. త్రిఫలములజలము చేతను సమస్తకుష్ఠములు నశించును. బెల్లము అల్లము రసముల చేతను గజచర్మకుష్ఠము నశించును. సిధ్మము విచర్చిక స్ఫోటము విసర్పము కండూతి వీనినిన్ని హరించును. నానావిధమయిన పాండురోగములున్ను నానావిధమయిన విషాదికలున్ను రక్తపిత్తములున్ను కటుకరోహిణి, పంచదారతో నశించును. తిప్పతీగచూర్ణముతో చేరినపంచదారయయితే, పిత్తవికారముల నణంచును. తిప్పతీగ కషాయములో పంచదార వేసిన యనుపాన ముత్తమము. ఇందుకు పత్యము. నెయ్యి, పెసరపప్పు, మజ్జిగ, మాంసం, బలమైనవస్తువులతో నన్నము తినవలెను.

శాఖానాశము=వేళ్ళూడిపడుట, విదూషకము = దుర్గంధముగలుగుట, స్వరభంగము=గొంతునుండి సరియైనధ్వనిరాకుండుట, మహామండలము=శరీరమంతాబొల్లి, ఔదుంబరకుష్ఠు=శరీరమంతటను మేడికాయలలాగున ఉండలుపుట్టుట, గజచర్మము = ఏనుగగజ్జియని శరీరమంతటను తట్టుకట్టియుండుట, సిధ్మకుష్ఠము=చినచిన్న తెల్లమచ్చలు శరీరమునందువ్యాపించుట, విచర్చిక=రసికారుట, స్ఫోటము = స్ఫోటకమువలె బొబ్బలుపొక్కుట, విసర్పము=తిమురుగలుగునది, కండూః=దురదగలిగియుండుట, ఇట్టివి గురూపదేశమువలన నెఱుంగునది.

## తాళకేశ్వరము.

సమ్యక్పత్రీకృతంతాళం కూష్మాండసలిలేశనైః । చణోదకేప్పృథక్తైలే డోలాయంత్రేదినందినం ॥ శోషయిత్వాతదామ్లేన దధ్నాలేహ్యావిమర్దయేత్ । ఖల్లేలోహేమహేవాపి గాఢంయామద్వయంపునః ॥ పునర్నవాయాఃక్షారేణ సంయోగ్యఘనతాంనయేత్ । దధికించిత్పునర్దత్వా ఘనీభూతంనివేశయేత్ ॥ స్థాల్యాందృఢతరాయాంచ క్షారేపానర్నవేపునః । రోటికాసదృశంకృత్వా శరావేణపిధాపయేత్ ॥ పచేత్తావద్భవేత్తారం శుద్ధకుందేందుసన్నిభం। స్వాంగశీతంసముద్ధృత్య పునరగ్నౌపరీక్షయేత్ ॥ క్షిప్తమగ్నౌచనిర్ధూమం దృశ్యతేసళినేనచ। తదాసిద్ధివిజానీయాత్ యోజయేత్సర్వకర్మసు।ఏవంసిద్ధేనతాళేన గంధతుల్యేనమేళయేత్ ॥ ద్వయోస్తుల్యం జీర్ణతామ్రం వాలుకాయంత్రపాచితం । అయంతాళేశ్వరోనామ రసఃపరమదుర్లభః॥ హన్యాత్కుష్ఠాన్యశేషాణి వాతశోణితనాశనః । వాతమండలమత్యుగ్రం స్ఫుటితంగళితంతథా ॥ కుష్ఠరోగంసర్వజాతం నాశయేదవికల్పితః।కుష్ఠంవ్రణాంచవీసర్పిం త్వగ్దోషానాశునాశయేత్ । వాతమండలకుష్ఠసలిలేనవమౌషధంనాస్త్యతఃపరం।దృష్టోయోగశతాసాధ్య రోగవారణకేసరీ॥ ౮౭॥ అర్కేశ్వరోప్యత్రయోజ్యః॥



తా. అన్నిపత్రము లేకముగాజేసిన తాళకపురేకులను బూడిద గుమ్మడికాయ రసములోవేసి నానవిచ్చి, తర్వాత సెనగలునానవేసిన నీళ్ళలోనువేసి తర్వాతదీసి నువ్వులనూనెలోవేసి డోలాయంత్రమందు ఒక్కొక్కదాని నొక్కొక్కదినము పుటమివేయవలెను. దానినిదీసి యెండించి తర్వాత దానిని చింతపులుసుతోడనున్ను పెరుగుతోడనున్ను వేఱువేఱుగా, మర్దనలుచేయవలయును. రాతిఖల్వమందైనా లోహపుఖల్వమైనాసరే గాఢముగా మర్దనచేయువలసినది. పిమ్మట గలిజేరు క్షారముతో మర్దింపవలయును. ఇప్పుడు గడ్డకట్టును. దానిలో పెరుగునుపోసి ఘనీభూతమైనదానిలో నుంచవలయును. దృఢమైన మూకుడు మొదలయినదానియందు గలిజేరు క్షారముదీసి దీనిని దానిని రొట్టెవలెజేసియుంచి పైననొకమూకుడు మూతవేయవలెను. దానిని తెల్లగా శంఖమువలె మల్లెపువ్వులవలె తెల్లనిచూర్ణమగు నంతవరకు పచనముచేసి స్వాంగశీతలమునదీసి తిరిగిఅగ్నియందు పరీక్షచేయవలెను. కొంచెముదీసి అగ్నియందుంచినపుడు పొగలేకుండాయుండి నల్లని జ్వాలవచ్చెనేని యప్పుడు శుద్ధియయినదని యెఱింగి యౌషధములకు వాడవలయును. ఇట్టి విధులతో శుద్ధియయిన తాళకమును గంధకముతో సమభాగముగా నుంచవలయును. ఈ రెండింటికి సమానముగా జీర్ణతామ్రమును వాలుకాయంత్ర పాచితముచేసి కలపవలయును. ఇది తాళేశ్వరమనెడు నౌషధము. ఇదిదుర్లభమైన రసము. ఇది సమస్తకుష్ఠములనునివారించును. వాతరక్తములను నశింపజేయును. అతిభీకరమైన మండలవాతమును బోగొట్టును. పొక్కులుపొక్కి చితికి రసికారునట్టిన్ని వ్యాపించునటువంటిన్ని కుష్ఠురోగమును మాన్పును. కుష్ఠుసంబంధమయిన రణములను, విసర్పినిన్ని చర్మదోషములనున్ను శీఘ్రముగా

నశింపజేయును. వాతమండలమునకు, కుష్ఠవ్రణములకు దీనితోసమానమైన ఎక్కువైనది మఱియేయౌషధములేదు అనేకయోగశతములచేత నసాధ్యమైన రోగములనెడు నేనుగులకు సింహము వంటిది. ఇట్లు తాళకేశ్వర యోగముసమాప్తి. దీనియం దర్కేశ్వరము చేర్చవలెను.

## కుష్ఠకాలానలము.

గంధంరసంటంకణతామ్రలోహం భస్మీకృతంమాగధికాసమేతం।
పంచాంగనింబేనఫలత్రయేణ విభావితంయాజతరోస్తథైవ॥
నియోజయేద్వల్లకయుగ్మమానం కుష్ఠేషుసర్వేష్వపిరోగసంఘే॥

తా. గంధకము, పాదరసము, వెలిగారము, తామ్రము, లోహము, గజపిప్పలి ఇవన్నిసమభాగాలు చూర్ణముచేసి యీచూర్ణమును వేపచెట్టు పంచాంగములందును తీసి కషాయముగాచిన్ని త్రిఫలములు కషాయముగాచిన్ని అవిసెచెట్టు పంచాంగములు కషాయముగాచిన్ని వీనియందు ప్రత్యేకముగభావనలుచేసి తీసి, యీముద్దలో ౨వల్లములప్రమాణము దీసి సర్వకుష్ఠలయందును వాడుకచేయవలయును. పంచాంగములనగా వేరు, బెరడు, పువ్వు, ఈనె, గింజ, ఇవి ప్రతివృక్షమునకు నెఱుంగునది.

## సర్వేశ్వరరసము.

మృతతామ్రాభ్రలోహానాం హింగుళంచ పలంపలం। జంబీరోన్మత్తవాసాభి స్స్నుహ్యర్కముద్భిష్టిభిః॥ మర్ద్యంహయావిజద్రావైః ప్రత్యేకంచదినందినం। ఏవంసప్తదినంమర్ద్యం తద్గోళంవస్త్రవేష్టితం॥ వాలుకాయంత్ర సంస్వేద్యం త్రిదినంలఘువహ్నినా। ఆదాయ చూర్ణయేత్సర్వం పలైకంయోజయేద్విషం॥ ద్విపలంపిప్పలీచూర్ణం మిశ్రంసర్వేశ్వరోరసః। ద్విగుంజంలేహయేత్ క్షౌద్రైః శ్విత్రమండలకుష్ఠజిత్॥ వాకుచీందేవదారుంచ కర్షమాత్రంవిచూర్ణితం। విహేదేరండతైలేన చానుపానం సుఖావహం॥ ౮౭౮॥

తా. తామ్రభస్మము, అభ్రకము, లోహము, ఇంగిలీకము ఇవిపలముపలముచొప్పునబెట్టి వీనిని నిమ్మపండ్లరసముతోనున్ను ఉమ్మెత్తవేళ్లరసముతోనున్ను అడ్డసరపువేళ్లరసముతోనున్ను జెముడువేళ్ల రసముతోనున్ను విషముష్టివేళ్ల రసముతోనున్ను మర్దించదగినది. తెల్లమద్దిచెక్క రసముతోనున్ను ములుకానుగచెక్కరసముతోనున్ను ప్రత్యేకముగా నొక్కొక్కదినము మర్దన చేయవలయును. ఇట్లు ౭ దినములు మర్దించినతరువాత ఆగోళమునకు బట్టచుట్టి వాలుకాయంత్రమందు 3 దినములు లఘువైన అగ్నితో సావిరికలుగజేసినతరువాతను దీసి ౧ పలము నాభి గలిపి యంతయును నేకచూర్ణమును గలుగజేయవలయును. ౨ పలములు పిప్పలికట్టె చూర్ణమును గలుపవలయును. ౨ గురిగింజల ప్రమాణముగల చూర్ణమును తేనెలోగలిపి నాలుకతో బుచ్చుకొనవలయును. ఇందువలన శ్వేతము, కుష్ఠము, మండలమును నశించును లేదా, బావంచాలుదేవదారువేళ్లున్ను చూర్ణముచేసి కర్షమాత్రపుచూర్ణమును ఆముదముతో ముద్దచేసి పుచ్చుకొన్నట్టయితే మిక్కిలి సుఖముగలుగును.



## వృక్షరసము.

భాగైకంమూర్ఛితంసూతం గంధకంవహ్నివాకుచీ। చూర్ణంతు వృక్షబీజానాం ప్రతిద్వాదశభాగికం॥ త్రింశద్భాగంగుడస్యాపి క్షౌద్రేణ గుడికాఃకృతాః। అయంవృక్షరసోనామ్నా బ్రహ్మహత్యావినాశనః॥ ద్వినిష్కంభక్షయేద్ధంతి సుసుప్తంకుష్ఠమండలం। పాతాళగరుడీమూలం జలైః పిష్టాపిబేదను॥ ౮౮౧॥

తా. మూర్ఛిత మయిన పాదరసము ౧ భాగము,గంధకము, చిత్రమూలము, బావంచాలు, వీనిని చూర్ణముచేసి మహామేదగింజలు ౧౨ భాగాలు బెల్లం 30 భాగాలు తేనె వీనితో గుడికలుచేసి యుంచవలెను. ఇదె వృక్షరసము. కుష్ఠసంబంధమయిన బాధలనడంచును రెండు నిష్కముల భక్షించవలెను. ఎంతకాలమునుండి జీర్ణమైనను కుష్ఠమండలమును హరించును. భక్షించిన తర్వాత పాతాళగరుడి మూలమును నీళ్లతోనూరి వెంటనే త్రాగవలెను.

## ఉదయభాస్కరరసము.

గంధకేనమృతంతామ్రం దశభాగంసముద్ధరేత్। ఊషణాపంచభాగంస్యాదమృతంచద్విభాగికం॥ శ్లక్ష్ణచూర్ణీకృతంసర్వం రక్తికైకాప్రమాణతః। దాతవ్యాకుష్ఠినేసమ్యగనుపానస్యయోగతః॥ గళితేస్ఫుటితేచైవ విపాదెమండలెతథా।విచర్చికాదద్రుపామా సర్వకుష్ఠప్రశాంతయే॥౮౮౨॥

తా. గంధకము ౧ పాలు తామ్రభస్మము ౧౦ పాళ్లు త్రికటుకములు అన్ని ౪ పాళ్లు నాభి రెండుపాళ్లు అన్నిచూర్ణముచేసి వస్త్రగాలితముచేసి యీచూర్ణమునే ౧ గురిగింజఎత్తుదీసి అనుపానములతో నివ్వవలయును. కుష్ఠరోగము నివారణమగును. మఱియు గళితము, స్ఫుటితము, విపాదము, మండలము, విచర్చిక, దద్రువు, పామ, అనునట్టి యెనిమిది కుష్ఠములను నివారించును.

### పారిభద్రరసము.

మూర్ఛితంసూతకంధాత్రీ ఫలంనింబస్యచాహరేత్ ।
తుల్యాంశంఖదిరక్వాథై ర్దినమర్ద్యంచభక్షయేత్ ॥ ౨౭౫॥
నిష్కైకందద్రుకుష్ఠఘ్నః పారిభద్రాహ్వయోరసః ॥

తా. మూర్ఛితమైన పాదరసమును ఉశిరికకాయ రసముతోనున్న నిమ్మపండు రసముతోనున్న సమానభాగముగల చంద్రచెక్క కషాయముతోనున్న ౧ దినము మర్దించి దానిని నిష్కప్రమాణము భక్షించినట్టయితే దద్దురుకట్టె కుష్టు నివారణమగును.

### శశిలేఖావటి.

శుద్ధసూతంసమంగంధం తుల్యంచమృతతామ్రకం। మర్దితంవాకుచీక్వాథై ర్దినైకంవటుకీకృతా ॥ నిష్కమేకంసదాఖాదేత్ శ్వేతఘ్నీశశిలేఖికాం। వాకుచీతైలకర్షైకం సక్షౌద్రమనుపాయయేత్ ॥ ౨౭౬॥

తా. పాదరసము, గంధకము, తామ్రము, సమభాగములు వీనిని బావంచాలకషాయముతోమర్దించి ఒకదినమైన తర్వాత వటుకలుగాజేసి నిత్యమునిష్క ప్రమాణము భక్షించగా శ్వేతకుష్టువును పోగొట్టును. దీనికనుపానము, బావంచాలతైలము కర్షమెత్తు తేనెతో మిశ్రమముచేసి పుచ్చుకొనవలయును.

### శ్వేతారిరసము.

శుద్ధసూతంసమంగంధం త్రైఫలాభృంగవాకుచీ। భల్లాతకీనీలకృష్ణో నింబబీజంసమంసమం ॥ మర్దయేద్భృంగజద్రావై శోష్యంపేష్యంపునః పునః । ఇత్థంకుర్యాత్త్రిసప్తాహం రసశ్వేతారికోభవేత్ ॥ మధ్వాజ్యైర్నిష్కమాత్రంతు ఖాదేచ్ఛ్విత్రంవినాశయేత్ ॥ ౨౭౭॥

తా. పాదరసము౧పాలు గంధకము౧పాలు త్రిఫలము ౩పాళ్లు గుంటకలగర వేళ్లు౧పాలు బావంచాలు౧పాలు నల్లజీడిగింజలు౧పాలు వేపగింజలపప్పులు౧పాలు గుంటకలగర రసముతోమర్దింపవలయును. మర్దించినది ఎండించి నూరి తిరిగిమర్దించి తిరిగినూరి యీలాగున నిరువదొక్కమార్లు జర్గించినపక్షమున అది శ్వేతములనియెడి బొల్లిమచ్చలనుపోగొట్టును. దీనినిష్కప్రమాణము తేనె నెయ్యి ఈరెండింటితో పుచ్చుకొనగా బొల్లిరోగము నివారణమగును.



### కాలాగ్నిరుద్రరసము.

సూతకాంతప్రతీక్ష్ణానాం భస్మమాక్షికగంధకం । వంధ్యాకర్కోటకీకంధే క్షిప్త్వాలిప్త్వామృదాబహిః ॥ భూధరాఖ్యపుటేపచ్యా ద్దినైకం తద్విచూర్ణయేత్ । దశమాంశంవిషంయోజ్యం మాషమాత్రంతుభక్షయేత్ ॥ రసఃకాలాగ్నిరుద్రోయం దశాహేనవిసర్పినుత్ । పిప్పలీమధుసంయుక్త మనుపానంప్రకల్పయేత్ ॥ ౨౭౮॥

తా. రసభస్మము, కాంతభస్మము, ఉక్కుభస్మము, హేమాక్షికములు, గంధకము ఇవిసమభాగాలుగూర్చి, తాండ్రవేళ్లు గొడ్డుకాకరవేళ్లు వీనిరసముతోమర్దించి ఒకమూకుడునందుంచి పైన మూకుడు బోర్లించి చీలమన్నిచ్చి పైన గుడ్డచుట్టి మట్టి పూతపూసి భూధరపుటమునందు ఒకదినము పచనముచేసి తీసి దానిలో నాభి ౧౦ వ భాగము గలిపిచూర్ణము చేసియుంచవలెను. మాషప్రమాణమునుభక్షించగా ౧౦ దినములకు విసర్పిని నశింపజేయును. పిప్పళ్లచూర్ణము తేనె కలిపి దీని కనుపానము పెట్టవలెను.

### అమృతాంకురలోహము.

హుతాశముఖసంశుద్ధం పలమేకంరసస్యవై । పలంలోహస్యతామ్రస్య పలంభల్లాతకస్యచ॥ అభ్రకస్యపలంచైకం గంధకస్యచగుగ్గులోః । హరీతకీవిభీతక్యోః చూర్ణంకర్షద్వయంద్వయోః ॥ అష్టమాసాధికాన్యత్ర ధాత్ర్యాఃపాణితలానిషట్ । ఘృతంత్వష్టగుణంలోహా ద్ద్వాత్రింశత్త్రిఫలాజలం॥ ఏకంకృత్వాపచేత్పాత్రే లోహేచవిధిపూర్వకం । పాకమేతస్యజానీయా త్పాకంగోలోహపాకవత్ ॥ వివృద్ధఃపాత్రరుత్థాయ గురుదేవద్విజార్చకః ।. రక్తికాదిక్రమేణైవ ఘృతభ్రామరమర్దితం ॥ లోహేచలోహదండేన కుర్యాదేతద్రసాయనం । అనుపానంచకుర్వీత నారికేళోదకంపయః ॥ సర్వకుష్ఠహరంప్రోక్తం వలీపలితనాశనం । పాండుమేహామవాతఘ్నం వాతరక్తరుజాపహం ॥ క్రిమిశోథాశ్మరీశూల దుర్నామవాతరోగనుత్ । క్షయంహంతిమహాశ్వాసం అత్యర్థంశుక్రవర్ధనం । అగ్నిదీప్తికరంహృద్యం కాంత్యాయుర్బలవృద్ధికృత్ ॥ సేవ్యోరసోజాంగలజావికానాం వివర్జ్యశాకామ్లమపిస్త్రియంచ । శాల్యోదనం షష్టికమాజ్యముద్గం క్షౌద్రంగుడం క్షీరమిహక్రియాయాం । మాల్యంచగుర్వాదిబృహత్కరంచ శిలాజతు

క్షౌద్రయుతంపయశ్చ। సర్పిర్యుతంభక్షయతోవిహంగ మాపూర్యతే దు ర్వవిదేహధాతుః॥ ౯౦౨॥ త్రిఫలాచూర్ణస్య లోహపాకసిద్ధాప్రక్షేపః॥

తా. రసభస్మము ౧ పలం, లోహభస్మము ౧ పలం, నల్లజీడిగింజలచూర్ణము ౧ పలం, కృష్ణాభ్రికభస్మము ౧ పలం, గంధకము ౧ పలం, గుగ్గిలము ౧ పలం, కరక్కాయచూర్ణం ౧ కర్షము, తాడికాయచూర్ణం ౧ కర్షము, యెనిమిదిమాసములకంటె నెక్కువకాలము క్రిందటినుంచి యుంచినపాత యుశిరికపప్పు, గింజలులేనిది ౬ పలములు, ఆవునెయ్యి ౮ పలములు, త్రిఫలకషాయము ౩౨ పలములు, వీనినీలాగున సమకూర్చి లోహపాత్రమందుంచి విధిపూర్వకముగా గాచి లోహపాకమువలె కాగినతర్వాత అనగా నంతయు నిగిరి లోహమువలె కాగా నప్పడు త్రిఫలచూర్ణమును వైచి ఉదయమునలేచి గురుదేవనమస్కారములు గావించి దానిలో ఆవునెయ్యి, తేనె, వీనిని కొద్దికొద్దిగా ననగా గురిగింజంతచొప్పున నాయౌషధములోవేయుచు లోహపుకడ్డీతో కదలించుచు నెయ్యి ౮ పలములున్ను తేనె ౮ పలములున్ను యినుమునంతవరకు లోహదండముతో గలియపెట్టి దానియం దిమిడించవలయును. దీనిని సేవించుటలో కొబ్బరికాయలోని నీళ్లుగాని ఆవుపాలుగాని యనుపానము పెట్టుకొనవలయును. దీనివలన కుదురునట్టి రోగములు పథ్యములు మొదలయినవి వ్రాయబడును. కుష్టులు ౮ విధాలు-దేహముమడతలుపడి వెంట్రుకలు నెరయుట (ఇదియౌవన కాలమందు), పాండురోగము, మేహము, ఆమవాతము, వాతరక్తము, క్రిమిరోగము, నంజు పాషాణము, మూత్రకృచ్ఛ్రము, శూలలు, దుర్నామములు, అనగా మూలశంకజాతి, వాతరోగము, క్షయరోగము, శ్వాసలు, ఉబ్బసములు, వీనిని అడంచును. కలిగేగుణములు-శుక్లవృద్ధి, అగ్నిదీప్తి, కాంతి, ఆయుర్వృద్ధి, బలమున్ను ఈగుణములం గలిగించి తేజస్సుగలవానినిగా జేయుచున్నది. దీనికి పత్యవస్తువులు మేకమాంసము, గొఱ్ఱెపోతుమాంసము, ఆకుకూర, చింతపండు మొదలైనపులుసులు స్త్రీసంపర్కము వీనిని వదలివేయవలయును. సన్నబియ్య పన్నము, నెయ్యి, పెసలపప్పు, తేనె, బెల్లము, పాలు, ఇవిభక్షింపవలెను. శిలాజిత్తు, తేనె, పాలు, నెయ్యి, వీని యనుపానముతో పుచ్చుకొనవలయును. దేహబలముగలిగి ధాతువృద్ధియై యొప్పును.

శీతపిత్తసర్వరోగ ప్రోక్తాయేయోగవాహినః।
రసాంస్తాన్సంప్రయుంజీత తామ్రంవాగంధమారితం॥ ౯౦౩॥

తా. శీతమునందును పైత్యమునందును ఇట్టిసర్వరోగములయందును జెప్పినయోగవాహిరసముల నుపయోగించవలయును. లేదా, గంధకముచేత మృతమైన తామ్రభస్మమునైనను జేర్చవలయును.



## అథమసూరికాయాం.

### పాపరోగాంతకరసము.

అథశుద్ధస్యసూతస్య మృతస్యమూర్ఛితస్యచ।
ధవళాపిప్పలీధాత్రీ రుద్రాక్షఘృతమాక్షికైః॥ ౯౦౪॥
పాపరోగాంతకోయోగః పృథివ్యామేవదుర్లభః॥ ధవళా, వచా, శ్వేతాపరాజితేతి కేచిత్.

తా. శుద్ధిచేసినదైనాసరే మూర్ఛితమైనదైనాసరే, (మూర్ఛితమైనది శ్రేష్ఠము) పాదరసము, వస, పిప్పలికట్టె, ఉశిరికపలుకులు, రుద్రాక్షపలుకులు, ఇవన్ని చూర్ణముచేసి వస్త్రగాళితముచేసి నెయ్యికలిపి తేనెలో మిశ్రమముగా జేయవలయును. అనగా లేహము చెయ్యవలెననుట. ఇట్టిది భూలోకమున దుర్లభము పాపరోగములను నశింపజేయును. పాపరోగమనగా బూర్వజన్మమునజేసిన పాపమువలన నీలోకమున జన్మించి దానికిఫలమైనరోగము ననుభవించుట ధవళ అనగా వస యని యర్థము. తెల్లసోమిందచెట్టు అనికొందరు.

## అథక్షుద్రరోగే.

### హేమాద్రిరసము.

వైకృష్ణరసకత్ర్యంశం పిష్ట్వాగంధంపలద్వయం। పలంనాగాభ్రయోస్సర్వం సంచూర్ణ్యసికతాఘటె॥ పంకమూషాంగతంయామం పచేద్భూయఃక్షిపేద్ద్రవం। కేతకీ కృష్ణనిర్గుండీ శిగ్రు గ్రంథ్యగ్నిచవ్యజం॥ వంధ్యా హిఘ్నేభకంబ్వ్యుత్థం వ్యాఘ్రీలుంగవలోద్భవం। అశ్వగంధా భవం వారాన్వింశాద్విస్త్రీషుసాగరాన్॥ షట్సప్తవసుదిగ్రత్రి త్రియుగంభువనతః క్రమాత్। కుమార్యా పుటయేత్ప్రోథో రసో హేమాద్రిసంజ్ఞితః। భుక్తో మాసోనిహంత్యాశు సర్వార్శోఽరోచకగ్రహాన్। మందాగ్న్యాన్మాదమేదాంసి గండమాలార్బుదాపచీః॥ గలగండప్రమేహాదీన్ ముష్కలింగాక్షికర్ణజాన్।క్షుద్రరోగాంశ్చవివిధాన్ గరుడఃపన్నగానివ॥ ౯౧౦॥

తా. వైకృష్ణా ౩ కర్షములు, రసము ౩ కర్షములు, గంధకము ౨ పలములు, నాగభస్మము ౧ పలము, అభ్రకము ౧ పలము, వైకృష్ణమనగా వైక్రాంతభస్మము. ఇవన్ని చూర్ణముచేసి సికతాయంత్రమునందు నొకభాండంబున నునిచి పంకమూషయందు చూర్ణము నుంచి ౧ యామము పర్యంతము ఈక్రిందజెప్పిన మూలికలరసములనుంచుచు పచనము చే

యవలయును. ఆమూలిక లేవియనగా మెుగలిచన్నులు ౧, నల్లవావిలివేళ్లు ౨, మునగవేళ్లు ౩, గ్రంథితగరము ౪, చిత్రమూలము ౫, చవ్యము ౬, తాండ్ర ౭, పాతాళగరుడి ౮, నాగకేసరాలు ౯, కొట్టులు ౧౦, వాకుడువేళ్ళు ౧౧, మాదీఫలం ౧౨, ముత్తవపులగము ౧౩, పెన్నేరుగడ్డలు ౧౪, ఈవస్తువులరసములను ఈక్రిందజెప్పిన భాగాలప్రకారము రసములు నమకూర్చి పాకమగునపుడు దానిలో నుంచవలయు. ఇట్లిరువదిపర్యాయములు చేయవలయును.

1. మెుగలిచన్నులు ౧ పర్యాయము, 2. నల్లవావిలివేళ్ళు ౨ పర్యాయములు, 3. మునగవేళ్ళు ౫ పర్యాయములు, 4. గ్రంథితగరము ౪ పర్యాయములు, 5. చిత్రమూలము ౬ పర్యాయములు, 6. చవ్యము ౭ పర్యాయములు, 7. తాండ్రవేళ్లు ౮ పర్యాయములు, 8. పాతాళగరుడము ౮ పర్యాయములు, 9. నాగకేసరాలు ౬ పర్యాయములు, 10. కొట్టులు 3 పర్యాయములు, 11. వాకుడువేళ్ళు ౨ పర్యాయములు, 12. మాదీఫలం 3 పర్యాయములు, 13. ముత్తవపులగము ౭ పర్యాయములు, 14. పెన్నేరుగడ్డరసం ౧౪ పర్యాయములు. ఇన్నిరసములతోను పాకమయిన తర్వాతదీసి కలబందరసముతో మర్దించి దానినొక మూసుడునందుంచి పైనమూసుడుబోర్లించి చీలమన్నిచ్చి పుటమువేయవలయును. ప్రౌఢుడై యెంతపరిమాణమున కెంతలఘుపుటమగునో యట్టిసంగతిని కనిపెట్టి పుటము వేయవలయును. ఇట్లు పుటమువేసినదానిని స్వాంగశీతలమున దీయవలయును. ఏకమాసము దినములు సేవించినట్టయితే సమస్తములైన మూలశంకభేదములను అరోచకమును గ్రహములను, మందాగ్నిని, ఉన్మాదమును, మెదడుకు సంబంధించిన రోగములను, గండమాలను, అర్బుదమును, పక్వముగాని రోగాలను, గళరోగము, ప్రమేహమును, వృషణములు, లింగము, కన్నులు, చెవులు, వీనియందు వ్యాపించిన క్షుద్రరోగములను నానావిధములైన స్త్రీసుఖాద్యాగతములైన వానిని హరింపజేయును. సర్పములను గరుడుడు హరించినట్లు.

## ముఖరోగహరము.

రసగంధౌసమౌతాభ్యాం ద్విగుణంచశిలాజతు । గోమూత్రేణవిమర్ద్యాథ సప్తధార్ద్రద్రవేణచ॥ జాతీనింబమహారాష్ట్రీ రసైస్సిధ్యతిపాకతా। కణామధుయుతోహంతి ముఖపాకంసుదారుణం ॥ గుంజాష్టకమితావక్త్రే ధృతాహంతివటీగదాన్ ॥ మహారాష్ట్ర్యాశ్చకల్కేన ముఖంతుప్రతిసారయేత్ । ధారణాత్సేవనాదేవ వటీహంతిముఖామయాన్॥ ౯౧౩॥

తా. పాదరసము, గంధకము, సమభాగములు. ఈరెండింటికి రెట్టింపు అనగా ౪ భాగములు. శిలాజిత్తు, వీనిని గోమూత్రముచే నేడుమార్లుమర్దించి దానిని అల్లపు రసముతో నేడుసార్లు మర్దించవలయును. దానిని, జాజివేళ్లరసముతో నున్ను వేపచెక్కరసముతోనున్ను దుంపరాష్ట్రి రసముతోనున్ను పాకముచేయగా సిద్ధిపొందును. దీనిని ౮ గురిగింజలంత దీసికొని పిప్పళ్ళచూర్ణము, తేనె, ఈరెంటి ననుపానముగా బెట్టుకొని వాడుకొన్నట్టయితే ముఖరోగము నివర్తియగును. దుంపరాష్ట్రిపు పిండితో ముఖమును రుద్దుకొనవలయును దానిని ధరించినను సేవించినను ముఖరోగములు హరించును.



## ద్విజరోపణీగుడిక.

నాగస్యత్రిఫలాక్వాథే రసేభృంగస్యగోఘృతే । అజాదుగ్ధేచగోమూత్రే శుంఠీక్వాథేమధున్యపి ॥ పలాన్సప్తపృథగ్దత్వా తత్సమంసారయేద్రసం । లోహపాత్రేదావయిత్వా యుక్త్యాతద్గుడికాంచరేత్ ॥ సాముఖేధారితాహంతి ముఖరోగానశేషతః । దృఢీకరోతిదశనా నబద్ధమూలానశేషతః॥ ౯౧౬॥

తా. నాగభస్మము౭ పలములుదెచ్చి త్రిఫలకషాయమునందు, గుంటకలగరరసమందు, ఆవునేతియందు, మేకపాలయందు, గోమూత్రమునందు, శొంఠి కషాయమందు, తేనెయందు ప్రత్యేకప్రత్యేకము భావనచేసి దానిని లోహపాత్రమందుంచి రసము స్రవింపజేయవలెను. అటులలోహపాత్రమందు దిగిన రసమును గుళికగా జేయవలెను ఆగుళికను నోటియందుంచుకొనగా నోటి సంబంధమయిన రోగము లన్నిటిని హరించును దంతమూలములు కదలియున్నట్టయితే వానిని దృఢపర్చును. ఇంక నోటంగల సమస్తవ్యాధులు దీనివలన మాసిపోవును.

## నానావిధౌషధాని.

## నయనామృతాంజనము.

రసేంద్రభుజగౌతుల్యౌ తాభ్యాంద్విగుణమంజనం ।
ఈషత్కర్పూరసంయుక్తం అజనంనయనామృతం॥ ౯౧౭॥

తా. పాదరసము సీసము సమభాగములు వీటికి ద్విగుణముగా నీలాంజనమును వేసి కొంచెము పచ్చకర్పూరము కలిపి మర్దనచేసి కణికలుచేయగా నయనామృతాంజనమగును.

## తామ్రాంజనము.

గంధేనచమృతంతామ్రం మధునాసాయమంజయేత్ ।
పటలాదీన్నిహంత్యేతత్ శీఘ్రమేవనసంశయః॥ ౯౧౮॥

తా. గంధకముతోటి సమానముగా తామ్రభస్మము తేనెతో నరుగదీసి సాయంకాలమందు కంటికి వేసుకొనవలెను. కండ్లయందుగల పటలదోషముపోవును.

## పచ్యంకుశము.

సూతాశ్మాభ్రవిషంలోహం వ్యోషంచయవశూకజం ।
మర్దయేత్సురసావహ్నికన్యాతోయైర్దినత్రయం ।
గుంజామాత్రంప్రయుంజీత స్థౌల్యాదావనుపానతః॥ ౯౧౯ ॥

తా. పాదరసము మణిశిల అభ్రకము నాభి లోహము త్రికటువులు శింబి ధాన్యముయొక్క ముల్లు యివియన్నియు సమానభాగములుచేర్చి వావిలాకు రసముతో ఒకరోజున్నూ చిత్రమూలము రసముతో ఒకరోజున్నూ గూడపాలతో ఒకరోజున్నూ ఈప్రకారము మూడురోజులు మర్దనచేయవలెను. మర్దనచేసిన దానిని గురిగింజప్రమాణము స్థౌల్యాదినివర్తికొరకు అనుపానములను కనిపెట్టి పుచ్చుకొనవలెను.

సర్వరోగోదితంయుంజ్యా దథవాయోగవాహకం।
రసంసకట్ఫలైస్స్నాతైః స్థౌల్యనాశాయయుక్తితః॥ ౯౨౦॥

తా. స్థౌల్యము నివర్తికొరకు అన్నిరోగములయందు చెప్పినయోగమున కనుకూలమైన అనుపానమును యుక్తిగా విచారించవలయును. లేదా గొలిమిడిచెక్కరసముతో పాదరసమునుమర్దించి దానినైనా యివ్వవలయును.

## వ్రణరోపణరసము.

గంధేశాహికణాతుల్యం త్ర్యహంజంబీరమర్దితం । కుమార్యానరమూత్రేణ చిత్రకేణచసింధునా ॥ సౌవర్చలేనచపృథక్ యుక్త్యాచవివిధైఃక్రమాత్ । వ్రణరోగేషుసర్వేషు సద్యోజాతవ్రణేషుచ ॥ లూతాభగంధరేగండ గండమాలాసుయోజయేత్ । క్షౌద్రేణవాయథాయోగైస్త్రివల్లంపురసంయుతం॥ పథ్యాన్యశ్చశాలయోముద్గాః గోధూమాసఘృతాహితాః॥ ౯౨౩॥

తా. గంధకము, పాదరసము, సీసము, పిప్పళ్లు ఇవి సమభాగములు మూడు దినములు మర్దించి కలబందరసముచేతను నరమూత్రముచేతను చిత్రమూలముచేతను మరల మూడు దినములు మర్దించి సైంధవలవణముతోనున్నూ సౌవర్చలవణముతోనున్నూ వేరువేరుగా యుక్తిగా మర్దించి సమస్తసద్యోజాత వ్రణములయందున్నూ లూతభగంధరము గండమాల మొదలయిన అన్ని జాతుల రణములయందును దీనిని వుపయోగ పర్చవచ్చును. దీనిని



మూడు వల్లములప్రమాణము గుగ్గిల చూర్ణముతో కలిపి తేనెతోగాని అప్పటికి సంబంధించిన మరియే అనుపానముతోగాని యివ్వవలయును. దీనికి పథ్యము సన్నబియ్యపు వంటకము పెసరపప్పు గోధుమలు నెయ్యి ఇవి యివ్వవలెను.

## విప్రచండరసము.

త్రిఫలాత్రయ మాయసంచచూర్ణం సహాయష్టీమధుకం సమాంశయుక్తం । మధునాసహ సర్పిషాదినాంతే పురుషానిష్పరిహార మాదదీత ॥ క్రిమివాతరక్తరాజికండూ క్షణదాంధ్యార్బుదతోదదాహశూలాః। పటలంసహశక్రకాచపిష్టం శమయత్యేషనిషేవితఃప్రకోపం। నహికేవలమేవలోచనానాం విహితోరోగనిబర్హణాయపుంసాం ॥ దశనశ్రవణోర్ధ్వకంఠజానాం ప్రశమేహేతురయంమహాగదానాం ॥ అర్శాంసిభగంధరప్రమేహప్లీహ కుష్ఠానిహలీమకంకిలాసం । పలితానివినాశయేత్తథాగ్నిం చిరనష్టంకురుతేచప్రచండం ॥ దయితాభుజపంజరోపగూఢః స్ఫుటచంద్రాభరణాసుయామినీషు । సురతానిచిరంనిషేవతేసౌ పురుషోయోగవరం నిషేవ్యమానం ॥ ముఖేనసీలోత్పలచారుగంధినా శిరోరుహైరంజనమేచకప్రభైః । భవేచ్చగృధ్రస్యసమానలోచనః సుఖంనరోవర్షశతంచజీవేత్ ॥ అత్రయష్టీమధుత్రిఫలాత్వచాంచూర్ణం లోహచూర్ణసమానమేవ । ఘృతమధునీలేహసాధనేన ఎతత్తుచక్రదత్తోపిలిఖతి॥ ౯౨౪॥

తా. లోహభస్మమును త్రిఫలములున్ను యష్టిమధుకమున్ను సమభాగాలు. దీనిని తేనె నెయ్యిని మిశ్రమముగా లేహపాకముగాజేసి విడువకుండా పురుషుడు పుచ్చుకొనునట్టయితే సుఖముగలిగి యీక్రిందిరోగములలో నేదియున్నను, హరించిపోవును. ఏమిరోగములనగా- క్రిమివాతము, రక్తవాతము, రక్తస్రావము, కండూతి, రేచీకటి, అర్బుదము, హృదయశూల, విదాహము, శూలజాతి, పటలము, ఇంద్రగుప్తము, గాజుకూడి, నేత్రదోషములు, దంతరోగములు, చెవులసంబంధమయిన రోగములు, కంఠసంబంధములు, ఇట్టిరోగములు నశింపజేయును. మూలశంకలు, భగంధరము, ప్రమేహము, ప్లీహము, కుష్ఠరోగము, హలీమకము, కిలాసము, వెంట్రుకలు నెరయుట, ఆకలిమందము వీనినడంచును. ఇదిచిరకాలమునుండి నశించినను ప్రచండముగజేయును. ఇట్టి యౌషధము నెప్పుడు త్రికాలములందు సేవించువానికి ప్రియకాంతయొక్క భుజపంజరములచేత నాలింగనముగలిగి మంచి వెన్నెలుగల రాత్రిళ్ళయందు సురతసౌఖ్యము విశేషముగాగలుగును. ఇదియోగశ్రేష్ఠము.

నోరు, ముఖము, సువాసనగలిగి వెంట్రుకలు కాటుకవలె నల్లబడి నేత్రదృష్టి గద్దకువలె దూరదర్శనమునందు ప్రవీణమై ఏరోగమునులేక మనుజుడు ౧౦౦ సంవత్సరములు జీవించును. ఈయోగమును చక్రదత్తుడున్ను చెప్పియున్నాడు. ఇందులో జెప్పియున్న యష్టిమధుకము త్రిఫలములువీనియొక్క చూర్ణములోహచూర్ణముతో సమానముగానేయుండవలయును. నెయ్యిన్ని తేనెయున్ను చెప్పినదెందుకనగా లేహపాకముగాజేసియుపయోగించబడవలయును.

## సప్తామృతలోహము.

మధూకత్రిఫలాచూర్ణ మయోరజస్సమంవిహ । మధుసర్పిర్యుతంసమ్యగ్గవాంక్షీరంపిబేదను ॥ ఛర్దింసతిమిరాంశూల మమ్లపిత్తం జ్వరంక్లమం । ఆనాహంమూత్రసంగంచ శోథంచైవనిహంతిహి॥ ౯-౨౯॥

తా. యష్టిమధుకము, శొంఠి, పిప్పళ్లు, మిర్యాలు, లోహభస్మము, వీనిని సమభాగములుగూర్చి తేనెతో నేతితో లేహపాకముచేసి దానిని పుచ్చుకొనవలయును పుచ్చుకొన్న తర్వాత గోక్షీరమును పానము చేయవలెను. ఇది ఛర్దిని, తిమురువాతమును, శూలలను, పులిత్రేపులు వచ్చెడి యజీర్ణమును, జ్వరమును, ఆయాసమును, ఉబ్బును, మూత్రబంధమును (అతిమూత్రమును), నంజును నశింపజేయును.

## అథస్త్రీరోగే.

## గర్భవిలాసము.

రసగంధకతుల్యంచ త్ర్యహం జంబీరమర్దితం ।
త్రిర్భావితంత్రికటునా దేయంగుంజాచతుష్టయం ।
గర్భిణ్యాశూలవిష్టమ్భ జ్వరాజీర్ణేషు కేవలం॥ ౯-౩౦॥

తా. పాదరసము, గంధకము, ఇవి సమభాగాలు గూర్చి మూడుదినములు నిమ్మపండ్లరసముతో మర్దించి త్రికటువులచేత అనగా వాని కషాయముచేత మూడుసార్లు భావనచేసి గర్భిణీస్త్రీకి శూలగాని బిగబట్టునపుడు గాని జ్వరమందు గాని అజీర్ణమునందు గాని యివ్వవలయును. ౪ గురిగింజల తూనికగలదాని నివ్వవలయును.

## అథబాలరోగే.

రసలోహాదిభైషజ్యం మహతాయజ్వరాదిషు ।
యుంజ్యాత్తదేవబాలానాం తత్రమాత్రాకనీయసీ॥ ౯-౩౧॥



తా. పాదరసము, లోహము ఇవి బాలురకుగలుగు జ్వరాదులయందు యోగపర్చవలెను. చిన్న చిన్న మాత్ర లివ్వవలయును.

## అథవిషే.

## విషహారీవర్తి.

జయపాలభవాంమజ్జాం భావయేన్నింబకద్రవైః । ఏకవింశతివారంతు తతోవర్తింప్రకల్పయేత్ ॥ మనుష్యలాలయాఘృష్ట్వా తతోనేత్రే తయాంజయేత్ । సర్పదష్టవిషంజిత్వా సంజీవయతిమానవం ॥౯-౩౩॥ విశ్వామిత్రపాత్రే జయపాలబీజంత్వఘ్నాటనం.

తా. నేపాళపు గింజలలోని పప్పు గుజ్జును దీసి వేపవేళ్ల చెక్కరసములో నానవేసి ఇట్లు ౨౧ పర్యాయములు చేసి దానిని ఒక వర్తిగా జేసి మనుజుల చొంగతో నూరియుంచి దానితో నేత్రములకు అంజనము వేయవలయును. సర్పదష్టవిషమును జయించి మనుష్యుని బ్రతికించును. నేపాళగింజలనుండి పప్పుదీయుటకుగాను రాగిపాత్రలో బెట్టి తీయవలయును.

భూనాగతామ్రం ఘృష్టోదకమపి విషహారేయోజ్యం।
ఆవిష్టస్వప్ననాడీనాం వేత్తాభూతవిచక్షణః॥ ౯-౩౪॥

తా. సర్పవిషహారణమునకు భూమిలోనుండు ఎఱ్ఱలనుండి తీసినటువంటి రాగిని సాధించియుంచి దానితో నీళ్లరగదీసి యిచ్చినను విషముహరించును. స్వప్ననాడులు దెలిసి భూతవైద్యుడును దీనిద్వారా భూతావేశము తప్పింపవచ్చును. భూతరోగికిని నిదియే యౌషధము.

## అథ ఫలశ్రుతిః.

రుజాముత్పత్తిసమయ లక్షణౌషధియుగ్భిషక్ ।
వ్యవహారచ్యుతాః కేపి దుర్లభౌషధయఃపరే॥ ౯-౩౫॥

తా. రోగములయొక్క యుత్పత్తి సమయమున కనుగుణలక్షణములు గలిగి వైద్యుడుండవలయును. వ్యవహార సిద్ధములైన యౌషధములవలన గొన్నియును దుర్లభమైన యోషధులు లభింపక గొన్నియును.

అనిర్జితఫలాశ్చాన్యే యోగాస్తేహిమయోర్జితాః ।
యథానరోచతేకించి ద్వ్యంజనంలవణైర్వినా॥ ౯-౩౬॥

తా. జయింపని ఫలముగలవియు కొన్నియును ఊర్జితములైన యోగములు నాచేత చెప్పంబడినవి. లవణము లేకుండా నేవస్తువును రుచింపదుగదా.

రసశాస్త్రంవినాతద్వత్సర్వశాస్త్రంనరోచతే।
కిందరిద్రస్యవిద్యాభిర్జ్వరజీర్ణస్యకింధనైః॥ ౯-౩౭॥

తా. రసశాస్త్రము లేనిది యికయేశాస్త్రమున్నను రుచింపదు. ఇందుకు దృష్టాంతము. దరిద్రునకు విద్యలతో నేమి ప్రయోజనము. జ్వరజీర్ణుడైన వానికి ధనములతో నేమి ప్రయోజనము. విద్యలున్నను ధనము గలిగియుండవలెను. ధనమున్నను నారోగ్యము గలిగియుండవలెను. ఇవిరెండు లేనిచో నంతయు నిరర్థకంబగునని భావము.

ఆరోగ్యమజరావిత్తమత్రాయత్నాదవాప్యతే।
ఆహోఃకేనోపనీయేత శాస్త్రంరసమహీపతేః॥ ౯-౩౮॥

తా. ఆరోగ్యమున్ను ముదిమిలేమిన్నియను ద్రవ్య మీలోకమున నయత్నముగానే లభ్యమగుచున్నది. పాదరససంబంధమయిన శాస్త్రము మాకెవ్వరు చెప్పుచున్నారు.

యత్ప్రసాదేననిర్విఘ్నముత్తరంతిభవార్ణవం।
మృషాసరస్వతీలక్ష్మీః తుల్యాజల్పంతిదుర్ధియః।
ఏతచ్ఛాస్త్రసరస్వత్యా యల్లక్ష్మీఃఖలుజన్యతే॥ ౯-౩౯॥

తా. పాదరస మహీపతియొక్క అనుగ్రహముచేతను సంసారసముద్రమును నిర్విఘ్నముగా దాటుచున్నారు. గావున నన్ని యౌషధులకన్నను రసముత్తమ మనిభావము. ఇచట సంసారసముద్రము దాటుటయనగా రససేవచేతనే యేరోగములు రాకుండుటంజేసి సంసారమందున్న కాల మారోగ్యైశ్వర్యములు గలిగియుందురనిభావము. సరస్వతీలక్ష్ములు ఇద్దరును సమానులగుటచేత నొకరున్నచోట వేఱొకరుండరని అల్పబుద్ధులు చెప్పుచున్నారుగాని యీవాక్యము అసత్యమయినది. ఎందువలననగా, ఈశాస్త్రమనెడు సరస్వతివలన లక్ష్మికలుగుచున్నది. దీనివలన ధనము సంపాదించి సుఖపడవచ్చునని భావము.

బహుసంగ్రహసంహితార్థభూరి స్ఫురదంతఃకరణైనకంఠధార్యః। నిరమాయిమయారసేంద్రచింతామణిరచ్ఛిద్రతయామనోరసర్ఘః॥ ౯-౪౦॥

తా. అనేకవిషయముల నిందు సంగ్రహించి సమీకృతముగా జేయబడిన యర్థములనెడు బంగారుచేతను చేయబడి ప్రకాశించుచున్న నంతఃకరణమనెడు కంఠమాలికయందు నాయకమణిగా ధరించుటకు ఛిద్రములేని రసేంద్రచింతామణి యనెడు నమూల్యమ



యినమణి నాచేత రచియింపబడినది. ఛిద్రములు వేవనగా మాల్యమునందు ధరింపదగిన యొకరంధ్రముగాక దోషప్రోక్తములైన ఛిద్రములులేవని భావము.

అదస్సాధ్యైర్విద్వస్స్ఫుటబహుఫలైః కర్మభిరయం విభాతిగ్రంథోనప్రకటగురుసంకేతసుభగః। ఇదంవాకింబ్రూమః పతతినయనంచేదసహాత్రాం తదేతద్వ్యాహర్తా నిజగుణగరిమ్ణస్స్వయమసౌ॥ ౯-౪౧॥

తా. ఆముష్మికఫలసాధకు లయిన సాధ్యులచేత నంగీకరింపబడి స్ఫుటమైనట్టి యనేకఫలములుగలిగిన కర్మలతో నీగ్రంథము ప్రసిద్ధులైన గురువులచే నంగీకరింపబడిన యదృష్టముగలదై ప్రకాశించుచున్నది. ఇందువిషయమై యెవరైనను సహిష్ణుత్వము గలిగి నేనుచెప్పనేమియు లోపములేదు. దీనిగల మహత్వమును గనపఱచుచునే యుండును.

అశ్రాంతోచ్ఛ్రితసిద్ధయోగవిభవాః కారుణ్యపాత్రంరసగ్రంథగ్రంథనబుద్ధయః ప్రతిదినం నందంతు యోగేశ్వరాః॥ ౯-౪౨॥

ఇతి రసేంద్రచింతామణిర్నామ రసాయనగ్రంథః.

తా. ఎల్లప్పుడు నున్నతమయిన సిద్ధయోగములయొక్క వైభవము గలిగినట్టియు దయాగతి గలిగినట్టియు రసగ్రంథమును గూర్చునట్టి బుద్ధులుగలవారయిన యోగీశ్వరులు ప్రతిదినమున్ను సంతసింతురుగాక.

ఇట్లు ఆంధ్రతాత్పర్యయుక్తమయిన
రసేంద్రచింతామణి యనుగ్రంథము సమాప్తము.

మంగళమస్తు.

స్వస్తి స్తు.

శ్రీ జగద్గురు విశ్వనాథావధూత పరగురుస్వర్పణమస్తు.

# ప్రకటన.

## క్రయమునకు దొరకు పుస్తకములు.

| | | రూ. | అ. | పై. |
|---|---|---|---|---|
| 1. | అద్వైతసుధానిధి (1-3 భాగములు సాంఖ్యతారకములు గలవు.) | 1 | 12 | 0 |
| 2. | డిటో 2-వ భాగము (ఇందు శివస్వరోదయమును షట్చక్రనిరూపణమును గలవు.) | 1 | 0 | 0 |
| 3. | డిటో 4-వ భాగము (ఇందు అమనస్కమార్గము గలదు.) | 1 | 0 | 0 |
| 4. | డిటో 5-వ భాగము (ఇందు అవధూతగీత యను అచలగ్రంథము గలదు) | 0 | 10 | 0 |
| 5. | ఇన్ద్రజాలవిద్యా సంగ్రహము- మొదటిభాగము. (ఇందు వశ్యాకర్షణ విద్వేషోచ్చాటన మోహనములు గలవు.) | 1 | 4 | 0 |
| 6. | డిటో రెండవభాగము (ఇందు యక్షిణీ మొదలైనవి గలవు.) | 1 | 4 | 0 |
| 7. | పరిపూర్ణబోధసిద్ధాన్త శిరోమణి. | 1 | 0 | 0 |
| 8. | యన్త్రచిన్తామణి (ఇందు వశ్యాకర్షణ విద్వేషోచ్చాటనాదికము లగు 70 యంత్రములు గలవు. | 1 | 0 | 0 |
| 9. | సుజ్ఞానదీపము (ఇందు 150 అచలకీర్తనలు గలవు.) | 0 | 12 | 0 |
| 10. | ఆనందలహరి ఇందు ఆత్మషట్కము, తత్వోదయము, గర్భగీత, నిర్వాణషట్కము, మొదలైనవి గలవు) | 0 | 4 | 0 |
| 11. | శ్రీయోగవాసిష్ఠసారము. | 0 | 8 | 0 |
| 12. | రామకృష్ణవిలోమకావ్యము. | 0 | 4 | 0 |
| 13. | పరమార్థసారము. | 0 | 3 | 0 |
| 14. | కపిలసూత్రము (సాంఖ్యవిషయము.) | 0 | 2 | 0 |
| 15. | పంచశిఖిజనకసంవాదము (అశరీరమార్గము.) | 0 | 1 | 0 |
| 16. | రసేంద్రచింతామణి. | 2 | 4 | 0 |
| 17. | మాధవనిదానము. | 2 | 8 | 0 |
| 18. | రసరత్నాకరము - వైద్యము. అచ్చులోనున్నది. | | | |

వలయువారలు ఈక్రిందసంతకముచేసినవారిపేర వ్రాసి తెప్పించుకొనవలెను.

ఇట్లు: సుజనవిధేయుడు,

☞ పట్టిసపు - వేంకటేశ్వరుడు,

రాజమండ్రి.

END OF
TITLE